Arya Samaj Foundation Chennai a

ఆంధ్రవాఙ్మయము-రామాయణము

డా॥ కోలవెన్ను మలయవాసిని

c Domain. Gurukul Kangri Collec

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంధ్రవాఙ్మయము-
రామాయణము

డా॥ కోలవెన్ను మలయవాసిని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంధ్రవాఙ్మయము - రామాయణము

7811

7811

Forwarded free of cost and with the Complements of,
THE DEPARTMENT OF EDUCATION
GOVERNMENT OF INDIA
NEW DELHI

డాక్టర్ కోలవెన్ను మలయవాసిని, ఎం.ఏ.,పిహెచ్.డి.
(ఆంధ్రశాఖాధ్యక్షులు, ఆంధ్రవిశ్వకళాపరిషత్, విశాఖ)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంధ్రవాఙ్మయము - రామాయణము

7811

7811

Forwarded free of cost and with the Complements of,
THE DEPARTMENT OF EDUCATION
GOVERNMENT OF INDIA
NEW DELHI

డాక్టర్ కోలవెన్ను మలయవాసిని, ఎం.ఏ.పిహెచ్.డి.

(ఆంధ్రశాఖాధ్యక్షులు, ఆంధ్రవిశ్వకళాపరిషత్, విశాఖ)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రథమ ముద్రణ : జూలై, 1989.

ప్రతులు : 1000

మూల్యము : రూ. 100

ముఖచిత్రము : శ్రీ 'కూచి' – అమలాపురం.

'తెలుగు విశ్వవిద్యాలయం - హైదరాబాదు వారి
ఆర్థిక సహకారముతో ముద్రింపబడినది'

ప్రాప్తిస్థానము :
మ ల య వా సి ని
ప్లాట్ నెం. 63
లాసన్స్ బే కాలనీ
విశాఖపట్నం - 17

ముద్రణ :
అరుణశ్రీ ప్రింటింగ్ అండ్ బైండింగ్ వర్క్స్,
గాంధీబజార్, అమలాపురం. ఫోన్ : 419

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయసూచిక

	ఆవిష్కరణ	1 — 12
	అభినందన	13 — 14
	మున్నుడి	15 — 16
	రచయిత్రి తల్లిదండ్రులు (ఛాయాచిత్రము)	
1.	భారత కవులు - రామాయణము	6 — 48
2.	భాగవత కవులు — రామాయణము	49 — 61
3.	పురాణము - రామాయణము	62 — 71
4	ద్విపద రామాయణములు	72 — 182
5.	కావ్యము-రామాయణము	183 — 277
6.	ప్రబంధము-రామాయణము	278 — 316
7.	ద్వ్యర్థి కావ్యములు - రామాయణము	317 — 326
8.	శుద్ధాంధ్ర నిరోష్ఠ్యకావ్యములు-రామాయణము	327 — 342
9.	శతకములు - రామకథ	343 — 378
	రాముని యాత్రామార్గము (చిత్రపటము)	
10.	దండకము - రామాయణము	379 — 385
11.	యక్షగానము - రామాయణము	386 — 399
12.	హరికథ - రామాయణము	400 — 411
13.	కీర్తనలు - రామాయణము	412 — 436
14.	నాటకము - రామాయణము	437 — 510
15.	వచనము - రామాయణము	511 — 5 9
	రామాయణ రచయితలు	
	ఉపయుక్త గ్రంథములు	

DONATION

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"From Persia to the Chinese sea, from the icy regions of Siberia to the islands of Java and Borneo, from Oceania to Socotra India has propagated her beliefs, her tales, and her civilization. She has left indelible imprints on onefourth of the human race in the course of a long succession of centuries."

నేటి పాశ్చాత్య / ఐరోపియన్ / నాగరికతకు పంటకళ్ళముగా చెప్పబడే ఫ్రెంచిదేశానికి చెందిన సిల్వెన్ లెవీ వ్రాసిన మాటలివి : పారశీకము నుండి చైనా సముద్రమువరకు, మంచు ప్రదేశమైన సైబీరియా నుంచి జావా బోర్నియోల వరకు, ఓశియానునుంచి సొకోట్రావరకు గల విశాలభూభాగంలో నివసించే నాలుగో వంతు ప్రపంచజనాభాకు ఇండియా తన విశ్వాసాలను, తన గాధలను, తన నాగరికతను ప్రోదిచేసి శతాబ్దులకు శతాబ్దాలు ప్రచారముచేసి బోధించి చెరగనిముద్ర వైచినది.

ఇండియాకు ఇది ఒక యోగ్యతాపత్రము, ఈ సర్టిఫికెట్‌లో పేర్కొన బడినవి మూడు యోగ్యతలు : 1. విశ్వాసములు, 2. కథలు, 3. నాగరికత.

ఇందులో నడిమిదైన కథల విషయం వివరించుకుంటే మిగతా రెండింటి విషయం దాని అంతట అదే అవగతం అవుతుంది.

కథల విషయ వివరణ అనడంతోటే భారత, భాగవత, రామాయణాలు ఉదుటై ముందునిలుస్తాయి.

భారతగాథకు కార్యక్షేత్రం హస్తినాపురం. నేటి ఢిల్లీప్రాంతం. భాగవత గాథకు కార్యరంగం ద్వారక. నేటి గుజరాతు రాష్ట్రం. రామాయణ గాథకు రాజధాని అయోధ్య. హస్తినాపురం, ద్వారకలకు ఇది ఇండియాలో తూర్పున ఉంది.

భారత, భాగవతములు కృష్ణావతారసంబంధులు. అవి ద్వాపరయుగాంతానికి చెందినవి రామాయణము త్రేతాయుగానిది.

కాగా భారత భాగవత రామాయణాల్లో మూడవది పూర్వకాలికమైనది. పూర్వదిక్కునకు చెందినది అవుతున్నది. పూర్వదిక్కుగా రామాయణప్రచార

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రయాణం పురుడ లేనిది - సువర్ణభూమికి చెందిన సుమిత్రా, జావా, బాలిదీవులకు, సయాం, చంపా, కాంభోజదేశాలకు, ఫిలిప్పయిన్లకు ఇంకా ఉత్తరానికి అది ప్రాకుపెట్టింది.

ప్రాచ్యంలోని, దూరప్రాచ్యంలోని ప్రతిదేశంలో ప్రజాజీవితంలో అది పడుగుపేకగా పెనవేసుకుపోయింది.

తన ఆదిమస్థానమైన భారతదేశంలోనే అది ఆదికావ్యం. వాల్మీకిముని పుంగవుని రచన. భాష సంస్కృతం. భారతఖండంలోని ఛప్పన్న దేశపు భాషలలోనికి, ప్రాకుపెట్టిన పదిదేశాల భాషలలోనికి అది ఆ సంస్కృతమూలము నుండి అనూదితమైంది.

కాగితం, అచ్చు లేని అలనాటికాలంలో ఇన్ని భాషలలోనికి ఇంతగా జొరబారిన కావ్యం ప్రపంచచరిత్రలో ఇంకొకటిలేదు.

ఈ కావ్యం విదేశాలలో విశాలప్రచార మంది భారతదేశ ప్రతిష్ఠను పాటము ముట్టించినది. స్వదేశంలోని విభిన్న జాతుల, విభిన్న భాషలవారిమధ్య ఏకత్వాన్ని ఎసరేపింది. కావుననే ఉమాశంకరజోషి అన్నాడు: If a poem has contributed substantially to keeping a culture alive amongst vast masses of people through ages, it is certainly the epic Ramanaya.

విదేశాలలో ప్రతిష్ఠ, స్వదేశంలో సమిష్టి పెంపొందించి భారతీయులకు ప్రబల ప్రయోజనము సాధిస్తూ ఉన్న ఈ రామాయణకావ్యం ఆంధ్ర వాఙ్మయం లో ఎట్లు విరాజమానమైంది అనే జిజ్ఞాసకు మీమాంస తేల్చడం మెచ్చదగిన ధోరణి.

ప్రపంచంలోనివి పెక్కుభాషలు, అందులో కొన్నిటికి లిపులు లేవు. లిపులుగల పలుభాషలలో మాట్లాడే జనభా ఐదుకోట్లకు పైబడి ఉన్న భాషలు ప్రపంచమొత్తం పదిహేనే ఉన్నట్లు విజ్ఞుల అంచనా. నాలుగు పుంజీలైన పూర్తిగాలేని పరిమితసంఖ్యగల ఆ కొద్దిపాటి ప్రపంచభాషలలో ఆంధ్రము ఒకటి.

భారత రాజ్యాంగము ఎనిమిదో షెడ్యూలు పదిహేనుభాషలను పేర్కొంటూ ఉంది. ఆ పదిహేను భారతభాషలలో ఆంధ్రము ఒకటి. ఈ పదిహేను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాషలు కాక ఇండియాలోని ఇంకో ఏడు - డోగ్రి, ఇంగ్లీషు కొంకణి, మైథిలి, మణిపురి, నేపాలీ రాజస్థానీ - భాషలకు సాహిత్య ఎకాడమీవారి ఆమోదముద్ర పుంది. మొత్తం ఈ ఇరవై రెండు ఇండియా భాషల్లోను జనాభావారీగా చూస్తే ఆంధ్రము రెండో స్థానంలో ఉంది. మొదటి స్థానం హిందీది. అవిభాజ్య భారతంలో బెంగాలీది రెండో స్థానం. బెంగాలీసీమ రెండు ముక్కలు కావడంచేత ఇండియాలో బెంగాల్ మాట్లాడేవారి సంఖ్య తెలుగు భాష మాట్లాడేవారి సంఖ్య కంటే తగ్గిపోయింది. కాగా తెలుగు భాష మాట్లాడే వారి సంఖ్య హిందూదేశంలో రెండోస్థానంలోకి ఎగబ్రాకింది.

జనాభా రీత్యా ద్వితీయ స్థానంలో ఉన్న రామాయణ సంబంధికావ్యముల సంఖ్యనుబట్టి, వాని ప్రక్రియా వైవిధ్యమును బట్టి ఆంధ్రానిది అద్వితీయ స్థానమనిపిస్తుంది. భారతదేశములోని వివిధ భాషాప్రాంతాలలో ఆంధ్ర ప్రాంతానికి రామాయణానుబంధం ఓచూపువాసి ఎక్కువగా కనిపిస్తుంది.

రాముడు ఉత్తరకోసలమువాడు ఆతని తల్లి కౌసల్య. కౌసల్య నామాన్నిబట్టి కోసలదేశ సంబంధం సూచితమవుతున్నది కోసలదేశపు రాచపడుచు కోసలదేశపు రాజకుమారుని వివాహమగుటకు ఆచారం ఒప్పుకోదు.

కాగా ఆమె ఉత్తరాకోసలానికి భిన్నమైన మరోకోసలదేశపు ఆడపడుచయ్యి ఉండాలి. దక్షిణకోసల నామమున భారతదేశాన ఒక ప్రాంతముంది. సంబలపూర్, సోనెపూరు, బారుయా, రెయిరాఖోల్ ప్రాంతంలో బ్రాహ్మణులు ఇప్పటికి తమ సంకల్పంలో ఆ ప్రాంతాన్ని దక్షిణకోసలగానే పేర్కొంటూ ఉంటారు. దక్షిణకోసలానికి ఆంధ్రులకు చిరకాల సంబంధం దక్షిణకోసల కొంతకాలం ఆంధ్రులపాలనలో ఉంది. కౌసల్య దక్షిణకోసల రాచపడుచు అయి ఉండినట్లయితే ఆమెను ఆంధ్రదుహిత అనుటకున్నా ఎడముండును. ఆస్థితిలో రాముడు ఆంధ్రుల దౌహిత్రుడను అగును. సౌత్ ఇండియన్ రిసెర్చి సంపాదకులు అరవై యేళ్లకు పూర్వమే ఈ వాదాన్ని తమ పత్రికలో ప్రచురిపంచి ఉన్నారు.

ఈ సందర్భంలో ఇంకో సంగతి. గయాసురుని గాథ గయాసురుని శిరస్సు గయలో, పాదాలు పిఠాపురంలో పడ్డాయని కదా చెబుతారు. అంటే ఈ ప్రాంతము అనగా గయనుంచి పాదగయాక్షేత్రము వరకుగల ప్రదేశము ఒకే సంస్కృతిగలదిగా పరిగణింపవలసి ఉంటుందని అర్థం. ఈ ప్రాంతానికి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామునికి దౌహిత్రసంబంధం ఉన్నా లేకపోయినా ఆంధ్రులు చిరంతనంగా భారత ఖండంలోని ఇతర జాతీయులకంటె, ఇతరభాషల వారికంటె హెచ్చుగా రామ భక్తులై ఉన్నారు.

ఆంధ్రజర్నలిస్టుల పితామహుడు శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు రామమందిరంలేని గ్రామం ఆంధ్రంలో లేదనే సత్యాన్ని లెఖ్ఖారూఢంచేసి అర్థశతాబ్దిదాటింది.

రామమందిరాల నిర్మాణవిషయంలోనే కాదు తాము సీతారాముల నామాలు ధరించడంలోకూడా సంఖ్యాధిక్యం ఆంధ్రుల్లోనే హెచ్చు. రాముడిపేరు ఆడవాళ్ల పెట్టుకుంటారు. రామమ్మ మున్నుగా, సీతపేళ్ళ మగ వాళ్ళ పెట్టుకుంటారు. సీతయ్యాఇత్యాదిగా. స్త్రీ పురుషులకేకాదు అమహత్తులకున్నూ వారి పేర్లు అంటుళ్లా. రామచిలుక రామములక్కాయ, రామాఫలం, సీతాఫలం, సీతమ్మవారి జడ మున్నుగా.

మరి ఒక ముచ్చట. అవతారాల ఆరాధన ఆంధ్రప్రధాన అధికమని అనవచ్చు.

మొదటిదైన మత్స్యావతార విషయంలో మత్స్యలింగేశ్వరుడు, మత్స్య గుండం, మాత్రమేకాక మత్స్యరాజులుకూడ కళింగసీమలో కనిపిస్తారు. కూర్మావ తారానికి గుడి భారతభూమి మొత్తంమీద ఒక్క ఆంధ్రదేశంలోనే ఉంది. తరువాతి అవతారంలో వరాహ నరసింహ అవతారాలను ఆంధ్రదేశస్థసింహగిరిలో ఏకీకృతం చేయడం జరిగింది. రామావతారగాథలోని కష్టకాలం ఆంధ్రభూమి మీద నడిచింది. సీతాపహరణం ఇక్కడ జరిగింది. అవతారపురుషుడు అయోధ్యరాముని అడుగులు మోచింది తెలుగునేల. తెలుగువారి పెద్దనది గోదావరినీటిని అతడు భ్రాతతో, భార్యతోకలసి స్నానపానాదులకు వాడాడు.

కృష్ణావతారం. కంసుని కొలువులోవున్న చాణూరుడనే ఆంధ్ర మల్లుని చంపింది. ఆనాటి ఆంధ్రులు కౌరవపక్షమువారు. కృష్ణుడు పాండవపక్షము వాడు.

అందుచేతనో, మరెందుచేతనో ఆంధ్రదేశంలో రామావతరణకున్న ఆదరణ కృష్ణావతారానికి తగ్గి ఉంటుంది. ఇక్కడ ఇంకో చిత్రమేమిటంటే కృష్ణగాథా కలితమైన భాగవతాన్ని తెనుగులో వ్రాసిన బమ్మెర పోతన్న రామభక్తుడు. కృష్ణ కథను రాముడే పలికించినట్లు చెబుతూ ఆ కావ్యాన్ని రామునికే అంకితం చేస్తాడు ఆ కవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇట్లు ఆంధ్రమున రామాయణ రచన అంకాపొంకాల జరిగింది, ఇతర భారత భాషలయందు రామాయణ రచన ఇంత ప్రబలంకాదు అనవచ్చు.

కాశ్మీర్ భాషలో కృష్ణకథల ప్రాబల్యం హెచ్చు. వంగ ప్రాంతము నందునూ స్థితి అట్టిదే అనవచ్చు. చైతన్యప్రభువు ప్రభావచేష్ట అది. గుజరాతు కృష్ణుని స్వరాష్ట్రమనదగ్గది. కృష్ణకథ ప్రబలమగుటకు తోడు అక్కడ రామకథ వాల్మీకి పథము నుండి జారి జైనసంప్రదాయమున కూడ జాలువారింది. తమిళం లో కూడా జైన సంప్రదాయపు రామాయణ రచన సాగినట్లు కొన్ని కావ్య నామాలు వినిపిస్తున్నాయి. ఒరిస్సాలో రామకథ, కృష్ణకథ సమఉజ్జీలుగా నడుస్తాయి.

నేడు అరేబియన్‌సీ, బే ఆఫ్ బెంగాల్ అనబడే ఆనాటి రత్నాకర, మహో దధులపేరిటి సముద్రాల మధ్యస్థమైన భూఖండానికి చెందినవి మహారాష్ట, కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రాలు. ఉత్తర, దక్షిణ భూముల మధ్యస్థ ఖండమిది. ఈ ఖండం లోని వారు శాతవాహన, శాతకర్ణి రాజుల సమీపవారసులు, శాతవాహన రాష్ట్రపు వారి ఉగాదులు. మరికొన్ని అచారాలు సన్నిహితాలు. మహారాష్ట్రులకు సమర్థ రామదాసు, ఆంధ్రులకు భద్రాచలం రామదాసు.

ఈ మూడు ప్రదేశాల దేశభాషల్లో రామాయణ సారస్వతం పెచ్చుపాలులో ఉంది.

భూభారాన్ని మోసే శేషుడు కూడా మోయలేనంత విస్తృతి భారంలో మా సారస్వతంలో రామాయణ సంబంధికావ్యాలు ఉంటాయని కర్ణాటకులు చెప్పుకునే మాటలు.

అయితే ఇక్కడ ఒక హంసపాదు. కన్నడ భాషలోని రామాయణాలు వాల్మీకి రామాయణానుసరాలు, వైదికి సంప్రదాయ పంథాలోనివి మాత్రమేకావు. అందులో జైన సంప్రదాయపు రామాయణాలు కూడా చెప్పతగిన జాగా సంపా దించుకున్నాయి.

భారతదేశంలో అన్ని భాషాప్రాంతాలలో కంటె ఆంధ్రభాషాప్రాంతము లోనే రామాయణరచన అనేకప్రక్రియలలో అతివేలంగా సాగింది. రామాయణ సంబంధి కావ్యములు అన్ని భాషలకంటె ఆంధ్రిలోనే అధిక సంఖ్యలో ఉన్నాయి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనడం బడాయి మాట అనిపించుకోదు. మరో కొసరుమాట. తెలుగు రామాయణాలు అన్ని ప్రాయకంగా వైదికసంప్రదాయములోనివి. జైన సంప్రదాయపు రామాయణం కలికానికి కూడా లేదు.

అట్టి ఆంధ్రిములో రామాయణ వాఙ్మయము లోతుపాతులు, దాని ప్రక్రియా భేదములు తెలియచెప్పే ప్రయత్నం గమనీయం.

గమనీయమైన మరిఒక విషయం ఏమిటంటే రామజన్మ భూమి విషయంగా ఉత్తర హిందూ దేశాన మత వైషమ్యాలు పెచ్చు రేగుతూఉండగా ఆంధ్రి ప్రాంతాన ఆ కలహ కాలుష్యం లేకుండడం.

ఆంధ్ర దేశస్థులైన ముహ్మమదీయ ప్రభువలు కూడ రామ భక్తులగుట విచిత్రి విషయము. గోలుకొండ తుది నవాబు, తదువాతి నిజాము నవాబులు భద్రాచలములోని కోదండరాముని కల్యాణమహోత్సవమునకు ఏటేట సేసప్రాలు సప్లయిచేసే సరసభక్తులు అయ్యారు. ఒంటి మెట్ట కోదండరాముడు కడప నవాబుల పిలుపుకు ఓ అని ప్రత్యుత్తరమిచ్చేవాడట.

ఇట్టి మహిమోపేతమైనదై ఉన్నది ఇక్కడి రామ సంప్రదాయము, రామ సారస్వతము.

ఆంధ్ర వాఙ్మయములోని రామాయణాలు అట్టుపుట్టులు, ఆయా ప్రక్రియల గుట్టుమట్టులు ఐదువందలకు పైబడిన పుటలలో పదిహేను శీర్షికలలో ప్రస్తరింపబడ్డాయి ఈ సిద్ధాంత గ్రంథములో.

ఈ పదిహేను శీర్షికలు ఒక్కొక్కటి ఒక్కొక్క సిద్ధాంతగ్రంథంకాగల పరువం కలవి. అయినను ఆయా ప్రక్రియా విశేషములు ఇక్కడ విహంగ వీక్షణాన విశ్లేషణ పొంది సంపుటీకృతమైనవి.

ప్రథమంగా భారత కవులలో నన్నయ, తిక్కన, ఎఱ్ఱాప్రగడ, పిన వీరనల రామాయణ గాథారచన తడవబడినది రాముడు నన్నయ్య దృష్టిలో రామ దేవుడు. తిక్కన సృష్టిలో ధీరోదాత్తుడు. ఎఱ్ఱన కల్పనలో నిత్యకీర్తి విలసితుడు. పినవీరన్న కథనమున పుత్రులకు ఓడినవాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నేర్పుగల నన్నయ్య రామునికి దేవుడు
విశేషణాలతోటే విషయం వివరించే
అనే దానిని కలిపాడు. వాల్మీకి రామాయణంలో రామునిపట్ల ఈ దేవుడు దృష్టి
బంగనబయలుగా చెప్పబడలేదు. అట్లని అనుకోడానికి అవకాశమిచ్చే సద్గుణాభి
రాముడు అక్కడ.

ఎఱ్ఱన్నవాడిన నిత్యకీర్తి విలసితుడు
తిక్కన్న వాడిన ధీరోదాత్తశబ్దం,
పదం వాల్మీకిధోరణి పరిధిలోనివి.

రాముడు దేవుడు, మానవుడు కూడనని.
ఆంధ్రభారత కవుల దృష్టిలో
ఇది ఔచితీమండితమని ఒప్పుకుతీరాలి.

అందులో రావణుడు
తులసీదాసు రామాయణంలో రాముడు కేవలం దేవుడే.
ఈ ఛాయాసీత పాఠకుని హృద
అపహరించినది అసలుసీతనుకాదు ఛాయాసీతను.
యంలో పుటపాక ప్రతీకాశంబగు కరుణరసాన్ని పొక్కించగలదా ?

కంబరామాయణంలో సీత అపరలక్ష్మిగా అభివర్ణితకావడం-రాముని చేతుల్లో
దొంగచాటుగా వధింపబడినవాలి తాను రామభక్తుడిననుకోవడం,

ఏకనాథుని భావార్థ రామాయణంలో రాముడు శూర్పణఖ వీపుమీద లక్ష్మణు
డికి జాబు వ్రాస్తాడు,

హిందీ తమిళ, మహారాష్ట్ర రామాయణాల్లోని ఇట్టి అనౌచిత్యాలకు
తెలుగు రామాయణాలు దూరంగా ఉన్నాయి తెలుగు కవులు రామభక్తులయ్యీ
తమ రచనలో సీతారాములు మానవులగుట మరిచిపోలేదు. తాను మొక్కబోని
రామభక్తుడయిన పోతరాజు అయోధ్యరాణియైన సీత

"సిగ్గుపడుట కల్గి సింగారమును కల్గి
భక్తి కల్గి చాల భయము కలిగి
నయము ప్రియము గల్గి నరనాథచిత్తంబు
తనకు వశము చేసికొన్న"

దంటాడు మానవమగువ ఈ సీత. పోతన్న భాగవతములో విషయ
మిట్లు తెలుపగా దేవిభాగవతము రామునికూడ మానవ మాత్రునిగా చూపుతున్నది.

దేవీ భాగవతపు రామకథలో రాముడు లక్ష్మణునితో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చ॥ మనుకులమందు ముందు జన మాన్యులు రాజకుమారులెందరో
జననము నందరో? మిగుల సౌఖ్యము లొందరొ? మంద భాగ్యులై
మనవలె గుందిరే మనవు మన్ననయుం జెడ(బుట్టినారమే
మనదగు నిద్దరిద్దఱము యందొక భేదము లేదు తమ్ముడా!

అన్నట్లు తిరుపతి వెంకట కవులు వర్ణన. రామలక్ష్మణులు మానవమాత్రులుగా మాత్రమే కాని దేవాంశసంభూతులుగా ఏమాత్రమేనా ఇందు కనిపిస్తారా?

ఇక పురాణములలో రామకథ ప్రస్తావన సందర్భమున ఆంధ్రదృష్టితో ఎత్తిచూపవలసినది శబరి ప్రస్తావన.

ప్రాంతీయ భాషలలోని రామాయణాలలో ఆ భాషా ప్రాంతాన రాముడు సంచరించినట్లు చెప్పుకునే విధానం కొంత కనిపిస్తుంది ఒరిస్సా రామాయణంలో రాముడు ఓఢ్రదేశంలో సంచరించినట్లు చెప్పే వ్రాతలు ఉన్నాయి నాసిక గ్రామ నామాన్ని పట్టి శూర్పణఖ నాసికావిచ్ఛేదమిక్కడ జరిగిందనేమాట వినబడుతుంది మహారాష్ట్రంలో.

శబరి నామం స్థితికూడా ఇట్టిదే అయిఉంది. మళయాళదేశంలోని శబరి మల రామాయణములోని శబరిపేరబడని స్థానికులంటారు వాల్మీకి రామాయణం శబరి మతంగాశ్రమవాసి అనీ, మతంగముని విమానారూఢుడై వియత్తలానికి వెళ్లిన తరువాతకూడ శబరి కొంతకాలమచట ఉందనీ, అక్కడే రాముడు ఆమెను చూచాడని ఉంది.

ఈ గ్రంథమందలి పురాణాల్లోని రామకథ విషయక ప్రకరణంలో చెప్పినదానినిపట్టి అలనాటి శబరి నదీరూపాన నేటికీ తెలుగుదేశంలో ఉన్నట్లే లెక్క. ఈ సంద ర్భమైన ఈ గ్రంథకర్త్రి వాక్యాలు: "సీతను కానవా అని రాముడు గోదావరిని ప్రశ్నించెను. గోదావరి వినియును విననిభంగి యుండె. అంతట రాముడు గోదావరిని శపించెను. శబరియాడిన పావనజలము నీప్రవాహమున గూడునపుడు శాపవిమోచనము చెప్పినాడు."

శబరులు అని పేరిటి గిరిజనులు నేటికిని ఈ ప్రాంతాన కలరు. వారు నల్లగనుందురు. శబరినీరును నల్లగ నుండును. గోదావరికి ఉపనది శబరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తొలకరికాలంలో శబరికి నీరు ముందు తగులుతుంది శబరితీరంలో నల్లజీడి, ఇండుగుచెట్లు విస్తారం. ఈ చెట్ల గింజలు నీళ్ళతో కలిసి, కురిసిన వాననీటిని ఎప్పటికప్పుడు కలకనీరు కాకుండా విరిచివేస్తాయి కాగా ఆనీరు తేరి నీలపు నలుపులో జాలువారుతుంది. ఉత్తరాదిని యముననీరు నల్లగాను, గంగనీరు మామూలుగాను ఉంటుందనీ ఆస్థితి నేటికిని గమనించవచ్చుననీ అంటారు గోదావరి, శబరి నదుల సంగమానికి సాదృశ్యనిబంధన. తుదకు చెప్పేదేమిటంటే శబరి అనుదినం స్నానమాడుటచే పవిత్రమైన ఆ ఉపనది నీటిని గ్రహించుటతో గోదావరికి శాపమోక్షం,

పద్మపురాణములోని ఈగాథ రామునినాటి శబరికి శబరినదితో సంబంధము కలదని చెప్పుతూ ఉండడంచేత ఆంధ్రదేశంలో శబరి ఉనికి నిస్సందేహవిషయం, పురాణప్రోక్తం అయింది.

ఇట్టి విషయాలతో ఈ సిద్ధాంతగ్రంథంలోని 1. భారతకవులు : రామాయణము 2 భాగవత కవులు : రామాయణము 3. పురాణ కవులు : రామాయణము అను మొదటి మూడు ప్రకరణములు సాగాయి

ఇక ఇప్పుడు ద్విపద రామాయణములను నాలుగవ ప్రకరణవిషయం. ఇది ఇందలి పదిహేను ప్రకరణాలలో పెద్దది. వంద పేజీల పైచిలుకు. ద్విపద దేశీయఛందము. ఛందంలో వ్రాయబడిన రంగనాథరామాయణము ఆంధ్ర రామాయణాలలో అగ్రసరమైంది.

తోలుబొమ్మలాట వాళ్ళ రామాయణం కూడా ఇదే. దాని ప్రచార బాహుళ్యానికి ఇది ఒక కారణం కావచ్చు. ఈ తోలుబొమ్మలాటలు తూర్పు ఇండియా దీవులకు ఏనాడో పాకువెట్టాయి. వారితోపాటు మన రంగనాథ రామాయణ కథా ఛాయలున్నూ వెళ్ళినట్లు వినపడుతున్నది. పరిశోధన సాగాలి. విదేశవిషయం కావడంచేత పరిశ్రమ ఓపరక హెచ్చుకావచ్చు.

స్వదేశంలోనూ ఈ సందర్భంలో చేయవలసింది సేవగానే ఉంది. హిందీ తులసి, తమిళ కంబ రామాయణాలతో దీని తులనాత్మక పరిశీలన జరగాలి. రంగనాథ రామాయాణంలోని రామణీయకాన్ని తోడిదేశీయులకు విడమర్చడం తెలుగు విబుధుల విధి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంధ్ర ద్విపదరామాయణాల రచయితలలో మహారాష్ట్రమాన్యుడు ఒకడు ఉన్నాడు. అతడు తంజావూరు ప్రభువు తంజావూరు తమిళల దేశంలోనిది. తమిళదేశాన రాచరికం నెలపిన ఆ మహార్నాష్ట్ర ప్రభువు వ్రాసిన తెలుగు రామాయణంలో తమిళ, మహారాష్ట్ర సంప్రదాయాలు ఏమైనా ప్రవేశించాయా మున్నగురీతి విమర్శకావాలి.

చంపూరామాయణాల విషయంలో వలెనే ద్విపదరామాయణాల విషయంలో కూడా రచనల తప్పిల్లు జరిగాయా? ఎర్రాప్రగడ రామాయణపుపద్యాలు, భాస్కర రామాయణాదుల్లో కలిసిపోయాయి అనే వాదం ఒకటి ఉంది. అట్లే అన్నమాచార్యుల ద్విపద రామాయణపు పంక్తులు ఇతరద్విపద రామాయణాలలో కలిసిపోయాయేమో విపుల పరిశోధన సాగాలి. ఈ మాదిరి పరిశోధన ఇంతవరకు కొత్తిమిరి ప్రాయంగా కొద్దిగా సాగింది.

ఐదవ ప్రకరణము కావ్యాలుగా రూపొందిన రామాయణాలను గురించినది. తొంభై ఐమి పేజీలది. రామాయణం సంస్కృతంలో ఆదికావ్యం. ఆ అదికావ్యం ఆంధ్రిలో కావ్యంగా భాషాంతరీకరణపు మూసలో పొందిన హెచ్చు కుందులు ఇచట అవలోకితములు

ఆరవ ప్రకరణము శీర్షిక: 'ప్రబంధము – రామాయణము' అని. నలుబది పుటలది. ప్రబంధప్రక్రియ ఆంధ్రమున అతివేలము. అందు రామకథ నడచిన తీరు ప్రదర్శితమైనది ఇందు. పరిణయము, పుత్రోత్సవం మున్నగు కౌటుంబిక చర్యలు–వనవిహారము. పుష్పాపచయము మున్నగు సౌభాగ్య విషయాలు మొత్తం పద్ధెనిమిది రకాల వర్ణనలతో పూర్ణమై ఆంధ్ర ప్రబంధముల ఆవరణలో రామాయణాన్ని అంధ్రకవులు అసివాలుచేయించారు.

ఏడవ ప్రకరణం ద్వ్యర్థిత్ర్యర్థి చతురర్థి కావ్యాలనుగురించి. ఎనిమిదవ ప్రకరణం – శుద్ధాంధ్ర నిరోష్ఠ్యరామాయణములను గురించి. ఈ రెండు ప్రకరణములు కలిసి పాతిక పేజీలు మాత్రమే. ఈ రామాయణములు రచించిన కవులకు రామ ధ్యానంతోపాటు శబ్దధ్యానంకూడ సమకూరిందనవచ్చు. రామబ్రహ్మ ఆరాధనకు తోడైనది శబ్దబ్రహ్మ ఆరాధన.

తొమ్మిదవ ప్రకరణ శీర్షిక: 'శతకములు: రామకథ' అని. శతకములు అనువాదములుకావు. ప్రాయకంగా ఉపజ్ఞా రచనలు గ్రామనామాలతో జతపడి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాముడు ఇక్కడ స్థానిక జీవుడై శతకాలకెక్కినాడు. శతకాలు పెక్కింట అతడు కోదండరాముడు, దాశరథి, సీతాపతి మున్నగు మకుటాలతోను రామ శతకాలు. సీత, లవకుమార, హనుమంతుల, రాముని బంధువుల, భక్తుల పేరుమీదుగా శతకాలు. వీటి అన్నిటికి శిఖరప్రతిష్ఠగా రామాకోటి శతకం.

ఈ ప్రకరణాన్ని ముగిస్తూ రచయితి అన్నమాటలు. "కోటిని శతముతో పెంచినగాని వారికి తృప్తి కలుగలేదు. కోటిని కోటి చేసినను తనివితీరని మాధుర్యము కలది రామనామము ఆంధ్రకవులకు'.

తెలుగునాటి రామనామపు విరాఘాట ధాటి అట్టిది.

పదవ ప్రకరణము రామదండకముల గురించి. స్తుతిపదం. భక్తులుపాడు కొనుటకు వీలుగా రచితములైనవి. రాముని పేర పుట్టిన దండకముల కంటె ఆంజనేయుని పేర పుట్టిన దండకము ప్రచారబాహుళ్యమున నుండుట ఒక విశేషము. భగవంతుని పైచేయి భక్తుడు.

ఈ రామసంబంధి వాఙ్మయ సిద్ధాంత సంపుటమున పదకొండవ ప్రకరణము యక్షగానములు. పన్నెండవ ప్రకరణము హరికథలు, పదమూడవ ప్రకరణము కీర్తనలు, పదనాలగవ ప్రకరణము నాటకములు. పదకొండవ, పదునాలుగవ ప్రకరణాలు చూచుటచే మనస్సునకు ఎక్కివి ఈ బాపతు వాఙ్మయముకూడ తెలుగున పుష్కలముగానే ఉండడం ఈ ప్రకరణచతుష్టయము చాటుచున్నది,

పదునేనవ ప్రకరణము 'వచనము – రామాయణము' అను పేరిటిది. కవిత్వము కూడ వచనగామి అగుచున్న రోజులివి. వర్ణక్రమం వరసగా నేర్వని అక్షరాస్యత అధికతర మవుతున్నది. పాఠకుల సంఖ్య ఆరోజు కారోజు అధిరోహణపథమున ఉంటున్నది. కాని పద్యాలు అన్వయించుకునే పాటవము పలచ పడిపోతున్నది. కాగా అబాపతు పాతరచనలందు ప్రేముడి అవరోహణ క్రమాన ఉంటున్నది. అందుచేత రమణీయ కథాకలితమైన రామాయణము కాలానుసరాన వచన వస్త్రధారిణియై ప్రజలకు దర్శనమిస్తూ ఉంది.

ఈ దర్శనం మంచి మేలు చేకూర్చేదిఅయింది. శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ శ్రీనివాస శిరోమణి, శ్రీ పురిపండా అప్పలస్వామి మున్నగువారు వచనరామాయణములను రచించి ప్రజలకు పఠనసౌకర్యమును కలిగించిరి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈనాడు ప్రజాసామాన్యాన పెరుగుచున్న పుస్తక పఠనాభిలాషను ఆసరాగా తీసుకుని అశుచిప్రాపక గ్రంథ ప్రచురణ అధికతరమైంది ముఖ్యంగా తేలిక బారు కథల రచన:

చదువరులకు వచన రామాయణములు లభ్యములగుచుండడంచేత అనుచిత గ్రంథములవైపు అందరూ మొగ్గక కొంతమందైనా వచన రామాయణపారాయణ పరాయణులగుచున్నారు. సంఘ శ్రేయస్సుదృష్టితో చూస్తే ఈ విషయం హెచ్చుగా మెచ్చతగింది.

ఈనాటి సంఘానికి పట్టిన అనుచిత గ్రంథారిష్టాన్ని సరకపాటుగానైన అరికట్టుటలో వచన రామాయణములు పాలుపంచుకొంటున్నాయి. గతానుగతికమైన మూకలో వరిముల్లు వాసిగానైన మతిమంతులను పెడగాపెట్టకలుగుచున్న ఈ రామాయణమహాకావ్యానికి మనసార నమస్కరిద్దాము. ఆంధ్రదేశస్థ రామాయణ సంబంధి గ్రంథాల వెయ్యేండ్ల స్థితికి అద్దముపట్టే ఈ సిద్ధాంత గ్రంథానికి ప్రచార బాహుళ్యాన్ని కోరదాము.

పరమపురుషుడగుటచే ప్రార్థనీయుడు, మహాపురుషుడగుటచే మాననీయుడు, దండకారణ్య వర్తనుడగుటచే బంధువుడు అయిన రాముని పేరు సదాకాలము అర్పిత మానసులమై స్మరిస్తూ ఉందాము.

అట్లా ఉండడానికి ఇంపైన మార్గాలలో ఇట్టి గ్రంథగోష్ఠి ఒకటి.

లాసన్స్‌బే కాలనీ
విశాఖ.

(సం.) అంద్ర శేషగిరిరావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి,
M. A. Ph. D. D. Lit.
తెలుగు శాఖ
ఆంధ్ర విశ్వకళాపరిషత్
విశాఖ.

కోకిల కుహూరావమును అనుకరించుట లోకసహజము. వాల్మీకి కోకిల రామాయణ మధురాక్షరామ్నాయమును అనుసరించుట కవి లోకసహజము. కనుక రామాయణ రసతరంగిణి నిరంతరము సహృదయ హృదంతరములందు స్రవించు జీవనది కాఁగలిగినది,

రామకథ భారతమునందు భాసించినది భాగవతమునందు భావగతమైనది. దేవీభాగవతమునందును దేదీప్యమానమైనది విష్ణు, పద్మ, లింగ, స్కాంద, వరాహాది పురాణములందును పురస్కారమునందినది, చంపూకావ్యముగ వెలసినది. పద్యకావ్యముగ మెఱసినది. బహురూపకములుగ బహురూపము లందినది ఆధ్యాత్మవిశిష్టమైనది ఆనందవర్ధమైనది. వైదికవాఙ్మయమునందు మాత్రమేగాక బౌద్ధ, జైన వాఙ్మయములందును బద్ధమైనది. సంస్కృత ప్రాకృత భాషలందు మాత్రమేగాక సర్వదేశభాషలందును సంభావింపఁబడినది.

ఆంధ్ర సాహిత్యమునందు ఆదినుండి అద్యతనకాలము వఱకును రామకథ ఆరాధనీయమైనది. నన్నయ భారతము నాందీవాచకము పలికినది. తిక్కన ఉత్తర రామాయణము ఉపక్రమించినది ఎఱ్ఱన భారతమునందు 'విఖ్యాత మాధుర్యమనోహర' మైనది. వీడిగా సంక్షేపరామాయణము విరాజిల్లినది. ద్విపద కావ్యములుగా, చంపూకావ్యములుగా, ప్రబంధములుగా, ద్వ్యర్థికావ్యములుగా, అచ్చతెనుగు కావ్యములుగా నిర్వచన కావ్యములుగా. శతకములుగా దండకములుగా. హరికథలుగా, అంతర్గత విషయములుగా బహువిధభాసమానమైనది.

ఏవంవిధమైన రామకథారసదధిని మథించి తీసిన నవ్యనవనీతమీ "ఆంధ్ర వాఙ్మయము-రామాయణము" అను పరిశోధనగ్రంథము. పరిశోధకురాలు శ్రీమతి కోలవెన్ను మలయవాసిని తల్లి స్త్రీవాఙ్మయనిధి శ్రీమతి చింతామణిగారు ఉగ్గుపాలతో పట్టించిన కవితారసము తండ్రి వాఙ్మయ దురంధరుఁడు శ్రీ ఆంధ్ర శేషగిరిరావుగారు అక్షరాభ్యాసముతో అందిచ్చిన సాహిత్య పరిజ్ఞానము, తాను ఆంధ్ర విశ్వకళా పరిషత్ - తెలుగుశాఖలో అయిదు సంవత్సరములు చదివి సంపాదించిన పాండిత్య పాటవము రాశీభూతమైన రచన. అంతేకాదు, అయిదారు సంవత్సరములు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆయా గ్రంథములెల్ల స్వయముగ పరిశోధించి పిహెచ్ డి పట్టమునకు సమర్పించిన గ్రంథము. పట్టమాత్ర ప్రయోజని కాని పరిశోధన గ్రంథము తెలుగు రామాయణములకు నిలువుటంచుటద్దము. అవాల్మీకీయ వృత్తాంతములకు అచ్ఛపు మణిదర్పణము. వాని ఆకరములకు అందచందములకు అనర్ఘ రత్నముకురము.

అందు సర్వరామాయణములు సూక్ష్మేక్షికతో సర్వేక్షణ చేయబడినవి. తెలుగు రామాయణముల తేజః పుంజములు తేటతెల్లముగ సరళమైన, సరసమైన శైలిలో సంతరింపబడినవి. ఈ పేటికాంతర్గతరత్నమునకు ఇప్పటికి ఇనాలోకయోగ సంసర్గము కలుగుట సంతోషదాయకము.

ఒక చక్కని మరి చిక్కని రసచిక్కణమైన పరిశోధన గ్రంథమును పరిథవించిన ఆంధ్ర విశ్వకళా పరిషత్ - తెలుగుశాఖ అధ్యక్షురాలు డాక్టర్ కోలవెన్ను మలయవాసినికి ఆశీస్సు. "ఆంధ్ర వాఙ్మయము - రామాయణము" ఆంధ్ర రామాయణ వాఙ్మయరంగమునందు అగ్రేసరభాసమానమగునని ఆకాంక్ష.

(సం.) ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి

23-4-1980

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మున్నుడి

శ్రీమద్రామాయణము పర్వతములు, నదులు ఉన్నంతకాలము నిలిచియుండునని వాల్మీకి వచనము. నిలిచియుండుటే కాదు రచింపబడుచునే యుండుననుటకు ఆంధ్రవాఙ్మయము అద్యనిదర్శనము. తెనుగున రామాయణరచన సాగినంతగా తక్కిన గాథలు రచింపబడలేదనుట నిర్వివాదాంశము. వివిధ ప్రక్రియలలో రామాయణము తెనుగున శతాధికముగా విస్తరిల్లినది. విస్తరిల్లుచున్నది రామాయణము ఆంధ్ర వాఙ్మయ ప్రపంచమున విస్తరించిన విధానమును గూర్చి రామాయణ సారస్వతమును గూర్చి పరిశోధనచేయుమని సూచించినది మా తండ్రిగారు శ్రీ ఆండ్ర శేషగిరిరావుగారు. అప్పటికి ఈ విషయముపై పరిశోధన సాగకుండుట పోతనగారన్నట్లు నా పురాకృతపుణ్యవిశేషము. లోకారాధనీయుడయిన రాముని గాథను చదివెడు భాగ్యమబ్బినది. పరిశోధనావ్యగ్రహృదయులు ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తిగారి పర్యవేక్షణలో వారివద్ద తొలిసిద్ధాంత గ్రంథముగా 1971 లో పిహెచ్ డి పొందితిని. సిద్ధాంత గ్రంథములో "ఆంధ్ర జానపద సాహిత్యము - రామాయణము" అను శీర్షికలోని విషయమును అదేపేరుతో ప్రత్యేకముగా 1985 లో విశాఖలో స్వయముగా ముద్రించగలిగితిని.

మిగిలిన భాగమును ముద్రించుటకు తెలుగు విశ్వవిద్యాలయమువారు 5000 రూప్యములు సహాయమునొసంగి ప్రోత్సహించిరి. మొదటి 32 పేజీల గ్రంథము ముద్రించి వారికి పంపిన పెనుక ఆగ్రంథముద్రణ ఈ విశాఖలో కొనసాగు వెసలుబాటులేక మిన్నకుంటిని. ఆ తరుణములో అమలాపురములో ముద్రించిపెట్టెదమని మిత్రులు డా॥ బి వి రమణమూర్తిగారు ఈముద్రణ భారమును తాముఆనందంతో స్వీకరించిరి. రామాయణములో హనుమ పాత్రకుగల ప్రాముఖ్యమెట్టిదో, ఈ గ్రంథముద్రణలో డా॥ బి వి. రమణమూర్తిగారి సహాయ మట్టిది. ఈ విషయములో వారికి సర్వదా ఋణపడి ఉన్నాను. ముద్రణ విషయములో సూచనలిచ్చిన శ్రీపైడిపాలగారికి నాకృతజ్ఞతలు. ఆదిలో పర్యవేక్షణభారమువహించుటయే కాక అచ్చుతీరిన నేడు 'అభినందన' నందించిన గురుమూర్తులు ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తిగారికి నా నమోవాకములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆర్ధిక సహాయమునందించిన తెలుగు విశ్వవిద్యాలయమువారికి, ముద్రణ భారము వహించిన శ్రీ కాళ్ళకూరి రామంగారికి, ముఖచిత్రము ముచ్చటగా వేసి పెట్టిన చి॥ 'కూచి' సాయిశంకర్‌కి, రామాయణాల పట్టిక వ్రాసిపెట్టిన డా. వలసయ్యకు, నా కృతజ్ఞతలు.

జన్మనిచ్చుటతోపాటు నా జీవన మార్గమును రామాయణము వైపుగా మళ్ళించి నన్ను ధన్యురాలినిచేసిన నా తల్లిదండ్రులకు ఈ నా రచనను అంకితముచేయు భాగ్యము కలిగించిన ఆ రామభద్రునకు "మనసా వచసా" ప్రణమిల్లుచున్నాను.

- మలయవాసిని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ ఆంధ్ర శేషగిరిరావు　　శ్రీమతి చింతామణి

మధుమయ సాహితీ మార్గదర్శకులైన

మా తా పి త రు ల కు

అంకితము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Forwarded free of cost and with the Complements of,
THE DEPARTMENT OF EDUCATION
GOVERNMENT OF INDIA
NEW DELHI

ఆంధ్ర వాఙ్మయము రామాయణము

ప్రవేశిక

ఆంధ్ర వాఙ్మయమున రామాయణము వివిధరూపములలో, వివిధ ప్రక్రియలలో విస్తృతి నందియున్నది. కవిత్రయము వారిలో తిక్కన్న, ఎఱ్ఱనలు రామాయణము వ్రాసిరి. నన్నయ భారతారణ్య పర్వమున రామకథ ప్రస్తావన గావించెను. భాగవతమున పోతన రామకథ భక్త్యావేశముతో రచించియుండెను. పురాణముల పెక్కింట రామకథ యేదో తీరున వర్ణింపబడినది. కావున

1. భారత కవులు : రామాయణమనియు,
2. భాగవత కవులు : రామాయణమనియు,
౩. పురాణ కవులు : రామాయణమనియు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శీర్షికలనిడి ఆయాకథలతీరును, రచనా విధానమును వివరించి ఆ తరువాత తెనుగున రామాయణము తొలుత ద్విపదగా అవతరించుటచే

4. ద్విపద రామాయణములను,

అటునుండి వివిధప్రక్రియలలో రామాయణము తీరుతెన్నులు ప్రస్తరింపబడినవి. ఆయా ప్రక్రియా భేదములు.

5. కావ్యములు
6. ప్రబంధములు
7. ద్వ్యర్థి కావ్యములు
8. శుద్ధాంధ్రనిరోష్ఠ్య కావ్యములు
9. శతకములు
10. దండకములు.
11. యక్షగానములు.
12. హరికథలు
13. కీర్తనలు
14. నాటకములు
15. వచనములు

ముందుగ భారత కవులు - రామాయణము

భారతకవులు - రామాయణము

పింగళి సూర్యనార్యుడు రాఘవ పాండవీయములో -

ఉ. ఏయెడ నర్థగౌరవ సమృద్ధియు శబ్దవిశుద్ధియుం దిరం
బై యనవద్యతం బరగ నంధ్రవచస్స్థితి భారతంబు రా
మాయణమున్ రచించిన మహాత్ముల నాత్మ దలంచెదన్ జగ
ద్గేయుల నన్నపార్యునిఁ దిక్కసుధీమణి నెఱ్ఱసత్కవిన్. (1-4)

అనియు కళాపూర్ణోదయమున

చ. పలుకదలంప దవ్వులగు భారతరామకథార్థముల్ విశా
సిలఁగ నరంటిపండొలిచి చేతికి నిచ్చిన రీతి నాంధ్రవా
క్పులలితశక్తి నందఱకు సుప్రథితంబులు చేసినట్టి ధ
న్యుల నుతియింతు నన్నయ, బుధోత్తముఁ దిక్కన, నెఱ్ఱసత్కవిన్ (1-8)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని రామభారత కథలను రెండింటిని అరటిపండొలిచి ఆంధ్రజాతి చేతికిచ్చిరని ప్రశంసించి యున్నాడు. భారత రచనముచే కవిత్రయముగా పేరు బడసిన కవిత్రియము చేతిలో రామాయణ రచనావిధానము తీరు విమర్శింపదగినది.

నన్నయ, తిక్కన ఎఱ్ఱనలు భారత రామకథార్థములు వాక్సు లలితశక్తిని ఆంధ్రులందరికి సుగ్రథితములు చేసిరనికదా దానియర్థము. ఈ కవిత్రియమువారు భారతగాథతోపాటు రామకథను గూడ తెలుగు వారికి చెప్పియుండుట స్తుత్యార్హవిషయముగా పింగళి సూరన్న పేర్కొనుచున్నాడు

నన్నయ

భారతమున అరణ్యపర్వము ఉత్తరభాగమున అనుప్రసక్తిగ రామాయణగాథ ప్రథితమైనది. ఆకథ ధర్మరాజునకు మార్కండేయులు చెప్పినట్లు గలదు. అరణ్యపర్వములోని యేడాశ్వాసములలో మూడాశ్వాసముల పైన కొంత భాగము మాత్రిమే నన్నయ రచన. కాగా ఉత్తరభాగములోని రామాయణ రచన నన్నయకు దక్కలేదు.

అయినను నన్నయ భారతభాగమున అరణ్యపర్వమున రామాయణ గాథా ప్రశంస కలదు. అందలి ప్రయోగమునుబట్టి నన్నయ భావనలో రాముడు దేవుడుగా పొడగట్టును.

సౌగంధికహరణార్థము పోవుచున్న భీమునకు తారసపడిన హనుమంతునితో జరిగిన సంభాషణమున ప్రస్తావితమైన రామకథ నన్నయ రచనము.

క. అలఘుయశుం డిక్ష్వాకుని
కులవీరుడు రాఘవుండు గురు వచనంబుం
జలుప వనవాసియై తన
లలనం గోల్పడియె నట్టి లంకేశ్వరుచేన్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. సీతాన్వేషణపరులై
సీతి గపిపరివరు లరిగి నిరంతంబుగ సం
పాతి యను పక్షిచేత మ
హీతనయా వార్తలెల్ల నెఱిగి కడంకన్.

క. వారలు వారధి గడవగ
నేరక తారున్నయెడ ననిలసత్వమునన్
వారిధి లంఘించె మహా
వీరుఁడు హనుమంతుఁడనగ విందుఁగపీంద్రా! (అర. తృ-325, 26, 27)

వ॥ తొల్లి రఘుకులేశ్వరుండయిన రామదేవుండు రావణుండను రాక్షసుచేత నపహృత భార్యుండయి సుగ్రీవాది వానరుల నసంఖ్యాత సంఖ్యల వారిం దనకు సహాయుల చేసికొని సేతుబంధనంబున సముద్రంబు లఘించి సమరంబున రావణు వధియించి ... ... (అర. తృ వ. 324)

అరణ్య పర్వము ద్వితీయాశ్వాసమున నన్నయ చెప్పిన నలోపాఖ్యానము తెనుగునాట బహుళప్రచారమంది ప్రత్యేక ఖండకావ్యపు పరువము నందియున్నది. రామాయణగాథకూడ అతని రచనాపాకమున పడి యుండెనేని ప్రత్యేక ఖండకావ్య గౌరవము నందియుండెడిదేమో!

తిక్కన

ఆంధ్ర భారత కవిత్రయములో నన్నయ తరువాత పేర్కొనబడువాడు తిక్కన. అతడు నాలుగవ పర్వమైన విరాట పర్వమును దొట్టి భారతమును తుదముట్ట తెనిగించినాడు. కొరతపడియున్న మూడవ పర్వమును -/(అరణ్య పర్వమును)/- అతడు ముట్టలేదు. ఆ పర్వమున రామకథ గలదు. అది రామపట్టాభిషేక వర్ణనముతో పర్యవసితమగుచున్నది. అనగా నది యుద్ధకాండకథతో ముగియుచున్నదన్నమాట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భారతములోని మూడవ పర్వాంతర్గతమైన రామపట్టాభిషేక గాథకు తరువాతి కథ చెప్పుదమనియో లేక అప్పటికే తెలుగున ప్రత్యేకము ఆరుకాండల రామాయణము వెలసియుండుటనో తిక్కన ఉత్తరరామాయణ కథను రచించి యుండును.

రామ భారత గాథలు రెండును పూర్తి చేసిన కీర్తి ఆంధ్ర కవులలో మొదట తిక్కనకు దక్కినది. రెండింటను నతడు మొదటి భాగముల ముట్టక చివరి భాగములనే చేకొనినాడు. రామాయణము లోని యేడు కాండములలో చివరికాండమును, భారతములోని పదునెనిమిది పర్వములలో చివరి పదనైదు పర్వములను రచించి ఆతడు ఆంధ్ర సారస్వతమునకు రామభారతకథల విషయమై సమగ్రత్వము సంపాదించి స్తవనీయుడైనాడు.

ఉత్తర రామాయణము నతడు నిర్వచనముగ చెప్పియున్నాడు. అది యతని తొలి రచనము. తొలి రచనమైనను అందలి కవిత మలి రచనమైన భారత కవితతో దొరయు పాటిదేలయి ఉన్నది.

తిక్కన పూర్వరామాయణ కథను వదలి ఉత్తరరామాయణ మునే యాంధ్రీకరించెను. ఉత్తర రామాయణమునందలి కథ రావణాదుల జన్మ శౌర్య పరాక్రమాది వృత్తాంతములతో బాటు, సీతారాముల కేళీవినోదములు, సీతా పరిత్యాగము, విప్రబాలకుని మృతి, కుశలవులను రామునకప్పగించుట కూడా కలవు. ఇందలి రావణాదుల వృత్తాంతములకు శ్రోత శ్రీరామచంద్రుడు.

సంస్కృత మూలమునుండి తిక్కన కథా భాగములన్నింటిని స్వీకరింపలేదు. ప్రక్షిప్తములని పండితులభిప్రాయపడు సర్గలనన్నిటిని తిక్కన స్పృశింపలేదు. మూలమున గల 124 సర్గలలో డెబ్బదియేడు సర్గల యందలి కథా భాగమునే తిక్కన స్వీకరించెను. శ్రీరామ చంద్రుని ధీరోదాత్తతకు వలసిన ఘట్టములనే తిక్కన ప్రపంచించి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్రాసెను. కావ్యము మంగళాది, మంగళాంతము కావలయుననను రీతిని శ్రీరామచంద్రుని విజయకీర్తనముతో కావ్యము నారంభించి తత్పుత్రగాత్ర పరిష్వంగ సుఖంబుతో కావ్యమును ముగించెను. కౌసల్యాద్యంతః పురస్త్రీల కాలధర్మము, శ్రీరామాదుల నిర్యాణము తిక్కన ఆంధ్రీకరింపలేదు. జయంతి రామయభట్టు ఆతక్కంగల విశేషములను పూర్తిగావించెను.

నిర్వచనోత్తర రామాయణమున పదియాశ్వాసములు గలవు. అందు ప్రథమాశ్వాసమున నిరువదిరెండు పద్యములలో పూర్వరామాయణ గాథను వర్ణించెను. ద్వితీయాశ్వాసమాది అష్టమాశ్వాసము వరకు రావణాదుల వృత్తాంతమే గలదు. తక్కిన మూడాశ్వాసములలో సీతారాముల వర్తన వివరము గలదు అనగా నాయకుని వర్ణనకంటె ప్రతినాయకుని శౌర్యపరాక్రమాది వృత్తాంతములనే అధికముగా వర్ణించెను. అయ్యు నది నాయకోత్కర్షకే దోహద మొసగినది అంతటి పరాక్రమవంతుని సంహరించెననుటతో నాయకోత్కర్ష గలుగును.

దండి తన కావ్యాదర్శమున

వంశవీర్య శ్రుతాదీని వర్ణయిత్వా రిపోరపి
తజ్జయా న్నాయకోత్కర్షః కథనంచ ధినోతినః (1—22)

అని చెప్పియుండెను.

రావణాదుల వృత్తాంత సుదీర్ఘ వర్ణనము రాముని శౌర్యమున కుత్కర్ష కలిగించినది గావున ప్రతినాయకవర్ణన మిట సమర్థనీయమైనది.

అగస్త్యుడు కథారంభమున శ్రీరాముని 'దశాననదర్పదళన ! యేర్పడవిను చెప్పెద నంతయు సవిస్తారముగన్'- దశానన దర్పదళన! అని సంబోధించెను. శ్రీరాముడు విన కుతూహలపడినది రావణుని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దర్పము అట్టి తఱి కథకుడు దశానన దర్పదళన! అని సంబోధించుట తోడన ప్రతినాయకుని ప్రతిభటత్వము మాసిపోయినది. 'దశానన దర్ప ప్రశంస శ్రీరాముని దశాననదర్ప దళనత్వమున బర్యవసించినది.'

అగస్త్యు డీ కథ నారంభించి పూర్తిచేయుసరికి మధ్యాహ్నమైనది అనుష్ఠాన సమయమయినది. ఆ విషయము కథకుడగు అగస్త్యుడు శ్రోతల కెఱింగించువరకు వారలకు తెలియనేలేదు శ్రోతలను బట్టి కథ యెట్లున్నదో నెఱుగవచ్చునుకదా! అందు నా కథకున కా విషయమిట్లు తెలియును. కావుననే శ్రోతల నుద్దేశించి అగస్త్యుడు -

క. మసలితిరి విచిత్ర కథా
రసవృత్తిం దడవెఱుంగరాక యనుష్ఠా
న సమయమయ్యె నభోమ
ధ్య సమీపంబునకు దరణి యరదము వచ్చెన్ 7-13 4

మూలమున నీ కథ సూర్యాస్తమయ పర్యంతము చెప్పినట్లు గలదు.

కాని తిక్కన యట్లుగాక మూలమును సంస్కరించి ప్రధాన కథను 'రసోచితముగ సనతికాలమున శ్రోతలు 'దడవెఱుంగరాక' చెప్పెను.

ఇందు రంభారావణ సంవాదము పలువురు మెచ్చిన ఘట్టము. తిక్కన యీ ఘట్టమును మెలకువతో వర్ణించెను. రావణుని కామ మెట్టిదో వివరించెను.

సీతారాముల విహార సందర్భమున తిక్కన వర్ణించిన తీరు పరమోదాత్త శృంగారమునకు మకుటాయమానముగ నున్నది.

సీతారాముల సుదీర్ఘ వన విహారము రానున్న యాపదకు మొదటి మెట్టయినది. సీతా పరిత్యాగ ఘట్టమును పూర్వకవులలో తిక్కన, కాచవిభుడు విఠలనాథులు, పినవీరన, కంకంటి పాపరాజు పాకముమీఱ రచించిరి. ఈ నలుగుర రచనములలోను మహాకవి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మార్గమున తీర్చినది తిక్కన. కవిరాజు మార్గమున తీర్చినది కాచ, విరలులు. కావ్యమార్గమున తీర్చినవాడు ఒనవీరన్న. ప్రబంధపాక మున పోషించినవాడు పాపరాజు.

తిక్కన సీతాపరిత్యాగఘట్టమునకు పూర్వరంగమును మిక్కిలి మెలకువతో సంభాషణముల సంధ్యంగమగు గండములతో కావ్యార్థ సూచన చేయుచు నడిపెను.

మునుల గోష్ఠి పూర్తియైన వెనుక జనకాదులనెల్ల వీడ్కొలిపిన యనంతరము, భరతు డొకనాడు రాముని పాలనముగూర్చి యీక్రింది రీతిగా ప్రశంసించెను.

ఉ. చోద్యముగా సమానుషచోరచనల్ విలసిల్లె నెంతయున్
హృద్యముగాగ నామయవిహీనత నొప్పె దపఃప్రకర్షముల్
మాద్యదరాతి సంచరణ మార్గము లెల్లనుమాసె నెందు సా
వద్యులులేరు, బాలమృతివాదములేదు ధరిత్రినెయ్యెడన్ 8-14

శూద్రుని తపము, లవణవిజృంభణము. దేవతల సాధువాదములు, సీతాపవాదము, విప్రకుమారుని మరణము మున్నగు నంతరకథా వృత్తాంత మీ పద్యమున వ్యంగ్యముగ వివరింపబడినవి.

అల్లె సీతాదేవి గంగాతీర వనముల జూడ నిచ్చగింపగా నల్లె చూచివత్తువు లెమ్మని యనలేదు తిక్కనరాముడు.

ఆ. అనిన రఘువరేణ్యు డమ్మాటలకు నియ్య
కొని 'లతాంగి ! నీవు గోరినట్ల
చేయుటెంత పెద్ద ? శీఘ్రంబ యచటికి
బుచ్చువాడ' ననుచు నిచ్చమెఱసి. 8-90

అని సమాధానమిచ్చినాడు. చూచివత్తువు లెమ్మనుట సామాన్యము.

'శీఘ్రంబ యచటికి బుచ్చువాడ' ననుటయే తడవయినది. ఆమాట వెనుకనే దుర్ముఖుని మాటలు వినవచ్చినవి. అతి శీఘ్రంబ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉచటికి మరి తిరిగి రానవసరము లేని పద్ధతిని బుచ్చివైచినాడు. రామునిచే నిట్లు భావికార్య సూచకములగు పలుకులు ననిపించిన నేర్పు తిక్కనది.

శ్రీరాముడు సీతను పరిత్యజించిన విషయము 'పాలతోడ విషంబిడినట్లున్న,' దని తిక్కన వర్ణన.

లక్ష్మణుడు కళవళపడుటను సీత చూచినది. వివేక విశ్రుతాచారుడవగు నీవు దుర్వారమనోవ్యథను పొందుచున్నావు. నిక్కము పలుకు మనినది. తన ప్రకృతి సౌమిత్రి 'వివేకవిశ్రుతాచారుడని' సీతకు తెలియును.

శ్రీరాముని నిశ్చయమును వినిన సీత స్థితిని తిక్కన తీర్చిన పద్ధతి మహాకవులకే సాధ్యము. ఆస్థితిలోని సీత పాఠకుల మనముల నాకట్టుకొనును.

క. పలుకుడిగి పెద్దప్రొద్దా
కల దృష్టి మఱది(జూచు(, గొండొక నవ్వుం
దలయూచు, ముక్కుపై నం
గుళ మిడు వెఱగందు, వగలకుం గొలువిచ్చున్. 9-11

వగలకు కొలువిచ్చిన సీత 'ఇడుములు గుడువగ బుట్టిన యొడలిది' యని సమాధాన పడినది.

సీతా పరిత్యాగ ఘట్టమున సీత రామునిగూర్చి పల్కిన పలుకులు ధీరోదాత్తయగు నారీమణి పలుకులు. ఆ ధీరోదాత్త వచనములు ప్రయోగించుట తిక్కన తీర్చిదిద్దిన సీతమ్మకే తెలియును.

రామాయణమును గూర్చి తిక్కన భావములు దశమాశ్వాసమున వాల్మీకి మాటలుగా వివరించియుండును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుశలవులకు రామాయణమును చెప్పి దానిని పాడవలసిన విధానమునుగూడ వాల్మీకి వివరించెను.

ఉ. గేయరసంబు నింపున, నకల్మిష వర్ణములందు. మాగధ
శ్రీయలవడ్డ కోవిదుల చిత్తము లార్ద్రితఁ బొందునట్లుగా
నీయెడ సద్వరాగతము నీంద్రినరేంద్రుల పాలికేఁగి రా
మాయణ మర్థిఁ బాడుఁడు సమాహితమానసవృత్తి నిత్యమున్ (10-111)

కుశలవుల గానమును గూర్చి తిక్కన

రాము చరితంబు గేయాభిరామ మధుర
పదవిలాసమనోహర భావభంగిఁ
జతురవాక్యార్థ సువ్యక్త సరసలీల
వివిధగతిఁ బాడుచున్న యయ్యవసరమున (10-119)

మహాకవి వాల్మీకి, రామాయణ రచనముతో తన జన్మ ధన్యత గాంచె నని పల్కెను. ఆ పల్కులు తిక్కన పల్కులనిపించును.

......"మీ కృపామహిమ గావ్యము యోజ్జ్వలమూర్తిదాల్చి పా
వనముగ జేసి నాదు లఘువర్తనమున్, భువనంబు లాదరం
బున గొనియాడునింకనను, బుణ్యుడనైతి ద్విలోకపూజితా!" (10-125)

ఆంధ్రవాఙ్మయమున ఉత్తరకాండమును మాత్రము ప్రత్యేకముగ వ్రాసిన వారికి తిక్కన ఆచార్యుడు. తిక్కన ఉత్తరరామాయణమునే వ్రాయుటకు గల కారణము వివరించెను. ఆ వెనుక పలువురు కవులు తమ రామాయణ రచనమును సమర్థించుకొనుట పరిపాటియైనది.

మహాకవి తిక్కన ఉత్తరరామాయణ రచనకు చెప్పినకారణము-

క. ఎత్తఱినైనను ధీరో
దాత్త నృపోత్తముడు, రామధరణీపతి స
ద్వృత్తము సంభావ్యమగుట
నుత్తరరామాయణోక్తి యుక్తుడనైతిన్ (1-11)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధీరోదాత్త నృపోత్తముడు రాముడని తిక్కన మరల సిద్ధాంతీకరించెను.

తెలుగు నుడికారపు సొంపును పెంపుచేసిన పేరు తిక్కనది. ఆ పేరు తిక్కనకు నిర్వచనోత్తర రామాయణ రచనమే యీయగలదు.

రాముడు రావణుని 'చేసెత్తుకు గాకుండగ' జంపెనట. విషయము 'అలచేత నిడినయట్లు' చెప్పవలెనట. రక్కసులు 'మోములు గంటుపెట్టు' కొనిరట. రావణుడు దేవతలను 'చెవులు పట్టి యాడించు' నట వారి 'చేతుల' తీటకు మందు సేయు' నట. రావణుతో కయ్యము 'పులి మీసాల నుయ్యాలలూగుట' యట. రంభతో 'నీళ్లుం బట్టున నేయిమ్ముందొకో' అని ప్రశ్నించినాడు రావణుడు. సీత దృష్టిలో రామునకు 'యొడల్ సిడిమినపాలువచ్చు'. భగవంతునిగూర్చి 'దయ్యము నెత్తి కోలు తుడదాకెడు' నని తిక్కన ప్రయోగము-ఇట్టి ప్రయోగములు కావ్యమున పెక్కులు.

తిక్కన వదలిన శ్రీరామ నిర్యాణము మున్నగు ఘట్టములను జయంతి రామయ్యభట్టు పూర్తి గావించెను. జయంతి రామయ్య తన రచనమును శ్రీరామునికి కృతి యిచ్చెను. తిక్కనవలె నీతడు నిర్వచనముగ రచన సాగింపలేదు తిక్కని దిగవిడువ తాను పూరించిన భాగము చక్కని దేవళము తుదను స్వర్ణఘట్టము పెట్టినమాడ్కి యుండునని తన కావ్యమున చెప్పికొనినాడు.

ఉ. తిక్కనసోమయాజి మును తెల్గున నుత్తరకాండ చెప్ప యం
దొక్కటి చెప్పడయ్యె గడునొద్దిక నేరచియించవేడ్కచే
నిక్కము సంస్కృతంబు వినినెమ్మది భక్తిని నేరచించితిన్
జక్కని దేవళంబు తుదస్వర్ణఘటంబిడు పోల్కిదోపగన్

తిక్కన నిర్వచనోత్తరరామాయణమునకు జయంతి రామయ రచనము పూరణము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎఱ్ఱన

భారతకవులలో తిక్కన తరువాత పేర్కొనబడువాడు ఎఱ్ఱాప్రెగడ. అతడు కూడ రామకథను రచించినవాడే. అందువలననే అతడుకూడ తిక్కనవలె ఆంధ్రావళిని రామాయణ భారతచారుతర కథాసుధాప్రసన్న మనఃపంకేరుహముగా చేసినాడననగును.

భారతారణ్యపర్వశేషపూరణము వలన భారతకవుల వర్గమునకు చేరినట్లే అపర్వాంతర్గత రామాయణరచనము వలన రామాయణకవుల వర్గమునకు కూడ ఎఱ్ఱాప్రెగడ చేరినట్లు చెప్పవచ్చును. ఈ సంగ్రహ రామాయణ రచన మాత్రముననే కాదు. అతడు రామాయణమును ప్రత్యేక మహాకావ్యముగకూడ రచియించియుండుట మఱువకూడని విషయము.

ఎఱ్ఱాప్రెగ్గడ వంశీకుడు చెదలువాడ మల్లయ కవి ఎఱ్ఱాప్రెగ్గడ రామాయణమును గురించి - తన విప్రనారాయణ చరిత్రలో -

"వల్మీకభవు వచోవైఖరి రామాయ
ణంబు నాంధ్రప్రబంధంబుఁ జేసె" వి. 1-12

ననెను. దీనినిపట్టి ఆంధ్రభారతము వ్యాసభారతమునకు అనువాద మైనట్లే ఈ రామాయణము వాల్మీకి రామాయణమునకు అనువాదమని యనుకొనవలసియుండును.

ఎఱ్ఱాప్రెగ్గడ ఈ రామాయణమును ప్రోలయవేమారెడ్డి ప్రేరణమున రచియించినట్లు హరివంశములోని -

"చేతోమోదమెలర్ప రామకథ మున్ జెప్పించి యత్యుత్తమ
ఖ్యాతిం జెందితినింకనుం దనియనేఁ గావ్యామృతాస్వాదనన్" హరి:1-39

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అను పద్యపాదము వలన తెలియుచున్నది.

'కావ్యామృతస్వాది' యైన పోలయ వేమారెడ్డి యే కథ చెప్పించుటచేత సత్యుత్తమ ఖ్యాతి నందెనో యట్టి ఎఱ్ఱాప్రెగ్గడ రామకథ ప్రశస్తప్రబంధమై యుండియుండును. ఆ కవి యితర రచనము లైన భారతారణ్యపర్వశేషము, హరివంశము, నృసింహపురాణముల రచనా విశేషముల ననుభవించుచున్న మనకు అతని రామాయణము నేడుప లబ్ధము కాకున్నందుకు విశేషవిచారము కలుగకమానదు.

ఇట్టి విచారముతోడనే శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ఎఱ్ఱాప్రెగ్గడ రామాయణమును గురించి విశేషపరిశోధన సలిపి చక్కని విమర్శకవ్యాసము నొకదానిని భారతి మాసపత్రికలో ప్రకటించి యున్నారు.

అందుండి సుదీర్ఘము లయినను సందర్భోచితలయిన భాగముల నెత్తి యుదాహరించుచున్నాను.

అందలి ముఖ్యాంశములు

కూచిమంచి తిమ్మకవి సర్వలక్షణసార సంగ్రహమున ఎఱ్ఱాప్రెగ్గడ రామాయణములోనివని యీక్రింది పద్యముల ముదాహరించినాడు.

ఉ. అంగముతోడఁగట్టుమిట యజ్ఞ విఘాతక చోరునెందుపో
వంగలవాఁడ వింక నిటు వైశమ తాపసవేషధారివై

ఉ. సందడి యధ్వరక్రియ కసంగత మేని బలంబుతోడఁబెన్
గ్రిందదియేల యేన తగఁగాన్మక హస్తుఁడనై కడంగిమీ
ముందఱ విల్చెదన్ గ్రితువు ముట్టకయుండఁ బ్రిచండదైత్యరా
జిందగ దవ్వుపొల వెసఁజించెదఁ బెంచెద మీకు మోదమున్

చ. అనుటయు మంత్రిమాటకుఁ బ్రియంపడి యాతనినాదరించియ
మ్మనుజ కులేంద్రుఁడు ... ...

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉ. సూద్వారు నొక్కచందము మనోగతి సైరణచేసి నన్ను నా
సర్వకులంబు నుత్తమ యశంబున నుంచితిరమ్మలార, మీ
ఉర్వి నిపాటియేయబల లొండొరు దేవతలున్ బటుత్వమా
నిర్వహణంబొనర్చుటకు నేరరు మర్త్యులఁ జెప్పనేటికిన్

చ. అనఘ యకంపమై విమలమై పరిపూర్తియు లోఁతుఁదియ్యమున్
ఘనతయుఁ గల్గినజ్జన మనస్సదృశస్థితిఁ జాలనొప్పు మీ
టినయది యన్నదీజలము తేపును మంచిది ... ...

ఉ. కోఱలు నుగ్గునుగ్గయిన కూర్మరఫణీంద్రుగతిన్ దరంగముల్
మాటిన భూరివారిధిక్రమంబున రాహుకరాళవక్త్రమున్
దూటిన తీవ్రభానుక్రియదుర్బలసైన్యతఁ బుత్రహీనతన్
గీటి పతాభవాభిగతిఁ గీడ్పడి భూపతినెమ్మనంబునన్

శా. తాఱంగ్రాగిననేల తంపఱగఁ బాతాళంబు దాఁకన్ జనం
దూఱం జల్మరి మిన్ను దాఁకి తరఁగల్ తోరంబులై నల్గడల్
పాఱంబెల్లుగ నేఱులుబ్బఱముగాఁ బైపైననీరెక్కఁగా దై
వాఱన్ జెర్వులుచెన్నుమీఱె నఖిలప్రాణుల్ ముదంబందగాన్

క. నూఱు చెఱంగుల నెఱసులు
మీఱఁగ నీవిభ్రమములు మెఱయించి మునిం
గాఱగఁ జేయుము మేనక
చూఱ కొనదె యతని తెలిపిసొమ్ములు మున్నన్

మ. చెఱకుందోఁటలఁబెంచి శాలిమయ సుక్షేత్రస్థలుల్ నించియ
క్కఱలేకుండగఁ బూగనాగలతికాకాంతారముల్ ప్రోచి యే
డ్తెఱనంతం గుముదోత్పలాళివనవాటీ కోటిఁ బాటించి పె
న్జెఱువుల్ వాల్చెంబురంబు నల్దెసలఁ బ్రస్ఫీతంబు పూర్ణస్థితిన్

కూచిమంచి తిమ్మకవి గోదావరి మండలమున పిఠాపురమునకు చేరువను కందరాడ, చంద్రమపాలెము' అను గ్రామముల వసించెను. అత డుదాహరించిన యెఱ్ఱాప్రెగ్గడ రామాయణ పద్యములు ఇతర లక్షణగ్రంథముల నుండి సేకరింపబడినవి కావు. అతడు స్వయముగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గ్రంథమును పరిశీలించి యుద్ధరించినవే. ఆగ్రంథమునుండి యిన్ని పద్యముల నితరలాక్షణికులెవరు నుదాహరింపలేదు. ఇప్పటికి 190 ఏండ్లనాడు గోదావరి మండలమున కూచిమంచి తిమ్మకవి యింట ఎఱ్ఱాప్రెగ్గడ రామాయణము సురక్షితమై యుండెనని దీనివలన దెలియగలదు.

ఎఱ్ఱాప్రెగ్గడ రచనముతో నీకవి స్తుతి పద్యమొక ప్రాచీన పద్య సంకలనమున గానవచ్చినది.

శా. సారోదార సమంచిత స్ఫురదురుస్ఫాయల్ల సల్లాలిత
(స్ఫారంబుల్ పెః) సంద్రిప్పిపెట్టుచును శబ్దద్రవ్యహీనుల్ సదా
తారుం జెప్పితిమంచుం జెప్పికొనుటల్ తప్పే నిరాఘాట వా
సౌరభ్య ప్రతిభా విజృంభితులు మెచ్చర్ గాక యానందము
ఇది యెఱ్ఱాప్రెగ్గడ రామాయణ కృత్యవతరణికలోనిది కావలెను.

కూచిమంచి తిమ్మకవి గాక మఱికొందఱు లాక్షణికులును ఎఱ్ఱా ప్రెగ్గడ రామాయణములోని పద్యములను తమ లక్షణగ్రంథములం దుదాహరించినారు.

అట్టివి మఱికొన్ని యీక్రిందివి
గణపవరపు వేంకటకవి ప్రయోగరత్నాకరము -

క. ధాత్రీసుర సేవారతి
ధాతృశ్రుతి గురూక్తి పాలబంధురమతిదు
శ్శాత్రితహరణ చణస్థితి
మిత్రానందకరవిహృతి మీయం దమరున్
"బాలసుధాంసు నిటాలుని నవసుధాలాపముల్ వినవలె ననెదునాస"
క. అదశరథసూనుండు ప
యోధిజలంబింకనేసి యొకశరములం గ్రి
వ్యాది విభులు నిమిసీతను
మోదంబునం జేకొనిరిపిపుంగవుతోడన్
(ఎఱ్ఱాప్రెగ్గడ సంక్షేపరామాయణము)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గణపవరపు వేంకటకవి ఎఱ్ఱాప్రెగ్గడ సంక్షేపరామాయణము లోనివిగా నుదాహరించిన పద్యములు ప్రశస్త రచనముకలవి కావు. అతడు ప్రబంధరత్నాకరమున కొన్ని లక్షణములను గల్పించి వానికి లక్ష్యపద్యములను ప్రసిద్ధకవుల గ్రంథములలోనివిగా గొన్నింటిగల్పించి యుదాహరించినట్లున్నాడు. ఉతడుదాహరించిన ఎఱ్ఱాప్రెగ్గడ రామాయణములో గ్రంథారంభ భాగమగు సంక్షేపరామాయణములోని వయినను కావచ్చును. అంతేకాని ఎఱ్ఱాప్రెగ్గడ సంక్షేపరామాయణ మని వేఱొక గ్రంథమును రచియించి యుండ డనుకొందును.

ఎఱ్ఱాప్రెగ్గడ తన తండ్రి సంస్కృతాంధ్ర కవితావిశారదుడు సూర్యసుకవియని తన గ్రంథముల జెప్పికొన్నాడు. సూర్యకవి కృతము సంస్కృతమున సంక్షేపరామాయణ మొకటి యముద్రితము కలదు. ఆసూర్యసుకవి మన యెఱ్ఱాప్రెగ్గడ తండ్రియగునేమో! ఆ సంస్కృత సంక్షేపరామాయణమునకు ఎఱ్ఱాప్రెగ్గడ రామాయణమునకు సంబంధ మేమైనా గలదేమో - ఎఱ్ఱాప్రెగ్గడ రామాయణము దొరికినప్పుడు తెలియవలెను.

ఇపుడు సముద్రితమై వెలసియున్న భాస్కరరామాయణమున గూడ ఎఱ్ఱాప్రెగ్గడ రామాయణ పద్యము లనేకములు చేరియున్నట్లు తెలియవచ్చుచున్నది.

భాస్కరరామాయణము వావిళ్ళవారి ముద్రణమున యుద్ధ కాండములోని ఈ క్రింది పద్యము 'ఎఱ్ఱాప్రెగ్గడవారి పద్యమని ప్రతీతి' అను ఉద్ఘోషితతో కానవచ్చెను.

ఉ. తప్పెడు గంటులం గురుపుదేతెడు నెత్తురురాక మున్నయే
నొవ్వియు నేవికారము మనోగతిఁజెందక మున్నసాయకం
బవ్వలఁబోకమున్న మకుటాట్టవిఘట్టవిరావమొప్పగా
నువ్వన నుప్పతిల్లె నసురోద్వహమూర్ధచయంబు గ్రక్కునన్

(ప. 1164)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అదిచూచి వ్రాతప్రతులను పరిశీలింతునుగదా ఉదాహృతమైన యీ పద్యము ఎఱ్ఱాప్రెగడవారిదని యుండుటమాత్రమే గాక దీని పూర్వ పద్యము.

ఉ. ఉన్నవి యున్నయట్ల తలలుర్వికిడిగ్గి శిరఃప్రవాహముల్
మున్నొకసారె నిండురెగ మోపిన సాయకమల్లె యుండఁగాఁ
గన్నెఱఁ దూపువెల్లి యని ఖేచరకోటి నుతించె నంచితో
త్పన్న దశాస్యరాఘవ తపః కరలాఘవ చిత్రసంపదల్

అను పద్యము భాస్కరుని వారిదనికూడ గలదు. ఈ పద్యములు పెక్కు ప్రతులలో గానరావు. కొన్ని ప్రతులలోనే కలవు. ఇవి రాముడు రావణుని తలలు తెగగొట్టు ప్రకరణము నందలివి. యుద్ధకాండలోని యీ భాగము అయ్యలార్యుడు పూరించినది. ఈ భాగమునకు భాస్కర రచనము నేడు కానరాదు

7811

భాస్కరుడు కడముట్ట నారణ్యకాండము రచించినట్లుప్రతీతియు లేదు. ఇందు భాస్కరరచనముగ పద్యముండుటను బట్టి చూడగా భాస్కరుడు యుద్ధకాండమును కడముట్టరచించెనని యేర్పడుచున్నది. ఇవియేకాక, యుద్ధకాండమున మఱికొన్ని పద్యములు కొన్నిప్రతులలో మాత్రమే యధికముగా గానవచ్చుచున్నవి. దొరికిన యుద్ధకాండ ప్రతులనెల్ల పరిశీలించినయెడల నట్టివి మఱికొన్ని పద్యములు గూడ భాస్కరునివిగనో ఎఱ్ఱాప్రెగ్గడవిగనో వేర్పడగలవనుకొందును.

అరణ్యకాండమున ముద్రణములందు ప్రధాన పాఠముగ గ్రహింపబడిన గ్రంథభాగములు తాళపత్ర ప్రతులలో సాధారణ ముగా దొరకుచున్నవనియు పాఠాంతరముగా నధఃకరింపబడినవియు నగు గ్రంథభాగములకంటె ప్రశస్తరచనము కలవి.

ఇట్టి సందేహముతో నేను చికాకుపడుచుండగా డాక్టరు నేలటూరి వేంకట రమణయ్యగారు తమకానెగొందిలో నొక భాస్కర రామాయణపు దాళపత్ర ప్రతి దొరకెననియు అందారణ్యకాండమున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎఱ్ఱాప్రెగ్గడ కృతములుగా కొన్ని పద్యములు కానవచ్చెననియు తెలిపి యీక్రింది పద్యములను నాకు జూపిరి.

ఉ. అనెటజోదుకేలు దొనఁ గై నిగుడించుట యమ్ముమౌర్వీసం
ధానము సేఁత నిండఁదెగఁదార్చుటవి లక్ష్యము సేయుడే యుఁడున్
గాన నజసృమండలిత కార్ముకి మొక్కటి గంటఁగంటిన
ద్దానవ దీర్ఘదేహసముదాయ నిరంతరపాత వేగముల్

స్రగ్ధర. కరణీయానంబునవ్వున్ గలిననలతికాకార మంగంబు చంద్రున్
బురుణించన్ మద్దుమోముఁ బురహదళములఁ బుబోలు, గన్నుల్విపంచీ
స్వరసంకాశంబు పల్కున్ జలదశినిచయస్పర్ధియైనుండు వేణీ
ధరమాతన్వంగి క్రింద ప్రముఖ నిఖిల దిక్పాలకాధీశౌర్యా.

చ. అలినిభవేణి చంద్రసదృశానన యుత్పలపత్రనేత్ర కో
మలలతికాభిరామభుజమంజులపృత్తలసత్కుచద్వయీ
కలిత సుమధ్య హృద్యకటికామ్యతరోరువు రమ్యజంఘయు
జ్జ్వల చరణాబ్జతద్వనిత జానకినా విలసిల్లు రావణా:

ఈమూడు పద్యములతోపాటు తక్కిన అరణ్యకాండరచనా భేదములెల్ల గూడ ఎఱ్ఱాప్రెగ్గడ రచనము కావచ్చునేమో యనికూడ నేననుమానించుచున్నాను.

అయోధ్యాకాండమునగూడ రచనాభేదములు చాలగా గలవు. అందు గూడ గొన్ని ఎఱ్ఱాప్రెగ్గడ పద్యములుండునేమో! ఇట్లు భాస్కర రామాయణ గ్రంథభాగములెన్నో చిక్కులతోనున్నవి. అవి యెల్ల జాగ్రత్తగా బరిశీలించి యిదమిత్థమని నిర్ణయింపవలసి యున్నది. భాస్కరరామాయణమున ఎఱ్ఱాప్రెగ్గడ రచనములు గొన్ని చేరియుండుట తథ్యము.

ఈనడుమ నేను ప్రాచ్యలిఖితశాలలోని యొక సంకీర్ణతాళపత్ర సంపుటమును పరిశీలించుచుండగా అందు రామాయణ యుద్ధకాండమున పద్యములు ముప్పది కానవచ్చినవి. చదువగా నవి ప్రసిద్ధములైన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాస్కర రామాయణాది గ్రంథములలోనివిగా తోచలేదు. భాస్కర రామాయణమును, భారతారణ్యపర్వాంతర్గత రామాయణమును భాగవతాంతర్గత రామాయణమును, మొల్ల రామాయణమును, రామాభ్యుదయమును, ఘనగిరిరామకవి సకలవర్ణనాపూర్ణ రామాయణమును పరిశీలించి చూచితిని. ఈ కానవచ్చిన ముప్పది పద్యములు నందెందును గానరాలేదు. ఈ పద్యములుగూడ ఎర్రాప్రెగ్గడ రామాయణములోనివి కావచ్చు ననుకొనుచున్నాను. అవి యీ క్రింద చూపుచున్నాను.

చ. అనిలజ రావణానుజులు హస్తములన్ గయిదండగొంచు గ్రి
క్కున జనుదెంచి, భానుజుడు గొల్వసుఖంబుననున్న రామచం
ద్రుని గని పాదముల్ శిరముతో నొలయన్ బ్రణమిల్లి లేచి ని
ల్చిన యెడనెమ్మొగమ్ము వికసిల్లి విభీషణుడుం బ్రియంబునన్

ఉ. తమ్ముడఁ! నేఁడు నాకుఁ బ్రమదంబు ఘటిల్లె దశాస్యనందనుం
డిమ్మెయిఁ గూలుటన్ మనకు నింకజయంబగునంచు సిగ్గులోఁ
గ్రిమ్మఁగ నున్న లక్ష్మణుని గ్రక్కున నంకమునందుంచి వ
క్షమ్మునఁ జేర్చుచున్ శిరముసారెకు మూర్కొనుచుం గ్రమంబునన్

చ. కరముల నవ్విభుండతని గాయము లంటుచునూర్పు పుచ్చుచున్
బురఁబుర బొక్కుచున్ శిరము మూర్కొని యెంతయు నూఱడింపుచున్
దురమున లెస్సగూల్చితివి దుర్దముఁడైనవిలోధి పంక్తికం
ధరుఁడును నింకఁ గూలునని నామదినిశ్చయ బుద్ధినొందెదన్

చ. మసలక రామరావణులు మార్కొనియుద్ధము సేయుచుండగా
నిసితశరంబు లొండొకటి నేర్పునఁ ద్రుంచుచు నుగ్రశక్తిమై
దశశిరుమస్తక ప్రతతి దాఁకినఁ జిత్రము దుల్లునూపుమై
నుసిరికమ్రానిమీదఁ బిడుగూనినఁ గాయలుడుల్లు నాకృతిన్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉ. అక్కట ధూళిధూస్రింగుడయి యంగము నెత్తుటఁదోఁగి వేదనన్
స్రుక్కుచు ధాత్రిపైఁ బొరలుచున్ బడిలక్ష్మణుఁ డిట్టులుండ నా
కెక్కడి యుద్ధకాంక్ష యిఁకనెక్కడి విక్రమగౌరవ క్రమం
బెక్కడి ప్రాణమెక్కడి మహీసుత యెక్కడిరాజ్య సంపదల్

ఉ. కందక గాజుదూలక మొగంబు వికాసముఁజెందెఁ జేతులీ
యందములైన కాఞ్చనరుణాంబురుహంబులలీలఁ జూడఁ జె
న్నొందెదు జీవహీను లిటులుండరు ప్రాణముతోడ నున్నవాఁ
డిందు సహోదరుండు ధరణీశ్వర! నీకువిషాద మేటికిన్

చ. మనమున నిశ్చయించి పవమానతనూజుఁడు మూఁడుమాఱులే
షణఁ గదలించి యంబుధరముంబలె నీలరుచిం జెలంగుత
ద్వనగిశృంగమున్ విడిచి కైకొని పై కెగురంగవైచి యా
చినిలువఁబట్టుచున్ వెసనుషేణుని జేరఁగవచ్చి యచ్చటన్

ఉ. అతని రౌద్రిరేఁగని యబ్ధిగలంగె జలించెశైల మౌ
త్పాతిక వారిదంబులతిదారుణరావములై జనించె ధా
త్రీతలమెల్ల బిట్టదరె దిక్కులు వ్రీలె సమస్తభూతముల్
భీతివహించె డెందమదరెన్ రజనీచర లోకభర్తకున్

చ. అనయము సర్వభూతములయందును గోద్విజులందు శైలకా
నన గగనాఖిలాసఘసత్వము మించ సహస్రపాదలో
చనశతశీర్షమూర్తివయి సాగరగతిన్ వసియించి సాద్రికా
వనియు సమస్తభూతముల వారివహింతువు నీవెరాఘవా

మ. తరుణాదిత్యనిభద్యుతిన్ మెఱసి రక్తశ్రీచ్ఛటాశాటికా
ధరయుం దప్తసువర్ణభూషణయు సుద్యన్నీల ధూమాభ్రబిం
దుర ధమ్మిల్లయు నా విదేహతనయన్ దొల్తొల్తబెన్మంటలోఁ
శౌరనేతెంచిన రూపుతోన జగముల్ సోద్యంబునన్ జూచినన్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చ. అవనిజనంబులెల్లను దశాననను నంతిపురంబునందుఁ బె
క్కువుదివసంబులున్న జనకాత్మజ శోధితఁ జేయకీ యనా
ర్యవిహితవృత్తిఁ దెచ్చె రఘురాముడు బాలిశుఁడంచు నెంచనా
భువనములెల్ల నమ్మకుఁడొ యిటు సేసితి హవ్యవాహనా

చ. ప్రకట పరాత్మతేజమున రక్షితయా మిథిలాధిరాజక
న్యకను బయోధివేలఁ బలెనాళరుఁడెందు నతిక్రమింపఁడె
న్నికకును నిప్పువంటి మహనీయచరిత్రము గల్గినట్టి జా
నకిని దరఁబె వానికి మనంబున నేనియుఁ జుల్కఁజూడఁగాన్

ఉ. వైరిజయంబుగాంచి బలవంతుల మిత్రులఁగూడి దేజమున్
సారయశంబులన్ గనిననాడు సమాగమనంబు నీవు సొం
పారగఁ జెప్పుచో నతని యావన వర్ణ విలోకనేంగితా
కారవచో విశేషముల కైవడి నేర్పునఁ జూడు మేర్పడన్

మ. అతులంబై పశపర్తియై రథతురంగానేక పాకీర్ణమై
పితృపైతామహమైన రాజ్యముమదిన్ భేదింపగాఁ జేయుసం
తల మెవ్వానికినైన రాజ్యఫలమాత్మన్ గోరినన్ గైకయీ
సుతుఁడే యేలుచుముందు గాక విపులక్ష్మీతలంబంతయున్

చ. అతఁడదరించు శస్త్రముల యారవముల్ శరపుంఖ ఘాతమా
డుతనులు గమ్మినన్ గులగిరుల్ గదలెన్ బయోనిధుల్
క్షితివడఁకెన్ మనంబున జలించిరి పన్నగలోకవాసులు
న్నతరుచిఁ బాసిమాసెదినవాథుఁడు మందటిలెన్ సమీరుఁడున్

చ. వడి నమరేంద్రముక్తమగు వజ్రములీల యుగాంతకాలుకై
వడిఁ బరితెంచి రావణునివక్షముగాడి ధరిత్రిమూలెఁ బ
ల్వడి గళకంతు ద్రుంచి రఘువీరుడునేఁదనిమేలువార్తయే
ర్పడ ఫణిలోకవాసులలరన్ వివరింపఁగ నేఁగెనో యనన్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శా. అప్పణ్యప్రీతిఁ బట్టినప్పుడె తదీయంబై యనిర్వార్యమౌ
క్రోధాగ్నిన్ మసిగాక నీవునికి రక్షోనాథ లోకంబునన్
బాపాత్ముండగువాఁడు పాపఫలమున్ బ్రాప్తవ్యకాలంబునన్
బ్రాపించెన్ నిజపాపకర్మఫల మిబ్భంగిన్ నిముంజెందుటన్

చ. సవితృఁడు, చంద్రుడున్, దిశలు, సంధ్యలు, రేఁబగళ్ళుగాలియున్
భువియును నాదిగా సకలమున్ గనుసాక్షులు వీరెఱుంగనేఁ
బ్రవిమలసద్గుణోత్తర దురాపరిభూషితనై తినేని హ
వ్యవహుఁడు నన్ను నిప్పుడు దయాయతచిత్తత। బ్రోచుఁగావుతన్

శా. ఆరీతిన్ భువనత్రియిన్ గలుగువా రత్యంత శోకార్తులై
ధీరత్వంబు పరిత్యజించి యల ధాత్రీనందనంజెందు దు
ర్వారాపన్నత యెంచుచున్ బలుక దద్వాక్యంబు లాలించుచున్
ధారాశ్రుకులతో మనంబెరియఁ జింతన్ రాముఁడున్నత్తటిన్

చ. బలుని గబంధునిన్ నిశితకాండములన్ దునుమాడి వానిప
ల్కులు విని ఋష్యమూకమునకున్ జని భానుజుఁగూడి వాలిను
జ్జ్వల బలుఁగూల్చి యర్కసుతువానరరాజ్యమునందునుంచి య
య్యలఘుఁడు పంపెభూమితనయన్ వెదకన్ గపివీర కోటులన్

చ. నిరుపమమూర్తి రామధరణీపతి శోభనవేళ నాడిర
చ్చరపువఁబోండ్లు కిన్నరులు సారెకుఁ బాడిరిదేవదుందుభుల్
మొరసెను ధాత్రిసస్యములు మోహనలీలవహించె వృక్షముల్
వరసురభి ప్రసూనఫలవర్గములన్ విలసిల్లె నెంతయున్

చ. అని కొనియాడుచున్ జలరుహాక్షులు సేసలుమీదఁ జల్లగాన్
ననఘచరిత్ర। రామ। సుగుణాకర। వర్ధిలుమంచుఁ బేరులె
ల్లనుదనచుట్టుఁగొల్వఁగ నలంకృతమైన రథంబుపై ముదం
బున భరతాగ్రజుండు రఘుపుంగవుఁడీగతి వైభవంబులన్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చ. జలనిధిగట్టి మించు కపిసైన్యముతో వనరాశిదాటి దో
ర్బలమున లంకపై విడిసి రావణముఖ్య నిశాటకోటులన్
గలన జయించి భూతనయ గ్రమ్మఱఁ గైకొని నిత్యకీర్తులన్
వెలసినవాడు రాముఁడిటువింటిమె కంటిమె యిట్టిచిత్రముల్

శా. భేరీకాహళశంఖతూర్యములు గంభీరంబులై మ్రోయఁగాఁ
దారామార్గమునందు దేవఋషి గంధర్వస్తుతుల్ మీఱ పే
వారూఢిం దగ వందిమాగధులకై వారంబు గావించుచున్
సారోదారవిచిత్రవైఖరుల నానందంబు గల్పింపఁగన్

ఉ. రావణుఁగూల్చి క్రమ్మఱ ధరాసుతఁ జేకొనివచ్చుచున్నవాఁ
డా వసుధాకళత్రుఁ డిదెయాప్తులతోడ మహేంద్రుతో శచీ
దేవియుఁ బోలె సీతజగతీతలనాథునిఁ గూడిసంతత
శ్రీ విలసిల్లనున్నయది చేరినవాడు సుమిత్రపట్టియున్

చ. అలికులవేణులన్ జలరుహాక్షుల జంద్రనిభాస్యలన్ విని
ర్మలమణిహేమభూషణసమగ్రల భార్యలుఁగా వరింపఁగ
న్యల గుణజాతియుక్తల బదార్గురగ్రామశతంబు జూడఁజె
న్నలరెడు లక్షగోవులఁ బ్రియంబెలిగించిన నీకు నిచ్చెదన్

ఉ. కాంచకకోటపై నిలిచి కొందఱు భీమబలాఢ్యులైన న
క్తంచరు లుగ్రతోమరగదా పటుశక్తుల వానరాలినొ
ప్పించిరి వానరేంద్రులును బేర్చి రణంబున గోటపైకి లం
ఘించి నిశాటులన్ ధరణికిం బడనీడిచి నొంచిరుద్ధతిన్

మ. నినుసేవించినఁ గల్గుమానవులకున్ పీటీవధూటీఘటీ
ఘనకోటీశతకటీతటీ నటీగంధా భవాటీపటీ
రనటీహారిపటీ సువర్ణకరటీప్రచ్ఛోటికా పేటుల్
శివదామ్నాయ మహాతురంగ శివలింగా నీలకంఠేశ్వరా!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ యిరువదియెనిమిదవ పద్యము నీలకంఠేశ్వర స్తుతిరూపమయినది. అది వేఱొక గ్రంథములోనిది యయినను గావచ్చును. కాని, యీ సంకీర్ణ పద్యసంపుటమున నుదాహృతరామాయణ పద్యములతో నున్నది కావున రామాయణములోనిది గావచ్చుననుట సంగతమగును. ఎఱ్ఱాప్రెగ్గడ నెల్లూరుమండలమందలి గుడ్లూరి నీలకంఠేశ్వరస్వామి భక్తుడు. ప్రోలయవేమారెడ్డిగారి ప్రేరణమున నాతడు రామాయణమును నీలకంఠేశ్వరస్వామి కంకితముగా రచించెనేమో ! ఈ పద్యము గుడ్లూరి నీలకంఠస్వామిస్తుతి సందర్భములోనిది గావచ్చును.

ఈ పైపద్యములలో ఎఱ్ఱాప్రెగ్గడ రచనాగౌరవము కానవచ్చుచున్నదా యని సందేహముతోచును. పద్యములన్నియు సలక్షణములై యున్నవి. గొప్పరచనాప్రౌఢిమ గానరాకున్నదనవచ్చును. కాని యెఱ్ఱాప్రెగ్గడ తొలుతటి కూర్పుకాన యిందు రచనమున గొంత వెన్పాటు గలదేమో !

ఎఱ్ఱాప్రెగ్గడ రామాయణాంధ్రీకరణము హరివంశాంధ్రీకరణమును బోలియుండు ననదగును. ఇప్పుడు పలబ్ధము లయిన పద్యములు సంస్కృతానుసారులుగా నున్నవి. ఆయా పద్యములు సంస్కృతానుసారులుగా నున్నవి. ఆయా పద్యముల పట్టులను సంస్కృత వాల్మీకి రచనములతోను, తెలుగు రంగనాథ భాస్కర రామాయణ రచనా భాగములతోను బోల్చిచూచిన నీ ఎఱ్ఱాప్రెగ్గడ పద్యములు సరిగా సంస్కృతానుసారులుగా నుండుట వ్యక్తమగును.

ఎఱ్ఱాప్రెగ్గడ రామాయణము ఎఱ్ఱాప్రెగ్గడ నాటినుండి కూచిమంచితిమ్మకవినాటి దాకను ప్రచారముకలదిగా దెలియవచ్చుచున్నది. నూటయెనుబదియేండ్ల క్రిందటిదాక సురక్షితమైయున్న ఈ గ్రంథ మీనాడుగూడ నెక్కడనేని అపరిజ్ఞాతముగా నుండవచ్చును. అపరిచితముగానున్న తాటియాకుకట్టలను పరిశీలించి యెఱ్ఱాప్రెగ్గడ రామాయణము నేపుణ్యాత్ముడేని యుద్ధరింప గల్గునని విశ్వసించుచున్నాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంధ్ర విశ్వవిద్యాలయాధ్యక్షులను శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారు ఎఱ్ఱాప్రెగ్గడ రామాయణమును సంపాదింపఁగల్గితిమేని యది మనకొక భాగ్యవిశేషమని రాజమహేంద్రవరమున జరిగిన రెడ్డిసామ్రాజ్య వర్థంత్యుత్సవమున జెప్పిరి. శ్రీ రామలింగారెడ్డిగారి పవిత్రాశయము సఫలమగుట కపేక్షించుచున్నాను."

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారిట్లు అపేక్షించి ఇప్పటికి దరిదాపు ముప్పదిసంవత్సరములైనది. ఎఱ్ఱాప్రెగ్గడ రామాయణము మాత్రము ఉపలబ్ధముకాలేదు. ఎఱ్ఱాప్రెగ్గడ భారతమున సరస్వతిని స్తుతించిన 'అంబనవాంబుజోజ్జ్వల' అను ఉత్పలమాల భాగవతమున కెక్కినట్లే ఎఱ్ఱాప్రెగ్గడ రామాయణపద్యములు కొన్ని పలుచేతులకు పనిచెప్పిన భాస్కరరామాయణ కలగూరగంప కవిత్వమున జేరియుండును. ఈచేరిక అసలు స్వరూపము రూపటిపోవుటకొక కారణమైయుండునా? - ?

సూక్తివైచిత్రిగల ఎఱ్ఱాప్రెగ్గడ ప్రత్యేక రామాయణమును పఠించునట్టి యదృష్టము లేకపోయినను భారతాంతర్గత రామాయణ రచన మతని చేతులమీదుగా సాగినందుకు కొంత తృప్తిపడవలసి యున్నది. భారతాంతర్గత రామాయణమునకు నాంధ్రమున నిదియొక విశిష్టత.

భారత వనపర్వము కన్నడమునను మఱియొక విధమైనవిశిష్టతను కూర్చుకొన్నది. తిమ్మరస అనుకవి (1650) దానినిప్రత్యేకము అనువదించినాడు. అది మార్కండేయ మహాముని ధర్మరాజునకు చెప్పినదగుటచే దానికి కవి మార్కండేయ రామాయణమని పేరు పెట్టెను. అది ఆపేరుతోనే కన్నడసారస్వతమున గణనకెక్కినది కవితచెప్పిన కవులపేర ఆయా రామాయణములు ప్రసిద్ధములగుచుండగా చెప్పిన కథకునిపేర ఈరామాయణము ప్రసిద్ధమగుట యొక విశేషమనక తప్పదు.

ఈకథ సంస్కృత భారతమున పదితొమ్మిది యధ్యాయములుగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెప్పబడినది. అది తెనుగున రెండాశ్వాసములలో ముగింపు నొందినది. వనపర్వము అగు, ఏడు ఆశ్వాసములు రామాయణ గాథాకథితములు. షష్ఠాశ్వాసములోని తుది 153 పద్యములను, సప్తమాశ్వాసములోని మొదటి 169 పద్యములను మొత్తము మూడువందల పైచిలుకు పద్యములతో రామకథాఖ్యానము ఎర్రాప్రెగ్గడ 'విఖ్యాత మాధుర్య మనోహరముగా' చెప్పినాడు.

ఆ విఖ్యాత మాధుర్య మనోహరత్వము వివరించుకొనదగినది.

భారతమున రామకథ కొలదిమార్పుల నొందినది. అవాల్మీక వృత్తాంతములు కొన్ని యీరామాయణమున చోటు చేసికొనినవి. వాల్మీకి రామాయణమున గానరాని పాత్రలుకూడ నిందు సృజింపబడినవి.

ఈ మార్పుచేర్పులు సంస్కృత భారతముననే జరిగినవి.

మంథర కారణజన్మురాలని వాల్మీకి పేర్కొనలేదు. కాని యిట 'దుందుభియను గంధర్వకామినింబిలిచి నీవు కుబ్జరూపంబున మంథర యనుపేర భూలోకంబున నుద్భవించి నీనేర్పు:థంబున దేవకార్యంబు నిర్వహింపుమని పనిచిన' అని వర్ణింపబడినది.

రెండవది అవింధ్యుడను నొక వృద్ధ దైత్యుడు రామహితాన్వేషి త్రిజటాముఖమున సీతకు రామలక్ష్మణుల యోగక్షేమాదుల నెఱింగించుట.

"అవింధ్యోనామ మేధావీ వృద్ధో రాక్షసపుంగవః
సరామస్య హితాన్వేషీ త్వదర్థేహి సమావదత్.

(అరణ్యపర్వ. 28 అధ్యా 52 శ్లో)

ఈ అవింధ్యుని ప్రస్తావన మరల సీతాదేవి హనుమంతునితో ప్రసంగించు సందర్భమున వచ్చును.

'అపైమి త్వాం హనూమంత మవింధ్యవచనాదహమ్
అవింధ్యోహి మహాబాహో రాక్షసో వృద్ధసమ్మతః'

(280 అధ్యా. 67 శ్లో)

వాల్మీకి రామాయణమునందలి స్వయంప్రభ యిందుప్రభావతిగా మారినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆవైమిత్వాం హనూమంత మవింధ్యవచనాదహమ్
అవింధ్యోహి మహాబాహో రాక్షసో వృద్ధసమ్మతః

వాల్మీకి రామాయణమున కిష్కంధలో కామోపభాగము లనుభవించుచున్న సుగ్రీవుడు లక్ష్మణుడెచ్చరించనగాని కార్యోన్ముఖుడు గాలేదు. ఇందును లక్ష్మణుడు క్రోధావేశముతో కిష్కంధ కేతెంచెను. కాని యప్పటికే సుగ్రీవుడు కపులను నలుదెసల సీతకై పనిచెను. ఇంక నైదు దినంబులలో వారు వార్తను గొనివత్తురు, అని తెలుపుము.

'అయ్యా యేనేల కృతఘ్నుండనగుదు జానకి నన్వేషించుటకై బలవంతులు బుద్ధిమంతులునగు వానరులనేకులు నలుదెసల కుంబనిచితి వారును సకల వనశైలసాగర గ్రామనదీసహితంబైన భూచక్రము నెల్ల రోసి యొక్కమాసంబులోన క్రమ్మఱివచ్చువారై నిశ్చయంబు సేసిపోయిరింక నైదుదినంబులు కొలంత యింతియ యటుమీద వైదేహివార్తను గొనుచు దేవరం గొలువ వచ్చువాడనై యున్నవాడ నననం ....'

ఈ రీతికల్పనము సుగ్రీవుని కృతజ్ఞతా భావద్యోతకముగనే యున్నది. కాని రామునితో సంప్రదింపక సీతాన్వేషణపరులై యేగినటులేకదా వానరులు. మఱి శ్రీరాముని ముద్రిక హనుమంతుడెట్లు గొనిపోయెను? హనుమంతుడు ముద్రికనిచ్చిన విషయమిందులేదు. అనగా ముద్రిక విషయము భారతాంతర్గత రామాయణమున లేనేలేదన్న మాట. సీతాదేవి చూడామణి నొసంగినటుల మాత్రము గలదు.

ఇక యుద్ధరంగమునకు ఇంద్రజిత్తు జీవించియుండగ రావణుడు రాలేదు. కాదు. రానీయలేదు వీరపుత్రుడు కాని యిందు రావణ, ఇంద్రజిత్తులొకేసమయమున రామలక్ష్మణులతో సమరమొనరించినట్లు గలదు వాల్మీకి రామాయణమున యుద్ధరంగమున వ్యూహనిర్మాణంబు లేదు. కాని భారతమునగల రామకథలో ఔశనసవ్యూహంబు, బార్హస్పత్యవ్యూహంబులు దీర్చినట్లు వర్ణింపబడెను. భారతకాలమునాటికి యుద్ధరంగమున నట్టి మార్పులు, పద్ధతులు వచ్చియుండవచ్చును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాల్మీకి సృష్టించని పాత్రలో శ్వేతుడొకడు. ఈతడు గుహ్యకుడు. ఇతడు తెచ్చిన దివ్యతోయములతో నయనక్షాళనము గావించుకొనినచో సర్వభూతములెల్ల దెల్లముగ గానవగును. ఇంద్రజిత్తుని మాయాయుద్ధమున గుర్తించుటకీ శ్వేతునిపాత్ర ప్రవేశ పెట్టబడినది.

'ఇదమంభో గృహీత్వాతు రాజరాజస్య శాసనాత్
గుహ్యకోఽభ్యాగతః శ్వేతాత్త్వత్సకాశ మరిందమ
ఇదమాహ కుబేరస్తే మహారాజః ప్రయచ్ఛతి
అంతర్హితానాం భూతానాం దర్శనార్థం పరంతప
అనేనమృష్టనయనో భూతాన్యంతర్హితాన్యత
భవాన్ ద్రక్ష్యతియస్మైచ ప్రదాస్యతి నరఃసతు'

(244 అధ్యా. 9, 10, 11 శ్లో)

సీత అగ్నిప్రవేశముచేసిన విషయమిందు గానరాదు. నలోపాఖ్యానమునందువలె నిందును అగ్ని, వాయువు, వరుణుడు ఆదిగాగల దేవతలు ఈసీత నిర్దోషి యేలకొమ్మని పలికెదురు.

వాయువు - అపాపా మైథిలీ
అగ్ని - మైథిలీనాపరాధ్యతి
వరుణుడు - మైథిలీ ప్రతిగృహ్యతామ్

అనియు పలికిరి.

సీతను రామునియొద్దకు కొని తెచ్చినదియు అవింధ్యుడే.
ఇంకను అలతిమార్పులందందు గలవు

అసలు భారతమున రామకథా నిర్వహణము తీరే వేరుగనున్నది. కథాప్రారంభమున రామాదుల జన్మవృత్తాంతములతోబాటు రావణాదుల జన్మవృత్తాంతములును వివరింపబడెను. రావణాదుల జన్మవృత్తాంత మిందు వాల్మీకమునను సరింపలేదు ఇదరి కథారీతి—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ. అఖిల లోకకర్తయగు విరించికిఁ బుల
స్త్యుండు నాగమానసుడు దనూజు
డుద్భవించె నతని కుదయించె వైశ్రవ
ణాభిధానుండైన యాత్మజుండు (అ 6 270)

వ. ఆ వైశ్రవణుండు తనతండ్రియగు పులస్త్యుని విడిచి తాతయగు చతుర్ముఖునకుం దపఁబుసేసి నలకూబరుండను కొడుకును లోకపాలకత్వంబును ధనేశ్వరత్వంబును లంకయను పురంబును శంకరుతోడి సఖ్యంబును వరంబులుగా బడసి మహావిభూతితో వర్తిల్లుచున్నంగని యలిగి పులస్త్యుండు నిజశరీరంబునం దర్ధంబున విశ్రవసుండును వాని సృజియించి యావైశ్రవణున కహితంబు సేయుమని పనిచిన నెఱింగి కిన్నరేశ్వరుండు విశ్రవసుపాలి కరుదెంచి మహాత్మా! యేనునీకుం బుత్రుండ నయ్యెద నాకుం గరుణింపుమని యతనిం బ్రసన్నునింజేసి నృత్తగీత విద్యావిశారద లయిన రాక్షసస్త్రీలం బుష్పోత్కటయు, మాలినియు పాకయు నను వారిముగ్గుర నవ్విప్రవరునకు బరిచారికలం గానిచ్చిన —

క. పురుడున నయ్యువతులు నోం
దారులం గడవంగ విలసదుపచార సమా
చరణ ప్రవీణభంగులఁ
బరితోషితుఁజేసిరా తపస్వి వరేణ్యున్ (అ -6-272)

వ. ఇట్లు ప్రీతుండై యతండు వారలకు బుత్రదానంబుసేసిన నందు బుష్పోత్కటకు రావణ కుంభకర్ణులను, మాలినికి విభీణుండును, పాకకు ఖరుండును, శూర్పణఖయను కన్యయు మిథునంబై ప్రభవించి రక్కుమారులకు నలువురకు దజ్జనకుండు జాతకర్మాది సంస్కారంబు లొనరించి సగౌరవంబుగా బెనిచి యుపనీతులంజేసెనందు

ఆతరువాత రావణ విభీషణ కుంభకర్ణాదులు తపమొనర్చుట. రావణుడు శిరములను వేల్చి బ్రహ్మను మెప్పించి వరముల నందుటయు నిందు వర్ణింపబడెను.

వరగర్వోన్నతుడై జగద్రావణంబుసేయుటం జేసి రావణుండను పేరప్రఖ్యాతి వహించినాడు రావణుడు. సకలభూతభయంకరుడగుటచే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేవర్షులు, రాజర్షులు, అగ్నిదేవునకు తమకష్టములు వివరించి వాపోయి
అగ్నిదేవుడు వారలను వారిజాసను పాలికి గొనిపోయెను. వైకుం
వాసుని కావుమని వేడగా తాను మనుష్యభావమున నుద్భవించి
రావణువధించెద భయంబువలదని తెలుపుచు - అగ్ని ప్రముఖులై
యమ్మహామునుల సమ్ముఖంబున దుందుభియను గంధర్వకామి
బిలిచి నీవు కుబ్జరూపంబున మంథరయనుపేర భూలోకంబున నుద్భ
వించి నీనేర్చువిధంబున దేవకార్యంబులు నిర్వహింపుమని పనిచి వా
వీడ్కొలిపె.

అనగా శ్రీమహావిష్ణువువలె మంథరయు కారణజన్మురాలు. వాల్మీకి రామాయణమున మంథర యిట్లు కారణజన్మురాలని తెల్పబడ లేదు. కాని మంథర దీర్ఘోపన్యాసమే కైకను మార్చినది నారాయణుడింతగా చెప్పిపంపిన మంథర - కైకకుచేసిన హితోబోధ యిసుమంతయు లేదు. ఇసుమంతయేగాదు, అసలే లేదు. ఇందు మంథర చేసినపని యేదాసియైనను చేయగలదు దానికి మంథరయే అవసరము లేదు. దానికి కారణము భారతమునందలి కైకపాత్ర రాముని పట్టాభిషేకమునుగూర్చి మంథర —

"పుడమితేని మదికి నెడమైతినీ వింక
నేమిసెప్పఁ గలదు వామనయన
కడగివిన్నుఁ గొడుకుఁ బెదవడవైచి యా
సవతికొడుక యేలునవని యింక" (అ. 8 – 298)

ఈమాటవినుటతోడనే వాల్మీకి రామాయణమున కైక ఆనందించినది. అందు సిద్ధాంతమేమున్న దనుకొన్నది. జరగవలసిన శుభకార్యము జరుగుచున్న దనుకొన్నది. కాని భారతమున ఆ మంథర యిట్లనుటతోడనే —

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. అవివిను దరిపడి కేకయ
తనూజ గడు సంభ్రమమునఁ దక్షిణమ
నరేంద్రుని పాలికిఁ జని యేకత
మున నిట్లనుఁ బ్రణయపూర్వముగ నాతనితోన్

క. ధరణీశ తొల్లి
గరుణించిన వరమొకండు గలదది మదిలోఁ
బరికించి యిప్పుడొసఁగుము
చిరముగ సత్యవ్రతంబు సెల్లింపుతగన్

అని వేడినది. వరముల నడుగుమని ప్రోత్సహించుటలో మంథర ప్రమేయమే లేదు. కైకేయే స్వయముగ నడిగినది. రాజువద్దకు తానే స్వయముగ నేగినది. కోపగృహాది వ్యవహారము లిందు లేవు.

వాల్మీకిరామాయణమున ఈ ఘట్టము మంచి మెలకువతో తీర్పబడినది. వాల్మీకి తీర్చిదిద్దిన కైక రామపట్టాభిషేక వార్తను విని యుప్పొంగిపోయినది. అతి ప్రయత్నము మీద మంథర సుదీర్ఘబోధ వినగ వినగ ఆమెకు రామపట్టాభిషేకవిఘ్నము గావింపదలపు కలిగినది ఏనాడో విభుని యొద్ద దాచి పెట్టిన వరములనామె యానాడే మరచినది ఆనాడు మంథర గుర్తుచేసినది. గుర్తుచేయుటయే కాదు ఆవరములనెట్లు కోరటో, కోరుటకు ముందెట్టి వాగ్దానముల గావించుకొనవలెనో. రాజు తన గృహమునకు విచ్చేయు వేళ కెట్లుండవలెనో నిత్యాదిగాగల పూర్వరంగము నంతయు నతినేర్పుతో నడిపి రంగాలంకరణగావించి తెరవెనుక కేగినది. ఈ ఘట్టముతో మంథర సాటిలేని దర్శకురాలిగా కీర్తిగాంచగలదు. మంథరపాత్రకుగల ప్రాముఖ్యము భారతమున వివరింపబడలేదు ఆమె బోధతో కైకలో మార్పుగలిగినట్లు లేదు. అట్టి యెడ మంథర జన్మము నంతగా నారాయణుడేల పేర్కొనెనో విశదము గాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ తరువాత శూర్పణఖ వృత్తాంత మొకపట్టు సడలిన
శూర్పణఖ రాముని వలచిన విషయమిందు గానరాదు. 'వారికి నపక
రంబుసేయ మొనసిన గినిసి యారాజపుత్రులు దత్కర్ణ నాసిక
వైకృతంబొనరించిరి'. అపకార స్వభావస్వరూపములు సూచనప్రాయ
ముగనైన తెలియబరచలేదు.

సీతాపహరణమునకు ముఖ్యకారణము చెలియలి అవమాన
దీర్చుటయే కాదు. సీతాసౌందర్యోన్మత్తుడై కామమోహితుడై సీత
సీతాపహరణము గావించినాడు రావణుడు ఆ కార్యమునకు శూర్పణ
సీతా సౌందర్యవర్ణనము. సీతాదేవి సౌందర్యమును శూర్పణఖ విశే
ముగా కొనియాడినది అట్టి స్త్రీని పొందలేనివాని జన్మవృథాయని
ఆడువి మెచ్చినదే యందమను రీతి చెల్లెలింతగా కొనియాడగా సహ
ముగ స్త్రీలోలుడగు రావణుడు సీత నపహరించెను

కాని భారతమున నీ విషయమంతయు వ్యంగ్యము శూర్పణ
చెప్పినవి మూడేమాటలు 'శూర్పణఖయు నాతనికి రాఘవులున్న తెఱ
గును నిజపరిభవంబు దత్కృతంబగుటయు ఖరదూషణాది రాక్ష
వధయుం జెప్పినవిని-ధనదానుజుం డాక్షణంబు పురసంరక్షణ బున
దాప్తజనంబుల నియోగించి సన్నద్ధుడైనాడు.

సీతాపహరణమున నాతని యుద్దేశము - సీతా సౌందర్యపిపా
కాదు. 'తద్భామిని నపహరించెదం బ్రియావిరహ దుర్మనస్కుండై
యతడు చెడిపోవునని ...' ప్రియావిరహదుర్మనస్కుండై రాముడ
చెడిపోవునను తలంపుతోడనే సీత నపహరించెను.

లంకలోనున్న సీతకు ఆంజనేయుడు వచ్చువరకు రాముని
గూర్చి యెట్టి వార్తయు తెలియదు అట్టి దుఃఖముతో నామె ఆత్మ
హత్యా ప్రయత్నము గావించినది. భారతమున అవింధ్యుడను నొక
వృద్ధనైత్యుడు రామహితాన్వేషి త్రిజటచే రాముని యోగక్షేమము
లను సీత కెఱిగించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సముద్రునిపై రోషావిష్టుడైన రాముని శరధిరాజు శరణువేడి వారధి నిర్మించుకొమ్మని తెలిపెను. కాని భారతమున సముద్రుడు -

'వినుము నావాక్యంబు జనులెల్ల నెఱుగనీకిత్తఱి దెరువిత్తునేనియుంక
విలనెల్లవాడును విలసిత దివ్యాస్త్రబలమున సాధింపఁదలచు నన్ను'

(అ -7-49)

అని తనకు రానున్న కష్టమును వివరించెను.

యుద్ధరంగమున తిరోహితుడై యుద్ధమొనరించు ఇంద్రజిత్తు రామలక్ష్మణుల దృష్టికి గోచరమగుటకై శ్వేతుడను గుహ్యకుడు దివ్య జలంబులను గొనివచ్చెనట. వాల్మీకి రామాయణమున మాతలి రథము తెచ్చుటతక్క శ్రీరామునకు యుద్ధమున మరి యితరుల సహాయము న్నట్లు వర్ణింపబడలేదు శ్రీరాముడు స్వయముగ రావణసంహార మొనర్చెను.

సీతాదేవి యగ్నిప్రవేశ మొనర్చ నుట్లుమిందు నలోపాఖ్యాన మున దమయంతి తన శీలమును నిరూపించుకొన్న రీతినే సీతయు అగ్ని వాయువరుణుల పలుకులతో శీలవతిగా నిరూపించబడినది. ఇంకను రామునకు నమ్మకము గలుటకై పితామహుడు-నలకూబరు శాపంబునం జేసి దశగ్రీవునకుఁబర స్త్రీలయందు బలాత్కారంబుసెల్లదు గావున నీధర్మపత్ని యొండొక్క దురితంబును బొరయదు నీవు నిర్విచారుం డవై యిప్పతివ్రతం బరిగ్రహించి నెమ్మది బురంబున కరుగుమని పలికె'

ఈరీతిగా భారతమున రామాయణ కథానిర్వహణ మొకక్రొత్త పద్ధతిలో జరిగినది.

ఎట్టున ఆంధ్రీకరణపద్ధతి నన్నయ ననుసరించియే సాగినది. కథోచితములగు అలతిమార్పులను గావించుట కవిత్రయపద్ధతి. ఆ పద్ధతి ననుసరించియే యొట్టన యొండురెండు తావుల మార్పుకూర్పు లను గావించెను.

అట్టివానిలో జానకీదేవి యార్తాలాప మొకటి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉ. దేవతలార యోధరణిదేవతలార జగత్త్రయోన్నతుం
డై వెలుగొందు రాముని కులాంగన జానకినేను నన్ను మో
హవిఱుఁ దొక్కరక్కసుఁ డనర్గళుఁడై కొనిపోయెడుం గృపం
గావరె పుణ్యమున్ యశముఁగైకొనరే యిదె మీకుఁ మ్రొక్కెదన్

(అరణ్య. షష్ఠా. 348)

నన్నురక్షించి పుణ్యముగట్టుకొనుడు జగత్త్రయోన్నతుడైన రఘురాము భార్యను గాచితిమను యశము దక్కించుకొనుడని యెలుగెత్తి యేడ్చినది. పుణ్యముకంటె యశస్సుపై జనులకు మోజు. అందులకే పుణ్యముతో యశమునుగూడ యెఱచూపినాడు ఎఱ్ఱన. ఇట్లు బిట్టురువగా జటాయువు విని యామెనురక్షింపవచ్చెనట. ఇదిసహజము మూలమున జటాయువు చూచి రావణునితో యుద్ధము గావించెనని గలదు.

రామునికై ప్రాణములు విడిచినవాఁడు దశరథుడుకాదు నిజమునకు జటాయువు. రావణునితో నాతడెంతగనో పోరియుండును. ఆ ఘోరయుద్ధము మూలమున రేఖామాత్రము ఎఱ్ఱన ప్రబంధశైలితో రెండువృత్తములకు పెంచి యుద్ధతీవ్రత కనులకుకట్టురీతిని వర్ణించెను.

మ. ఘనపదాహతులం బ్రకాండపరిఘాఘాతంబులం దీవ్రశా
త నఖోచ్ఛేదములం బ్రదీప్త శరవేధక్రీడలం గ్రూరచం
చు నిపాతంబులఁ బ్రౌఢకుంతముఖవిస్ఫోటంబులం దత్తగేం
ద్ర నిశాచేంద్రుల పోరు సాధన సమత్వస్ఫూర్తి నొప్పెంగడున్

(6 - 347)

చ. పటుతర పక్షపక్ష ముఖ పాదనఖప్రవిఘాతఖండిత
స్ఫుటిత శరీరుఁడై బహుళశోణితధారలు మేనఁ గ్రమ్మ గొం
దట సముపేత నిర్గళిత ధాతురసాఢ్య సాంద్రనిర్ఝరో
త్కటకులశైల లీలదశకంఠుడు నిల్చె నకుంఠితస్థితిన్ (6 - 348)

సంక్షిప్తముగ చెప్పవలసిన భారతముననే నింతగా వర్ణించిన రావణజటాయువుల యుద్ధవర్ణన రామాయణమున మరెంత రసణీయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముగ వర్ణించెనో! ప్రబంధపరమేశ్వర బిరుదమునకు దోహదమొసంగిన పద్యములలో నివి కొన్ని.

కాంచనమృగమును పట్టితెచ్చుటకై రాముడు మృగము వెంట చనెను. ఆమృగ మాతనిని కడు దూరముగ గొనిపోయినదని మాత్రమే మూలమున గలదు ఎఱ్ఱన ఆమృగచేష్టలను కడురమ్యముగా వర్ణించెను

మ. పఱచున్ దవ్వుగఁ జేయలంతి నిలుచుం బట్టీక యాసాలమం
బఱువోవుం బొదలందుడిందుఁ బొదమున్ బిట్టుల్కి వేదాటుఁ గ్రి
మ్మఱిచూచుం జెవిదాల్చి నిల్చుమలయున్ మట్టాడుగోర్విడాడునే
మఱి నట్టుండు తృణంబుమేయు నలయున్ మాయామృగంబిమ్ములన్
(6 . 327)

స్వభావోక్తి రమ్యమగు నీపద్యమ మూలకము. చిన్నచిన్న పదముల నిరుపులు లేడిగంతులువైచియాగి మరల గంతులువైచినట్లు ప్రయోగింపబడినవి.

స్వభావచేష్టావర్ణనమును ఎఱ్ఱన కడు నేర్పుతో గావించును. సీతా క్షేమవార్త నెఱింగిన వానరులు మధువనంబునొచ్చి గావించిన కోలాహలము వాల్మీకి కడురమ్యముగ వర్ణించెను. భారతమున నీవర్ణన లేదు. కాని యెఱ్ఱన యొకపద్యమున వానరుల చేష్టలను వివరించి చూపెను.

ఉ. తేనెల గ్రోలిక్రోలి కడుఁదియ్యని కమ్మనిపండు లింపుసొం
పారఁగ నానియాని పరపందిన నీడలు మెచ్చి మెచ్చి మం
దానిలశైత్య సౌరభ సమగ్రితకుంగడుఁ జొక్కిచొక్కియు
ద్యానము నందు మారుత సుతప్రముఖుల్ విహరించిదృప్తులై (7-11)

క్రోలిక్రోలి, ఆనియాని, మెచ్చిమెచ్చి, జొక్కిచొక్కి యను ఛేకానుప్రాసతో వానరచేష్టితము విశదముగనున్నది.

నిద్రాసామ్రాజ్యపట్టభద్రుడగు కుంభకర్ణునిలేపుటకై భేరిమృదంగకాహళఘంటీకారవములతో పెద్దకాలము నిరీక్షింపగా నిద్రలేచి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాడు. నిద్రలేచుటకు ప్రయత్నించినదాది అతని చేష్టలను సహజ సుందరముగ వర్ణించినాడు ఎఱ్ఱన.

'పెద్దవడికి నంగము గదల్చి యొకకిలి కనువిచ్చి హాయని బిట్టావులించి కొండొక సేటిలేచి నిల్చి కలయ జూచుటయును'. నిద్ర లేచువారిపద్ధతి యిదియేగదా! అంగము కదల్చుట, ఒత్తిగిలుట, నెమ్మదిగా కనులు విప్పుట, ఆవులించుట లేచి నిల్చుట, కలయజూచుట-క్రమముదప్పని చేష్టలను ఎఱ్ఱన కుంభకర్ణునిచే చేయించినాడు.

ఏరూపమునయిన కనులకు గట్టించురీతిని వర్ణించుట ఎఱ్ఱన కుంభకర్ణునిచే చేయించినాడు.

ఏరూపమునయిన కనులకు గట్టించురీతిని వర్ణించుట ఎఱ్ఱన పద్ధతి. రూపచిత్రణమున నతడు చిత్రకారుల మించువాడు. అమూల్యములగు రూపచిత్రణముల నెన్నిటినో ఎఱ్ఱన చిత్రించెను. అట్టివానిలో వనవాసరాముని వర్ణన మొకటి, యతిరూపుడైన రావణవర్ణన మొకటి ప్రత్యేకముగ పరిశీలింపదగినవి.

మ. కనియెన్ గోమలనీలమేఘ సుభగాకారున్ జటావల్కలా
జినధారున్ సితభూతి భూషితుని రాజీవాక్షు గల్యాణకీ
ర్తను గాకుత్స్థకులప్రదీపకుని సీతాలక్ష్మణోపేతు
సన్ముని లోకార్చితు సత్కృపాభరణు రామున్ రాజచూడామణిన్
(6-309)

మునివృత్తిని యరణ్యమున కేగిన రాముడు నిరాభరణుడు. కాని ఎఱ్ఱన యాతనిని సత్కృపాభరణుని గావించెను ఇట రామునికన్నది భరతుడు. రాముడు సత్కృపాభరణుడు గావుననే భరతునకు ధైర్యమబ్బినది. కృపజూచుననియే దరిచేరినాడు. పాదుకాపట్టాభిషేకము గావించి ముక్తుడైనాడు. సత్కృపాభరణుడు అనునది ఇట సాభిప్రాయ విశేషణము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అట్లే మూలమున యతివేష ప్రచ్ఛన్నుఁడై యనిమాత్రమే యున్నదానిని ప్రపంచించి యతివేషరూపధారణమును వర్ణించెను.

మ. కమనీయంబగు జన్నిదంబు శిఖయుం గౌపీనమున్ ధాతువ
స్త్రము దండంబును గుండియుం గుశపవిత్రంబుం గడున్వృద్ధ భా
వము సంధిల్ల త్రిదండి వేషధరుఁడై వచ్చెం బహిఃప్రాంతిదే
హమునం దోఁపఁగ సీతయున్నెడకు మాయాదక్షుఁ డక్షీణతన్
(6-336)

అంతటి ముదుసలియు మార్గాయాసపీడితుఁడుగాఁ గానిపించుట వలననే సీత ఆర్ద్రచిత్తయై యాతిథ్యమిచ్చినది. త్రిదండివేషధారణమునకు వలయు సామగ్రినంతయు నిటనొక్కటియు విడువక చెప్పినాఁడు ఎఱ్ఱన వేషమును ధరించుట యొకయెత్తు పథిశ్రాంతిదేహమునందోపగ రావణుని ప్రవేశపెట్టుట యొకయెత్తు. అట్టియాయాసము దేహమున దోచుట చేతనే సీతసంకోచింపక యాలోచింపక యాతిథ్యమొసగినది.

మోహావిలుఁడైన రావణునితో సీత —

'కథంపీత్వా మాధ్వీకం పీత్వా చ మధురాసవమ్
లోభం సౌవీరకే కుర్యాన్నారీకా చిదతి స్మరేః' (277 అధ్యా. 40 శ్లో.)

అనినది. ఇందలి మాధ్వీకము – ఎఱ్ఱన.

'మహితకమల మధురమధురసాస్వాదన
పరవశాత్మయైన భ్రమరకాంత
రిత్తబుద్ధి నకట రేగుపువ్వుల రసం
బానునెట్లు బేలవైతి గాక' (6-341)

అని మార్చినాఁడు. ఈభ్రమరమే పోతనగారి మందారమకరందమాధుర్యమునదేలు మధుపమునకు మార్గదర్శకమైనది. ఎడనెడ మూలభావముల నెంచుక మార్చినను. యథామూలకముగ నాంధ్రీకరించిన పట్టులును పెక్కులు గలవు అప్పట్టునను తెలుగు పలుకుబడికే ప్రాధాన్యమిచ్చుట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎఱ్ఱన పద్ధతి.

శూర్పణఖ తన భంగపాటును రావణున కెఱింగింపగా రావణుడనినమాటలు —

'కేనాస్యేయం కృతాభద్రే మామచింత్యైవ మత్యుచ
కశ్శూలం తీక్ష్ణమాసాద్య సర్వాగ్రేషు సేవతే
కశ్శిరస్యగ్ని మాధాయ విస్రబ్ధస్స్వపతే సుఖమ్
ఆశీవిషమ్ ఘోరతరం పాదేనస్పృశతీహకః
సింహంకే పరిణాం క్రుద్ధాం స్పృష్ట్వాదంష్ట్రే సుతిష్ఠతి
(279 అధ్యా. 48, 49, 50)

సీ. ఎలిఁగియెలింగి నేఁడెవ్వఁడు నిశితవి
స్ఫారశూలాగ్రంబుపయికినుఱికె
దలయంపి యందగ్గి దరికొల్పి యెవ్వఁడు
నేఁడు నెమ్మది శయనింపఁజూచె
నుగ్రవిషానలం బుమియుచున్న యహీంద్రుఁ
గడఁగి నేఁడెవ్వఁడు గాలఁదన్నె
హుంకారఘోరమై యుదరు బెబ్బులిమీస
లుఱక యెవ్వాడు నేఁ డూఁచికొనియె
నిన్ను నెవ్వఁ డకట నేఁడిట్లు గడుభంగ పఱిచె ....' (6-315)

'సింహం కేసరిణాం క్రుద్ధాం స్పృష్ట్వా దంష్ట్రే సుతిష్ఠతి' యనదాని కనువాదము. బెబ్బులి మీసల యుయ్యాలయూగుట - తెలుగనుడికారము.

తెలుగు పలుకుల సొంపు ఎఱ్ఱన తనరచనలో తిక్కనవలె చూపినాడు. భరతుడు కైకను నిందించుతఱి - కమలాప్తకులమున గసటు కలిపి, కృప బాఱవైచి, అడవుల పాలుపఱచి, దుష్కీర్తినాదల కీలుకొల్పి, తిట్టుగుడిచి - అను అచ్చపుతెలుగుపదములు అర్థగౌరవమునపెంచెను.

రాక్షససేన ఛిన్నాభిన్నమైనదని తెలుపుటకు -

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. ఆకులపడి వలుదెసలం
గాకులక్రియఁ జెదరికడు వెగడుపడి రక్షో
నీకములు లంక యెనిమిది
వాకిళ్ళం దూటె బౌర వర్గముదలఁకన్ (7-107)

కాకుల క్రియజెదురుట, వాకిళ్ళదూఱుట - తెనుగునుడికారపు పద్ధతి. సీతాదేవిని రాకాసిమూకలు దశగ్రీవుని వరి పతున్నచో చీల్చి చెండాడెదమనియు, పాకంబు గావి తుమనియు, కండలు తిందుమనియు ననేక ప్రకారముల వేధింపజొచ్చిరి. విసిగిపోయిన సీత –

తే. అమ్మలార మీవలసిన యట్లచేయుఁ
డింక నేటికి దడయంగ నేనురాము
దప్ప నొండొక పురుషుజిత్తమున దలప
నింత నిజము నాకును జీవితేచ్ఛ లేదు (6-392)

విసిగివేసారిన అంధ్రుడు మీయిష్టము వచ్చినరీతిని చేసికొనుడనుట పరిపాటి. అదేకంఠముతో అదేతీరులో ఎఱ్ఱనయు సీతాదేవిచే పలికించెను. ఇట్టి యుదాహరణములు పెక్కులు గలవు.

సమయోచిత, సందర్భోచిత, విశేషణ ప్రయోగమున ఎఱ్ఱనకు ఎఱ్ఱనయే సాటి.

సంతత ప్రియవాదినియగు త్రిజట తన స్వప్నవృత్తాంతమును సీతకెఱింగించుచున్నది నిరాశాపీడితయై ఆత్మహత్యాప్రయత్నమున నున్నది సీత. అట్టితటి ఆమె త్రిజట స్వప్నమును వినుచున్నది. వినుట పూర్తియగుసరి కామెకు ఆశమొలకెత్తినది. ఆనందము తలయెత్తినది. దుఃఖాశ్రువులతో ముకుళితములైన నేత్రములు వికచోత్పలములైనవి. దానిని ఎఱ్ఱన ఎట్లు విరచించెనో కనుడు.

చ. తన సితకీర్తి విశ్వవసుధా గగనాంతర పూరితంబుగా
మనభుజుఁ డున్నత ద్విరద కంధర సుస్థితుఁడై ముదంబుతో
దనుజుడు దాను రాఘవకులాగ్రణి నన్మధుసిక్త పాయసం
బొనర భుజింప గంటి వికచోత్పలలోచన నిక్కమింతయున్
(6-399)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీరఘురాముని యున్నతిని వర్ణించుచు త్రిజట సీతనుగాంచి నది. ఆమె కాంచినసీత వికచోత్పలలోచన - త్రిజటయే న్వయముగ తెల్పుచుండ కాదనగలమా! 'ఈ వికచోత్పలలోచన' యను విశేషణ మీపద్యప్రారంభముననే నుపయోగించినచో రసాభాసమయ్యెడిది.

అట్లే విభీషణుని ఎఱ్ఱన వీరకేళీరసికుండనెను - సీతను రామాంగన అనును.

కథాభాగమునకు సంబంధించి నంతవఱకు ఎఱ్ఱన మూడుతావుల మూలమును విడచివేసెను. అందొకటి సీతాదేవి రావణుడు తన్నుగొని పోవుతటి యెచ్చటెచ్చట ఆశ్రమములుగాని, సరస్సులుగాని కాననగునో నచ్చటనెల్ల తన యాభరణములను వదలినదని మూలమున గలదు.

> యత్రయత్ర తు వైదేహీపశ్యత్యాశ్రమ మండలమ్
> సరోవాసరితోవాపి తత్రముంచతి భూషణమ్' (278-8 శ్లో)

తెనుగున పంచవానరులం గని యుత్తరీయమున మూటగట్టివైచినట్లు మాత్రము గలదు.

రెండవది సీతాక్షేమవార్త వినుటతోడనే సంస్కృత భారతమున రాముడధికోత్సాహవంతుడై -

> 'ప్రణేముర్వ్యధివద్రామమ్ సుగ్రీవంలక్ష్మణమ్ తథా
> తానువాచ గతాన్ రామః ప్రగృహ్యరుచిరంధనుః
> అపిమాం జీవయిష్యధ్వమ్ అపివః కృతకృత్యతా
> అపిరాజ్యమయోధ్యాయామ్ కారయిష్యామ్యహమ్పునః
> నిహత్యసమరేశత్రూన్ అహృత్యజనకాత్మజామ్
> అమోక్షయిత్వా వైదేహీమ్ అహత్వాచ రిపుమ్రణే
> హృతదారోఽవధూతశ్చ నాహం జీవితుముత్సహే' (277 అధ్య. 34, 35, 36

ఇంతచక్కని రామోత్సాహమును ఎఱ్ఱన యేనో యనువదింపక విడచెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అటులే కథాంతమున విపులముగనున్న భరత సమాగమమును నొక్కమాటలో పూర్తిగావించెను సీతాదేవి వాయుసుతునకు వర మిచ్చిన విషయము ఆంధ్రభారతమునకు రాలేదు. ఈవిషయమును విడచుటలో ఎఱ్ఱనయుద్దేశమేమైయుండునో !

మూలమునలేని విషయములనెన్నిటినో సందర్భోచితముగ జేర్చినాడు ఎఱ్ఱన. సుగ్రీవాదులు తమకు లభించిన భూషణములను రామాదులకు చూపిన ఘట్టము మూలమున లేదు. ఎఱ్ఱనవివరించెను.

చింతాక్రాంతుడైన తండ్రింగాంచి మేఘనాథుడు -

చ. వగవగనేల దైత్యకులవల్లభ యేఁగలుగంగ నిమ్మెయిన్
జగముల నీదుశత్రులకు శౌర్యముసెల్లునె వృత్రవైరిలో
నగు సురకోటియేపడచి యప్రతిమోన్నతి నున్ననాఁగ్రోఁ
తిగముల నోర్చుటెంతపని ధీరతనన్ గృపబంపు మాజికిన్

ఉ. కూడినకొండముచ్చులను గ్రోఁతుల నుగ్రతముట్టి కిన్కఁజెం
డాడెద నుజ్జ్వలోగ్ర వివిధాంబక జృంభిత దిఙ్ముఖండనై
యాడెద వీరనృత్యము రయంబున బార్థివసూను లిద్దఱం
గ్రిడయపోఁ గిట్టి పెడకీళ్ళాగఁ గట్టెదఁ బట్టిదెచ్చెదన్ (7-110, 111)

అనిపలికెను ఇందొక్క పలుకయిన మూలమున గానరాదు. వాల్మీకి రామాయణమున గలదు. అందుండి గొనితెచ్చియిందు 'విఖ్యాతమనోహరంబుగ' కూర్చినాడు ఎఱ్ఱన

చెవుల గొఱపిగొని చూడినట్టైన, హాయనుచుం బదినోళ్లు దెఱచి యఱచెం బెలుచన్, పెడకీళ్ళాగఁ గట్టెద బట్టిదెచ్చెదన్, కన్నులనిద్ర దేఱగ మున్నగు తేటతెనుగు పదములతోడను -

మ. ఉరుఘర్మాపు విఘాత సంహితవిశ్వోల్లాసమై సంచల
త్సరసాంభోద నినాదతూర్యనవమై చంచద్బలాకాగరు
ద్వరలీలా నవచామరస్ఫురణమై పర్జన్యసామ్రాజ్యమొ
ప్పె రమామందిరమై యుదగ్రశిఖినీపింఛాతపత్రంబులన్ (6-388)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్రగ్ధర. లీలంగల్లోలి మాలోల్లిఖిత గగనమైలీనపాఠీనశీర
వ్యాళోగ్ర గ్రాహమీనాపటల నెసగి దుర్వారవారోఘ గంభీ
రాలంఘ్య ప్రౌఢ వేగంబగుచు బహుతరాయామవిస్తారమై
బిట్టాలోకింపంగ నుగ్రంబగు జలనిధి నంతంతట గంటిమంతన్ (7-16)

సుదీర్ఘ సంస్కృత సమాసములతోడను ప్రబంధోచితశైలిలో భారతమున ప్రసంగవశమున చెప్పిన రామకథయే ఇంతమనోహరముగనుండ ప్రత్యేకముగ చెప్పిన రామాయణము మరెంత మాధుర్యమనోహరముగ నుండెడిదో! గ్రంథము లభ్యమగువరకు నది నోరూరించుచునే యుండును. ఎప్పటికైన ఎఱ్ఱన రామాయణము లభించినచో యాంధ్ర కవిపాఠకుల కదృష్టము ఫలించినదన్నమాట.

పినవీరన

రామకథను రచియించిన ఆంధ్రభారతకవులలో జైమిని భారతకర్తయగు పినవీరన్నకూడ పరిగణనీయుడు.

జైమిని భారతమునందశ్వమేధపర్వమును పినవీరన హృద్యగద్యపద్యానుబంధంబుగా రచించెను. జైమిని భారతకావ్యము ఆంధ్రమున, కర్ణాటమున ప్రత్యేక ప్రాభవమును కూర్చుకొన్నది. అది యక్కడ అశ్వజైమిని యనుపేర ప్రఖ్యాతము. ప్రజాదరణమున పండితపామర రంజకత్వమున దానితో దొరయుపాటి కావ్యము కన్నడమున మఱియొకటి లేదన్నను అతిశయోక్తి కాదు. ఆంధ్రమునందును బహుళప్రచారమందిన ప్రబంధములలో నది యొకటిగా నున్నది.

ఆంధ్రకర్ణాటకములందు విశేషప్రచారముండుటకు కారణము అది చమత్కారకథాకల్లోలిని కావుటయే. ఈ భారతము జైమిని జనమే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జయునకు చెప్పి ట్లుగలదు. ధర్మజుని యశ్వమేధయజ్ఞాశ్వ సంచార గాథలను తెలుపును. దీనినిబట్టి యిది వ్యాసభారతములోని యశ్వమేధ పర్వమునకు సరిదాకునని స్ఫురించును. కాని వ్యాసభారతమునకును, ఈజైమినిభారతమునకు చాలవ్యత్యాసము కలదు.

బభ్రువాహనుడు తండ్రియగు నర్జునితో 'తాత్రిసునందూంప వచ్చు ననంచక్కవయెక్కవలేక' యుద్ధముచేసిన ఘట్టమును పురస్కరించుకొని 'రాఘువేశ్వరుడు, గుశుడుంగయ్యె మొనరించిన' కథాఘట్టము విపులపరుపబడినది. భారతములోని యశ్వమేధ గాథాఘట్టమును చెప్పు ఈ కావ్యమున రామాయణములోని యశ్వమేధ గాథా ఘట్టము కూడ ప్రస్తావితమైనది.

రాముడు బాలకుం గూర్చి ప్రశ్నింపగా వారు -

'పోరికెదిరించి మా పుట్టుపూర్వములను
దెలియబనియేమి మీకు నీతేటలకును
హయము విడుతుమెయైన మీయంత వార
లడుగ చెప్పమి తగవుగాదని కుశుండు'.

తగవుగాదని ననుచున్ కుశుడు తమతల్లి సీతయని తెల్పినాడు. రామునకు యుద్ధారంభముననే కుశలవులు సీతతనయులని తెలిసినది, మూర్ఛితుండైనాడు. యుద్ధమున తనూజుల సమబలత్వము తెలిసి యుద్ధవిరక్తుడైనాడు.

లవకుశులు విషయమును సీతకెటింగింపగా ఆమె జింకపిల్లలు సింహము జయించు తెలుగు దైవికమెట్లు తెలియవచ్చు' ననుకొనినది.

వాల్మీకి రాముని కొనియాడి నీపరాక్రమము 'పద్మగర్భాదులకు నీతబంటి యనిన, జెక్కుమీటిన వసవల్చు శిశువులెదిరె?' యని ప్రశ్నించినాడు.

శోకవిరహంబులు రూపగుమాడ్కినున్న సీతాదేవిని శ్రీరామున కర్పించినాడు వాల్మీకి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుశలవులగాథను పినవీరన్న యింతపెద్దగచెప్పి ఈ కథవిను ధన్యులు తక్కిన కథలు వినగనొల్లరు – అనినాడు. అదెట్లనగా 'మది గాకులరొదలు వినరుచించునె కలకంఠధ్వనులు విన్న కర్ణంబులకున్' అనినాడు. భారతములో చెప్పిన రామకథను పినవీరన యింతగాకొని యాడుట రామకథకుగల ప్రత్యేకత వ్యక్తము చేయుచున్నది.

రామకథ మధురగాథ.

—॥—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాగవత కవులు - రామాయణము

పోతన - భాగవతము

తిరుపతివెంకటకవులు - దేవీభాగవతము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాగవతకవులు - రామాయణము

'భాస్కరుండు పలుకకున్న బండ్లకెక్కింతు' నని పోతరాజు రామకథా రచనమునుగూర్చి పలికెనట. బమ్మెర పోతరాజు తాను రచించిన భాగవతము నవమస్కంధములో సుమారు నూరు పద్యములలో రామాయణమంతయు - ఉత్తరకాండ కథతోకూడ చెప్పినాడు.

భాగవతాంతర్గతమైన ఈ రామాయణము సంగ్రహముగ నుండియు ననేక విధముల సమాదరణీయమై యున్నది.

కలలో కనిపించిన 'రాజశేఖరుడు' 'రామభద్రుండు మన్నామాంకితంబుగా శ్రీమహాభాగవతంబుఁ దెనుంగు సేయుము' అని పోతరాజుతో చెప్పినట్లు భాగవతకృత్యాదిని గలదు.

క. పలికెడిది భాగవతమట
పలికించువిభుండు రామభద్రుండట నే
పలికిన భవహరమగునట
పలికెద వేఱొండుగాథ పలుకగ నేలా?

అనినాడు కృత్యాదిని పోతరాజు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

భాగవతము రామనామాంకితముగా రచితమైనను కృత్యాది నిష్ఠ దేవతాప్రార్థనమున రాముని స్తుతి లేదు. షష్ఠ్యంతములు కృష్ణపరముగా నున్నవి. గంగనార్యప్రణీతమైన పంచమస్కంధము ఆద్యంతము లందు 'గోకులవిహారా! నందగోపకుమారా! కంసవిదారీ!' మున్నగు సంబుద్ధులు కలవు. సింగనప్రణీతమైన షష్ఠస్కంధాది అచ్యుతపరమై అంతము గోపీకటాక్షసేవాంతర! మున్నగు సంబుద్ధులతో కూడుకొనియున్నది. తక్కిన స్కంధము లన్నియు రామాంకితములే.

'జానకీచిత్తచోరా! కరకంఠకార్ముకవిఖండఖేలన! రామచంద్ర నృపాలా! రఘుకులతిలకా! జనకవచోలబ్ధవిపినశైలవిహారా! శ్రీకంఠ చాపఖండన!' మున్నగు సంబుద్ధులు ఆయాస్కంధముల యాద్యంతము లందు గలవు.

ఇట్లు రామాంకితమైన ఈకృతిలో రామకథకూడ కథితమగుట యొక విశేషము. అకథ కథించుటలో పోతరాజు ఒకప్రత్యేక ప్రజ్ఞను ప్రదర్శించెను. ఆతని శబ్దాలంకారప్రియత్వము ఈఖండకావ్యమున పరాకాష్ఠనందినది.

ఒక్కొక్కపాత్రకు కవి వాడిన విశేషణములవలననే రామాయణ కథా విశేషములు చదువరుల మనములకు పొడగట్టుచుండును.

'జనుస్సంసారసాఫల్యకున్ కౌసల్యకున్
కవిరాజస్త్రీటకన్ దాటకన్
మారీచున్ కపటమంజులరోమున్
సీతకై గుణమణిప్రస్ఫీతకై
శుష్కకపోలకీలితకరాబ్జాతన్ సీతన్
విధలీకృతనృపధామున్ భార్గవరామున్
ద్విపదసాధ్యసమోద్యున్
రామనరేంద్రకార్యకర్త్రాయావు నజ్జటాయువున్
దశాస్యమానోన్మూలిన్ వాలిన్
గౌతమీవిమలవారిపర్యటనపవిత్రిత సద్ద్రుమము దండకారణ్యము'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మచ్చునకు ఇందు దండకారణ్యమునకు వేసిన విశేషణము చూడుడు. దండకారణ్యమును పుణ్యభూమిగాచేసిన గోదావరి ప్రస్తావన పరువముగ చేసినాడు. వాల్మీకి రామాయణమున రాముడు సీతకు గోదావరినదియనిన మిక్కిలిప్రీతియని లక్ష్మణునితో చెప్పినట్లు గలదు. ఉత్తరరామచరిత్రమునగూడ గోదావరి ప్రస్తావన ప్రశస్తమైయున్నది. పోతరాజు భాగవతకృత్యాదిని గోదావరిని 'అభ్రంక షశుభ్రసముత్తుంగ భంగయగుగంగ' యనుచున్నాడు 'గోదావరీనదియందలి తేటయైన నీటిబొట్ల సంచారముచేతపుట్టిన మంచిగుణముకలది' దండకారణ్యము అనుటలో పోతరాజు శబ్దాలంకారప్రియత్వము సార్థకముగ యేకాక సరసార్థబోధకముకూడ నైనది.

పోతరాజు నదులప్రస్తావన గావించినప్పుడెల్ల నుప్పొంగినట్లు కనిపించును. రామచరితను చెప్పుటకుముందు నవమస్కంధమున నతడు గంగావతరణగాథను వర్ణించియున్నాడు. ఆసందర్భమున గంగను వర్ణించుచు నత డొకవచనమును రచించినాడు. ఆ వచనమున రామకథావలంబములైన కొన్నియుపమలు వాడియుండెను. మచ్చునకు మూడింటిని తిలకింపుడు.

1. రామచిత్తంబుమెలపునం దనవారిలోఁజొచ్చిన దోషాచరా భయప్రదాచణంబై

2. రామచంద్రుబాణంబుకడింది నభ్యాగతక్షరదూషణమదాపహారముఖాభిరామంబయి

3. దశరథతనయుబొమముడిచాడ్పున సింధుగర్వప్రభంజనమై.

ఈ యుపమానములందు రామపరముగను గంగ పరముగను శ్లేషార్థములు కలవు.

శ్రీరాముని బొమముడివిధమున సముద్రముయొక్క గర్వమును మిక్కిలి కీడుపరచునదియై, సింధునదియొక్క గర్వమును మిక్కిలి కీడు పఱుచునదియై యని మూడవ యుపమానము యొక్క యర్థము. గంగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సింధునది గర్వమును నణచినదనియు, రాముడు సముద్రుని గర్వమును నణచినాడనియు నన్వయించుకొనవలయును.

'శ్రీకైవల్యపదము చేరుటకునై' భాగవతమును రచించిన పోతరాజు సంసారసాగరసముత్తరణముపయి చిత్తమునిలిపిన విషయమీ రామచరిత్రమున కొట్టవచ్చినట్లు గన్పట్టును.

వివిధస్కంధాద్యంతపద్యములలో నతడు ఈసందర్భమై రామునకు వాడిన సంబుద్ధుల పరికింపుడు.

స్కంధము 1 - కంధిగర్వాపహారా !
,, 2 - శరధిమదవిశోషా !
,, 3 - శరధిశోషణ !
,, 4 - వననిధిభంగా !
,, 5 - వారిధిగర్వాతిరేకవారణబాణా !
,, 10 - పరితోషితరత్నాకర !
శరధిమదవిరామా !

సింధుగర్వభంజనవిషయమై యిట్లు ఆమ్రేడితముగ చెప్పినాడు.

'వారధిగర్వాతిరేకవారణబాణా' అనగా సముద్రునియొక్క యహంకారాతిశయము నణచివేయునట్టి బాణముకలవాడా! యని సామాన్యార్థము. దీనికి మాన్యులు[1] చెప్పునర్థ మీరీతిగ నుండును.

'సంసారసముద్రముయొక్క యెక్కువయినపొంగును కుంగునట్లుచేయుచున్న మహాకావ్యములనెడు బాణములు గలవాడా!' దీని భావము భక్తులకు అంతరబాహ్య సంసార బాధలేకుండచేయువాడా యనికదా !

1 పాలపర్తి నాగేశ్వరశాస్త్రి - నవమస్కంధ వ్యాఖ్యానము./1887/

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాగవత నైష్ఠికుడైన పోతరాజు నూరుపద్యములనీ రామాయణ సంగ్రహమున ఈసింధుగర్వాపహరణవృత్తాంతమును పదిపద్యములలో ప్రస్తరించినాడు.

అంతియకాదు. ఫలశ్రుతిచెప్పుటకుముందు 'వశుడుగ మ్రొక్కె దన్ లవణవార్ధివిజృంభణతానివర్తికిన్' అని తిరిగి గొప్పగను, పద్యమున ముందుగను చెప్పియున్నాడు.

సింధుగర్వాపహరణ విషయమున పోతరాజున కంతటిచూపు చిత్రముగ నున్నది.

కథావిషయమున పోతరాజు కొలదిగ స్వతంత్రించెను. సీత పాత్రను పోతరాజు చిత్రముగ పోషించినాడు. రావణవధానంతరము రాముడు అశోకవనములో నున్న సీతను చూచుటకు స్వయముగ నేగినాడు. మఱి యేరామాయణమునందును నిట్టికల్పనము కానరాదు, రాము డామెను తనవద్దకు రప్పించుకున్నట్లే గలదు. సీత నట్లురప్పించుటకంటె రాముడు తానై వెడలి సీతను గాంచుట యత్యంత మనోహరముగ నున్నది. ఇందువలన రాముని పాత్రకు మరింతశోభ కలుగునేగాని వన్నె తరగదు.

అట్లే పురసౌధాగ్రభాగముల నిలిచి యయయోధ్యాంగనలు రామునిరాక సందర్భమున సీతన పలక్షించి 'ఈ యబలకా యిందాఁ దీ ఖండించె రామనరేంద్రుడు' అని యనుకొనినటుల వర్ణించెను

రాముడు రాజైనాడు అట్టితరి సీతను పోతరాజెట్లు వర్ణించెనో గనుడు.

ఆ. సిగ్గువడుట గల్గి సింగారమును గల్గి
భక్తిగల్గి చాలభయము గలిగి
నయముఁబ్రియము గల్గి నరనాథచిత్తంబు
సీత దనకు వశముసేసికొనియె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇట్టి సీతతో కలసి రాముడు చాలక్రతువులు చేసినాడు. ఆ క్రతువులలో :

'తనదు రెండుపుట్టంబులం దనకునైన
మెలత మంగళసూత్రంబు మినుకుదక్క'

మిగిలిన సంపదనంతయు దానముచేసినాడు.

ఒక నడురేయి గూఢవృత్తి నగరమున తిరుగుచు రాముడు సీతను గురించిన లేనిపోని కానిమాట స్వయముగ వినినాడు. పామర లోకమున నట్టిమాట ప్రచారములో నుండుట చారులవలనకూడ తెలిసికొనినాడు. అందుమీద

'సీత నిద్రపోవం జెప్పక వాల్మీకి
పర్ణశాల బెట్టం బసిచె రాత్రి'

వాల్మీకి రామాయణకథనమునకు ఇట్టిది యించుక భిన్నముగ నున్నది. అశోకవనిలోని సీతను జూచుటకై స్వయముగనేగిన రాము డిట్లు చెప్ప చెయ్యక నర్ధరాత్రి నిద్రాసక్తను సీతను నరణ్యమున కెట్లంపగలిగెనో ?

రాముని యజ్ఞశాలలలో కుశలవులు సతానకంబుగా రామకథా శ్లోకములు గానముచేసిరి. ఆ గానమునకు 'పట్టిమాకులు పల్లవించి' నవని పోతరాజువర్ణనము యథార్థరమణీయము. ఆ కుశలవులపై మక్కువపుట్ట రాముడు మీకు తల్లిదండ్రు లెవ్వరని వారిని ప్రశ్నించును. మేము వాల్మీకి దౌహిత్రులమనిమాత్రము వారు చెప్పుదురు. అందుమీద రాముడు వారితో 'యెల్లిపొద్దున తండ్రి నెఱింగెదరుండుడు' అనును ఇది యవాల్మీకమగు విషయము.

మఱునాడు వాల్మీకి సీతను కొనివచ్చి 'ఆమె చిత్తవాక్కర్మంబులందు సత్యమూర్తి యగుట వివరించి యిట్టి పుణ్యసాధ్విని విడవబోల దని చెప్పును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అట్టి తటియందుకూడ రామచంద్రుఁడు పుత్రార్థియై మాత్రమే విచారింప సీతామానిని భరింపలేక కుశలవులను వాల్మీకికి యప్పగించి 'రామచంద్రచరణధ్యానము సేయుచు నిరాశయై భూవివరంబు' చొచ్చినది.

అప్పటి రాముని దయనీయస్థితిని పోతన్న ఇట్లు చిత్రించినాడు.

మ. ముదితా! యేటికిఁగ్రుంకితీవు? మనలోమోహంబు చింతింపవే
వదనాంభోజము సూపవే మృదువు నీవాక్యంబు విన్పింపవే
తుదిసేయం దగదంచు నీశ్వరుడునై దుఃఖించె భూపాలుడా
పదగాదే ప్రియురాలి బాసినయెడన్ భావింప నెవ్వారికిన్

పోతన రాముని ఈశ్వరునిగా భావించినాడు. 'భగవంతుడగు రామభద్రుడు' అని యతని మఱియొక ప్రయోగము.

'రామచంద్రుఁగూడి రాకలఁబోకలఁ
గదిసి తిరుగువారు గన్నవారు
నంటుకొన్నవారు కోసలప్రజ
లరిగి రాదియోగు లరుగుగతికి'

శ్రీకైవల్యపదముచేరుటకునై భాగవతము వ్రాసిన కవిచంద్రములగదా యివి. సమకాలమువారికి రామదర్శనస్పర్శనములైనట్లు నెల్లకాలము వారికిని రామనామస్మరణ పుణ్యప్రదమని యిట్లు చాటినాడు.

క. మంతనములు సద్గతులకుఁ
బొంతనములు ఘనములైనపుణ్యముల కిదా
సింతనపూర్వాఘ:హాఘని
కృంతనములు రామనామకృతిచింతనముల్

ఈ రామకథాసంగ్రహాంతమున పోతన్నచేసిన రామప్రార్థన చిత్తగింపుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉ. నల్లనివాడుఁ బద్మనయనంబులవాడు మహాశుగంబులున్
విల్లునుదాల్చువాడు గడువిప్పగువక్షమువాఁడు మేలుపైఁ
జల్లెడువాఁడు నిక్కినభుజంబులువాఁడు యశంబుదిక్కులం
జల్లెడువాడు నైన రఘుసత్తముఁ డీవుతమాకభీష్టముల్

శ్రీకృష్ణునిగూర్చికూడ అతడిట్టి పదజాలముతోనిట్టి యుత్పలమాలను మఱియొక దానిని చెప్పియున్నాడు. తిలకింపుడు.

ఉ. నల్లనివాడు బద్మనయనంబులవాడు కృపారసంబుపై
జల్లెడువాడు మౌళిపరిసర్పితపింఛమువాడు నవ్వురా
జిల్లెడు మోమువాడు ....

ఇది దశమస్కంథములోనిది. శ్రీరాముని వర్ణన నవమస్కంధ ములోనిది.

దీనినిబట్టి పోతన్న రామకృష్ణుల పట్ల నభేదభావము కలిగి యుండెనని తెల్లమగుచున్నది. ఈ విషయము నిర్ధరించి చెప్పుటకు మరియొక నిదర్శనము.

దశమస్కంధమున జాంబవంతుడు శ్రీకృష్ణుని పొగడి పుత్రికను, మణిని సమర్పించు ఘట్టమున -

సీ. బాణాగ్ని నెవ్వడు పఱపి పయోరాశి
నింకించి బంధించి యేపుమాపె
బరగ నెవ్వడు ప్రతాపప్రభారాశిచే
దానవగర్వాంధతమస మడచె
గంజాతములు ద్రెంచు కరిగిభంగి నెవ్వడు
దశకంఠుకంఠబృందములు ద్రుంచె
నాచంద్రసూర్యమై యమరు లంకారాజ్య
మునకు నెవ్వడు విభీషణుని నిలిపె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తే. నన్ను నేలిన లోకాధినాథు డెవ్వ
డంచితోదార కరుణారసాబ్ధి యెవ్వ
డాతడవు నీవకావె? మహాత్మ! నీదు
మాఱుపడి యెగ్గుచేసితి మఱువవలయు

కృష్ణకథ నెంతటి యుద్వేగముతో చెప్పెనో రామకథనుకూ
నంతటి 'యుద్వేగముతో చెప్పినాడు పోతన.

సంస్కృతభాగవతమున రామకథ రెండు అధ్యాయములకు
మాత్రమే పరిమితమై యున్నది. దానిని పోతన్న శిల్పము మెఱయ
నూరు పద్యములలో నుడివినాడు.

భాగవతాంతర్గతమైన రుక్మిణీకళ్యాణము, గజేంద్రమోక్షము,
వామనచరిత్ర, ధ్రువోపాఖ్యానము, కుచేలోపాఖ్యానము మున్నగున
ప్రత్యేక ఖండకావ్యములుగ టీకాతాత్పర్యములతో ముద్రితమై తెలుగ
నాట ప్రచారబాహుళ్యము నందియున్నట్లే ఈ రామచరిత్రకూ
ముద్రితమై యున్నది. ఉన్నతవిద్యావంతులు శ్రీ గాడిచర్ల హరిసర్వో
త్తమరావు ఈ రామచరిత్రకు టీకాతాత్పర్యములు వ్రాసినారు. అ
తెలుగునాట మంచిప్రచారమందియున్నది.

పోతరాజాదుల ఈ భాగవతము కాక మఱికొందఱు కవు
భాగవతములను తెనుగున కలవు, కొన్ని ద్విపద భాగవతములు
కలవు. ఆయా భాగవతములందును రామకథ కథితమైయున్నది
వానినెల్ల నవలోకించుట అనావశ్యకము. కాని దేవీ భాగవతమునంద
రామకథకు తెలిసికొనదగిన ప్రత్యేకత కలిగియున్నది.

దేవీదివ్యమాహాత్మ్య నిరూపకమగు దేవీభాగవతము నందును రా
కథాప్రస్తావన గలదు దేవీభాగవతమును పలువు రాంధ్రీకరించి
యున్నారు. వానిలో తిరుపతి వెంకటకవుల యనువాద మొక్కటియే
మచ్చునకు విమర్శింపనుంటిని.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రసిద్ధికెక్కిన తెలుగుకవు లందరును రామకథావర్ణన నదోయొక రీతిని గావించి యున్నారు. శ్రీ తిరుపతి వెంకటకవుల బాలరామాయణ నాటకమును ఆంధ్రీకరించినట్లే దేవీభాగవతమున ప్రసక్తమయిన రామచరిత్రమును రమణీయముగ నాంధ్రీకరించి ధన్యులైరి.

పోతరాజు భాగవతమునందు వలెనె ఇందును రామకథ శతాధిక పద్యములలో సంతరింపబడినది

వాల్మీకి రామాయణమున వనవాస ఘట్టమున రాముడు సీతా సతికై దిగులొందుటే గాని లక్ష్మణుని ప్రియావియోగమునుగూర్చి చింతించినటుల గానరాదు. ఇందు రాముడు లక్ష్మణుని స్థితినిగూడ గుర్తించి విలపించునట్లున్నది.

చ. మనుకులమందు ముందు జనమాన్యులు రాజకుమారు లెందరో
జననము నందరో? మిగుల సౌఖ్యము లొందరొ? మందభాగ్యులై
మనవలె గుందిరే? మనువుమన్నన యుంజెడఁబుట్టినార మే
మనదగు నిద్దఱిద్దఱము యందొక భేదములేదు తమ్ముడా !

చ. వనమున భార్యగోలుపడి వంతలజెందుచునుంటి నేనునీ
వనగృహమందువీడి తెఱటా! వికటంబుగనెంచినాడ నీ
వనితఁ గనందగున్ గనగవచ్చునె నాసతి! నాకు సాటియౌ
మనకులమందకాదు మఱి మానవనాయకులంద లేదుగా ?

రామునిపాత్రకీఘట్టము ఉదాత్తతను చేకూర్చినది.

రెండవ విషయము సీతాదేవి స్థితిగతులను నారదుడు శ్రీరామాదుల కెఱింగించుట. ఇంచుమించు సంవత్సరకాలము రావణుని చెఱలో నున్న సీతాదేవి యాహారపానీయముల విషయము మహాకవి వాల్మీకి దృష్టిలోనికి యంతగా రాలేదు. భర్తృవియోగమున సీత కాకలిదప్పులు లేకున్నవనియే వాల్మీకి భావన కావచ్చును. కాని తదనంతర కవుల దృష్టికి సీతాదేవికి యాహారమిడకుండుట అసంభవమని తోచినది. పాపాత్ముడైన రావణుని సంపదలో పచ్చిమంచినీరయిన సీత త్రాగిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
దనుటకు మాస్సెప్పలేదు. ఆ పతివ్రితా శిరోమణికి సురేంద్రు
నుండియే ఆహారమును తెప్పించి ధన్యులైరి. ఆవిషయము నారదుడు
రామాదుల కిల్లు విన్నవించెను.

ఉ. జానకి రావణాసురవశమ్మును బొందక యింద్రుడంపునా
ధేనువుపాలునున్ సుధయు దేహమునిల్పగ నీదునామమే
ధ్యానముఁజేయుచున్ బ్రతిపదమ్ము నినుంగొనియాడుచున్ దగన్
బ్రాణముతోడనున్నది నృపాలక! నేగనుగొంటి నింతయున్

సీత క్షేమాదికముల నెఱింగించుటేకాదు విగత ధైర్యండై
రామున కాతడెవరో, సీతాదేవి పూర్వవృత్తాంతమెట్టిదో నెఱింగిం
కార్యసాధనకై దుర్గాదేవిని నవరాత్రవిధానమున గొల్చుమని బోధిం
వెడలెను.

క. శోకింపనేల! విను మో,
కాకుత్థ్సకులావతంస! కలసంగతి నీ
వాకుటిలాత్ముఁడుఁ జంపుట
కేడద! యవతారమందితి నవంశమునన్

క. ఆకతమున జనకాత్మజ
నాకుటిలాత్ముడు హరించె నహినెఱుగకకా
దీ! కంఠమునందిడికొనె
నీకావలుఁ డింక మన్నకెట్లు ఘటించున్

సీ. పూర్వజన్మమ్మున భూతనూజాత
మునీశ్వరకన్యక యీమెతపము
నాచరించుచునుండ నతిదుష్టు
డగు రావణాసురుఁ డొక్కనాఁ డడపకేగు
దెంచి యక్కన్నియ గాంచి మోహించి
తనకు భార్యగా గోరిన వినక తను
నెదిరింపఁ గచభరం బెనసిపట్టిన
నాతలోదరి 'యోమత్త! యోదురాత్మ!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ. యనఘునగు నన్ను ముట్టినయట్టి నీదు
చావునకు భూస్థలి నయోనిజాతనగుచు,
బుట్టెద నటంచు శపియించి పొలిసియిపుడు
మైథిలియనంగబుట్టె దన్మరణమునకు

నారదుడిట్లు రాముని హెచ్చరిక చేసినటుల అధ్యాత్మరామాయణమునందును గలదు. మానవ జన్మమునుబొందిన వాల్మీకి రాముడు మానవోత్తముడేగాని, దేవాంశసంభూతునివలె మెలగియుండలేదు. నీవుదేవుడవనిగాని, రావణసంహారార్థమై జన్మించితివనిగాని యాతని కెవ్వరును జ్ఞప్తికితేలేదు. పురుషకార్యమును నిర్వర్తించినాండంతియే.

ఆతరువాత కవులందరు రాముని రూపమునే మార్చివేసిరి. అట్లు మార్పుజెందిన రాములలో దేవీభాగవతమునందలి దేవాంశసంభూతుడయిన రాము డొకడు.

విజయదశమినాడు విజయారాధనచేసి వితరణశ్రీ రంజిల్లగ భూసురవారము దనియించి లంకపై కరిగి

'వారధిగట్టి రావణునిబట్టి వధియించి తదీయరాజ్యముం
గూరిమి నవ్విభీషణునకున్ దగనిచ్చి ధరాత్మజాత సు
శ్రీరహిమీఱ గైకొని సుశీలురు వానరు లాశ్రయింపగా
ధీరుడు రామచంద్రు డరుదెంచె నయోధ్యకు సప్రమోదుడై'

వనవాసరాము డయోధ్యారాముడైన రీతి ఇట్లువివరింపబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పురాణము - రామాయణము

రామకథను చెప్పిన పురాణములు

దేవీభాగవతము - తిరుపతి వేంకటకవులు

విష్ణుపురాణము - వెన్నెలకంటి సూరన
కలిదిండి భావనారాయణ

వరాహపురాణము - రామగాథ

లింగపురాణము - రామగాథ

భవిష్యత్పురాణము - రామగాథ

పద్మపురాణము - మడికి సింగన

ధర్మఖండము - ఈదులపల్లి భవానీశంకరకవి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పురాణాంతర్గత రామాయణము

గీర్వాణవాఙ్మయమున పురాణములు ప్రాచీనములు. అష్టాదశ పురాణములు వ్యాసప్రోక్తములని ప్రసిద్ధి. రామాయణ మహాభారతములలోని విషయములను కొంతకుకొంత గర్భితమొనర్చుకొనియె పదునెనిమిది పురాణములు ప్రాదుర్భావప్రాచుర్యముల నందినవి. కాగా ఈ అష్టాదశపురాణముల యందు రామగాథ యేదోవిధముగ చోటు చేసికొని యుండుట సంభవించినది. కొన్ని పురాణములలో రామాయణము ప్రత్యేకముగ కథితమైనది. కొన్ని పురాణములలో ప్రసక్తాను ప్రసక్తిగ ప్రస్తావితమైనది.

మత్స్య, మార్కండేయ, వామన, శివ, గరుడ, కూర్మ మున్నగు పురాణములందు మాత్రమే రామాయణకథలేదు.

అగ్నిపురాణము రామాయణములోని సప్తకాండల గాథవిడివిడిగా ఏడధ్యాయములలో చెప్పుచున్నది. పద్మ, స్కంధ పురాణములందును రామాయణకథ ప్రత్యేకము ప్రస్తరింపబడినది. విష్ణుపురాణమున రామోదంతమును, వాల్మీకి విషయమును కలదు. బ్రహ్మాండపురాణమున రామాయణమాహాత్మ్యము ప్రత్యేకముగ నుగ్గడింపబడినది. సుప్రసిద్ధమైన అధ్యాత్మరామాయణము బ్రహ్మాండపురాణములోనిదే. అధ్యాత్మరామాయణాంతర్గతమైన రామహృదయమును, రామగీతయు రామాయణదృష్టితో బ్రహ్మాండపురాణముయొక్క విలువను పెంచుచున్నది.

ఈయష్టాదశపురాణములలో కొన్నిటిని ప్రాచీనాంధ్రకవులు తెలుగుజేసిరి. నేటికి అష్టాదశపురాణములును ఆంధ్రమున అనువదింపబడినవి. ఆయాపురాణముల ప్రసక్తమైన రామగాథలు సూచనామాత్రముగా విమర్శింతును.

భాగవత పురాణమున రామకథ భాగవతములో రామాయణమను వ్యాసమున వివరింపబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
దేవీభాగవతము నందలి రామాయణమును రాముడు దేవిని కొల్చువాడగును. అచట సీతకై విలపించుచున్న రామలక్ష్మణుల యొద్దకు నారదుండేతెంచి సీతాపూర్వజన్మవృత్తాంత మెరిగించును. అంబికాదేవి నర్చించి రాముడు విజయి యగును లంకలోని సీతను గూర్చి నారదుడు రామునితో చెప్పిన మాటలు.

ఉ. జానకి రావణాసురు వశమ్మును బొందక యిందు ప్రిడంపు నా
ధేనువు పాలునున్ సుధయు దేహము నిల్పగ నీదు నామమే
ధ్యానముఁ జేయుచున్ ప్రతిపదమ్ము నినుంగొనియాడుచున్ దగన్
ప్రాణము తోడనున్నది నృపాలక! నేనుఁగొంటి నింతయున్.

తిరుపతి వేంకటకవులు.

విష్ణుపురాణమున రామకథ గలదు. ఈ విష్ణుపురాణమును వెన్నెలకంటి సూరన ఆంధ్రీకరించెను కథ యించుమించు వాల్మీకి ననుసరించియె యున్నది. అహల్య పాషాణమై యున్నదని వర్ణింప బడినది. సీతాపరిత్యాగ విషయమిందు వివరింవబడలేదు రావణవధా నంతరము దివ్యమునిస్తవనీయుడైన రాముని వర్ణనతో రామకథ పూర్తిగావింపబడెను.

"రావణ కుంభకర్ణుల శిరంబులు వజ్రసమాన దారుణా
స్త్రావళి పాలుసేసి యనలార్చుల పావనయైన జానకీ
దేవి నశేషదేవగణదివ్యముని స్తవనీయశీల స
ద్భావ మెలర్పగైకొని యపార కృపామహిమాబ్ధి రాముడై.

— సూరన

విష్ణుపురాణమును కలిదిండి భావనారాయణుడను కవికూడ యాంధ్రీకరించెను. ఈ ఆంధ్రీకరణమున ఈ కవి రామావతారచరితను పెంచి వ్రాసినాడు.

శ్రీరామజననము, శ్రీరామ మహిమ, దక్షిణాపథవర్ణనము,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాద కాపట్టాభిషేకము, ఋషిజనస్తోత్రము మున్నగు విషయములట్టివి. ఈ కవికి దక్షిణదేశమన్నను, గోదావరియన్నను నెనలేని యభిమానము. దక్షిణాపథము నొక సీసమునను గోదావరిజలముల తాకివచ్చిన దక్షిణానిలము నొకవృత్తమునను వర్ణించెను. దండకారణ్యము వందలి జటిలత పద్యముననే గోచరించును.

సీ. గంధదంతావళోత్కర కరోచ్చైః క్షిప్త
వ మధువర్ష త్రిసద్వనచరంబు
గిరిదరీ పరిసరద్ధరిఘనారభటీ
నిర్ఘళద్గర్భ కైకేగణంబు
బిలనిద్రిత ద్వీపివలమాన ఘుటఘుట
స్వానస్వనితకుంజ పుంజితంబు
తనునిష్కాహాంగణస్థభుజగమఫణా
గ్రరత్నదీపనిరస్త్ర జనితమము

గీ. ప్రోల్లసత్పాదపోల్లసద్భల్లుకేంద్ర
సాంద్రితనుమేచక ప్రభాశంకనీయ
తరతుహూమధ్య రాత్రింబుదగ్రదాన
వైధితముదండకారణ్య మెదుటగాంచి.

తటియంజొచ్చెనప్పుడు..... ...."

శా. స్వర్లావణ్యవతీ విహార ఘనవిస్రంభారాహ గోదావరీ
వార్లోల ల్లహరీ వికంటిత విభావత్పంక జాతోత్పలాం
తర్లీ నభ్రమరప్రగీత రసకర్త్రుస్వంతతా యోగినీ
దుర్లంఘంబులు దండకానిలము లేతుల్చూపెభూపాలుపై.

చతుర్థాంశము 173.

ఇది శ్రీనాథుని "ఆహారారంభములందు" అనుపద్యమున కనుకరణము. శ్రీనాథుని పద్యరచనను గూడ నీకవి శ్రద్ధగా ననుకరించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వరాహపురాణమున దశరథుని వంశవివరణలు మాత్రము గలవు కథాఘట్టములందు గానరావు. నందిమల్లయ ఘంటసింగయలు వరాహపురాణము నాంధ్రీకరించిరి.

లింగపురాణమున రామకథాభాగము కొంతగలదు. సీతావియోగమున చింతాక్రాంతులై యున్న రామలక్ష్మణుల యొద్దకు శివుడేతెంచగా వారు శివుని రాకను గమనింపరైరి. శివుడు తిరిగి కైలాసమునకు వచ్చెను. పార్వతి తాను రాముని చూచివత్తుననెను. శివుడు వలదనెను. కాని పార్వతి పట్టుదలతో సీతారూపముదాల్చి మాల్యవంతమునకేతెంచినది, అంతటి విరహమునను శ్రీరాముడామెను సీతగాదని నిశ్చయించుకొని తల్లీ! పార్వతీ ఏలవచ్చితివని ప్రశ్నించెను. పార్వతి సిగ్గిలి వెనుదిరిగి వచ్చినది. విషయమును గ్రహించిన శివుడామెతో బ్రహ్మ, విష్ణువు, నేను నన్నదమ్ములము. విష్ణువవతారమగు రామునకు సీత తల్లివిగాన నాకును దల్లివేయని తపస్సునకై వెడలిపోయెను. లింగపురాణమున రామసంబంధి కథాభాగ మింతియే. ప్రాచీనులలో తెనాలి రామకృష్ణకవి లింగపురాణమును తెనిగించెనందురు.

భవిష్యత్పురాణమున రామగాథ గలదు. 1898 లో చిల్కపాటి రామానుజశర్మగారు ఆంధ్రీకరించిరి. ఇందు రామకథ విపులముగ వివరింపబడినది.

పద్మపురాణమున రామకథ సుదీర్ఘముగ వర్ణింపబడినది. మడికి సింగన, మల్లారెడ్డి చతుర్థాశ్వాసమున రామకథ నారంభించిరి. రావణాదుల జన్మవృత్తాంతములో నచట కథారంభమగును. పాయస విభాగము అధ్యాత్మరామాయణమునందువలె కౌసల్య, కైకలు చెరి సగము సుమిత్రకిడినట్లుగలదు. కౌశికుని జనకుడు యజ్ఞమునకాహ్వానింపగా రాముని తోడ్కొని మిథిలకేగినాడు

రావణుని సంహరించిన బ్రహ్మాస్త్రము పాతాళమునకేగి భుజగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాథుని పూజలందివచ్చినదట. రామనిర్యాణపర్యంతము కథ వివరింప బడినది. సింగన్న దిద్దిన శూర్పణఖ సీతాదేవిని 'వెన్నెలల మీగడతోడ చేసినబొమ్మ' యని వర్ణించినది. మడికి సింగన్న వెన్నెలలోకూడ మీగడదీసి సీతను తయారుచేసినాడు. పార్వతికి పద్మపురాణాంతర్గత రామకథ చెప్పుటనే జీవితము ధన్యమైనదని తలంచినాడు శివుడు.

'పుణ్యతముడనైతి పొలుపొందు శ్రీరామ
కథ రచించి చెప్పగంటి మింత
నింక నేదివినగ నిష్టంబుగలదు?'

పెక్కుకథలకు కాణాచియగు పద్మపురాణోత్తరఖండమును మాత్రమే సింగన తెలుగు చేసినాడు అందు రామకథ కొంత క్రొత్త మార్గమున నడచినది.

ఇందు నందీశ్వరుని శాపకారణముగా దేవతలు వనచరుల రూపును పొందుదురు. ఇందు దశరథుని యజ్ఞము పేరు వైష్ణవము. యజ్ఞపురుషుడు తనఅంశమున దశరథునకు పుత్రులుదయింతురని చెప్పెను. అధ్యాత్మరామాయణమునందువలె కౌసల్యకు రాముని విశ్వ రూపము కాననగును.

గీ. ధన్యనైతి నిన్నుతనయుగా బడసితి
దేవదేవ యిట్లు దివ్యరూప
ముడిగి బాలభావమొంది నామీద
నెటి ప్రసన్నదృష్టి నిలుపవయ్య.

విష్ణుపాంచజన్యాంశంబున కైక భరతుని గాంచెను హరిశేష చక్రాంశుజుల, లక్ష్మణశత్రుఘ్నులు, శత్రుగర్వాంధనాశిజ్ఞుల, పుత్ర రత్నంబులను సుమిత్ర గాంచెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జనకుడధ్వరార్థము ధాత్రిశోధింప తత్తటమున హలముఖమున .... దివ్యభూషణరత్న దేదీప్యమాన ఆదిలక్ష్మి సకలజగములు రక్షింప జనకు మోల్రిల బాలభావంబుతోడ నుత్పత్తియయ్యె.

ఇందు తాటక-'ఘోరాకారంబగు శరీరంబు విడచి, దివ్యశరీరంబుదాల్చి, దివ్యాంబర భూషణాలంకృతయై రామచంద్రునకు బ్రణమిల్లి విష్ణులోకంబునకుం జనియె - మారీచుండు రామపరాక్రమంబు దలచి ఉపశమితక్రోధుండై శస్త్రాస్త్రంబులు విడిచి, ఒక్క ఆశ్రమంబున జేరి తపంబు సేయుచుండె

మంథర ప్రస్తావన యిందులేదు.

రాముడు గోదావరిని, సీతను గానవా? యని ప్రశ్నించెను. వినియును విననిభంగిన నది యుండె. అంతట రాముడు గోదావరిని శపించును. 'శబరియాడిన పావనజలము నీప్రవాహమున గూడునపుడు' - శాపవిమోచనము చెప్పినాడు ... ...

రాముడు శబరినీటిని తెచ్చి గంగయందు కలిపి గంగాశబరి సంగమ స్నానవిశేషముల చెప్పినాడు. స్నాతులకు పునరావృత్తి లేకునికియు విష్ణుపదంబు బొందుటయు జెప్పెను .... పద్మపురాణాంతర్గత రామాయణమున వైష్ణవప్రాబల్యము హెచ్చు

'అఖిలసురవిరోధియగు విరాధుడు విగతాయువుడైన జటాయువు అత్యంతమదాంధుడగు కబంధుడు మున్నగు ప్రయోగములు సింగన కవితలో పెక్కులు గలవు.

సీతాపరిత్యాగఘట్టము ఇందు రమణీయముగ రచింపబడినది.

ఆఘట్టమున లక్ష్మణుడు –

గీ. నోరుపుచ్చుగాక ఈరాజముఖి నిట్లు
నిందసేయ వచ్చు నృపవరేణ్య!
సకలదేవగణము సన్నిధి నగ్నిలో
నురికిశుద్ధయగుట మరచితయ్య .... అనినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరిత్యక్తయగు సీత పరితాపము.

'నెరినాదు చెమటనెత్తురుగా తలచెడు మరిదిగానల కాడుకోపర చెనిట్లు, అతిభక్తి నరకాళ్యరచేతులొగ్గెడు అత్తలేగతి నిర్దయాత్ములైరి, నన్ను తమపాలిదైవంబుగా చూచు మంత్రులేగతి నీతిమాలి పోయి రకట' అనివాపోయినది.

శత్రుఘ్నుడు లవణాసురుని, భరతుడు సింధునదీప్రాంత గంధర్వులను, లక్ష్మణుడు మల్లదేశమును జయించి సుఖంబుండిరి. ఆ వేళ్ళలో విప్రబాలకుని మృతి శంబూకవధ జరిగినది.

లో రాముడు సబాంధవంబుగా ఆబాలగోపాలంబుగ, స్థావరజంగమాదికంబుగ సరయునది యందు జేరెను.

గీ. శ్లోకమైన ఒక్కశ్లోకార్ధమైన రామా
యణము పఠియించునట్టి మనుజు
డఖిల దురిత వితతి పణగించి శ్రీవిష్ణు
పదము నొందు సకలబాంధవము

అనిఫలశ్రుతిని తెల్పినాడు.

పద్మపురాణమునందలి రామాయణగాథ తీరు ఇది స్కాంద పురాణమునందు అగాథగలభాగమును ధర్మఖండమనుపేర ఉదులపల్లి భవానీశంకరకవి ఆంధ్రీకరించెను.

ఈ ఖండమునందలి ప్రధానేతివృత్తము వాల్మీకిమహర్షిచరిత్రను. ఇందు తొమ్మిది యాశ్వాసములుగలవు. అష్టమాశ్వాసము 271 వ పద్యము మొదలుకొని నవమాశ్వాసము 260 వ పద్యము వరకు రామాయణకథ సంగ్రహముగ వర్ణింపబడినది. కథను చెప్పునది ఈశ్వరుడు. తానేరామునిగా యవతరింతునని చెప్పెను. అవని తనూజ సీత గిరిజాంశమున ప్రభవించును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'శ్యామజీమూతసంఛన్నచంద్రరేఖయందమున నున్నదాని భూతాత్మజేయు' శిలత్వమొందిన అహల్యగూర్చి.

దశరథుడు వరశాపకీలితుడగుట చేసి కైకకు వరము నిచ్చెను. దేవతగణము వేడగ కైక యంతరాయముగల్గించినది.

"రావణుడు రాఘవుని చేత గదనంబున మడసి ముక్తుండ నయ్యెద నాసత్యసంధుం డనపరాధుల హింసింపండు గావున నతనికొక్కయహితం బాచరించి తద్బాణ హతిస్మృతి బొంది ముక్తి వడసెద నని నిశ్చయించి .... !" సీతాపహరణము గావించెను.

నారదుడు శ్రీరాముని చెంత కేతెంచి రావణుని సంహరింపుమనికోరెను. సీతరామునితో

తే. ఈవు చంద్రకిరీటుండ వేను గిరిజ
నీవు పంకజనాభుండ వేను కమల
నీవు కాంచనగర్భుండ వేను వాణి
నిరుపమముఁబూజనీయులమిద్ధచరిత — అనును.

..........రావణుడు కుంభకర్ణుని నింపంప మండోదరి మందలించును

రాముడు లక్ష్మణుని గాంచి

తే. రామదేవుడు తమ్ముని రాకఁగాంచి
యేమిటికి వచ్చితీ వమ్మహిజడించి
కామినుల పల్కులకు మేరగలదె చెపుము.

క. తముగినిసిన మన్నించిన
సమదృష్టిని మగనిగవయు చానలు వైకుం
ఠమునం గైలాసంబున
నమరావతి నైన గలుగ రవనిం గలరే !

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాముడు రాక్షసుల గురించి పలికిన ఈ పలుకులు ఎంతవఱకు సమర్థనీయములు ?

పురాణములన్నియు నేకకర్తృకములే యైనను కథారీతిలోని విభిన్నముగ నున్నవి. కల్పకల్పములకు కథమారుననియు కావుననే నిట్టి మార్పు జరిగినదని పండితులు వాకొందురు. భారతము నందలి రామగాథయు వాల్మీకిగాథకు భిన్నముగ నున్నది. ఇట్టి మార్పులకు ఆయాకల్పములయందు రామగాథ యట్లుజరిగియుండ వచ్చునని విజ్ఞులు సమర్థింతురు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్విపద రామాయణము

రంగనాథ రామాయణము

కట్టావరదరాజ రామాయణము

భోసల ఏకోజీరామాయణము

అలభ్య ద్విపదరామాయణములు

అముద్రిత ద్విపదరామాయణములు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్విపదరామాయణములు

రామాయణము "పాఠ్యే గేయేచ మధురమ్". ఈ లక్షణము సర్వథా సమకూడవలెనన్న గేయానుకూలమగు ఛందములో నది రూపొందవలెను.

ఆంధ్రదేశీయమగు ఛందములలో ద్విపద గానయోగ్యమయినది కావున నట్టి ద్విపదలో రామాయణగాథ బంగారమున పొదగిన రాళ్ల వలె ప్రకాశింపకలదు

ఆదిలో ఆంధ్రవాఙ్మయమున ద్విపదకవితకు గౌరవస్థానము న్నట్లులేదు. శివకవితాచార్యుడగు పాల్కురికి సోమనాథుడు ద్విపద కవితాప్రాశస్త్యము నుగ్గడించి బసవపురాణ, పండితారాధ్య చరిత్రలను ద్విపదకవితలో తీర్చిదిద్దెను. ఆచార్య శ్రీ పింగలి లక్ష్మీకాంతముగారని నట్లు 'పద్యకావ్యపథము తీర్చుటలో నన్నయ్య యెట్టి ప్రథమాచార్యుడో ద్విపదకావ్యపథమును తీర్చుటలో సోమనాథుఁ డట్టియాచార్యుడు

సోమనాథు డిట్లు ద్విపదకావ్యమును తీర్చగ బుద్ధారెడ్డి ఆపథమున రామాయణ రచన సాగించెను. 'సందుగొందుల నడయాడు ద్విపద కవితాకన్యకు రాజస్థాన ప్రవేశము కల్పించినాడు బుద్ధారెడ్డి' అని పింగలి లక్ష్మీకాంతముగారు తమ అభిప్రాయమును వెలిబుచ్చియున్నారు.

ఆంధ్రవాఙ్మయమున తొలిరామాయణము రంగనాథరామాయణ అది ద్విపదలో రచింపబడుట ఆంధ్రుల యదృష్టము.

ద్విపద మధురకవితాశాఖకు చెందినది. సంస్కృతకవితా శాఖపై మధురమధురాక్షరములతో వాల్మీకి కోకిలము రామాయణగాన మొనర్చినది. మధురకవితాశాఖపై దేశభాషలలో మధురాతి మధుర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మగు తెనుగులో రామాయణమును రాజకవికోకిలములు పెక్కురు కమనీయగానమాధురితో కంఠమెత్తి గానమొనర్చిరి. గోన బుద్ధారెడ్డి, కాచవిభుడు, విఠలనాథుడు, కట్టా వరదరాజు, భోసల యేకోజీ, చేదె రాఘవరెడ్డి అట్టివారు.

రాఘవరెడ్డి రామాయణము అనుపలబ్ధము. ఆంధ్ర వాగ్గేయ కారుడు, సంకీర్తనాచార్యులు, పదకవితా పితామహుడు నగు అన్నమాచార్యులవారి ద్విపద రామాయణమెంతగమకముతో మఱెన్ని రాగమాలికలలో గానామృతమును కురిపించెడిదో గాని నేడది అలభ్యమగుట ఆంధ్రపాఠకులకేకాదు ఆంధ్ర భారతికే తీరనిలోటునక తప్పదు. ద్విపదలో వ్రాయబడిన రామాయణములందు గణపవరపు వేంకటకవి బాలరామాయణ మొకటి. ఇదియు నేడలభ్యమే.

ద్విపద రామాయణములలో ప్రథమస్థానమునే కాక ప్రథిత యశమును కూడ నందినది రంగనాథ రామాయణము. ఇది కేవల పండితజన పరిమితమై పారమార్థిక లబ్ధికి మాత్రమేగాక పామరుల పొట్టకూటికి పెట్టుబడికూడనైనది. రెండు దశాబ్దముల వెనుకవరకు తోలుబొమ్మలాడి జీవించు కొన్నివందల కుటుంబముల కీరామాయణము నిత్యపారాయణము. ఈపాటను పాడుచు ఆట ఆడెడివారు. రాత్రి తోలుబొమ్మలాడుట పగలు 'హార్మోనియము' వాయించుచు నిల్లిల్లు తిరిగి రామాయణ కథాఘట్టముల కోరినవారికి కోరినది వినిపించి బియ్యము పుచ్చుకొని జీవించెడివారు.

అమేయగానమాధురీమేదురమయిన రామాయణకథాసారమును దేశీయము, గానానుకూలము నగు ద్విపదచ్ఛందమున శ్రుతిచేసినాడు బుద్ధారెడ్డి. అతని కృతి సుశ్రావ్యమేకాదు. సుశోభితము. అది 'పాణిపల్లవ లఘుస్ఫారితలీలా వీణామృదుక్వణ వితతంబు'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాల్మీకి రామాయణమును అనుష్టుప్ఛందమున కూర్చెను. సంస్కృతచ్ఛందోభేదములలో అనష్టుప్పువంటిదే దేశీయచ్ఛందోభేదములలో ద్విపద. ద్విపద ఆంధ్రుల అనుష్టుప్పనవచ్చును. అట్టి ఛందములో సాగినది బుద్ధారెడ్డి రచనము.

పితృవాక్యపరిపాలనమే రామాయణమున ప్రధానాంశము. పితృవాక్యపరిపాలనమే రంగనాథ రామాయణమునకును మూలము.

రసికులు భారతరామాయణాదిరసగోష్ఠి చెల్లింప రసికశేఖరుడగు విఠలక్ష్మానాథుడు రామకథాసుధారసరక్తుడగుచు మహాసభ కలయ జూచె 'రమణమైదెనుగున రామాయణంబు క్రమమెప్పుజెప్పెడి ఘన కావ్యశక్తిగల కవులెవ్వరు గల' రని విచారించినాడు.

విబుధులంతట నీపుత్రుడగు బుద్ధభూవిభుడే ఆందులకు సమర్థుడని యిట్లు విన్నవించిరి.

'పురుషచింతామణి బుద్ధభూవిభుడు
నీకతిభక్తుండు నిఖిలశబ్దార్థ
పాకజ్ఞుం డత్యంతపాండిత్యధనుడు
మఱియు రామాయణమర్మ ధర్మజ్ఞు
డెఱుంగు నాతనిం బిల్వుమీ కథం జెప్ప
ననిన మజ్జనకుం డుదాత్తవర్తనుడు
ననునర్థిం బిలిపించినను గారవించి
భూమిం గవీంద్రులు బుధులును మెచ్చ
రామాయణంబు పురాణమార్గంబు
తప్పక నాపేరం దగ నంధ్రభాషం
జెప్పి ప్రఖ్యాతంబు సేయింపు మువ్వి
నని యానతిచ్చిన నమ్మృదూక్తులకు'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తండ్రి ఇట్లానతీయ ఆతనయుడు :

'అనయంబు హర్షించి యట్లకావింప
జనిపూని యరిగండభైరవు పేర
మాతండ్రి విఠ్ఠలక్ష్మానాథు పేర
రాజులు బుధులును రసికులు సుకవి
రాజులు గోష్ఠిని రాగిల్లి పొగడఁ
బదము లర్థంబులు భావము ల్గతులు
పదశయ్య లర్థసౌభాగ్యముల్ యతులు
రసముల కల్పన ల్ప్రాసిసంగతులు
నసమానరీతులు నన్నియు గలుగ
నాదికవీశ్వరుఁడైన వాల్మీకి
యాదరంబున బుణ్యు లందఱుమెచ్చఁ
జెప్పిన తెలుగున శ్రీరాము చరిత
మొప్పఁ జెప్పెదఁ...........'

బుద్ధరాజును గూర్చి విబుధులు చెప్పిన విషయములలో నొకవిశేషమున్నది. బుద్ధరాజు కేవలము పాండిత్యధనుడే కాదు - 'రామాయణమర్మ ధర్మజ్ఞుడు'. సభలో భారత రామాయణముల రసగోష్ఠిలో విఠలక్ష్మానాథుడు రామకథాసుధార రసక్తుడయినాడు. అతండ్రి కొడుకు రామాయణమర్మ ధర్మజ్ఞుడగుట వింతలేదు. ఆ రాజవంశీయులు రామాయణసుధారసరక్తులు.

తండ్రి తనయుని రామాయణమును రచింపుమని కోరుచు - నలుగురుమెచ్చ రామాయణము పురాణమార్గమున చెప్పుమనినాడు; తన పేర నాంధ్రభాషలో చెప్పుమనినాడు. చెప్పిన చాలునని అతడు తృప్తిపడలేదు. చెప్పుటలో తనయుని బాధ్యత తీరుననలేదు. 'చెప్పి ప్రఖ్యాతంబు సేయింపు ముర్వి' అని ఆనతిచ్చినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తోలుబొమ్మలాటవారు దీనిని ఇట్టల రామాయణమనుట కలదు పశ్చిమ గోదావరిజిల్లాలోని తోలుబొమ్మల వారిని మీరు పాడునది యెందులోనివని ప్రశ్నింప 'ఇట్టలరామాయణ'ములోని దనిరి. ఇట్టల విఠ్ఠల శబ్దమున కపభ్రంశము కావచ్చును.

ఇక బుద్ధరాజు తాను వాల్మీకి చెప్పిన తెలుగున శ్రీరామ చరితను చెప్పెదననెను. కాని ఈ రచనమున వాల్మీకి తెలుగునకంటె బుద్ధారెడ్డి మెలుగే అధికము. వాల్మీకి రామాయిణముల కథలతీరు కూడ నీరచనమున చోటుచేసికొనినది. ఆంధ్రప్రజల పుక్కిటిపురాణ ములు పెక్కు లిందుగలవు. ఇది అంధ్రులరామాయణము. రమణీయ మగుగాథ కవిచెవిని బడవలెనేగాని పడినదా అది గ్రంథస్థమైనదన్న మాటయే

పెక్కు అవాల్మీకవృత్తాంతముల కీరామాయణము మెట్టినిల్లే యయినను. సామెతకెక్కిన ఉడుతాబక్తి, సులోచన పతిభక్తి మున్నగు కథలకు రంగనాథరామాయణము పుట్టినిల్లు

రంగనాథరామాయణమునగల అవాల్మీకవృత్తాంతముల పరిశీ లించినచో బుద్ధారెడ్డి ఆంధ్రరామాయణమునకు గావించిన కూర్పు చేర్పు లవగతమగును బుద్ధారెడ్డి రచనలో మండోదరి, కైకసి, సులో చన జీవముపోసికొనిన పాత్రలు వీరపత్నిగా, మండోదరి, వీరమాతగా మాతృమూర్తిగా కర్తవ్య ముపదేశించుచు కైకసి, పతివ్రతాశిరోమణిగా సులోచన ఈరచనలో పాఠకులకు సాక్షాత్కరింతురు.

ఆదికవి వాల్మీకి రచనమైన రామాయణమే రామకథకు ప్రమా ణము. వాల్మీకి విరచితమగు రామాయణముగాక సంస్కృతమున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నానందాధ్యాత్మ్యరామాయణాదులు పెక్కులు గలవు. వాల్మీకి రామాయణకథకు భిన్నములయిన గాథలీరామాయణములలో బెక్కులున్నవి. ఆంధ్రరామాయణము లొక్క వాల్మీకిరామాయణమునేగాక ఆనందాధ్యాత్మ రామాయణాదులనుకూడ తడిమిచూచినవి.

వాల్మీకి రామాయణమునందు గానరాని రామకథావృత్తాంతముల నిట 'అవాల్మీకవృత్తాంతము' లని పేర్కొనుచున్నాను

భారతదేశమునగల రామాయణప్రతులు లెక్కకుమించినవి. అందును నౌత్తరాహప్రతులు కొన్ని దాక్షిణాత్యప్రతులు కొన్ని. పూర్వవిమర్శకు లవాల్మీకములని పేర్కొనిన గాథలుకొన్ని ఔత్తరాహప్రతులలో గానవచ్చుచున్నవి.[1] ఉత్తరదేశ ప్రతులకు, దక్షిణదేశప్రతులకు చాలచోటుల సామరస్యము కుదరకున్నది. ఆంధ్రకవుల కౌత్తరాహప్రతులకంటె, దాక్షిణాత్యప్రతులు లభ్యమగుట సులభము. ఉత్తరదేశప్రతులు లభ్యమగుట కష్టము ఉత్తరదేశప్రతులు చూడనే లేదని చెప్పజాలముగాని, చూచియుండకపోవచ్చునని భావింపవచ్చును ఆకారణముగా నాంధ్రవాఙ్మయములోని యవాల్మీక వృత్తాంతము లుత్తరదేశప్రతులలో నున్నను వానినిగూడ అవాల్మీకములని పేర్కొని యుత్తరదేశప్రతులలో గలదని చెప్పి విడచుమర్యాదను పాటింపనుంటిని

అవాల్మీక వృత్తాంతముల కందినంతవరకు మూలము లేరామాయణములో యేపురాణములో పేర్కొనుట యొకపద్ధతి.

ఆంధ్రరామాయణములలో రంగనాథరామాయణము మొదటిది పెక్కు పుక్కిటిగాథలకు పుట్టినిల్లు. అనాడాంధ్రదేశమున వ్యాప్తిలో

1. మల్లంపల్లి వారి పీఠిక.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నున్న రామకథలెల్ల నీరామాయణమున చోటుచేసికొనినవి. అవాల్మీక వృత్తాంతము లింతబహుళముగా నితరాంధ్రరామాయణమున లేవు. ఇందు అడుగడుగున నవాల్మీకములే. చాలవరకు ఆనందాధ్యాత్మ రామాయణములలోని కథ లిందు చోటు చేసికొనినవి.

కృత్యాదిని కవి

'ఆదికవీశ్వరుడైన వాల్మీకి
యాదరంబున బుణ్యు లందఱుమెచ్చ
జెప్పినతెఱగున శ్రీరామచరిత
మొప్ప జెప్పెద........' యనినను, వాల్మీకికంటె నెక్కువే

చెప్పినాడు.

వాల్మీకి రామాయణమున దశరథుడు తనయుల కుపనయనము గావించి విద్యాభ్యాసమునకై వశిష్ఠునొద్ద కంపినట్లు గలదు.

కాని రంగనాథరామాయణమున

'ఆయెడ రఘురాము డాప్తులు దాను
నిండారుప్రేమతో నెట్టులు గట్టి
చెండును దండంబు చెలువొప్ప బట్టి
తరమిడియాడెడుతఱిని గైకేయి
వరవు డామంథర వడినేగుదెంచి
చిట్టంటుచేతల జెలఁడుదట్టుటయు
కట్టల్క రాము డాకాష్ఠంబుచేత
నడచిన నొక్కకా లప్పుడే విఱిగె
దడయక యందంద దమకించి రాము
నడరెడు వేడ్కతో నాడంగ జూచి,
తడయక రాముపై దగగార్యముంచి
విరిగినకాలితో వెస గైకనగరి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కరిగి తద్వృత్తాంతమంతయు దెలుప
దరమిడి కైకేయి దశరథాధిపున
కెఱిగింప నంతయునెఱిగి భూవిభుడు
అలవశిష్ఠుని నయోధ్యకును రావించి
వలగొని మ్రొక్కి యోవరమునిచంద్ర
వీరికి వేదాదివిద్య లన్నియును
నేరుపు డనుచు నాన్నృపు డప్పగింప' అనిగలదు.

రామపట్టాభిషేకసమయమున కైక రామునిపై కినుకబూనుట కీకాలు విఱచుట కారణమని చెప్పుటకీ కథనము సాగినది. ఈగాథ పేలవమయినదేగాని రసవంతమయినది కాదు. చిన్ననాటి చిలిపిచేష్టలు మనస్సుననిడుకొని యంతటిహానిచేయుటకు పూనుకొనినదను విషయము పట్టులేనిది. ఈవిషయము ఆనందాధ్యాత్మరామాయణము లందును గానరాదు.

యాగరక్షణార్థమై రామలక్ష్మణుల దోడ్కొని వెడలిన విశ్వామిత్రుడు మార్గమధ్యమున బల, యతిబల యను విద్యలను శ్రీరామునకు మాత్రముపదేశించెను.

'తతోరామో జలంస్పృష్ట్వా ప్రహృష్ట వదనశ్శుచిః
ప్రతిజగ్రాహ తేవిద్యే మహర్షేర్భావితాత్మనః
విద్యాసముదితో రామశ్శుశుభే భూరివిక్రమః
సహస్రరశ్మిర్భగవాన్ శరదీవదివాకరః' /22 స - 20, 21/

రంగనాథరామాయణమున రామలక్ష్మణుల కిరువురకు నుపదేశించినట్లు గలదు.

'బలయతిబలయనబరగు మంత్రముల
నెలమిమై వారల కిచ్చె గౌశికుడు
ఆరామలక్ష్మణు లామంత్రశక్తి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నారూఢరవితేజులై బడలికయు
నాకలి నీరువట్టాదిగా రుజలు
సోకక బలవృద్ధి శోభిల్లిరంత'

ఊనషోడశప్రాయులయిన రామలక్ష్మణుల నిరువురను తోడ్కొని పోయినపుడు పెద్దవాడగు కౌశికుడు వారియెడల పక్షపాతము చూపుట కంటె, వలపక్షము లేకయుండుటే సందర్భసుందరము. ఈపట్టున రంగనాథరామాయణములోని రచనము ఔచితిని పోషించినది,

అధ్యాత్మరామాయణమునగూడ నొక్కరామునికే విద్యల నుపదేశించినట్లు గలదు ఆనందరామాయణమున నీబలయతిబలయను విద్యల ప్రసక్తియే లేదు.

కుమారస్వామి జన్మవృత్తాంతముగూడ వాల్మీకి రామాయణము నందలి కథకును రంగనాథరామాయణములోని కథాగతికిని సంబంధమే లేనట్లున్నది.

రంగనాథరామాయణమున కుమారస్వామి జన్మవృత్తాంతమున మునిపత్నుల ప్రసక్తి కలదు. ఇది ఔచితీదూరము. మునిపత్నుల శీలముల నిట్లు భంగపరచుట కథాగతికి యెట్టి రమణీయతను చేకూర్చక పోవుటేగాదు అనవసరప్రసంగ మనిపించినది ఇట్టి కథారీతి నన్నెచోడుని కుమారసంభవమున గలదు.

అవాల్మీక వృత్తాంతములలో నతిముఖ్యమయినది యహల్యా వృత్తాంతము. వాల్మీకి రామాయణమున నింద్రుడు మునివేషధారుడై గౌతముని యాశ్రమమునకు వచ్చినట్లును సురరాజనియెఱింగియు నహల్య యాతని నంగీకరించెననియు గలదు. విషయమెఱింగిన గౌతముడు అహల్యను —

'ఇహవర్షసహస్రాణి బహూనిత్వంనివత్స్యసి
వాయుభక్షా నిరాహారా తప్యంతీ భస్మశాయినీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అదృశ్యా సర్వభూతానామాశ్రమేస్మిన్నివత్స్యసి
యథా చైత్రద్వనం ఘోరం రామో దశరథాత్మజః
ఆగమిష్యతి ....

అనురీతిని, ఇంద్రుని -

'పితతుర్వృషణౌ భూమౌ సహసా వ్రీడస్యతత్క్షణాత్' అనువిధము గను శపించినట్లు గలదు.

రంగనాథ రామాయణమున వాల్మీకి రామాయణము లోని కథ కథగానుండుటేగాక మరికొన్ని కూర్పులకు చేర్పులకుకూడ తావొసగినది.

'గౌతముండిక్కడ గడకతో దొల్లి
యాతని నిష్ఠ నహల్యతోగూడి
యతిఘోరతపము సేయగ నింద్రుఁ
డెఱిగి యతనితపంబు తానంతయుఁ జెఱుప
గుక్కుటంబై పోయి కుటజంబు సేరి
కొక్కొరోయనికూయఁ గౌమరొప్పమౌని
మనమునఁ జింతించి మమతరెట్టింప
ముని నిజానుష్ఠానమునకుఁ బోవుటయు
గౌతమాకారంబు గైకొని వచ్చి,
యాతనిసతి నహల్యాదేవిగదిసి
ఋతుకాలమనరు కోరికగలవారు,
మతిదలంపగ బొద్దు మిఱిచాలగలదు
పొలతుక! నీతోడి భోగేచ్ఛనాకు
వలయుటతలపోసివచ్చితిననిన
నెఱిగియహల్య నీవింద్రుడగుట,
యెఱుగుదుగాకేమియిందురమ్మనుచు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జలజాక్షితనపర్ణశాల లోపలికి.
బలభేదిగొనిపోయి పరగగ్రిడించె
సురనాథుడప్పుడు గ్రుక్కుచు భీతి
నరుగుచో గౌతముడంతలోవచ్చి
యోరిపాపాత్మక! యుచితమేనీకు,
నారూపు గైకొని నాసతినిగవయ
నీపాపఫలమున నీవషండవై
పొమ్ము పొమ్మనుచు నంతశపించె
గౌతముశాపమఖండమై తాక
నాతనియండంబులంతలో దెగియె
నడరిగౌతము డహల్యాదేవిజూచి,
పడతి పాషాణమైపడియుండుమీవు
కరముగ్రమగునెండగాలిపెంధూళి,
బొరలుచుమెందును బొడగానబడక'

వాల్మీకి రామాయణమున అహల్యాసౌందర్యాపేక్షితుడై ఇంద్రుడు గౌతముని ఆశ్రమమున కేతెంచెనేగాని, గౌతమునితపము భంగము సేయవలయునను తలంపున గాదు.

కాని యిందు ఇంద్రునిరాకకు కారణము గౌతమునితపము చెఱుపుటకేయని గలదు అట్లే ఇంద్రుడు కుక్కుటరూపధారుడై కొక్కొరోయని కుయ్యిడినట్లు వాల్మీకమున లేదు. గౌతము డాశ్రమమున లేనిసమయమున నిందుండు అహల్యవద్ద కేతెంచినట్లుమాత్రము గలదు ఇందు దేవేంద్రుడు తానై గౌతముని యింటినుండి సంధ్యానుష్ఠానమునకై పంపినటుల గలదు కామాతురుని కుటిలచేష్టితముల కిదియొక నిదర్శనము. ఈ కల్పనము ఔచితీసుందరము కాకపోదు.

దేవేంద్రునకు గౌతముడిచ్చినశాప మట్లే తెనిగింపబడినది. కాని, యహల్య కిచ్చిన శాపము రూపాంతరమునొందినది. వాల్మీకి రామాయణములోవలె_

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'కరముగ్రిమగునెండ గాలి పెంధూళి
బొరలుచు నెందునుబొడ గానబడక'

పడియుండుమను విషయమును నిందుగలదు. దీనికితోడుగా

'పడతి పాషాణమై పడియుండు మీవు' అను జనశ్రుతిలోని కథయు నిందు చోటుచేసికొన్నది. లోకమున నహల్యను పాషాణమై యుండుమని శపించినటులే ప్రచారములో నున్నది. ఈపాషాణరూప శాపవృత్తాంతము అధ్యాత్మరామాయణమున గలదు. ప్రజాబాహుళ్య మున బహుళప్రచారములోనున్న పెక్కు రామగాథ లధ్యాత్మరామా యణములోనివే. అధ్యాత్మరామాయణమున

'దుష్టేత్వంతిష్టదుర్వృత్తే శిలాయామాశ్రమేమమ' అని శపించి నట్లు గలదు. దేవేంద్రుని కుక్కుటరూపధారణ మిందును గానరాదు.

ఆనందరామాయణమునందుగూడ శిలారూపిణివై యుండుమని శపించిన గాథయే కాని కుక్కుటరూపధారణ వృత్తాంతము కానరాదు.

సభలోని రామలక్ష్మణులను సోరణగండ్లనుండి వీక్షించు అంతః పురకాంత లనుకొనినమాట లవాల్మీకములు -

'జనకజదగు రామచంద్రునకింపు
ఒనరు సౌమిత్రికి నూర్మిళయనుచు
దనరుగాకనివారు దగ నెన్నికొనుచు'

స్త్రీజాతిస్వభావచాపంబుల వ్యక్తము చేసికొనినట్లున్న యీకల్ప నము సందర్భసుందరము.

పరమేశ్వరుని మహాధనువెత్తు సందర్భమున రంగనాథ రామా యణములోని రాము డావింటిని తేలికపరచినట్లు వర్ణితమైయున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ఇది చాలమలకన యిదిచాల బాత్రి
యిదిచాల నిస్సార మిదిచాలనలతి
తెగగొన నిలవదు దీని నాయెదుట
బొగడితి పలుమాఱు భూపాలయనుచు'

పరమపవిత్రమగు పరమేశ్వరునిచాపము నిట్లు తేలికపరచి యహంభావపూరితముగ నట్లు పలుకుట రాముని శీలమునకు భంగము. ఇట తేలికయినది శివచాపముకాదు. రామునిశీలమే.

కల్యాణగుణధాముడయిన రాముని మధ్యేమార్గమున పరశురాము డెదుర్కొనెను. ఆసందర్భమున పరశురాముడు రామునితో దశరథుని వృత్తాంతము నీవిధముగా తెల్పెను.

'ఇరువదియొక్కమాఱే చిరాజులను
దరమిడిచంపిత ధరణిపైద్రొల్లి
రాజనిమిాతండ్రి రణమునదుత్రింప
నాజికివచ్చిన నాకునునోడి
స్త్రీలమఱుంగున జెలువొప్పనున్న,
కాలవశంబున గాచితినతని'

దశరథుడిట్లు స్త్రీలమఱుంగున దాగుటేకాక, చీర సింగారించె ననియు, గాజులు తొడగికొనెననియు జనశ్రుతిలో బహుళముగానున్నది. జానపదగేయములలో దశరథుడు పరశురాము డెత్తివచ్చు నాటికి పసిబాలుడనియు, పసిబాలుని పసిపాపగా నలంకరించి తొట్టిలో పరుండబెట్టి పరశురాముని బారినుండి తప్పించిరనియు గలదు.

పరశురాముని బారినుండి తప్పించుకొనుటకు కొందఱురాజులు స్త్రీలమఱుగున జొచ్చిరనియు, దశరథుడుకూడ వారిలో నొకడనియు బ్రహ్మాండపురాణములో గలదు. స్త్రీలను, శరణార్థులను చంపరాదను నాటిరాజనీతిని పురస్కరించుకొని యీ కథ కల్పింపబడియుండ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వచ్చును. ఈ కథవలన పరశురామునకు సంక్రమించిన గౌరవము కంటె దశరథపాత్రకు గలిగిన న్యూనతయే యెక్కువ. పట్టులేని కథా సందర్భములలో నిది యొకటి.

వివాహితులయిన వెనుక భరతశత్రుఘ్నులు మాతామహు నింటికేగిరి. ఈ విషయము వాల్మీకమునందు గలదు. కాని దశరథ మరణానంతరమువరకు అయోధ్యనుండి భరత శత్రుఘ్నులకు గాని, కుమారులనుండి తండ్రికిగాని యెట్టి సమాచారము లందినట్లు కానరాదు. తక్కువనుటకును వీలులేని కాలము భరతశత్రుఘ్నులచట గడిపిరి. ఈరామాయణమున భరతశత్రుఘ్నులు, కొంతకాలము తాతగారింటి నుండి, విద్యనభ్యసించిన వెనుక తమతండ్రిని చూడవలెనని యున్నదని యయోధ్యకు కబురుపెట్టినట్లు గలదు.

'అమరవిద్యాభ్యాసమంతయుజేసి,
విమలైకమతి నొకవిప్రునిచేత
తమతండ్రియగుచున్న దశరథేశునకు
సముచితస్థితి మేము సకలవిద్యలను
జెలువంబుగా నభ్యసించితిమింక,
దలపుపుట్టెడు మాకు దముజూడవలయు
ననిచెప్పుమన నయోధ్యాపురంబునకు....'

వయసునగాకున్న, వరుసలో చిన్నలగు భరతశత్రుఘ్నులట్లు కబురంపుట కథారీతి కందమునే దెచ్చి పెట్టెను.

రామపట్టాభిషేకభంగమునకై మంథరగావించిన మంత్రాంగము రామకథ కొకమలుపు తెచ్చిన విషయము. మంథరమంత్రాంగము వాల్మీకమున గంభీర పద్ధతిలో సాగినది. రాజనీతి దృష్టితో బరికించిన మంథర మాటలు సత్యదూరములు కావుకదా! మంథర కైకకట్టిబోధ చేయుటకు కారణము తనస్వామిని సర్వకాలములందున్ను స్వామినిగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నుండవలెనను తలంపేగాని, రామునిపై యనాదరణముకాదు. వాల్మీకి రామాయణమున రాముడనిన మంధర కావంతయు మత్సరము లేదు. అతడు తనస్వామిని సవతికొడుకుగదా! అధికారము ఆ సవితి చేతికి వచ్చిన ఎట్లుండునో యని భయపడిన దంతియే. మంధరకేకాదు కైక కును రాముడనిన ప్రాణమేగాని మత్సరము లేదు. వాల్మీకమున రాజ నీతిసూక్ష్మములతో నుదాత్తముగా సాగిన మంధరబోధ రంగనాథ రామాయణమున పేలవమై పలచబారినది.

చిన్ననాడు రాముడు తనకాలుకొట్టిన కారణముగా నేడు మంధర రామపట్టాభిషేకభంగము కావింప పూనుకొనినట్లున్నది.

'పలివడి రాముడు బాల్యంబునందు
దనకాలుఁ జిటిచిన తప్పు సాధింప
నిది నాకుతఱియని యిచ్చ చింతించి
యనివచ్చి కైకతో నంతయు జెప్ప'

వాల్మీకరామాయణమున మంధరచేసినబోధ తనస్వామినిపైగల ప్రేమను వ్యక్తము చేయుచున్నది. సేవకురాలిగా మంధరచేసినబోధ యట సమర్థనీయము. మంధరపాత్ర కది కొంతకొంత వన్నెదెచ్చు విషయము. కాని యిచ్చటి యీ కల్పనము గాంభీర్యమును పోగొట్టు టయేగాక పేలవమయినది. ఈవిషయమేమిరుచి పుట్టించనదో మఱి భాస్కరరామాయణకర్తయు పదిలముగ తనగ్రంథమున పదిలపరచు కొనినాడు.

అరణ్యవాసమునకు బయలుదేరిన సీతారామలక్ష్మణులు శృంగి బేరిపురము చేరిరి. గుహుడొసంగిన సపర్యల స్వీకరించినవెనుక సీతా రాములు మఱ్ఱిచెట్టుక్రింద నిద్రించిరి. అట్టితఱి లక్ష్మణుడు నిద్రింపక సీతారాముల కెట్టియాపదరాకుండ కాపాడుచుండెను. తెప్పవేయక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కనిపెట్టుచుండెను. ఆస్థితిలోనున్న లక్ష్మణునికి నిద్రాదేవి సాక్షాత్క రించినది.

'ఆరాత్రి నిద్ర మాయారూపుదాల్చి
ధీరు డాలక్ష్మణదేవుని జేరి
యేను నిద్రాదేవినేర్పడదెల్పు
మానాకు నింకెట్లు మానాధ్యయంత
విధివిధించెను వెంటవెంట వర్తింప
విధమేది నిన్ను విడచుటకింక
అనిన నూర్మిళయందు సహరహంబులును
జనియుండుమంత నీసమయంబుదీర్చి
వచ్చిన గైకొందు వరుస నిన్ననిన
నిచ్చ నౌగాకంచు నేగెనిద్రయును'

నిద్రాదేవి సాక్షాత్కరించుటయు, నొకరినిద్ర మరొకరు ధరించుటయు ప్రకృతి సహజములు గాకపోవచ్చును. కాని యీకల్పనముమాత్ర మనల్పము. భాతృసేవాతత్పరుడైన లక్ష్మణుడు, మానవున కత్యంతావసరమగు నిద్రనుకూడ త్యజించినాడు. ఇట్టి త్యాగము రాముని తమ్మునికే తగినది లక్ష్మణునిపాత్ర కిది కొంత్త గౌరవము నిచ్చినది. లక్ష్మణుని పాత్రకేకాదు ఊర్మిళపాత్రకును నీకల్పనము కొంత న్యాయము చేకూర్చినది.

రంగనాథరామాయణములోని యీకల్పనమువలన ఊర్మిళకు కొంతకుకొంత న్యాయము జరిగినది. తనవంతు నిద్రనుకూడ ఊర్మిళ పొందునట్లుచేయుమని నిద్రాదేవి కాదేశించినాడు లక్ష్మణుడు ఆయాదేశము భాతృసేవానిమిత్తము చేసినను ఊర్మిళకది యెనలేని వరమయినది. సర్వదుఃఖములు మఱచి పదునాలుగేడులు తన్ను తామరచి నిద్రించుభాగ్య మామెకు భర్తవలననే గలిగినది. ఈ పట్టున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భర్తగా లక్ష్మణుడు తనభార్యకు చక్కని యుపకారము చేసినాడు. నిద్రాదేవిని ఊర్మిళను వరించమనుటవలన లక్ష్మణునకు రెండు కార్యములు సుగమము లయినవి. భాతృసేవ నిరంతరమయినది. భార్యదుఃఖము నిద్రమరుగున బడినది. కథాసక్తుల కమనీయ కల్పనలలో కడురమ్య కథా శిల్పములలో నిది యొకటి దీనిని గ్రంథస్థ మొనర్చిన గౌరవ ..... మొకటి. జంబుకుమారుడు శూర్పణఖ పుత్రుడు. తనతండ్రి చావునకు కారణమెఱింగి తండ్రి పగ తీర్చుటకై తపమునకు గడంగినాడు. తపోనిష్ఠలోనున్న జంబుకుమారుని దాపునకొక కత్తి సూర్యునివలన వరప్రసాదముగ వచ్చినది. పైకి కిందకి వ్రేలాడుచు ఉండినది లక్ష్మణుడు యాదృచ్ఛికముగ అక్కడికివచ్చి దాని పదును పరీక్షించుటకై యచటనేయున్న నొక వెదురుజొంపమును ఖండించినాడు. వెదురుజొంపమధ్యముననున్న జంబుకుమారుడు హతుడయ్యెను. తపోనిష్ఠయందుండుటచే మునివోలెనున్న జంబునిగాంచి బ్రాహ్మణుని చంపితినని లక్ష్మణుడు తల్లడిల్లెను. సమీపమునగల మునులు, జంబుకుమారుని మరణమున కానందించి యాతని వృత్తాంతమును, యాకత్తి వృత్తాంతమును రామలక్ష్మణులకు నెఱింగించిరి. ఎప్పటిరీతిని పుత్రునకు నన్నంబు గొనివచ్చిన శూర్పణఖ ఖండిత గాత్రుడగు పుత్రునిగాంచి బహుధా పలవించినది. దగ్గరలోనున్న మునులే యిట్లు గావించిరని భావించి వారిని నిలదీసినది. అంత మునులు లక్ష్మణుని నివాసస్థలమెరింగించి, యాతడే యీపని చేసెనని చెప్పిరి. పుత్రశోకాకులిత చిత్తయైన శూర్పణఖ పర్ణశాలను వెదకికొనుచు వచ్చినది. క్రోధముతో వచ్చిన శూర్పణఖ వలపునఁబడి యవమానియై మరలినది, శూర్పణఖ పర్ణశాలవద్దకు వచ్చుట కాకతాళీయముగాకాక, యిట్లు ప్రయోజనాపేక్షితయై వచ్చినదనుట నాటకీయముగ నున్నది.

ఈ జంబుకుమార వృత్తాంతము ఆనందరామాయణమున బీజమాత్రముగ గలదు. జంబుకుమారు డందు సాంబుడని వ్యవహరింపబడినాడు. సాంబునకు ఖడ్గమిచ్చినది యీ రామాయణమున బ్రహ్మ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయమొక్కటేయయినను. రంగనాథరామాయణకథ ఆనందరామాయణకథ ననుసరించినదికాదు. బుద్ధారెడ్డి లేఖిని యిప్పట్టున స్వతంత్ర రచనానైపుణిని వ్యక్తపరచినది.

అధ్యాత్మరామాయణమున సీఖడ్గపరిసక్తియే గానరాదు.

రాముడు మాయలేడివెంట జనినాడు. ఆ మృగము హా సీతా! హా లక్ష్మణా! యని యార్చుచు చనిపోయినది. ఆర్తాలాపము వినిన సీతకు కాళ్ళాడినవికావు. లక్ష్మణుని అన్నవద్దకు వెడలుమని తొందర పెట్టినది. అది రాక్షసమాయయనియు, రామునికే యాపద వాటిల్లిన ప్రకృతి యిట్లుండదని భాతృసేవయే పరమావధిగాగల లక్ష్మణుడెన్ని రీతుల నచ్చజెప్పినను నాయమ మనస్సున కెక్కలేదు. చివరకు సహనము కోల్పనకూడనంతగా కోల్పోయినది. అనరాని మాటలాడినది లక్ష్మణుని. సాధ్వీమణి నోట వినరానిమాటలు వినవచ్చినవి సీతకు తనురక్షకుడు. సీత న్లొంటిగా వదలిన రాముడేమననో, వదలకున్న వదినగారి దీవెనలు వరదలై పొటుచున్నవి కింకర్తవ్యతా మూఢుడైన లక్ష్మణుడు సీతమనస్సు తృప్తినొందించుటకై రామునకై వెడలినాడు. ఈవిషయము వాల్మీకమునను గలదు. వాల్మీకమున సీతతో జాగ్రత్త యని చెప్పి ప్రకృతి కప్పగించి వెడలినాడంతియే.

కాని రంగనాథరామాయణకర్త లక్ష్మణునిచే పర్ణశాలకు చుట్టు నేడుబరుటు గీయించినాడు.

'పర్ణశాలకుచుట్టు బరులేడువ్రాసి
వర్ణించియీబరుల్ వడిదాటకమ్మ'

అని చెప్పి వెడలినాడు. ఎట్టిదుష్టసత్త్వములుగాని. దుష్టబుద్ధులుగాని యా బరులదరికే రాజాలనిరీతిగా బరులనాతడు గీసినాడు. ఆ బరులమధ్య నున్నంతవరకు సీతకెట్టి యాపదయు వాటిల్లదు. ఒకవంక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వదినగారు తననెత్తి పెట్టుచున్నను, అన్నయాజ్ఞమేరకు తనకలవియైనంతలో సీతను రక్షణలోనుంచి యావెనుకనే తాను రామునికై వెడలినాడు సీతమాట జవదాడలేక, సీతను అరక్షితగ విడువలేకనున్న యాపరిస్థితిలో లక్ష్మణుడిట్లు బరులగీసి వెడలెనను కల్పనము కడు రమ్యము. పర్ణశాలకు చుట్టు బరులగీసిన విషయమానందరామాయణమున గలదు.

వాల్మీకి రామాయణమున రావణుడు సీత శిరోజములను, తొడలను పట్టుకొని యెత్తుకొని పోయెనని గలదు.

'వామేనసీతాం పద్మాక్షీం మూర్ధజేషుకరేణస:
ఊర్వోస్తుదక్షిణేనైవ పరిజగ్రాహపాణినా' /49 - 17/వాల్మీకి /

రంగనాథరామాయణమున రావణుని భీకరాకారమును గాంచి మూర్ఛనొందిన /సీతాదేవిని/ -

'అచ్చారులోచన సదయుడై యెత్తి
తెచ్చి రథంబుపై బెట్టి' లంకకు గొనిపోయెనని గలదు.

ఆనందరామాయణమున నిట్లేగలదు. అధ్యాత్మరామాయణమున రావణుని భీకరరూపమునకు మూర్ఛవోయిన సీతను గడ్డతో పెల్లగించి కొనిపోయెనని గలదు.

రావణుడు సీతనెట్లు తీసికొనిపోయెనను విషయముపై పండితులలో వాదప్రతివాదములు పెక్కులుగలవు పతివ్రతాశిరోమణియగు సీతను పరమరాక్షసుడగు రావణుడు చేతులతో నెట్లు తాకెను? తిలకవ్యాఖ్యలో రావణుడు సీతాదేవి కాళ్ళను పట్టుకొనెనను రీతిని వ్యాఖ్యానించి సీతాదేవి పాతివ్రత్యమునకు భంగమురాకుండ కాపాడెను. సామాన్యదృష్టికి సీతను రావణుడు తాకుట భరింపలేని సత్యము. రావణునకు పరస్త్రీనంటిన తల వేయివ్రక్కలగునను శాపము గలదనుటచే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీతాదేవి నెట్లు తాకెనను సందేహమును కలుగవచ్చును. మఱికొందరు వ్యాఖ్యాతలు సీతాదేవి ఛాయనుమాత్రమే రావణుడు తాకెననియు సీతాదేవిని తాకలేదనియు, ఛాయాగ్రాహిణి యనువిద్య రాక్షసులకు కరతలామలకమనియు వ్రాసిరి. మూర్ఛితురాలగు సీతను రావణుడు తాకినంతమాత్ర మామెశీలమునకు భంగమురాదు. కాని జానపదగేయములయెందెల్ల సీతను గడ్డతో పెల్లగించుకొని కొంపోయినటులేగలదు. జానపదకవుల మనములు నవనీత కోమలములు. చిన్న విషయము నందయిన చిన్నమెత్తయిన లొసుగుపొసగుట వారికి సమ్మతముకాదు. కావుననే వారు వారి సీతను గడ్డతోతప్ప రావణునిచే తాకనీయలేదు. ఇది అధ్యాత్మరామాయణము ననుసరించుట ఔచితీసుందరమనకతీరదు.

సీతావియోగదుఃఖముతో కుందియున్న రామునకు సుగ్రీవుని యొద్ద కేగుడని చెప్పినది కబంధుడు. శాపవిమోచనానంతరము కబంధుడు గంధర్వుడై యీ విషయమును తెలిపినటుల గలదు. /అర. 72 స. 10 - 19/. కాని రంగనాథ రామాయణమున నీ విషయము చెప్పినది శబరి. అధ్యాత్మరామాయణమునగూడ శబరి చెప్పినటులే గలదు. ఆనందరామాయణమునను శబరి చెప్పినటులే గలదు. కబంధుడు తెలిపినను, శబరి తెలిపినను సుగ్రీవుని విషయమేగాని వాలి విషయముగాదు. శ్రీరామునిచే శాపవిమోచితుండయిన కబంధుడు రామునికి తగిన మిత్రుని గూర్చుదమను తలంపున ఈ విషయము చెప్పినాడనినను, రామదర్శనార్థమై పంపాతీరమునయేయున్న శబరి తన స్వామికి తగినమిత్రుడని సుగ్రీవుని విషయము చెప్పినదనినను యుక్తముగనే యున్నది. ఎవరు చెప్పినను విషయమొక్కటియే ఒకరికంటె మఱొకరు చెప్పుటలోనున్న సొగసేమియులేదు. కథాగతిలో మార్పును లేదు. ఇట్టిమార్పు మఱియే యుద్దేశముతో అధ్యాత్మానందరామాయణకారులు గావించిరో తెలియరాకున్నది. వారేగాక తెలుగు రామాయణకర్తలును నీవిషయమును గ్రంథస్థము చేసియున్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఋష్యమూక సమీపమునకు వచ్చిచేరిన రామలక్ష్మణులు లోక వృక్షముక్రింద విశ్రమించిరి. భాతృసేవాపరాయణుడగు లక్ష్మణుడు శ్రీరాముని పదములు పట్టుచుండెను. అట్టితఱి యాచెట్టుపైనున్న బల్లి రామునకు శుభమగునని శకునము పలికెనని బుద్ధరాజు రచనము.

'ఎల్లెడ శుభములె యెసగునీ కనుచు
బల్లి దీప్తంబుగా బలికెబో చెవికి
భానుపైబక్షివరుసననెఁగు
మానుగాగూర్చెద మహిపుత్రి నీకు
ననియు నించుకచేరి యంతయురొప్ప'

ఏదేని కార్యముబెయబోవునపుడు మంచిశకునమగుచో నాకార్యమును మఱింతయుత్సాహముతో జేయుట లోకసహజము. కొద్దికాలములో శ్రీరాముడు సుగ్రీవునియొద్దకు వెడలనున్నాడు. అట్టితఱి యీ శకునము సుగ్రీవునితోడి స్నేహము కార్యసిద్ధికరమని రూఢి చేయునట్లున్నది శకునముల నమ్మకములు మనసున కొకతృప్తి. అట్టి తృప్తినే రామునకు గలిగించినాడు బుద్ధారెడ్డి. ఇది యవాల్మీకమే కాదు. మఱియే యితరరామాయణములందును గానరాదు. ఇది తెలుగు కవుల మెఱుగు.

ఋష్యమూకముకడ కేతెంచుచున్న రామలక్ష్మణులగాంచి సుగ్రీవుడు వారలు వాలిచే పంపబడినవారలేమోయని భీతినందినాడు. అంజనేయుని బిలిచి నీవు వారికెదురేగి వారలెవరో, యేకార్యార్థులై యిటు కేతెంచిరో యెఱింగిరమ్మని పుత్తెంచినాడు. ఆంజనేయు డపుడు కపిరూపువీడి భిక్షుకవేషధారుడై రామలక్ష్మణుల కెదురేగెనని వాల్మీకి రామాయణమున గలదు.

'కపిరూపంపరిత్యజ్య హనుమాన్మారుతాత్మజః
భిక్షురూపంతతోభేజే శఠబుద్ధితయాకపిః'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రంగనాథరామాయణమున :

'అత్తఱి హనుమంతు డతిశౌర్యవంతు
డుత్తమగుణశీలుఁ డురుబాహుబలుడు
వటువేషధారియై వాయునందనుడు
అటు పంపకడకు దా నర్థితో బోయె
ననుపమంబగు శూన్యహస్తంబుతోడ
జని మహాత్ములగాననజనదటుగాన
నలరామునకు నియ్య నర్హమైనట్టి
ఫలమొక్కటపుడు చేపట్టి వేడుకను ....'

రంగనాథరామాయణమున హనుమంతుడు వటురూపధారుడై రామునకు కానుకగా ఫలముగొని ఎదురేగినాడు. అఫలము గొనిపోవుటకు కారణము 'శూన్యహస్తంబుతోడ మహాత్ముల గన జనరాదట'. దీనివలన రామలక్ష్మణులు మహాత్ములను భావముతో హనుమంతు డెదురువచ్చినటుల తెలియుచున్నది. శూన్యహస్తముంతో పెద్దల గన బోవరాదను విషయ మానాటి మర్యాదలలో నతి ముఖ్యమైయుండ వచ్చును. కావుననే బుద్ధారెడ్డి రాముని యెదుటికి హనుమంతుని శూన్య హస్తములతో పంపలేకపోయెను. భిక్షురూపముకంటె వటురూపము చూపరుల కానందము కలిగించు విషయము. ఆనందాధ్యాత్మరామా యణముల రెంటను హనుమంతుడు వటురూపధారుడై యేగినటులే గలదు. ఇప్పటన రంగనాథ రామాయణకర్త ఆనందాధ్యాత్మరామాయ ణముల ననుసరించుచు, నాటి యాచారమగు ఫలము గొనిపోవు విష యమునఁగూడ ననుసంధించినాడు. మూలకథాగతి కాహాతిలేని కల్ప నలలో నిది యొకటి.

వాల్మీకి రామాయణమున హనుమంతుడు సుగ్రీవునిగూర్చి రామలక్ష్మణుల కెఱింగించి, వారి వృత్తాంతము నామూలచూడముగ నెఱింగి వారిదోడ్కొని సుగ్రీవుని సన్నిధి కేతెంచినట్లు గలదు. రామ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లక్ష్మణునితో హనుమంతు డాత్మకథనము చేసికొనినట్లు లెందు గాన రాదు. రంగనాథరామాయణమున ఆంజనేయులు తన జన్మ వృత్తాంతము నీరీతిగ తెల్పికొనెను.

'....సరసిజభవు డేగుదెంచి
వరము వేడుమటన్న వడిగొని మ్రొక్కి
వేవేలువిధముల వినుతులు చేసి
యో! విమలాత్మ ! యీయుర్విపైనాకు
గతి మోక్షకామ్యార్థకారణంబులకు
బతి యెవ్వడతని నే ప్రార్థించికొలతు
నని విన్నవించిన నబ్జసంభవుడు
తన మనోవీధిని తలపోసి చూచి
యొనరంగ నీమేని యురుభూషణములు
కనుగొన్న యాతడె గతియును బతియు
ధాతయు మనకిష్టదైవంబు సకల
భూతజాలములకు భువి కెల్ల కర్త
నతం డెవ్వండనినవాం డతండె విష్ణుండు
అతండె నీగతియని యది యాత్మదెలియు
మని బ్రహ్మ చనియె ....'

హనుమంతుడు తనకథ నెఱింగించుకొనినట్లు లధ్యాత్మానంద రామాయణముల యందును గానరాదు. వాల్మీకి రాముడు మానవుడు విష్ణ్వంశసంభూతుడయినను రామునకు తా నవతారపురుషుడనిగాని జరుగుచున్నదెల్ల తనమాయయేయను భావముగాని లేదు. వాల్మీకి రచనాపద్ధతికి, రామపాత్రచిత్రణమున వాల్మీకి మనోరీతికి రాముడు భగవానుడని కథామధ్యమున కదలించుట పూర్తిగ విరుద్ధము. రామ పాత్ర చిత్రణములో వాల్మీకి దృష్టివేరు అతడు తీర్చిన పద్ధతియు వేరు. వాల్మీకి మార్గములో రామపాత్ర ఆంధ్రరామాయణములలోనికి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనువదితము కాలేదు. ఆంధ్రరామాయణములలో నడుగడుగు
రాముడు దేవుడని పాఠకునకు జ్ఞప్తికి తెచ్చుచునే యుందురు. అట్లే
రంగనాథరామాయణమునను రాముడు విష్ణువనియు, తన మేనగ
యాభరణములు దృష్టిగోచరములగువారలే తన ప్రభువులని బ్రహ్మ
తెల్పెననియు హనుమంతుడు చెప్పుట రాముడు దేవుడను నిరూపణమ
నకే. మూలకథాప్రణాళికమేరకీరీతి కల్పనము భంగము కలిగించి
దని చెప్పవచ్చును.

వాల్మీకి రామాయణమున విభీషణుడు రావణునితో సీతన
రామునకిచ్చివేయుమనియు పరదారాపహరణము కూడదనియు చెప్పె
సని గలదు. ఆ మాటలు సొక్కని రావణుడు యవమానింపగా విభీ
ణుడు తన మంత్రులతో శరణార్థియై వచ్చి రామపాదముల నాశ
యించెనని గలదు.

రంగనాథరామాయణమున
'బదహతిమేదినీభాగంబువగుల
నదలుపుబెట్టుననాకసమగల
నద్దిరాయితనికోపావేశమునగ
గద్దియమీాదడిగ్గనడిగ్గనురికి
యడిదంబుఝళిపించియటు వ్రేయబూని
యుడిగివిభీషణునుగ్రతదన్నె'

మంచిచెప్పిన తమ్ముని రావణుడు మక్కువలేక తన్నినాడు
విభీషణుడు తన మార్గమున కడ్డుతగిలెనను కోపముతో రావణునకు
మంచిచెడ్డలు తెలియరాలేదు. ముందు కత్తినే యెత్తినాడు. తమ్మునిపై
కాని కత్తికి పనిచెప్పుటమాని యొక్కతన్ను తన్ని వదలినాడు
రావణుని కోపతీవ్రతనిట్లు వ్యక్తపరచినాడు బుద్ధారెడ్డి. తామసి
మసి కాకపోవునే యనురీతినే రావణుడు చివరకు మసియైనాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రావణుడిట్లు తన్నుట న్యాయమా యనిన కాకపోవచ్చును. కాని కోపావిష్టుని చేష్టితముల న్యాయాన్యాయవిచారణ మనావశ్యకము. ఈ కల్పనమువలన విభీషణునకు కీర్తిగాని, రావణున కపకీర్తిగాని కలుగ లేదు. సమర్థనీయమయిన విషయమే యయినది. కోపతీవ్రతతో తమ్మునిపై చేయిచేసికొనుట లోకవిరుద్ధము కాదుకదా! ఆనందా ధ్యాత్మ రామాయణములందును నీవిషయము కానరాదు.

అవమానితుడయిన వెనువెంటనే విభీషణుడు సభనుండి యాకాశ మార్గమున మంత్రులతో రాముని సన్నిధి కేతెంచెనని వాల్మీకి రామా యణమున గలదు. రంగనాథరామాయణమున విభీషణుడు కొలువు నుండి తల్లియగు కైకశికడకేగినట్లును, నేగి

'తన్నె గద్దియతోడ ధరబడ నన్ను
దన్నియంతటబోక తాలిమిదక్కి
యడిదంబు జళిపించి ....'

యీరీతి రావణుని చేష్టితముల నెఱింగింపగా, కైకశి దుఃఖించి మున్ను విశ్రవసువు విష్ణుడు రాముఁడై జన్మించి తమపుత్రుని సంహ రించునని తెల్పెననియు -

'కాన నాతడు హరికంజాప్తకులుఁడు
మానిని యాసీత మహనీయలక్ష్మి
విశ్రవసునిమాట వేఱొక్కటగునె?
విశ్రుతకీర్తి యేవిధములనైనఁ
జనుము రామునిగని శరణనిమ్రొక్కి
మనుము రాక్షసకోటిమనుట చింతింపు....'

అని కర్తవ్యమును బోధించినది. విభీషణుడు తానై ప్రతిపక్ష మున కేగినాడను నింద యాతనికి తప్పినది. నిజమునకు విభీషణుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రావణుని పక్షమునుండి పోరుజరుప వలసినవాడు. చేతనయినం వరకు చెప్పిచూచి యావెనుక వినకపోయిన నన్నపక్షమున యుండుటన్యాయము. ఈ విషయమున కుంభకర్ణుడే మిన్నయనిపిం నాడు. తొలుత కుంభకర్ణుడును రావణునకు హితబోధ గావించినాడ వినకపోయినవెనుక యుద్ధసన్నద్ధుడై వీరమరణము నొందినాడ విభీషణుడట్లుకాక రాముని శరణుజొచ్చినాడు. లంకగుట్టు రాము కెఱింగించినాడు. బుద్ధారెడ్డి విభీషణు డిట్లు ప్రతికక్షలో తానై నట్లుగాక, కైకశిబోధతో చేరెననుటవలన విభీషణునికి నిందాభారవ తగ్గినది. కైకశియు తనకులము నిలుచుటకై యీకుమారుని రాము యొద్దకు పంపినది. ఆకారణముగ ఆపాత్రియు సమర్థనీయముగ యున్నది. కైకశిపాత్రి యీరీతిని యానందాధ్యాత్మ రామాయణమ ులలో గానరాదు. ఇది బుద్ధారెడ్డి చేసినమార్పు. మెచ్చతగినది.

ఎంతటను తనకు ప్రత్యక్షముకాకున్న సముద్రునిపై రామ బాణము సంధించినాడు. సముద్రుడు భీతినంది రామునియొద్ద కేతెం నట్లు వాల్మీకి రామాయణమున కలదు. రంగనాథరామాయణము నటస్థితిలో సముద్రునితోబాటాతని భార్యలగు నదులన్నియువచ్చి తమతమ మంగళసూత్రముల నిలుపుమని రాముని వేడుకొనినట్ల గలదు. భర్త కాపదవాటిల్లినపుడు భార్యామణులిట్లు వేడికొను టత్యం సహజము. కథాగతికి యడ్డురాని యవాల్మీక విషయములలో యొకటి. సందర్భోచితము, కమనీయము నైన కల్పనమిది.

రాముడు సముద్రునిపై బ్రహ్మాస్త్రము ప్రయోగింప సమ ద్రుడు ప్రత్యక్షమై నలుడు సేతు నిర్మాణమునకు దక్షుడనియు, తన్న క్షమింపుమని వేడుకొనెననియు వాల్మీకిరామాయణమున గలదు. న నకు తనశక్తియుక్తులు పరులుగుర్తునకు దెచ్చినతప్ప గుర్తునకురాద విషయమును నిందు ప్రసక్తమయినది. కాని నలునకట్టిస్థితి యే కల్గెనో యావివరణమందు గానరాదు. రంగనాథరామాయణమున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'శిశువేళవింధ్యాద్రిచేరువ నడవిఁ
బశుకణ్వుఁడను మునిపజ్జనాడుచును
ముని యనుష్ఠానమిమ్ములజేయబోవ
మునివేల్పులనుబట్టి మోఱతోపునను
వనధిలోపల బాఱవై చెనీనలుడు
చనుదెంచియమ్మునిచయ్యననెఱిగి
చాలంగగోపించి శప్తుగావింప
బాలుండు తగఁడని పరగజింతించి
తనసొమ్ముపోకుండ దాదెచ్చుటకును
ననుపుజింతించియాయర్భకుజూచి
తనశపోఁ హిమసత్తాపసోత్తముఁడు
ఘనతరంబగు నొకకట్టడచేసె
నీయబ్ధిలోపల నేతృణంబైన
బాయకవీడేమిపట్టివైచినను
అవిదేలుగాకని యవ్వరంబియ్య
నవియంతలోదేల నతడుగ్రై కొవియె
నదిగానదేలెడునతనిచే గిరులు
వదలకనేఁగట్టుపడియెదనిప్డు'

ఈరీతిగా నలునకుగల వరమును పాఠకుల కెఱింగించినాడు బుద్ధారెడ్డి ఏది యోవరము గలుగుటచేతనే వారధికట్టగలిగినాడునలుడు. ఆవరమున కిట్లొక కథను చెప్పుట సమంజసము.

అవాల్మీక వృత్తాంతములలో నత్యంత మనోహరమైనదేగాక, యాంధ్రరామాయణములలో నాణిముత్యమయి యొప్పినది ఉడుత వృత్తాంతము. ఈయుడుత వృత్తాంతము నాంధ్రలోకమున కందించిన గౌరవము బుద్ధారెడ్డిదే యనవచ్చును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
వద్దయెత్తున మహాసముద్రమునకు వారధినిర్మాణ మారంభ మయినది మహాకాయులు, మహాబాహులు, పెద్దపెద్ద వృక్షములను, రాళ్ళను నవలీలగదెచ్చి సముద్రమున బడవైచుచున్నారు. ఎవరు చూచిన నుత్సాహముతో వారధి నిర్మాణమున శక్తికి మించిన సహాయము చేయుచున్నారు. అట్టిస్థితిలో నొకఉడుత యీవారధి నిర్మాణ సంరంభమును గాంచినది. తానొకపరి నీటమునిగి, తడివంటిపై ఇసుక పొరల్చుకొనివచ్చి వానరులు వైచిన రాళ్ళమధ్యగా నా యిసుకను దులుపుట మొదలిడినది. ఆమహావారధి నిర్మాణసంరంభమును గాంచినట్టి ఆఅల్పజీవికిని నేదోయొకటి చేయవలయునను తలంపు బుట్టినది. కాబోలును. వారధి నిర్మాణము నతినిశితముగ వీక్షించుచున్న రాముని దృష్టింబడినది. యాతరుమూషకమును తమ్ముడగు లక్ష్మణునకు జూపి ముచ్చటపడినాడు. నెచ్చెలికాడగు సుగ్రీవుని బిల్చినాడు. తనుమూషక చర్యచూచి యాతని హృదయ మానందముతో పొంగిపోయినది. ఆయుడుతను సుగ్రీవునిచే దెప్పించి దానివీపుపై ప్రేమతో వ్రేళ్ళతో వ్రాసినాడు. ఆగుర్తులే నేటికీ మూడు నలుపు గీతలుగ నున్నవట.

భక్తితో నొసంగినది తృణమయిన గీబోలునను విషయమిట సూచితము. ఉడుతాభక్తియని తెనుగునాట సామెతగా నిలిచిన యీ కథ యవాల్మీకము. మధురములగు నాంధ్రుల కూర్పులలో నిదియొకటి. శ్రీరామునిచే మన్ననల నందిన భాగ్యముగల యుడుతను కావ్యమున కెక్కించిన బుద్ధారెడ్డి ధన్యుడు. ఉడుతవిషయ మానందాధ్యాత్మరామాయణములం దెచ్చటను గానరాదు.

వాల్మీకి రామాయణమున కైకశిపాత్ర కెక్కువ ప్రాముఖ్య మున్నట్లు గానరాదు. కాని రంగనాథరామాయణమున కైకశి పాత్రకొక ప్రాధాన్యముగలదు. కైకశిపాత్ర చిత్రణమున బుద్ధారెడ్డి కొంతవరకు స్వతంత్రించినాడు. విభీషణుని రామునియొద్ద కంపినది కైకశి. విభీషణుని రామునొద్ద కంపుటయేగాదు, రావణునకు సుదీర్ఘముగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హితోపదేశమును చేసినది. రాము డవతారపురుషుడని 'తలచి తలచి చెప్పినది. తల్లిగా కైకశి తాను చెప్పవలసినరీతి చెప్పిచూచినది. వంశ మర్యాదలను వివరించి యిదియేటి పనియని విచారించినది. నీకిది తగ దని ఖండించినది నీమార్గము తప్పని చెప్పిచూచినది. రావణుని మనసు మాత్రము మార్చలేకపోయినది.

'బ్రహ్మసంతతియేడ పరదారలేడ
ఇమ్మహాపాతకమిటు సేయుటేడ
చేకొని లోకముల్బాధించెదవీవు
లోకరక్షణ గుణలోలురువారు
ధర్మఘాతకుడవై తనరుదువీవు
నిర్మల ధర్మైక నిపుణులువారు
నీటి తాపసులను మ్రింగెదవీవు
వారు తాపసులను వడి బ్రోతురెపుడు
చేరి పరస్త్రీలఁ జెఱుతువునీవు
పరదార రక్షకుల్పరికింపవారు
వేదబాహ్యుండవై విహరింతువీవు
వేదార్థసత్కర్మ విహితు వారు
ధర్మమెక్కడనుండుఁ దగిలిదైవంబు
నిర్మలస్థితితోడు నిలుచునక్కడను
ఎక్కడదైవంబులింపారుచుండు
నక్కడ విజయంబు లమరుచునుండు'

లంకాపురమున గోపురోపరిసీమ రావణుడు ఛత్రచామరములతో కొలువొప్పియుండగా శ్రీరాముడు కాంచి ఆ ఛత్ర చామరములను ఖండించెనట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ారిగర్వంబు దీర్పంగఁ దలచి
వెనుకొని లక్ష్మణువిల్లు దెమ్మనుచు
దనకుఁ బిమ్మటనున్న తమ్మునిచేతి
ధనువు డాచేత నెంతయు వేడ్క నంది
కొని దక్షిణాంఘ్రియంగుష్ఠాన వింటి
కొనసనంబుఁబుని గ్రక్కున నెక్కుపెట్టి
కన దర్ధచంద్రమార్గణ మరివోసి
ధీలక్ష్మితోల్లాసి తెగ నిండదీసి
అలీల నొఱగినయట్లనే యుండి
యల చామరవ్యజనాతపత్రేషు
ములమీద నేసె నద్భుతవృత్తి మెఱయ
శరమొక్కటియు బదిశరములై నూఱు
శరములై పదివేలశరములై మఱియు
లక్షయై కోటియై లక్షించిచూడ
నాక్షణంబునసంఖ్య లన్నియుగడచి
తాలవృంతంబులుదాల్చు చేడియల
మేలిచామరములు మెఱయుచుసతుల
సంగీతములుసేయు సరసిజముఖుల
బొంగుచు కైవారములుసేయు బంట్ల
ధవళాతపత్రముల్ ధరియించు దైత్య
నివహంబులనుగొల్చి నిల్చినభటుల
గరములు ద్రుంచక గళములుద్రెంచ
కురములు నాటక యురుకిరీటములు
ధరడొల్లఁజేయక తలలుఖండింప
కరుదరుదిదియనియసురు లుప్పొంగ
నాలవట్టంబులు నాతపత్రములు
చాలశోభిల్లు వింజామరంబులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కత్తిరించికొనిపోయె గంతమాత్రముల
చిత్రితమై తనరిన సితచామరములు ....'

ఈరీతిగా ధ్వంసమొనర్చినాడని రంగనాథరామాయణ రచనము గొప్పకు కొలువుతిరినంతమాత్రముననే యుద్ధధర్మజ్ఞుడగు రాముడటుల రావణుని ఛత్రచామరముల ఖండించుట యుద్ధపద్ధతికి విరుద్ధము. రామునిశీల మీవిషయమున నుదాత్తతను గోల్పోయినది. అనవసర ప్రసంగ మనిపించు కల్పనమిది.

ఇంద్రజిత్తుచే నాగపాశబద్ధులయిన రామలక్ష్మణులను గరుత్మంతుడు తానై యేతెంచి బంధవిమోక్షితుల గావించినటుల వాల్మీకి రామాయణమున గలదు. రంగనాథరామాయణమున మూర్ఛితులయిన రామలక్ష్మణులయొద్దకు నారదుడేతెంచి రాముడు విష్ణ్వంశసంభూతుడనియెటింగించినట్లు గలదు.

'నీవేల యీసర్పనికరంబుచేత
భావింపగా గట్టుపడుదు శ్రీరామ
నీ వాడిమూర్తివి నీమూర్తి దలపు
నీవాహనంబైన నీకేతువైన
గరుడుండు వచ్చిన గరుడునిచేత
నాగపాశము లెల్ల నూడునీక్షణమె
యనిచెప్పి దీవించి యానారదుండు
చనియె ....'

యుద్ధమధ్యమున నారదాగమనము నధ్యాత్మ రామాయణమున గలదు. కాని యచట నారదుడు రామున కెటింగించిన విషయము వేరు. వాల్మీకి రామాయణమున యుద్ధమధ్యమునం దెచ్చటను నారద ప్రసక్తి లేదు నారాయణునివలెనే యిందుగల డందు లేడను సందేహ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ములేక వర్తించు నారదునకు రామాయణమునగూడ ప్రవేశము కల్పి
చినటులున్నది రంగనాథరామాయణమున.

ప్రహస్తుని మరణానంతరము మంత్రాంగిము జరుపుచున్న
రావణుని యొద్దకు సభామధ్యమునకు మండోదరి వచ్చినది. కొలువు
లోపల కిట్లు తలపనెన్నడు రానిదానవు నీవు వడవడవడుకుచు రాకా
ణంబేమియని యడిగినాడు రావణుడు. అమీద మండోదరి తన రా
కారణం బెఱింగించి రాము పరాక్రమమును రావణునకు విశదపర
నది. కులము, లంక నిలుపుమనియు, సంధిచేసికొని చల్లగ నుండ
మనియు మండోదరి భర్తకు హితవు చెప్పినది. మండోదరి సీతను మ
భూషణాదులతో రామున కొసంగుమని నయమున చెప్పినది. కాంత
సమ్మతమయ్యు నీహితము రావణుని తలకెక్కినదికాదు. రావణుడ
యుద్ధసన్నద్ధుడగుచుండగ నిట్లు మండోదరి సభలోని కేతెంచి హితమ
చెప్పినటు లేరామాయణములందును గానరాదు. యుద్ధసన్నద్ధుడ
భర్త కిటులు హితబోధ చేసినది కవిరాజశిఖామణి నన్నెచోడుని ర
దేవి. మఱల నిటు మండోదరి గావించినది. రెండును రాజకవి రచ
ములు. రాజులు యుద్ధమున కేగునప్పుడు వారిభార్య లావిషయ
తమ భర్తల కుపదేశించు పద్ధతిలో నడచిన వీరచనములు. పతిహితమ
గోరు పత్నియిట్లు విషయము నెఱింగించి హితవుచెప్పుట సహజము
బుద్ధారెడ్డి రచనమిటు రాజమార్గమున నడచినది. అతికాయుని మరణా
నంతరము రావణుడు చేతులాడక కింకర్తవ్యతామూఢుడై చింతిం
చుండగా మండోదరి యేతెంచి

'సురవైరి! యాజిలోఁ జూపు నీకడిమి'

అని హెచ్చరించినది. ఆదిలో యుద్ధము వలదని వారించినది. కా
యుద్ధమధ్యమున విగతధైర్యుడైన మగనికి ధైర్యోక్తులు చెప్పిన
మండోదరి పాత్రకీ సన్నివేశకల్పన మొక క్రొత్తవన్నె గూర్చిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాల్మీకి రామాయణములోని మండోదరికి యుద్ధవిషయములలో సంబంధమే లేదు. రంగనాథరామాయణములోని మండోదరి ధీరురాలు, వీర పత్ని.

రామరావణుల ప్రథమ యుద్ధానంతరము రావణుడు కుంభకర్ణుని నిద్రనుండి మేల్కొలుపుడని యాజ్ఞాపించెను. నిద్ర మేల్కొనిన కుంభకర్ణుడు రావణునితో నారదుడు మున్ను తనకు హరి నరుడై రాక్షస సంహారమున కవతరించు టెఱింగించెనని తెల్పెను.

రాముడు విష్ణ్వంశ సంభూతుడనియు, సేన దేవతలనియు వాల్మీకి రామాయణమున నెచ్చటను లేదు. సూచనగానైన రావణునకు గాని రామునకుగాని ఆవిషయము తెలియకున్నపుడే కథకుపట్టు. ఆవిషయ మిరువురకు తెలియుట నిజమున కొకవిధముగా రసాభాసమే వాల్మీకిరామాయణకథారీతికి, రంగనాథరామాయణకథారీతికి యీవిషయమున భిన్నత్వ మెక్కువ. మూలకథాపద్ధతి యనువాదమున రూపు మార్చుకొనినది. ఇట్లు నారదుడు కుంభకర్ణున కీవిషయము నెఱింగించెనను విషయ మధ్యాత్మరామాయణమున గలదు.

రంగనాథరామాయణములోని విషయ మించుమించు అధ్యాత్మ రామాయణము నందలి శ్లోకముల కాంధ్రీకరణమువలె నున్నది కుంభకర్ణుడిట్లు రామునిమహత్త్వంబు నెఱింగింప రావణుడు రాముడు భగవంతుడని తానెఱుంగుదు ననియు, రాముని చేతిలో మరణము నొందుటకే తానీయుద్ధము చేయుచున్నాడనని యు ప్రత్యుత్తర మిచ్చినట్టుల రంగనాథరామాయణమున గలదు. కుంభకర్ణుని నిద్రలేపుటకు ముందే రావణు డీయభిప్రాయమును సభలో తానై వివరించునట్టుల అధ్యాత్మ రామాయణమున గలదు. శ్రీరాముడు తనసంహారణార్థమై జన్మించెనను విషయము రావణునకు తొలుతనే దెలిసిన, తన మరణముకొఱకై యుద్ధముచేసె నను విషయములు కథకుగల పట్టును సడలించినవి. విష

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
యము రావణునకు తెలియకుండుటచేతనే మొండిగా యుద్ధము చే
ననుటయు, నట్టిస్థితిలో నాతనికిగల యుద్ధసన్నద్ధోత్సాహమునగ
నిండుతనము రావణునకు రాముడు తన్ను సంహరించునని తెలిసి
వెనుక రాదు.

ఇంద్రజిత్తు మాయాసీతను గల్పించి రాముని యెదుట నాయమ
తలనఱికినాడు. ఏఫలమునకై యుద్ధము చేయబూనెనో రాముడా ఫ
నాశనమునే గాంచినాడు. తాత్కాలిక వియోగమునే భరింపలే
రాముడు శాశ్వత వియోగమును భరింపగలడా! బహుధా పలవిం
నాడు. ఎందరెన్ని రీతుల జెప్పియు నాతని సమాశ్వాసింప లేకపోయి
అట్టియెడ విభీషణుడు రామునితో నిదంతయు నింద్రజిత్తు మాయయే
గాని యన్యము గాదనియు, తాను లంకకేగి సీతాదేవి క్షేమమెఱిం
వచ్చెదనని విన్నవించె -

'తనరూపమంతయు దాఁచి వేగమున
నలిరూపుగైకొని యసురేశువనము
దలకక జొచ్చి సీతనుగాచి మరలి
వచ్చి యారామభూవరునకు మ్రొక్కి
యచ్చపుభక్తితో నంతయుఁ జెప్ప'

సీతకై రాముడు బహుధా విలపించుట వాల్మీకిరామాయణమ
నను గలదు. కాని విభీషణుడిట్లు తుమ్మెదయై లంకకేగి సీత క్షేమ
మెఱింగివచ్చెనను విషయ మానందాధ్యాత్మ రామాయణములందున
గానరాదు. విభీషణుని స్వామిభక్తి నిరూపణమునకు రామునికి సీతపై
గల ప్రేమాతిశయ నిరూపణమునకు నీకల్పన ముపయోగపడగలదు.

అతిముఖ్యములగు నవాల్మీక వృత్తాంతములలో సులోచన
వృత్తాంత మొకటి. రావణుని భార్యయగు మండోదరికేకాక, ఇంద్రజిత్తు
భార్యయగు సులోచనకుకూడ రంగనాథరామాయణమున నగ్రస్థా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మునే నిచ్చిరి. సులోచన పరమపతివ్రత. ఇంద్రజిత్తుతోడి సహగమన మునకై మామయగు రావణుని యనుమతిబడయు ఘట్టమును రణ రంగమునుండి పతి కళేబరము తెప్పింపుడని వేడుకొనిన సందర్భమును వినిన కులగిరులు కరగిపోవలసినదే. సులోచనావృత్తాంత రచనమున రంగనాథ రామాయణకర్త తన నేర్పంతయుకూర్చెనా యను రీతిని రచించినాడు.

ఈ సులోచనావృత్తాంతము ఆనందరామాయణమున గలదు. కాని యందలి కథకును రంగనాథరామాయణ కథాకథనరీతికిని చాల భేదమున్నది.

ఈ సులోచనావృత్తాంతమునే హిందీపండితుడగు మధుసూదన దత్తు 'మేఘనాథ్‌వధ' యనుపేర నొక మహాకావ్యమును రచించినాడు. అందు సులోచన నామము 'ప్రమీల'గా మారినది కథయించుమించు తెనుగు రామాయణములోని కథవలెనే యుండును ఆ కావ్యముతో నాతడు మహాకవియైనాడు. ఇంతటి సుందరతరమగు గాథను తెనుగు పరిష్కర్తలు కొందఱు అనుబంధమున చేర్చిరి.

ఆనందరామాయణమున సీకథతీరు వేరుగనున్నది. భార్యతో చెప్పకనే యుద్ధమునకేగిన కారణముగ ఇంద్రజిత్తు మరణించుటగాని, యుద్ధరంగమున సుగ్రీవుని యాజ్ఞమేరకు సులోచన పతిశిరసుతో పలుకుటగాని యందు గానరావు.

మేఘనాథుని ఖండిత హస్తలిఖిత విశేషము లానందరామాయణ ములోనివి. రంగనాథరామాయణములోని కెక్కలేదు.

ఈ సులోచన వృత్తాంతమును అనుబంధములో చేర్చిన రంగ నాథ రామాయణమున, సీవృత్తాంత రచన మత్యాధునిక రచనవోలె నున్నది. మహాకవి పోతనార్యుని భక్తి భావస్ఫోరకములగు పలుకు లిందు భర్తృ వియోగినియగు సులోచన పలుకులుగా మార్పునందినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'పవనగుంభితచర్మభస్త్రి' .... ఇత్యాదులు పోతనగారి పలుకుబడులు. అట్లే 'వీణచక్క వెట్టి దెలవెలుంగని బాల' పోతనగారి కమనీయ పదలీల. అట్టి పలుకుబడుల నెన్నిటినో యేర్చికూర్చి యర్వాచీన కవు లెవ్వరో రచించి రంగనాథరామాయణమున జేర్చినట్లున్నది. మండోదరి పా[తి]వ్రత్యమహిమనుగూర్చి సులోచనకు చేసిన సుదీర్ఘమగు బోధయు, వివరణమున వినిపించిన మాతఃగమహర్షి కథయుకూడ శ్రీమల్లంప[ల్లి] సోమశేఖరశర్మ పరిష్కరించిన ప్రతియందుగాని, వావిళ్ళవారి ప్ర[తి]యందుగాని గానరావు.

ఈరెండు ప్రతులలోని రచనము గంభీరము. కథాసూత్రమున కలసిపోయినదేగాని వేరుపడలేదు. ఆంధ్రవిశ్వకళాపరిషత్తువారు ప్రక[టి]ంచిన ప్రతిలోని సులోచనవృత్తాంతము జదివిన నది తరువాతి కవు లెవరో జేర్చిరనిపింపకమానదు. పట్టురావలసిన సులోచనవృత్తాంత[ము] మిందు పలచబారినది.

ఏమయినను రంగనాథరామాయణకర్త యేర్చికూర్చిన ముత్తి[య]యములలో సులోచన వృత్తాంతము వెలలేనిది. సులోచన సంభాషణా చాతురి యాంధ్రకావ్యస్త్రీలలో మఱి యొకరికో యిరువురికో తక్క లేదనిన యతిశయోక్తి గానేరదు. సులోచన గంభీరత, మనోధైర్యము ననితరస్త్రీసాధ్యము. విగతజీవుడయిన పతికళేబరమునకై విమూఢత నొందక ధీరతతో రణరంగమున కేగి రాముని స్తుతించి సుగ్రీవుని పరీక్షకు నిలచి కార్యసాఫల్యము చేసికొనవచ్చిన సులోచనను గాంచి రావణుడే యాశ్చర్యచకితుడయినాడు అట్టి స్త్రీపాత్రను సృజించిన బుద్ధారెడ్డి బహుధా ప్రశంసనీయుడు.

సులోచనావృత్తాంతమువంటిదే మరియొకటి కాలనేమి వృత్తాంతము. ఈ కాలనేమి వృత్తాంతము ఇటాలియన్ ప్రతియందు గలదని శ్రీమల్లంపల్లి సోమశేఖరశర్మ రంగనాథరామాయణ పీఠికలో వ్రాసియుండిరి. అది క్రీ.శ. 1850 లో ఇటలీలోని పరిగ నగరమున నాగరా[క్ష]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రములతో ముద్రితమయిన వాల్మీకి రామాయణ ప్రతి. కాలనేమి వృత్తాంతమిందు యుద్ధకాండమున 82వ సర్గమున సుదీర్ఘముగ వర్ణిత మయినది. "కాలనేమివధోనామద్వ్యశీతితమస్సర్గః" అని సర్గాంతమున గలదు.

ఇంద్రజిత్తు మరణానంతరము రావణు డాజిలో లక్ష్మణకుమారుని మూర్ఛనొందించినాడు. భాతృవత్సలుడగు శ్రీరామచంద్రుడు లక్ష్మణునికై బహుధా విలపించినాడు. కర్తవ్యతా మూఢుడై కన్నీరు కార్చుచున్న రామునిగాంచి సుషేణుడు లక్ష్మణుడు మూర్ఛ తేరగలడనియు, ఆంజనేయుని పనిచి సౌవర్ణకరణి తెప్పింపుమనియు ఉత్సాహపరచినాడు. సూర్యోదయమునకు పూర్వమే ఔషధ ప్రయోగము గావలయును. భానుడు వొడచిన వెనుక నౌషధముల ప్రభ దూలిపోవును అని విన్నవించినాడు.

ఈ విషయము రావణునకు తెలిసినది. చచ్చెననుకొనిన శత్రువు బ్రతికిపోవనున్నాడు. అట్టితటి యెట్టివారలయిన చచ్చినవాడు బ్రతుకకుండుటకై యత్నించుట సహజము. లక్ష్మణుడు చనిపోయినచో రాముడు కోరలు తీసిన పామే యగును. ఆవెనుక యంతయు పాములాటయే యగును. తాను నాగస్వరమూదవచ్చు ననుకొనినాడు. శత్రుబలము సగము నాశనమయినదను నానందములోనున్న రావణుడు ఆంజనేయుడు చేయు ఔషధ ప్రయత్నమున కడ్డుపడ నెంచినాడు కాలనేమియను రాక్షసుని పీటికి నడురేయి ఒంటిగా జనినాడు అంజనేయుని వధించుటయో, యాతని కార్యమునకు విఘ్నము గావించుటయో, చేయుమనినాడు ద్రోణ నగ సమీపమున నొక సరోవరమున మహామకరి యొకటి గలదు. అది దేవతలనే మ్రింగును. అట్టి యెడ నొక వానరు డెంతటిపాటి? కావున నేజెప్పినట్లు చేయుమనినా కాలనేమి సీతనిచ్చి సుఖముండుమని బోధించినాడు. హితబోధ రావణున కహితమైనది. అతడు క్రోధమూర్తి యయినాడు చేయునది లేక కాలనేమి మునివేషధారియై ద్రోణనగ సమీపమున నుండ అంజ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నేయుడు దాహముతో నటకేగ వహోమకరి కాలవాలమగు కొలను జూపుటయు, మకరి యాతనిని మి్రింగుటయు మకరిని జంపి శాప గ్రస్తయగు ధ్యానమాలికి ముక్తి గలిగింప, ఆపై కాలనేమి కపటమునియనియు, రావణు పంపున వచ్చియుండెనని చెప్పుటయు, హనుమానుడంత క్రోధముతో కాలనేమిని సంహరించుటయు నీ కాలనేమి వృత్తాంతము. ఈ కాలనేమి వృత్తాంతమునందే ధ్యానమాలి శాపవృత్తాంతము గలదు.

ఆనందాధ్యాత్మ రామాయణములలోనున్న కాలనేమి వృత్తాంతమే రంగనాథ రామాయణమున చోటు చేసికొనినది. ఇంచుమించు కాలనేమి వృత్తాంతముపైరెండు రామాయణములలోని గాథల కనువాదమే యనిపించును.

కాని కాలనేమి వధాఘట్టమున బుద్ధరాజు కొంత్త స్వతంత్రించినాడు. బుద్ధరాజు కాలనేమి రాక్షసమాత్రుడేగాదు. బుద్ధిసూక్ష్మతగలవాడు. అంజనేయుని తోడి యుద్ధమున 'కామరూపియగు కాలనేమి పక్షిగా, సింహముగా మారినాడు. అటుల మారుటలో వింతగాని విడ్డూరముగాని లేదు. కాలనేమి యంతటితో నాగలేదు. సుగ్రీవరూపుడై అంజనేయునివద్ద కేతెంచి యిదియేమి నీవింకను నిచటనే యుంటివా లక్ష్మణుని ప్రాణములెప్పుడో వచ్చినవి. పదపద - ఇంక ద్రోణాద్రికరుగ నవసరము లేదనినాడు. ఒక్క క్షణము అంజనేయుడు సుగ్రీవుడే యనుకొనినాడు. వెంటనే గ్రహించినాడు కాలనేమి బుద్ధిసూక్ష్మత కిది యొక నిదర్శనము కాకపోదు. ఈరీతి కల్పనము రాజకవిది.

అట్లే కాలనేమి కథలో ప్రసక్తిగా వచ్చిన ధ్యానమాలి వృత్తాంతము ఆనందాధ్యాత్మరామాయణములలో రేఖామాత్రముగ నుండ రంగనాథరామాయణమున నొక రమణీయ గాథగా రూపెత్తినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అధ్యాత్మరామాయణమున ధ్యానమాలి -

'ధ్యానమాలీతి విఖ్యాతా హనూమ త కథాబ్రవీత్
త్వత్ప్రసాదాదహమ్ శాపాద్విముక్తాస్మి కపీశ్వర
శప్తాహమ్ మునినాపూర్వ మప్సరాకారణాంతరే'

/అధ్యా.యుద్ధ సర్గ-6,-24 25,26/

అనిమాత్రమే చెప్పికొనినది. కారణాంతరమేదో అట వివరింపబడలేదు. ఆనందరామాయణమున

'పురాహమ్ మునినాస్పృశ్యా ప్రార్థితా నరతిర్మయా
దత్తా శప్తా స్మిత్వత్తోమే నిష్కృతిస్తే నకీర్తితా
ధ్యానమాలీతి విఖ్యాతాప్సరాః పురాభవాంతరే'

/ఆనంద. సారకాండ, స. 11 - 42, 43, 44/

అని మాత్రమే గలదు.

రంగనాథరామాయణమున ధ్యానమాలిని ముని కామింపగా నామె రజస్వలనని ప్రార్థించుట, యీలోన రావణుని కంటబడి బలాత్కరింపబడుట. బలాత్కార ఫలముగా నతికాయు డుద్భవించుట సర్వము నెఱింగిన ముని ధ్యానమాలిని మకరివై యుండుమని శపించినటుల వర్ణితమయినది. ధ్యానమాలి వృత్తాంతమున బుద్ధరాజు నేర్పు కూర్పులు బహుధా ప్రసరించినవి. కవితారీతులు చర్చించునెడ నీఘట్టము వివరింపబడును. వాల్మీకి రామాయణమున విభీషణుడు రామునితో వీడు అతికాయుడనువాడు. ధ్యానమాలి వీడితల్లి. వీడు రావణుని కొడుకు అని చెప్పినటుల గలదు. శాపవృత్తాంత ప్రసక్తి కందు తావులేదు.

కాలనేమి మరణానంతరము రావణుని ధైర్యము నీరు కారినది. పురోహితుడగు శుక్రుని యొద్దకేగి సర్వము గోల్పోయితిని యేమిచేయు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
వాడనని విభీషణ దొడగె. అట్టితరి శుక్రుడు హోమముచేయుమని హోమమంత్రముల నుపదేశించినాడు. హోమభంగ మగుచో సర్వ నాశమగుననియు తెలిపినాడు రావణుడు కడుంగడు నిష్ఠతో పాతాళ బిలము చేరి యతినిగూఢముగా హోమముచేయ నుపక్రమించినాడు. వానరసేనల కీవిషయము తెలిసినది. అంగదుడు సపరివారముగా లంకలో ప్రవేశించి ధ్వంసమొనర్చి యెల్లెడల కలయ వెదకినాడు. ఎచ్చటను రావణుడు దృష్టిగోచరముకాలేదు. అంగదుడు తికమకపడుట గాంచి విభీషణ పత్నియగు సరమ రహస్యముగా రావణుడున్న బిలమును హస్తసంజ్ఞతో చూపినది. చూపుటయే తడవుగా నంగదుడు బిలము జొచ్చి భీభత్సము గావించినాడు. అంగదుని యావేశమంతటితో నాగినది కాదు. రావణుపత్ని మయపుత్రి మండోదరిని శయ్యా వివశాంగిని కొప్పుపట్టి రావణు నొద్దకు నీడ్చుకొనివచ్చినాడు.

ఆత్మసఖి అవహేళనపాలగుట కనులార కాంచిన రాక్షసేశ్వరునకు హోమనిష్ఠ వీడివచ్చి రక్షించుటకు వీలులేకపోయినది. ప్రాణనాథుని యీ ఉపేక్షను భరింపలేక మండోదరి -

'ఇంద్రుగెల్చిన సత్త్వమెక్కడ బోయె
చంద్రహాసము వాడి సమసెనే నేడు
ఫాలలోచనుతోడఁ బ్రహ్మాదులతోడ
గైలాసమెత్తిన గర్వమెందణగె
మూఁడులోకంబు మునుమిడిగెలిచి
నేడేల తూలెదునీ పేర్మి విడిచి
యింద్రజితుఁడు నన్నునిటుఁబాఱవైచి
యింద్రలోకంబున కేగకయున్న
నన్నిట్లు చూచునే నాకొడుకున్న
నిన్నిచ దుర్దశలేను బొందుదునె
సిగ్గులజ్జయులేని చెనటిరో నన్ను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బగ్గించుచున్నారు పగితులిబ్బంగి
నీహోమమేటికి నిష్ఠయేమిటికి
....'

ఇత్యాదిగా వెత్తి పెట్టినది. ఈయెత్తి పెట్టుతో హోమనిష్ఠ సడలినది. హోమభంగమయినది వానరుల కార్యము సఫలమయినది. శుక్రాను మతిని హోమము చేయుటానిగా నీవృత్తాంతమంతయు నవాల్మీకము. ఆనందాధ్యాత్మ రామాయణములలో నీవృత్తాంతము గలదు.

బుద్ధారెడ్డి మండోదరి వీరపత్ని. వీరోచితముగా విభునిలో వీరమును రేపినది. యుద్ధోన్ముఖుని గావించినది. ఆత్మసఖిని రక్షింప జాలని నీపోడిమి యేమిటి కనినదేగాని మౌనవ్రతుడవై యుండుమని హెచ్చరింపలేదు. ఆనందరామాయణమున మండోదరి రావణునితో సీతను రామునకు, రాజ్యమును విభీషణునకు నిచ్చి ఆశ్రమవాసులమై పోవుదమనినది. శాంత స్వరూపిణిగా మండోదరి మార్గము సన్మార్గమే కావచ్చును. కాని వీరపత్నికా పలుకులుచితములు గావు

రసవత్కావ్యమయిన రామాయణమున ప్రతిఘట్టము రసవంతమే -కాని కథారీతిలో కమనీయఘట్టములు కొన్ని పాఠకునకౌత్సుక్యమును గల్పించునవి గలవు.

అట్టివానిలో హనుమానుడు సంజీవిని తెచ్చిన ఘట్టమొకటి. వాల్మీకి రామాయణమున నీఘట్టము బహుసుందరము. ఆపర్వతముపై నున్న నోషధులలో నేది సంజీవియో నెఱుకపడక అంజనేయులు పర్వతమునే పెకలించి తెచ్చినటు లందుగలదు. రంగనాథరామాయణమున అంజనేయులు సంజీవినిని గుర్తించినాడు. కాని అతడంటబోవగా నా మూలిక అదృశ్యమగుటచే పర్వతమునే పెకలించి తెచ్చినాడట. సంజీవినిని గుర్తింపలేకపోయినాడనుటకంటె ఓషధు లేకారణముననో నంటీన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
మాయమగుటచే పర్వతమును తెచ్చెననుటయే మెఱుగుపెట్టుటయగు.
అధ్యాత్మరామాయణమునందును వాల్మీకి రామాయణము నందువలె
గలదు.

'అదృష్ట్వాచోషధీస్తత్రి
గిరిముత్పాట్య సత్వరః
గృహీత్వావాయువేగేన
గత్వారామస్యసన్నిధిమ్'

/అధ్యాత్మ - యుద్ధ - సప్తమసర్గ/

రంగనాథరామాయణమున

'దీపవృక్షంబుల దీప్తులు పర్వి
దీపించు నక్కొండ ద్రిమ్మరిచూచి
హితపుష్పగంధంబు లివెలతలనుచు
నతడు దగ్గబోవు నవిడాగిపోయె
నంతనా హనుమంతు డంతరంగమునఁ
జింతించి సంతాప చిత్తుడైపలికె
నోపర్వతాధీశ! యోయద్రిరాజ!
యోపుణ్యవత్సల! యోగిరిచంద్ర!
యనఘు డారఘురాము డౌషధంబునకు
బనిచిన వచ్చితిఁ బనిపూని యేను
నిన్నిలోకములకు హితమైన పనికి
నన్నేల వంచింప నగరాజ! నీకు
నడరి నీయందున్న యౌషధలతలు
పొడసూపువేవేగ పోబసగలదు ....'

ఈతీరుగ హనుమంతు డెంతవేడినను ఓషధులు కానరాకపో
టచే పర్వతమును పెకలించి తెచ్చెననుటయే పసుంజసము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంజీవిని తెచ్చుచున్న హనుమాను నెదిరించి గంధర్వులు పోరు సలిపినటుల వాల్మీకి రామాయణమున గానరాదు. పర్వతమును పెకలింపగనే నచ్చటగల చిత్రసేనాది గంధర్వపతులు వలదని వారింప వారితో పోరి తోకతో పర్వతమునుచుట్టి తెచ్చినాడు. బలపరాక్రమ సంపన్నుడగు హనుమంతుడు సంజీవినిని క్షణములో తెచ్చునటుల వాల్మీకిరామాయణమున గలదు సంజీవిని తెచ్చుటలో హనుమంతుడు శ్రమపడినటులందు గానరాదు. రంగనాథరామాయణమున కాలనేమి వృత్తాంతము, చిత్రసేనాది గంధర్వుల వృతాంతము మున్నగునవి పరిశీలింపుచో యాటంకముల నెదిరించి హనుమంతుడు సంజీవినిని దెచ్చెనో తెలియుచున్నది హనుమంతుని పాత్రకీర్తుట్టములు మఱింత వన్నెదెచ్చినది. అతని స్వామికార్యనిర్వహణ దక్షతకు మెఱుగులు వెట్టినవి. అవాల్మీకములయ్యు ఆణిముత్యములవంటి కల్పనములివి.

అవాల్మీక వృత్తాంతములలో రంగనాథ రామాయణములోని భరతుని స్వప్నవృత్తాంతమొకటి కడు రమణీయము. అనుజన్ములు ఆహవభూమిలో నాపదలో నున్నతఱి భరతునకు వారిపై దుస్స్వప్నములు కలుగుట సహజమే. ఈభావన సుందరముకూడ. రామలక్ష్మణులు తైలసిక్తాంగులై బురదలో కూరుకుని విలపించుచున్నటుల భరతుడు కలగనెనట -

'ప్రామిత మిత్రుండౌ భరతుస్వప్నమున
రామసౌమిత్రులు రణమధ్యమునను
తలనూనియలతోడ దనువులు డస్సి
బలహీనులై కుత్సిపంకమధ్యమున
బడి పలవించుచు పలురోదనంబు
ఉడుగక కావించుచున్న బిట్టులికి
భరతుడు మేల్కొని పాపంపుకలకు
బరితపించుచు వెలుపలికి నేతెంచె ....'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంజీవిని పర్వతమును దెచ్చు హనుమంతుని దుష్టగ్రహము యెంచి భరతుండు బాణమేయ బూనినటుల రంగనాథరామాయణము వర్ణితము. ఆనందరామాయణమునందును నీవిషయము విపులముగ వర్ణింపబడినది. భరతునిగాంచి హనుమంతుడు రామునిగా భ్రాంతిపడినటు గూడ నిందు వర్ణితము. హనుమంతుని దుష్టగ్రహమని భావించి బాణ మేసిన విషయ ఇందు కానరాదు. నిష్కారణముగ హనుమంతు చేతిలోని ఓషధీపర్వతమును బడవేయబూనుట సమంజసముగాదు.

'భరతేన శరమ్ ముక్త్వా పర్వతో భువి పాతితః
భరతమ్ మారుతర్దృష్ట్వా రామోఽయమితి విహ్వలః
ఉవాచ మధురం వాక్యం కథమత్ర సమాగతః
జితః కిం రావణేన త్వం రణేత్వక్త్వాపలాయితః
ఏవముక్తోఽపి భరతః పునస్తమ్ మారుతిమ్ శరమ్
మత్వాఽయం రాక్షసశ్చేతి సందధే నిశితం వరమ్
బాణహస్తమ్ తమాలోక్యభుభుక్కారం విధాయసః
నైవాయమ్ రాఘవశ్చేతి మత్వాధ్యాత్వా క్షణంహృది
భ తం మారుతపార్శ్వ హారా... దూతో ద్యమే బలమ్
పశ్యసిత్వంతద్గిరమ్‌తాంచశ్రుత్వాతం భరతోఽబ్రవీత్
బంధూనాంమమరామేణ కుతోవదసమాగమః
తవజాతః సవిస్తారమ్ దండకారణ్య వాసినా
తతస్తమ్ మారుతిర్ వృత్తం సంశ్రావ్యరాఘవస్యతు
భరతేన పుణా దత్తం గిరిమ్ ధృత్వాయయౌపునః'

/ఆనంద-సర్గ 11 సారకాండ/

భరతుని రామునిగా భావించి హనుమంతుడు పడిన ఆవేదనము రంగనాథరామాయణమున చక్కగ చిత్రింపబడినది.

'భరతు డారఘురామభంగి దోచుటయుఁ
గరముద్భుతంబంది కపిముఖ్యుఁడపుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సౌమిత్రి మృతుడైన జానకి డించి
రాము డొక్కరుడ డిటు రాబోలుననుచు
నడుగుదునో యంచు నడుగ బొమ్మనుచు
గడకతోఁ దలపోసి కపికులోత్తముడు
శరణాగతత్రాణ చరితార్థచరితు
డరయంగ రఘురాము డభిరామబలుడు
తన సూనృతముడించి తమ్ముని డించి
తనకులపతిడించి తన పేరుడించి
యంగద సుగ్రీవులాదిగా బ్లవగ
పుంగవ కోటులఁ బోరిలో డించి
మొనసి రావణు బ్రాణముఁ తోడ డించి
తనమేనుఁ దెచ్చునే దశరథాత్మజుఁడు
మానవసామాన్యమతిఁ జేసిరాము
నేనేల చూచితి నీపిన్న చూపు ......'

హనుమంతుని దుష్టగ్రహముగ భావించిన భరతునకు హెచ్చరికగా నశరీరవాణి యీతడు రామునిసేవకుడనియు మీకెల్లరకు పరమహితుడనియు పలికినదట. వాల్మీకి రామాయణమున భరతుని ప్రసక్తి అరణ్యకాండానంతరము ముఖ్యల రాముని వనవాసానంతరముననే కానరాదు ఆమధ్యకాలమున భరతుని సంగతియే పరాస్తము చేయబడినది రంగనాథరామాయణమున నీవిషయము లిట్లు వర్ణింపబడి యీఘట్టమొక రసవద్ఘట్టముగా రూపొందింపబడినది భరతుని పాత్ర కొక ప్రత్యేకస్థానము, జీవము నొసగబడినది అవాల్మీకమయ్యు అపూర్వ కల్పన మిది యత్యంత రమణీయము

వాల్మీకిరామాయణమున సీతను రఘురామునకిచ్చి సుఖముండుమని చెప్పినవారు ఇంద్రజిత్తు, మండోదరి. రావణుని ఆత్మజుడు, ఆత్మసఖియనిపించినవారు వారు. కాని రంగనాథ రామాయణమున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మండోదరి పతిని వీరుడవుకమ్మని హెచ్చరించుటయే కాదు సీతను రామునకిచ్చివేయుమని హితవునుగూడ పలికినది. సీతను రామునకిచ్చి వేయుమని చెప్పుటలో మండోదరి ఆశయము వేరు. యుద్ధములో రావణాసురుడొకవేళ నిహతుడయినచో తాను సహగమనము చేయ వలసియున్నది. కాని మండోదరి తండ్రి యామెకు ముదిమియు, జావును లేకుండునటుల వరమొసంగియుండెను. అవరకారణముగ రావణుని మరణమామెకు అంతములేని శోకమగును. ఈవిషయమునుగూడ నామె పతిదేవునకు విప్పి చెప్పినది.

'నీవుదీటిన నాక నీతోడగూడ
బావకుముఖమున బడికాలరాదు
మున్ను మాతండ్రియు ముదిమియు జావు
నన్నుబొందక యుండ నాకిచ్చె వరము ....'

తపోవృత్తి చరియింతు మన్న మండోదరి పలుకులు రావణునకు వీరావేశమును దెప్పించినవి

'తపసులజంపితి తరుణి! యేనింక
తపసినై పోయినఁ దపసులు నగరె?'

యనుచు యుద్ధోన్ముఖుఁడై జనినాడు. మండోదరి వరము మొదలుగాగల నీవిషయమంతయు నవాల్మీకము. అవాల్మీకమే గాదు ఆనందాధ్యాత్మ రామాయణములందును నుృగ్యము. మండోదరి వర ప్రస్తావన జానపద వాఙ్మయమున ప్రచారమున నున్నది. రావణుని కాష్ఠ మారినయెడల నామె విధవయగునని యాతని కాష్ఠ మారకుండ చేసెనట. రావణాసురుని కాష్ఠ మని వాడుక తెలుగునాట బహుళ ప్రచారమున నున్నది. ఆరని కాష్ఠమను కల్పన మతివిస్మయావహము. రావణుని దుష్టకృత్యములు మండిపోవుటకు నింక నెంత కాలము పట్టనున్నదో?

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామరావణ యుద్ధమొకటి రామాయణమున ముఖ్యఘట్టము. వాల్మీకి రామాయణమున రావణుడు ఏకగ్రీవునిగనే యుద్ధరంగమున వీరవిహారము సలిపినాడు. రాము డాతలను నూఱుమారులు నరకినట్లు గలదు. నరికినకొలది ఆతల మఱల మొలచుట జరిగినది. కాని రంగ నాథరామాయణమున దశగ్రీవునిగా రణరంగమున ప్రవేశించినాడు రావణుడు. రాముడు నూటతొమ్మిదిమారు లాతలలను సంహరించెనట క్రిందపడిన యతలలుకూడ రామునిపై వైరముడుగవట. రమణీయ మయిన వర్ణనమది రంగనాథరామాయణమునకే వన్నెతెచ్చినది.

'ఆవలింపపు నొవ్వవలసముల్గావు
లావుదూలపు నిజోల్లాసముల్సెడవు
గాజువారవు మిడుకవు రెప్పవేయ
వోజదప్పవువైత ముడుగ వెంతయును
బగయుండె బొమముడి పాడొండె నిండు
నగవొండె నార్పొండె నలుక చూపొండె
పలుకొండె మెచ్చొండె బైవడిపోరు
నలవొండెనార్పొండె నలుక చూపొండె
గలుగని తలలేదు ఘనరణభూమి ....'

రణరంగమున రావణుని శిరముల నింతరమణీయముగ వర్ణించిన కవి బుద్ధారెడ్డి యొక్కడే.

రావణసంహారమున నవాల్మీకగాథ లనేకములు నేడు బహుళ ప్రచారము నందియున్నవి. వాల్మీకిరామాయణమున రావణుని తల యెన్నిమారులు ఖండించినను మఱల మొలచుట గాంచిన రామునకు మాతలి బ్రహ్మాస్త్రముతో నితనిని సంహరింపు మింక జాగువలదని హెచ్చరించినటుల గలదు. రామావతార పరమార్థము రావణసంహార మట్లు బ్రహ్మాస్త్రముతో పూర్తియైనది- వీరపరాక్రమదక్షుడు రాముడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రావణుని హతమార్చుట వీరోచితముగ జరిగినది. కాని తెలుగు రామాయణము లన్నిట విభీషణుడు వినా రాముడు రావణసంహారము జేయ నశక్తుడుగా వర్ణింపబడినాడు. రావణుని నాభీమూలమున నమృతము కలదనియు నచట భేదించినగాని రావణుడు మరణింపడనియు విభీషణు డెరింగించుట - రామ, విభీషణపాత్రల ఉదాత్తతను భంగపరచినది.

నాభీమూలమున నమృతభాండ ప్రస్తావన ఆనందరామాయణము లందు గలదు. ఆరామాయణములనుండియే తెలుగునాట నోటప్రచారములోనికి వచ్చినవి.

'జననాథతో విభీషణు డర్థి బలికె
వనజాత జాతుని వరముచే జేసి
యినకులాధీశ్వర యాతని నాభి
నమృతమున్నది కుండలాకృతిగలిగి
యమృతత్వమూలమై యది చంపనీదు'

యమృతభాండముండుటయేగాదు నూటతొమ్మిదిమారులు దునిమినగాని మరణించడనియు వరముగలదట.

'దురములోపల నూటతొమ్మిదిమారు
లరుదుగా మొలతెంచు నంతట బోలియు'

తనప్రాణరహస్యము నిట్లు బట్టబయలుచేసిన భ్రాతృని భరింపలేక పోయినాడు రావణుడు.

'అప్పుడు రావణుండా విభీషణుని
దప్పక చూచి యుదగ్రుడై యలిగి
యెవ్వరునెఱుగని యిట్టి నామర్మ
మివ్వసుధీశున కెఱిగించె వీడు
వీనిదునిమెదనంచు విపులోగ్రశక్తి
పూనివైచుటయు ....'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శరణిచ్చిన రాముడాతని రక్షించుటయు తరువాతి కథావిషయములు. ఈరీతి కథాకథన మంతయు ఆనంద ఆధ్యాత్మ రామాయణములందు గలదు. ఈ కల్పనముతో విభీషణుని పాత్రపై పాఠకునకు క్రోధమెదవునేగాని పరమభక్తుడను భావముదయింపదు. ఎంతకాదన్నను రావణుండు తనకు సహోదరుడు. సహోదరుడు మూర్ఛితుడు కాగా రాముని విలాపము నెఱింగి విభీషణు డావిషయమున రాముని ననుసరింపక పోవుట విచిత్రము. సహోదరుని ప్రాణముల గుట్టెఱింగించిన విభీషణుని రాముడు మెచ్చుకొనుటయు విచిత్రము. ఈరీతి కల్పనము పాత్రలజీవమునే పాడుచేసినది. వాల్మీకి దృక్పథమున నాపాత్రముల యంతస్థు అందుకోరానిది ఆరీతి నిర్వహణము ఆంధ్రకవుల చేతిలో జరుగకపోయినది.

అవాల్మీక వృత్తాంతములో శ్రీరాముడు లింగ ప్రతిష్ఠాపనము చేసిన విషయ మొకటి.

రావణ సంహారానంతరము సీతాయుతుడై పుష్పకారూఢుడై అయోధ్యకు పోవుచున్న రాముని పుష్పకమునకు రావణుని యాకార మెదురగుటయు బ్రహ్మసంతతియందు జన్మించిన రావణుని సంహరించుటచే ఆహత్యాపాతకమిది యని విభీషణు డెఱింగించెను. అంతియే కాక బ్రహ్మను ప్రార్థించి యాపాప మక్కడనే మాపుకొనుట మంచిదని తెల్పెను. ఆపాప నిర్మూలనమునకై రావణుని మోక్షలబ్ధికై శ్రీరాముడు లింగప్రతిష్ట చేయనెంచి హనుమంతుని కాశికేగి యొక శివలింగమును రెండు గడియలలో ముహూర్తము మించకుండ తెమ్మని యనిచెను. అంజనేయులు తిరిగి వచ్చువేళకు ముహూర్తము మించునని సైకతలింగము నొకదానిని తానే స్వయముగా గావించి ప్రతిష్ఠ బరిపించెను. అంతలో లింగముతో హనుమంతు డేగుదెంచెను. రాముని లింగప్రతిష్ఠ కాంచిన అంజనేయునకు దుఃఖము పెల్లుబికినది. అతని నోదార్చుటకై రాముడు ఈసైకతలింగమునుతీసి నీవు తెచ్చినలింగము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిచట నిలుపు మనినాడు. సంతోషముతో హనుమానుడు వాలముతో నొడిసిపట్టి ఎంతప్రయత్నించినను దానిని కదల్పజాలక మూర్ఛితుడా యెను. శ్రీరాము డాతనికి సేదదీర్చి నీవు తెచ్చినలింగము నీప్రక్క ప్రతిష్ఠింపుము. ఈక్షేత్ర సందర్శకులు తొలుత నిన్నర్చించి ఆవెనుక నేను ప్రతిష్ఠించిన లింగము నర్చించ గలరని తెలిపెను.

ఆనందరామాయణమునగూడ నీకథ గలదు. అందు లింగము నెత్తివేయ ప్రయత్నము గావించిన హనుమంతునితోక ఊడివచ్చినట్లు గలదు. అధ్యాత్మరామాయణమున సీతాసమేతుడై యయోధ్యకేగు చున్న శ్రీరాముడు సీతకాయా స్థలవిశేషముల నెఱింగించుచు 'అత్ర రామేశ్వరో దేవో మయాశంభుః ప్రతిష్ఠితః' /అధ్యా. 40 సర్గ/ అని రామేశ్వర విషయము ప్రస్తావించెనే గాని విపుల వర్ణన గాని కథాకథ నము గాని కానరాదు.

బ్రహ్మవంశజుడగు రావణుని సంహరించుటచే బ్రహ్మహత్యా పాతకము చుట్టుకొనినదనియు తన్నివారణకై లింగప్రతిష్ఠ చేసెననియు నిత్యాదిగా నీకల్పనము రమణీయమే. రామేశ్వరము శ్రీరాముడు ప్రతి ష్ఠించిన పుణ్యక్షేత్రమను కల్పనములో నా పుణ్యక్షేత్రమునకు మఱింత మహాత్మ్య మబ్బినది. లింగ ప్రతిష్ఠ ఘట్టమును బుద్ధారెడ్డియు బహు దూరము వర్ణించియున్నాడు. ఆతడు వర్ణించిన లింగప్రతిష్ఠ వెనుక శ్రీరాముడు సేతుమహాత్మ్యమును తద్దర్శన ఫలమును సీతకు నెఱింగిం చుటయు నవాల్మీక వృత్తాంతమే సేతు నిర్మాణము వాల్మీకి రామా యణమునను గలదు. కాని తన్మాహాత్మ్యవర్ణన మందు లేదు.

'తన సహోదరు చేతిధనువంది పుచ్చు
కొని వేగమున ధనుష్కోటి గావించి
పరదారగమనంబు బ్రహ్మహత్యలను
గురుజనద్రోహంబు గోగణవధయు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సోదరీ రతియును సురంగో త్రిలుటయును
వేద దూషణమును విత్తాపహారము
సుందరీచ్ఛేదంబు చోరసంగమము
మందిరదహనంబు మాంసభక్షణము
మొదలైన పాతకంబులు చేసియైన
గదిసియిచట నవగాహంబు సేయు
పురుషముఖ్యునకగు పుణ్యసంఘములు
అరుదారనాయువు నారోగ్యమెప్డు
పరహితాచార సౌభాగ్యసంపదలు
చిరకీర్తులును వేగ చేకూరు ననుచు'

పంచమహాపాతకాదుల నిట్లు పారద్రోలగల పవిత్రస్థలముగా ధనుష్కోటిని గావించెను శ్రీరాముడు. ధనుష్కోటి విషయము ఆనందరామాయణమున గలదు. అధ్యాత్మరామాయణమున సేతువును సీతకు చూపినటులేగాని ధనుష్కోటిగావించిన విషయము గానరాదు. సేతు మాహాత్మ్యము ధనుష్కోటి కల్పనములు సత్యములే యనిపించు నట్లుండును. అవాల్మీకములయ్యు నాదరణీయములయిన విషయము లివ్వి. వాల్మీకి పరమార్థము పూర్ణపురుషుని సాక్షాత్కారమే గాని క్షేత్రముల, తన్మాహాత్మ్యముల వర్ణించుట గాదు. ఆతరువాతి కవులు మహాత్మ్యముల కిట్లు ప్రాధాన్యమిచ్చిరి. ఆకవులబాట ననుసరించిన తెనుగు కవులు వానిని తెనుగునకు దెచ్చిరి.

కథారీతిలో అహోపుట్టించురీతి యవాల్మీక వృత్తాంతములు మఱిరెండీరంగనాథ రామాయణమున గలవు.

అందొకటి గుహభరతుల యగ్నిప్రవేశములు -

పదునాల్గు సంవత్సరములు అరణ్యవాసానంతరము శ్రీరాముడు తిరిగి రాకుండుటచే నరణ్యములో నాతడెట్లుండెనో నింక బ్రతుకగనేల,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీరామపద పంకజంబుల గొల్వలేకపోయితిమి గదాయని చింతించి గుహ-భరతులు భార్యానుజ సుమిత్రి సమేతముగ నగ్నిగుండమున నురుక సమకట్టిరి. అట్టితటి హనుమంతుడేగి శ్రీరాముడు రాక్షస సంహారము గావించి సీతాసమేతుడై అయోధ్యకేతెంచుచున్నాడని యెఱింగించి వారి ప్రియత్నమును నిలిపెను. అవాల్మీక వృత్తాంతములలో నాదరణీయమగు కల్పనలో నిది యొకటి

భరతు డగ్నిప్రవేశముచేయ సంసిద్ధుడైనట్టుల ఆనందరామాయణమున గలదు. కాని గహుని యగ్నిప్రవేశమందు ప్రస్తావింపబడ లేదు రాముడు సోదరునిగా మన్నించిన గహుడుగూడ భరతునివలె నగ్నిప్రవేశముచేయ నెంచెననట సహజసుందరము గుహభరతుల యగ్నిప్రవేశమను శీర్షికతో జానపదగేయ మొకటి బహుళ ప్రచారములో నున్నది. ఖండకావ్యముతో నెనవచ్చు ననవచ్చు రీతిలో నున్నదది. జానపదుల గేయములనుండియే బుద్ధారెడ్డి యీఘట్టమును రుపొందించియుండవచ్చును. వాల్మీకి రామాయణ న గహునిపాత్రి అయోధ్యకాండానంతరము మరుగున పడినది. వాల్మీకి కొన్ని పాత్రిల నట్లు కథామధ్యమున ప్రియోజనానంతర మఱి స్తావింపక విడిచెను.

కాని కొందఱు కవులుకట్లు గుహుని వీడుటకు మనస్కరింపలేదు. రామునితో గల ఆపాటి స్నేహమునకే అతనికొఱకు నగ్నిప్రవేశము చేయునంత నిబిడసంబంధము పెంపొందించినదని వారు కల్పించుకొని యానందించిరి. పుక్కిటపురాణములకు వెక్కిటికి తావొసగిన రంగనాథరామాయణ మీవిషయమునుగూడ తగురీతి వర్ణించినది.

అత్యంత రమణీయములగు నవాల్మీక వృత్తాంతములలో లక్ష్మణుడు నవ్విన ఘట్ట మొకటి. రామపట్టాభిషేక సంరంభవేళ నిండు కొలువున లక్ష్మణుడున్నట్టులుండి కలకల నవ్వినాడు. ఆ కలకలనవ్వు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొలువుకూటమున నున్నవారల వదనమున కలకలము పుట్టించినది. కోపోద్దీప్తుడైన రఘురాముడు కారణమడుగ - నిద్రాదేవి పదునాలుగు సంవత్సరములు క్రిందట సాక్షాత్కరించుట, పట్టాభిషేక పర్యంతము నన్ను చేరవలదని తాను వేడుట, మాటతప్పక నిద్రాదేవి నేడు తన్నా వహించుట చూచి నవ్వితినని యెఱింగించినాడు. లక్ష్మణుడీ యుదంతమును తెలుపులోపల సభలోని వారందఱు తమతమ తప్పులను దలచుకొని తమను చూచియే నవ్వెనని భ్రాంతిపడుట రమణీయముగ వర్ణింపబడినది అవాల్మీకమగుటయే గాదు. ఈ వృత్తాంతము ఆనందాధ్యాత్మ రామాయణములందును గానరాదు. ఆంధ్రకవుల రమణీయ కల్పనమిది పాశ్చాత్యులనే పరవశుల చేసినది. 'లక్ష్మణదేవర నవ్వు' అను శీర్షికతో నొక ప్రత్యేక జానపదగేయము నందీగాథ తీర్చిదిద్దబడినది. అల్పాక్షరముల ననల్పార్థరచనగా బుద్ధారెడ్డియు నీవృత్తాంతమును తీర్చెను.

'సకల భృత్యామాత్య సహితుడై వేడ్క
నకలంకచిత్తుడై యటు గొలువుండె
నప్పుడు సౌమిత్రి ననురక్తి తోడ
నొప్పనిద్రాదేవి యొగిబొందుటయును
గొలువులోపలను గాకుత్స్థుని యెదుట
గలకల నవ్విన గమలాప్తకులుడు
జనకజయును విభీషణుండు సుగ్రీవు
డును మారుతాత్మజుండును వాలిసుతుడు
నలనీలశరభసన్నాథ తారాది
బలిముఖు ల్శత్రుఘ్నభరతులుభీతిం
దలలు వాంచిరి యప్పుడమయందు జెంది
లలిమీఱినట్టి కళంకము ల్దలంచి
యందఱు నట్లుండ నలుక చిత్తమున
జెంద లక్ష్మణుంజూచి శ్రీరాముండనియె
దగవు వోవిడిచి యాస్థానంబునందు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నగుటేమి నిష్కారణముగ సౌమిత్రి
అనవుడు భయమంది యాలక్ష్మణుండు
తనకరంబులుమోడ్చి తగనిట్టులనియె
వనవాసమునకు దేవరగొల్చివచ్చి
వనములనున్నచో వచ్చెఁజూ నిదుర
వచ్చిన పదునాల్గు వత్సరంబులకు
నచ్చుగా జేరకుమన నిద్రచనియెఁ
బదునాలుగేండ్లును బరఁగ నిండుటయు
వదలక యిప్పుడు వచ్చెఁగా నిద్ర
యదికారణంబుగా నవనీశ తిలక !
యిదియేను నవ్వితి నిదియె నాతప్పు !
నీవు సహింపుమో నిఖిలాధినాథ!'

పట్టాభిషేక సంరంభానంతరము నెల్లరకు విందు వడ్డన జరిగిన అందఱు నారగించుడని రాముడు భోజనమున కుపక్రమించెను. రాము రెండుముద్దలు తిననిచ్చి ఆంజనేయు డాపళ్ళెరము నెత్తికొని రా ప్రసాదము దొరికనది రండనుచు నొకవృక్షమెక్కి దాని దళము త్రుంచి ఆప్రసాదము నాదళములలో నునిచి యందఱ కొసంగెన ఆతని భక్తితత్పరత, జాతిస్వభావచాపలము నీ ఘట్టమున సుందరమ వర్ణింపబడినవి. ఇదియు ఆంధ్రకవి కల్పనము అతిలోకసుందర

మొత్తముపై రంగనాథరామాయణ కథామాలికలో బుద్ధరా చేర్చిన రత్నములు పెక్కులు కాంతుల నీనునవియేకాని వెలవెల బో గాజుపూసలుగావు ఒకడు రెండు కల్పనలు మాత్రము పేలవము పించును.

రంగనాథరామాయణము దేశికవితారచన కాద్యనిదర్శనము దేశీయమగు ఛందము, భాషయు నిండు పాలుపంచదారవలె కల మధురాతిమధురమైనది. వస్తువు వాల్మీకి మహాకవిదే యగుగాక దే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యమగు కథారీతి ఆవస్తువునకు మెఱుగుపూసి దేశీయతాముద్రను వైచి అందుఁబ్రిలసొత్తు అనిపించినది. ఇందలి యవాల్మీక వృత్తాంతముల పరిశీలనమున నీవిషయము స్పష్టమగుచున్నది.

కథాకథనమున రంగనాథరామాయణము అగ్రస్థానమునందు నట్టిది బృహత్కథయగు రామగాథ ఆద్యంతము నొకేబంధములో చెప్పబడినను విసువు పుట్టింపక నోరూరగ చవులుబుట్ట నుడువఁబడినది. రమణీయములగు వర్ణనలు కథారీతి కాహతి గల్గింపక కథలో నిమిడి పోవుచున్నవి. రీత్యనుకూలమగు శైలి ఆద్యంతము పాటించిన బుద్ధారెడ్డి దొడ్డకవి యనిపించుకొనెను.

శ్రీరామాదులకు తనకాలమునాటి ఆభరణముల నలంకరించి కౌసల్యా దశరథులతోబాటుగ మురిసిపోయినాఁడు బుద్ధారెడ్డి.

'కొద్దిగా ముత్తెంపుఁగొనబువజ్రాల
మద్దికాయలఁడాలు మలయఁ జెక్కిళ్ళ
బ్రాకటంబుగ భాలబాలేందుకళల
శ్రీకర్ణాకృతి రావిరేక లల్లాడఁ
బొగడొందు మగరాలపులిగోళ్ల మేలి
జిగిడెందములయందుఁ జిందులుద్రొక్క
నెడనెడఁ బలుపచ్చలేయడ్డిగలుగఁ
గడునొప్పు మొలనూళ్ళగంటలు మెఱయ
మువ్వలందెలు పదంబుల రొదలేయ
నవ్వులాటల బాల్యనటన లేర్పడఁగ'

కథాగతితో వర్ణనలను నడిపించుట బుద్ధారెడ్డిఫక్కి. సూర్యాస్తమయవర్ణనము శివకోదండ ఖండనమునాడు —

'ఇల్లడ జనకునియింట నుగ్రాక్షుఁ
డెల్లరెఱుఁగ మున్నిడిన చాపంబు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కడఁకమై ఓటమి రాఘవుఁ డేఘ్రమెఱసి
కడుమోదమున సీతఁ గైకొను నెల్లి
నని రసాతలమున కంతయుఁజెప్పఁ
జనినచందమున భాస్కరుఁ డస్తమించె'

విజయవిలాసమున సుభద్రాకల్యాణమని శుభవార్తను గొ
పోవుచున్నట్లు సూర్యుడస్తమించెనని చేమకూర వెంకటకవి వర్ణిం
యుండెను.

రాముడు మదనమార్గణపర్గభిన్నతనుడై యున్న స్థితిలో చంద్రో
దయమును, చంద్రికలను బుద్ధారెడ్డి వర్ణించియుండెను

'శ్రీరామ దేవ నిశితమార్గణముల
నారత్నములఁ దక్క నంబుధిఁగుంకె
నిరూపమునను౦డు నిక నను మాడ్కి
తారకావళి నేతఁ దనరారె మిన్ను
యానిశీధిని రాము నంగతాపమున
కై నిబిడంబుగా నమరించియున్న
సారంబు మల్లికాశయ్యనానొప్పఁ
దారలప్రతిబింబితంబైన యబ్ధి
విరహంబుచే రామవిభుడును నరిగె
నరిదియే విరహులమాట మేమనుచు
సెసలకుఁ జెప్పెడి తెఱఁగున బాసి
వెస మఱిమఱి చక్రవాకము లనియె
రాజవై యేను వారాశి యుబ్బింతు
రాజవై నీవు వారాశి యింకింపఁ
దలఁచుట పాడియే ధరణీశవర్య!
విలసితసత్కళాన్వితుఁడగు నీవు
నటుచేసితేని దోషాకరత్వంబు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పటువృత్తి నీయందుఁ బ్రిభవించుమనంచు
దూఱవచ్చినమాడ్కిఁ దోచెఁ జందురుడు
మీఁటిన కరములు మిన్నులముట్టి
జనకజ కై రామజననాథతిలక
ననుఁ దలఁవాల్చి మన్ననచేసినట్టి
హరువిల్లు విఱిచిన యాదోషమునను
విరహితవైతివి సీతవెఱపున ననుచుఁ
జందురుఁ డట్టహాసముచేసెననఁగ
నందంద జందిరిక లతిశయమొందె'

దోషాకరుడగు చంద్రుడు రాముఁడు హరువిల్లు విఱచుట దోష మని అట్టహాసము చేసినట్లున్నదట వెన్నెల. తప్పు లెన్నువారు తమ తప్పు లెఱుగరనుమాట ఇట సత్యమైనది. చిత్రమయిన భావమిది. చంద్రోదయ వర్ణనను బుద్ధారెడ్డి పెక్కుపర్యాయములు చేసియుండెను. యుద్ధకాండమునందే సేతువు కట్టుట పూర్తియైనవెనుక నొకపరి చంద్రోదయవర్ణన గలదు.

'కృతకృత్యుఁడగు రాముకీర్తి పుష్పములు
చతురతమై వెదచల్లినయట్లు
కరమొప్పఁ జుక్కలు గాన్పించెనంతఁ
జిరకాలములసీమ శిశువులమామ
పొఁడపొందుకలువల పోరానివిందు
కలసిన జక్కవకవఁ బాపుమందు
పాలవెల్లిని ద్రిచ్చి పడసినవెన్న
శూలియౌదలపూవు చుక్కలనవ్వు
నెరి చకోరములకు నెలనెలపంట
యురు వేది విరహుల నుడికించుమంట
గగనంబుతొడవు దొంగలగుండెదిగులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నొగి నభ్భిఁబొంగించునూరట పట్టి
హరిహరబ్రహ్మల యానందదృష్టి
సరసిజరిపుఁడైన చంద్రుఁడు వొడిఁచె'

రణావనిస్థలమును శ్లేష చమత్కృతితో పోల్చి యుద్ధవర్ణనలో తిక్కన ననుసరించినాడు బుద్ధారెడ్డి.

'సురుచిరామృతవార్ధిసుతయునుబోలె
హరియుక్తమైన నిజాంగంబుగలిగి
చారువసంతమాసంబునుబోలెఁ
నారక్తపుల్లపలాశాళిగలిగి
వరదానశీలు నివాసంబుఁబోలెఁ
గరమొప్ప నధికమార్గణకోటిగలిగి
దీపించు నేరేడుదీవియపోలె
రూపింప నవఖండరూపంబుఁగలిగి
వలచినపతియొద్ద వనితయుఁబోలె
సలలితరాగరస బుగలిగి
కడిఁడియై చొరరాని కానయుబోలెఁ
గడునొప్పు పుండరీకంబులుగలిగి
సడలని మృడునివాసంబును బోలెఁ
గడఁగియాడెడు భూతగణముల గలిగి
కమలాప్తుఁడు నొప్పు గగనంబపోలెఁ
గ్రిమముఁదప్పిన తారకంబులుగలిగి
సరభసంబైన వేసవియునుఁబోలెఁ
సురుచిరాంబర మణిస్ఫురణంబుఁగలిగి
పెక్కుచందంబుల పెంపుసొంపడరి
యక్కజంబయ్యె రణావనిస్థలము'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీరాముడు తన తీవ్రశరపరంపరలచే రావణుని శిరములను చెండాడుచుండెను. రావణుని శిరములు మఱలమఱల మొలచుచున్నవి బాణములు గుచ్చుకొనిన రావణుని శిరములతో మాలల్లి ఆకాశ పుష్పలావికుడు ప్రదర్శించుచున్నట్లున్నదట. పుష్పలావికలు సాధారణముగా యౌవనవతులగు స్త్రీలై యుందురు. రసికులగువారలాపుష్పలావికలతోడ నర్మగర్భముగ పలుక పుష్పలావిక లంతకుమించిన చతురోక్తులతో సమాధానముల నిచ్చినట్లు ఆంధ్రకవులు పెక్కురు అతిశ్రద్ధతో వర్ణించియుండిరి. పుష్పలావికుల వర్ణనము అరుదు. బుద్ధారెడ్డి పుష్పలావికుడనియే స్పష్టముగ పేర్కొనెను.

'ఫలితసౌరభరామబాణోత్పలములఁ
గలిపి రావణశిరఃకమలసంతతులు
రమణమై రక్తధారాసూత్రతతులఁ
గ్రుచ్చి మొప్ప నెత్తులుగట్టి వేల్పులకుఁ
బొల పొంద నాకాశపుష్పలావికుడు
సొలవక పలుమాఱుఁ జూపుచందమున'

రామునిబాణము లట్లుకురియుచున్న రావణుని తలలిట్లు మొలచుచున్నవి ఆతలలను బుద్ధారెడ్డి 'గంవ్వనిపేరులై కొమరొప్పె' యని వర్ణించెను. తెగి నేలబడిన శిరముల వర్ణనయు బుద్ధారెడ్డిచే శిరిమగ గావించెను. కందక గాజువారక వికాసము తప్పక మందహాసముతో నున్నవట ఆశిరములు. తెగిన శిరములకును రామునిపై క్రోధము పోలేదట. వైర ముడుగపట. మరణాంతాని వైరాణి అనుమాట శిరములపట్ల సార్థకముగాలేదు.

'ఆసోన రఘురామునమ్ములఁద్రెప్పిన
రాలుచునున్న యారావణుతలలు
ఆవులింపవు నొవ్వ వలసముల్గావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లావుదూలవు నిజోల్లాసములెన్నడవు
గాజువారవు మిడుకవు రెప్పవేయ
వోజఁగప్పవు వైరముడుగ వెఱతయును
బగయొండె బొమముడిపాడొండె నిండు
నగవొండె నార్పొండె నలుకచూపొండె
పలుకొండె మెచ్చొండె బైవడిపోరు
నలవొండె ధృతియొండె హంకృతియొండె
గలుగని తలలేదు ఘనరణభూమి'

శ్రీరాముని రణవిశారదత్వమును బుద్ధారెడ్డి విభీషణుని మాటలలో న్యామ్రేడితముగ నదేపనిగ చెప్పించినాడు. ఇంద్రజిత్తుతో విభీషణుని పలుకులు.

'గణుతింప నిందుఁడిందుగాఁడు నీకోడ
రణభీషణుండగు రాముండుగాని
గణుతింప నఃలుఁడుగాఁడు నీకోడ
రణమహోగ్రుండగు రాముండుగాని
గణుతింప నిర్ఋతిగాఁడు నీకోడ
రణవిశారదుఁడగు రాముండుగాని
గణుతింప వరుణుండుగాఁడు నీకోడ
రణజయోన్నతుఁడగు రాముండుగాని
గణుతింప ననిలుండుగాఁడు నీకోడ
రణనిపుణుండగు రాముండుగాని
గణుతింప ధనదుండుగాడు నీకోడ
రణకౌశలుఁడగు రాముఁడుగాని
గణుతింపఁ బశుపతిగాఁడు నీకోడ
రణవిచక్షణుఁడగు రాముఁడుగాని'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అష్టదిక్పాలురకంటె రాముడు రణమున శక్తిమంతుడను భావ మిందు చెప్పక చెప్పినట్లయినది. రణవిభీషణుడు, రణభీకరుడు, రణ మహోగ్రుండు, రణవిశారదుడు, రణజయోన్నతుడు, రణనిపుణుడు, రణకౌశలుడు, రణవిచక్షణుడు అగు శ్రీరాముని మహావీరత్వము స్థాపించినాడు బుద్ధారెడ్డి.

మహావీరుడగు శ్రీరాముడు యుద్ధరంగము సర్వమును రామ మయమునుగా చేసెంట జగమంతయు రామమయ మగుచుండ యుద్ధ రంగము రామమయ మగుటలో వింతలేదు. కాని రాముని యుద్ధతీవ్రతను వర్ణించుచు బుద్ధారెడ్డి సమరాంగణము సర్వము రామమయము గావించెను

'ఒక్కొక్కనికి రాముం డొక్కొక్కండగుచు
నొక్కొక్కనికి రాము లొగింబదుండ్రగుచు
నొక్కొక్కనికి రాము లొగినూర్గురగుచు
నొక్కొక్కనికి రాము లొగివేవురగుచు
నొక్కొక్కనికి రాము లొగిలక్షయగుచు
నొక్కొక్కనికి రాము లొగింగోటియగుచు
శతకోటియర్బుదసంఖ్యలు గడచి
యతులితంబైనట్టి యాజిరంగమున
మఱి సర్వమును రామమయమయ్యె నపుడు'

ఇట్లు తీవ్రగతిని యుద్ధరంగమున విహరించు రాముని గనిన బుద్ధారెడ్డికి రాముడు భగవంతుడను భావము కలుగుటచే -

'వేదపల్లవముల విహరించు సౌఖ్య
వేది కర్కశరణవీధి నున్నాడు'

అని చింతింపినాడు. అవి వేదపల్లవములు ఇది కర్కశరణవీధి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వర్ణనలవిషయమున బుద్ధారెడ్డి యిట్లు స్వతంత్రించి స్వీయ ప్రతిభ
వెలయించియు కొన్ని యెడల పూర్వకవుల ననుసరించెను.

కాళిదాసుని అనుసరించి నన్నెచోడుడు కుమారసంభవము
పార్వతి తపస్సునకేగునపుడు తన సౌందర్యాతిశయమును ఆయాతావు
నిల్లడముంచినటుల వర్ణించెను.

'అలకలపొల్పు తేఁటిగములందు
మదాలసయానలీల హం
సలకడ వక్త్రభాతి జల జలంబులపైఁ దను
కోమలంబుఁ దీఁ
గలఁదెస దృగ్విలాసము మృగంబులచే
నగజాతయిల్లడల్
గలయఁగఁబెట్టెనాఁ దనువికాసము
లేఁదెఁదపఃప్రసంగతన్'

/షష్ఠా. 91 పద్యం/

ఆరీతి వర్ణనమునే అరణ్యకాండమున సీతనుగూర్చి రాముడు
విలపించు సందర్భమున బుద్ధారెడ్డి గావించెను.

'అలసయానములటా గంచలకిచ్చి
లలితాంఘ్రిరుచి ప్రవాళంబులకిచ్చి
వరకుచోన్నతి చక్రవాకులకిచ్చి
కరములకెంపు పంకజములకిచ్చి
మెయిచాయఁ గ్రొక్కారు మెఱుగులకిచ్చి
నయనవైభవము మీనములకు నిచ్చి
చల్లనిముఖదీప్తి చంద్రునకిచ్చి
తెల్లనినగవు చంద్రికకు నిచ్చి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెలువంపుఁబలుకు రాచిలుకలకిచ్చి
యలకలనునుగాంతి యళులకునిచ్చి
సన్నపునడు మాకసంబునకిచ్చి
నిన్ను దైవము మ్రింగెనే నేడు సీత'

రంగనాథరామాయణమును పెక్కుతావుల ననుసరించిన వరద రాజు ఈరీతి వర్ణనను కిష్కింధాకాండమున గావించెను.

'ఈతావి కరువలినెనయించి యూర్పు
లీతేఁటిదాఁటునకిచ్చి ముంగురులు
యీవల్లికావళికిచ్చి కేల్దోయి
యీవనజంబులకిచ్చి నెమ్మొగము
యీకల్వచాలునకిచ్చి లోచనము
లీకలహంసలకిచ్చి లేనడవు
లీబేడిసలచాలుకిచ్చి దృగ్గాల
మీబాల సీత యెందరిగెనో నేడు'

/కిష్కింధ. 130 - 138/

జయదేవుని ప్రసన్నరాఘవము నందలి ప్రసిద్ధ శ్లోకమగు 'సౌమిత్రే ననుసేవ్యతామ్' అను శ్లోకమును బుద్ధారెడ్డి ఆంధ్రీకరించెను. దీనినిబట్టి బుద్ధారెడ్డి వాల్మీకి, అధ్యాత్మ, ఆనంద రామాయణములనే గాక రామకథాసంబంధి నాటకములనుగూడ పరిశీలించి కాంతులీను రత్నముల నేరిచెచ్చి తన కావ్యహారమున గూర్చినాడని తలంప వలయును.

'ఉదయాద్రిపైనున్న యుడురాజుఁజూచి
....
మిదియేమి యీరాత్రి యినుఁడేలపొడిచె
నామేనితాప మన్నడిగాఁగజొచ్చె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సౌమిత్రి ననుదరుచ్ఛాయలఁజేర్చు
మనినఁ జందుఁడుగాని యర్కుండుగాడు
జననాథ! హరిణలాంఛన మదె చూడు
మనిలక్ష్మణుఁడు పల్క హరిణాక్షిపోయె
ననిసీతఁ బేర్కొని యటమూర్ఛఁబోవ'

చంద్రోదయ చంద్రికాంతవర్ణనల బుద్ధారెడ్డి పలుతావుల పలు విధముల రమణీయముగ వర్ణించెను. చంద్రికావర్ణనమున తరువా కవులకు మార్గదర్శకుడాయెను. చకోరములు వెన్నెల సాస్వాదిం విధానమును కొఱవి గోపరాజు బుద్ధారెడ్డి ననుకరించె ననవ యున్నది.

'అప్పుడు వేడక నాచకోరములు
నొప్పుచిత్తములఁ బెంపొలయంగఁ గదిసి
పొరిబొరిఁ దమ చంచుపుటములుచాచి
నిరతంబుగాఁగ వెన్నెలఁ ఘక్కిలించి
లలితోడఁ దమప్రియులకు నిచ్చియిచ్చి
యెలమితో నపియంది యాగోలిగోలి
మలసియాడుచుఁ బలుమఱుసోలిసోలి
పొలుచువెన్నెలరసంబులఁ దేలితేలి
గమిగాసియడుగులుగన తారితారి
కొమరారి యింతులఁగూడియుండుటయు'

సీ॥ తొలితొలి లేఁతవెన్నెల నారమింగుచు
దనియ బిల్లలనోళ్ళుజొనిపిచొనిపి
ముదురువెన్నెలఁబట్టి చవియుంగనములుచు
మెచ్చుచుఁ బిల్లల కిచ్చియిచ్చి
పండువెన్నెల దౌడఁబలుమాఱునొక్కుచు
గుమిగూడి యందంద కమిచికమిచి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వెలినారసాఁగెడువెన్నెల కాఁడలఁ
దొక్కి ముక్కునఁదెగించి చొక్కిచొక్కి
చొక్కి తత్ప్రవాహములోన సోలిసోలి
యడ్డమీఁదుచు గడ్డపై నాఁగియాగి
యెనసిబలఁగముతోఁగూడి మునిఁగి మునిఁగి
కోరికలుమారిఁబుచ్చెఁ జకోరచయము

/సింహాసనద్వాత్రింశికే, అశ్వా. 4, 114 ప/

ఇందలి భావసంపద, అనుప్రాసవైఖరి రంగనాథరామాయణ రచనమును ప్రతిబింబించుచున్నది.

వర్ణనలవిషయమున నింతగా వాసికెక్కిన బుద్ధారెడ్డి రసపోషణ మునందును సిద్ధహస్తుఁడనిపించుకొనెను. రామాయణము కరుణరస కల్హారము. కరుణరస పోషణమున నీకవి కులగిరులు కరగిపోవుచంద మున తన కవితను సాగించెను. రాజ్యరమనువీడి అరణ్యవాసమున కేతెంచిన రాముఁడు జనకజ తోడుగా నుండుటతో దుఃఖములన్నెల్ల మఱచినాడు. పర్ణశాలలోనున్నను, మహారణ్యమధ్యమున నున్నను నతనికి బాధ కలుగలేదు సీతతోడి జీవన మతనికి చీకుచింతలేకుండ నయినది. అట్టిసీత పర్ణశాలలో కానరాలేదు. ఆస్థితిలో రాముని మనో వేదనను చిత్రించుటలో బుద్ధారెడ్డి ప్రదర్శించిన కౌశల మనితర సాధ్యము. పర్ణశాలను తమ్మునితో చేరవచ్చు టాదిగాగల ఆఘట్టమొక కమనీయ ఖండకావ్యపు పరువము నందినది.

డోలాందోళితమనస్కులై అన్నదమ్ములు పర్ణశాలను సమీపిం చిరి. పర్ణశాల మూగవోయినది. సీతయున్నజాడ కానరాలేదు. ఆస్థితిని బుద్ధారెడ్డి -

'దినకరుచిలేని దినలక్ష్మివోలి
రేరాజుకళలేని రేయినుబోలి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శారిక లేని పంజరము నుబోలి
యెనయుకోయిలలేని యెలమావిబోలి' యున్నది.

అప్పటికే రాముని ముఖము విన్ననై కడువాడబాటినది. ప
శాలను చూచుసరికి ధృతిదూలి వెలవెలబాటినది. అంతేకాదు 'పన్ని
శోకరసంబు ప్రవహించెననంగ గన్నుల బాష్పాంబుకణములు దొరుగ
విలపించినాడనుచు రాముని కన్నులనుండివలెనే బుద్ధారెడ్డి తన కవిత
నుండియు శోకరసంబు ప్రవహింపచేసినాడు.

పలు తావుల పలువిధముల సీతకై వెదకినాడు ఆసీత కానరా
లేదు. అప్పట్టున రాముస కొకసందేహము పొడమినది. అది ప్రియా
విరహాకుల మానస్థితి.

'కాదొక యిది దండకావనభూమి
యీదెసగాదొక యిది పర్ణశాల
కాదొకో రాముడంగానొకొ నేను
అన నాప్రాణంబు లకట యీబొంది
లోని నెట్లున్నవి? లోలాక్షిఁబాసి'

ఇది దండకావనముకాదేమో అనిపించినది తొలుత ఆ వెనుక
ఇది పర్ణశాల కాదొకో యనిపించినది. ఇంతవరకు సమంజసమే
కొంతకు కొంత. కాని 'నేను రాముఁడ గానొకొ' నేను రాముఁడను
గానా? అని ప్రశ్నించుకొనినాడు రాముడు భ్రాంతిపడినాడు. ఈ
అవస్థను అలంకారికులేమని పేరిడిదురో? అతఁకి రాముడను గానేమో
అను భావము కల్గుటకుకారణము సితారాముల ప్రణయ జీవనమునకు
ప్రతీక. నేను రాముడనైన నాబొందిలో ప్రాణము లెట్లున్నవి? లోలా
క్షినిబాసి రాముని ప్రాణము లుండవుగదా! అది అతని భావన. సీతను
బాసిన రాముని బొందిలో ప్రాణము లుండనట్టి ఐక్యత వారిది. ఈ
ఘట్టమున బుద్ధరాజు లేఖిని మనోచిత్రలేఖనము మనోహరముగ
గావించినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాముని భావపరంపరను బుద్ధారెడ్డి అంతతో నాపలేదు. సీతతో గూడియుండగా రాముడు సాకేతపురము, రమ్యహర్మ్యములు, అఖిల భోగములు, నిఖిలసౌఖ్యములు గలవనియే భావించెనట కాని నేడు - సత్యము సాక్షాత్కరించినది అతనికి. ఆభావము కవితలో రంగరించిన బుద్ధారెడ్డి నేర్పు ప్రశంశనీయము.

'జలజాక్షి! నినుఁగూడి సాకేతపురము
గలవాఁడననికాని కాననొండొకటి
కలకంఠి! నినుఁగూడి కనకహర్మ్యములు
గలవాఁడననికాని కాననొండొకటి
అలివేణి! నినుఁగూడి యఖిలభోగములు
గలవాడననికొని కాననొండొకటి
నెలతుక! నినుగూడి నిఖిలసౌఖ్యములు
గలవాఁడననికొని కాననొండొకటి
యిది మహారణ్యమై యిప్పుడు తోచె
నిది పర్ణశాలయై యిప్పుడు తోచె
నిది నాకుఁ దపముగా నిప్పుడు తోచె
నిది నాకు దుఃఖమై యిప్పుడు తోచె
నేలె? మహిపుత్రి! యేలె? మృగాక్షి !
యేలె? సరోజాక్షి! యేలె? లతాంగి!
యేలె? వధూమణి! యెన్నిచందములఁ
గ్రాలుచున్నాఁడఁ గటకటా యనవు'

సీతవియోగము తోగాని రామునకు తానున్నది ఆరణ్యమనిగాని, తానుచేయునది తపమనిగాని తోచలేదఁట. సీతతోడి జీవనము రామున కంతటి మహదానందమును కల్గించినదన్నమాట. ఇంతచక్కని భావ మును భావింపగలిగిన బుదారెడ్డి కవిసార్వభౌముడే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రసపోషణముననేగాక పాత్రచిత్రణమునను బుద్ధారెడ్డి స్వ
త్రించెను. తార మండోదరి, కైకశి పాత్రలను బుద్ధారెడ్డి తీర్చనవి
కవులు మెచ్చునట్టిది. తారపాత్ర కొంత వాల్మీకి లేఖినితో రూపు
కొన్నది. మండోదరి, కైకశిపాత్రల కట ప్రస్తావనయేగాని ప్రా
న్యములేదు. బుద్ధారెడ్డి స్వీయప్రతిభతో తీర్చిదిద్దిన పాత్రలా అ
కోడండ్రు. అంతియేకాదు. మండోదరి కోడలు సులోచనను నూత
సృష్టి గావించినాడు బుద్ధారెడ్డి. ఆయింటి కోడండ్రయెడల బుద్ధారెడ్డి
చూపెక్కువ. ఆపాత్ర చిత్రణలో బుద్ధారెడ్డి ప్రదర్శించినతీరు పరికిం
దగినది. ఈతని కవితలో ఆపాత్రలు జీవించినవి. చకచ్చకితములైన

తారను వాల్మీకియు కొంతకుకొంత తీర్చిదిద్దినాడు. కాని వాలి
సంహరించిన శ్రీరాముని ప్రశ్నించినతీరున వాల్మీకి తార కంఠమ
వేరు. బుద్ధారెడ్డి తార కంఠతీవ్రత వేరు. శ్రీరాముడు నిష్ఠువు
తార తొలుత వాలి కెటింగించి యుద్ధమున కేగవలదనినది. కాని వా
'అమహితాత్మకుం డతిధర్మపరుఁడు, రాముడు నన్ను నూరక యే
చంపు' అను నమ్మకముతో యుద్ధమునకేగినాడు. శ్రీరాముడు ధర్మ
పరుడయ్యు వాలిని సంహరించినాడు. అట్టి సమయమున తార వాలి
గాంచి పలువిధముల దుఃఖించినది. చివరకు శ్రీరాముని గాంచి

'జననాథ! యీ వాలిఁ జంపనేమిటికి
మెలసి నిన్నిటు చేయమీతండ్రితోడ
గలపె నే రఘురామ! గణుతింప వాలి
వెరవొప్ప నీరాజ్యవిభవంబుగొన్న
భరతుడే రఘురామ! పరికింపవాలి
చెనఁటియై నీదేవిఁజెలగొనిచన్న
దనుజుఁడే రఘురామ! తలపోయవాలి
వాలి నకారణవైరంబుఁబూని
యేలయ్య తెగటార్చి తిబ్బంగిఁగడఁగి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నీయట్టి సుకృతికి నీయట్టిపతికి
నీయట్టి కారుణ్యనిధి కిట్లుతగునె
జనకజతోఁగూడి చనియెనో యెఱుక
ఘనమైన విరహాగ్నిఁ గ్రాఁగెనో యెఱుక'

దెబ్బతిన్న స్త్రీమనస్సు ఇందు ప్రతిపదములో ప్రతిఅక్షరములో ప్రతిబింబించు చున్నది. తార విజ్ఞురాలు. ఉచితానుచితముల నెఱిగిన ఉన్నతురాలు. కావున ఆమె అంత సూటిగా వాడిగా వేడిగా శ్రీరాముని ప్రశ్నింపగలిగినది. తప్పులేనిచోట ధైర్యమధికము. వేదనాభరితము, శోకపరితప్తము అయిన తారమనస్సు ప్రళయకాలము నాటి మహార్ణవముభలె కలగుండు పడినది. అట్టిస్థితిలో ఆమె ఔచిత్యమునుమీరక-నీయెఱుక జనకజతోగూడి చనినదా! అని సందేహించి రామునిపై జాలి పడినది. ఈతార బుద్ధారెడ్డి తీర్చిదిద్దినతార

కైకసి తల్లిగా తనయునకు చేయదగినబోధ చేసినది. బ్రహ్మసంతతివాడవునీవు. 'బ్రహ్మసంతతియేడ? పరదారలేడ?' అని పలువిధముల హితవుచెప్పినది. కాని తల్లిమాట తనయుని చెవి కెక్కలేదు. ఈవిషయము అవాల్మీక వృత్తాంతములందు వివరింపబడియేయున్నది.

మండోదరి రామునకు తొలుత శ్రీరాముని మహాత్మ్యము ను వివరించి మణిభూషణాదులతో మహీతనయనిచ్చి సంధిచేసికొమ్మన్నది. రావణుడు వినలేదు. యుద్ధమధ్యమున కాపురుషుఁడైన రావణుని ఇది పాడిగాదని వీరుడవునీవు నీకు ఎదురెవ్వరని వీరరస మందించినది. పాతాళ హోమనిష్ఠలో నుండగ అంగదుడు తన కొప్పుపట్టియీడ్వ - కట్టుకొనిన స్త్రీని రక్షింపలేని నీవీరత్వమేల కాల్పనా? అని రోషము పుట్టించినది. చివరకు యుద్ధమున నీవు మరణింపుచో చిరంజీవినినగు నాకు దుఃఖముతీరదు కావున తపసులమై పోవుదమని శాంతమార్గము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
పట్టినది. మండోదరి యిట్లు రంగనాథరామాయణమున పెక్కుసార్లు కనిపించినది. వాల్మీకి రామాయణమున ఆమెపాత్రకు ఇంత ప్రాశస్త్యము లేదు. బుద్ధారెడ్డి లేఖినిలో ఆమె ధీరురాలు. విజ్ఞురాలు.

సులోచన పతిభక్తి రావణునికే ఆహో పుట్టించినది. ఇంద్రజిత్తు భార్యవిషయము వాల్మీకిరామాయణమున ప్రసక్తమేకాలేదు. ఇం ఆమె మరపురానిపాత్ర సులోచన వృత్తాంతముతో రంగనాథరామాయణమున కొంక క్రొత్త సొగసు కల్గినది.

తెనుఁగు రామాయణములలో అగ్రతాంబూలమందగలట్టిది రంగనాథరామాయణము. తమిళమున కంబరామాయణమును తమిళులు కళ్ళకద్దుకొనుచున్నారు. హిందీలోని రామచరితమానసమునకు ఉత్తర హిందూదేశస్థులు అత్యుత్తమ కావ్యగౌరవ మిచ్చుచున్నారు. వంగదేశీయులు కృత్తివాసుని రామాయణమును భక్తితో పూజించుచున్నారు. తెనుఁగువారు తమభాషలో ఉత్తమరామాయణముగా గుర్తింపవలసినది రంగనాథ రామాయణము. ఇది ఆంధ్రరామాయణము. ఆంధ్రుల భావనల కిది ఆటపట్టు. ఆంధ్రజాతి జీవనమును తనలో నింపుకొన్నది ఈ రామాయణము. ఊర్మిళాభక్తి, సులోచనపతిభక్తి, కాలనేమి వృత్తాంతము, కైకసి ప్రబోధము, మండోదరి మాటనేర్పు - ఇత్యాది విషయములను ఇటియేభాషలలోని రామాయణములు ఇంతగ ప్రదర్శింపలేదు. ఇంతటి కవిత గల్గియు దీనికి రావలసిన పేరురాలేదు. తోలుబొమ్మలవారి ప్రచారము మాత్రము అది పొందవలసినంతగా పండితాదరణము నొంది ప్రశంసల నందుకొనలేదు. కంబరామాయణమునకు తమిళులు చేసిన ప్రచారము అనన్యసామాన్యమయినది. అప్రచారములో అవగింజంతయిన ఈ రంగనాథరామాయణవిషయమున నడువలేదు.

ఆంధ్రజాతి సగర్వముగ మాది అని చెప్పుకోదగిన రామాయణము రంగనాథరామాయణము. ఆంధ్రులభాష భావన యందు జంటగా పయనించినవి. తెలుగుపలుకుబడుల తీరుతీయము లిందలి కడుంగడు రమ్యములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'కాచిరిక టికి కనుఱెప్పకరణి'
'కడిమాడసేయ గుడిచిరి'
'నెటిగియెటింగితారెట్టి వెంగలులు'
'కొటివిచేఁ దలఁగోకుకొనువారు గలరె?'
'తన్నుమాలినయెట్టి ధర్మంబుగలదె'
'కన్నుబోయెడునట్టి కాలుకగలడె'
'నిలువెల్ల ధర్మమై నెగడెడువాడ'
'ఆరిపోయినదీపమునకు జమురువోసినయట్లు'
'తెరబొమ్మయోయన డిరిగె'
శిరముమూర్కొని ముద్దుచెక్కిళ్ళుపుణికి'
'శుభతరమంగళసూత్రము ల్నిలువు'
'ఉట్టిగట్టుగ నూగుచున్నాడు'
'మీసముల నుయ్యాలనూగుచు'
'కూరలుగాయలు కూళ్ళుగాగుడిచి'
'కాయపండాకులు నమిలి'
'అందనిపంటికి నఱ్ఱులుచాప'
'కనురెప్పవెట్టెడుకఁటె వేగము జనుడు'
'తలకొని ఊలకు దయగల్గకున్నె'

మున్నగుపదబంధములెన్నియో బుద్ధారెడ్డికృతిలో కాంతినింపుచున్నవి.

రామాయణమునకు తొలిఆంధ్రీకరణ మిది. రచనాకాలవిషయమునవేగాక రచనాకీర్తి విషయముననుసిది ప్రథమ మనదగినది.

ప్రథితయశమునందినది. ఇంద్రజిత్తును సంహరించి లక్ష్మణుడు జయస్తంభమును నిలిపినాడని బుద్ధారెడ్డి వర్ణన. యుద్ధమున జయించి అచ్చోటు జయస్తంభమును నిలుపుట నాటి ఆచారము. ఆ రాచవర్యాదను బుద్ధారెడ్డి లక్ష్మణునిచేగూడ పాటింపచేసెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Forwarded free of cost and with the
Complements of,
THE DEPARTMENT OF EDUCATION
GOVERNMENT OF INDIA
NEW DELHI

రంగనాథరామాయణము - ఉత్తరకాండము

ఆంధ్రవాఙ్మయమున ఉత్తరరామాయణము నొక్కదానిని ప్రత్యేకకావ్యముగ తీర్చిదిద్దుటకు కవిబ్రహ్మ యొరవడి నేర్పరచెను. కేవలమట్లు ప్రత్యేకకావ్యముగా రచించు తలంపేగాక తండ్రి పూర్వ రామాయణకథకు ఉత్తరకాండకథ కలిపిపాడుటకై తండ్రికోరిక మేరకు సోదరులిరువురు జంటకవితకు తెలుగునాట నాందిపలికి ద్విపద రామాయణోత్తరకాండ రచనమునకు కడంగిరి. అందుతో ద్విపదరామాయణమునకు సమగ్ర సుందరరూపము కలిగినది.

తండ్రి కోరికమేరకు అరణ్యవాసమునకేగి సుపుత్రుడనిపించు కొనిన రాముని గాథలో కొఱవడిన భాగమును తండ్రికోరిక మేరకు కాచవిభుడు విఠలనాథుడు చక్కని రచనతో పూర్తిచేసిరి. ఆవిషయము వారిట్లు గ్రంథస్థమొనర్చిరి.

'రామావతారంబు రమణీయ మగుట
రామపావన చరిత్రము దివ్యభాగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లోకానురంజన శ్లోకబంధముల
జేకొని వాల్మీకిచెప్పెఁ జూడ
మాతండ్రి బుద్ధక్ష్మానాథు పేర
నాతతఘను పేర ననఘుని పేర'

...ని ప్రారంభించి చెప్పఁదొడంగిన వీరి కథాగమనమున వాల్మీకిచెప్పిన ...డకంటె పుక్కిటి గాథల నీడయే యధికము. అంధ్రరామాయణము లో... వాల్మీక వృత్తాంతముల నమితముగా గ్రంథములోని కెక్కించిన ...దికవులు గోనవంశజులే. అనంద, అధ్యాత్మాది రామాయణములలోని రమణీయగాథ లెన్నియో రంగనాథరామాయణ ఉత్తరకాండమున చోటుచేసుకొన్నవి. మరికొన్ని మూలము లేవియో తెలియకున్నను ముచ్చటయిన కల్పనలు మురువుసూపినవి. అందుకొన్ని రసపోషకములు మఱికొన్ని యద్భుతావహములు.

రావణుడు దశకంఠుడని వ్యవహరింపబడుటయేగాని వాల్మీకి రామాయణమున నెచ్చటను దశకంఠుడెట్లాయెనో వివరింపబడలేదు ఇందు దశకంఠుడగుటకు కారణము వివరింపబడినది.

విశ్రవసుని ఆశ్రమమున కైకసి యొకనాడు పక్షిదంపతుల గాంచి ముచ్చటపడినది. ఆపక్షి దంపతులనే గాక వారికథయు. ముచ్చటగొలుపునట్లు వర్ణించిరి యీజంటకవులు.

'.... ఆ మునీశ్వరులు నాశ్రమంబు
చేరువనొక జమ్మిచెట్టు మీఁదటను
బూరిపుంజములచేఁ బొలుచుమందిరము
లారంగ రచియించి యందుఁ బెంపొందఁ
దారును పుత్రమిత్ర సమేతంబుగను
నున్నచో నొకపక్షియువిద యండములు
పన్నుగా బొదుగుచు బాయకున్నంత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నానాతినాథుండు నతిముదంబలర
మానుగా నమృతోపమానంబులైన
ఫలరసంబులఁ దెచ్చిపరిపాటి నిడుచు....'

ఇట్లు పొద్దులుపుచ్చుచుండగ నొకనాడు ఆపక్షి యొక్క తావ పుష్పమున నుండగా ఆపువ్వు ముకుళించుకొనిపోయినది. ఆకారణముగా ఆపక్షి ఆరాత్రికి గూటికి చేరలేకపోయినది. దానితో అడపిట్టకు ఆగ్రహము కల్గినది. అన్యకాంతను చేరితివని అలిగినది. మగపక్షి 'ధారుణి సాక్షి, వేదంబులసాక్షి. తారకంబులుసాక్షి, తరుఫలు సాక్షిగా, మ వల నాదుకలలోన నంటనో ముగ్ధ!డుము నీవాడఁబడవేసి వారక న విశ్రవసువు దాఁజేయు ఘోరపాతకము చేసికొని చనువాడ' ననిన ఆమాటకు ఆడుపక్షి అక్కజంపడి -

'ఈసదాచారున కీజితేంద్రియున
కీదెస వర్తించెనే దోష' మని యడిగినది.

విశ్రవసువు ఋతుకాలమున భామినీమణియగు కైకసి సంతా వాంఛను తీర్చకుండుట మహాపాతకమనియు, నిప్పటికి భామినికి ప ఋతువులు దప్పెననియు చెప్పెను.

ఈ విషయమును విశ్రవసుడు విని కైకసిపూనిక యెరిగి -
'తనయాత్మ ఋతువుల దశకంబు నిలిపి
గొనకొని యాయింతిఁ గూడెఁ గూడుటయు
నంతనానెలఁతయు ననుంగమందెఁ
గొంత కాలమునకు గురుగర్భమైన
....
ఇరువదిచేతులు నీరైదుతలలు
నురుతరోష్ఠంబులు నుగ్రతేజంబు
గలపుత్రువొక్కనిఁ గాంచె ....'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రావణుడు దశముఖుడగుటకు కారణమిది. జైనరామాయణము లలో రావణుని మెడలోని నవరత్నమాలికనేయ ఆయామ ణు లో రావణ ము ఖము ప్రతిబింబించుటచే దశముఖుడని నామమేర్పడినట్లు గలదు.

తరువాత రావణసోదరులు కఠోరతపముల నొనర్చి వరములను బడసిరి. ఆవరముల విషయమున కొంచ తల కవులు మార్పు గావించిరి.

రావణుడు పక్షీంద్ర గంధర్వ పన్నగ దితిజయక్షరాక్షసదానవా దులచేత చావులేకుండ వరమడుగుట వాల్మీకిరామాయణమున గలదు. ఇందు ఆవరముతోబాటు రావణుడు

'అడిగెదఁ దెగినచో నామస్తకములు,
గడిమి నప్పుడు మొల్వఁగానిమ్ము యొకటి
వీఁకతోఁ ద్రిభువనవిజయంబు నాకు
గైకొని భోగింపఁగానిమ్ము యొకటి
యనవుడు నాబ్రహ్మయగుగాక యనుచు
గొనకొన్న కృపతోడ గోరి యిట్లనియె
ననఘాత్మ యీకుండలామృత ప్పు
డనయంబు దీపించు నమృత మీనాభి
గనుఁగొన నొరులకుఁ గానరాకుండ
నొనరించకుండుమా యొగి నేమఱకుమ
అమృతంబునుండిన యంతకాలంబు
నమృతత్త్వమూలమై యీనన బ్జములు
మొలపించు నదివోవ మొలవకయుడుగు
ననఘ! బలోదగ్రయమృత మేమఱకు
మనిపల్కి వరమిచ్చె నంతటిలోన
దనుజాధిపతికి నత్తల లోలిమొలచె'

రావణునకు నాభీస్థానమున నమృత మున్నదను విషయము జనసామాన్యమున విశేషవ్యాప్తిలో నున్నది. ఆగాథ యిచట గ్రంథస్థ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మైనది. అమృతభాండమున్న విషయము విభీషణుడు రామున కెఱిగిం
చినట్లును ప్రబల ప్రచారమున నున్నది. అగుచో విభీషణున కివిష
మెట్లు తెలిసినది? అప్రశ్నకు సమాధానమును జంటకవులు వివరిం
యున్నారు.

సోదరులకు వరముల నొసగుచువచ్చు విధాత విభీషణుని
వచ్చి తొలుత నీకేవరములు కావలెనని ప్రశ్నింపలేదు. తాను రా
ణున కిచ్చిన వరములను వివరించినాడు. అమృతభాండ విషయ
రహస్యముగచెప్పి, అనలాస్త్రముతో నది గ్రుంకుననియు తెల్పె
బ్రహ్మవ్యాపారమిట బహువిచిత్రముగ నున్నది.

'అంత నాపద్మజుఁ డావిభీషణుని
సంతోషమునఁగాంచి సదయుడై పఙ్క్తి
వదనున కిచ్చినవరము లన్నియును
ముదమొందగాఁ జెప్పి మొగి నిట్టులనియె
ననఘాత్మ యాదశానను నాభినమృత
మనలాస్త్రమునఁ గ్రుంకునని యెఱిఁగించి
మఱి నూటతొమ్మిదిమాఱులదాఁక
నరయ సుధాస్పర్శనంబున జేసి
మొలచు నత్తలలు నిమ్ములనటమీద
దలకొని యతఁ డొంటితలతోననుండు
ననుచు రహస్యంబులైన వాక్యములు
వినిపించి ....'

ఇట్లు రహస్యంబులైన వాక్యములు విభీషణునితో పలికినబ్రహ్మ
జంటకవుల సృష్టియే

కుంభకర్ణుడు వరమడుగనపుడు బ్రహ్మ ఆనతితో సరస్వతి
అతనిముఖమున నిలిచి వర మడిగించినది. వాల్మీకిరామాయణమున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాలవేలయేండ్లు నిద్రింపవలయునని వర మడిగెను. కాని యిందు జనులలో వ్యవహారముగా నున్నటుల ఆఱునెలల నిదుర నొకరోజు మెలకువను కోరెను.

మండోదరి జన్మవృత్తాంత మొకటి యిందు కడు విచిత్రముగ నున్నది. ఇది జనసామాన్యమునను నంతగా ప్రచారమున నున్నట్లు గానరాదు. వాల్మీకి రామాయణమునను లేదు. మయునకు గరళ కంధరుం డిచ్చిన కన్య మండోదరి. రావణుం డడుగగా మయుడు మండోదరి జన్మక్రమము వివరించును. చిత్రమయిన కథ.

నలుగుపిండితో బొమ్మలుచేసి ప్రాణముపోయుట పార్వతికి అల వాటను విషయము గణపతికథలలో వినుచుందుము. అపార్వతి నేడొక చక్కని కన్నెను చేసినది. త్రిభువన మోహిని చేతిలో రూపందిన ఆ కన్నె రూపమునకు శివుడే దాసుడయినాడు శివునిశీల మించటు చిన్న బోయినది. 'కుమారసంభవము'లో శివుడు ఉమాదేవిని 'అనన్యభాజమ్ పతిమాప్నుహీతి' యని' ఆశీర్వదించినాడు. అట్టి అనన్యభాజుడగు శివుడిటు నిశ్శంకుం బల్చనగుట ఉదాత్తతను పోగొట్టినది 'మండోదరి' శబ్దమునకు కప్పకడుపువంటి కడుపుగలదని యర్థము. ఆమె మండూక రూపిణిగా నుండుటజేసి ఆనామ మొకటి యిటు సార్థకమయినది. ఈ కల్పనము కథకుగాని పాత్రలకుగాని యెట్టి విశేషమును కొనివచ్చుట లేదు.

వాలిశౌర్యమును వర్ణించు ఘట్ట మొకటి యవాల్మీకము. దండ యాత్రకు వెడలిన రావణుడు వాలినిగూడ నెదుర్కొన దలచినాడు. వాలి సంధ్యావందన నిష్ఠలో నుండగ రావణుడు చేరవచ్చినాడు. వాలి యదిగమనించి తనజంకనిఱికించి మూడు సముద్రములకు ద్రిప్పి సంధ్యవార్చుకొనినాడు. కక్షాంతరాళమున రావణుడు కిటకటలాడి నాడు. వాలి రావణుని నంతతో వదలలేదు కందుకాంకునిగా జేసి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంగదుని తాట్లకు గట్టినాడట. ఈ కల్పనము హాస్యరసస్ఫూర్తి గలిగి చుచున్నది. మహాబలవంతుడని కీర్తిగాంచిన రావణుని అంగదుతాట్లక వేళ్లాడదీసినాడనిన వాలి వ ఎంతటి బలశాలియో వ్యక్తమగుచున్నది.

రావణునకు బ్రహ్మ మంత్రోపదేశము చేయుటొకటి అవాల్మీ వృత్తాంతము. రావణుడు చంద్రునిమీదికి దండెత్తగ బ్రహ్మ శశిచల్ల వాడు అతనితో కయ్యము వలదు నీకు శాత్రవకోటిచే చావులేకుం నొక మంత్రమిచ్చెదనని యొకమంత్రము నిచ్చెను. బ్రహ్మ యిట్ల మధ్యలో కలిగించుకొనినట్లు గాని, మంత్ర ముపదేశించినట్లు గా వాల్మీకి రామాయణమున గానరాదు. మృత్యుంజయ స్తోత్రమునక గల ప్రచారమునుబట్టి రచనసోదరు లీకల్పనము జేసియుందురు.

వాలిసుగ్రీవుల జన్మవృత్తాంతములు రెండు విధములుగ నిం వివరింపబడినవి అహల్యకు ఇంద్రునివలన వాలి, సూర్యునివల సుగ్రీవుడు జన్మించినట్లొక కథనము.

హనుమంతుని జన్మవృత్తాంత మొకటి యిందు చిత్రము నున్నది హనుమంతుడు రుద్రాంశసంభూతుడని వర్ణింపబడెను. శి పార్వతులు మర్కటరూపులై దాంపత్యము నెఱప జన్మించినవా హనుమంతుడు.

వాలి సుగ్రీవులు హనుమంతుని మేనమామలుగ వర్ణింపబడిరి.

హనుమంతుని తల్లి అంజన యనియు గలదు. ఆమెతనయునితో
'ఓపవనాత్మజయొరనీమేన. దీపించుచున్న యాదివ్య భూషణము
లరుదారగాంచినయతడు నీకొడయ
డరయ నీవసుమతి ననఘాత్మయంచు
తనతల్లి వలికిన తథ్యంబయనుచు
మనమున హర్షించి మహనీయశీలు'
ఈరీతి కల్పనము అధ్యాత్మరామాయణమున గలదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రావణునకు రాముడు విష్ణువని తెలిసియే సీతాపహరణము గావించినట్లును, సుదీర్ఘమగు పరమాత్మ స్వరూపనిరూపణమును నిందు వర్ణింపబడినది.

రామునకు సుదీర్ఘమయిన మేలుకొలుపును పాడించిరి రాచ సోదరులు.

ఈకల్పనములలోకెల్ల కడుచిత్రమయిన కల్పనము ఒకరక్కసి రామునకు మఱియిరువురు భార్యలు గలరని సీతకు చెప్పి నమ్మించుట. కుంభజుడు కామరూపులగు ఇద్దఱు స్త్రీలను రామున కిచ్చెననియు వారలు బాణాకృతిదాల్చి రాముని యేకాంతగృహములో నుండిరనియు చెప్పును. ఆవిషయము వినిన సీత అక్కజపడి రాముని చేరవచ్చి యిదేమి నిజమా? యని అడుగును. రాముడు వానివిషయమై అవి బాణములనియు వానివిషయ మిదియని ఇట్లు తెల్పును.

'సంతుష్టహృదయుండై సన్మునీశ్వరుడు
సంతతు నొకవిల్లు నమ్ములు రెండు
వలనొప్పఁగాఁదెచ్చి వరుసతో నాకు
నలవడ నొసఁగుచో నాతఁ డిట్లనియె
నీబాణరాజంబు లెలమితో మీకుఁ
బాత్రిబంత్యముగ నెల్ల పను లొడఁగూర్చి
నీకును నా ధరణీతనూభవకుఁ
జేకొని పుత్త్రులై చెలగి జన్మించి
భువనంబు లౌనన్ బొగడఁత కెక్కి
యవనికి రాజులై యతిశయిల్లఁగను
గలరంచు నిచ్చినఁ గైకొని యేను
తలపోసి వానివిధంబెల్లఁదెలియు
కొఱకునై యవి దాచికొన్నాఁడగాని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తరళాక్షి! యొండువిధంబు లేదనుడు
నవి యెవ్వియనిన రామావనీశ్వరుడు
కవదొనలోన నొక్కటి వెల్గుచున్న
పసిడిపింజెలచేతం బ్రభగలయట్టి
విశిఖంబు లవియని వేడ్కం జూపుటయు
నో నరనాథ! యీయురుసాయకములు
మాసినులై యుండుమార్గ మెట్టిదియొ
కాంచింపవలయు వేడ్కయ్యెడుం జూడ
నావిధంబంతయు ననిన రాఘవుడు
తనమది నూహింపం దచ్ఛరద్వయము
వనితాకృతుల్దాల్చి వచ్చి కేల్మోగిచి
తమయున్నదొనకు నత్తటినేగి తొంటి
క్రమమున నున్న యగ్గలకయుం జూచి
యాలోనవెఱంగంది యమ్మహాదేవి
పోలంగ మునువిన్నపొందుగా నెఱింగి
మనమునందలపోసి మఱియొక్కనాడు
మొనయు రోషమున రామునిగానకుండ
నాయంపదొనంజేరి యందున్నకపట
సాయకంబులంజూచి చయ్యనదిగిచి
ధళధళయను మించుతళుకులనొప్పు
నలుగులనూడ్చి కోలల నందెదాచి
వడింగొంచుంబోయి యెవ్వరులేనిచోట
బొడిపొడిసేసి యాపొడి నీళ్ళంగలిపి
త్రావెం ద్రావుటయు నాతాపసాధీశుం
డావసుధేశుతో నాడిన యట్లు
చపలాక్షియగు సీత జఠరంబులోన
నపుడు బాణములు పిండాకృతిదాల్చె'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇందు కుశలవుల జన్మము బాణములనుండి. సీతకు అబాణ ములయెడఁగల క్రోధము వానిని చూర్ణముచేసి తాఁవువరకు తీరినది కాదు. రామునికి పరస్త్రీవ్యామోహము గల్గునేమోయని సామాన్యస్త్రీ వలె ఆమెయు తత్తరపడినది. రాముని ఏకపత్నీవ్రతమునెడ ఆమెకు అత్యంత విశ్వాసముండవలెను. కాని ఇందట్లుకాక ఆమె ఆసాయకము లను రూపుమాపువరకు నిదురించినది కాదు. స్త్రీరూపములగు అబాణ ములు గర్భమున బాలురగుటయు వింతయే. కుశలవులిట బాణములకు ప్రతిరూపములు. బాణములే పిండాకృతి దాల్చెనని కవి వచనము. సీతపాత్ర కిట ఉదాత్తత చెడినది.

ప్రధానకథలో నివియే పెద్దమార్పులు. ఇవిగాక సర్వార్థసిద్ధి యను భిక్షుకుని గాథ. నహుషచరిత్ర రాముడు లక్ష్మణునకు బుధునికథ చెప్పుట మున్నగునవి కొన్ని యుపాఖ్యానములు క్రొత్తగ చేర్చబడి నవి. బుధునికథలో తారపేరు వాచక.

భూదేవిగొనిపోయిన సీతను దెత్తునని క్రోధావేశుడైన రాముని బ్రహ్మ దిక్పాలురతో నేతెంచి శాంతింపజేయును.

ఈ ఉత్తరరామాయణమిట్లు మూలమునకు పెక్కువిధముల మార్పులనందినది ఉత్తరకాండమున ప్రధానఘట్టము సీతాపరిత్యాగము. ఆఘట్టమునందలి రచనారీతిని గాంచిన కవినేర్పు తెలియును.

సీత కోరికతీర్చు నెపమున లక్ష్మణుడు గంగాతీరమునకు సీతను తీసికొనివచ్చినాడు. రాముని క్రూరనిశ్చయమును సీతకు విన్నవింప నేరక కన్నీరువెడల శోకింపదొడగినాడు అట్లు విలపించుచున్న లక్ష్మ ణుని గాంచి సీత -

'లక్ష్మణుఁజూచి యుల్లంబుగలఁగి
యిదియేలశోకించె దేమాటనింటి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పదిలు(డై యున్నా(డె పార్థివేశ్వరుడు
నామది గల(గెడు నరనాథపుత్రి !
యేమది చెప్పవే హృదయేశుమాట'

అనినది. విలపించు లక్ష్మణుని గాంచి 'సౌమిత్రీ! భయమయ్యెడు
అన్నది కంకంటి సీత. ఇందు - పదిలు డై యున్నాడే? అనియు, నా
గలగెడు, యేమిసిచెప్పవే హృదయేశు మాట' అనినది. భయంబుక
మదికలంగుట వివరింపలేని విపరీతశోకానుగుప్త హృదయ స్థితికదా!

విషయము లక్ష్మణుడెట్లొ వివరించినాడు. సీతకు రాము
మితిలేని యాగ్రహము జనించినది. ఈపట్టున - 'నాతో చెప్పి పం
రాదాయని నిలదీసి యడిగినది ఠక్కనగారి సీతమ్మ. ఆపలుకులే జిలిబి
పలుకులుగా మార్చి పలికినది కంకటివారి జానకి. కాచవిరలకవుల
అంతటితో నాగలేదు. చెప్పిపంపరాదా అనుకోషమీామెకను వచ్చిన
రాకమానని పరిస్థితి. వెంటనే ఆమెకు వివేకము కలిగినది. రాము
మాటలు తనతో చెప్పజాలడు. అత్యంత ప్రియతమమయిన నా
రాముడీపలుకులు పలుకలేడు. అదికాని కారణము వేఱుకాదు. నే
శోకింప నేమని వ్రాక్కుచ్చు. నేను దుఃఖించు సంగతి రాము
చెప్పలేదు. అని సమాధానపడినది. సమాధానపడుటగాదు. స
ఉడియే. రాముని సంగతి ఆరామకు తెలియదా? కావుననే ఆమె -

'భానువంశాధీశు బాయంగలేక
మానసంబున నేను మఱగెదగాక
మోమాటయును సిగ్గు మొగిచిక్కపఱప
నీమాట లెబ్బంగి నెఱిగించు నాకు
నేమని వాకుృచ్చు నేను శోకింప
దీమసంబుగ నెట్లుదగి నన్ను విడువ'

అ కొనినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అగ్నిపరీక్షయందు శుద్ధియై త్రైలోక్యమునుతింపగ పవిత్రి యయిన నన్ను దోషినని రాము డెట్లుచెప్పగలడు? 'మోమాటయు సిగ్గు మొగిచిక్క పలుపవా' అనుకొన్న ఆమెభావము అత్యంతమనోహరము.

సీత నడవిలో డించివచ్చినవెనుక రామలక్ష్మణుల భావములను గూడ నీసోదరులు గంభీరోదాత్తశైలిలో వర్ణించిరి.

కల్యాణచరిత కల్మషేతర యగు సీతాదేవి నడవిలోడించివచ్చిన లక్ష్మణుడాసంగతి రామునకు విన్నవింపవలసియున్నది. నిజమునకు రామాయణమున దుఃఖించినది సీతారాములేయైనను భరింపరాని దుఃఖ మును భరించి ఆయాదుఃఖములకు మూలమగు వార్తల నందించిన మనోధీరుడు లక్ష్మణుడు. రాముని కఠోరనిశ్చయమును సీత కెఱింగిం చినది లక్ష్మణుడు. ఎట్టెట్టో ఆవార్త నందించుటయయినది. ఆయమ మూర్ఛ పోయినది. ఆమె దుఃఖమును చూడజాలక తిరిగివచ్చినాడు. మఱి ఇక సీతనుడించి వచ్చితినని రామున కెఱింగింపవలయును. అడవిలో వదలిరమ్మనినది రాముడే అయినను వదలివచ్చితినని ఎట్లు విన్నవిం చుటో ఆభాతృసేవాపరాయణునకు బోధపడినదిగాదు. దైన్యరసంబు నకు సదసంబైన శ్రీరామచంద్రుని వదనం బెట్లు చూచుటోయని కళ వళపడినాడు లక్ష్మణుడు.

వాకిళ్ళుగడచి లక్ష్మణుడు వచ్చుచున్నాడు. అతనిలో రాచఠీవి లేదు. అవాఙ్ముఖుడై యున్నాడు. ప్రాణతుల్యయగు సీతను ప్రజలకై పరిత్యజించినాడు రాముడు. అట్టి 'మాననిధి విన్నయై యున్న వదన మేమనిగనుగొందు నేమందునోయి' అని వాపోయినాడు రాచసోదరుల లక్ష్మణుడు. కంకంటిపాపరాజు లక్ష్మణుడు 'దైన్యరసంబునకు సదనం బగు శ్రీరామదేవుని వదనంబుజూచి యేచందంబునతాళుదు' ననుకొని నాడు. పాపరాజు రచనలో రామునిదీనదశయే పాఠకున కందినది. ద్విపద రామాయణములోని రాముడు 'మాననిధి'. అంతటి 'మాననిధి'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కావుననే సీతను పరిత్యజించినాడు. రామపాత్రకి 'మాననిధి' విశేషణ
సందర్భసుందరము.

సీతలేని అంతఃపురమును వర్ణించునెడ పాపరాజు బహుళ
లగు ఉపమానముల నేర్చికూర్చినాడు. అకూర్పులో నేర్పులేకపోలే
కాని సుదీర్ఘమగు నావర్ణన అందించుభావము చిన్న ద్విపదవాక్య
అందిచ్చినది పాపరాజు. 'రాయంచలేని కొలంకువలె, రత్నంబు
పెట్టియవలె, పద్మినిలేని కొలనువలె, జంద్రకళలేని గగనంబు
సరస్వతిలేని ముఖంబువలె, వార్తలేని కవిత్వంబువలె, గాంభీ
యద్దంబువలె, శాంతిలేని తపంబువలె, శాఖలేని చెట్టువలె. రేఖ
బొండివలె' సకలవైభవంబులు గల్గియు జనకనందనలేకుందున జెన్న
దఱిగి విన్ననైయున్నది. అని వర్ణింప జంటకవులు 'జానకిలే
నాసకలసంపదలు లేని కైవడి సొంపులేని యట్లున్న మందిరంబు' అని
'జానకిలేమి - సకల సంపదలు లేవు' - అల్పాక్షరముల ననల్ప
రచన.

అట్లే రాముని మనోవేదన వర్ణించుపట్లను వీరు సునిశితప్రజ్ఞ
ప్రదర్శించియున్నారు.

'.... శోకమగ్నుండై యశ్రు
లందంద దొరగంగ నధిక దైన్యమున
సీతగుణంబులు సీత గౌరవము
సీత పుట్టినయట్టి శిష్టగౌరవము
సీతయున్ దనతోడఁ జెప్పినతెలుఁగు
సీతకుఁబాటిలు చెనఁటియీసడియు
సీత నుపేక్షించి చేసినతెంపు
చేతోగతంబులై చేడ్పాటు బెనుప
వలతబొందుచు ..న్న యారాము'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీరామునకు సీతగుణంబులు, సీతగౌరవము, సీతపుట్టినయట్టి శిష్టగౌరవము, సీత తన్నువేడినకోరిక నొకదానివెనుక నొకటి గుర్తు వచ్చినవి. ఏకాంతంబున దొల్లి యింతిపల్కిన కూర్మి పల్కులకంటె సీతగుణములు తలపోయుటయే రాముని గాంభీర్యమును రాణపెట్టగలదు. గుణములవెనుక రామునికి తలంపునకు వచ్చినది సీతాగౌరవము. అనసూయాది మహాపతివ్రతలచే సంగరాగములందిన గౌరవము మఱి యేసాధ్వికబ్బినది? అంతటి గౌరవమును బొందినసీత నీనాడు తనచేతులమీదుగా అగౌరవపరచినాడు. సీత పుట్టినయట్టి శిష్టగౌరవ మావెనుకనే సాక్షాత్కరించినది రామునకు "యోనిజయగు సీతకా నేడీయవమానము! పుట్టువుదొట్టి అదృష్టము పెట్టిపుట్టిన సీతకా నేడీకష్టము అని కరగిపోయినాడు. ఇంతతోనాగిన రాచసోదరులరచనా రామణీయకత బయలుపడునదికాదు. ఏరామాయణమునను రాముడు భావింపనివిధముగ నిచ్చట రాముడు 'సీతకు బాటిలు చెనటియీనసడికి' పనవిపనవి దుఃఖించినాడు. లోకమున భర్తృవియోగిని పైనున్న సానుభూతి భర్తృపరిత్యక్తకు లేదు. తప్పెవరిదయినను తలవంపులు స్త్రీకే. ఆభావము పొడమినది రామునకు. భర్తచే విడువబడిన స్త్రీనెల్లు ఈసడింతురో, సీత ఎంతగా విలపించునోయని తపించినాడు. రాముని యీభావన వినిన సీత యెంతగా నానందించెడిదో !

సీతను విడిచివచ్చితినను వార్తను లక్ష్మణుడు -

'ఒనరు గద్గదిక చిక్కు కంఠాంతరసీమలో నణగ
దేవ! భాగీరథీదేవి దాటించి
దేవరయాజ్ఞ దక్షిణదేశమున
గల్మషేతరసీతఁ గల్యాణచరిత
వాల్మీకియాశ్రమసమీపమున
మీవాక్యమెఱిగించి మిథ్యాపవాద

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మేవిధంబునఁబాయ దీవెంటదక్క
నటుగాన నీవింక నడలకుమనుచు
నటుడించి వచ్చితి'

నని అన్నతో విన్నవించునెడగూడ 'కల్మషేతర సీత కల్యాణచరిత' అని చెప్పక యుండలేకపోయినాడు. లక్ష్మణుడు డించివచ్చినసీత 'కల్మషేతర కల్యాణచరిత' రెండు విశేషణములు రెండురత్నములు. సీత కల్మషేతర కల్యాణచరిత - జంటకవుల రచనలో - వాల్మీకి సీతనుగూర్చి 'మేదినీసుతపెద్ద మేరువుపెద్ద' యని గుణములో నామె పెద్దయని వక్కాణించెను.

ఈద్విపదరచనమున తెలుగు నుడికార మధికముగ నున్నది. సృష్టివాపోయె, తెప్పలదేలుచుండ, ఆకలియు నీరువట్ట, నేలయల్లాడ, బీరెండ నోరెండ, నోటికడివుచ్చి, తెప్పవెట్టునంత, చేతికినందక, గుండ్లు బెండ్లాడుట, తుప్పనదూలి మున్నగు పలుకుబడులు -

పెద్దలునడచినపెనుత్రోవ నడువు
నీరువట్టైనచో నేయిద్రావెదవె
అలచేనిపంటలు కొయ్యలుదెప్పెడిని
యమునకు యముడ నైయున్న

మున్నగు వాక్యములు సందర్భానుసారముగ నీరచనమునగలవు. మొత్తముపై రంగనాథరామాయణమున పూర్వకాండలతో కవితావిషయమున సాటిరాగలట్లే కాచవిఠలకవులు ఉత్తరకాండను తీర్చిదిద్దిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కట్టా వరదరాజు - రామాయణము

ద్విపదరామాయణములలో శ్రీరామాయణమను పేరుతో నున్న రామాయణము కట్టా వరదరాజకృతము. కర్తృత్వవివాదముగాని, కృతికర్తృకాలనిర్ణయసమస్య గాని లేని కావ్యమిది. రాజవంశీయుల చరిత్రయగు సీతారామాయణము తొలుత రెడ్డిరాజుల చేతిలో గేయానుకూలమయిన ద్విపదచ్ఛందములో ననువదింపబడుట రాజకవుల కొక కీర్తిపతాకమనక తప్పదు. రామాయణము సూర్యవంశరాజులచరిత్రము. ఈకట్టా వరదరాజును సూర్యవంశీయుడు రవికులరాముని రమణీయ గాథ యీరాజకవి చేపట్టుటతో రాణకెక్కినది.

రంగనాథరామాయణము ద్విపదమయ్యు యథావాల్మీకముగాదు. నాటికే దేశములో నతివ్యాప్తి గాంచినట్టి యవాల్మీకగాథలెన్నియో రంగనాథరామాయణమున చోటుచేసికొనినవి. అట్టిచోటి వరదరాజు గానయోగ్యమగు ద్విపదచ్ఛందములో యథావాల్మీకముగా తనకావ్యమును తీర్చిదిద్దెను కాలక్రమమునుబట్టి ద్విపద రామాయణములలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిది యద్వితీయమని చెప్పనొప్పును. ద్విపదవాఙ్మయశాఖయం దక్షి గ్రంథపరిణామమునకు నీతని రామాయణము మచ్చుతునక. అట్లు ద్విపదవాఙ్మయమునకు నిటు రామాయణవాఙ్మయమునకును ప్రత్యేక విశిష్టతను చేకూర్చిన గ్రంథరాజము వరదరాజురామాయణము.

కవిరాజులతో దీటురాగల రాజకవులలో కట్టా వరదరాజొకడు.

వంశవృక్షమును బట్టియు, కవిస్తుతించిన పూర్వకవులను బట్టియు వరదరాజు కాలము 1636 ప్రాంతమని చెప్పవచ్చును.

ఈకవికి స్వప్నమున తిరువేంగళనాథుడు ప్రత్యక్షమై తనపేర రామాయణము రచింపుమని వేడెను. ఆవేడుటలో నాప్రభు వాక్య మును యథావాల్మీకముగ ద్విపదగ వ్రాయుమని నిర్దేశించెను.

'ద్విపద గావింపుము తేటతెల్లముగ
నిపుణత శ్రీరామునికథాక్రమంబు
వాలాయ మిది యథావాల్మీకముగను
చాల సోకోర్చి రసస్థితుల్ మెఱయ
నీవుగాకితరులు నేరరు పూని
యేవంవిధంబుగా గృతిసిర్వహింప
నీకవితబులై నిర్దోషమగుచు
మాకు సంకీతము రామాయణంబైన
బంగరుపుష్పాల పరిమళమైపొ
సరిగి జాజులున్ప్రసాదమ్మ నట్లు
కరమొప్పు నీవట్లు కావింపుమనుచు
....'

తిరువేంగళనాథు డట్లువేడెను. వరదరాజు గ్రంథరచనోద్దేశ మున తనభావములను వివరించెను. తంరచన ఎట్లుండునో, కవిత యెట్లుండవలయునోగూడ నీతడు వివరించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ఏకథ రచియింప నిహపరసౌఖ్య
సాకల్యఫలమొనర్పు నెల్ల పుణ్యముల
తేపయై భవవార్ధితీరంబుఁ జేర్చు
నేకావ్యము వచింప నెలమినాచంద్ర
లోకలోచనకీర్తి లోకంబునిండు
నేయితిహాస మూహించికావింపఁ
గాయంబు శ్రేయోనికాయమై వెలయు
నట్టి యాదిమకావ్య మందమైతేట
పుట్టంగ నవరసంబులు పిచ్చిలంగ
జల్లిమాటలు నపశబ్దముల్ జజ్జు
టల్లికల్ ప్రావ లందదుకఁబల్కులను
పునరుక్తములు వట్టిపూదెలు కాకుఁ
దెనుఁగు లీఁచలును సందిగ్ధముల్ ప్రాలు
మాలికల్ కటువుల్ మఱుపుల కొసరు
లాలంబములు వెట్టి యక్కడంబులును
చాయలెత్తుట లర్ధచౌర్యముల్ పెట్టు
జాయలు లేక లక్షణసమ్మతముగ
నందమై సుకవులౌరాయన చెవుల
విందుగాఁ గపురంబు వెదచల్లినట్లు
ధ్వనులు వ్యంగ్యములు వింతవాసనలును
మినుకులు జిగిబిగి మెరవడుల్ జాతి
వార్తలు నుపమలు వర్ణనాంశములు
మూర్తిమద్వాక్యముల్ ముద్దులుచూప
నొకమాటకన్న వేఱొకమాటవింత
యొకపాదముకన్న నొకపాదమొఱపు
నొకదళంబునకన్న నొకదళం బంద

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొకయుత్తరము మించ నొకయుత్తరంబు
వెలయంగ ద్విపదఁగా౽ంప ....'

అనుచు తనకవితామార్గమును వివరించినాడు వరదరాజు.

యథావాల్మీకముగ వ్రాయబూనిన ఈరచనలో అవాల్మీకము లగు అంశములు కొన్నిగలవు.

వాల్మీకిరామాయణమున పాయసము పాత్రితో నొసగినట్లుఁ వరదరాజు పాత్రిను పళ్ళెరముగ మార్చెను.

'చుట్టును వెండియంచులమర్చుపసిడి
మిట్టపళ్లెరమున మెఱయుపాయసము' /బాల. 1665 - 66

వాల్మీకిరామాయణమున పాయసవిభాగమున దశరథుడు ఆలోచించి చివరి భాగమును సుమిత్రి కిచ్చును. ఇందు సుమిత్రిక చేయిచాపగ నిచ్చినట్లు గలదు.

'చేయిచాపంగనిచ్చెను సుమిత్రికును' /1630/

రామాయణమునందలి స్త్రీపాత్రిలలో సుమిత్రి గంభీరురాలు. ఆమె గాంభీర్యము ఎట్టిసన్నివేశమునను మొక్కవోనిది. అట్టి గంభీ వతి ఇట్లు చపలయై ముందు భర్త తనకు పాయసమునిచ్చియుండ మరల తానై చేయిచాచినదనుట ఆమెపాత్రి విశిష్టతను క్రిందుచేయు చున్నది

కేవలము మార్పులేగాక చిన్నచిన్న చేర్పులు కూడ వరదరాజు గావించియుండెను. అట్టివానిలో శ్రీరాముని విశ్వామిత్రుడు మేలు కొలుపు సందర్భమున మూలమున నొకశ్లోకమున ముగించిన విషయ మిచట సుదీర్ఘమైనది. శ్రీరామునకు కట్టా వరదరాజు మేలుకొలుపు పాడినాడు. ఆనాడు మేలుకొలుపులు, పవళింపుసేవలు అధిక ప్రచార

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ములో నున్నవి. కాలప్రభావము కవితలో ప్రతిఫలించినది. శ్రీరాము నకు పవళింపుసేవచేసి కట్టా వరదరాజు తన్మయుడైనాడు.

నాడు విశేషప్రచారములోనున్న మేలుకొలుపు బాణీలోని రచన ఇది.

'.... .... కోసలేంద్ర
కన్యకాగర్భముక్తాఫల! రాగ
దన్మయతను ప్రభావితంబయ్యె నిపుడు
తావితో సురులు బృందారకాస్యముల
తో వికసిల్లెనిద్దుర మేలుకొనుము!
శ్రీరామ! మునికోటి చింతతో దమము
దూరమైతొలగె నిద్దుర మేలుకొనుము!
బలురక్కసుల ప్రతాపంబులతోడ
దొలగె తారకలు నిద్దుర మేలుకొనుము !
మొగిసెను రక్కసముదితలకన్ను
దొగలతో దొగలు నిద్దుర మేలుకొనుము !
దశరథరాజసుధాపయోరాశి
శశధర! నిద్దుర చాలింపవయ్య !
భరతాదిసోదరభావమిళింద
సరసిజ! నిద్దుర చాలింపవయ్య !
మాయానిశాచరమదవన్మరాళ
తోయద! రామ! నిద్దుర లేవవయ్య !
పర్జన్యముఖదేవ పాలనశౌర్య
దుర్జయ! రామ! నిద్దుర లేవవయ్య !
మలసియగస్త్యాశ్రమంబుఖేదములు
తొలగింపవలయు నిద్దుర లేవవయ్య
సలణిలో నర్థయోజనమాత్ర జిన్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దు:రమున్నదొకటి నిద్దుర లేవవయ్య!
చెం కినాజన్నంబు చెఱచు దానవుల
దునిమింపవలయు నిద్దుర లేవవయ్య !

అని యిట్లు మేల్కొల్పిన వరదరాజు యాగరక్షణానంతరము రాముని
/పవళింపు/ జోలపాడినాడు.

'.... .... పవళింపుడబ్జ
నయనముల్ మూగిడించి నాసమీపమున
చూడు మల్లపుడె పక్షులు గూళ్ళుచేరె
నీడద్రుమంబుల నిద్రింపవయ్య !
కొమ్మలు వేళ్ళల నాకులుము ణిగించె
నెమ్మియై దరువులు నిదురింపవయ్య !
గగనంబు మేనెల్ల కన్నులోయనగ
నెగడె తారకములు నిదురింపవయ్య !
మెండుగా దిశలనేమియుఁగాననీక
నిండెను చీకటుల్ నిదురింపవయ్య !
ఎచ్చోటువెన్నెల లెసగించి కలువ
నెచ్చెలిపొడచూపె నిదురింపవయ్య !
దుర్జయులై చరింతురు రాత్రులెల్ల
నిర్జరారాతులు నిదురింపవయ్య !
ధారళమకరందధారలనీల
నీరజంబుఁ మించె నిదురింపవయ్య !
పొగరువెన్నెలలాని పొట్టలనిండ
నిగుడెజకోరముల్ నిదురింపవయ్య !
పావనరఘురామ ! బడలికదీర
నీవును తమ్ముండు నిదురింపరయ్య !'

శ్రీరామునకు జోలపాడిన ధన్యుడు వరదరాజు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాల్మీకి రామాయణమున భృశాశ్వాస్త్రముల విశ్వామిత్రుడు రామునకే దత్తము చేయును.

వరదరాజు రచనమున రాముడా అస్త్రముల ప్రయోగోపసంహారములను లక్ష్మణునకుకూడ నెఱిగించినట్లు గలదు. తనతో నీడగా సంచరించు సోదరునియెడల రాముని భేదభావమును కలిగియుండుట కనీస ధర్మమని వరదరాజు తలచియుండును

అహల్యను పాషాణరూపిణియై యుండుమని శపించినట్లు గలదు.

సీతాకల్యాణమును - అంకురార్పణము, లాజహోమము, తెర యెత్తుట - తెరయెత్తునపుడు -

'తెరయెత్తిన నరుంధతీనాయకుండు
మఱియ గుర్వంతుతే మంగళం బనగ
ఆయత్త మనిన సర్వాయత్త మనెడి'

హడావిడి, మధుపర్కమొసగుట, కన్యాదానము, సూత్రధారణము, తలంబ్రాలముచ్చట ప్రాకిని నాకబలి, వసంతము మున్నగువాని విపులవర్ణనతో ముగించెను.

సీతకు మిథిలనుండి అయోధ్యవరకు సారెనుపెట్టినాడు వరదరాజు. స్త్రీల పాటలలో సీతకిట్లు సారె ఇచ్చినట్లు గలదు.

కానకకన్న రాముని కానలకంపుమనిన కైకేయిని దశరథుడు ప్రియురాలని యెంచక ఇచ్చవచ్చినరీతిని నిందించును ఇది వాల్మీకి రామాయణమున గలదు. వరదరాజు రచనమున దశరథుని కోపము అవధులుదాటి ఔచితినికూడ మరచినది.

'సుందరి! యొక రాక్షసుండు మీతల్లి
బొందునప్పుడు నీవు బుట్టితి గాన
నిజము కైకయవిభునికి బుట్టనీవు' /అయోధ్య. 1517-1519/

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కైకయేగాక కైకనుకన్న తల్లియు నిట దూషింపబడినది.

వనవాసమున కేగిన రామునకు అంధ్రకవులు రక్షగట్టుట నారం భించిరి. గోన బుద్ధారెడ్డి యీరక్షనుబెట్టగ తదుపరి భాస్కరరామాయణ కర్తలు, వరదరాజును తమ రామునకు కౌసల్యచే రక్ష కట్టించిరి.

కౌసల్యా సుమిత్రలనుకాచి, అయోధ్యయందే యుండుమని లక్ష్మణుని రాముడు నిర్దేశింప వారలకు స్త్రీధనంబయిన గ్రామములు గలవనిన లక్ష్మణుని వచనములు అవాల్మీకములు.

.... కౌసల్యకు స్త్రీధనంబైన
స్వంతమైనది గ్రామసాహస్రికంబు
ననువంటివారి నెందఱనైన బ్రోవ
తనశక్తి గలిగిన తల్లికై వగచి
పసవునకిచ్చిన పల్లెలునూరు
రసఖండములు సుమిత్రకు గల్గియుండ
నాయమ్మలకులేని యవధిగల్పించి
పాయజూచెదవు నాపలు కియ్యకొనక'

/3347 - 3354/

అరణ్యవాసమున కనుమతి నిప్పింపుమని లక్ష్మణుడు సీతను వేడి నట్లు వాల్మీకమున లేదు. కాని వరదరాజు లక్ష్మణుడు వదినను అన్నతో చెప్పుమని 'నను బ్రోవమని చెప్పవమ్మా జననీ జానకమ్మ' అను గోపన్న పలుకుల తలపించురీతిని కోరును.

సీతకన్న తనకే ప్రాణములు నిలువవట రామునిగాంచకున్న ఒకమాట అనవమ్మ అని యర్థించినాడు. లక్ష్మణుని భాతృ వాత్స ల్యము ప్రదర్శితమగు ఘట్టమిది.

అరణ్యవాసమునకు గొనిపొమ్మనియు రాముడులేని అయోధ్య అరణ్యమే యగుననియు పదేపదే ప్రార్థించిన సీత గోమతినదిని దాటు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మంతు రాముని మరల నొక్కసారి అయోధ్యను చూచివత్తమనికోరినది అయోధ్యయనిన ఆమెకుగల ప్రీతి యిందు వెల్లడియగచున్నది. ఉన్న ఊరుమీద కన్నతల్లిమీద అభిమానము పొమ్మన్న పోవునదికాదు. ఇట్టి కోరిక వాల్మీకిసీత కోరలేదు. సీతకు అయోధ్యతోబాటు అత్తయెడలను మక్కువయే

'మనవారి నింకొక్కమాటి చూడ నాకు
మనసయ్యె పురికేగి మఱలుద మిటకు' /4934 - 35/

....

'డాసి చిక్కములపిట్టలవెల్ల గాన్క
చేసి కౌసల్యకుజేరి మ్రొక్కుదునా?
యీడేరునొక్కొ మాకివ్వనవాస
మేడ యయోధ్యమా కికచూడగలదె? /1945 - 48/

సీతాపహరణార్థ మరుదెంచిన రావణుడు సీతతో మంగళసూత్రముగట్టుదు ననును. మంగళసూత్రప్రస్తావనా వాల్మీకి రామాయణము నలేదు.

'.... .... జనకజ! నీదు
మగని నాయెడ దృణమాత్రుగా దలపు
అట్టి నే నీవుభాగ్యముసేయుకతన
గట్టెద నట్టి మంగళసూత్ర మిపుడు
రా లేచిరమ్మన్న రామునిదేవి ....' /అరణ్య. 4125-4130/

కిష్కింధ, సుందరకాండములు యథావాల్మీకముగనే సాగినవి. యుద్ధ కాండమున నొకటిరెండు ప్రధానమగు అవాల్మీకవృత్తాంతములు గలవు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వజ్రదంష్ట్రుడను రాక్షసవీరుడు యుద్ధములో నొకమాయ చేయ సమకట్టినాడు. ఆమాయ కొంతసైన్యముతో రామునియొద్ద కే భరతుడుపంపగా వచ్చితిమని వార్త లాడించి, మత్తుమందు గప్పిం రామునిసేనను చెండాడుదునను. ఈయుద్ధనీతి కుశలత వరదరాజుని

'యోరామ! భరతు డయోధ్యాపురంబు
వెడలి సేనలతోడ విచ్చేసి మిగు్మ
బొడగనిపోవ మునుపుగ మేము గదలి
వచ్చితిమని కొన్ని వార్త లాడించి
మచ్చుగప్పింపుచో మబ్బుఁ నుండి
వానరావళినెల్ల వధియింతు నంత' /యుద్ధ. - 592 - 97/

యుద్ధమధ్యమున సారదాగమన మొకటి వరదరాజు కల్పనము యుద్ధానంతరము శ్రీరాముడు విభీషణునకు శ్రీరంగశాయి నొస యాతనిని తనకుమారుగా పూజింపుమని యాజ్ఞచేయును. శ్రీరం శాయి ప్రస్తావన వాల్మీకిరామాయణమున లేదు వరదరాజు శ్రీరం మాహాత్మ్యమను కావ్యమును రచించెను. ఆకావ్యప్రభావమిట ప్రతి బింబించిన దనవచ్చును.

యథావాల్మీకముగ రచింతుననియు వరదరాజు కొన్నిట ఇట్లు స్వత త్రించినాడు.

ఇక రచనావిషయమున రంగనాథరామాయణమునందలి ద్విపద పాదములు వరదరాజు రామాయణమునందలి ద్విపద పాదములు పెక్కులు కలసిపోయినవనియు, కొన్ని యెడల నవేపాదము లిందున్నవనియు శ్రీనిడదవోలు వేంకటరావుగారు ఉదాహరణములతో చూపియున్నారు.[2]

---

[2] శ్రీరామాయణము - కట్టా వరదరాజు - పీఠిక.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాల్మీకి శ్లోకములకు చక్కని యనువాదమును కమ్మచ్చుతీసి నట్లు రచించుటలో వరదరాజు నేర్పు గొప్పది.

ఇంద్రజిత్తు సమరోత్సాహవర్ణనమున వరదరాజు స్వయముగ వీరుకా నట్టు వ్రాసెను.

'అనురేంద్రసుతుడు బ్రహ్మాస్త్రప్రభావ
లసమానతేజోవిలాసియై లాసి
నెఱయించు నొకచోట నీలమేఘములు
గురియించు నొకచోట ఘోరాస్త్రవృష్టి
మలయించు నొకచోట మంచుపెందెరలు
పొలయించు నొకచోట భుగభుగబొగలు
ఃనుపించు నొకచోట విలునారిమ్రోత
కనిపించు నొకచోట కాంచనరథము
చెలగించు నొకచోట సింహనాదములు
నెలకొల్పు నొకచోట నేమికాధ్వనులు
నడపించు నొకచోట హయహేషితములు
జడియించు నొకచోట శక్తులు వైచి
వినిపించు నొకచోట విలుకేలబూని
గసముంచు నొకచోట నాకృతిజూపి
యీహేలనెలయించె నింద్రజిత్తుండు'

/యుద్ధకాండ-8009-8024/

సీతాదేవి పాత్రను వరదరాజు కొంత స్వతంత్రించి మెఱుగు దిద్దినాడు. సీతతాను రామునిచేపట్టినదాననని సగర్వముగ సుదీర్ఘముగ పలికినపలుకులు వాల్మీకమున లేవు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'హదుడెక్కు వెట్టనియమురభూధరము
కథుడు గలంకయుగననివారాసి
అకళంకచంద్రు డాహవసురేంద్రుండు
సకలసద్గుణగణైశ్వర్యపూర్ణుండు
అట్టిరామునిదేవి నన్యుడొక్కరుడు
జుట్టనవేల్లాచి మాపశక్తుండె
ఆమహాబాహుడైనట్టి రాఘవుని
భామిని నతడు చేపట్టినదాన
సత్యసంధుఁడు రామచంద్రుండు నన్నుఁ
బ్రత్యాశగలిగి చేపట్టినదాన
పూర్ణచంద్రాననాంబుజుఁడైన యాసు
పర్ణసాయకుఁడు చేపట్టినదాన
పట్టైయినధర్మంబెపట్టినరాజు
ట్టభద్రుండు చేపట్టినదాన
కోదండపాణియై కొమరొప్పరాము
క్షుద్రనిశాచరస్తోమంబు దునుము
భద్రేభగమనుఁ జేపట్టినదాన
సాహసనిధి గృపాజలధి నాజాను
బాహుని కరుణచేపట్టినదాన' /అరణ్య. 4007 4027

వాల్మీకిరామాయణమున సీత యింతవడి రావణునితో పల్కదు. అచట ఆమె మితభాషిణి. సీత యింతతోనాగక ఇంద్రచంద్రాదుల సతి కంటె శ్రీరాముని సతి మిన్న యనుచున్నది.

'ఇంద్రునిసతిదెచ్చి యిముడుకోవచ్చు
చంద్రునినతిబట్టి సైరింపవచ్చు
శ్రీరామునిల్లాలిఁ జానకి యొక్కరుడు
నేరంచునే మేన నిలుపఁ బ్రాణములు' /అరణ్య. 4130-34/

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇట్టి సీతను రావణుడు 'పూయనితరువుల పువ్వులనిత్తు, కాయని వృక్షముల్ కాయజేయుదును' అని ప్రలోభపెట్టెను.

తెలుగు నుడికారముతో వర్ణనలసాగించుటలో వరదరాజు సిద్ధహస్తుడు. విశ్వామిత్రుని యజ్ఞమును రామలక్ష్మణులు గాచిన విధమున వర్ణించినతీరు అతని ప్రతిభను వ్యక్తము చేయగలదు.

'నిద్దురమాని కంటికి ఱెప్పగాచు
పద్దున రేయును పగలు నేమరక
యెక్కిడునట్టి విండ్లెక్కిడినట్లు
త్రొక్కినమెట్టులు త్రొక్కినయట్లు
పట్టినశరములు బట్టినయట్ల
కట్టినఘట్టిలు కట్టినయట్లు' /బాల 2575 - 2580/

యజ్ఞమునుగాచిరట, కంటికి ఱెప్పగాచుపద్దున మున్నగు ఉపమానములు ఆ అన్నదమ్ముల శ్రద్ధాతిశయమును వ్యక్తముచేయుచున్నవి.

ఈరీతి భావవ్యక్తీకరణమే వరదరాజు అరణ్యకాండమునను గాంచెను లక్ష్మణుడు సీతను దెచ్చియిత్తునని రామునితో పలుకునెడ -

'ముడిచినపువ్వులు ముడిచినమేరఁ
దొడిగినసొమ్ములు తొడిగినకరణి
గట్టినవస్త్రంబు గట్టినయట్లు
పెట్టినతిలకంబు పెట్టినమాడ్కి
వేసినకీల్గంటు వేసినజాడ
జేసినపీడెంబు చేసినపోల్కి
నవ్వినవెన్నెము నవ్వినరీతి
ఇవ్వనిదెచ్చియుంచక మాననిపుడు' /అరణ్య. 5529-5535/

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరిహాసధోరణి అకంపనునిమాటలలో వ్యక్తముచేసినాడు వర
రాజు.

'నరులట! తోడు వానరులట! వారు
శరధి దాటుదురట! చాలదే బవిసి' /యుద్ధ 631 - 32 /

తెప్పలదేలనిచ్చుట, కాలూదకడిగ్గుట, నోమనబూపల
గవ్వలవంటిపండ్లు, కడుపుపగులుట, నాలుకతుప్పల్‌దట, చి
వ్రేసినయంత, చీమలుచొరని, ఇసుకరాలని, లాజలరీతివేగు శుభ
శీఘ్రంబు, చుట్టాలసురభి, తేనియపూయుకత్తి, డ్డుపీగుట, తనుగ
తాళ్ళు తాతెచ్చుకొనుట, చచ్చినచావయ్యె, సరివారిలోన, ముదిమ
తప్పిపల్కితివా గాజువాలగమేను, బాలుడు పామునుబట్టినరీ
మున్నగు తెలుగు నుడికారములతో నీతని కవిత తెనుగుతనము గుబా
ళించుచుండును.

తెనుగుతనము ఇంతగా గుబాళించురచనలో క్వాచిత్కము
సంస్కృతసమాసఘటిత రచనము కలదు. కాని యీగుబాళింపులో దా
రూపము మరుగునపడినది.

మహానట జటాటవినుండి భూలోకమునకు దిగివచ్చిన గం
తరంగముల ఉత్తుంగప్రవాహమును సంస్కృతసమాసబంధురము
రచించినాడు వరదరాజు.

'కారండవక్రౌంచకలహంస చక్ర
సారసకలకలస్వనశోభితంబు
కమరకుళీరనక్రగ్రాహఝషయద
తిమితిమింగిల సముత్కర్ణాంతరంబు
కనకాబ్జకల్హారకైరవప్రసవ
వినుతమాధ్వీరసావితషట్పదంబు
అభ్రంలిహోర్మికాప్రాంచలచార

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శుభ్రోడి: డీరవిశుభ్రితదిశాముఖము
బహుతదాపర్ణానపాయచంద్రమణి
మహనీయతరతరుమధ్యమానంబు

నగుచు మిన్నుననుండి యభ్రియానముల' /బాల.3297-3307/

ప్రవహించినదట.

శ్రీనాథుని పదబంధములగు ఆదిగర్భేశ్వరత్వము, వింజమా కిడుట మున్నగు వానియందు వరదరాజుకు మక్కువ. 'సుగ్రీవాజ్ఞ'ను జాతీయముగా రామాయణముననే ప్రయోగించినాడు వరదరాజు.

'చెలరేగి చిల్లరసేయంగనీక
కిముకనకుండు సుగ్రీవాజ్ఞయందు'
'తెక్కలువచ్చు సుగ్రీవాజ్ఞదలప'

అట్లే ఆంజనేయునిగూర్చి 'వెనుకటికొక కోతి లంకంతా కాల్చిందట' అనుకొను ఆంధ్రులమాటను -

'వెనుకటికొకకోతి లం(గాల్చి'

అని ప్రయోగించెను. రామాయణ మాధారముగావచ్చిన పలుకు బడులు రామాయణమందే ప్రయోగించుటలో వరదరాజుదే ప్రథమ తాంబూలము.

యుద్ధమునకేగు వీరులకు అక్షతలజల్లుట వరదరాజుకాలమునాటి ఆచారము కానగును. రావణుడు కూడ పాటించినాడు.

కంకంటి పాపరాజు వరదరాజు సమకాలిక కవులు. కంకంటి పాపరాజు కవితలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'రమణి యొకకొంతపడిదాక రథముగాంచు'

అను పద్యము ప్రసిద్ధికెక్కినట్టిది. ఆభావము వరదరాజు కవితలో

'ముదుసలిరాజు రామునిజూచిచూచి
యెదవడితేరువోయెడు జాడచూచి
తేరునుంగానక తెఱువునవెగయు
ధారుణీరేణుసంతతిచూచిచూచి
కన్నీరుదొట్టిన కానకేమియును
కానకయిదియు రాఘవు డేగుదిక్కు
గా ననిమేషవై ఖరిఁజూచిచూచి
విన్నఁబాటున దుఃఖవివశుడై యుండె' /4443 - 4450/

'వట్టిబయలుగాంచు' అనుటతో పూర్తియగును కంకంటి పా
రాజు భావము. వరదరాజు రాఘవుఁడేగు దిక్కును ననిమేష వైఖరి
జూచినట్లు వర్ణించి భావమును మరింత ప్రతిభతో వ్యక్తీకరించినాడు
సమకాలీన కవులభావము లిట్లు సమానాంతరముగ సాగినవి.

వరదరాజుకవిత అతఁడనినట్లు –
'ఒకమాటకన్న వేఱొకమాటవింత
యొకపాదముకన్న నొకపాదమొఱపు
నొకదళంబుకన్న నొగదళంబంద
మొకయుత్తరముమించ నొకయుత్తరంబు' గా రచింపబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామాయణము - భోసల ఏకోజీ

ఆంధ్రవాఙ్మయమున రామాయణము ద్విపద రూపముననే తొలుత అవతరించినది. ఆవెనుక మరినాలుగు ద్విపద రామాయణములు రచింపబడినవి. అందు ఏకోజీ రామాయణమొకటి. ద్విపద రామాయణములు రాజకవిరచనములగుట గమనింపదగిన విశేషము. రంగనాథ రామాయణకర్త గోన బుద్ధారెడ్డి, కట్టా వరదరాజు, భోసల ఏకోజీ, చేడె రాఘవరెడ్డి వీరు కవిరాజులేగాక రాజకవులు కూడ వీరిలో గోన బుద్ధారెడ్డి వలెనే ఏకోజీకూడ రామాయణము ను తండ్రియగు తులలాజీ పేర వెలయించెను. రామాయణకర్తయగు భోసల ఏకోజీ రెండవ యేకోజీ. ఈతని కాలము 1737.

రామాయణమునందలి యారుకాండల నితడు ద్విపదకావ్యముగ సంతరించెను. కావ్యారంభమున వాల్మీకిరామాయణానుసారముగ, వాల్మీకి రచించినటుల దాను రామాయణమును రచియింతుననెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'యతులప్రాసంబుల నర్థసంగతుల
ఖ్యాతిలేని నవరస భావముల్ దనర
నిరుపమాలంకారనియతు లేర్పడగ
.... గావాల్మీకి యలరామకథను
రచియించినట్లు సారముగాఁగ ద్విపద
రచియించెద ....'

పేర్కొనిన తీరుననే యీతనికవిత నవరసభావములతో దనరుచున్న సుకుమారభావ వ్యక్తీకరణ మీాకవిసొత్తు. సంతతికై విలపించు దశరథునిమనోభావమును -

'సరసంతతిలేని సంపదలేల
సరససంతతిలేని సామ్రాజ్యమేల
సరససంతతిలేని సౌఖ్యంబులేల
సరససంతతిలేని జన్మంబులేల'

అమ్రేడితముగా 'సరససంతతిలేని' యను ప్రయోగము దశరథుని దుఃఖతీవ్రతను వ్యక్తీకరించుచున్నది. సుతులకై యింతగా చింతిల్లిన దశరథునిపుత్రు లెంతగా మురిపించిరోకూడ నీకవి యంత సుకుమారముగ వివరించెను.

'కల్లరినగవుల ఘనవిలాసముల
బిత్తరినగవుల నేర్చు విద్దెముల
జిలిబిలిసుద్దుల చిన్నముద్దులను
కళలసోయగముల గడువేడుకలను
డోలల తల్లిదండ్రులకు నేప్రొద్దు' ఆనందము కలుగజేసిరను
స్వభావోక్తిరమ్యమగు వర్ణన లీకవి కవితకు మెఱుగుపెట్టినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'వడిగట్టి చింపి ధోవతి బిగగట్టి
ముడిగొని జుట్టుమూర్పుల నెగబట్టి
హరహరియనితిప్పి యష్టిబో విసరి'

పెద్దబ్రాహ్మణు డొకడు కఱ్ఱను విసరు సంరంభమది.

ప్రబంధయుగానంతర రచనమగుటతో ప్రబంధవర్ణనలతీరునను కొన్ని పట్టుల సీతనిరచన సాగినది. శాపవిముక్తయగు అహల్యవర్ణన మట్టిదయ -

'నెలకన్నచటాప్రయి నెలతయైమున్ను
తొలకరిమెఱుపున దులకించుమేను
తుమ్మెదరెక్కల దులకించుకురుల
తమ్మిరేకులమించి తసరారు కనులు
బాలచంద్రునిగేరు ఫాలభాగంబు
శ్రీలనురంజిల్లు చిన్నవీనులును
ముకురబింబంబు మొనయు జెక్కలును
చిలివిద్రుమములచెనకు కెమ్మోవి
నసవిల్లుచాపంబునవ్వ కన్బొమలు
నెలేనూబువ్వనెంచని నాస
దాడిమి త్తులతగము పల్వరుస
పోడిమిశంఖుతోబోలిన గళము
కాంతసిలతకెలగిదుము బాహువులు
దంతకుంభములదనరు పాలిండ్లు
మృగరాజమధ్యంబుమించు మధ్యంబు
జగతితోసరియైన చక్కని పిరుదు
నరటికంభమ్ములనదలించు తొడలు
మరుకాహళములబొమ్మను చిఱుతతొడలు
జలజాకృతినిబొల్చు చరణయుగ్మంబు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కలిసియహల్య యాకౌశికమునికిమ్రొక్కి
రామునికి మ్రొక్కి'

ఇందలి యుపమానములన్నియు కవిసమయ ప్రసిద్ధములే. క
సమయ ప్రసిద్ధములతోడనేగాక పురాణప్రసిద్ధములగు బంధుత్వము
దలతో చంద్రవర్ణన యొకటి కడు రమ్యముగ గావించెను.

'పగలింటి దొంగజోడు పద్మసైదోడ
తొగలమేల్వాడు కంతుని నేస్తగాడు
సురలపాలిటికూడు సుధలకుపీడు
సొరిదిచుక్కలరేడు చూపట్టెమింట' /కిష్కింధ/

సంభాషణచాతురియు, జాతివార్తాచమత్కృతియు సీతనికపట
నటనట కాననగును.

ఆంజనేయులు లంకకేగి సీతను కాంచి రామునివద్దకేతెం
యతనితో అనిన పలుకులు వినయవిభూషణములు.

'నాచేతనైనట్టు నరనాథ! కొంత
రాచకార్యముచేసి రహివచ్చినాడ'

అట్లే రామునిగాంచిన శూర్పణఖ స్థితి -

నీలమేఘమువంటి నెమ్మేనివాని
బాలసూర్యునిమాడ్కి భాసిల్లువాని
కామునిగన్న చక్కనిరూపువాని
రామాభిరాముని రామునిజూచి
వలరాజుచేచిక్కి వగలచేసొక్కి
వలపులసివమెత్తి వద్దకువచ్చి
మొగముచాటుంతగా ముసిముసినగవు
లిగురింపరఘురాము సీక్షించిపలికె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

....

వలరాజునైన కల్వలరాజునైన
కలనైన పతిగా కాంక్షింపనేను
తగునీకు తనకునుదరంగ మనల
దగులఁజేసిన ధాత తగవరిసుమ్ము'
ఈకవికి పూర్వకవితాచర్వణ మధికము.

'కానకకన్న చక్కనిరామచంద్ర !
కానకుబోయెద కటకటాయిపుడు'
అను పాదములు రామాభ్యుదయమునందలి

'కానకకన్నసంతానంబుగాన కానకకన్నసంతానమయ్యె'
అను పద్యమును తలపించుచున్నది.
అట్లే ఉత్తరరామాయణము నందలి –

'రమణి యొకవంత వడిదాక రథముజూచు
దరుణి మఱికొంతసేపు కేతనముఁజూచు
గొంత మఱిమీద రథపరాగంబుఁజూచు
బడఁతి మఱియంతటను వట్టిబయలుసూచు'

అనుపద్యము సీతాపరిత్యాగఘట్టమున తానెక్కివచ్చిన రథము తరలి పోగా భర్తృపరిత్యక్తయగు సీత స్థితిని వర్ణించుఘట్టము నందలిది.

ఏకోజీరామాయణమున దశరథుడును అరణ్యములకై యేగు తనయుని రథమునుజూచిన ఘట్టమున పై కంకంటిపాపరాజు పద్య భావము నే పలుకరించుచున్నట్లున్నది.

'భూనాథుడప్పుడు పుత్త్రునిరథము
గానక కెంధూళిగాంచి యాధూళి
గానక బైలునుగనుగొని బైలు
గానక బాష్పసంగతిని శోకింప'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భోసల ఏకోజీకి శ్రీనాథుని పదప్రయోగమందు ప్రగాఢమై ప్రతిపత్తి గలదు. 'రసాలకిసలయగ్రాసఘనకషాయితకంఠ కలకం మాడ్కి' కైకను పలికించినాడు. సర్వ సహోచకమున్నగు పదప్రయోగములను చేకొనినాడు.

మొల్లరామాయణమునందలి 'కంటిన్‌జానకి' యనురీతి 'కం సీతను వాలుగంటిని రాము కంటి నీపదమురా గంటి నీకృపను'.

కథాగమనము వాల్మీకి ననుసరించియే సాగినది ఆంజనేయు రాముని గాంచినపుడు ఫలమునొసంగువిషయ మొక్కటియు యు కాండమున విభీషణుడు రావణునితో యుద్ధముచేసిన విషయము నవాల్మీకములు.

విభీషణశరణాగతిని విపులముగ వర్ణించెను. సీతావివా ఘట్టము నొకదానిని ప్రత్యేకశ్రద్ధతో వివాహతంతునంతయు వర్ణించె మంగళస్నానములు, స్నాతకవ్రతము, ఎదురుసన్నాహములు, వి యించుట, మధుపర్కములనిచ్చుట, తెరపట్టుకొనుట, అగ్నిసాక్షి సంకల్పపూర్వకంబుగ, దేవతల సాక్షిగ కన్యాదానము చేయుట, లా హోమము వేల్చుట, మున్నగు ఘట్టములనెల్ల విపులమనోహరము వివరించెను. అప్పగింతల ఘట్టమొకటి జనకునికి నామసార్థక్యతను తెచ్చిపెట్టినది. జనకుడు తనకూతులను దశరథున కప్పగించుతీరు ఏకోజీ వర్ణించినతీరు గనుడు.

'పరగఁగన్నులయందు బాష్పముల్ గ్రమ్మ
తప్పక కూతుండ దశరథుచేతి
కొప్పించి మిథిలేశుఁ డుచితోక్తిఁబలికె
నిన్నాళ్ళు నాయింట నినకులాధీశ !
కన్నియల్ పెరిగిరి గారవంబునను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తప్పి తప్పితములు తనరఁజేసినను
తప్పులొప్పులుగాఁగ దయచేయవయ్య'

అని తనయల నప్పగించెను.

తెలుగుజాతీయములు లోకోక్తులు సందర్భానుసారముగ ప్రయోగింపబడిన రచనమిారామాయణము ముద్దుమాటలవాడు, వేయినోళ్ళ పొగడుట, పెద్దల పుణ్యము. ఎండకన్నెరుగవు. కాళ్ళాడునెనాడు ఆట పాటియము, ఆశాపిశాచి. చేటంతమొగము అంగుటవేసికొనెద, పూస వడికూర్చినట్లు, మేనెల్ల గుల్లగుట, కనుల నొత్తుకొని. చిలుకకుచెప్పి నట్లు, పూరికరచుట, అరిముఱికోపము మున్నగునవి పెక్కులుగలవు.

ఈకవి పత్రికాంతాంతమునను తన కావ్యమును గూర్చియు, కవితను గూర్చియు కావ్యఫలమును గూర్చియు వివరించియున్నాడు.

'పొదలు సంపదలును పూర్ణశక్తులును
సకల దీర్ఘాయుష్యసంతానములను
సకలరాజ్యంబుల సకలభోగముల
సమరజయంబులు సకలసత్కీర్తు
లమరంగ నొసఁగు ప హారామచరిత
మిది మహాపుణ్యద మిది వేదసార
మిది ముక్తిసోపాన మిది శుభోదర్క
మివ్వసుంధర భక్తి నెలమితో దీని
నెవ్వరుచదివిన నెవ్వరువినిన
భువిలోన వారికి పుత్రసంపదలు
ఘనమైనకీర్తుల కరితురంగముల
మనసు రంజిలచేయు మానినీమణుల
పరగ దీర్ఘాయుష్యభాగ్యంబు లొసగు
ధరణిలో నాచంద్రతారార్కముగను'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఫలశ్రుతిలో మనసు రంజిలజేయు మానినీమణులను గూర్చు జేర్చుట యాకాలమునిహిమగానోపును. యుద్ధకాండాంతమున నీ ఫల శ్రుతి గాని, ఆశ్వాసాంతగద్యగాని కానరాదు.

లభ్యములుగాని ద్విపదరామాయణములలో పదకవితా పితామహుడగు అన్నమాచార్యరామాయణ మొకటి.

చిన్నన్న వ్రాతప్రకారము ఇది నవముగా కూర్చబడినది. ఈ రామాయణమునుగూర్చి శ్రీ నిడదవోలు వేంకటరావుగారు ఇట్లు వ్రాయుచున్నారు.[3] 'తంజావూరి పుస్తకశాలలో 3835 సంఖ్యగల 'రామ కథ' యను ద్విపదభాగ మన్నమయ్యగారి ద్విపద రామాయణము లోనిది కాదగును'. ఆపీఠికయందేవారు అన్నమాచార్యులవారి రామాయణపంక్తులు రంగనాథ, వరదరాజ రామాయణములలో కలసియుండ వచ్చునను అభిప్రాయమునుగూడ ప్రకటించిరి.

శ్రీ వేటూరి ఆనందమూర్తిగారీ విషయమున పరిశోధించి ఆంధ్ర విశ్వవిద్యాలయమువారు ప్రకటించిన రంగనాథ రామాయణానుబంధ మునందలి కొన్ని పాదములను దీసి యివి అన్నమయ్య రచనము కావచ్చునని వ్రాసిరి.[4]

ఆలభ్యమగు ద్విపదరామాయణములలో గణపవరపు వెంకటకవి ద్విపదరామాయణ మొకటి. చేడె రాఘవరెడ్డి ద్విపదరామాయణ మొకటి పేర్కొనదగినవి. బేతపూడి కృష్ణమంత్రి జానకీరాఘవమను ద్విపద రచన మొకటి చెన్నపురి ప్రాచ్య పుస్తకభాండాగారమునందు రెండు ప్రతులు గలవు. అలభ్యములుగా రెండు, అముద్రితములుగా రెండు ద్విపదరామాయణములు తెలుగువారి దురదృష్టమునకు నిదర్శనము లైనవి.

---

3. కట్టా వరదరాజు రామాయణపీఠిక. పు. 32

4. అలభ్యమగు అన్నమాచార్యరామాయణము, భారతి. 1963, ఏప్రిల్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కావ్యములు – రామాయణములు

భాస్కర రామాయణము

మొల్ల రామాయణము

రఘునాథ రామాయణము

గోపీనాథ రామాయణము

యథావాల్మీకి రామాయణము

యథాశ్లోక తాత్పర్య రామాయణము

ఆంధ్ర వాల్మీకి రామాయణము

ఆంధ్ర శ్రీ రామాయణము

శ్రీకృష్ణ రామాయణము

రామాయణ కల్పవృక్షము

మాసికొండ రామాయణము

గోవింద రామాయణము

యోగానంద రామాయణము

జగన్నాథ రామాయణము

సితారామ రామాయణము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాస్కరరామాయణము

తెనుఁగున చంపూమహాకావ్యముగ వెలసిన తొలి రామాయణము భాస్కరరామాయణము. ఈ రామాయణము ఏక కవికృతముగాదు. ఆంధ్రకవిత్వ మహత్త్వమెట్టిదోగాని రామాయణ, భారత, భాగవతములు పూర్వకవి కృతములు-ఒక్కచేతిమీదుగ నడచినవికావు.

భారతమును నన్నయ, తిక్కన, ఎఱ్ఱన కవిత్రయము లాంధ్రీకరింపగ, భాగవతమును పోతనతోబాటు ఏర్చూరి సింగన, బొప్పరాజు గంగయ, వెలిగందల నారయలుకూడ కొన్ని స్కంధములను రచించిరి. భారతము విషయమున యేకవికి ఆకవికే ప్రత్యేక గౌరవ ప్రతిపత్తులు గలిగి కవితా 'మాధుర్యమునను అయా కవులను గుర్తింపచేయుచున్నది. కాని భాగవతమనుటతోడనే పోతనయే స్ఫురించును. ఆకవితా మాధురియే కనిపించును. ఈ భాస్కరరామాయణముకూడ నాలుగు చేతులతో రచింపబడినది హుళక్కి భాస్కరుడు, మల్లికార్జునభట్టు, కుమార రుద్రదేవుడు, అయ్యలార్యుడు అనువారలా కావ్యకర్తలు. కాని కావ్యమునకు భాస్కరరామాయణమనియే వ్యవహారము. ఈ కావ్య కర్తృత్వమునుగూర్చి యనేక వాదోపవాదములు భేదాభిప్రాయములు పండితలోకమున నేటికిని తలయెత్తుచునే యున్నవి. లెక్కకు మిక్కిలి భాస్కరరామాయణ ప్రతులు వివిధ గ్రంథాలయములయందు తపస్సు చేయుచున్నవి. ఆప్రతుల నన్నిటిని పరిష్కరించి సుపరిష్కృత భాస్కరరామాయణప్రతని తయారుచేసికొనుట యొకటి ఆంధ్రపండిత లోకమున కవశ్యకర్తవ్యమైయున్నది.

రామాయణ రచనమునకు భాస్కరుడొక ప్రణాళిక నేర్పరచుకుని తన పుత్రుని, మిత్రుని, శిష్యుని చేరదీసి కఠినమగు అరణ్యకాండ యుద్ధకాండ రచనములను తాను చేకొని పుత్రుడగు మల్లికార్జునభట్టునకు బాల, కిష్కింధ, సుందరకాండలు, శిష్యుడగు రుద్రదేవునకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అయోధ్యకాండము, మిత్రుడగు అయ్యలార్యునకు యుద్ధకాండమున కొంతభాగమును ఇచ్చి రచనను సాగింప జేసినాడని భావింపవచ్చును.

ఈ భాస్కరరామాయణ రచయితలు నల్వురగుటచే నల్వుర దృష్టిని బడిన గాథలనేకము శ్రీరామాయణమున చోటుచేసికొనుట కవకాశమెక్కువగ కలిగినది.

అవాల్మీక వృత్తాంతముల విషయమున నీకవులు రంగనాథ రామాయణ రచనానుసారులనిపింతురు. రంగనాథ రామాయణములోని యవాల్మీక వృత్తాంతములు చాలవరకు భాస్కరరామాయణమున పదిల పరచబడినవి. అవిగాక మఱికొన్ని గాథలను నవాల్మీకములు భాస్కర రామాయణమున గలవు. రంగనాథ రామాయణమున వివరించిన విష యముల నిట వివరించుట పునరుక్తియగుటచే నా విషయముల సూచించి విడుతును.

ఋష్యశృంగుని వృత్తాంతము రంగనాథరామాయణము ననుస రించి యిందున్నది. అటులే ఆహల్యను శిలపై యుండుమని శపించు టయు రంగనాథ రామాయణానుసరణమే. మంథరకాలును శ్రీరాముడు బాల్యమున నాటలలో నేరక కొట్టెననియు, నాక్రోధముతో నామె రాముని కపకారముచేయు తలంపుతో నున్నదనియు రంగనాథరామా యణమున బాలకాండమున వర్ణితమయినది. అదియే విషయమును మంథర అయోధ్యకాండమున జ్ఞప్తికి తెచ్చికొని రామపట్టాభిషేకము నకు విఘ్నంబు కావింపనెంచినటు లిందు ప్రస్తావింపబడినది. 'ఇది పట్టాభిషేక మహోత్సవంబు గాబోలు. దీనికి విఘ్నంబు గావింప వలయునని విచారించి తొల్లి కౌసల్యాతనయుచేతం తనకునైన చరణ తాడన భంగంబు వైరకారణంబుగా గొని యక్కైకయ రాజపుత్రి పాలికింజని ....' బాల్యముననే నీవిషయమును వర్ణించుటకంటె నిట్లు తగిన సమయమున దానిని జ్ఞప్తికి దెచ్చికొనినట్లు వర్ణించుట యొకపద్ధతి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కైకకు దశరథుడు మున్నెప్పుడో వరముల నొసంగుట వాస్త
కుదవబెట్టి నేడుపయోగించుకొనెనను విషయము వాల్మీకి రామాయ
మున గలదు. కైక దశరథునికి యుద్ధమున సహాయముచేయగా
వరముల నిచ్చెనని మాత్రిమాట పేర్కొనబడినదేగాని కైకచే
సహాయమెట్టిదియో వివరింపబడలేదు. రంగనాథరామాయణమున
నీవిషయము ప్రస్తావింపబడలేదు. భాస్కరరామాయణమున మంథ
వరముల విషయమను జ్ఞప్తికి దెచ్చుచు 'దశరథుండు భండనం
సేయు నవసరంబున నారాక్షసుండనేకమాయలు గావింప నీవు ధవళా
గుండను మునివలనం బడసిన మంత్రవిద్యచేత వానికిం బ్రతీకారం
లొనర్చుటకు మెచ్చి నాడునీకు వరంబులిచ్చినాడు.' అని వివరించిన
ధవళాంగునిపాత్ర వాల్మీకమునలేదు. వాల్మీకి కైకకు మంత్రవిద్యా
ప్రావీణ్యతయు లేదు. ధవళాంగుని విషయమానంద రామాయణమున
గలదు. ఆనందరామాయణానుసారముగనే భాస్కరరామాయణమున
వర్ణింపబడినది.

వాల్మీకిరామాయణమున కైక రామునినే వనవాసమునకే
మనినది. వల్కలముల ధరింప కోరినదియు రామునినే. దశరథు
కోరికమేరకు సితాదేవి ఆభరణాదులతోడనే యరణ్యమున కేగినది. కా
భాస్కరరామాయణమున దశరథుడు లక్ష్మణునితో నీవు సకలరా
సంపదలతో రాముని వెనుక నేగు మనగా కైక కోపించి -

'అనవిని కైక కోపమున నజ్జనవల్లభు జూచిమేదినీ
తనయయు లక్ష్మణుండు సయితంబుగ రాముడు నారచీరలే
గను గొనుచుండ గట్టుకొని కానన భూమికి సర్వశూన్యుడై
చనక వరంబు లొల్లను మృషావచనుండవు గమ్ము నెమ్మదిన్'

తన సమక్షముననే సీత, లక్ష్మణుడు గూడ నారచీరలు ధరించినగాని
వరంబు లిచ్చినటుల కాదనినది. కైకపాత్ర రామాయణమున పాఠకు
నకు క్రోధమును గలిగించునట్టిది. అట్టిపాత్ర కీఘట్టము మరింత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాఠిన్యమును కట్టబెట్టినది. తన యెదుట సీతయు లక్ష్మణుడు నార చీరలు కట్టవలెనని పంతగించుటలో నామె స్వభావము పాఠకునకు మరింత వెగటు పుట్టించినది. వాల్మీకిరామాయణమున కైకపాత్రి యింత క్రూరముగ చిత్రింపబడలేదు. అనువాదములలో కైకరూపు మారిపోయినది. భాస్కరరామాయణకర్త చేతిలో ఆమె పూర్తిగ క్రోధ మూర్తి యయినది కథారీతికి పట్టులేకపోవుటయేగాక పాత్రపరమార్థ మునకే ముప్పుదెచ్చిన దీఘట్టము.

కానక కన్న సంతానము కానక కన్న సంతానమగుతటి యేతల్లి యైన బహుధా విలపించుట సహజము. అట్టి ఘట్టమున పుత్రి మోహము మాతృవేదన అవ్యక్తములు. పుట్టక పుట్టక పుట్టిన పట్టి పట్టాభిషిక్తుడగుచున్నాడని మురియుచున్న మాతృమూర్తి అమువార్త మునకే ఆత్మజుడు అరణ్యవాసమున కేగుచున్నాడని విని యెంతగా కుందినదో వర్ణింపశక్యము కాదు. అట్టిస్థితిలో తనయుని చేరబిలిచి కౌసల్య రక్షరేకు కట్టినదని భాస్కరరామాయణమున వర్ణితము. రమ ణీయము, సహజసుందరము నయిన కల్పనమిది. తనయునకు తల్లిచే రక్షరేకు కట్టించిన యా కవిహృదయము కమనీయము. అరణ్యముల దిరుగు తనయునకే యాపద రాకుండ తాను కట్టినరక్ష 'శ్రీరామ రక్ష' కాగలదని యాతల్లి యావేదన కడు రమ్యముగ వర్ణింపబడినది. వాల్మీకిరామాయణమున నేకాక, ఆనందాధ్యాత్మ రామాయణములందును నీవిషయము లేదు. రామునకు రక్షరేకు కట్టు విషయము రంగనాథ రామాయణమున సూచనప్రాయముగ మాత్రము కలదు. భాస్కర రామాయణకర్త దీనిని విపుల మనోజ్ఞముగ వర్ణించి తల్లిచే స్వయముగ రక్ష కట్టించినాడు.

'వినయంబుతో నెల్ల వేల్పుల బేర్కొని
దక్షిణకరమున రక్షగట్టి ....' /భాస్కర. అయోధ్య. 90ప/

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాతృసేవాతత్పరుడైన లక్ష్మణుడు కంటికిరెప్పగా పదునా వత్సరములు సీతారాములను సేవించెనని వాల్మీకి వర్ణించెను. పదునాలుగు సంవత్సరములు నిద్రాహారములు మానినటుల మాత్ర తెలిపియుండలేదు. రంగనాథరామాయణమున నిద్రాదేవి తనుం బోవ వనవాసాంతము వరకు దరికిరాకని లక్ష్మణుడు కోరినట్లు గలద ఇందు లక్ష్మణుడట్టి ప్రతిజ్ఞుడై యున్నట్లు కవి వర్ణించు చున్నాడు.

ఉ. ఆపదునాలుగేడులు నహర్నిశముం దన నిద్రదప్పియారోపిత బాష్ప
రఘువరుం గొలువం బరమాద్భుత ప్రతిజ్ఞాపరుడైన లక్ష్మణుడు చాన
విన్నదసంబు చిత్తసంతాపము సేయ ....'
/భాస్కర అయో. 1

నిద్రదప్పియున్నాడను విషయము జానపదగేయముల యంద గలదు. బెంగాలీరామాయణములందును గలదు. అందు నిద్రాహా ములు గూడ పరిత్యజించెననియు రాముడు లక్ష్మణున కిడిన కందమూ ఫలము లన్నియుగూడ ఒకపరి లక్ష్మణుడు రామునకు లెక్కగాచూ ననియుగూడ కలదు. బెంగాలీకవి కృత్తివాసుని రామాయణము నీవిషయము బహురమణీయముగ వర్ణింపబడినది.

అవాల్మీక గాథలలో సీతా జన్మవృత్తాంత మొకటి చిలువ పలవలుగా పెరిగినది. వివిధములగు కల్పనలు విసుగుపుట్టించురీతిలో సాగియున్నవి. ఈగాథలన్నిటివలననే 'రామాయణమంతా వి రామునకు సీత ఏమగునను సామెతపుట్టినది కావలయుననుకో వచ్చును. ఈభాస్కరరామాయణమున సీతాజన్మవృత్తాంత మీరీతిగా నున్నది. సీతాదేవి స్వయముగ పతివ్రతామ్మతల్లియగు అనసూయతో జన్మవృత్తాంతము నెఱింగించు ఘట్టమిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తే. రాజధర్మంబు మెఱయ భూరక్షణంబు
సలుపుచుండి మజ్జనకుడు జనకుడెలమి
సకల సహధర్మచారిణీ సహితుఁడగుచు
నుచితకర్మంబునకు నేగి యొక్కనాడు

క. ఝణఝణిత కనత్కంకణ
మణిమయమంజీర జనిత మంజులశింజా
రణిత నభోభాగనిరీ
క్షణమల్లన చేసిమేనకు బొడగాంచెన్

క. కనియయ్యచ్చర రూపం
బున కచ్చెరువంది యధికపుణ్యుడ గానే
యనపత్యుడ నగునేని
వ్వనజానన యందపత్యవంతుడనైనన్

తే. అనుచుఁదలపోయ నీకు ని
త్తనులతాంగి, వలన సమరామణీయక వైభవంబు
వెలయు మానసాపత్యంబు గలుగు నిప్పు
డనుచువీతెంచె నొక వాక్య మాకసమున

క. జనపతియును నవ్వాక్యము
విని యలరుచు బీజముష్టివిక్షేపమొన
ర్చునెడం బృథ్వీగర్భం
బున బుట్టితి దదనురాగ భూషితనగుచున్

వ. ఇవ్విధంబున మేదిని భేదించుకొని జనియించిన నన్నుం గనుంగొని మజ్జనకుండు విస్మితుండగుచు నెత్తికొని యపత్యస్నేహ నందంబు నంద వఱియు నాకాశవాణి యిట్లనియె.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

౬. సీతాఽద్భుత నిసుత
భూతలమున బొడమె గాన భూతి దలిర్పన్
సీతయను పేరుభువి
ఖ్యాతంబుగ నుల్లసిల్లు నని పల్కుటయున్
/ఆయో. భాస్కర. 304 - 310/

చమత్కార జనకములయిన సీతాజన్మ వృత్తాంతముల వి
యానందించుటే గాని విమర్శించుట అనావశ్యకము.

భాస్కరరామాయణమున సీతా స్వయంవరమున జనకుడుసభలో
'అయ్యురుతర చాపమెత్తి బలమొప్పగ నెక్కిడనోపు వానికిం బరగ
నిమ్మహితతనయ బత్నిగ' నిచ్చెదనని పల్కినటుల గలదు. ఇది వాల్మీ
కానుసారము. సీత తనస్వయంవర విషయము అనసూయ కెఱింగించు
తటి 'ఇక్కార్ముకంబొక్క చేత నెత్తియెక్కిడి తెగడిగువఁజాలు భూపా
లున కిత్తు నాకూతునని' పలికినటుల భాస్కరరామాయణ స్థలాంతర
వచనము. ఒక్కచేత శివధనుస్సు నెత్తిన బలశాలికిత్తునను విషయము
వాల్మీకిరామాయణమున లేదు. అవాల్మీకమయ్యు భేదమంతగాలేని
విషయమిది. ఒక్కచేత నెత్తుట అనుటలో మరింత బలాఢ్యుడు, వీరుడు
కావలెనను భావమే వ్యక్తమగుచున్నది. సీత కథనమున ఈఉదంతము
నకు ఇది యొక మెఱుగు.

రంగనాథరామాయణము నుండి యిందు చోటుచేసికొన్న
అవాల్మీక వృత్తాంతములలో జంబుకుమారుని వృత్తాంత మొకటి కథా
కథనమంతయు నొక్కరీతిగనే యున్నది. రంగనాథరామాయణమున
జంబుకుమారుని తపస్సు ఆదిత్యునిగూర్చి. భాస్కరరామాయణమున
నాఖండలుంగూర్చి. ఇంతియే భేదము. లక్ష్మణుడు స్వబుద్ధితోడనే
వెదురుజొంపము నరికినాడు, రంగనాథరామాయణమున. మునుల
యాదేశము మేరకు నటికినాడు భాస్కరరామాయణమున.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శూర్పణఖ రామునియొద్ద కేతెంచుటకీ హేతుకారణముగా నాపాదించుట సందర్భశుద్ధిగా నున్నది శూర్పణఖను అన్నదమ్ము లిరువురు 'ఆతనినిపొందుము అతడు ప్రియురాలు లేనివాడు', 'ఆతనినిపొందుము నేనతనికడ సేవకుడను' అనుచు నిటునటు ద్రిప్పి యానందించిరి. శూర్పణఖ యట్లు దిరుగుటను గాంచిన సీత నవ్వగా కోపించి శూర్పణఖ యామెను మ్రింగబోయినదని భాస్కరరామాయణ కథనము. ఇది యవాల్మీకము. వాల్మీకిసీత యింత పెంచగా నవ్వునట్టిది గాదు. ఆసీతాసతి గాంభీర్యము ఈఆంధ్రకవుల దృష్టికి రాలేదు. తోడి ఆడకూతురునట్లు చికాకుపరచుట గాంచి సీతనవ్వుట సీతపాత్రను లాఘవపరుచునది. సీతాదేవి నవ్వినవిషయము కాళిదాసుని రఘువంశమున గలదు. రఘువంశమునుండి యావిషయము భాస్కరరామాయణమున కెక్కియుండ వచ్చును.

రామాయణకథారీతి మలపులు తిరిగిన ఘట్టములలో సుగ్రీవుని తోడి మైత్రి సేయుమని కబంధుడు చెప్పిన ఘట్టమొకటి. సుగ్రీవుడను కపిసత్తమునితో సఖ్యము చేయుమని చెప్పినట్టుల వాల్మీకి రామాయణమున గలదు. కాని యందు సుగ్రీవుని తోడిస్నేహమువలన రాముని కార్యము సఫలమగునను టకు నిదర్శనము లెవ్వియు తెలుపబడలేదు. భాస్కరరామాయణమున సుగ్రీవుడను వానివలన సీతను పొందవచ్చునని కబంధుడు చెప్పినటుల గలదు. ఆశాజనకమగు నీయవకాశము రామునకు కొంత తాపోపశమనము గలిగించునట్టిది సుగ్రీవుడు దేశముల తిరిగిన విషయము వాల్మీకమున కబంధవాక్యము కాదు. అచట నావిషయము రామునకు సుగ్రీవుని ముఖమున దెలిసినది. ఇందు కబంధుడు చెప్పినాడు. కబంధునిచేత చెప్పించుటలో మెఱుగుపెట్టినట్లున్నది. రామునకు సుగ్రీవునితోడి మైత్రి చేయవలయునను తలంపు మఱింత పటిష్ఠమము చేయునది, అవాల్మీకముగాని అవాల్మీకవృత్తాంతమిది స్థలము, చెప్పువాడు మారుటచే ఔచితీశోభితమయినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అవాల్మీకమయ్యునతి సమంజసమగు వృత్తాంతములలో తార రాముని శపియించు విషయ మొకటి. వాలిని సంహరించుటలో రామునిపాత్ర నెంతగా సమర్థించినను సమర్ధమే యగుచున్నది. వాల్మీకియే వాలిచే ప్రశ్నించిన ప్రశ్నలకు రామునిచే జిగిబిగికల సమాధానముల నిప్పింపలేకపోయినాడు. భాస్కరరామాయణమున ప్రియమరణమునకు రోషావేశమున తార రాముని తెగడినది అంతతో నామె కోపము చల్లారినది కాదు. రాఘవుని కసిదీర శపియించినది. నిష్కారణముగ పతినిట్లు హత్యజేసినవాని నట్లు శపించుటలో దోషములేదు [illegible] అర్ధమున్నదిగా తోచును.

రాముని వివిధభంగుల నెత్తిపెట్టినది. ఆయెత్తిపెట్టులో ధరణిజతో నీధర్మగుణమును పోయినదా యని యడిగినది.

క. నరవర యాకుల కొఱకు
న్వరఫలయుత చూతతరువు నఱకగనగునే
ధరణిజతోడ నె నీసురు
చిర పుణ్యగుణంబులెల్ల జెడిపోయె నొకో

/కిష్కింధ. భాస్కర. 300/

తాను పతివ్రతనగుటచే శపియింపకయే యిట్టి యసురు నీకు తగులగలదని దుఃఖించినది. ఆ శోకవేగ మట్టిది. అట్టిస్థితిలో నట్లు ప్రవర్తించుట సహజమే గాని యసహజముగాదు.

క. పోల బతివ్రతఁ గావున
నోలింబోలియన్ శపింప నోపుదు నీవి
ట్లాలిం గోల్పడి వగలం
గ్రాలెదు నిను వేఱయేల కడగి శపింపన్

చ. నరవరయి ట్లకారణమ నాపతిఁజంపితి గాన యీావు బం
ధురభుజశక్తితో మహిజ దోకొనివచ్చిన సీత నీకడం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జిరతరకాలమింపుగ వసింపక నీవతిదుఃఖపాటుతో
నెరియుచు నుండ భూమిఁజొర నిమ్మనుచున్ శపియించె
గిన్కతోన్ /కిష్కింధ, 302, 303/

ఈశాపము సీతాపరిత్యాగమునకు కొంత కారణమై నిలచినది. వాల్మీకి రామాయణమున వాలి ప్రశ్నించిన ప్రశ్నలన్నియు నిట తార మఱింత తీవ్రతతో ప్రశ్నించినది. తారాపాత్ర చిత్రణమిట్లు ఉగ్రధోరణితో సాగినది.

సీతాన్వేషణతత్పరులై సీతను గానక ప్రాయోపవేశమునకు సిద్ధపడిన వానరులకు సంపాతి సీతవృత్తాంతము నెఱింగించెను. సీతాపహరణవృత్తాంతము సంపాతి తన తనయుడగు సుపార్శ్వునిద్వార విని యున్నటులు వాల్మీకిరామాయణము. భాస్కరరామాయణమునను సీతను రావణుడపహరించెనని తెలిపినది సంపాతియే కాని సంపాతి విషయము నెఱింగించుటతో తృప్తినొందలేదు. తనపుత్రుని లంకకేగి సీతా వృత్తాంతమును తెలియరమ్మని ఆజ్ఞాపించెను. సుపార్శ్వుడును సంతోషాంతరంగుడై కార్యమునకు నడుముకట్టినాడు. కాని అంగదాదులు 'సీత లంకయందు గలదని తెలిపితి రంతియేచాలు నీతండ్రియు నీవు నెమ్మదినుండుడు మా వానరులమే సముద్రముదాటి సీతను గాంచగల' మని వారించిరి. జటాయువుకు దీటురాగల రీతిని సంపాతి సుపార్శ్వులనట్లు చిత్రించిరి భాస్కరరామాయణకవులు. సంపాతి, జటాయువు, సుపార్శ్వులు - ఒక కుటుంబసభ్యులు. వారెల్లనిట్లు రామకార్యార్థులై చిరంజీవులైరి. అవాల్మీకవృత్తాంతములయ్యు ఔచితీ శోభితములగు వానిలో నిదియు నొకటి. నిరాశాపూరితులగు రామలక్ష్మణులకు జటాయువు పలుకులు, ప్రాయోపవేశాధిష్ఠితులగు వానరులకు సంపాతి పలుకులు జీవము పోసినవి.

హనుమంతుని జన్మవృత్తాంతమొకటి వివిధరీతులుగ నున్నది. వాల్మీకి రామాయణమున జాంబవంతుడు హనుమంతుని బాహుబల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మును గుర్తుచేయుటకు వాని జన్మవృత్తాంతము నెఱింగించెను భాస్క
రామాయణమున జాంబవంతుడు యథావాల్మీకముగ హనుమా
జన్మవృత్తాంతమును వర్ణించినాడు వెనువెంటనే హనుమంతుడు
తన జన్మవృత్తాంతము నెఱింగించును. ఇందు కేసరియనునది బిరు
నామము. ముని వాటికల ధ్వంసమొనర్చు గజముల గర్వమణచుట
భరద్వాజుడు హనుమంతుని తండ్రికి కేసరియని బిరుదునిచ్చి యేదే
వరము కోరుమని తెలిపెను. అంత కేసరి యీరీతిగ వేడ కొనెను.

'అనిలబల సముడన వ్యయ
తనుడును గామగముఁ డిద్ధతరజవసత్త్వుం
డును గామరూపియును నగు
తనయుడు గలుగ వరమిండు తాపసవర్యుల్' (కిష్కింధ, 81

అంజనాదేవిని వాయుదేవుడు మానభంగము గావించి మదీయాం
సంగదోషంబు నీకు లేదు నీకు వానరరూపుండును మహాజవుండు
నధికుండును సౌమ్యుండును నగ్నితేజుండును మదీయ సమవేగ
శాలియునగు పుత్రుండు పుట్టెడునని పలికినట్లు య్యంజనాదేవికి
యించితి. కేసరికి క్షేత్రజుండ ననిలునకు నౌరసపుత్రుండ నని హ
మంతు డెఱింగించెను. జాంబవంతుని కథనము వెనుక మరల హ
మంతుడిట్లు తానై మాతాపితృశృంగారము ను వర్ణించుటలో సంద
శుద్ధియు ఔచితియు జెడినది. భాస్కరరామాయణమున నెట్లా ప్రె
రచనము జేరియుండునన్న అభిప్రాయమున కిదియొక నిదర్శనము

ప్రయాణసన్నద్ధుడైన యాంజనేయుని యంగదాదులు 'స
పుష్పమాలిక నుదంచిత కాంచన కుండలంబులం గనక మయాంగద
బుల దగంగనలంకృతుజేసి రత్తరిన్' ఇది యవాల్మీకము. ప్రయా
సన్నద్ధులగు వారినట్లు గౌరవించుట భాస్కరకాలమునాటి రాజమర్యా
కానోపును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అశోకవనంబున సీతం గాంచిన హనుమంతుడు రాముడు సీతకే యేయాభరణములు గలవని తెల్పెనో నవియన్నియు గలవనుకొనుట.

క. ఏమేమి తొడవులున్నవి
భూమిజకని మున్న చెప్ప భూపతినాతో
నీమెయి నాతొడవుల యీ
రామకు నున్నవి మహాభిరామము లగుచున్

క. గగనగతి నరుగునప్పుడు
నగచరు లీక్షింప నాడు నగశృంగము నం
దగిలిన పై చేలయునీ
మగువ ధరించినదియును సమానాంబరముల్

ఇది యవాల్మీకము. ఇందలివిషయము యసందర్భముగనున్నదని పించకమానదు. అపహరణావసరమున సీత తననగలను మూటగట్టి పడవైచినదికదా! మఱి యీ యాభరణములు పెట్టకను పెట్టినట్లుండు నేమొ. రాముడు హనుమంతునికి సీత యాభరణాదులను తెల్పుటుల వాల్మీకి రామాయణమున లేదు.

యుద్ధమునకేగుతటి రాజులు తాడిపూసికట్టి రమణీయశ్రీ రాజిల్ల వలయునని యాపగావల్లభుడు దివ్యాభరణముల నంపగా దాశరథులు వానిని ధరించిరట ఆపగావల్లభుడిట్లు దివ్యాభరణముల నంపినటుల వాల్మీకిరామాయణమున గానరాదు. నాటి రాజమర్యాదను హుళక్కి భాస్కరుడిట ననుసంధించి యుండును. ఈచేర్పు సందర్భశుద్ధిగలదన నగును.

సందర్భశుద్ధియున్నను సమయభంగము నొనర్చినది. నార చీరలు ధరించియె వనవాసము గావింపవలెనని తండ్రి యాజ్ఞగదా! ఇట్లు దాశరథులు దివ్యాంబరములు ధరించెననుట వాల్మీకి హృదయమునకు దూరముగ పోవుటయే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కపి సైన్యముతో శ్రీరాముడు లంకాప్రవేశము గావింపను
నని యెరింగి రావణుడు, కపులు ఫలోపజీవులు గాన వారిమార్గమునం
ఫలవనములను తగులబెట్టించెనట. ఇట్లని భాస్కరరామాయణకథను
మంత్రి రచనమగుటచే నిట రాజనీతి రమణీయముగ సూచితమైనది.

ప్రహస్తుని మరణానంతరము యుద్ధమునకేగ సమకట్టు రావ
నకు మండోదరి నీతిగరపుట అవాల్మీక వృత్తాంతములలో నొకటి.
రంగనాథ రామాయణానుసరణము. మండోదరిపాత్రకీ ఘట్ట
మెఱుగు పెట్టినది. రాముని బలమెఱుంగుటకు వాలివధ యొకటిచా
నని భాస్కరుని మండోదరి పలికిన పలుకులు ఆమె దూరాలోచనమ
నకు నిదర్శనము తక్కిన విషయమంతయు రంగనాథ రామాయణా
సరణమే

వాల్మీకిరామాయణమునందు రావణుడు ధీరుడు, వీరుడు. తా
మూర్ఛిల్లిన సమయమున సారథి యుద్ధరంగమునుండి రథమును మ
లించినాడనియే మిగుల కోపించినాడు. యుద్ధభూమిలో వీరుడై పో
నాడుగాని భీరువై వెనుదిరగలేదు. వాల్మీకి దృష్టియందు రావణు
గంభీరత యట్టిది. రామరావణయుద్ధమని ప్రసిద్ధికెక్కిన యుద్ధమ
అట్టి రావణుడు రామశర విద్ధుండై యసహ్యావిక్రమంబైన సింహ
బొడగాంచిపఱచు కుంజరంబు చాడ్పున నసురులు బెదరగపులా
గాంది శీకుండై లంకేశ్వరుండు మగిడి లంకసొచ్చి' నటుల భాస్క
రామాయణమున వర్ణన. మహాకవి హృదయమునకు భిన్నమగున
విషయమిది. ఇదియేకాదు ఇంతకు మించినది మఱొకటి. రావణుడు
అంతఃపురంబునకరిగి డెందంబు తల్లడంబుడిపికొని లజ్జయుజ్జగించి
మండోదరిని రావించి పెద్దయుంబ్రొద్దు చింతించినాడని భాస్కర
రామాయణమున గలదు. ప్రతినాయకుడయిన రావణుడు మహావీరుడు.
అట్టి మహావీరుని యిట్లు ఉత్తరకుమారునిగా వర్ణించుటలో రామాయణ
పరమార్థ పటుత్వము తరిగినదనవలసి యున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యుద్ధరంగమునందలి బాణముల తీవ్రతప్రాణసఖితో విన్నవించి విన్నబోవునట్టి కాపురుషునిగా చిత్రింపబడినాడు రావణుడు. ఎదుర్కొని జయింపలేక హోమము చేయసమకట్టినాడతడు. హోమము ప్రవర్తింప నెంచిన మగని గనిన మండోదరి మాత్రము వీరపత్నియై రావణునకు పలుకుల వీరగంధము పూసినది. రావణుని భీరుత్వము గాంచిన ఆయమ వీరనారియగుటచే బహుధాపలవించినది.

మ. అకటా చాపవిశేషకౌశలము మాయాకృత్యపాండిత్యమున్
వికటాస్త్రావలి పెంపు దుర్దమ భుజావీర్యాదిసామగ్రియుం
బ్రకటాడంబర ఘోరసైన్యముల తుంభచ్ఛక్తియుంగల్గియూ
రక నీ మునివృత్తి నొందదగునే రక్షో గణాధీశ్వరా!

ఇంతటి పిరికివైన సీతనేల తెచ్చితి వనినది. రాముడనిన నెవరని తలంతు వనినది.

క. రాముడు సమస్త జగదభి
రాముడు గాంభీర్యధైర్య రాజితసుగుణో
ద్దాముడు దనుజానీక వి
రాముడు సామాన్యుడగునె రాక్షసనాథా!

మునిచందమువాని మునుపటి ధైర్య స్థైర్యములు పొందుమనినది. కానిచో సుపర్వులెల్ల నవ్వరే నిర్జరవైరీ! అని ప్రశ్నించినది.

మండోదరి పాత్రచిత్రణము రంగనాథరామాయణము ననుసరించియే జరిగినది. రావణ పాత్రచిత్రణము మాత్రము ప్రభ్రష్టమయినది.

మండోదరి రాముని మాహాత్మ్యము నెఱింగించు సన్నివేశము భాస్కరరామాయణమున సదర్థౌచిత్యసామర్థ్యముతో తీర్చిదిద్దబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీరాముడు విష్ణ్వవతారమని తెలుపుచు మత్స్యావతారమాదిగా రామావతారమువరకు యవతారమున కొకొక్క పద్యమును రచించిరి. రామునిగూర్చి మండోదరి -

శా. విశ్వామిత్రముఖంబు గాచుటకునై విల్లంది బాల్యంబునన్
విశ్వామిత్రపథంబు నొందిన మహావీరోద్ధతం దాటకన్
విశ్వత్రాణముసేయఁబూని సమరోర్విం గూల్చె, లీలాగతిన్
విశ్వాధ్యక్షుఁడితండు నీవెఱుగవే వీరోత్తమా గామణీ !

అని రాముని వీరోద్ధతమును వివరించి కర్తవ్యమును బోధించు రీతిని.

చ. శలభగతిన్ రఘూద్వహుని సాయక పావక హేతి రాశిలో
పలబడి కాల నేమిటికి భాసురరాజ్యము తోడ సీతని
మ్ముఁలఁ దగనిచ్చి సంసరణమోహము భోగములెల్ల మాని కా
నల మునివృత్తినుండుదము నాకిదిదోఁచినచొప్పు వల్లభా !

అని తనకు తోచిన చొప్పు వెల్లడించినది.

అంతనలో తనకు జనకు వరంబున మరణంబు జరయు చెందవు కావున తనకు దాపురింపు దీనస్థితి నావిధముగ వివరించినది.

చ. సరస మనోరథాధిగమశాలి విభీషణుభార్యయైన యా
సరమయు రాముపత్నియగు జానకియుందగఁ జెప్పుకృత్యముల్
పరుసడిఁ జేయగా వలయుఁబన్నుగ నోపననంగందు కిం
కరగతినుండఁ బాలయిసీఁ గర్మఫలంబులు దప్పిపోవునే !

మండోదరికిట్టి వరముగలదను విషయ మానందాధ్యాత్మ రామాయణము లందును గానరాదు. రంగనాథరామాయణమునుండి ఈగాథ భాస్కరరామాయణమున చోటుచేసికొనినది.

మండోదరి మనోవేదన నెఱింగిన రావణుడు, రాముడు విష్ణు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వసియు సీత శ్రీలక్ష్మి యనియు తెలిసియే ముక్తికాంతా పరిణయము నకై తాను యుద్ధసన్నద్ధుడనైతినని ప్రత్యుత్తరమిడుట ఆనందాధ్యాత్మరామాయణాను సారముగ సాగినది.

మండోదరిపాత్రము రావణునితోడి సంభాషణకు వెనుక యుద్ధభూమిలో భర్త్రు వియోగినియై విలపించు స్థితియందే పాఠకుల కగపడును. అట్టి సందర్భమున రావణుని యౌన్నత్యమును తలచుకొని తలచుకొని పొరలి పొరలి శోకించుటేగాని మండోదరి మరియొకమాట పలికినటుల వాల్మీకమునగాని ఇతర రామాయణములందుగాని లేదు. కాని భాస్కరరామాయణమున కులద్రోహి, భ్రాతృహంతకుడునగు విభీషణునితో మండోదరి సోపాలంభముగా సంభాషించినతీరు సందర్భోచిత్యముతో నలరారుచున్నది.

ఆ. చాలుజాలు వగవఁగాలంబుగాదిది
లంకచేరె రాజ్యలక్ష్మిఁ గేరె
గౌఁతీఱె నెల్లకోర్కులు సమకూరె
దుట్టువాసె నింక దొసఁగులేదు

ఆ. అఖిలబంధుహితమైన రాజ్యముసేఁత
కంటె నరసిచూడఁ గలదెమేలు
యెడరువేచి చెఱచుసేవకుఁడగు వాని
కంటె మేలుసూవె కాలయముఁడు

క. దనుజాధిపుఁ జంపించితి
తనిసితివే సంతసంబు దలమయ్యెనయో
మనుజేశమిత్ర నీకిటు
గనియున్ దశకంఠుఁడేమి కీడొనరించెన్

నీకంటె కాలయముడు మేలన్న మండోదరినిగాంచి లజ్జావనత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వదనుండై విభీషణుడు పలుకక మిన్నకుండెనట భాస్కరుని విభీష ణుని స్థితియొక్క వికల్పము, విపన్నము ఇట్టిది.

తనకు కావలియున్న రాక్షసస్త్రీలను సంహరింతుననిన హనుమంతుని భాస్కరుని సీతవలదని వారించి 'తొల్లి యొక్క శార్దూలంబు విను చుండ భల్లూకంబు చేతం జెప్పంబడిన యదిగలదాకర్ణింపు' మనును. ఆకథారీతియెట్టిదో వర్ణింపబడలేదు. ఈప్రస్తావన కాధారమును గాన రాదు.

నాగపాశబద్ధులైన రామలక్ష్మణుల యొద్దకు యుద్ధరంగమునకు నారదుడేతెంచి గరుత్మంతుని ప్రార్థింపుమని బోధించి వెడలెనను విష యమొకటి యవాల్మీకము. యుద్ధమధ్యమున నిట్లు నారదుడేతెంచిన విషయము అధ్యాత్మరామాయణమున గలదు. భాస్కరరామాయణ మున నీ విషయము సుదీర్ఘముగ వర్ణింపబడినది. రాముని నారాయ ణుని యవతారమని చెప్పు సందర్భమున యవతారములన్నిటిని వర్ణించి యవియన్నియు నీ లీలావిశేషములే యని తెల్పెనట.

కాలనేమి వృత్తాంతాదులు రంగనాథరామాయణము ననుస రించియే యున్నవి.

కాలనేమి రావణుని పంపున మాయాతపస్వియగుట.

ధ్యానమాలి వృత్తాంతము

భరతుని దుస్స్వప్నములు

సంజీవనితో తిరిగివచ్చు హనుమంతుడు నందిగ్రామమున భరతునిగాంచి రాముడని భ్రమించుట.

భరతుడు సంజీవపర్వతము భూతమని భావించి చంపబోవగా అశరీరవాణి వలదని వారించుట.

మాల్యవంతాదులు హనుమంతు నడ్డగించుట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్రోణాద్రిప్రభ గాంచి రాముడు భీతిల్లుట

స్థూలజంఘాదిరాక్షసులతోడి హనుమంతుని యుద్ధము

రావణుడు శుక్రాచార్యునితో యోజించి పాతాళహోమముచేయ గడంగుట.

సరమ హస్తసంజ్ఞతో పాతాళబిలమును చూపుట - అంగదుడు మండోదరిని రావణుని యొద్ద కీడ్చితెచ్చుట - సీతను రామున కిచ్చి వేయుమని మండోదరి వేడుట - మండోదరి రాముని మాహాత్మ్యము నెఱింగించుట.

ఈపైన పేర్కొనబడినవన్నియు అవాల్మీకములు. రంగనాథ రామాయణానుసారముగ ఈ ఘట్టములు యథాతథముగ భాస్కర రామాయణమునను వర్ణింపబడినవి.

వీనిలో స్థూలజంఘాది రాక్షసులతోడి యుద్ధముమాత్రము రంగ నాథరామాయణమున మృగ్యము. తక్కుంగలవానికెల్ల ఆనందరామా యణమే ఆధారము.

ఖడ్గరోముడు, సర్పరోముడు, వృశ్చికరోములను రాక్షసులు వాల్మీకి రామాయణమున లేరు. వారి యుద్ధవర్ణనము ఈభాస్కర రామాయణముననేగాక, మొల్లరామాయణమునను వివరింపబడినది. ఈమువ్వుర సృష్టి యేమహనీయుని చేతిలో జరిగినదో తెలియకున్నది. వాల్మీకిరామాయణప్రత్యంతరములలో నెచటనైన ఈగాథకలదేమో !

అగ్నివర్ణునితోడి అతిదీర్ఘ యుద్ధవర్ణన మొకటి అవాల్మీకము.

రావణుని నాభీమూలమున నమృతభాండము గలదనియు నది బ్రహ్మదత్త వరంబనియు విభీషణుడు రామున కెఱింగించినవిషయము అధ్యాత్మ ఆనంద రామాయణముల ననుసరించి యున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాస్కరరామాయణము నందలి యవాల్మీక వృత్తాంతము
స్వరూప స్వభావము లిట్టివి. కొన్ని ఉన్నగోడు చెడకొట్టినవి, కొన్ని మెఱుగు పెట్టినవి, కొన్ని అధికప్రసంగ మనిపించుకొన్నవి. అన్నియు కలిసి కవితీసికొనిన స్వాతంత్ర్యమునకు సాక్షీభూతములగుచున్నవి.

నాలుగుచేతులుపడినను రచన నాతికఠినముగాక నాతిసులభము గాక పండితులు మెచ్చురీతిలో సాగినది. ఒకొక్క కవి రచనమున ప్రత్యేకము పరామర్శించుట కర్తవ్యము.

బాలకాండము రచన మల్లికార్జునభట్టునది. కిష్కింధ సుందర కాండములుకూడ నీతని రచనములే. రచనావిషయమున నీతడు తండ్రికి తనయుడనిపించురీతినే రచనగావించినాడు.

ఆందోళిత హృదయభావవ్యక్తీకరణము చేయుటలో నీతనినేర్పు గొప్పది.

విశ్వామిత్రుడు రాముని యజ్ఞరక్షణార్థమునకై పంప వేడినాడు దశరథుడు తల్లడిల్లినాడు. వాల్మీకి యిప్పట్టున వర్ణించినట్లే వాల్మీకి హృదయమును వ్యక్తీకరించురీతిని రచించినాడు మల్లికార్జునభట్టు.

క. ఉల్లము జల్లననెంతయు
దల్లడమందుచు విషాదతపుండగుచుం
బెల్లుగ భయమును బే(?)మయు
మల్లడిగొనమౌని జూచి మనుజేశుడనున్' /బాల. 18/

మనుజేసుడనినమాటలు ఎనిమిది కందపద్యములలో ఆంధ్రీకరించినాడు.

క. అఱువదివే లబ్దంబులు
నెఱయగమని సుతులఁగనని నెవ్వగచేతన్
మఱుగుచు జరమేనంగ్రి
క్కిఱియఁగఁ దఱి దప్పి సుతులనిట్లేఁగంటిన్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని తన సంతానాపేక్ష వేలవత్సరముల తపఃఫలమని వివరించినాడు.

క. రాముండగ్రితనూజుఁడు
రాముడు కులవర్ధనుండు రాముఁడు ప్రియుఁడీ
రామునిఁ బుత్త్రేఁజాలను
రామునినేఁ బాసి క్షణము బ్రిదుకఁగనోపన్ /బాల. 186/

క. పదియేనేఁడుల బాలుని
సదమలగుణుఁ గాకపక్షసంయుతు నిల్లే
నదయత్కఁ బుత్త్రేఁజాలను
సదయుఁడవగు రామువలన సంయమివర్యా /బాల. 187/

క. అక్షౌహిణి సామంతుల
నీక్షణమునఁ గొనుచు వేగమే వచ్చెదనా
రాక్షసుల కెదిరి నీమఖ
రక్ష యొనర్చెదను ధరను బ్రిదికినదాఁకన్ /బాల. 188/

అని తనఅక్షౌహిణి సైన్యమును తోడుపంపుదుగాని పుత్త్రిల నంపలేననెను చివరకు -

క. అక్కట నాశిశువెక్కడ
రక్కసులెక్కడ మహోగ్రరణ మెక్కడ నా
రక్కసుల గెలుచుటెక్కడ
నిక్కార్యము లేల పొసఁగు నిట్టిఁ గలఁవే /బాల 195/

అని ఆందోళితుడైనాడు. ఇఁక అగలేక 'మామీఁదఁగరుణసేయు సుధీమయ మద్గురుడ విష్టదేవత వరయన్' అని ప్రార్థించినాడు దశరథుడు. దశరథుని యీ పుత్రివాత్సల్యము నింత రమణీయముగా తీర్చినాడు మల్లికార్జునభట్టు.

ఇట్లు చక్కని తెనుగుమాటలతో చిక్కనిభావముల నందించుటే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
కాదు సంస్కృతాంధ్రముల సమ్మేళనామాధుర్యముతో తీగసాగినట్లు పద్యముల రచించునేర్పును మల్లికార్జునభట్టునకు కలదు. ఉదాహరణముగ -

ఉ. పార్థకటుధర్మమూర్తి వతిబంధురసత్యయశోధనుండ వి
క్ష్వాకు కులప్రసూతుఁడవు సమ్మతి నిచ్చెదనంచుఁ బల్కి నీ
చాకృతి నీకు బొంకుటదయర్హ్వమె బొంకిన సర్వధర్మముల్
వేకడ తేఱిపోవె యురువిశ్రుతకీర్తియు మాసిపోవదే
/బాల. 202/

సీతను రామున కర్పించుమని విభీషణుడు రావణుని కెఱిగించు ఘట్టమున సీత రావణుని పాలిటి మృత్యుదేవత యని చెప్పుభావమును సంస్కృత పదభూయిష్ఠముగ రచించి సంస్కృతరచనాపాటవమును వ్యక్తముచేసెను.

శా. నీకంఠార్పిత కాలపాశము శిరోనిర్ఘాతపాతంబు లం
కౌకస్సంచయకాళరాత్రి గళబద్ధోదగ్రకాలాహి క
న్యాకారాగతమృత్యువున్ జనక కన్యన్ వేగయొప్పించి లో
కైకత్రాణుని రామునిం గనుము నీకి బుద్ధిగాకుండినన్
/సుందర. 449/

వాలిని సంహరించిన రాముని గాంచిన తార హృదయావేదనను మల్లికార్జునభట్టు మహోన్నతముగ చిత్రించినాడు. నిష్కారణముగ తనపతిని సంహరించిన రాముని తార క్షమింపలేకపోయినది. నిష్కారణముగ నన్ను నాపతినుండి దూరముచేసిన కారణముగ నీవు సీతకి దూరముకావలసినదే అని శపించినసేగాని ఆమె శోకతప్తహృదయము చల్లారలేదు. తార ఇట్లు శపించుట మఱియే రామాయణమునను కానరాదు. తార దుఃఖతీవ్రత నిట్లు మలచినది మల్లికార్జునభట్టు.

మల్లికార్జునభట్టు కవిత పలువురు మెచ్చినది. తాటక వర్ణనమున నీతని పద్యము పండితలోకము మెచ్చినట్టిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉ. పాటితదుష్టసత్త్వ వనవాటక నిద్ధబలావరుద్ధశృం
గాటక గ్రంధిలభ్రుకుటిగాఢలలాటకఁ ఘూర్ణితారకా
నాటక నాంత్రకాంచి పరిణద్ధశవప్రవతత్క్రిమిచ్ఛటా
కీటక రక్తసిక్తము ఖేటకఁ దాటకఁ గాంచిరయ్యెడన్

/బాల. 250/

ఇందలి 'టక' లు అనువృత్తమై తాటకరూపమును పాఠకుల కందించినవి.

భాస్కరరామాయణకర్తలలో కాండానుసారణమున కుమార రుద్రదేవుడు రెండవవాడు. ఇతడు రెండవకాండమగు అయోధ్యా కాండమును తెనిగించెను అయోధ్యాకాండ మొక్కటియే యీతని రచనము.

స్త్రీపాత్రచిత్రణముపై నీతనికి చూపెక్కువ. సుమిత్ర అరణ్య వాసమున కేగుతటి లక్ష్మణునితో సీతను తనకుమారుగా, అరణ్యమునే అయోధ్యగా, రామునే దశరథునిగా భావించుకొని సీతారాముల కొలువుమని చెప్పినది ఇది వాల్మీకమునను గలదు. కుమార రుద్ర దేవుడామెచే లక్ష్మణునకు మఱికొన్ని విషయములు చెప్పించినాడు.

ఉ. భూమితనూజముగ్ధ వనభూములఁబెక్కులు దైత్యమాయలు
ద్దామ బలాఢ్యుఁడై సుగుణధాముఁడు రాముఁడత నిద్రవోవుచో
నేమరకెప్డు నీవు శరమేర్చి యధిజ్యశరాసనుండవై
సేమమెఱింగి యుండుమని చెప్పెఁ బదంపడి సీత్రమొక్కినన్

/అయో. 101/

దైత్యమాయలనుండి ముగ్ధురాలగు సీతను గాచుమని సుమిత్ర ముందే హెచ్చరించినది. రాముఁడు నిద్రవోవునపుడు అధిజ్యశరాసు డవై ప్రమత్తుడవై యుండ మని ఆదేశించినది. సుమిత్రయిట్లు సీతా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాముల క్షేమమునకై తన పుత్రునకు ఇన్నివిధముల జాగ్రత్తలు చెప్పినది.

సుమిత్రవలెనే సీతకూడ ఇతని లేఖినిలో చక్కనిమాటకారి యైనది. తల్లి, కౌసల్య, సుమిత్ర మున్నగు అత్తలుచెప్పిన బుద్ధులే అనసూయయు చెప్పగ సీత ఆమెతో -

ఉ. నావుడుఁబత్నికిం బతియనమ్మినబంధుఁడు నిష్టదైవముం
గా వివరించి మజ్జనని గారవ మారఁగ మున్నుసెప్పెనా
కీ విధ మత్తగారుఁ గృపయేర్పడ నానతియిచ్చి రిప్డు మీ
చే విని ధన్యనైతి విలసిల్లె మనంబు మహాతపస్విని!

/అయోధ్య. 295/

అనసూయను 'మహాతపస్వినీ' అని సంబోధించుటలోనే సీతకామెయెడలగల భక్తిభావము వ్యక్తమగుచున్నది.

యుద్ధకాండమున వానరులు లంకను గాల్చుట వరకు గల ఘట్టము భాస్కరుని రచనము. హనుమంతుడు సంజీవినిని తెచ్చు ఘట్టము తరువాతిఘట్టమిది. అటునుండి రామపట్టాభిషేక పర్యంతము అయ్యలార్యుని రచనము.

చ. అమర హుళక్కిభాస్కరమహాకవి చెప్పఁగనున్న యుద్ధకాం
డము తరువాయి చెప్పెఁ బ్రికటుప్రతిభాషణుఁడప్పలార్య స
త్తమ సుతుఁడయ్యలార్యుఁడు గృతస్థితి నాద్యులు మెచ్చునట్లుగా
హిమకరతారభాస్కరమహీవలయు స్థిరలక్ష్మి చేకుఱున్

/యుద్ధ. 2683/

అయ్యలార్యుని కవిత, కుమారరుద్రదేవుని, మల్లికార్జునభట్టుల కవిత్వముకంటె ప్రౌఢమయినది. వివిధకల్పనము లితని రచనలో కానఁనగును. యుద్ధకాండమగుటతో రచన ఓజోగుణ ప్రధానమైనది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈతని కల్పనమున కొక ఉదాహరణము.

రావణుని యొక వృక్షముతో పోల్చి రాముడను హస్తి విఱిచెనని వర్ణించెను.

శా. సారస్కంధము శౌర్యమూలము విరాజద్బాహుశాఖంబు దు
ర్వారోదారధృతి ప్రవాళమతి దీప్తత్కోపపుష్పంబు దా
పారంభైకఫలంబునై పరగుదైత్యాధీశ వృక్షంబు దా
నీరూపంబున రామహస్తి విఱిచెన్ హేలాసముల్లాసియై
/యుద్ధ. 2199/

అయ్యలార్యుని శయ్యావైయ్యాత్యమునకు, భావసంపదకు మచ్చుతునక యు అనంతరకాలమున పోతనకు ఒరవడి యు అయిన పద్యము —

సీ. మందారభూజంబు మఱగినభృంగికిఁ
బిచుమందశాఖిపై బేఁటుగలదె
లలిమానసంబున మెలఁగెడు హంసికి
వెలయఁబల్వలముపై వేడ్కగలదె
మలయద్రుమంబున మలయుభుజంగికి
బర్బురతరుపై వలపుఁగలదె
భాస్కరోదయమున భాసిల్లుపద్మిని
కిందుకర స్పృష్టి నెలమిగలదె
రాజితానేక సద్గుణారామ రామ
ధర్మపాలన పరమ నీధర్మపత్ని
యైనసాధ్వికి సీతకు నన్యునందు
గూర్మి యేచందమున సమ కూడునయ్య /యుద్ధ. 2401/

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పోతన్న 'మందారమకరంద మాధుర్యమునదేలు మధుపము' అయ్యలార్యుని ఈమందారభూజమున మరగిన భృంగికి దాయాది.

ఆంజనేయుడు సీతారాములకు చేసిన ఉపకృతి శ్రీరాము డెం జేసినను ఋణము తీరనట్టిది. కాని ఆభక్తుడు ఫలాపేక్షికాడు. అయ్య హనుమానునియెడల సీతమ్మకుగల సద్భావము కొలలేనిది. అభ్యా మును అయ్యలార్యు డత్యంత మనోహరముగ తీర్చిదిద్దెను.

చ. పతిహితముం బ్రతాపము నుపాయము శౌర్యము ధైర్యమున్ సమి
హితకరణ క్షమత్వము నహీన జవంబుఁబరాక్రమంబు నం
చిత వినయంబునీతియు వశిత్వముఁ దేజమునీకయొప్పు మా
రుతసుత నీకు ధారుణి నొరుల్ సరివత్తురెవారె మెత్తురే.

సీ. నీకతంబునఁగాదె నృపకులాధీశ్వరుం
డెలమి నావృత్తాంతమెల్లఁ దెలిసె
నీప్రసాదమునఁగాదె నెరయంగ సౌమిత్రి
ప్రాణముల్ భూపతిపడయనేర్చె
నిండి దైవాటీన నీదయచేతఁ గా
పరఁగనేఁ జావక బ్రతికియుంటి
దుస్తరంబైన పాథోరాశియెవ్వడు
నీవుదప్పఁగ దాటనేర్చువాఁడు

రమణనీవను యానపాత్రమునఁ జేసి
భూతలేశ్వరుఁ డాపదంభోధి దాఁటె
నెన్నిచూచిననీ ఋణమెట్లు దీరు
ఘనయశోధామ మాకేడుగడయు నీవ /యుద్ధ. 2300/

ఈరామాయణమునకు భాస్కరరామాయణమని పేరు భాస్క రుని రచనమగుటచే వచ్చినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అరణ్యకాండము, యుద్ధకాండమున కొంతభాగము భాస్కరుని రచనలు. రామాయణమున కరుణరసప్రాధాన్యముగల కాండము అరణ్యకాండము సీతానువిద్ధమగు శ్రీరాముని వియోగదుఃఖమునకు అరణ్యకాండము రంగస్థలము. రామాయణకథకు మార్గము మలుపు ఇక్కడనుండియే ఏర్పడినది భాస్కరుడీ కాండమును పరువమిూర రచియించినాడు.

త్రిదండి వేషధారుడై రావణుడు సీతనపహరింప వచ్చినాడు. పర్ణశాలాభ్యంతర ప్రదేశమున సీత యున్నతెఱగును భాస్కరుడు వర్ణించినతీరున సీతామానసికాందోళనము శారీరకస్థితియు సువ్యక్తమగుచున్నవి.

మ. హరిణంబిక్కడ కేలవచ్చె విభునే సల్లేల పొమ్మంటినా
ర్తరవంబేక్కిఁ బుట్టె నట్టిమఱఁదిం దప్పాడినొప్పించి యీ
దురితంబేటికిఁ గట్టుకొంటి ననుచుం దోఁతెంచు కన్నీటితో
గరపద్మంబును నక్కుసేర్చి వగలంగందంగ నయ్యంగనన్

/అరణ్య. ద్వితీ. 84ప/

అట్టి మఱఁదిం దప్పాడి - అనుకొనుటలో సీతకు పశ్చాత్తాపము వెనువెంటనే కలిగినట్లును, 'అట్టిమఱఁది' ఎట్టిమఱఁదియో వివరింప లేనంతటి వినుతగుణాఢ్యుడనియు పాఠకుల కెఱిగించినాడు భాస్కరుడు. రావణుఁడపహరించుకొని పోవునెడ కూడ నామె -

శా. అన్నా! లక్ష్మణ! నిన్నుఁ బుణ్యనిధి నేనజ్ఞాననై పల్కితిన్
నన్నాపాపము వచ్చిముట్టుకొనియెన్ నాపాలి దైవంబువై
యిన్నిచుం బరిమార్ప వేగపఱతేవే నన్నురక్షింప మీ
యన్నం గ్రన్ననఁ జీరవే మగుడవే యత్యుగ్రశిఖుగ్రంబునన్

/అరణ్య. ద్వితీ. 111ప/

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'అత్యుగ్రశిఘ్రముగ' రమ్యని ఆమె ఆక్రోశనము. సీతస్థితి భాస్కరుడింకను నిట్లు వర్ణించుచున్నాడు.

ఉ. హాయను నోనరేంద్రియను హారఘుకుంజరనీవు వేగరా
వేయను నెంతదూరమునకేఁగితొకో యను నాయెలుంగు వి
తే యను విన్న నీశరము లితలలింతకుఁ దుఃఖించి వైవకు
న్నేయను గైకకోర్కి ఫలియించె బళియను దైవమా యను
/అరణ్య. ద్వితీయ. 112/

ఈభావము, రచనాతీరు తిక్కన అభిమన్యువధాఘట్టమును 'హా యను ధర్మరాజతనయాయను' అను పద్యమును తలపించుచున్నది రెండును దీనస్థితి యందలి రచనలే యగుట రచనారీతి రమ్యతకు యొప్పినది.

నేడు సీతయిట్లు వాపోవగా సేతుబంధనార్థమై వారధిగట్టున నిలి సిన రామునకు సీత ఈసముద్రమును గాంచి యెంతగా దురపిల్లినదో అనుభావము గల్గినటుల భాస్కరుని వర్ణన.

ఉ. ఏజనకాత్మజన్ దశరథేశ్వరుకోడల రామ భార్యఁ జం
డో జనలార యడ్డపడరో సురలార సురారి కంచునం
భోజదళాక్షి శైలవనభూములుఁ దాఁటుచు భీతినేఁగుచో
నీజలరాశిఁజూచి మదినెంతదలంకెనో యేమి సేయదున్
/యుద్ధ ప్రథమా. 41ప/

వర్ణనలతో కథాభాగములను జోడించి వర్ణించుటలో భాస్కరుని నేర్పు పూర్వకవులను మించునట్టిది. చంద్రోదయమును వర్ణించునెడ చంద్రుని తమ్మిలవిందు నిరూపించి -

ఉ. తమ్ములలోన నీవు నొకతమ్ముఁడవంచు విరోధితమ్మనిం
దమ్ముని నింద్రనందనుని దమ్ముని జూచినచూపుఁజూచిఁ గొ్ర
త్తమ్ముల తమ్ములైన కనుదమ్ముల నవ్విభు వేలలు సూచుచుం
దమ్ములఁ జూతునన్కరణిఁ దమ్ములవిందు దయార్ద్రదోచినన్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనంతరకాలమున వసుచరిత్రకారుని ఈ 'తమ్ము'ల శ్లేషకవితకు ఇది మార్గదర్శకము కావచ్చును.

రామునకు సుగ్రీవునితోడిమైత్రి ఆదినుండియు నున్నదికాదు. ఆపత్సమయమున నేర్పడినది. అయ్యు ఆమిత్రత్వము ఆదర్శపాత్రమయినది. సుగ్రీవుని సేన రామునకు బాసటయైనిలచినది. ప్రభువు మిత్రుని కార్యమును తీర్చుటయందా వానరులు అడ్డెకువచ్చిన గుఱ్ఱములు కాలేదు. కార్యనిర్వహణమున తత్పరులై యుండిరి. అదే చూపుతో నుండిరి. అదేకర్తవ్యముని మనసా భావించిరి. కావుననే వారునిద్రలో కూడ వారధినిర్మాణము పూర్తియైనట్లు కలగాంచిరి. పలవరించిరి. కపిసేన కర్తవ్యదీక్షను భాస్కరుడు వర్ణించినతీరుగొప్పది, సగము వారధికట్టుట పూర్తియైనది. అంతలో రాత్రియైనది. వానరసేన నిద్ర కుపక్రమించినది. అప్పటి వారిమనోభావమును గనుడు.

సీ. కలలోనఁ గొండలఁ గుల పర్వతంబులు
దెచ్చికట్టితిమని మెచ్చువారు
లంకనొచ్చితిమంచు హుంకారములు సెల్లఁ
గలవరించుచు బిట్టుతెలియువారు
వీచులతాఁకున నేచునర్ణవ రవ
మడఁగి పోవగ గుఱు పొడుచువారు
నిద్రమైఁ బెకలించునద్రుల గతిఁదోఁప
జూఁచి చేతులు బయలూఁచువారు

గాలరాచువారు వేలంబుచుట్టును
దిరుగువారు గిట్టయరయువారు
నిదురలుడిగి తరణికెదురు సూచుచునుండు
వారు నగుచు రజని పూరగింప

/యుద్ధ. ప్రథమ. 276/

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యుద్ధవర్ణనమున భాస్కరుని ప్రతిపద్యమును ఉదాహరణ యోగ్యము. భాస్కరుని కవితను భట్టుమూర్తి - 'సోముఁడు, భాస్కరుడు వెలయింప' అనిప్రశంసించి యుండెను. ఆమాట స్వభావోక్తియే అనిపించునట్టి కవిత భాస్కరునిది.

భాస్కరుడు ప్రసన్నరాఘవనాటకమందలి 'సౌమిత్రి ననుసేవ్యతామ్' అను శ్లోకమును ఆంధ్రీకరించెను. ఇది రంగనాథరామాయణమునను గలదు.

వాల్మీకి రామాయణమునకు ప్రౌఢమగు ఆంధ్రానువాదము భాస్కరరామాయణమని పండితుల అభిప్రాయము సత్యసమ్మతమైనది. అనంతరకాలమున ననేకములయిన చంపూరామాయణములు వెలసినవి. కాని ప్రౌఢకవిత్వమున నిదియే యగ్రస్థానము నంది యున్నది.

ఆంధ్రరామాయణ మహాకావ్యములలో బహుళ ప్రచారభాగ్య విషయమున భాస్కరరామాయణము తరువాత పేర్కొన తగినది మొల్ల రామాయణము. రెండును షట్కాండపరిమితములు కాని ఒకటి పెద్దది. వేఱొకటి చిన్నది ఒకటి పురుషరచనము. మఱియొకటి స్త్రీ రచనము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొల్ల రామాయణము

కౌసల్యానందవర్ధనుని శ్రీరామచంద్రుని కమనీయగాథను కావ్య గాన మొనర్చిన కవయిత్రిమతల్లి మొల్ల. ఆంధ్రసారస్వతముననే గాదు, రామకథాసారస్వతమునను కవయిత్రిగా మొల్లదే ప్రథమ స్థానము.

ఈమె కాలమునుగూర్చి ఆంధ్రవిమర్శక లోకమున భిన్నాభి ప్రాయములున్నను పూర్వకవి స్తుతియందు కవిసార్వభౌముడగు శ్రీనాథుని కీర్తించుటచే యీమె శ్రీనాథుని తర్వాతి కాలమునకు చెందినదని నిశ్శంకగా చెప్పవచ్చును. ఆమె కవిత్వమును చెప్పనేర్చి నది. 'గోపవరపు శ్రీకంఠమల్లేశు వరముచేత'. ఆమె తాను 'గురులింగ జంగ మార్చన పరుడును, శివభక్తిరతుడు బాంధవహితుడున్ గురుడాతు కూరి కేసయవరపుత్రిని మొల్లయనగవలినదానన్' అని తండ్రి గూర్చియు తన నామమును గూర్చియు చెప్పుకొన్నది.

శయ్యలు, రీతులు, సమాసములు, పదములు, భావార్థములు, అలంకారములు ఛందోవిలక్షణములు నిఘంటువులును నేమియు ఎఱుగను శ్రీకంఠమల్లేశు వరముచేతనే కవిత చెప్పితిననినది. అవి యెల్ల ఆమె యెఱుగనన్నను ఆమె కవిత అవియెల్ల ఆమె యెఱుగుననియే చాటు చున్నది. 'చెప్పుమని రామచంద్రుడు సెప్పించిన పలుకుమీద' ఆమె రామకథను చెప్పనది. కవిత యెట్లు చెప్పవలెనో మొల్ల వివరించినది. కొందరి భావములు వివరణవరకే పరిమితమగుచుండగా, మొల్ల తన కవిత్వము తనభావములకు ప్రయోగశాలగా చూపినది.

సంస్కృతమును తెనుగుజేయుతరి తమఃద్య మెఱయ ఘనమగు సంస్కృతము చెప్పుట రుచికాదనినది. 'తేనెసోక నోరు తీయనయగు రీతి, తోడనర్థమెల్ల! దోపకుండ, గూఢశబ్దముల గూర్చిన కావ్యమ్ము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూగచెవిటివారి ముచ్చటగును - అనగా కవిత తేనెసోకిన వెన్న వెంటనే నోరుతీయనగు చందమున : నుటజోడనే అర్థస్ఫూర్తి గలిగి మధురముగ నుండవలయునేగాని, గూఢార్థములతో నిండినయెడల అది మూగ, చెవిటివారి ముచ్చట యగును. కవి నిర్దేశించిన గూఢార్థమును పాఠకుడు గ్రహింపలేకపోగా అది మూగ, చెవిటివారి ముచ్చటగాక మరేమి? గూఢార్థములు వలదనుచు ఆమె సామెతలందముగా గూర్చిన కావ్యమున కందమనుచున్నది. కందువమాటలతో సామెతల గూర్చి చెప్పిన అది తెనుగునకు పొందైరుచియై వీనులవిందై కానిపించునని ఆమె మాట.

కవితా విషయమిట్లుండ కథావిషయమునను ఆంధ్రవాఙ్మయమున చిన్న ప్రశ్న ముదయించి యున్నది. రామకథామధువు మెట్టిదోకాని కవివాచ్యులందరకు నది కావ్యవస్తువైనది. రామకథకు శ్రీకారము చుట్టిన ఆంధ్రకవులు - పెక్కు రామాయణము లుండగ తాము రామాయణరచనకు పూనుకొనుటకు కారణమును ప్రత్యేకముగ పీఠికలలో చెప్పుకొనుచి వచ్చిరి. మొల్లయు అది రఘురాము చరితము ఆదరముగ వినిన క్రొత్తయై లక్షణసంపాదమ్మై పుణ్యస్థితివేదమ్మై తోచినది. అందులకే చెప్పుచుంటిని కానిచో వెట్టినెచెప్పన్? అని ప్రశ్నించి వదలినది. వేదమ్మై తోచిన రామకథ నామె సాదరముతో చెప్పినది. తెనుగు సాహిత్యమున వందలకుమించిన రామాయణములున్నవి. మొల్లకు పూర్వమే ప్రసిద్ధకవులగు తిక్కన, బుద్ధారెడ్డి, ఎఱ్ఱాప్రెగడ, భాస్కరుడు మున్నగు కవులు రామాయణములు వ్రాసిరి. మొల్లకు తరువాత శతాధిక రామాయణములు పుట్టినవి. వీనియందెల్ల మొల్ల రామాయణమున కొక ప్రత్యేకత గలదు

అల్పాక్షరముల అనల్పార్థ రచనమామె సొత్తు పూర్వరామాయణములలో ఆమె రచనము చిన్నది. చిన్నదయ్యు అది కవితా విషయమున మిన్న. సంక్షిప్తమయ్యు సమగ్రమయిన రామాయణమామెది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గత శతాబ్ద్యంతమువరకు ఆమె రామాయణము వీధిబడులలో ప్రత్యేక పాఠ్యగ్రంథముగ నుండెడిది. సంక్షిప్తమయ్యు సమగ్రమగు దాని రూపమే దానికి ఆ గౌరవమును కలిగించినది

పెక్కు ఆంధ్రకవులవలెనే మొల్ల పూర్వరామాయణమునే వ్రాసెను. ఉత్తర కాండకథ నామె ఎత్తుకొనలేదు. ఒక్కొక్క కాండ కొక్కొక్క ఆశ్వాసము చొప్పున వ్రాయుచు యుద్ధకాండము మాత్రము రెండాశ్వాసములుగ వ్రాసినది. యుద్ధవర్ణన స్త్రీల కవితలో రాణించినది. మొల్లరామాయణముననే. రావణుడు యుద్ధరంగమున కేగుతటి రావణుని సన్నాహమునొక చూర్ణికలో వర్ణించి ఔచితిని పోషించినది. గద్యప్రభేదమగు చూర్ణికనిట్లు యుద్ధవర్ణనలలో వాడుకొనుట ఆమె సర్వజ్ఞత్వమునకు నిదర్శనము.

క్రియాపదముల వాడుకలో కవితకు జీవమునుతెచ్చు పద్ధతి మొల్లది

దనుజకాంతలు తనను ధిక్కరింప దిక్కు లేదని దుఃఖించు సీతకు వినిపించునట్లు వృక్షముపైనుండి ఆంజనేయులు – 'ఉన్నాడులెస్సరాఘవుడు' అనుచు రాముని యోగక్షేమముల తెల్పి జీవమును దెచ్చినాడు. ఉన్నాడు అనుటలో, లెస్సరాఘవుడు అనుటలో ఔచితి ఆహా అనిపించునట్టిది. రాఘవుడుండిన చాలదు. లెస్సగనుండవలె అట్టితటికదా యుద్ధముచేసి సీతను రక్షించుట.

అట్లే సీతాన్వేషణమునకై ఏగివచ్చునెడ శ్రీరామునిగాంచి ఆంజనేయుడు 'కంటిన్ జానకి పూర్ణచంద్రవదనన్' అని మొదట 'కంటిన్' అను క్రియాపదమును చెప్పి ఆవెనుక 'జానకి' అనినాడు. జానకి అని మొదలిడినచో కనబడినదా, లేదా – అవ్యవధియు భరించలేని స్థితిలో రాముడున్నాడు. కావున 'కంటిన్ జానకి' అని వెనువెంటనే ఆజానకి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సజీవురాలా? కాదా? అను సంశయమునకు తావులేకుండ 'పూర్ణచంద్ర వదనన్' అని పలికినాడు. ఈరీతి పదములకూర్పు ఆనాతికే చెల్లినది.

వర్ణనావిషయమున మొల్లదొక ప్రత్యేకపద్ధతి. వెన్నెల వికాసము నామె వ్యంగ్యముగా చెప్పినది. చూడుడు - తెలుపునకు ప్రసిద్ధి కెక్కినవారితో పోల్చి పద్యమును నడిపినది.

'నారదులైరి సన్మునులు, నాకమహీజములయ్యె భూజనుల్
శారదలైరి భామినులు, శంకరశైలములయ్యెగోత్రముల్
పారదమయ్యెనీరధులు, పన్నగనాయకులయ్యెనాగముల్
వారిదవర్గమెల్లసితవర్ణములయ్యెను బండు వెన్నెలన్'

మునులందరు నారదులైరి. భూజములెల్ల కల్పవృక్షములైనవి. భామినులెల్ల శారదలైరి, శైలములెల్ల కైలాసములైనవి, నాగలెల్ల శేషులైరట

వర్ణనావిషయముననే గాక పాత్రపోషణమునను మొల్లది ప్రత్యేకమైన పద్ధతి.

రావణుడు సీతతో 'కూరగాయలుకూడుగాగుడుచునట్టి రాము డేరీతి లంకకు రాగలండు' అనుచు రామునికంటె తాను అధికుడననిన రావణునితో సీత 'కూకటి కురులుకూడక మున్నె తాటకను సంహ రించినాడు. గాధేయుక్రతువు రక్షించినాడు. రాజులెల్ల త్రవేలజూపగ లేని విల్లు విఱచినాడు. నిన్నమొన్న ఖరదూషణాది రాక్షసుల నుగ్గ డించినాడు. మాయామృగమును సంహరించినాడు.

'అట్టి రామునకీ యబ్ధియనగ నెంత
లంకయననెంత దనుజులపొంక మెంత
నీవనగనెంత నీలావు చేవయెంత
చెప్ప నేటికి నీవెచూచెదవుగాక'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని సమాధానము నిచ్చినది. రాముని పరాక్రమమునకు లంకయన నెంత. నీలావు చేవయెంత అనుటలో వ్యక్తము చేసినది. తేటతెనుగు పదములు వీనులవిందై అర్థగాంభీర్యమును కూర్చుచున్నవి.

కందువమాటల నందముగా సామెతల కూర్చవలెనని మొల్ల పెక్కు సామెతలను సందర్భోచితముగ ప్రయోగించి సామెతలప్రయోగము కావ్యమునకెంత దీప్తి కలుగజేయునో చూపినది. తెలుగు పలుకుబడి నుడికారము అడుగడుగున జాలువార్చినది. దయ్యాలకు బలివెట్టుద, కన్నుగీటుల, వెన్నతోబెట్టినవిద్య. కంటిలో నెలుసు మున్నగునవి కొన్ని కోకొల్లలు. విమర్శకులామె రామాయణమును గూర్చి 'మొల్ల పలికెజాజిమల్లెరీతి' అనెదరు. ఆమాటలు ప్రత్యక్షరసత్యములు ఈకావ్యమున ప్రతి పద్యమును మొల్ల సుగంధమును సంవాసించునదియే. ఈ సుగంధమునెల్ల వాల్మీకి కవితాగుచ్ఛములనుండియే ప్రసరించినవయ్యు ఎడనెడ సహజగంధముల నీనుచు సొంపుగులుకుచున్నవి.

రామాయణమునందిలి యేడుకాండలలో, అయోధ్యాకాండ, యుద్ధకాండ ఆకారమున పెద్దవి. అయోధ్యకాండను మొల్ల నలుబది మూడు పద్యములలో చెప్పినదనగా సంక్షిప్తముగా చెప్పుటలో ఆమె నేర్పు కొనియాడవలసినది. విషయమును వివరించి చెప్పుట సుకరము సంక్షిప్తముగ చెప్పుట దుష్కరము. మొల్లకు సంక్షిప్తరచనము కొట్టినపిండి. మొల్ల సంక్షిప్త రచనకుదాహరణములు -

జనకుడు తెప్పించిన విల్లును గాంచి రాజులెల్లరు పలువిధముల దానియాకార భీకరత్వమును మనముల భీతిల్లిరని చెప్పుటకు మూలమున, ఆంధ్రీకరణములయందును సుదీర్ఘ వర్ణనలు కలవు. మొల్ల అపట్టున -

'విల్లా యిది కొండాయని తల్లడపడి సంశయంబు' నొందిరని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాత్రము వ్రాసినది. విల్లా? కొండా? అనుకొనుటలో దానిభీకర త్వము ఆకారము సుస్పష్టమగుచునే యున్నది.

ఆ సందర్భముననే పలువురు రాజులు విల్లు నెత్తుటకు వచ్చిరను భావమును 'బుజంబు బుజంబు దోపులాడగ' రాజులు వచ్చిరనినది. జనక మహారాజు ఆస్థానముననే బుజము బుజము త్రోసికొనిరనగా ఎందఱు వచ్చిరో తెలియుచునే యున్నది.

మాయామృగవర్ణనమున – 'ఒడలెల్లను బంగారము పొడలెల్లను రత్నమమితి బోలిన మెఱుపుల్' అని మాత్రమే వర్ణించి మాయలేడిని పాఠకుల మనోనేత్రమున గోచరమగునట్లు చేసినది. 'ఒడలెల్ల బంగారు మను తెలుగు నానుడి వాడినది. బంగారిమను శబ్దమచట సుందరముగా నున్నది.

సీతావియోగముతోడి శ్రీరాముని స్థితిని మొల్ల ఒక్కపద్యములో పాఠకుల కందించినది.

ఉ. కూరలు నోటికిన్ రుచులు గూడుటదప్పెను దుంపదూడఁ ం
గారముఁతోచె జిహ్వకున్ కమ్మనితేనెలు చేదులయ్యె గం
గారయెఁజిత్తమంతయును గంటికి నిద్రరహింపదయ్యె
గారమెలర్ప సీతఁబొడగానమిరామనృపాలమౌళికిన్'

కమ్మనితేనెలు చేదులగుట, చిత్తము కంగారగుటవంటి పలుకుబడులు అర్థమహితములు. ఆపలుకుబడి ప్రయోగదక్షత మొల్ల ప్రత్యేకత.

రావణుడు సీతతో, రాముడు సముద్రమును దాటివచ్చుట అసాధ్యమని చెప్పు సందర్భమునను చిన్నచిన్న తెలుగు పదములతో చిక్కని భావమును అందించినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంక(జేయనేరరీ(దంగనోపరు
కట్టలేరు చుట్టిపట్టలేరు
జలధిదా(టలావుచాలదు నరులకు
వచ్చుటెట్లు చెపుమ వారిజాక్షి

జలధిని దాటుటకు నరులకు లావుచాలదట. 'లావు' అనగా శక్తియను నర్థము. సముద్రమును వారు ఇంకజేయలేరు, ఈదంగలేరు, వారధి కట్టలేరు, చుట్టిరాలేరు. అని నరుల అశక్తతను రావణుడు చక్కగ వివరించినాడు.

తిరస్కార భావమును తెనుగున 'గి, గీ' లు వచ్చును. రాముడు గిముడు మొదలగునవి. ఆ ప్రయోగములతో మొల్ల యుద్ధకాండము నందలి పద్యము శ్రీరామునకు రావణుని శక్తియందుగల తిరస్కార బుద్ధిని వ్యక్తముచేసినది.

చ. హరి గిరి వహ్ని గిహ్ని(బ్రహ్మాయంతకు గింతకు దైత్యు గీత్యవా
ర్యురు గిరు గాడ్పు గిడ్పు ధనవల్లభు గిల్లభు రుద్రు గిద్రు సం
గరమున నోర్చినట్టి దశకంధర! నీకు జయింప వచ్చునే
సురనగ ధీరును గ్రరణశూరు బయోధిగభీరు రాఘవున్

శ్రీరాముని యుద్ధతీవ్రత నామె చిన్న ఆటవెలదిలో వివరించినది.

ఆ. వి టం(దొడుగుశరము వెడలెడు శరము
దిరుగమొలుచు తలలు(దెగిన తలలు
నెట్టివారికైన నెఱుంగంగ రాకుండ
రాము(డేయ(దొడ(గె రణములోన

రావణుని తలలు ఖండించుటే తడవుగా మొలచుచున్నవి. రాముడు బాణమెప్పుడువేసెనో, ఎప్పుడు శిరములు తెగెనో, ఎప్పుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొలచెనో ఎంతటి నిశితదృక్కులకయిన తెలియుటలేదట ఆవేశము నందుకొనుటకు కవితకును శక్తి లేదని చాటినది.

పునరుక్తి దోషములు లేక సమగ్రసంక్షిప్త రచనమునకు మొల్ల రామాయణము ఆద్యనిదర్శనము.

తెనుగున రామాయణకథ పద్యరచనలో చదువుకొన కుతూహల పడువారలకు టీకా నిరపేక్షము సులభసుందరము నగు రామాయణ మును సూచింపదలచిన ఆంధ్రవిమర్శకు లెవరయినను మొల్ల రామా యణమునే సూచింతురనుట తిరుగులేనిమాట.

ఆంధ్రకవులు చాలవఱకు రామాయణమును యథావాల్మీక ముగ రచించినవారు కారు. ఆనందాధ్యాత్మరామాయణగాథలను జన శ్రుతులలోని పుక్కిటిపురాణములను తమ కావ్యముల చేర్చిరి. మొల్లయు వాల్మీకిరామాయణమునే కాక ఆనందాధ్యాత్మ రామాయణ ముల ననుసరించినది. అందును మొల్ల రామాయణమున అధ్యాత్మ రామాయణానుసరణ మధికము. ఆయా రామాయణములలోని రత్న ములనెల్ల ఆమె ఏర్చికూర్చిన దనవచ్చును.

ఈ రామాయణమును నవాల్మీక వృత్తాంతములలో తొలుత పేర్కొనదగిన దీపాయసవిభాగవృత్తాంతము. అగ్నిపురుషుడు దశరథున కిచ్చిన పాయసపాత్రనుండి దశరథు డీక్రింది విధముగా భార్యలకు పంచియిచ్చినట్లు వాల్మీకి వచనము.

'కౌసల్యాయైనరపతిః పాయసార్ధందదౌతదా
అర్ధాదర్ధందదౌచాపి సుమిత్రాయైనరాధిపః
కైకేయ్యై చావశిష్టార్ధం దదౌపుత్రార్థకారణాత్
ప్రదదౌచావశిష్టార్ధం పాయసస్యామృతోపమం
అనుచింత్యసుమిత్రాయై పునరేవమహీపతిః
ఏవం రాజాదదౌతాసాం భార్యాణాంపాయసంపృథక్'/వా రా./

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాగములెట్లున్నను భార్యలు ముగ్వురకు దశరథుడే స్వయముగా నిచ్చినట్లు గలదు.

కాని మొల్ల రామాయణమున —

ఆ. పాయసమ్ము రెండుభాగముల్ గావించి
యాగ్రసతుల కీయ నందులోన
సగము సగము దీసి ముగుద సుమిత్రకు
నొసగి రంత నామె మెసవె బ్రీతి

కౌసల్య, కైకలకు మాత్రమే దశరథుడు పాయసము పంచినాడు. పట్టమహిషులగు ముగ్వురు భార్యలకును పుత్రార్థినియై పాయసము నీయక నిట్లేల చేసెనో యూహకందరాకున్నది. సహజముగ పురుషులకు చిన్నభార్యలపై పెద్దచూపు. అట్టి సందర్భమున మఱి దశరథుడిట్లు చేయుటకు కారణము కానరాదు. సూక్ష్మముగ నాలోచించిన నెక్కువ మొత్తము సుమిత్రకు ముట్టవలెనను దూరాలోచనతో పెద్ద భార్యలకు పంచియుండవచ్చును. తనతోడిదేయగు సుమిత్రకు పెద్ద రాణులిరువురు సమముగా చెఱిసగము పంచియిచ్చుట వారికి సపత్నీ మాత్సర్యము లేదను సంగతిని తేటతెల్లము చేయుచున్నది. ఈ విషయము నెఱింగినవాడు కావుననే దశరథుడిట్లు చేసినాడనుకొనవలె.

పాయసము పంపకము విషయము వాల్మీకిరామాయణమునను కొంత గజిబిజిగనే యున్నది. పాయసము మొత్తములో సగభాగమును కౌసల్యకిచ్చినాడు. ఇక మిగిలినది సగము మాత్రమే. ఆ సగములో సగము సుమిత్రకిచ్చి, మిగిలినది మఱల రెండుభాగములు చేసి, అందొక భాగము కైకకిచ్చినాడు. కైక కిచ్చినయంత భాగము మిగిలియున్నది. కౌసల్యకు సుమిత్రకంటె రెట్టింపు ముట్టినది. సుమిత్రకు కైకకంటె రెట్టింపు ముట్టినది. ఇక మిగిలిన భాగమును నెవరికిచ్చుటయా యని యాలోచించి నరపతి సుమిత్రకే యిచ్చెనట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈతటి సుమిత్రకు కైకభాగముకంటె మూడంతలెక్కువయినది. సుమిత్రకు కౌసల్యకంటె నొక భాగమే తక్కువ. కాని కైకకు సుమిత్రకంటె రెండు భాగములు, కౌసల్యకంటె మూడు భాగములు తక్కువయినవి. ఇట్టి పాయస విభాగము జరిగిననాడు కైక కలహమునకు రాలేదు. లోకమంతయు నంతగా నాడిపోసికొనుచున్న కైకేయి సహజముగ దుష్టురాలే యగుచో పాయస విభాగమునాడే ప్రళయము తెచ్చిపెట్టెడిది. దుష్టురాలు కాకపోవుటయే కాదు, రాజు చేయుపని యిదేమి యని ప్రశ్నించునదియు కాదు కైక. న్యాయమున కాపంకము విషయమై రాజును ప్రశ్నించుట కెవరికయిన నధికారమున్నది. కాని దశరథునిపై కైకకెనలేని గౌరవముండబట్టియే నాడు కిమ్మనకున్నది.

ఇట్టి పాయసవిభాగ ఘట్టము అధ్యాత్మరామాయణమున మారినది. ఆమార్పు మొల్ల రామాయణములోని కనువదితమయినది అధ్యాత్మరామాయణమున —

'కౌసల్యాయైనకైకేయ్యై అర్ధమర్ధమ్ ప్రయత్నతః
తతఃసుమిత్రా సంప్రాప్తా జగృధ్నుః పౌత్రికమ్చరుమ్
కౌసల్యాతు స్వభాగార్థమ్ 'దదౌతస్యై ముదాన్వితా
కైకేయీచ స్వభాగార్ధమ్ దదౌప్రీతి సమన్వితా'

అని గలదు. ఇందు కౌసల్య, కైకలకు దశరథుడు పాయసము నిచ్చునపుడు సుమిత్ర లేనందున, దశరథుడు డాయిరువురకే యిచ్చినట్లును, నంతలో సుమిత్ర రాగా కౌసల్య, కైక తమతమ భాగములలో సగభాగములను సంతోషముతో సుమిత్రకిడినట్లును గలదు. ఈకల్పనము వలన ప్రయోజనమేమియు లేకున్నను కల్పనము కమనీయముగనే యున్నది. ఆంధ్రదేశమునందంతటను నతివ్యాప్తిలోనున్నది మొల్ల రామాయణముని కథయే. ఏపౌరాణికుడు రామకథను జెప్పినను నాంధ్రదేశములోన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాధారణముగా నీరీతి విభాగమును చెప్పును. ఇంతియేకాక కౌసల్య భాగములోని భాగము భుజించుటవలన పుట్టిన లక్ష్మణుడు రామునకు సన్నిహితుడుగను, కైకభాగములోని భాగమును భుజింపగా పుట్టిన శత్రుఘ్నుడు భరతునకు సన్నిహితుడుగను మెలగుచుండిరను విషయము తెలుగునాట బహుధా వ్యాప్తిలోనున్నది. ఈవిషయ మధ్యాత్మ రామాయణమున గలదు.

హిందీ రామాయణమగు 'రామచరితమానసము'న నీపాయస విభాగము మఱియొకరీతిగా నున్నది.

'వేదివేల్పు ప్రత్యక్షమై ఓరాజా! ఈ హవ్యాన్నము యథా యోగ్యము భాగించి నీరాణులకిమ్మ'ని యదృశ్యుడయ్యెను. వెంటనే రాజు పిలిపింపగా కౌసల్యాదులు వచ్చిరి. అర్ధభాగమును కౌసల్యకు నిచ్చి శేషార్ధమును రెండుగ విభజించి నృపుడందొక్క భాగమును కైకేయికిచ్చెను. మిగిలినదానిని మరల రెండు భాగములుగ జేసెను. ఆరెండు భాగములలో నొక్కదానిని కౌసల్య చేతియందును రెండవ దానిని కైకేయిచేతియందునుంచెను. సుమిత్రకు తుదిభాగములను కౌసల్యయు, కైకేయియు ప్రసన్నహృదయముల నిచ్చిరి'

ఇందు వాల్మీకరామాయణాధ్యాత్మరామాయణ విషయములు రెండును మేళవింపబడినవి.

ఇక ఆనంద రామాయణమున నీపాయస వృత్తాంతము విచిత్రరీతుల నడచినది.

ఆనందరామాయణమున దశరథుడు ముగ్గురకును సమముగనే పంచియిచ్చినాడు. కైక తన భాగమును విసరివేయగా 'అంజనాద్రి' పైబడి సువర్చలయను అచ్చరకు శాపవిమోచనమయ్యెను, ఆవెనుక కౌసల్య సుమిత్ర తమతమ భాగముల కొంత కైకకిడిరి. ఆంధ్రదేశ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మున కైకకు సుమిత్రాదులు పంచియిచ్చిన ట్లెచ్చటను లేదు. ఏ రామా యణముననైనను కౌసల్యకు రాముడు, కైకకు భరతుడు, సుమిత్రకు లక్ష్మణుడు, శత్రుఘ్నుడు అను పుత్రులున్నట్లే గలదు కాసియానంద రామాయణమున కైక కిరువురు పుత్రులు. లక్ష్మణుడొక్కడే సుమిత్రా నందనుడు. భరతశత్రుఘ్నులు కైక పుత్రులు.

మొత్తముపై నీపాయస విభాగము పరిశీలకులకుతూహలము రేపునట్లున్నది. తెలుగునాట వ్యాప్తిలోనున్న కథనే మొల్ల తనరామా యణమున పొందుపరచినది

యాగరక్షణార్థమై తోడితెచ్చికొనిన రామలక్ష్మణులను విశ్వా మిత్రుడు యాగానంతరము, మిథిలాపురమున జనకమహారాజు చేయు యజ్ఞమును జూచుటకై తోడ్కొనిపోయినట్లు వాల్మీకి రామాయణమున గలదు. మిథిలాపురమున కేగినవెనుక శివచాపమును రామునికి చూపు మని విశ్వామిత్రుడు కోరినట్లును గలదు. మొల్ల రామాయణమున

విశ్వామిత్రుడు రామలక్ష్మణుల సీతాస్వయంవరముననకే మిథిలకు తోడ్కొనిపోయినట్లు గలదు సీతాస్వయంవర వర్ణనమంతయు అవా ల్మీకమే.

స్వయంవరమునకు వివిధదేశాధీశులేతెంచినట్లు మొల్ల రచనము విల్లెక్కిడుటయే యుంకువయని జనకుడు సభలో పలుకుటయు నవా ల్మీకమే.

ద్రవిడ కర్ణాటాంధ్ర యవనమహారాష్ట్ర
రాజకుమారులు తేజమలర
బాండ్యఘూర్జర లాట బర్బర మళయాళ
భూపనందనులు స్ఫూర్తిమీఱ
గౌళకేరళ సింధుకాశ కోసలసాళ్వ
ధరణీశపుత్రులు సిరివెలుంగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మగథ మత్స్యకళింగ మాళవ నేపాళ
నృపతనూభవులు నెన్నికకునెక్క

మఱియు నుత్కల కోంకణ మద్రిపౌండ్రి
వత్స గాంధార సౌరాష్ట్రి వంగ చోళ
రాజ్యముల నొప్పుభప్పన్న రాజసుతులు
వచ్చిరక్కామినీ స్వయంవరమునకును

ఇట్లే జనకుడు -

7811

ఉ. కొంకకసావధానమతిఁగూర్చి వినుండిదెమత్కుమారికై
యుంకువసేసినాడ వివిధోజ్జ్వలమైన ధనంబు గానసీ
శంకరుచాపమెక్కిడి నసత్త్వఘనుండగు వానికిత్తునీ
పంకజనేత్రి సీత నరపాలకులార! నిజంబు సెప్పితిన్

చెప్పినట్లు మొల్లరామాయణమున వివరింపబడినది. స్వయంవరార్థమై విశ్వామిత్రుడు రామలక్ష్మణులను దోడ్కొనిపోయినట్లు ఆనందరామాయణమున గలదు.

'శృత్వా జనకా గేహే వైతత్కన్యాయాః స్వయంవరమ్
రామలక్ష్మణ సంయుక్తో మునిస్తమ్ నగరమ్ యయౌ'

/ఆనం. సారకా/

అధ్యాత్మరామాయణము విశ్వామిత్రుడు రామునితో జనకుని గృహమ నగల మాహేశ్వర చాపముచూచి వత్తమని చెప్పినటులగలదు.

రామాదుల వివాహమహోత్సవమునకు కౌసల్యాది యంతఃపుర స్త్రీజనము వచ్చినటుల వాల్మీకి రామాయణమున లేదు. అందేగాదు రంగనాథ, భాస్కర రామాయణములందును గానరాదు. అది రాచ మర్యాదయు గాదు. స్త్రీ యగుటచే కాబోలును మొల్ల కౌసల్యాది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
రాణివాసమును అరుంధతి మున్నగు పుణ్యస్త్రీలనుగూడ వివాహ మహోత్సవమునకు తీసికొని వచ్చినది.

'రామలక్ష్మణ భరతశత్రుఘ్నులకు వివాహ మహోత్సవము జరుపవలయుగావున వసిష్ఠాది ద్విజవర్యులను గౌసల్యాది కాంతాజనమ్మును నరుంధతి మొదలుగాగల భూసుర భార్యలను దోడ్కొనిరమ్మనియంపిన........' /మొల్ల. బాల 82వ/

వాల్మీకిరామాయణమున కైక అమాయిక, మంథర సుద్బోధానంతరమే యామె మనసుమారి దశరథునా వరము లడిగినది. కాని మొల్ల రామాయణమున మంథరపాత్రయే లేదు. పాత్రయే లేనిచో బోధ కవకాశమే లేదు. కైక తానే దశరథుని వరములడిగినది. వాల్మీకిమున కైక కోపగించి, అలిగి, కోపగృహమున బరుండి వివిధ రీతుల దశరథుని వేధించి చివరకు చల్లగా వరములు బయటపెట్టినది. కాని మొల్ల కైక -

వ. ఆరాత్రి రాజశేఖరుని చిత్తంబువచ్చునట్టుగా మెలంగి యాతడు దన్ను మెచ్చుటెఱింగి కైక యిట్లనియె -

ఆ. వసుమతీశ! నాకువరమిచ్చి తప్పుట
తగవుగాదుమీకుఁ దలఁపు లోన
మఱచినారదేమొ మన్నించితొల్లింటి
యీవులీయ వలయునీక్షణంబ

క. జననాథ! నాకుమారుని
వినుఁడీపట్టంబు గట్టి వేవేగనురా
ముని మునిఁగా ననుపుఁడుమఱి
వనమునఁబదునాలుగేండ్లు వర్తింపంగన్....'

ఇట్లు మక్కువతో వరములను వేడినటుల గలదు. మొల్ల రామా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యణములోని కైకను దశరథుడు నిందింపలేదు 'దిల్లపడి తల్లడిల్లు నలంబుగలంగి మునుంగిడి యచ్చేడియ పలికిన పలుకులకు మాఱాడ నోడి మిన్నకయున్న సమయంబున సుమంతుడేతెంచె' నని మాత్రమే మొల్ల వర్ణనము. కైక తన మనోభీష్టమును సుమంతుని కెఱింగించుట వెనువెంటనే రామచంద్రుడు వల్కలంబులదాల్చి లక్ష్మణుడు, భూపుత్రియుతోడ జనుదెంచి తలులకు నమస్కరించి యరణ్యవాసమున కేగినట్లు మొల్ల రచనము. శోక నిర్భర వృత్తాంతము నిట్లు సలలితముగ చెప్పియు చెప్పనట్లు చెప్పి విడచినది మొల్ల.

కైక వరములడుగుటకు కారణమేమియు మొల్ల వివరింపలేదు. అట్టివరముల నడుగుటకు కారణము కైకకు తెలిసినటుల గానరాదు. ప్రేమతో రెండు వరములడిగినది. రామునిపై ద్వేషముగాని, కౌసల్యపై మాత్సర్యముగాని యున్నటుల వర్ణితముగాలేదు. అకారణముగ నిట్లు వరముల నడిగించుటలో పరికరణశుద్ధిని మరచినది మొల్ల

అరణ్యవాసమున కేగుచు రామాదులు గుహుని గాంచి, వాని సేవలందుకొని గంగానదిని దాటింపుమని గుహుని కోరిరి. మహద్భాగ్యమని రాముని దాటించినాడు వాల్మీకి రామాయణము గుహుడు, కాని మొల్ల గుహుడు వెంటనే సుడిగొని -

'సుడిగొని రాముపాదములు సోకిన ధూళివహించి రాయియే
ర్పడ నొకకాంతయయ్యెనట పన్నగ నీతని పాదరేణుది
య్యెడవడి నోడసోక నిది యేమగునోయని సంశయాత్ముడై
కడిగె గుహుండు రామపదకంజయుగంబు భయమ్ము పెంపునన్'

శ్రీరాముడు రాతిని నాతిగజేసిన వృత్తాంత మానాటికి ప్రసిద్ధికెక్కినది. అకారణముగ ధూళిపడిన రాయి స్త్రీగా మారియుండ, కట్టతోచేసిన యీ ఓడ ఏమగునో యని 'భయమ్ము పెంపుతో రామపదకంజయుగమ్ము కడిగిన భాగ్యము గుహునకి అబ్బినది. కడిగించిన కీర్తి కవయిత్రికి దక్కినది.

ఈగాథ అధ్యాత్మరామాయణమున లేకపోలేదు. కాని తెనుగునకు కవయిత్రి గంటమునుండి జాలువారిన దీవిషయము.

'క్షాలయామి తవ పాదపంకజమ్ నాథదారుదృషతోః కిమంతరమ్
మానుషీకరణ చూర్ణమస్తితే పాదయోరితి కథాప్రథీయసీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాదాంబుజమ్ తే౽మలమ్ హికృత్వా పశ్చాత్పరమ్ తీరమనయామి
నో చేత్తరీసద్యువతీమలేన శ్చాంచ్చేద్విభో౽ద్ధికుటుంబహాని'

నీపాదములలో మానుషీకరణ చూర్ణమున్నదని వింటినను కల్పనము తెనుగునకు రాలేదు. పైకల్పనమే మరిరెండు చివుకులతో నానంద రామాయణమున గలదు.

'ఆదావహమ్ క్షాలయిత్వాపాదరేణూంస్తవప్రభో
పశ్చాన్నౌకామ్ స్పర్శయామి తవపాదౌరఘూద్వహ
నోచేత్త్వత్పాదరజసా స్పృష్టానారీభవిష్యతి
క్షాలయామితవ పాదపంకజమ్నాథ దారుదృషదోః
మానుషీకరణచూర్ణమస్తి తే ఇతికిమంతరమ్ లోకేహిప్రథీయసి
అస్తిమేగృహిణీ గేహే కింకరోమ్యపరామ్‌స్త్రియమ్'

ఆనందరామాయణమునందలి నావికునకు మరొక స్త్రీవెలసిన నేమిచేయవలయునను సమస్యకూడ తలయెత్తినది. ఈభావము తెనుగు రామాయణములలోని కనువదితము కాలేదు.

త్రిజటాస్వప్నవృత్తాంత మొకటి రామాయణకథ కాయువుపట్టు. క్షణములో నసువులు కోల్పోవ నిశ్చయమతియైన సీతకా స్వప్న వృత్తాంతము శ్రీరామరక్షయైనది. నిరాశా సముద్రమున మునిగిన సీత కాస్వప్నము గుండెనిబ్బరమును దెచ్చినది. త్రిజట రాక్షసియే కావచ్చును గాని, సీతపాలిటికి ఆమె దేవతయే.

ఈవృత్తాంతము వాల్మీకమున త్రిజట సీతకెఱింగించినటుల మాత్రమేగలదు. అందు త్రిజట స్వప్నవృత్తాంతము రావణునకుగాని, విభీషణునకు గాని శ్రుతి విషయమయినటుల గానరాదు. మొల్ల రామాయణమున కొలువుదీరిన రావణునితో విభీషణుడు సీతను రామునికిచ్చి సంధిచేసికొనుటయుచితమని చెప్పు సందర్భంబున త్రిజట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వప్నము నెఱింగించి యది యశుభసూచకమనియు హెచ్చరించినట్లుల గలదు.

త్రిజట స్వప్నవృత్తాంతము విభీషణుండెఱిఁగి యుండుట కవకాశ మెక్కువ. సీతపై విభీషణునకు భక్తి మెండు. భక్తియుతుడుగావున సీత యోగక్షేమముల నాతడు కంట కనిపెట్టియుండి యుండును. ఆకారణముగా స్వప్నవృత్తాంత మాతని కెఱుక పడినది. సందర్భము వచ్చినదిగదా యని యన్న కెఱింగించినాడు. సందర్భమునకు తగిన సంభాషణమది. విషయము నూతనము కాదు. కాని యాప్రస్తావన సందర్భశుద్ధిగా ప్రకరణ మధ్యమున పొదిగినది మొల్ల.

యుద్ధవిషయమై మంతా్రంగము మొదలయినది. విభీషణుడు సీతనిచ్చి చల్లగనుండుమని శతథా విన్నవించినాడు. రావణున కాహితము అనభిహితమయినది. మండిపడి విభీషణుని తెగవ్రేయబూనినాడు శాంతమవధారుదేవ యనుచు ప్రహస్తుడడ్డుపడినాడు. అట్టిస్థితిలో కుంభకర్ణుడు – 'అన్న కెదురాడనోపక, తమ్మునిఁ గాదనలేక గద్దియ మీద గూర్చుండియున్న యన్నకు [మ్రొక్కి నిదురగృహంబునకుం జనియె' నట. సర్వకాల సర్వావస్థల నిదురనే వరించు కుంభకర్ణుడు ఇంత రగడ జరుగుచుండ చేయునదిలేక చల్లగా తప్పుకొనినాడట. సుకుమార హాస్యస్ఫోరకమగు నీకల్పనము కవయిత్రి మొల్లది.

దుస్సహంబయిన యాగ్రహావేశుడయిన రావణుడు విభీషణుని తన్నినాడు. 'గద్దియమీద గూర్చున్న విభీషణుని వక్షంబు పగులం దన్నిన' ఈవిషయము రంగనాథరామాయణమున విపులముగా గలదు. ఆరామాయణమునుండియే మొల్ల రామాయణమున కెక్కియుండును.

లంకారాజ్యమును జేరుటకై వానరసైన్యము సముద్రముపై వారధి నిర్మించిన ఘట్టము. విశ్వకర్మపుత్రుడగు నళునిచే తనపై సేతువునిర్మింపజేయుమని సముద్రుడానతిచ్చిన ప్రకారము సేతునిర్మా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ణము జరిగినటుల వాల్మీకిరామాయణమున గలదు. సేతు నిర్మాణ మునకై సముద్రమున పడవైచిన శిలల నన్నిటిని తిమితిమింగలము మ్రింగి వైచినవనియు, నంత శ్రీరాముడు రత్నాకరుని ప్రశ్నింప, రావణుని యాజ్ఞమేరకి జలచరములీపని చేయుచున్నవనియు, నలుడు కట్టినగాని యీసేతువు నిలువనేరదుగావున నలునిచే గట్టింపుమని చెప్పె నటుల మొల్ల రచనము. నలునకీరాళ్ళను నీటిపై తేలింపగల వర మున్నటుల ఆనందరామాయణమున గలదు.

విశ్వకర్మ సుతశ్చాయమ్ వరోలబ్ధో ప్యనేనహి
ద్విజస్యజాహ్నవీతోయే శాలిగ్రామస్త్వనేనహి
త్యక్తస్తదాతేన శప్తః పాషాణావి తంష్యతి
త్వద్ధస్తాదితి శాపో యం వరఏవా త్రిసస్మృతి /ఆనం.సార./

రావణాజ్ఞానువర్తులయిన జలచరములట్లు సేతుభంగ మొనర్ప యత్నించుచున్నవను నీకల్పనము అవాల్మీకమే కాదు ఆనందాధ్యా త్మరామాయణములందును మృగ్యము. కల్పనము రమ్యమయినదే. రామకార్యములకు విఘ్నము చేయనెంచి జలచరములకిట్లు రావణుడు ఆదేశించుటయు సహజమే.

అవాల్మీక వృత్తాంతమగుటయేకాక, అవాల్మీకపాత్రలలో కాల నేమి యొకడు. ఈకాలనేమి వృత్తాంతము వాల్మీకిరామాయణపు ఇటా లియన్ ప్రతియందు కలదని మల్లంపల్లి వారిమాట. ఇట్లు ప్రత్యంత రములలో నుండుటయేకాక కాలనేమి వృత్తాంతము ఆనందాధ్యాత్మ రామాయణములందు బహుధా విస్తృతమై ప్రత్యేక ప్రబంధముగా తీర్చిదిద్దబడినది. మొల్ల రామాయణముననునీఘట్టము కవితాచమత్కృతితో రచింపబడినది.

సంజీవకరణికై ఆంజనేయులాయత్తుడగుచున్న వార్త తెలిసిన రావణుడు కాలనేమియను రాక్షసునియొద్దకేగి యెటులయిన మార్గ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మధ్యమున మారుతిని మట్టుపెట్టుమని యాజ్ఞాపించినాడు. తగనిపని యని రావణునకు విప్పిచెప్పినను కాలనేమి కాపని తప్పనిసరియైనది. కాలజ్ఞుడై మునిరూపముతో ఆశ్రమము నొకదానిని నిర్మించి ధ్యాన నిష్ఠతో మారుతి మార్గములో వేచియుండెను. త్రోవతెలిసికొనుటకై కాలనేమి యాశ్రమమునకు వచ్చిన హనుమానుని కాతిథ్యమిచ్చి విషోదకంబులను నీయబోవగా 'నాదాహమునకీజలము చాలవనిన హనుమానునకు నక్రపిహితమయిన సరస్సును చూపుటయు నక్రశాప మునుదీర్చి కాలనేమిని వధించి రామకార్యమును నిర్విఘ్నమొనర్చిన హనుమానుని ధైర్యసాహసములు రాక్షసుని కుతంత్రములు ఇందు దీర్ఘముగా వర్ణింపబడినవి. శాపవిముక్తురాలు ధ్యానమాలినిగా ఆనందా ధ్యాత్మ రామాయణములలో పేర్కొనబడినది. మొల్లయేలనో నామెను దేవకన్యకగనే పేర్కొనినది.

'ఆదిదేవకన్యయై యాకాశమున నుండి
తనదువృత్తాంతమంతయును జెప్పి' /మొల్లరామా. యు.ఆ.ప.74/

రామకార్య విఘ్నమొనర్చుటకై సంతతము మంతనమొనర్చు రావణుడు హనుమానుని మార్గమధ్యములో హతమార్చుటకై నిట్టి యేర్పాటుచేసియుండుట సహజము. సహజకల్పనమిది కథారీతికి పటు త్వము నొసగినది.

లక్ష్మణుడు మూర్ఛిల్లి ననాటిరాత్రి భ్రాతృవత్సలుడగు భరతుడు రామలక్ష్మణులు తైలయుక్తమయిన తలలతో బొరలాడుచున్నట్లు కల గనినాడట. అయిన వారట్లు ఆపదలలోనుండగా నిట్టిరీతి దుస్వప్నము గలిగినట్లు వర్ణించుట సహజసుందరము. ఈకల్పనము వాల్మీకి రామా యణములో మృగ్యము. భరతునిపాత్రకీఘట్టము మరింత మెఱుగు పెట్టినది. భరతుని స్వప్నవృత్తాంతము అవాల్మీకమేగాదు: ఆనందా ధ్యాత్మ రామాయణమునందును గానరాదు. రంగనాథరామాయణము నుండి యీఘట్టమిందు చోటుచేసికొని యుండవచ్చును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుస్స్వప్నదోష నివారణకై దానముల నొసంగుచున్న భరత భూవిభునింగాంచి మారుతి రాముడేయని యూహించి మరల సంతస రాముడిటకేల వచ్చునని శకించి వచ్చెడ మాల్యమంతు డెదుర్కొ టయు వానితోపోరి రామునివద్ద కేతెంచినట్లు మొల్ల కల్పనము. ఇదియు నవాల్మీకమే.

అనంద రామాయణమున భరతుడు ఆంజనేయుని చేతిలో ద్రోణాచలమును శరసహాయముచే పడవేయగా హనుమానుడు భ తుడే రాముడని సంభాషించినటుల గలదు.

'భరతేనశరం ముక్త్వా పర్వతోభువి పాతితః
భరతం మారుతిర్దృష్ట్వారామో యమితివిహ్వలః
ఉవాచమధురం వాక్యం కథమత్రసమాగతః
జితఃకింరావణేన త్వంరణమ్ త్యక్త్వాపలాయిత

....

....

తతస్తమ్ మారుతివృత్తమ్ సంశ్రావ్యరాఘవస్యతు
భరతేనేషుణాదత్తమ్ గిరిమ్ ధృత్వాయయౌపునః'

/సారకాండ, ఏకాదశ సర్గ/

ఇది ఆనందరామాయణ కల్పనము. అకారణముగా హనుమా నుని చేతిలో గిరిని పడవేయుట పేలవమయిన విషయము ఈరీతి కల్పనము అధ్యాత్మరామాయణములో కనుపట్టదు.

అంతకుమించిన మధురఘట్ట మొకటి మొల్ల తీర్చిదిద్దినది. సూర్యోదయముననే పూర్వమే సంజీవకరణిచే లక్ష్మణుని బ్రతికింప వలసియున్నది. కార్యార్థియై యేగిన మారుతికై క్షణక్షణము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యెదురు చూచుచున్నారు రామాదులు మూడవజామ గడచినది. తూర్పుదిక్కున మహాదీప్తి జాలములు పొడసూపినవి. సూర్యోదయ మగుచున్నదని తలంచి రాముడీరీతిని విలపించెను.

తే. మాకులంబున కెల్లను మహినిదలపఁ
దానెకర్తయై యుండియు ధర్మమగునె
యుదయ మందంగ మనుమఁడిట్లున్నయెడను
గౌసరిమట్టాలుఁబగవారిఁగూడవలెనె

ఆవెలుగు మహౌషధాచలంబు దివ్యదీప్తులు. ఓషధుల దివ్యకాంతులఁటిట్లు సూర్యోదయముగా భ్రాంతిపడెనని వర్ణించుట మనోజ్ఞము, ఈరీతికల్పనము వాల్మీకి, ఆనంద, అధ్యాత్మరామాయణములలో లేదు.

భానుని గూలనేసెదనిన రామునితో జాంబవంతుడు అదిమందుల కొండ దీప్తులని నివారించెనట. భాతృవత్సలుడగు రామభూపాలునకు భానుని రాకయంతటి క్రోధమును కలిగించుట సహజము.

ద్రోణాచలమును తెచ్చికొని ఔషధముల నుపయోగించుకొని దానిని తిరిగి యథాస్థానమున చేర్చుటయే రామాయణ కవులకు పరిపాటి. కాని మొల్ల అంత ప్రియాసతో తేబడిన ద్రోణాచలమునందలి విశేషములను వివరించి ద్రోణాచలమును గౌరవించినది.

వ. రామచంద్రుండతనిం గౌగలించుకొని సుషేణుం జూచి నీవిందలి దివ్యౌషధంబుల వలన సౌమిత్రి ప్రాణంబులు తేర్పుమనిన నయ్యధిపు నాజ్ఞశిరంబునదాల్చి వనచర సహితుండై పర్వతంబెక్కి తొల్లి దేవతలమృత పానంబుచేసిన తావును నారాయణుండు మోహిని రూపంబున నమృతము పంచునప్పుడు సూర్యచంద్రుల నడుమ నిటికిన రాహువు శిరంబు దున్చిన తావును బలిచక్రవర్తి యాగంబుచేసిన తావును రాక్షసులు జన్మించిన తావును శంకరభగవానుండు పర్వత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజు కూతును బెండ్లియాడిన తావును వానరులకుం జూపుచు నగ్గిరి దక్షిణంబుపైనున్న యౌషధంబులు గొనివచ్చి ప్రయోగింప .... ఇత్యాదిగా సాగినది. ద్రోణాచలము నిట్లుపయోగించుకొనుట తక్కిన కవులలో జరుగలేదు.

లక్ష్మణుని మూర్ఛాగతుని చేసిన రావణుడు శుక్రానుమతిని పాతాళహోమము చేయ మొదలిడెను. తన యన్న హోమము పూర్తి చేసిన గెలువనసాధ్యుడని విభీషణుడు రామున కెఱింగించినాడు. రామాజ్ఞ గైకొని కపులు హోమస్థలమునకేగి రావణుని పరిపరివిధముల గేలిచేసిరి. ఎన్ని విఘ్నములు గావించినను హృదయ జ్ఞానము వదలక మంత్రంబుచొప్పువడి తప్పక లోచెదరక రావణుడు వ్రేల్చుచుండెను. ఆసమయమున వాలి నందనుడు 'అంతఃపురమునకుబోయి యందున్న మండోదరిని జుట్టుపట్టి యీడ్చుచు బరువును గొనివచ్చి దశవదను ముందఱనిలుప నక్కాంత దుఃఖాక్రాంతయై తనకాంతున కిట్లనియె -

తే. రామచంద్రుండె యాదినారాయణుండు
గపులె దేవతలని నీకు గనంబడంగ
నెల్ల వేళల నేఁజెవినిల్లు గట్టి
విన్నపముసేయ నామాట వినకపోతి

....

క. రాముని దూతలు నన్నును
బాములు వెట్టగఁజూడఁబండువె నీకున్
నామానము గాపాడని
నీమానుష మేటికిపుడు నిర్జరవైరీ

ఉ. ఈమునివృత్తి కన్న దనుజేశ్వర రామునితోడ నేఁడు సం
గ్రామముసేసిగెల్చి ననఖండ రమావిభవంబు గల్గునా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామునిచేతఁ జచ్చిన స్థిరంబగు మోక్షముగల్గుదాని కై
యేమిటికింత దైన్యమిసి యిచ్చదలంపుము రాక్షసేశ్వరా

వ. అని అనేక విధంబులుగా దీనాలాపంబులాడుచు వెక్కి వెక్కి యేడ్వంగ నిలజ్జించి మహోగ్రాకారుండై లేచి దగ్ధశేష కాండంబులచే వానరవీరుల కరంబులు శిరంబులు .... మొత్తినన్ పఱచివారు....

ఈరీతి కల్పనమంతయు నవాల్మీకము. వాల్మీకి రావణుడు రణ భీరువుగాడు. కుతంత్రుడును గాడు. రూపుదాల్చిన వీరుడేగాని, ముక్కుమూసికొనిన యోగికాడు. వాల్మీకి దృష్టిలో రామరావణ పాత్రలు ప్రత్యేకముగ తీర్చబడినవి. ఆతీరు ఆయనకే చెల్లినది. తరు వాతి సంస్కృతకవులకు గాని ఆంధ్రకవులకు గాని ఆరీతి పాత్ర చిత్రణ పట్టుబడలేదు.

విభీషణుడిట్లు ఇంటిగుట్టును వెలువరించినట్లును వాల్మీకి రామా యణమున లేదు.

అధ్యాత్మరామాయణమున నీవిషయము విపులముగ వర్ణింప బడినది.

రావణపత్ని మండోదరిపాత్రకుగల ప్రాముఖ్యము వాల్మీకి రామాయణమున చాలతక్కువ. ఆమెపాత్ర స్వరూపస్వభావముల నెఱుగుట కైన నందు వీలులేదు. కాని యాంధ్రరామాయణములందు మండోదరిపాత్రకొక విశిష్టస్థాన మొసగబడినది. వీరనారిగా ఆమె విన్నాణము నెఱపినది.

తనను కపులవమానింపుచుండ చూచి సహించురావణునితో మండోదరి పలికిన పలుకులలో నొక ప్రక్క రాముని మహత్వవ్యక్తీ కరణము, మఱియొకప్రక్క వీరనారీమణి వీరావేశము. రెంటను కర్త

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యోపదేశము చిత్రమయిన పలుకులివి. మండోదరి ప్రాజ్ఞమతి అని పించునట్టివి.

ఉ. ఈమునివృత్తి కన్న దనుజేశ్వర! రామునితోడ నేడు సం
గ్రామముసేసిగెల్చిన నఖండరమా విభవంబుగల్గునా
రామునిచేతఁ జచ్చినస్థిరంబగు మోక్షముగల్గు దీనికై
యేమిటికింత దైన్యమిసి! యిచ్చఁదలంపుము రాక్షసేశ్వరా!

ఆయెత్తిపోటునందుగూడ నామె జీవితేశ్వరుని ఈశ్వరత్వమును విస్మరింపకుండుట గమనింపదగినది.

ఆకాంతాసమ్మిత హితోపదేశము రావణునికి వీరావేశమును గల్గించినది.

'వనచరులతోడ రామభూవరుని నేఁడు
చంపుటొండెను వానిచేఁ జచ్చుటొండెఁ
గాని యూరక మరలుట కానిమాట'
సత్యప్రతిజ్ఞతో రణోన్ముఖుడైనాడు.

యుద్ధవిషయములందు అవాల్మీకములు ఇతరరామాయణములలో అంత ఎక్కువలేవు. కాని మొల్లరామాయణమున వాల్మీకి పేర్కొనని సర్పరోముడు, వృశ్చికరోముడు, అగ్నివర్ణుడు అనువారల యుద్ధము వర్ణింపబడినది. రాక్షసుల నామములెట్లు మారినవో చింతింపవలసియున్నది.

రావణసంహారము రామావతార ముఖ్యోద్దేశము. వాల్మీకి రాముడట్లే రావణ సంహారము గావించినాడు. కాని తెనుగు రామాయణములందలి రాముడు విభీషణుడువినా రావణసంహారము చేయలేనట్టివాడు. రావణుని నాభియందమృత భాండమున్నదనియు దానిని గొట్టినగాని రావణుడు తెగడనియు విభీషణుడు చెప్పినట్లుగలదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంతేగాదు బ్రహ్మాస్త్రమును ప్రయోగింపుమనియు అతడే హెచ్చరించి నటుల మొల్ల రామాయణమున గలదు.

అవాల్మీకమయిన యీవృత్తాంతము అధ్యాత్మ రామాయణమున గలదు.

విభీషణుని యీవిపరీతబుద్ధికి రావణుడు క్రుద్ధుడై విభీషణునిపై బాణప్రయోగము గావింపగా రాముడా బాణమును మార్గమధ్యముననే త్రుంచివైచెనట. ఈవిషయముగూడ అధ్యాత్మరామాయణమున గలదు.

క. ఎవ్వరు నెఱుగని మర్మం
బివ్విభునకు నెఱకపఱుప నిటుగావించెన్
మవ్వమున నీవిభీషణు
కొ్రవెల్ల నడంతునంచు గ్రూరత తోడన్

తే. జండతరముగ నట విభీషణుని పైకి
జిచ్చులుమియుచు నుగ్రమైవచ్చు దానిఁ
గాంచి రాముండు నిశితమార్గణము చేతఁ
దృణము కైవడి నడిమికిఁ దెంచివైచె

/మొల్ల. యు. ఆ 102, 103/

రావణునితోడి రణమున లక్ష్మణుడు మూర్ఛిల్లినాడు. భ్రాతృవత్సలుడగు రాముని కాప్రయోగమును భరింపశక్యము కాకపోయినది. ఆదుఃఖములో నాతడు -

క. నెఱయక నిద్రాహారము
లెఱుగక పదునాలుగేండ్లు హితమతితోవు
మ్మటి మఱినరసిన నిన్నును
మఱువ నగనె నీతిగల్గు మనుజులకెందున్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈరీతిగా విలపించినాడు. భ్రాతృసేవయే పరమావధిగాగల లక్ష్మణుడు నిద్రాహారములు విడిచి పదునాలుగేండ్లుగా నున్నటుల వాల్మీకి రామాయణమున లేదు. ఆనంద, అధ్యాత్మ రామాయణములందును నీవిషయము కానరాదు. లక్ష్మణుడిట్లు నిద్రాహారములు మానినట్లు తెనుగున మొల్ల మున్నగువారు వర్ణించిరి. ఈవిషయము బెంగాలీ రామాయణములందుకూడ నున్నది.

మొల్లకూర్చిన అవాల్మీక విషయము లివి.

మొత్తముమీద మొల్ల రామకథను జాజిమల్లెరీతిని సుకుమార భావసంపదతో తీర్చినది.

మొల్ల యిట్లు జాజిమల్లెరీతిగ చెప్పగ రఘునాథనాయకుడు విరిపొట్లము విప్పినగతి' రామకథను రచించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రఘునాథ రామాయణము

కావ్యకర్తల పేర వెలసిన రామాయణములలో నిది యొకటి. తంజాపురాంధ్ర సామ్రాజ్యము నేలిన రఘునాథనాయకుడీ కృతికికర్త. రామచరితమునే గాక తత్కర్తయగు వాల్మీకి చరితమునుగూడ కావ్యముగా సంతరించిన కవిరాజీతడు.

రఘునాథుడు రామభక్తుడు. శ్రీరామచంద్ర సాంద్ర కరుణా కటాక్షలబ్ధసిద్ధ సారస్వత విశేషుడతడు. రామసేతు శ్రీరంగవిజయ రాఘవపుర కుంభకోణాది దివ్యస్థల ప్రతిష్ఠాపిత రామభద్రుడతడు. ప్రత్యేకముగ తన నగరిలో శ్రీరామచంద్రుని చిత్రపటముగల రామభద్రశాల. శ్రీరామసౌధములను నిర్మించిన భక్తుడతడు.

అట్టి రామభక్తునకు కలలో సాక్షాత్కరించిన రామభద్రుడు-

క. నీ మృదులవాగ్విలాసము
రామాయణకథయు శర్కరయుఁ బాలబలెన్
ధీమత్కవి జిహ్వల నెం
తె మధురిమ వాదలు చుండ నెలకొని యుండన్

క. కావున రామాయణకృతిఁ
గావింపు మదంకితమ్ముగా నవరసముల్
వేవేలువగలఁదగ నా
నావిధ సందర్భమార్గనైపుణి మెఱయన్.

రామాయణము రచింపుమని యానతిచ్చెను. ఆ ఆజ్ఞమేరకు రఘునాథుడు

క. మాటికి రసపరిపాటికి
మేటికవులు మెచ్చి మేలుమేలనఁ గూర్తుం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేటగ రామాయణకథ
మాటల పొందికలు గుమగుమఁ బిసాళింపన్.

రామాయణ రచనకు గడంగినాడు.

మాటికి రసపరిపాటికి మేటికవులు మెచ్చి మేలు మేలను మాటను సత్యము గావించిన ఈకవిరాజు రచనమున బాలకాండమయిన పూర్తిగ లభంపకుండుట చదువరుల దురదృష్టమనుకొనవలె

వాల్మీకి రామాయణమున కిది యనుసరణమేగాని యాంధ్రీకరణము గాదు. యథోచితములగు మార్పులనేకములను కవి గల్పించెను.

రామగాథను నొక్క ప్రబంధముగా వ్రాసియ సమకట్టెను రఘునాథుడు. కవిబుధోత్తములు రామచరితము విచిత్రోపకథాసంవిధానపాత్రింబని కొనియాడిరి.

వాల్మీకి రామాయణము నందువలెనే నిందును సంగ్రహముగ రామగాథ రచింపబడినది.

వాల్మీకి నారదుని 'కోన్వస్మిన్ .... ఇత్యాదిగా పృచ్ఛచేసిన విశేషములను రఘునాథు డొక ఉత్పలమున నాభావముల నట్లూతలూగించెను.

ఉ. ఎవ్వడు నిత్యసత్యపరుఁ డెవ్వడు నిర్మలధర్మవర్తనుం
డెవ్వఁ డవార్యశౌర్యధనుఁ డెవ్వడు సారవిచారశోభితుం
డెవ్వఁ డగణ్య పుణ్యనిధి యెవ్వడు తత్త్వమహత్త్వ కోవిదుం
డవ్వరసద్గుణాభరణు నారసినాకు నెఱుంగఁ జెప్పుమా !

అట్లే శ్రీరాముని వర్ణనయు కమ్మచ్చు తీసిన చందంబున యథావాల్మీకముగ సాగినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మ. కరుణాసింధుఁడు సత్యసంధుఁడు జగత్కల్యాణబంధుండు బం
ధురసౌజన్యుఁడు లోకమాన్యుఁడు గుణస్తోమైకధన్యుండు సా
గరగంభీరుఁడు మేరుధీరుఁడు శుభాకారుండు సంగ్రామదు
ర్ధరదోర్ధాముఁడు వైరిభీముడు వనరాముండు మించున్మహిన్.

సీ. శ్రీమనోహరుఁడు సుస్నిగ్ధముగ్ధాంభోజ
పత్రాక్షుఁడు విశాలఫాలతలుఁడు
సమవిభక్తాంగుఁ డాజానుబాహుయుగుండు
బంధురపరిణద్ధ కంధరుండు
విపులాంసుఁడు కవాటవిస్తృతోరస్కుఁడు
సింహావీక్షణుఁడు సస్మితముఖుండు
గూఢజత్రుఁడు ధ్వజాంకుశశంఖచక్రాది
రేఖాంకితాంఘ్రినీరేరుహుండు

బింబరుచి రాధరుండు గంభీరనాభి
శోభితవలగ్నుఁ డిందీవరాభవర్ణుఁ
డంగజాకారుఁ డఖిలలోకాభిరాముఁ
డహహ దశరథరాముఁ డో యనఘచరిత /58/

ప్రబంధోచితముగా గావించిన మనోహర వర్ణనలలో క్రౌంచవధ యొకటి.

రామగాథ నెఱింగించి నారదుడేగెను. శిష్యగణముతో గూడి వాల్మీకి తమసానదికి స్నానార్థుడై యేగెను. కట్టెదుట గంగి -

క. మిసమిస మెఱయుచు లోపల
నిసుకలుగనవచ్చుచుండ నింద్రమణి విభా
విసరము వలె నింపెసఁగెడు
ప్రసన్నసలిలంబు మనసు రంజిలఁజేయున్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తేటనీటి తేటుదనము నిట్లు తేటతెనుగులో వర్ణించెను రఘునాథుఁడు.

ఆనీటిలో స్నానమాచరించి వాల్మీకాదులు పక్షి కోలాహలము వృక్షవిశేషముల సందర్శించు సమయమున 'కుఱుచగా గట్టిన కుచ్చు మూపుదట్టి పైగొడవలిలో దోఁటికూడఁ జెరివి .... అల్లిక తట్టుబుట్ట చంకనమర్చి' ఎఱుక యొకఁడేతెంచెను

ఆఎఱుక యెట్టయెదుట నొక్కదృశ్యమును గాంచినాఁడు. ఎఱుకతో బాటు పాఠకులకు నాదృశ్యమును రమణీయముగ చిత్రించి చూపినాఁడు కవి.

ఉ. ఒక్కమహీజశాఖపయి నొక్కటవేడుకఁగూడి యుండియొం
డొక్కటి ఱెక్క విప్పుకొని యొప్పుగఁగప్పుచు నొయ్యబల్కుచు
న్మక్కుల మేను గీఁకుచును మోమును మోమునుజేర్చి మిక్కిలి
న్మక్కువ నుంట క్రౌంచమిథునంబుఁ గనుంకొని సంభ్రమంబునన్

సహజ రమణీయ స్వభావోక్తిరమ్యమగు నీవర్ణన మేటికవులు మెచ్చి మేలుమేలనకుందురా! అట్టి యుల్లాసములోనున్న వానిం గన్న యెఱుకని ఆయాపరంపరను రఘునాథుఁడు మనోభావ జాతిస్వభావోచితముగ తీర్చినాఁడు.

సీ. నుదిటిపైనొక వ్రేలుగడియించి క్రౌంచము
    న్నిలుచు చోటిదియని తెలిసితెలిసి
చంకబుట్టటువెట్టి సారెకు బుడుతనిఁ
    జేరకుమని సన్న చేసిచేసి
కిఱుకిఱుక్కనకుండఁ గిఱుకుమెట్టులు విడ్చి
    పొదదారిమెల్లనఁ బొంచిబొంచి
మండివ్రేయుచు మ్రానిదండదండగ నిల్చి
    నూటిగాఁ బులుమాఱు చూచిచూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఘుఖుచ తడవిలిట నొకమిట్టకోలఁ గూర్చి
నేర్పడరనూర్పడఁచి తెగనిండఁ దివిచి
కామమోహితమైన యాక్రౌంచయుగము
నందునొక్కటి నేసెఁ బుళిందుఁ డపుడు.

పక్షినేయుట కాపుళిందుని యత్నముల నొక్కొక్కటి వివరముగ వివరింపబడెను. రఘునాథుని సూక్ష్మపరిశీలనాదృష్టి కిదియొక యుదాహరణము. ఇంతటితో నాగిన రఘునాథుని లోకజ్ఞత గొనియాడ నవసరము లేదు. క్రౌంచము నేసినవెనుక నది ప్రాణముల వీడువరకు జరిగిన విషయవిపులీకరణ మీకవి పరిశీలనాదృష్టికి పరమోదాహరణములు.

గీ. ఇట్లులేయునప్పు డేఘనగా వచ్చు
మిట్టకోలబోర పట్టుదాఁకి
చెట్టుమీదనుండి చట్టుపల్చెదర న
ప్పిట్ట పిట్టపిడుగు పృథివిఁబడియె

క. పడి రోఁజుకొనుచు నెత్తురు
బుడబుడఁ గ్రక్కుచును బోరపొడ!వై యెగ యూ
ర్పడరఁగఁ బొరలం దొడఁగె
న్వెడ తెప్పంగన్నుగప్పి వేదన బలియున్

గిలగిలతన్నుకున్న యాపక్షి రూపీపద్యమున ప్రతిబింబించుచున్నది. రఘునాథుని గంట మంతటితో నాగలేదు.

ఉ. క్రౌంచము బోయచేతి బలుగాయపు నొప్పి సిరొప్పు సేఁతనా
క్రౌంచిగుఱించి దానిఁగని కంపమునొందుచు గూయుకూఁతఁ ద
త్క్రౌంచ యుగంబుఁ జూచి కలఁగంబడు పక్షిగణంబు ప్రమోఁతయొ
క్కించుక సేపు ముంచుకొనియె న్వనినెల్లెడలందు నత్తఱిన్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పక్షిగణంబెల్ల నిట్లు పంచబంగాళమై పారిపోయినది. దెబ్బతిన్న పక్షి —

క. కులకులఁ గూయుచు నిలపై
జలజలఁ జట్టు పలురాల సారెఁబొరలుచు
న్విలవిలఁ దన్నికొనెడు నల
పులుఁగుం గని మౌనికరుణఁ బొగులుచుఁ బలికెన్

ఇంత సుదీర్ఘ పూర్వరంగము వాల్మీకి శాపమున కుద్దీపనము. విలవిలదన్నికొనియెడు పక్షిని గన్నప్పుడే గదా మదిగలంగుట. ప్రత్యక్షముగ జూచిన వాల్మీకికే గాదు, యుగాంతరముల పఠించు పాఠకులుగూడ కరుణార్ద్రులగురీతిని రఘునాథుడీఘట్టమును ప్రపంచించి పరిపోషించెను. క్రౌంచవధ ఘట్టము రామాయణరచనకు నాంది వంటిది. ఈనాందీఘట్టము నింత మధురముగ దీర్చిన దొక్కరఘునాథుడే. ఎందరో మహాకవులు రామాయణమును రచించిరి. కల్పనలు చేసిరి. రామాయణరచన వలన కవులై నుతికెక్కిరి. కాని యేయొక్కరును రామకథకు బీజభూతమైన క్రౌంచవధ నింతకమనీయముగ కూర్చినవారులేరు. ఆంధ్రకవులమాట యటుంచుడు. అసలు వాల్మీకియే క్రౌంచవధ నింత ప్రపంచింపలేదు. మహాకవి ఆదికవి క్రౌంచవధను గాంచి కరుణార్ద్రుడైనటుల అతని క్రౌంచవధను పఠించిన పఠితలు కాలేదు. అదియొక మధురఘట్టమనియట పాఠకునకు దోపదు

కాని యీఘట్టనిర్వహణమున రాజకవి కవిరాజైనాడు. కథాప్రపంచీకరణమే కాదు, కవితారచనయు నిటు కడురమ్యముగ నున్నది అలతి అలతి పదములలో అనల్పకవితావేశము, రసావేశము పొంగి పొరలుచున్నది. పద్యరచనయు నిర్మల మందాకినివోలె సాగిపోయినది కందపద్యముల కొక యందమబ్బినది. /ప్రత్యక్షముగా గాంచిన వాల్మీకి వర్ణింపనంతటి మనోహరముగా భావించి వ్రాసిన ప్రతిభావంతుడు రఘునాథుడు./

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్రౌంచవధతో ప్రథమాశ్వాసము ముగిసినది

క్రౌంచవధాఘట్టము వలెనే ఋశ్యశృంగునికథయు రఘునాథుని చేతిలో నొక ప్రత్యేక ఖండకథాకావ్యగౌరవము నందినది. అందతివేల శృంగారము లేదు. అత్యధిక పోకడలును లేవు.

అనావృష్టితో నల్లాడిన నంగదేశప్రజలు నాకసముగాంచి నాడు కొనుమాటలతి సహజములు.

గీ మినుకుమినుకున నొకనాఁడు మెఱుపుఁగనము
గగనమున నెందఁజేటంత మొగులు లేదు
చినుకుబంగారమయ్యె నేమనఁగఁదూర్పు
గాడ్పునొక్కింత మెదలదే కారణంబొ ?

చేటంత మొగులు లేదఁట. చినుకు బంగారమయ్యె నట. తెలుగువలుకుబడి కీప్రయోగములు పసిడితునకల కదా! సహజమైన మాటలివి. ఇంకను నాక్షామవేళల స్థితిగతుల కన్నులకుగట్టురీతిని వర్ణించినాడు రఘునాథుడు

సీ. చెలమ దోఁడిన నింత చెమ్మ గ్రమ్మక వేఁడి
యిసుక పాలంబయ్యె నేఱులెల్లఁ
గమఠ కర్కటక మీనములు పైఁబొరలంగఁ
జెఱువులు పంకంబు చిక్కనింకె
వనరుహంబులు వాడి వత్తులైతూలంగఁ
గలఁక నీరున లేక కొలఁకులిగిరెఁ
జలపట్టి వేయి నిల్వులు ద్రివ్వినను నెందుఁ
గూపంబులు జలంబుఁ జూపవయ్యె
బైరులిల వ్రాలి నురగాలిఁ బఱవసాగె
? ల జలప్రాయదేశంబులందు నుఁడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తరువులెల్లను జొ వ్వలై దళములెడలి
నిలువులకు నెండె నొక్కింత నీడలేక

నిలువునకు నెండెనట. తెలుగు పలుకుబడి కిది మఱియొక యుదాహరణము.

వనితయిది పురుషుడితడని యెఱుంగని విభాండక సుతునిగొని తెచ్చుట కెవ్వారల నంపవలెనని యాలోచనచేసిచేసి నిర్ణయించిన నిర్ణయమెట్టిదో గనుడు.

గీ. మనుజనాయక తలపోయమాయ లనగఁ
దోయజాక్షలె సుమ్ము చటాళియయైన
గరఁగువారల విభ్రమకళలఁగాన
గణికలనె పంపుడిందు నఘంబు లేదు

చటాళియైన గరగునట. మాయలన తోయజాక్షులట. రఘునాథుని యభిప్రాయమది. వేశ్యలపై రఘునాథునకు గల యభిప్రాయమింతటితో నాగలేదు.

వారలమహిమల వర్ణించివర్ణించి - 'ఇంత మహిమంబు గలుగు మీయంతవారి కల మునీంద్రుసి వలపించుటనగనెంత? 'మీయంత వారు' అనుటతోడనే నెంతటివారైన నుబ్బకయుండగలరా!

ఇంకను వారి శక్తిసామర్థ్యములను అతిశయోక్తిగా పల్కిన పల్కులను చూడుడు.

ఉ. నేలకుమింటికిం దొడరినేర్పున సూత్రముపన్ని, మంచుఁగుం
చాలనుగొల్వఁ దాళ్ళిసుకచాలునఁ బేఁగఁ జుక్కలెన్నఁ జ
టాళిలను నారిలొల్చి నెగడన్వడగండ్లనుగుళ్ళుగట్టఁగాఁ
జాలినమీకు నిచ్చటికి సంయమిఁదెచ్చుట యేమిచోద్యమో!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని పొగడినాడు. మణిభూషణంబుల నిత్తునని ప్రలోభపెట్టినాడు. 'అంతమాత్రమె మహిన్వహి కెక్కెడునట్లుగా సభన్మెచ్చెద' నని ఆశ పెట్టినాడు. ఈరీతి ప్రలోభము రోమపాదునిది కాదు. ఇది రఘునాథుని పద్ధతియే. సభాగౌరవము నొందుట నాడు మహద్భాగ్యము. కావుననే 'సభన్ మెచ్చెద' నని రోమపాదునిచే నిట్లనిపించినాడు.

సభను మెచ్చెదననుట తోడనే వారకాంతలు కొంత మెత్తపడిరి. కాని కార్యభారము వారినింకను కలవరపెట్టుచునే యున్నది. 'ఎట్టి వారైన నిబ్బందిలేదు. శిలవలె బిగుంచుకొని కూర్చున్నను కరగించవచ్చును. వజ్రపంజర నిభంబైన మనంబునైన నీళ్ళకుంబల్చన గావింపవచ్చును. కాని యీతనితోడి యిబ్బంది గొప్పది.

వేదవిధిజ్ఞులలోన పెద్ద నాజనునట - అయినను ప్రమాదములేదు.
బ్రహ్మచారియట - అయిన కొంత లేదు.
సంతతముం బిత్రువహ్ని సేవసేయునట - అదియు నంతగా
నిబ్బందిగాదు.
తపోవనంబుననె యుండెడి వాడట - క్లిష్టము కాదు.

'మర్త్యులిష్టి వారని యెఱుంగంగ నేరడట' అట్టివాని నెట్లు తెత్తుమని సందేహించిరి వెంటనే సభాగౌరవముమాట దైవమెఱుగు ననిపించినది వారలకు.

గీ. పుట్టుబ్రహ్మచారి పొలంతుల కూటమి
యెట్టిదో యెఱుంగఁ డట్టిమౌని
ఋశ్యశృంగు నిటకు నెట్లు దెచ్చెద మయ్య
మునుల కోపములకు వనితలెదురె
అర్థగౌరవముగల అర్థాంతరన్యాసమిది.

'ఇంతుల నంపుదురె తపస్వంతులకడ కెందునైన' యని ప్రక్కకు తొలగిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వెంటనే రోమపాదుడు -

చ. మునుపు సురాధినాయకుఁడు మోహనలీలఁ జెలంగునప్సరాం
గనలనె పంపఁబో మునినికాయముడగ్గఱకంచు మీరలు
న్వినరె తలంపనేటికిని వింతయె కాంతుల నిట్టిపట్లఁ బం
పిన సరసత్వమింపెసఁగ మెచ్చఁగఁ గార్యములెల్లఁ జేకురున్

అని హేతువాదము చేసెను. దానితో వారలు తలయొగ్గక ప్పలేదు. ఈ సంభాషణాచాతురి రఘునాయకుని కూర్పుసొంపు.

వేశ్యల ప్రయాణసన్నాహము మున్నగు ఘట్టముల ప్రయాణ సంరంభము కన్నులకు కట్టు తీరున వర్ణించెను

వేశ్యల సట్లు ప్రయాణము గావింప పురజనులు వివిధరీతుల వితర్కించుకొనిరి. ఘనకార్యమున కిట్లు గణికల నంపుటకు వారు ముక్కున వేలిడుకొనిరి చూడుడు -

సీ. మనరాజు ఋశ్యశృంగునిఁబిల్వ వేశ్యలనంపుచున్నాఁడట యనెడి వారు
హితులు మంత్రులుఁ బురోహితులు నుండఁగఁ వీరి నంపంగఁ దగవా నె యనెడివారు
నంగనలనుజూడఁ డఁట వాఁడు వీరిమాయలచేతఁ బిక్కనెయనెడు వారు
వానరప్పింపఁ బురిలిప్రవరులకంటె
వెక్కుడే వాఁడు దొరలకు నెల్లఁ దలప
దూరముగనున్నవారలె దొడ్డవార
లనెడి వారలు నై చూచిరపుడు జనులు

ఎవ్వరెట్లు తలంచినను రాచకార్య నిర్వహణమునకై వారు ప్రయాణమై ముచ్యాశ్రమము జేరిరి. వారవనితలు గాంచిన వన ప్రదేశరామణీయకతను రఘునాథుడు వర్ణించినతీరు అత్యంత రమణీయము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీ. ముదితాపసులచేతి యుదకుండికలు తొండ
ములదెచ్చు గజపోతములను గంటె
వఁచుట్టికొనుచు నివ్వరియెండు గలకుఁ గా
వలియుండు జింకపిల్లలను గంటె
వృక్షఁబుకొమ్మలవే్రలెడు జపమాలి
కలు మౌనులకు నిచ్చు కపులఁ గంటె
రువ్విచ్చు మునికుమారుల వేదపాఠంబు
లకుఁ దప్పుదిద్దు శారికలఁ గంటె

హోమవేళలెఱుంగుచుఁ దామె వచ్చి
కుండలటు వెట్ట నిండఁబ్బాలురిసి మగిడి
పొలములకుఁ బోవు గోగణము గంటె
యిందు మహిమంబు లేమన నిందువదన /14 ద్వి./

వారవనితలు ఋశ్యశృంగుని గాంచుట, అతని ఆకారవికారము లకు నివ్వెరబఱుటు, క్రమక్రమముగ నాతనితోడ పరిచయంబు గావిం చుకొనుట, అంగదేశమునకు గొనివచ్చుట విపుల మనోహరముగా వర్ణించెను. అది యొక ప్రత్యేక కావ్యమువలె నున్నది. అందలి అలం కారముల సొంపు, పద్య రచనావిధానము, సంభాషణాచాతురి, పాత్ర పోషణావిధానములు సహజములు. సమంజసములు.

ఋష్యశృంగుని గొనివచ్చుట యైనది. ఇక యజ్ఞవిధానము. తృతీయాశ్వాస మంతయు యజ్ఞసంరంభ వర్ణనమే. శాలలుగట్టుటాదిగ యజ్ఞము పూర్తియగువరకు ప్రతిస్వల్ప విషయమును నతినిశితముగ పరిశీలించి వర్ణించెను. దశరథునిచే యజ్ఞము చేయించిన ఋశ్యశృం గునికంటె రఘునాథుడే యెక్కుడు శ్రద్ధతో వర్ణించెను

రఘునాథుని వర్ణనలు స్వభావోక్తి రమ్యములు. సహజమనో హరములు. పుత్రసంతానమునకై పలరించు దశరథుని రామాయణ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కర్త లందరును వర్ణించిరి. కాని రఘునాథునివలె అతిసహజము వర్ణించినవారరుదు.

క. బాలకు ఘాలకుటిలలం
బాలకుఁ బాలకును మణిమయంబగు గిన్నెం
గేలగొని దాదివెంటనె
బాళిం దిరుగంగఁ జూచు ఫలమబ్బునొకో

క. రంగు మెఱుంగుల బంగరు
ముంగిట నుంగుటము లూఁది ముద్దుగులుకు లీ
లం గలకల నవ్వుచు మెలఁ
గంగొమరుని జూచి కౌతకముగలుగునొకో

పసిబాలుర ముద్దుచేష్టలను తలచుకొని తలచుకొని దశరథుఁడట్టి చేష్టలజేయు పుత్రులనెన్నడుగాంతునో అనికొనినాడట. చందమామ కావలెనని మారాము చేయుట పిల్లలకు సహజము. అట్టితటి అద్దములో జూప రెండుచేతుల పట్టి సంతసించు బాలునిగన వేడ్కపడెను. ప్రబంధ నాయక లగ్గలమగు విరహాగ్ని వేదన భరింపజాలక చందురుడే కారణ బని తలంచి అద్దమునందలి ప్రతిబింబముల బ్రద్దలుచేసి సంతోషించి రను వర్ణించు శృంగారరసప్రవాహము కట్టులు తెంచుకొని ప్రవ హించు కాలమది. అట్టి ప్రవాహమున కెదురీది ఆకోరిక బాలకునిదిగా సహజముగ వర్ణించెను రఘునాథుడు.

చ. కలుగునొకో చకోరహితుఁ గన్గొనితెమ్మని పోరువెట్ట దా
దులు గికురించి యద్దమునఁ దోఁచిన చందురుఁ జూపరెండుచే
తులఁగొనిపట్టి సంతసముతోఁ దనచేతికిఁ జిక్కెనంచు న
గ్గలికఁ జెలంగు బాలకుని గన్నులఁజూడఁగఁ గల్గుభాగ్యముల్

బాలకుని కోరికల నిరీతిని వివరించి, వారి పలుకులను చేష్టలను రూపమును వర్ణించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. సుతుల నునుముద్దుఁ బలుకులు
శ్రుతులకుఁ జవియైనయట్లు జూడఁగఁ జవిగా
వితరులు వేడుకనెంతే
చతురతమైఁ బలుకనంత చవి ఘుటిఁగలదే!

క. ముద్దునగు మోము నందపు
బొద్దుమెఱుగు మేనుఁ జిన్నిబొజ్జయు నెంతేఁ
బ్రొద్దులు జరపెడి జిలిబిలి
సుద్దులు గల బాలకులను జూడన్వలదా!

క. చప్పటులు చఱచి యిటుమా
యప్పలు రమ్మనుచుఁ బిలువ నలకలు నుదుటం
గప్పగ నందెలు మొరయఁగఁ
దప్పటడుగు లిడుచు వచ్చు తనయుఁడు వలదా!

ఈవర్ణనలుగాంచిన వలదన్నవారును కావలెనందురు.

పద్యరచనా విన్యాసమునను, పాత్రపోషణమునను, వర్ణనా చమత్కృతియందును రఘునాయకుని పద్యములు రత్నరాజములు. ప్రతిపద్యము ఉదాహరణ యోగ్యము. ప్రతిపదము శ్రుతిమనోహరము. తెలుగుపలుకుబడికి ఈకవి చేతిలో తీయదన మబ్బినది.

తలయూచిమెచ్చుట, చేతికొల్పులు, ఒక్కటుజనుట, చినుకు బంగారము, ఇసుకపొలము వంటి పదములు లెక్కకు మిక్కిలి గలవు. ఈకవి పండిపగిలిన దాడిమీఫలములోని విత్తులను ప్రత్యక్షముగ చూపగల నేర్పరి. గుత్తపుటుంగరము లక్షరంబులం దిప్పు బ్రాహ్మణుల చూపగల దిట్టకవి.

రామాయణాంధ్రీకరణము సిసలైన పాకమునబడిన దీకవి గంటమున, పూర్తి రచనము లభ్యమైననాడు తక్కుంగల రామాయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ణమ్ము మూలపడి యుండుననుట యతిశయోక్తి గాదు రచనమే కొం
సాగలేదు, సాగినరచనము లభ్యమగునో లేదో నిర్ణయింప లేకున్నాము
బాలకాండమున కొలదిభాగముమాత్రము రుచిచూపి తక్కినభాగము
లేకుండ చేసినట్లున్నది.

చిన్న చిన్న ఘట్టములనే యింతచక్కగా రచించిన రఘునాథుడు
రసనిర్భరములగు ఘట్టముల నింకెంత మధురముగ దీర్చెనో ?

రామాయణరచనమున నెట్టిదో రఘునాథు డెఱుంగును. దాని
నెట్లు గావింపవలయునో నాతని కవగతమైనటు లితరులకు గాలేదు.
రామాయణ రచనమును గూర్చి -

తోయధులన్నియు నొక్కట
జేయిఁతగ నీఁదఁ దలపుసేయుట గదరా
మాయణకథ యింతయు గృతి
సేయగబూనుటిది .... యనెను.

వాల్మీకినోట యప్రయత్నముగా వెలువడిన శ్లోకమును గూర్చి
రఘునాథుని పలుకులాతని కవిత్వమునకే చెల్లును.

'ఈనయ మిట్టి రసోదయ
మీ నుడికారము తెలంగు నిటమునుపెచటం
గాన మసాధారణ మీ
మౌనిగ్రామణి కవిత్వమహిమ దలంపన్

మౌనిగ్రామణి కవిత్వమే గాదు రాజగ్రామణి కవితయు నిట్టిదే !

ఇట్లు ఆంధ్రసారస్వతమున భాసుర కథోపేతములై రంగనాథ,
భాస్కర, మొల్ల, రఘునాథ రామాయణములు వెలసి ద్విపద మహా
కావ్య, చంపూమహాకావ్య, సంగ్రహ మహాకావ్యశాఖలను పెంపొందిం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చినవి. అయినను తెలుగువారికి తృప్తి లేకపోయినది. ఇటీవలి కాలమున ఆంధ్రదేశమున రామభక్తిప్రాచుర్యమునకు ప్రధానప్రాపకుడైన భద్రాచల రామదాసునకు పిమ్మట తెనుగునాట రామాయణము యథా వాల్మీకముగ అనువదించుకొనవలయు ననుకోరిక యొకటి అగ్గలమైనది. ఈ ఉదుటును అందుకొని రామాయణ రచనచేసిన వారిలో తొలుత పేర్కొనదగినవాడు గోపీనాథము వెంకటకవి. ఇంతవరకు రామాయణములు కవుల పేర / రంగనాథ, భాస్కర, మొల్ల, రఘునాథ ఇత్యాదిగా/ప్రసిద్ధములైనవి. ఈకవి రామాయణము అతని ఇంటి పేరుతో గోపీనాథ రామాయణముగ గణన కెక్కినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గోపీనాథ రామాయణము

ఈరామాయణకర్త పందొమ్మిదవ శతాబ్దికి చెందిన కవి.

'జననంబాదిగ రామపాదయుగళీ సంసక్తచిత్తుడు', శ్రీకృష్ణదేవుని భక్తుడు. రామాయణమును శ్రీకృష్ణాంకితమొనర్చిన మాధవ విధేయుడు.

వెంకటకవి తన రచనారంభమున భాస్కరాదుల రచనము సమీచీనము కాదనియెను. 'ఆదికావ్యంబును 'మహామునిప్రణీతంబు భాస్కరాదులొక్క మర్త్యునిం గృతినాథునిం జేసి రచించిరిది సమీచీనంబుగా దిమ్మహాకావ్యంబునకు రమానాథుండె కృతినాథుండై ....'

రామాయణరచయిత లెల్లరు మరల రామాయణమేల అని ప్రజలు ప్రశ్నింతురని తామే ముందుగ సమాధానమిచ్చిరి. అట్లే వెంకట కవియు -

'బుధేంద్రులార వినుఁడారఘునాథచరిత్ర మెందఱెట్లెన్నిన నన్నిరూపుల కహీనగతిన్ దగియుండు నుర్వరన్'

గోపీనాథరామాయణము షట్కాండసమన్వితము. కవి తాను యథావాల్మీకముగ రచియించితినని పీఠికయందు వక్కాణించెను.

వేంకటగిరి ప్రభువు సర్వజ్ఞ యాచమహీవరు డొకపరి సభలో-

'ఇమ్మహాకావ్యంబు గీర్వాణంబున కన్యూనాతిరిక్తంబుగా భగవదంకితంబు జేసి యాంధ్రభాష రచియింప నమర్థుండగు పండితుం డెవ్వండో యని విచారించుచు నేనిక్కావ్యంబు గీర్వాణంబున కనురూపంబుగాఁ 'బద్యప్రబంధంబు గావించుట యంతయు విని ప్రీతిపూర్వకంబుగా నన్నురావించి ......' /పీఠిక. 68 వచనము/

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ వచనమునుబట్టి వెంకటకవి రచనము అన్యూనాతిర్తమని తలంపవలసి యున్నది. యుద్ధకాండపర్యంతము ఈమాటకు అభిప్రాయ భేదము కానరాదు.

యుద్ధకాండమునందలి గాథలు కొన్ని నేటి వాల్మీకిరామాయణ ప్రతులలో కానరావు. ఈవియమునుగూర్చి శ్రీ మేడేపల్లి వేంకట రమణాచార్యులు పీఠికలో ఇట్లు వివరించుచున్నారు.

'యుద్ధకాండములో రావణుడు దనకు హితముబోధించిన విభీషణుని బాదముతో దన్ని, యాసనమునుండి దిగువకుద్రోచి, ఖడ్గముతో నాతనిశిరస్సు దెగవేయుటకుద్యుక్తుడుకాగా బ్రహస్తు డడ్డుపడి రావణుని నివారించెననియు నంత విభీషణుడు తల్లియొద్దకు బోయి యన్న వలన దనకు గలిగిన పరాభవము నామెతో జెప్పి యేడ్వగా నామె సర్వలోక శరణ్యుడగు శ్రీరామచంద్రుని పాదారవిందముల నాశ్రయించుమని హితోపదేశము జేసిన ట్లాంధ్రీకరణములో నీవెంకటకవి వ్రాసి యున్నాడు. దీని కాకరము గానరాదు. ఏబదియేండ్ల క్రిందటననగా క్రీ.శ. 1844 సం.లో బురాణము హయగ్రీవశాస్త్రిగారు చెన్నపురిలో నచ్చొత్తించిన మూలరామాయణమందుగాని, తరువాత వ్యాఖ్యానములతో మఱికొందఱు ముద్రించిన రామాయణ కోశములలోగాని యీ వృత్తాంతము గానరాదు. ఇట్లే యుద్ధకాండములో రావణశక్తిచే కొట్టబడి మూర్ఛనొందిన లక్ష్మణుని బునరుజ్జీవితునిఁజేయుటకు ద్రోణాద్రి నుండి దివ్యౌషధంబుల దేబోయిన హనుమంతుని మార్గమందు గాలనేమి యను రాక్షసు డాశ్రమమును గల్పించుకొని యుండుట, హనుమంతు డాశ్రమమునకుబోయి పిపాసాశాంతికి జలమడుగుట, ఆరాక్షసుడు మొసలితోగూడిన సరస్సును గనబఱచుట, హనుమంతుడు మొసలిని జంపగా నది ధ్యానమాలిని యను నప్సరస్స్వరూపమును ధరించుట, హనుమంతుడు కాలనేమిని చంపుట మొదలగు కథలను వ్రాసి యున్నాడు. ఈకథాభాగ మిప్పుడున్న యే రామాయణప్రతులలోను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గానరాదు. ఇదియంతయు బ్రక్షిప్తమని యచ్చుప్రతులలోనుండి తీసి వేయబడినది. ఈకవి యతిప్రాచీనమగు తాళపత్రరామాయణ కోశ మును జూచి యాంధ్రీకరించెనని యూహింపవలసియున్నది.

శ్రీరామాద్యవతారఘట్ట మందు వాల్మీకిచెప్పని తిథులు వారము లీకవి చెప్పియున్నాడు. ఇవి యెచ్చటనుండి గ్రహించినవో తెలియ రాదు.

ఉ. మేటిగఁ జైత్రశుద్ధనవమీ బుధవార పునర్వసూడు క
ర్కాటక లగ్నమందు గురురాజులు నొక్కటఁగూడి పర్వస
య్యాలముతో శుభగ్రహములైదు సముచ్చగతింజరింప నా
ఖేటవిభుండు మింటినడుకేవ్రి సముజ్జ్వలుఁడై వెలుంగఁగన్
/బాల./

ఇంతకంటె గథాభాగములో మఱియెచ్చటను మూలమునుండి భేదము గానరాదు.

మేడేపల్లి వారి ఈ అభిప్రాయములలో 'వాల్మీకిచెప్పని తిథులు' అనునది అంగీకృతము కాదు. వాల్మీకి తిథినక్షత్రములను చెప్పియు న్నాడు. వారమును మాత్ర మాతడు పేర్కొనలేదు.

యుద్ధకాండమున మండోదరిపాత్రచిత్రణముకూడ నేటి ప్రతు లందు కానరాదు. మండోదరి రావణునికి బోధచేయుట, రావణుడు పాతాళహోమము చేయుట, అంగదుడు మండోదరి కొప్పుపట్టి యీడ్చుట మున్నగు ఘట్టములుకూడ అవాల్మీకములే అనవలసి యున్నది.

ఈకథారీతియెల్ల రంగనాథరామాయణ, భాస్కర రామాయ ణానుసారముగ నున్నది. ఈముగ్వురకు లభించిన ప్రతులయందా ఘట్టము లుండియుండవలెను. కానిపక్షమున రంగనాథరామాయణమే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాస్కర, గోపీనాథ రామాయణకర్తల కాదర్శమై యుండవలెను. ఇదేదియుగాక మరెచ్చటయిన ఈకథారీతి ఇట్లుండి యుండవలెను. కాని వెంకటకవి తాను వాల్మీకిరామాయణమున కన్యూనాతిరిక్తముగ రచింతు నని అన్యథామూలముల నపేక్షించునా ? అని సందేహింపక తప్పదు.

మండోదరిపాత్రి రంగనాథ భాస్కర రామాయణములు కంటె కొలది భిన్నముగ నున్నది. హోమముచేయుచున్న రావణుని గాంచి మండోదరి రణస్థలిలో వీరపిహారము చేయక ఇట్లు ముక్కుమూసికొని జపమేల అని యెత్తిపొడుచును. ఇది వెంకటకవి రచనలో మరింత తీవ్రముగ నున్నది

చ తలcగక జన్యరంగమున దాశరథిన్ వధియించుటొండె న
య్యలఘుచరిత్రు దివ్యవిశిఖాహతిc జచ్చుటయొండె మాయలున్
బలుమఖ మంత్రతంత్రము లుపాయములున్ బనిసేయవింక నీ
వలవని యాశమాని సురవైరికులోత్తము లెమ్మెచెచ్చెరన్

క. చిచ్చొచ్చిcగట్టిన వానికి
వచ్చునె మేలకట రాజవర్యుని దేవిం
దెచ్చిన యప్పుడె నీవనిc
జచ్చితివని దలcచితిని నిశాచరనాథా !

/యుద్ధ. 2571, 72/

అర్ధాంగియే ఇట్లనుచుండ రావణుడేమి చేయగలడు. రావణు కోరిక యొకటి వెంకటకవి రచనలో చిత్రమయినది. యుద్ధమున నొకవేళ తానుమరణించినచో జానకిని చంపి ఆతరువాతనే నీవు సహగమనముచేయు మని మండోదరిని వేడుచున్నాడు రావణుడు. సీతపై రావణున కింతటి క్రోధము ఇతర రామాయణముల మృగ్యము. ఇంద్రజిత్తు మరణానంతరము ఆమెను సంహరింపనెంచియు మాల్య వంతుని బోధనతో వెనుకకు తగ్గినాడు. కాని యిచట తన మరణానం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తరము తనభార్యయే సీతను సంహరింపవలెనని ఆతని ప్రగాఢవాంఛితము.

'యేనచటఁ బంచతనొందిన నీవుదుఃఖమవ్వలనిడి జానకింబునిమి వహ్నిముఖఁబునఁ జావుమొక్కటన్'. దుఃఖమవ్వలనిడి జానకిని దునమవలయునట. రావణుని కోరిక యిప్పట్టున విచిత్రముగనున్నది.

మండోదరి రామునితత్త్వమును భర్త కెరిగించినది. సీతను సంహరింతునని ఆమె మాటనీయలేదు. ఆమాట మండోదరి పట్టించుకొనలేదు. రామునిచే రావణుడు నిహతుడగునని ఆమె మున్నె యెఱుగును. అమె భావితాంతఃకరణయై జరగబోవు విషయములను వివరించుచున్నది.

తే. సంగరంబున నీకింకఁ జావునిజము
నాకు నీతోడ ననుగమనంబు సేయ
రాదు ముదిమియు మరణంబులేదటంచు
మున్నువరమిచ్చె మాతండ్రి మునివిరోధి /యుద్ధ. 2593/

తనకు రాగలకష్టములనిట్లు ఏకరువు పెట్టినది. ఈసన్ని వేశమున కూడ ఆమె సీతను నిందించలేదు. ఆమె రాక్షస స్వభావము గలదయినచో రావణుడు చెప్పకమున్నె సీతను వధింపతలచి యుండవలెను. ఆమె అట్టి దుశ్శీలకాదు. ఆమె స్వాభిమానవతి. సంస్కారవతి అంతటి సంస్కారవతియు వైధవ్యముతోబాటు వచ్చుతోడికోడలి రాచరికమును మరువలేక పోయినది.

వైధవ్యముకంటె స్త్రీకి దుఃఖములేదు. కాని అంతటి దుఃఖమునను మండోదరికి సరమకు దాసినికావలయుసను బాధకల్గినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తే. సంభ్రమమ్మున నల విభీషణుని భార్య
సరమ పంచినపనులన్ని సంతతంబు
దాని చందాన(జేయుచు దోసిలొగ్గి
బ్రతుక వలసె నాకింక సుపర్వవైరి.

సరివారలలో చౌకయగుట స్త్రీలకెంత దుర్భరము. ఈ పాచిక తోడనే మంథర కైకమనస్సు కలుషితము జేయగలిగినది. కౌసల్యకు దాసి వగుదువనుటతో ఆమెకు రామునియెడలగల ప్రేముడి సడలి పోయినది.

ఆంధ్రీకరించినంతవరకు యథా మూలకముగా, మూలశ్లోక తాత్పర్యము చెడకుండ ఆంధ్రతాముద్ర నలంకరింపజేసి ఆంధ్రీకరించినవాడు వెంకటకవి.

యాగసంరక్షణార్థమై రాముని విశ్వామిత్రునివెంట నంపుటకు సందేహించిన దశరథునితో విశ్వామిత్రుని పలుకులు కోపతీవ్రతకు, వ్యంగ్యభాషణమునకు నిదర్శనముగ తెలుగువారి బాణియనిపించు నట్లున్నది.

శా ఎంతోగౌరవ మింతయయ్యె నయితే నేమాయెఁ గానిమ్ము మా
కింతేచాలుఁ గొఱంతయేమి పనులింకే రీతిచే నైన నా
క్కింతైనందుదిముట్టవే లింకేలా మృషావాదివై
సంతోషంబున నుండుమీవు సుఖియై క్ష్మానాథ యేఁబోయెదన్

/బాల. 489/

'మృషావాదివై సంతోషంబున నుండు' మన్న వెనుక మానధనుఁ డెవ్వడూరక ఉండగలడు. తక్షణమే కర్తవ్యపాలకుడైనాడు భూపాలుడు

స్వతంత్ర రచనాసిద్ధహస్తుడయ్యు వెంకటకవి పూర్వకవితా. చర్వణ మధికముగా గావించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనుచరిత్రము నందలి 'అటుజనిగాంచె' అనుపద్యమున కనుకర
ణముగా -

చ. అటుఁజనికాంచె రామవిభుఁ డంబరచుంబిరసాలభూర్జరీ
కుటజ తమాలతాలవటకుందకురంటక కోవిదారవి
స్ఫుటకరవీరలోధ్ర తరుమాతమఃధూకవిశాలశింశుపా
పటలవిరాజితంబయిన భాసుర దావము భూరిరావమున్
/అరణ్య. 135ప/

అట్లే భాగవతమున శివుడు హాలాహలభక్షణ సందర్భమునందలి
'కదలంబారవు పాపపేరులు' .... అను పద్యమును తలపించురీతిలో

మ. శరసంధానముసేయుచోఁ దివియుచోఁ జాపంబుసారించుచో
నరిమేనం గుఱివెట్టుచోఁ గడఁగి ప్రత్యాలీఢపాదస్థుడై
పరుషోగ్రాస్త్రము లేయుచోఁ బరులదోఃప్రాబల్యము ల్మాన్చుచో
ఖరుఁడా! యాతని నేర్పు నెవ్వరి యెడంగానం ద్రిలోకంబులన్
/అరణ్య. 351/

యుద్ధకాండాంతమున రామపట్టాభిషేకము నాటి సూర్యోదయ
వర్ణనమున వెంకటకవి శ్రీనాథుడు కాశీఖండమునందలి సూర్యోదయ
వర్ణనను అనుకరించి సీసపద్యములలో రచన కావించినాడు.

నూనూగు మొలకయెండ, పిచ్చుకకుంట, పాటలద్యులి నొక
కొన్ని ప్రాఁకెనభము, ప్రాగ్దిశాభ్యంతరము, కమలకొలువుండె
గెందమ్మి గద్దెమీఁద' మున్నగు పలుకుబడు లా పద్యములందలి
శ్రీనాథుని ప్రభావము చాటునవి.

3319, 3320, 21, 22, 23, 24, 25, 26 పద్యములు శ్రీనాథుని
వనిపించు రీతిలో నున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వెంకటకవి కవిత లలితభావయుక్తమయినది. లలితపద సమ న్వితమైనది.

యథావాల్మీకముగ రామాయణము ఒక్కచేతిమీదుగ తీర్చి దిద్దిన తొలి రామాయణమిది.

కావ్యారంభమున శ్రీరామునితోబాటు సామీరిని, రామాయణ మునుకూడ స్తుతించిన భక్తుడు వెంకటకవి. హనుమంతుని గొల్చిన పూర్వకవులు గలరుకాని, రామాయణమును ప్రత్యేకము స్తుతించిన కవులు సకృత్తు.

ప్రాణానిలుని పుత్త్రుడెట్లు ఎవరెవరి ప్రాణములు నిలిపెనో వర్ణించినాడు కవి.

సీ. రామనామాంకిత రత్నముద్రిక యిచ్చి
జనకజ ప్రాణమేఘనుఁడు నిలిపె
మైథిలివరశిరోమాణిక్య మర్పించి
కడిమి నెవ్వాడు రాఘవునిఁబ్రోచె
బ్రతికించె నెవ్వాఁడు పరమ దివ్యౌషధీ
దానంబుచే సుమిత్రాతనూజుఁ
బూని యెవ్వాఁడు రామునిరాక యెఱిగించి
భరత శత్రుఘ్నుల బ్రతుకఁజేసె
సమరమున మూర్ఛనొందిన సకల కపుల
ప్రాణము లొసంగి యేమహాబలుఁడు మనిచె
నట్టిపరమోపకారి జితాఖిలారి
నద్భుతవిహారి సామీరి నభినుతింతు /పీఠిక. 8/

ఈకవి రామాయణమునుకూడ నొక సీసపద్యమున స్తుతించినాఁడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీ. వేడ్కతోనెద్దాని వినినఁ బఠించినఁ గర
 మర్థి భోగమోక్షము లొసంగు
నరుదారనెద్ది నాయత్త్రాక్ష్యఖ్య సత్పర
 బ్రహ్మ నివాసమై పరగుచుండు
రత్నాఢ్యమగు సముద్రముభంగి సత్కథా
 విస్తీర్ణమై యెద్దివినుతికెక్కు
నొక్కపాదంబైన నొక్కపదంబైన
 వెద్దానిబఠియింప నిచ్చుఁబరము

తే. శ్రుతిమనోహరమెద్ది విశ్రుతపురాణ
మునిరచితమెద్ది సత్కావ్యముఖ్యమెద్ది
యట్టి బుధసేవ్యమైన రామాయణమున
కాదికావ్యంబునకు నతులాచరింతు /పీఠిక. 10/

కావ్యరామాయణకర్తలలో కొఱవి సత్యనారన యొకడు పేర్కొన దగినవాడు. ఈతనికి ఆంధ్రకవితామహుడను బిరుదము గలదు. కొఱవి గోపరాజు 'సింహాసన ద్వాత్రింశిక' యందు -

క. రామాయణకృతి కృతియై
తామెరయుచు నాంధ్రకవి పితామహుడనగా
భూమిని మించిన భీమన
నామంబుగ బరగె సత్యనారన ఘనుడై /సింహా. 1-49/

ఈ రామాయణమునుగూర్చి యింతకుమించి వివరములు తెలియ రాకున్నవి లాక్షణికులెవ్వరును ఈ రామాయణమునుండి యొక్కపద్య మయిన నుదాహరించిరి కారు. ఆంధ్రకవిపితామహుని రామాయణము, ప్రబంధపరమేశ్వరుని రామాయణము రూపటిపోవుట ఆంధ్రుల దురదృష్టము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యథావాల్మీకి రామాయణము :

గోపీనాథము వెంకటకవి వలెనే యథావాల్మీకముగ రామాయణమును రచింప ప్రయత్నించిన వారిలో ఘనగిరి రామకవి యొకడు. ఈతని యథావాల్మీకి రామాయణము అముద్రితము.

యథాశ్లోక తాత్పర్యనిరూపణ రామాయణము :

ముద్రితమైన యథావాల్మీకిరామాయణము 'కవిషష్ఠము' చే రచింపబడినది. వాల్మీకి రామాయణమును యథాశ్లోక తాత్పర్య నిరూపణరూపమున కాణాడము పెద్దనసోమయాజి / బాల /, కొత్తపల్లి రామచంద్రాచార్యులు /అయోధ్య/, గార్గ్యపురము సుబ్బశాస్త్రి /అరణ్య/ కామసముద్రము అప్పలాచార్యులు / కిష్కింధ /. తిరుమల కృష్ణాచార్యులు /సుందర/, బోరవెల్లి శేషాచార్యులు /యుద్ధ/, అనువారలు ఆంధ్రీకరించిరి, ఇది గద్వాల సంస్థానాధీశుడగు సోమభూపాలుని యాజ్ఞమేరకు ఆతని ఆస్థానకవులచే రచింపబడినది. రెండునంపుటము లుగ ముద్రింపబడినది. మొదటి నాల్గుకాండములు ఒకసంపుటము, చివరి రెండుకాండములొక సంపుటము. ఒక్కొక్కకాండము మరల ఆశ్వాసములుగ విభజింపబడినవి. యుద్ధకాండము పూర్వభాగమని యుత్తరభాగమని రెండుభాగములుగ రచింపబడినది. మొత్తము ఇరువదియైదాశ్వాసముల గ్రంథమిది. వాల్మీకిశ్లోకములకు తాత్పర్య ప్రాయమగు అనువాదము. ఉత్తరకాండమును వీరు చేకొనలేదు.

ఆంధ్రవాల్మీకి రామాయణము :

ఇరువదవశతాబ్ది మొదటిపాదమున శ్రీ వావిలకొలను సుబ్బారావుగారు యథావాల్మీకముగ ఉత్తరకాండనుకూడ తెనిగించి సమగ్ర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామాయణ రచయితలుగ కీర్తి గడించిరి. వీరు తమ రచనమును తొలుత ఆంధ్రవాల్మీకి రామాయణమను పేర విడిగ నొకపతి ముద్రించిరి. అతరువాత మందరవ్యాఖ్యతో ఒక్కొక్క కాండను వేరువేరుగ ప్రచురించిరి. ఆంధ్రవాల్మీకి బిరుదాంకితు లయిరి.

రామాయణ వ్యాఖ్యాతలు చెప్పిన అర్థములు కూడ తమ ఆంధ్రీకరణపద్యమునకు కూడ చెప్పవీలగురీతిని వీరి ఆంధ్రీకరణము సాగినది. 'మానిషాద' శ్లోకమునకు బోయని పరముగ నొక అర్థము, విష్ణుని యవతారపరముగ నొకయర్థము గలవు. రెంటిని ఆంధ్రీకరణమునగూడ జూపిరి.

తే. తెలియుమా నిషాదుండ ప్రతిష్ఠనీక
ప్రాప్తమయ్యెడు శాశ్వతహాయనముల
గ్రౌంచమిథునంబునందు నొక్కండునీవు
కామమోహితముం జంపుకారణమున

మూలశ్లోకమున పాదమునకు సమాక్షరములుండుట గమనించి సమాక్షరైశ్చతుర్భిర్యః, పాదైర్గీతోమహర్షిణా/వీరు ప్రతిపాదమున పదమూడు అక్షరములుండునట్లు రచించిరి.

బోయపరమగు అర్థమున - 'తెలియుమా + నిషాదుండ ప్రతిష్ఠ + నీకున్ + అప్రాప్తంబగు' అని విరుపు.

అవతారపరముగ - 'తెలియు + మానిషాదుండ + ప్రతిష్ఠ + నీక + ప్రాప్తంబగు' అని విరుపు.

మానిషాదుండ అనుటలో శ్రీనివాసుడనియు, ప్రతిష్ఠ నీక ప్రాప్తంబగు అనుటలో నీకే ప్రాప్తించుననియు అర్థము వచ్చినది. పూర్వకవులెవ్వరును రెండర్థములను తెనుగునకు తేలేదు. ఇట్లే 'రామా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దశరథ ...' అను శ్లోకమునకును వీరి ఆంధ్రీకరణము వివిధార్థ సంభరితమై యొప్పినది. వ్యాఖ్యానార్థముల సయితము ఆంధ్రీకరణమున పొందు పరచుకొనిన మొదటి ఆంధ్రమహారామాయణము శ్రీ వావిలికొలను సుబ్బారావుగారిదే యని నిశ్శంకగా చెప్పవచ్చును.

ఆంధ్ర శ్రీ రామాయణము :

వావిలికొలనువారి రామాయణముతో సమకాలీనమై జనమంచి వారి రామాయణ మహాకావ్యావిర్భావము జరిగినది. అవి రెండును అనార్శ్యలో పోటీపడిన వనవచ్చును. జనమంచివారి రామావతారతత్త్వ పాఠకులకు ఈవిషయము వేఱే చెప్పనక్కరలేదు.

వీరి రామాయణమునకు ఆంధ్రశ్రీ రామాయణమని పేరు. బాలకాండనుండి ఉత్తరకాండాంతమువరకు యథావాల్మీకముగ తెనిగింపబడినది.

వాల్మీకి రామాయణమునకు గల గోవిందరాజు, మహేశ్వర తీర్థుల వ్యాఖ్యానములనుగూడ పరిశీలించి తమ ఆంధ్రీకరణము చేసినట్లు పేర్కొనిరి.

క. మునివాక్కులఁ గలయర్థం
బును వ్యర్థముచేయ కొక్కపోలికను దెనుం
గునఁ గూర్చితి, వ్యాఖ్యాద్వయ
మునఁ గల్గిన యర్థయుగము మునుకొని యొకచోన్
/పీఠిక 52/

చెప్పినప్రకారము వీరు వ్యాఖ్యానములలోని అర్థములు ఆంధ్రీకరణమునకు సాధ్యమైనంతవరకు వచ్చునట్లు వ్రాసిరి, తమ తెనుగు పద్యములకు వారే స్వయముగ టీక వ్రాసికొనిరి, 'మానిషాద' శ్లోకమునకు వీరి తెనిగింపు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. వినుమా నిషాద! క్రౌంచమి
థునమున నివీటికొకడు దునిమి తా శోకం
బున మోహము నొందుచుఁగడుఁ
దనరఁగ నిలఁ గనుము శాశ్వతమగు ప్రతిష్ఠన్

కను + అశాశ్వతమగు ప్రతిష్ఠ - అని ఒక అర్థము
కనుమ + శాశ్వతమగు ప్రతిష్ఠ - అని ఒక అర్థము
వినుమా + నిషాద, విను + మానిషాద అని విరుపు.
'రామం దశరథంవిద్ధి' యను శ్లోకమున కాంధ్రీకరణము -

క. కనుమా రాముని దశరథు
గనుమా మేల్ తెల్విన జనకప్రభుపుత్రిన్
గనుమా యయోధ్యను నటవి
జనుమయ యథాసుఖము గ సుతసత్తమ యింకన్

శ్రీకృష్ణ రామాయణము :

ఈకాలముననే రచితమైన శ్రీకృష్ణరామాయణమున కొక వైశిష్ట్యము గలదు. ఆంధ్రవాఙ్మయమున భారతమును ముగ్గురు, భాగవతమును నలుగురు, రంగనాథ రామాయణము నిరువురు, భాస్కర రామాయణమును నలువురు పూర్తి చేసిరి. కాని ఆధునిక కాలమున శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు భారతభాగవతరామాయణముల నొకచేతిమీదుగ రచించిరి. రామాయణరచనచే వీరు ప్రసన్నవాల్మీకి బిరుదాంచితులైరి. కాని వీరు రామగాథను యథావాల్మీకముగ గాక నటునటు సముచితములగు మార్పులను గావించిరి. వాల్మీకి వర్ణించిన కథాభాగములనే పౌర్వాపర్యముగ మార్చిరి. ఉత్తరకాండములో వర్ణింపబడిన రాక్షసుల జన్మవృత్తాంతములు శాస్త్రిగారి రచనమున బాలకాండముననే వర్ణింపబడినవి. రావణుడు మున్నగువారల విషయము కూడ పాఠకులకు ముందుగనే తెలియవలయునని వారీమార్పు చేసి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యుండిరి రాక్షసుల వృత్తాంతమే గాక వీరు దశరథుని వీరపరాక్రమములను వెలువరించు విషయములనుగూడ వర్ణించిరి. దేవలోకమును దశరథుని యుద్ధము, కైకచేసిన సహాయము, కైకకిచ్చిన వరములు కూడ అచట ప్రస్తావించిరి. శాంతాదేవి జన్మవృత్తాంతము, వాల్మీకి వృత్తాంతముకూడ వీరు బాలకాండమున వివరించిరి.

రావణుడు, మంథర, కైకేయి పాత్రలను మహోదాత్తముగ చిత్రించిరి. రామావతారమునకు మూలభూతుడు రావణుడు. అట్టివాడు ఏ కారణమున సీతాపహరణము గావించెనో వీరు వివరించిరి. రావణుడు మహాజ్ఞానియనియు, సీతాదేవియెడల మాతృభావముతోడనున్నాడనియు స్పష్టముగ చెప్పిరి. సీతయే స్వయముగ రావణునిగూర్చి పుత్రవాత్సల్యమొలుక రీతిని పల్కెను.

క. నను మాతృభావముం గొని
కనుగొనెనే కాని తప్పుగతి కేనాడున్
మనముం జేసియెఱుంగడు
ఘను డాతండందు గాని ఖలుడననయ్యెన్ /ఉత్తరకాండ/

ముక్తికాంతా స్వయంవరమునకై, మున్ను తనకున్న శాపము నుండి విముక్తి నొందుటకై సీతామహాదేవి నపహరించెనేగాని కాముకుడై కాదని నిరూపించి రావణపాత్రకొక మహనీయస్థితి కల్పించిరి.

అహల్యకు పంచకన్యలలో ప్రథమగణ్యయగు నటుల రాముని చే వరము నిప్పించిరి. ఉత్తరకాండమును పూర్తిగ మార్పుజేసిరి. కావ్యము మంగళాది, మంగళాంతము కావలెనను తలపుతో సీతాపరిత్యాగము, సీతాభూవివరప్రవేశము వీరు మార్పుజేసిరి. శ్రీరాముడు సీతను విడిచిపెట్టెనను విషయము వీరికి మనస్కరింపలేదు.

మాతృగర్భమున నుండియే అభిమన్యుడు, ప్రహ్లాదుడుమున్నగువారు విద్యావంతులయినట్లే వీరిరామాయణమున కుశలవులు తల్లిగర్భ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మున నున్నపుడు వాల్మీకి తమతల్లి సీతాదేవికి చెప్పిన రామాయణ
మును చెవులొగ్గి వినిరని కవిసార్వభౌముల వర్ణనము.

కవిపేరుతో కలసి ఈ రామకథ శ్రీకృష్ణరామాయణమైనది.

రామాయణ కల్పవృక్షము :

ఆధునికయుగమున పొడసూపిన మహాకావ్యరామాయణములలో శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి రామాయణము అనేకవిధముల అభినందనీయమైనది. వీరి రామాయణ నామము 'రామాయణకల్ప వృక్షము'. పేరునకు తగినట్లుగ నిది కల్పవృక్షమే. వివిధఛందస్సుల ప్రయోగములకు, పదప్రయోగములకు, రసపోషణకు, పాత్రచిత్రణ లకు అది కల్పవృక్షమే.

రామాయణము దక్కినందుల కీకవి మహదానందము నందిరి. అభావమును వీరు -

'అచ్చమైన యమృతమధురులు త్రావి నా
రోయి! దానికే నసూయపడను
పరమమౌనియైన వల్మీకికృతరామ
సత్కథా సుధారసంబుఁద్రావి'

అచ్చమయిన అమృతమునకంటె చవులూరు రామకథకే వీరు జేజేలు పట్టినారు. మఱల సదేల రామాయణమని ప్రశ్నించుకొని వీరు.

'కవిప్రతిభలోన నుండును గావ్యగతశ
తాంశముల యందుఁ దొంబదియైనపాళ్ళు
ప్రాగ్విపశ్చిన్మతంబున రసము వేయి
రెట్లు గొప్పది నవకథాధృతినిమించి'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవకథాద్భుతికంటె రసము గొప్పదని తలంచి రామకథనే గైకొని 'శతపత్రిభలో నుండును గావ్యగత శతాంశములయందు తాంబదియైనపాళ్ళు' అనుమాటను సత్యమని నిరూపించిరి.

'వ్రాసిన రామచంద్రకథవ్రాసితి వంచనపించుకో' మనిన తండ్రియాజ్ఞ, తన జీవునివేదన నేకముగుటతో రామకథ రచించెదనని వివరించి యుండిరి.

సందర్భోచితములగు వివిధ వృత్తప్రయోగములీ రామాయణమున నడుగడుగున గలవు. కైక, శాంత, విశ్వనాథ వారికవితలో ప్రాత్త్రదనమును నిలుపుకొనిరి. అంధ్ర, జానపదులు శాంతకు ఆడబిడ్డ గౌరవము నిచ్చిరి. వారికంటె ఈకావ్యము శాంతస్థానము ఉన్నతమైన తీరును తీర్చిదిద్దబడినది.

కైక రామచంద్రుని కీర్తికి కారణభూతురాలై నిలిచినది. రామచంద్రుని, యశస్సు ప్రకాశించుట కామె 'తళత్తళడాగురేక' యైనది. ఆభావముతోడనే వీరు బాలకాండమున 'కేకయరాజకన్య హేలారతి డాగురేకుల తళత్తళజాతుక రాజుకంటికిన్' అని వ్రాసియుండిరి. మధునాపంతుల సత్యనారాయణగారు వీరి కల్పవృక్షమును గూర్చి ఆ ధ్రరచయితలలో 'ఒకకొమ్మదులిపి కొన్నిపూలు రాలెద' ననిరి. ఒకరెమ్మతాకినను పలుపువ్వులురాలు కవిత వీరిది శివధనుర్భంగ ఘట్టము వీరిరచనలో ప్రత్యేకము పేర్కొనదగినది. శివధనుర్భంగమునకుమున్ను సీతనుగాంచిన శ్రీరాముని మానసము వీరివర్ణనమున మహోన్నత స్థాయినందినది.

సీ. ఇదమిత్థమని నిర్ణయింపంగా రానిదీ
కోర్కియో రూపుంగైకొన్నయట్లు
జన్మజన్మాంతర సంగతమ్మైన యా
శబలంబవధికి సాగినట్లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

ప్రాణముల్ బయటికివచ్చి మున్గాకార
Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొనయించి దర్శనమిచ్చినట్లు

తనసృష్టిలోని యుత్తమభావమానంద

ముగఁ బొంగి బింబమైపొడిచినట్లు

అల అరుంధతియును నహల్యయును గోస

లాత్మజయుఁ ముప్వురి యాననముల

కన్నను బవిత్రిమగచు శృంగార భావ

మొడిసిపట్టిన ముఖచంద్రుఁడొకఁడుతోఁచె /298 బాల/

అట్టి 'ముఖచంద్రుడు' శివధనుర్భంగవేళకు అతని దృష్టికి ఆగలేదని కవివర్ణన.

'అతనిదృష్టికి జానకియాఁగలేదు

అతనికృష్టికి శివధనుస్సాఁగలేదు

సీతపూజడవెన్నుగా శిరసువంచెఁ

జెలకు గడవోలెనడిమికి విరిగెధనువు'

మానికొండ రామాయణము :

గ్రంథకర్త యింటిపేరుతో ప్రచారమైన రామాయణ కావ్యములలో మానికొండ రామాయణ మొకటి. దీనిని గ్రంథకర్త తెలుగు వాల్మీకము అనుచున్నాడు. దీని రచయిత శ్రీ మానికొండ సత్యనారాయణగారు. వీరు 1921 - 43 కాలమున జైలులోనుండి అచటనే రామాయణరచన నారంభించిరి సుందరకాండము వ్రాసిరి.

వీరిని, వీరిరచనమునుగూర్చి శ్రీకాటూరి వేంకటేశ్వరరావు గారు పీఠికలో నిట్లు వ్రాయుచున్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'కృష్ణాపత్రిక సంపాదకత్వభారం వహించవలసింది, మీజీవికకు కొంత ఆదరువుగా ఉంటుంది' అని బ్రతిమాలితే, 'ససేమిరా వల్లకాదు నేను రామాయణం వ్రాసుకోవా' లన్నారు. అట్టి రక్కెస పట్టుతో రామాయణరచనచేసి కృతకృత్యులైనారు'.

'కొరగానివని తోచిన శాసనాలను, సంప్రదాయాలను తృణీకరించి బ్రదుకుబాట వెంటనడచి వచ్చిన ఆ సత్యనారాయణశాస్త్రియే తన భావతీవ్రత కడ్డమని తోచిన ఛందోవ్యాకరణాది నియమాలన్నిటిని తొలగద్రోస్తూ ఈరామాయణ రచనామార్గాన చరచరా నడచివచ్చారు గనుక నేను 'మీరచనాపద్ధతి పండితలోకం ఆమోదించదేమో' అని సూచించాను .... శాస్త్రిగారు 'నామార్గంనాది. నాకు కావలసింది రచనా సౌలభ్యం' అన్నారు.

'గ్రంథం మంచిదైనప్పుడు, చెఱకునకు వంకబోతేమి ? చెడునె తీపి?' అనుచున్నారు శాస్త్రిగారు. అట్లనుటయేగాక గ్రంథకర్త ఉపోద్ఘాతములో 'నారచన యథావాల్మీకముగ సాగుటకై కాబోలు తెలుగునందు సాంప్రదాయకముగ అవలంబింపబడుచున్న ఛందోలక్షణములలో గూడ మార్పులుచేయు సంకల్పము, ధైర్యము, నిరంకుశత్వము, నాకు కల్గినది. ఈ మార్పులే చేయనిచో రసములో నడకలో.హాయిలో శ్రావ్యతలో, భావప్రసన్నతలో యీనా రచన యథావాల్మీకముగ నుండెడిదికాదు. నాయీ గ్రంథము 'తెలుగువాల్మీకమనుటకు వీలుండెడిదికాదు' భాష, భావము మాత్రమేగాక వీరి ఛందస్సుకూడ తెనుగు దేశీయమైనదే. ఆటవెలది, తేటగీతి, ద్విపదలలోననే అధికభాగము రచింపబడినది.

ఏసర్గమున కాసర్గ ఆంధ్రీకరింపబడినది.

యుద్ధకాండాంతమువరకే వీరి రచనము సాగినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మానికొండవారు ఉత్తరకాండను వ్రాయలేదు. అత్మకూరి గోవిందాచార్యుల వారు తమ గోవిందరామాయణమును ఉత్తరకాండ రచనతో నారంభించిరి. వీరి ఉత్తరకాండ రచనా విషయమునుగూర్చి శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారిట్లు వ్రాయుచున్నారు.

'ఉత్తరరామాయణమునందుగల యుపకథలెల్ల నిందుపేక్షింపబడినవి. తిక్కన నిర్వచనోత్తరరామాయణము, పాపరాజు నుత్తర రామాయణము మొదలగునవి కవితావిలాసంపు సొంపునాస్వాదింపగోరు కూరిచిన కృతులు. ఈ గోవింద రామాయణమునకు వానికిని పోలిక లేదు. అగ్రంథములు పాఠకుని గీతాస్వారస్య కల్పనా చమత్కారానుభవ రసికుని గావింపగల్గినవి. ఈగ్రంథము పాఠకుని శ్రీరామ భక్తపరుని, సుఖదుఃఖనిర్వికారుని పరమార్థపరాయణుని గావింపగల్గినది. కవితా వికృతులంతగా గానరాకున్నంత మాత్రమున నిది కావ్య గౌరవము లేనిదనరాదు. వంకలు దీటినశయ్య, పొంకముగల పలుకుతీరు, శుచిరుచులుగల పాకము, ఎడిగల కథావస్తుగతి యిందున్నవి' ఉత్తర రామాయణ కథావస్తువునకిట్టి కవితాపరికరమే కావలసినది కృత్రిమ కవితా కల్పన లిందులేవు. కథాగతి సూటిగానున్నది. ఔచితి చక్కగా సంరక్షితమయినది. పుష్పములోని కథాపరమార్థమునకు తొడిమవోలె గవిత వెనుకంబడియున్నది'.

ఈకావ్యమున అశ్వాసములకు విహారాశ్వాసము, వియోగాశ్వాసము, సుతోదయాశ్వాసము, నిర్గమనాశ్వాసము, పునస్సంయోగాశ్వాసము అని పేరిడిరి

ఉత్తరరామాయణమున సీతనుగూర్చిన వీరిపద్యమొకటి ఆణిముత్తెమువంటిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తే. ఆమె జీవిత మొక్కమహా స్రవంతి
బహుళకాంతారసీమలఁ బారిపారి
మెట్టపల్లములెన్నెన్నొ మెట్టిమెట్టి
శాంతిగనదాయెఁ దల్లిలో సమయుదాఁక

ఉత్తరకాండరచనము పూర్తియైన తరువాత వీరు బాలకాండ మును రచించిరి.

'జానకిని రాఘవుఁడు వీడు చరితనాఁడు
భక్తతతికంటతడివెట్ట వ్రాసినాఁడ
జానకిని రాఘవుఁడు గూడ చరితనేఁడు
భక్తతతిసంతసింపంగ వ్రాయువాఁడ'

అని ప్రత్యేకముగ చెప్పుకొనిరి. బాలకాండము నందలి ఆశ్వాసము లకు లీలాకృపాశ్వాసము, అవతారాశ్వాసము, శరణాగతాశ్వాసము అనిపేరులు.

సీతావివాహఘట్టమున 'సీతయియ్యదియ మదీయపుత్రిక సుమా! గ్రహింపుముపాణి బాణిచే' అను మకుటముతో నేడు పద్యములు వ్రాసిరి. ఇది సప్తపదికి సరి వాకునది కావచ్చును.

బాలకాండాదిని వీరు వాల్మీకి శాపవృత్తాంతమును వివరముగ చెప్పిరి.

శ్రీమద్యోగానందాంధ్ర రామాయణము :

శ్రీయోగానందకవి శ్రీమద్యోగానందాంధ్ర రామాయణమను పేర రామాయణము పట్కాండలు రచియించెను. వీరికి శ్రీకొక్కొండ వెంకటరత్నముగారు 'నూతనపోతన' అను బిరుదము నిచ్చిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుందరకాండమునందలి సీతారావణుల సంభాషణము, సీతా హనుమల సంభాషణమునకు పాఠకు లానందించి ప్రత్యేక ప్రతుల నై వేడగా సుందరకాండమును ప్రత్యేకముగా ముద్రింపించినని కవియే పీఠికలో చెప్పియుండెను.

సంభాషణములను పెంచి నాటకీయశైలిలో తెలుగునుడికారములతో రచించినాడు. తేటతెలుగు పదములతోడి పద్యములకు తోడుగా నారికేళఫలపాకమున కెనయగు సంస్కృత సమాసభూయిష్ఠమగు రచనములు నిందు గలవు

బ్రహ్మాస్త్ర ప్రయోగవేళను వర్ణించుతటి యాపద్యమును చూడుడు.

మ పటుకృష్ణాధ్వ శిఖాచ్ఛటాచ్ఛటలు దుర్వారంబులై మించెది
క్కటు పూర్ణస్ఫుటవిస్ఫులింగగణదుర్దాంతప్రణాదాళి(బో)
త్కటు సంవర్తనటన్మహేశ్వరు బలెం దత్కంజగర్భాస్త్రము
ద్భటు వేగోద్ధతి వచ్చువేళ సలిపెన్ బాణుల్మహార్తధ్వనుల్ /983/

పైత్యరోగికి నిడు పంచదార చేదుగా, చూచిరమ్మనిన గాల్చి పేల్చి, పాపిచిరాయువు, కొఱవి తోడుతం తలగోకికొలియు, ఈనగాచి నక్కల జారికడ్డమాడ్కి మున్నగు తెలుగు నుడికారములు లెక్కకు మిక్కిలి వారి రచనమున గాననగును.

రావణునకు హనుమానుడు తనప్రభువును గూర్చి వివరించుతటి యీకవి కవితావేశము పొంగిపొరలినది.

సీ. నినువాలధిని జుట్టి వననిధితలిలోన
నోలిముంచిన ఘనవాలివాలి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కోలకొక్కెండేసి కూర్చియుక్కలఁ గోసి
నట్టిం డజయ్యుఁడయ్యాజిపట్టి
విరథమూరాజి భీకరకార్తవీర్యార్జు
నుని చట్టుపల్ తుత్రిటిం దునిమినట్టి
పరశురాముని విల్లుపట్టి దోర్వీర్యమ్ము
దిగద్రావినట్టి దిట్టసుమ్మి
ముజ్జగమ్ముల జగజెట్టి పుణ్యమూర్తి
యహిత సమఃర్తి సఘవర్తి యఖిల జగతి
కర్చనార్హుం డమేయుఁడు ద్యుత్ప్రతాప
మూర్తి సుమి రావణా రామమూర్తి కనుమి

గీ. శత్రుభీముఁడు రఘురామసార్వభౌముఁ
డాశ్రితారాము డర్క కులాభిరాముఁ
డార్యమునిసోముఁ డుద్దాము డఖిలసుగుణ
ధాముఁ డమరగణసువినోదాముఁడు సుమి /1065/

కథావిషయమున నీకవి వాల్మీకినే యనుసరించెను. కాని యొక్కయెడ మాత్రము స్వతంత్రించి లోకమునవాడుకనున్న కథను వర్ణించెను. అది వాలమునకు కోకలనుచుట్టునపుడు పెంచినతోకను సీతాసతి చీరలెత్తుకునగా ముడిచివేయు విషయము.

ఆ.వె సీతకట్టుకొన్న చేలంబునుందెచ్చి
చుట్టబెట్టుదమని చూచునంత
నంతరంగమందు హనుమంతుడూహించి
సంగ్రహించబొనర్చె సరగఁదోఁక

అత్యాధునిక రామాయణములలో అర్థస్థాన మందగల కావ్యమిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జగన్నాథ రామాయణము :

ఆధునిక రామాయణములలో జగన్నాథరామాయణము పేర్కొన దగినది.

తంగిరాల జగన్నాథశాస్త్రిగారు కర్త. ఇది వాల్మీకి రామాయణానుసరి మాత్రమే కాదు. హనుమత్, ఆనంద, అధ్యాత్మ, అగస్త్య, బోధాయన, భరద్వాజ, యాజ్ఞవల్క్య, ఆశ్చర్యాది రామాయణముల నుండికూడ వివిధగాథలు భావములు గ్రహించి రచించిరి.

సీతారామాయణము :

తూము సీతారామదాసుగారి సీతారామాయణ మొకటి యిచట విమర్శింప తగినది.

షోడశోత్తర శతాధిక సహస్రగద్యపద్యాత్మకము, ఉత్తరకాండలో ఏడుకాండలుగల సంపూర్ణ రామాయణమిది.

రామాయణ రచయిత లందరివలెనే నీకవియు మరల నిదేల రామాయణమని ప్రశ్నించుకొని తానశక్తుండనైనను మించినది లేదనుచు -

'వక్రగతినిబొంది వర్థిలు మాత్రాన
జెఱకు మాధుర్యంబు తఱిగి -

పోవని విధమున రామకథామాధురి చెడదని వివరించెను.

బాలకాండము తక్కిన రామాయణములందువలె గాక రావణుని దేష్టవర్ణనముతో నారంభింప బడినది పాయసవిభాగము వివిధ రామాయణముల వివిధరీతులలో నున్నది వాల్మీకి, అధ్యాత్మ, ఆనంద రామాయణముల ననుసరింపక ఈకవి మరొక రీతిగ వర్ణించిరి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. సగభాగము గౌసల్యకొ
సగిక్కైకకుఁ దక్కసగ మొసంగిమరల్కీనా
సగములు రెంట సుమిత్రకు
సగము సగమొసంగెరాజు సద్ధర్మగతిన్

కౌసల్యకు, కైకకు రాజు పాయసము పంచియీయ వారే తమ తమ భాగముల సగభాగము సుమిత్రకిచ్చినట్లు అధ్యాత్మరామాయణమున గలదు. ఇందు దశరథుడే వారివారి భాగముల వగభాగములు తీసి సుమిత్రకిచ్చెనని వర్ణించిరి. ఎట్లయినను నిది వాల్మీకి విభజనముకాదు

ఆధునిక రామాయణముల : తీరు తీయములివి గోపీనాథరామాయణము వెలువడిన తరువాత శతాబ్దికాలములో నిట్లు పదిమందికి పైబడిన మహాకవులు రామాయణ మహాకావ్యమును అంధ్రీకరించిరి. సాధారణ దృష్టికిది చర్వితచర్వణమనిపించక మానదు. ఈ రామాయణములన్నిట నొక్కొక్కదానికి నొకొక్క వైశిష్ట్యము గలదని చెప్పనగును కావుననే ఒకకవి చెప్పినట్లు 'వ్రాసినవ్రాతలే తిరిగివ్రాసి వినూత్న వైభవోల్లాసములాస్యమా' డించిరి యని యనవచ్చును

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రబంధ-రామాయణము

అయ్యలరాజు రామభద్రుడు-రామాభ్యుదయము

కంకంటి పాపరాజు - ఉత్తరరామాయణము

రామకథ ఉపకథగా చెప్పిన ప్రబంధములు

సంస్కృతరామ నాటకములు - ఆంధ్రప్రబంధములు

చంపూప్రబంధములు/భోజచంపువు/

అధ్యాత్మరామాయణములు

ఆనందరామాయణము

బాలరామాయణము

సేతుబంధము

తులసీదాసు రామాయణములు

కబంధరామాయణము

విచిత్రరామాయణము

రామచంద్రోపాఖ్యానములు

కళ్యాణప్రబంధములు

పట్టాభిరామాయణము

కుశలవోపాఖ్యానము

ఇతరప్రబంధములు

మాలికాప్రబంధములు

ఛందోభేదములలో రామాయణములు

ప్రత్యేక కాండముల రచనలు

రఘువంశములు

కవులపేరిట రామాయణములు

వివిధరామాయణములు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రబంధము - రామాయణము

ఆంధ్రసాహిత్యప్రక్రియలలో ప్రబంధమునకు ప్రత్యేకవిశిష్టత గలదు. ఆవిశిష్టతకారణముగ ఆంధ్రప్రబంధకవులు పేరు గడించికొని నారు. అట్టి ప్రబంధప్రక్రియ యందును రామగాథ కథావస్తువునై నిలచినది. ఆంధ్రవాఙ్మయమున కృష్ణదేవరాయల కాలము ప్రబంధ యుగముగ పేరెన్నికగన్నది. ఆ యుగమున వెలసినది 'రామాభ్యుదయము'. కర్త అయ్యలరాజు రామభద్రుడు ఈకవి యష్టదిగ్గజము లలో నొకడస ప్రతీకిగలదు.

రామాభ్యుదయము అష్టమాశ్వాస సమన్వితమగు మహాప్రబంధము. శ్రీరామపట్టాభిషేకముతో ముగియుచున్నది. ఉత్తరకాండకథ నీతడెత్తికొనలేదు. ప్రబంధప్రక్రియ యగుటనే రామభద్రకవి పెక్కు వర్ణనలను తనకావ్యమున చేసినాడు.

ప్రథమాశ్వాసమున దశరథుడు కౌసల్యాది అంతఃపురస్త్రీజనము లతో వనవిహార జలక్రీడాదుల జరిపినట్లు వర్ణించెను. ద్వితీయాశ్వాస మున దశరథుని మృగయావినోదమును వర్ణించినాడు. ఈవర్ణనమున నాతడు మునికుమార వృత్తాంతమును వర్ణించినాడు. ఈ వృత్తాంతము అవాల్మీకము కాదుగాని, స్థానము అవాల్మీకము. ప్రబంధరచన కను కూలముగ కవి యీమార్పును జేసినాడు. మునిబాలకుని కొట్టునాటికి వాల్మీకిరామాయణమున దశరథునకు వివాహముకాలేదు. ఇందు జరిగి నది. జరుగుటలో నష్టములేదు. వాల్మీకిరామాయణమున దశరథుడు కౌసల్యతో తన శాపవృత్తాంతమును అయోధ్యకాండమున వివరించును ఇటు కవియే వర్ణించి చెప్పినాడు. ప్రబంధరచన కనుకూలముగ నుండుటకో, జనశ్రుతినిబట్టియో కథావిషయమున రామభద్రుడు వాల్మీకికి భిన్నమగు రచన కొంతగావించినాడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాయసవిభాగవిషయమున రామభద్రకవి అధ్యాత్మరామాయణము ననుసరించినాడు. కోసలకేకయతనయలకు చెటిసగమీయగా వారు పొరపొచ్చెములేక సవతిపొలతికి సుమిత్రకు మచ్చికతో కృపామతితో పిలిచి యిచ్చిరట.

అరణ్యవాసమునకేగు రామునితో తానును వచ్చెదనని బహుభంగుల వాదించి సీత అరణ్యవాసమున కేగినట్లు వాల్మీకి వర్ణనము. అటు సీతకు రామునియెడగల మక్కువ వ్యక్తముచేయబడినది. అతని నంటియుండుటకు సీత రామునితో తీవ్రముగ పలికి రాముని మెప్పించినది. కాని రామాభ్యుదయమున సీతకు అరణ్యవాసవిషయము తెలియనే తెలియదు. ఆమె మాత్రము రథమధిష్ఠించినది. గుహుని దర్శించిరి. వల్కలాదులను అప్పుడు ధరించిరి. మరికొంతదూరము ప్రయాణము చేసిరి మధ్యమార్గమున సీతకు సందేహము వచ్చినది. రాముని ప్రశ్నించినది.

మ. మనయూరెయ్యది? యెంతదవ్వు మనమీమార్గంబునంబోవుటల్
మనచోటికిఁ బోయిరావలయు? నేలా లేదు తేరిచ్చుటన్?
మనతోటల్వలె బువ్వుటోవరులు సమ్యక్చంద్రకాంతస్థలుల్
గనరావిప్పుడదేమి? నావిభుడు శోకంబాత్మలో నాఁగుచున్.

/పంచ - 37/

సీతకు అరణ్యవాసవిషయమే తెలియనంతటి మెగ్ధగా వర్ణించుటలో ప్రయోజనము లేకపోగ ప్రహసనముగ రూపొందినదీ సన్నివేశము. సీత 'మనమెచ్చోటికి' బోయిరావలయు ననుట చిత్రముగ నున్నది. ఈమార్పు ప్రబంధరచనము కేరీతిగనుపకరింపదు. మరి యీ మార్పేలచేసెనో తెలియరాకున్నది. పట్టాభిషేక భంగము, అరణ్య ప్రయాణము అయోధ్యయందెంతయో యలజడి తెచ్చినవి. ప్రజలకందఱకు తెలిసినవిషయము సీతకు తెలియదనుటలో అర్థము కానరాదు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాల్మీకిరామాయణమున శూర్పణఖ కర్ణనాసచ్ఛేదనము చేసినది లక్ష్మణుడు. రామాభ్యుదయమున 'పరవధూపరాఙ్ముఖాచారసర్వీకార కారుండగు కాకుత్స్థవీరుడు' రాముడే ఆ జంతరక్కసి 'ముక్కరకున్ నొచ్చకుండ ముక్కఅచేసెన్' ఎవరు చేసినను నొకటియేగాని లక్ష్మణునిచే చేయించుటలో రాముని ప్రభుత యున్నది.

రావణాపహృతయగుసీత తనసొమ్ములు మూటగట్టి పడవైచిన విషయము వాల్మీకమున గలదు. ఇందు సీతాదేవి కాలియందె జారి పడినటులకలదు. ఇది సంస్కృతరామనాటకముల ప్రభావమనవచ్చును ప్రసన్నరాఘవమునన ట్లేగలదు.

'పోవునెడ ద్రోవనప్పుడప్పుడమిపట్టి
యడుగుఁ గెందామర పసిండి యందె వడియెఁ
దరణి కులకర్త్రి వచ్చెనో ధరణితనయ
వార్త రఘుభర్తకెఱిగింప వలసియనగ.' /5 - 205/

అవాల్మీకమయినను అసహజముకాని విషయమిది.

సముద్రునిపై శ్రీరాముఁడలుగుటయు సముద్రుడు ప్రత్యక్షమై తనపై నలుఁచేవారధి కట్టించుకొనుమని చెప్పిన విషయము వాల్మీకి రామాయణమున గలదు. ఇందు సముద్రుడు రామునియొద్దకు గంగా తుంగభద్రాసమేతుడై వచ్చెనని గలదు.
భార్యాద్వయముతో సముద్రుని రూపమును రామభద్రుడు చిత్రకారుని చిత్రమువలె చిత్రించినాడు.

క. అతోయధి తనకొమ్మన
నాతలికితలికి వెడలినమ్ములతో గం
గాతుంగభద్రల పయిం
జేతులు వైచుకొని రాముఁజేరగవచ్చెన్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అట్లు చేరవచ్చి తనమాటయెట్లున్నను గంగాదిమహానదులు త్రిభువనైక పవిత్రలు గావున వారికి ముత్తైదువల పోడుములు నిల్పు మని ప్రార్థించినాడు. ప్రార్థించుటతో నాగళ ఆదికాలమున నిన్ను సంటసిలిపి నాబిడ్డనిచ్చి బెండ్లిచేసిన పెద్దవాడనని గురుకు తెచ్చికొను మని బాంధవ్యమును జ్ఞప్తికితెచ్చినాడు. ఈరీతి సంభాషణము వాల్మీకి మున మృగ్యము.

అంగదరాయబారమున అయ్యలరాజు రామభద్రుడొక చిన్న మాటతో రామపాత్రకు మఱింత కీర్తిని తెచ్చిపెట్టినాడు. రాయబార మున అంగదుడు - 'నీవు సీతనిచ్చినచో రాముడు అయోధ్యను నీకిచ్చును. లంకారాజ్యమును విభీషణునకు మున్నే యిచ్చియుండు టచే నారాజ్యమును నీకీయలేడు. విభీషణునకు వాగ్దత్తమైన లంకా రాజ్యముపైనింక ఆశవదలుకొనుమనియనుటయు అయోధ్య నిచ్చునను టయు రాముని సత్యవాక్యతత్పరతకు నిదర్శనము.

తే. ఇంకనైనను జానకినిచ్చి శరణు
జొచ్చితేని యయోధ్య నీకిచ్చువిభుడు
నాడెలంక విభీషణునకు నొసంగి
నాడు నేడింక నీకది వేడరాదు.

యుద్ధమధ్యమున నారదాగమనమొకటి అవాలి కవిషయమిందు గలదు. అధ్యాత్మరామాయణమున నారదాగమనము గలదు. కాని అది కుంభకర్ణ వధానంతరము వచ్చినట్లుగలదు. రామాభ్యుదయమున ఇంద్రజిత్తుచే నాగపాశబద్ధులైన రామలక్ష్మణుల యొద్దకు నారదు డేతెంచినటుల గలదు రామాయణకథకు నాందిపలికినది నారదుడేగాని నాంద్యనంతరము వాల్మీకిరామాయణమున నారదప్రస్తావన గానరాదు.

ఈరీతిగా రామభద్రుడు కొలదిమార్పులను గావించి ప్రబంధ మునకనువగురీతిని కథను మలచికొనినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కథాకథనవిషయమునకంటె కవితాపద్ధతిలో నీకవి మిన్నయని చెప్పవలయును. ప్రతిపద్యమును నేదో చమత్కృతితో, నడుమనడుమ శ్లేషలను వాడుగుచు ప్రౌఢిమ మెరయ రచింపబడినది.

దశరథుని యజ్ఞమును వ్యాకరణసరణితోడను, వనమును ఉదాహరణాకృతిగను, వర్షారంభమును ప్రబంధముతోను బోల్చి చెప్పినాడు.

యజ్ఞమును -

'వ్యంజనవిభక్తి చాతురినందమొంది
కర్మకారక గుణవృద్ధి గరిమనొంది
యుత్తమాగమ పురుషాగమాత్తమగుచు
గంతుభుజక్రియ మండె వ్యాకరణసరణి. ద్వి. 20

వ్యంజనము, విభక్తులు, కర్మ, కారక, గుణ, వృద్ధి, యుత్తమపురుష, ఆగమము మున్నగు వ్యాకరణ పరిభాషను యజ్ఞపరముగకూడ వర్ణించినాడు.

వనము -

క. తలప నుదాహరణాకృతి,
గళికల రంజిల్ల సరసకవికావ్యమునుం
బలె నెడల మత్తకోకిల
కలన న్మధువేళ వనవికాయంబమరెన్. (ప్ర 53)

ఉదాహరణమున, కళికలు, ఉత్కళికలనుండుటను, మత్తకోకిల వృత్తముతో కూడి యుండవచ్చుననుటను సూచించినాడు.

వర్షారంభము -

క. తలప నుదాహరణాకృతి
గళికల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శా. ధారాశుద్ధి బ్రసిద్ధిఁగాంచి ఘనశబ్దస్ఫూర్తి వర్తిల్లఁగాఁ
దోరంబైన రసస్థితిన్ దరళపద్యన్మాలికాలక్షణో
దారంబై కవిసేవ్యమౌ వనప యూరారూఢిఁ బ్రాపించివ
ర్ణారంభంబు ప్రబంధమట్లఖిల పద్యాక్రాంతమయ్యెఁదగన్
/పద్య 133/

రామభద్రుని కవితయందీ పైనపేర్కొనబడిన వన్నియున్నవనుట అతిశయోక్తిగాదు.

ధారాశుద్ధికి - ఈపద్యమే పరమోదాహరణమనవచ్చును ఘనశబ్దస్ఫూర్తి కావ్యమందంతయు గలదు రసస్థితిని చక్కగపోషించినాడు.

రామభద్రునికవితలో, శ్లేష, సభంగశ్లేష ధికము. 'కానక కన్నసంతానము' అనుపద్యమీతనిది పండితు మెచ్చినట్టిది.

రాముని బాల్య వర్ణనమున -

'క. వేదాదుల నెడఁబాయడు
వేదాదుల మరగినాడు వీడౌరా!'

వేదాదులు - సంస్కృతము, వే + దాదులు = తెలుగు.
దాదులను మరగినాడని భావము ఇట్టివి పెక్కులుగలవు. శ్లేషపైగల మక్కువతో నీకవి దశరథుని మరణమును చెప్పుచు -

క. నందనవనవాసము తన
డెందము గుందింపగా దొడింబడఁదానున్
నందనవనవాసము రఘుఁ
డొందె రఘూత్తముని బాసియు డంగలడే? అని వర్ణించెను.

1. నందనవనవాసము - పుత్రుని వనవాసము
2 నందనవనవాసము - స్వర్గము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్లేషః షయమున నిట్లున్నను చక్కని వర్ణనలు తెలుగుతనముతో చేసినవి స్వభావోక్తి రమ్యములు చాఁ గలవు. రాముని తల్లులు రాముని పిలచు తీరును మధురముగ వర్ణించును.

శా. అప్పాలంచును బారచాఁచి చనచేరా యన్వయాకల్పమా
యప్పా! యొప్పులకుప్ప! యానకకకుప్పా!యన్నఁగప్పంగురుల్
గప్పన్ మోమునఁజిన్నినవ్వొలయ బంగారందియల్ మ్రోయగా
నప్పాపండరుదెంచుఁ దల్లితనునూరార్పందగన్ ముందటన్.

బాలరాముని మోహనరూపమును కనులకు కట్టినట్లు వర్ణించినాడు.

సీతారామకళ్యాణమున పెండ్లికొడుకునుచేయుట. కళ్యాణతిలక మిడుట, బాసికము గట్టుట, కళింతనడపించుట మున్నగునవి విపుల ముగ వర్ణించి తలంబ్రాల విషయమును సహజరమ్యముగ వర్ణించి నాడు.

"ముత్తియంబులు దోయిళ్ళ ముంచిముంచి
కొంచువారలహర్షాబ్ధిముంచిముంచి
మించి తనచేయి మీదుగావించి మించి
విభుడు తలఁబ్రాలు వోసె నవ్వెలఁదిమీద.

ముంచి ముంచి' అనుటలో త్వరితవ్యక్తమగ చున్నది.

దండకారణ్యమున సీతారాములు కాలినడక నేగునపుడు రాముడు సీతకు తొలగించి దారిచేయ బోగా సీతబాల స్త్రీలగునని భయపడినట్లుల చమత్కరించినాడు.

చ అలజెవరాలు బాలు విభుఁడంఘ్రులఁబోవగ ద్రోవఁద్రోవఁ బె
ట్టులికి సతీశతంబులగనో యను శంక మొలంగి నాథ! బా
నెలవుల నూదమెట్టకుము నీచరణాబ్జము కంద నావుడున్
వెలదిఁతలంపెఱింగి రఘువీరుడునవ్వుచు నేగెనవ్వలన్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
సీత నపహరించుకొనిపోవు రావణుని గూర్చి రామభద్రుని ఉపమానము భావికథార్థసూచనముగ నున్నది.

'కలిమి యాత్మీయవంశంబు గోల్పికొనంగఁ
బొగసిమండెడు కొఱవి గొంపోవు కరణిఁ
గీర్ణ చికుర సువర్ణ సువర్ణగాత్రి
జనక నృపపుత్రి గొనిపోయె దనుజవిభుఁడు.

కరుణరసఘట్టముల నీకవి కడు నేర్పుతో తీర్చిదిద్దును. శ్రీరాముడరణ్యమునకేగు తఱి అతని రథమును గాంచి దశరథుని విలాపము తదనంతరకాలమున కంకంటి పాపరాజునకు ఒరవడియైనది.

'ఎదురంఁటను రథముగనుఁగొను
నదిగానక తత్పరాగమాలోకించుం
దుదినదిగానక యడలున్
మదిలోనన్ రాముఁగూర్చి మహీపతిమఱియున్'

ఇది 'రమణియొ కొంతవడిదాక రథముగాంచు' అను కంకంటివారి పద్యమునకు పూర్వరూపము నవచ్చును.

రాముడంపిన ముద్రికనుగాంచి సీత విలపించిన ఘట్టము రామభద్రుని కవితకు కితాబునిచ్చునట్టిది.

ముద్రికను చూచుటతోడనే ఆమె తొలుతశిరమున నిడుకొనినది ఆ వెనుక కనుగవ నద్దుకొనినది. కన్నీట కడిగినది, ఎదనుంచుకొన్నది. ముద్రికనే ప్రాణవిభునిగా తలచినది. పదునేడు పద్యములలో తన పెళ్ళినాటినుండియుగల ముచ్చటలు ముచ్చటించినది. అలంకార చక్రవర్తియని, ముద్దుటుంగరమా! యని సంబోధించినది. రాముని వరములు సీతకొకటి – ఉంగరమున కొకటియని వివరించినది. ఉంగరమును – 'చిటికెనవ్రేలిగోరునకు సేమమె' యని ప్రశ్నించినది రామ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భమ్రని సీత శ్రీరాముని చిటికెనవ్రేలి గోరయినకందరాదని సీత ఆకాంక్ష

ప్రబంధముగ టుచే యుద్ధవర్ణనను ధారాశుద్ధితో విపులముగ చేసినాడు.

కుంభకర్ణుడు కూలుట -

మహాస్రగ్ధర :-

తెగితన్మస్తంబు, దంష్ట్రాధిగత ధగధగద్దీప్తలిప్తాభ్రమైవ
క్ష్మాగుహాగర్జావశేషోద్గగనచలిత గంధర్వవిద్యాధరంబై
నగరప్రాకారకేళీనగశిఖరసరత్నస్ఫురచ్చంద్రశాలల్
పగులంగాఁ దాఁగి కొంముంబలువడి జనితక్రాంతపాథోధి
గూలెన్'

తిక్కన, శ్రీనాథుడు మున్నగు పూర్వకవుల పలుకుబడులను సముయోచితముగ నీగ్రంథమున నుపయోగింపబడినవి. కాశీఖండము లోని 'తమయాండ్రతాళ్ళుతెగనె' అనుమాటను - రాముడు సప్తతాల ములకొట్టినపుడు -

'తాళ్ళుదెగరావణాదిశాత్రవుల యాండ్ర
త్రాళ్ళు దెగునిట్టులనెడ చందమున'

వాల్మీకమున ఈవృక్షములు సాలవృక్షములుగాని, తాలవృక్షములు కావు. ఇటకవి తాడిచెట్లుగ మార్చినాడు

ఈతనికవితలో జాతీయములు, లోకోక్తులు కొల్లలుగ గలవు. లోకమున 'తండ్రిచాయగఁ కన్యలు ధన్యలనటు' పంచాఁముననున్నది. రామభద్రుడు సీతతల్లినిఁ పోలియున్నదనుచు 'తల్లిఁబోలిన దయాపో ధన్యకన్య' యనుచుండెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రయత్నం దుష్కలాదపి, యత్రధూమస్తత్రాగ్ని, అపుత్రస్య గతిర్నాస్తి, ధర్మస్యత్వరితాగతి, యతోధర్మస్తతోజయమ్, దుర్బలస్య బలంరాజా, మున్నగు సంస్కృతోక్తులు, మీాపెట్టుచెట్టు, మందుచేదు చూడకు, పొగఃమండెడు కొఱవి, మొగిలువిరియెండ, అందనిమ్రాను పండ్లు, పుక్కిటిపురాణము, కడుపుచల్లకదలక, ముక్కుమూసికొన్న నిండుకుండ, అపదగడవవచ్చుట, పులియున్నపొద, ముగురంగూర్చిన ముండదయ్యము, పలుగాకికాకి, మున్నగు తెలుగు పలుకుబడులు,

వలచివచ్చిన ముక్కుచెవుల్పోవు, తాడిదన్నువారల తలదన్ను వారలు, నక్కగన్నవాడెల్ల వేటకాడనుట మున్నగు సామెతలు ఈ కావ్యమున నడుగడుగునగలవు.

మఱియు నూతనములగు ఉపమానములకు, భావనలకు, రాచ భద్రుని పద్యములు పెక్కు ఉదాహరణయోగ్యములైయున్నవి. శారదా భ్రమండలము - తలంటికొనికట్టికొను క్రొత్తబట్టలవలెనున్నదట

'అలశరత్కాంత దిగ్వయస్యలునుదాను
విన్నుకొలకుఁగ్రుంకించి వెడలికడల
గన్నెయెండల దలయార్చి కట్టుకొత్త
మడుగులన మించె శుభ్రాభ్రమండలములు'

సీతాపహారుడైనరాముడు చందమామలోని లేడిని తానుకొట్టిన మాయలేడి చంపించి మఱుఁజొచ్చి తన్ను బాధించుచున్నదను కొనుచు. మనోహరము ఈ కల్పనము ప్రబంధకవిది

సీతనెఱయింపవచ్చి నాచేతఁబాలియు
మాయలేడి నిశాకరుమఱుగుజొచ్చి
యిపుడు పగదీర్చుకొనవచ్చెనేమొ గాక
యే ప్రసేసితి లాంఛనే సోమునకును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'రామబాణంబు దోషనిర్వాపణంబు'
'లీలావిర్భావ విధూతమదాంబై రావణురావణు'

మున్నగు సమాసములు రామభద్రకవి ప్రతిభను వెలార్చుచున్నవి.

దశరథుడు సంతానములేమికి విచారించుచు అపత్యదూర సంసారమును దక్షిణలేని యాగము, రవిలేని నింగి, సదాచారములేని బ్రాహ్మణ్యము, మున్నగు ఉపమానములతో వివరించుచు ధ్వనిచాలని కావ్యమును కూడ పేర్కొనెను.

రామభద్రుని దృష్టియందు ధ్వనిలేని కావ్యము కావ్యముకాదని రామభద్రుని కావ్యమున చాలినంత ధ్వని యున్నది. ఈ ప్రబంధము యొక్క ప్రత్యేకతను ఆచార్య శ్రీ కాకర్ల వెంకటరామనరసింహము గారిట్లు వివరించియున్నారు.[1]

"ఆంధ్రప్రబంధమహాకవులలో రామభద్రున కున్నతస్థానము లభించుట కీగ్రంథమే మూలకారణము. శయ్యాసౌభాగ్యమునందు గాని, కల్పనాచమత్కృతి యందుగాని, రసపోషణమునందుగాని, అర్థ గౌరవమునందుగాని, యీగ్రంథ మితరప్రబంధములకెందును దీసి పోవునదికాదు. మఱియు నిందు కొన్నివిశిష్ట లక్షణములు గలవు. వానివలన నీప్రబంధరచనాశిల్పము గొన్నియెడల దోడిప్రబంధముల నతిశయించు చున్నదనియు జెప్పనగును. అల్లసానివాని అల్లిక జిగి బిగి మూడాశ్వాసములతో ముగియుచున్నది. కళాపూర్ణోదయకర్త కల్పనాచమత్కృతి యాఱాశ్వాసములతో నంతమగుచున్నది. రామరాజ భూషణుని ప్రకృతాప్రకృతశ్లేషప్రయోగ వైదగ్ధ్యము విసువుకలిగించు నంతటి విస్తృతి నందినది. ముక్కుతిమ్మనార్యు ముద్దుపలుకులు మొదటి యాశ్వాసముననే తుదముట్టుచున్నవి. కాని రామాభ్యుదయ మామూల చూడముగ నొక్కధోరణిలోనే రచింపబడిన గ్రంథము. దీని

1. ఆంధ్రసాహిత్య అకాడమీ ప్రచురణ 'రామాభ్యుదయము' పీఠిక.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యల్లికలోని జిగియు, బిగియు, గుంఫనాచాతుర్యమును గ్రంథమంతటను బ్రతిపద్యమునందునను గానవచ్చుచున్నవి. ఇందలి శ్లేష సర్వత్ర ప్రయుక్తమై రసికజనమనోరంజకమై యొప్పుచున్నది. ముద్దులొలుకు తేటతెనుగు మాటలును భావానుగుణముగ నిండు బ్రయుక్తములై యున్నవి కావున నొకవిధముగ జూచినచో రామాభ్యుదయ మన్ని ప్రబంధములకును మిన్న యనవచ్చును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కంకంటి పాపరాజు-ఉత్తరరామాయణము

అయ్యలరాజు రామభద్రకవి పూర్వరామాయణమును ప్రబంధీకరింపగా కంకంటి పాపరాజు ఉత్తరరామాయణమును ప్రత్యేకము ప్రబంధీకరించెను. పూర్వకవి రచితములగు ఉత్తరకాండలకొక్కొక్క ప్రత్యేకత యున్నది. కవిబ్రహ్మ తిక్కనది నిర్వచనకావ్యము. కాచవిభుడు, విఠలనాథులది ద్విపదకావ్యము. పాపరాజుది ప్రబంధము.

తిక్కన నిర్వచనముగ చెప్పినదానిని తాను ప్రబంధముగ చెప్పుచుంటినని పాపరాజు స్వయముగ చెప్పియుండెను. రామకథను చెప్పుటను సమర్థించుకొనినాడు.

'వరుసందిక్కనయజ్వ నిర్వచనకావ్యంబైతగంజేసె ను
త్తరరామాయణ మందునన్ మతిప్రబంధంబూని నిర్మించుటే
సరసత్వంబని ప్రాజ్ఞులార నిరసించంబోకుఁడీ రాఘవే
శ్వరుచారిత్రము లెందఱెన్ని గతులన్ వర్ణించినన్ గ్రాలదే'

కవిత్వమునేర్చినవారు జానకీజానికథల్ రచింపకున్న వానివివేకమేటికి, కవిత్వమహత్వమేటికని ప్రశ్నించినాడు. ఉత్తరరామాయణమును మృదువచోర్థారార్ధసందర్భ నిర్భరతత్త్వద్రసముల్ రహింప రచియింపబూనితినని వివరించినాడు. ఉత్తరరామాయణము మొదట పూర్వరామకథను డెబ్బదియైదు పద్యములలో చెప్పినాడు. డెబ్బదియైదు పద్యములలో సంక్షేపముగ చెప్పుచున్నను పాపరాజు శ్రీరాముచే క్రొత్త ముత్తియముల తలబ్రాలు పోయించక మానలేదు.

మ. హరకోదండ విఖండనప్రవణబాహాదండపాండిత్యవి
స్ఫురణంజెందిన కీర్తిలక్ష్మివలె భూపుత్రిలలామంబు సే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుఱు నక్కోమలి కొప్పుదేటి తెగకుం గందంబు లర్పించు పో
ల్కి రఘుగ్రామణి క్రొత్తముత్తియపు బ్రాల్నించెన్ వివాహం
బునన్. ప్ర. 89

తెల్లనితలంబ్రాలు మల్లెలవలెనున్నవట. అవియుకొప్పుతేటి తెగకు అర్పించుచందమున నున్నవట.

ప్రబంధరచనమగుటచే పాపరాజు పెక్కువర్ణ[illegible] గావించి యుండెను. శ్రీరామాదుల నిర్యాణవృత్తాంతమును గూడ పూర్తిగ రచించెను. తిక్కన తెనిగింపని సర్గలను కొన్నిటిని పాపరాజు తెనిగించి యుండెను. భిక్షుతాడితశునక వృత్తాంతము, గృధ్రఘూకముల వృత్తాంతము మున్నగునవి యట్టివి.

ఈ ఉత్తర రామాయణ రచన యంతయు మనోహరమైనదియే అందును సీతాపరిత్యాగఘట్టము ప్రత్యేకము పెద్దగ చెప్పవలసినది.

అరణ్యమునకు కొనివచ్చి విషయము చెప్ప నోరురాక కన్నుల నీరు నింపుకొనియున్న లక్ష్మణుని గాంచిన సీతకు రాముని క్షేమముపై సందేహము గలిగినది. రామునిపై సీతకుగల ప్రేముడి అపారమయినది. 'సౌమిత్రీ భయమయ్యెడున్ .... క్ష్మాదేవీజామాత .... పురిలో' లెస్సైయున్నవాడే!' అని ప్రశ్నించినది. విషయమును విని 'అడలకుమన్న నీకు వసుధాధిపునానతి' కదా అనుచు, కళవళమంది తెల్పితివా కాకపరాకున తప్పువింటివో, కలనయిన ననురఘూద్వహుడు కానల విడచునా, అనినది. అంతలో నీకేమిభ్రాంతి నేను తెలియకంటినని సరిపుచ్చుకొన్నది. పతిని విడిచి 'ఈ ప్రతిక్షణ మహాయుగము లెట్లు గ్రమియింతు' ననిచింతిలినది. 'నాదుమేనున్నది చెంతగంగమడుగున్నది యైనతులయ్యెడు' నని గంభీరముగ పలికినది. 'అతికృపాళునకు రామావనీంద్రునకు నామ్రొక్కుగా నతిభక్తి మ్రొక్కుమీవు' అని చెప్పినది. అతికృపాళుడనుట సాభిప్రాయ విశేషణముగా వచ్చును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీతాపరిత్యాగఘట్టమును పాపరాజు పరువముతో ప్రపంచించి రచియించినాడు. మృదువచోధారార్ధ సందర్భనిర్భరతత్త్వద్రసము లీఘట్టమున బహుధా ప్రవహించినవి.

రంభారావణ సంవాదమొకటి ఈకవి నేర్పుమీర వర్ణించి యుండెను.

హనుమానుని విద్యగూర్చియు, రావణునిపూజగూర్చి పాపరాజు చక్కని పద్యములను వ్రాసియుండెను.

హనుమంతాడు సూర్యునితోగూడ ఆకాశమార్గమున తిరుగుచు విద్యనభ్యసించినాడు. ఆ విషయమునుగూర్చి -

తే కుడిచి చల్లని నీడల గూరుచుండి
గురువు చెప్పినఁ జదువరీ ధరవడుగులు
నిరశనుండయి పఱచుచునింగిగలకు
టెండకు సహించి చదివె నీతండుఘనుడు. /పం-141/

రావణుని శివపూజయందలి యేకాగ్రతనుగూర్చి —

క. కదలని గాత్రిమొకించుక
వలదని పద్మాసనము శివానాథునిపై
జెదరని తలపును జలనము
గదురని చూడ్కులును బంక్తి కంఠుసికె తగున్

సీతారాముల వనవిహారమును సుదీర్ఘముగ వర్ణించి యుండెను అసందర్భమున పెక్కుచమత్కారములగూర్చి చెప్పుచు చిలుకనుగూర్చి చెప్పును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"శ్రీరఘుశేఖరుండు తన చిత్తమురంజిల బల్కుచిల్కముం
జేరహిాయింప సీతగని చెల్వరో నీయధరంబు బింబికా
శ్రీరసమొల్క రాచిలుక చేరెడునంచునో జల్లు నవ్వులన్
వారక మాటు సేసెదవు వంచనసేతురె యాశ్రయించినన్

/6-50/

ఇందలి 'వంచనసేతురె యాశ్రయించినన్' అను మాటకు భా
కథతో సంబంధమున్నది. సితనట్లు ప్రశ్నించినరాముడే. సీతనే వంచన
చేసినాడు.

సంభంగశ్లేషలు, వసుచరిత్రమునందలి పద్యముల కనుకరణ
ములు పాపరాజు కవిత్వమున పెక్కులున్నవి. అనుకరణములయ్యు
అవి అందముగ నున్నవి. సంభంగశ్లేషలు ప్రకరణార్థమునకు భంగము
గాకుండనున్నవి.

నాయకరాజుల కాలమున కవిత్వము-'విరిపొట్లము విప్పినట్లు,
కుంకుమ పైజల్లినట్లు........ ఇత్యాదిగా నుండవలయునను భావము
ఏర్పడినది. కుశలవుల రామాయణగానమును గూర్చి వర్ణించుచు పాప
రాజు అభావములను కూర్చినాడు.

'దినదినసమిట్లు వచ్చి జగతీ సతిమున్నలు పువ్వుదేనెవం
చినగతి గప్రిపున్ రజము చిందినకైవడి జాజిపొట్లముల్
మునుకొనివిప్పినట్టు లతిమోహనగానకళానిరూఢి న
య్యినకుల మ్రోల సచ్చరిత మింపెసగన్ వినిపింపుచున్నెడన్.

/8-70/

కంకంటివారికవితలో ఏపద్యమును వంచినను తేనబిందులు చిందును.

పాంప్రియకముగ పాపరాజు కవిత సంస్కృతసమాస ఘటితమయి
నను చిచ్చొచ్చెడిగట్టులు, ఉలుమని పిడుగు, కన్నులకప్పుకొని, చీను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిటుక్కుమన్న, పదిలోపలంపదునొకండు, ముందువెన్క తోచక, నిగుడులోని నిప్పువంటి తెనుగు పలుకు బడులును పెక్కులుగలవు

పాపరాజు కవితలో చిఱునవ్వుచాయతోనసరైన విరిమల్లెసరులు లేబ్రాయపు టాలిసేవల గరగువారు, నీళ్ళకంటెను బలుచనైనవారు పలువురు గలరు.

పాపరాజుకాలమున రామాయణమును ఉపకథగ చెప్పిన ప్రబంధములు గలవు ధరణిదేవుల రామయమంత్రి దశావతార చరిత్రము, పుష్పగిరి తిమ్మన సమీరకుమారవిజయము అట్టివి. దశావతార చరిత్రము పది ఆశ్వాసముల ప్రబంధము రామావతారము వరకు అవతారముకొక ఆశ్వాసము. రామావతారమునకు రెండాశ్వాసములు. మత్స్యావతార గాథకు మూడువందలు, కృష్ణావతారగాథకు రెండువందల డెబ్బదియాఱు. బుద్ధావతారగాథకు నూరుపద్యములు మాత్రము వినియోగించిన ఈకవి రామావతారగాథకు అయిదువందల పైచిలుకు పద్యములు వ్రాసెను. అంతేగాక బుద్ధకల్క్యవతారముల రెంటికి ఒక్క అశ్వాసము మాత్రమే యిచ్చి రామావతారమునకు రెండాశ్వాసములు ప్రత్యేకించెను. అహల్యాసంక్రందనగాథ మిక్కిలి పెంచెను శృంగారము అతివేలము. సీతావివాహఘట్ట వర్ణనమున తెనుగుముద్ర వైచెను. అరుంధతీదర్శనమును చమత్కారముగ చెప్పెను. అరుంధతిని చూపుటకు వసిష్ఠుడు సిగ్గుపడినాడట

తే. చూపి ధ్రువునూరకయ వసిష్ఠుండు నిలువ
నగుచు గౌశికముని యరుంధతినిజూపె
మీపురోహితురాలు సుమ్మీ పురంధ్రి
దయగటాక్షించును ధరణిసుతను.

అరుంధతిని విశ్వామిత్రుడు చూపినటుల వర్ణించినాడు. రామయమంత్రి రమణీయ కల్పనములలో నిదియొకటి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంక సమీరకుమార విజయమున పుష్పగిరి తిమ్మన హనుమమని వృత్తాంతముతో ముడివడియున్న రాముని చరితమును చెప్పినాడు. తృతీయాశ్వాసము పూర్తిగ రామకథయే. ఆంజనేయుడు రామసుగ్రీవులకు సఖ్యము చేయుటాది సంజీవిని తెచ్చి రాముతమ్ముని పునర్జీవునిగా చేయువరకుగల కథాఘట్టములను తిమ్మన వివరించి వ్రాసెను

ఉపకథగా రామకథ ప్రబంధీకరింపబడుటయె గాక సంస్కృత రామానాటకములు కొన్ని తెనుగు ప్రబంధములుగ భాషాంతరముతో పాటు రూపాంతరము అందినవి. జయదేవుని 'ప్రసన్నరాఘవము' నాటకమును బొడ్డుచర్ల తిమ్మయ /1600/ ఆంధ్రప్రబంధముగ అనువదించెను. "మూలములోని నాందీప్రస్తావనలు, విష్కంభములు, ప్రవేశనిష్క్రమణములు మొదలయిన రూపకలక్షణములు అనువాదములో కూడనన్నవి"[2]

అశ్వాసవిభనముగకాక అంకవిభనమే రచనమునగలదు. నాటకమునకు రూపాంతర కల్పనము చేసియు నాటకీయపరిభాష నిలిపిన కవి కొన్నిపట్టుల ప్రబంధవాసనకు లోనయ్యెను ద్వితీయాంకమున సీతఅంగాంగవర్ణన, సప్తమాంకమున అయోధ్యావర్ణన ఇందులకు నిదర్శనములు. శృంగార వర్ణనలు వచ్చినచోట కవి ఔచితీభంగములు గావించినాడు. ఈ కావ్యమున ఉద్యానవనమున రామలక్ష్మణులను సీతయు చెలికత్తెతో -

ఉ. కాకరపండువంటి కనకంబున బోలెడువాడు ముద్దుపెంగూకటివాడు
సోగనిడుగోపులచూపులవాడు పిఛపుం
జీకటిమూరిని క్రొంజవరు చెర్వినవీనులవాడు కంతుపే
రాకలిమాన్పువాడు చెలువా! చెలువొందెడు వాని జూచితే.

2 ప్రసన్నరాఘవనాట్యప్రబంధము సంపాదకుడు-డా బి. రామరాజు. యం.ఏ పి.హెచ్ డి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాకరపండువంటి కనకము జాతీయమనుకొందము. మూలములో పీనులు, చూపులు మాత్రము ప్రస్తావితము. వానికితోడు 'కూకటి' కొసరుగ వైచినాడు. నిర్బాధకమైన పెంపుదల. కాని కంతుపేరాకలి మాన్పువాడు అనుట వినరానిమాట. మూలములో వత్సలతావీచీ ప్రక్షాళనముచే చెలువొందువాడని గలదు.

మురారి అనర్ఘరాఘవనాటకము కూడ తెనుగున ప్రబంధమైనది కవిపేరు బిజ్జభూపాలుడు. పదునేడవశతాబ్దివాడై యుండును. దృశ్య ప్రబంధమునందలి స్వారస్యము చెడకుండ శ్రవ్యప్రబంధమైనదని కవితరంగిణికారులను చున్నారు. కాని ఒకమాట. అది మూలమున దృశ్యప్రబంధమే యగునుగాక. సంస్కృతవాఙ్మయచరిత్ర చెప్పినట్లది పఠనపాఠనరమ్యమైనదే కాని ప్రదర్శనరమ్యమైనదికాదు. భాషాజ్ఞానాభి వృద్ధినిమిత్తము దానిని చదువుట సంప్రదాయము. వస్తుతః అదిశ్రవ్య ప్రబంధలక్షణసంపన్నము. అట్టిది తెనుగు అనువాదమున శ్రవ్య ప్రబంధముగా రాణించుటలో విశేషమంతగా లేదనియు చెప్పవచ్చును.

రామభద్రదీక్షితుని జానకీపరిణయమను సంస్కృతనాటకమును వంగీపురం వెంకటశేషకవి /1960/ శేషరామాయణమనుపేర ప్రబంధీక రించెను. మూలగ్రంథనామము జానకీపరిణయమని యున్నను అందు రామాయణకథ అంతయు గలదు. అందుచేతనే ఆదికవిపేర శేషరామా యణమైనది. ఆధునిక రచనమయ్యు శైలి చక్కనిది. మచ్చునకు —

ఆ వె. ధనువువిరిగినంత దశకంఠునుత్కంఠ
విఱిగె, జనకుశంకవిఱిగె, సీత
భయము విఱిగె, రాముఁబని వెట్టి పనిచిన
కుశికతనయు గుండెకుదుటబడియె.

సంస్కృత నాటకమునకు ప్రబంధ రూపానువాదములే గాక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
చంపూప్రబంధమగు భోజుని చంపూరామాయణమునకును పెక్కు అనువాదములు వెలువడినవి.

'గద్యానుబద్ధరసమిశ్రితపద్యసూక్తిర్ హృద్యాహి వాద్యకలయా కలితేవగీతి' యగు భోజుని చంపూరామాయణమును -

ఋగ్వేదకవి వెంకటాచలపతి
చిత్రకవి రామాచార్యులు
పూసపాటి రంగనాయకులు
అల్లమరాజు రంగశాయి
హొన్నాడ కృష్ణమూర్తి
నిడమర్తి జలదుర్గప్రసాదరావు
జయంతి రామయ్యపంతులు

మున్నగావలువురు పద్యకావ్యములుగ తెనిగించిరి. ఆయా కావ్యముల శైలికి ఒక్కొక్క పద్యము.

తే.గీ. కలితవర్ణాంతరుండైన గాధిసూను
సహచరత నేమొకో నిజక్షత్రజాతి
కయిన పిప్పలదండమూని యుపలాశ
దండకరుడయ్యె నపుడు మార్కాండకులుడు.

ఋగ్వేదకవి వెంకటాచలపతి.

తే.గీ. సీతయెటులెట్లయోధ్యవర్జించి యటవి
కరుగ నుత్సుకయయ్యెనో యట్టులటుల
రావణాసురవరుని సామ్రాజ్యలక్ష్మి
లంకనుద్యజించి యేగదలచెనపుడు.

అల్లమరాజు రంగశాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తే గీ. అట్టిభోజుడు వ్రాసిసిన యత్యుదార
మైనకృతిరత్నమల్పవాక్యములచేత
బూర్తి సేయగ సిగ్గేమి పొందరత్న
హారసంగతి జేరదే దారము హృది.

పూసపాటి రంగనాయకులు

క. వాద్యయుతంబగు గీతము
వాద్యయుతంబగు గీతము
హృద్యమయిన పగిదిగద్యనెనసి యెసగుప
ద్యపద్యమటుగాన రసికా
భేద్య సుఖముగా ప్రబంధవిరచన సేతున్.

పొన్నాడ కృష్ణమూర్తి :

గీ. ఎట్లొ వాల్మీకిగీతతథ్యేశుకీర్తి
లేశమున బుధతృప్తిఁగలింతుబితల
కిడరె తర్పణంబవని ఁ గీరథప్రి
యత్నలబ్ధయయిన గంగయంబువులను.

నిడమర్తి జలదుర్గప్రసాదరావు.

గీ. రాముచరితంబు కరమాదరంబుగాఁగ
యోగదృష్టిఁగని యజుని యోగమూని
రుచిరరామాయణంబుగా రచనచేసె
మధురకృతి మార్గదర్శియౌమానివరుడు.

జయంతి రామయ్య

చిత్రకవి రామయాచార్యుల కావ్యము ముద్రితము. ఇందు కొందరు మూలములోని గద్యమును గద్యగను, పద్యముగను ఆంధ్రీకరించిరి ఋగ్వేదకవి వెంకటాచలపతి కొన్నిపట్టుల మూలాతిక్రమణము చేసెను. సీతావివాహఘట్టమున మూలమునలేని అనేక విషయములను క్రొత్తగ చేర్చెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇవిగాక అభిషిక్త రాఘవమను పేర భోజచంపువును నడిమింటి వెంకటపతి ప్రబంధముగ రచించెను. అవతారిక మాత్రమే లభ్యమగుచున్నది.[3]

xxx xxx xxx xxx xxx

ఇట్లు వాల్మీకి రామాయణము ప్రబంధరూపమునందుటయేగాక అనంతర ప్రబంధయుగమున ఇతరరామాయణముల ఆంధ్రీకరణము స్వతంత్రరామకావ్య రచనము జరిగినది.

---

౩. సిద్ధవటు ప్రభువు మట్ల తిరువేంగళనాథుని యానతిని అతని పినతండ్రి వేంకటరామనృపతి కంకితము చేయబడినది (ప్రాచ్యలిఖిత భాండాగారమున నెం. ౯80 కాగితపు ప్రతి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అధ్యాత్మ రామాయణములు

మళయాళము వారికి అధ్యాత్మరామాయణము మిక్కిలి అభిమాన గ్రంథము. తెలుగువారికి వాల్మీకి రామాయణముపై మోజు ఎక్కువ. అయినను వీరికికూడ అధ్యాత్మరామాయణముపై అభిమానము తక్కువది కాదు. అధ్యాత్మరామాయణములు తెలుగున ప్రక్రియాభేదములలో పలుతెఱగుల వెలగినవి.

ఈ అధ్యాత్మరామాయణముల గూర్చి డాక్టర్ బి రామరాజు గారు పండరినాథ రామాయణమను వ్యాసమున[4] పేర్కొనియుండిరి 'శేపాక శ్రీరామకవి రచితమగు అధ్యాత్మరామాయణము అముద్రితము. గద్వాల సంస్థానమున కవిగానుండిన కాణాదము పెద్దన సోమయాజి రచించిన యధ్యాత్మరామాయణము ముద్రింపబడుట మనభాగ్యము. కోటంరాజు రఘునాయామాత్యుడు క్రీ. శ 1860 లో రచించిన అధ్యాత్మ రామాయణము గూడ ముద్రింపబడినదట. కంచెర్ల శరభనకూడ అధ్యాత్మరామాయణము నాంధ్రీకరించెను.'

ఇవిగాక ప్రబంధప్రక్రియలో అధ్యాత్మరామాయణమును రచించినవారిలో తొలుత పేర్కొనదగినవాడు దూర్వాసుల రామయార్యుడు ఈతని రచనమున - బాల, అయోధ్య, అరణ్యకాండలను వెంకటకృష్ణ కవులు 1916 లో ప్రచురించిరి. ఇది చంపూపద్ధతిలో రచింపబడినది. అనంతరకాలమున బులుసు వెంకటేశ్వరులుగారు నిర్వచనాంధ్రముగ అధ్యాత్మరామాయణమును రచించిరి జగదేవరాయలు రచించిన అధ్యాత్మరామాయణము మద్రాసు ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారమున గలదట /వాల్యూమ్ 4, పార్టు 3, పేజి 1538/ పరశురామపంతుల లింగమూర్తి వేదాంతవిషయములకు ప్రాధాన్యము నిచ్చుచు అధ్యాత్మ రామాయణము రచించెను. వీనికితోడు కవయిత్రి మామిడన్న సుభ

4. భారతి - '61

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్రమ్మ స్వతంత్రముగ అధ్యాత్మరామాయణమును రచించిన తాను 'పంచకావ్యంబులు పఠించలేదు, అంచితంబుగ లక్షణాదిశాస్త్రము జదువంగలేదు' - అనియు - 'జనకజాంఘ్రిమణుపదభక్తి వానిదే భారంబటంచు' రచించితిననినది. తాను అధ్యాత్మరామాయణము రచించుట 'పొడవగు చెట్టుకు బొడచూపు ఫలము పడిద్రుంపజేజాచు వామన కరణి' నున్నదని అనుమానించినది.

'సీతవర్ణన పరిబంధధోరణిలో సాగినది.

కాంచన విభగాత్రి కంజాతనేత్రి
పంచబాణుని దంతి పవడంపుబంతి
శుకపిక మృదువాణి సుందరశ్రోణి
సంపూర్ణ పూర్ణిమా చంద్రసద్వదన
చంపకనాస యాజలరుహాసదన
యననొప్పి యుండెడి యాసీత'

మామిడన్న సుభద్రమ్మ సీతారాముల కల్యాణము తెలుగువారి కల్యాణముగా వర్ణించినది. తలంబ్రాలు, సూత్రధారణ ప్రియము మీర వర్ణించినది.

'పొంగుచు దలబ్రాలు పోసియంతటను
మంగళసూత్రము ల్మానినీమణుల
గళములందున వారుగట్టిరివేడ్క'

స్త్రీరచనమగుటచే అప్పగింతలవంటి ఘట్టములుకూడ చోటుచేసికొన్నవి

'అమ్మరో వినవమ్మ యతివ సీతమ్మ
యిమ్మహి బుట్టిన యింటికి యశము
దెచ్చి శ్రీరాముని దేవునిగాను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మచ్చికతో నీవుమదిలోనఁ దలచి
యత్తమామల సేవనతిభక్తిజేసి
పొత్తందు' మని వివరించినది.

యుద్ధకాండాంతము వరకే రచించినది.

అధ్యాత్మరామాయణమునకువలె ఆనందరామాయణమునకు తెనుగున పెక్కు అనువాదములు లేవు. గుండు లక్ష్మణశాస్త్రిగారు పద్యకావ్యముగ తెనిగించియుండిరి. ఇందు సారకాండమాత్రమే తెనిగింపబడినది. ఆకుల పూర్ణానందగుప్త నిర్వచనముగ తెనిగించిరి. ఇది అముద్రితము. **ఇక బాలరామాయణములు** :- సంస్కృతమున వాల్మీకి రామాయణమున నారదుడు చెప్పిన సంగ్రహ రామాయణమునకు బాలరామాయణమని పేరు. అదిగాక మఱియొక బాలరామాయణము కూడ గలదు సంస్కృతవిద్యాభ్యాసకుల ప్రథమ పఠనీయగ్రంథమగు సంస్కృతశబ్దమంజరి యందు చివరనొక బాలరామాయణము కలదు. అది శబ్దశాస్త్రజ్ఞుడగు రామానుజకవి విరచితము. శబ్దమంజరి సంకలనకర్తయగు శ్రీనడిమింటి సర్వమంగళశాస్త్రి సమకాలికుడతడు ఈరెండు సంస్కృత మూలములకు అనువాదములుగ తెనుగున పెక్కు బాలరామాయణములు వెలసినవి మూడవమార్గమున స్వీయకవితగా చెప్పినవియు గలవు.

కొత్తపల్లి రాజలింగకవి, జయంతి రామయ్యపంతులు, కాంచపల్లి కనకాంబగారలు నారదుడు చెప్పిన రామాయణమును ఆంధ్రీకరింపగా, ముళ్ళపూడి బ్రహ్మానందముగారు రామానుజకవివరుని బాలరామాయణము నాంధ్రీకరించిరి. శృంగారకవి వేంకటరామయ్య మున్నూరు పద్యములలో స్వయముగ వ్రాసెను.

ఇవిగాక సంస్కృతభాషలోని సేతుబంధకావ్యము గూడ ఆంధ్రమున కావ్యరూపము నందినది. శ్రీమేడేపల్లి వెంకటరమణాచార్యులు 1935 లో ఆంధ్రసేతుబంధకావ్యమును వెలయించిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంస్కృతభాషనుండియేగాక ఇతరభాషాకావ్యములు రా
కథాసంబంధుల గూర్చియు నిచట ప్రస్తావించుట సమంజసము.

తులసీదాసు రామాయణము :-

గాంధీమహాత్ముని అసహాయోద్యమకాలమున రామరాజ్యప్ర
ము హిందీలోని తులసీదాసు రామాయణవిషయమును బహుళప్రచా
రము నందినది.

మహాత్ముని ప్రచారమునకు పూర్వము తెనుగున రచితమై
తులసీదాసు రామాయణము శిష్టు కృష్ణమూర్తిశాస్త్రిది. 1880 మం
నరహరిశాయ ఈగ్రంథమున కొన్ని కాండములు వ్రాసెను. శి
వారు మూలములోని కథనేగాక దోహాచేపాయి మొదలగు హిందీవృత్త
ములను కూడ చేకొనిరి ఒక భాషలోనుండి మరియొక భాషలో
పద్యకావ్యముల ననువదించునపుడు మూలగ్రంథములోని ఛందస్సు
లనే అనువదించునపుడు కూడ సాధ్యమైనంతవరకు చేకొను సంప్ర
దాయమును ఐరోపియన్ కవులు కొందఱు అవలంబించియున్నారు
ఆపద్ధతిని శిష్టువారు చేకొనియున్నారు. ఆతరువాతికాలమున - శ్రీ
స్వామి అవ్యయానంద, మైలవరపు సూర్యనారాయణమూర్తి, భాగ
తుల నరసింహశర్మ. శ్రీ కేశవస్వామి మున్నగువారు రామచరితమా
సమున తెనుగున పద్యకావ్యములుగ పరివర్తించిరి.

హిందీకావ్యమేగాక తమిళమునందలి కంబరామాయణముకూ
తెనుగున పద్యకావ్యమయినది. శ్రీపూతలపట్టు శ్రీరాములురెడ్డిగా
కంబరామాయణమును తెనుగుకావ్యముగ తీర్చిరి.

ఒరియాభాషలోని విచిత్రరామాయణముకూడ తెనుగునకు పద్య
కావ్యముగ వచ్చినది. ఉత్కళభాషలో సిద్ధేశ్వరపరిడా[5] /సరళదాసు/

---

5. పురిపండా అప్పలస్వామి - రామాయణకర్తలు - సంస్కృతి 1960 మే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రచించిన రామాయణము మాతృకగా డొంకాడ గోపీనాథుడు వచన రూపమున తెనుగులో వ్రాసిన రామాయణమునకు అనేక పద్యకావ్యములు పుట్టువునొందినది

తుమురాడ పాపకవి - రామకథాసుధార్ణవము
వేల్పూరి వేంకటకవి.
కొమ్మోజు సోమనాథ శిల్పాచార్యుడు
నరసింహదేవర వెంకటశాస్త్రి

మున్నగు వారిని పేర్కొనతగినవి. కొమ్మోజువారిది అముద్రితము.[6]

ఈగ్రంథము వివిధవిచిత్రకథాసందర్భము కలదగుటచేబహుళ ప్రచారము నందినది. 1888లో తొలిసారి ప్రకటితమైన నరసింహదేవర వెంకటశాస్త్రి విచిత్ర రామాయణము (93) నాటికి మూడు కూర్పులందినది

ఈవిచిత్రరామాయణ రచనమునుగూర్చి విచిత్రమగు విషయమొకటిగలదు వాల్మీకి మొదట విచిత్రరామాయణమునే వ్రాసినాడట. అది యజ్ఞదత్తు డనువాడు బ్రహ్మలోకమునకు కొనిపోయినానాడట. కథలోనికొన్ని చిత్రములు :-

ముసికన్నెలతోడి ఆటలమనసుతీర్చుటకే విభుడుతనను అడవికి పంపుచుండెననుకొనినదిసీత. అత్తల ముగ్గురకు చెప్పినది. 'విపిన సంచారవాంఛలు వేడదగునే? గర్భిణులకు? అనినది కౌసల్య. 'దోహదము దీర్చకుండిరదోస' మనినదికైక. చివరకు పోయిరమ్మనెదరు. అడవిలో సీత నిద్రపోవుచుండ లక్ష్మణుడు రామునిఆజ్ఞ 'ధాతుమిళితారుణాంబువుల కొంకపత్రంబున' వ్రాసి ఎదుటనుంచి వెడలిపోవును. 'శాఖాలంబి పత్రికాలిఖితంబు' చూచిసీత తనను ఆహారముగా గొనుడని

6. ప్రాచ్యలిఖిత గ్రంథాలయము - కాగితపు ప్రతి - ఆర్ నెం 506.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
మృగములవేడినది. అవిఅంగీకరింపలేదు. 'మగడు విడిచినదానిని మాత
యైన నొల్లదన్నట్టి వార్తలు కల్లగావు' అని చింతించినదిసీత. రాత్రి
అమెకు మృగములేకాపు. మృగములే జానకిని వాల్మీకి ఆశ్రమము
నకు తీసికొనిపోవును.

ప్రసవించిన సీతయొద్దకు జనకుడు వచ్చును. జానకి అగ్నిప్ర
వేశము చేసి 'మంచుపై ముసిరిన పువ్వుదండవలె' బయటపడి జనకుని
నమ్మించును. జనకుని ప్రార్థనమీదనే వాల్మీకి లవకుశులకు విద్యలు
చెప్పును.

'కుశలవులు వాల్మీకీయంబులైన గ్రంథంబు లభ్యసించిరంత
మౌనీంద్రుండు గురుదక్షిణ వేడిన వారలు మీయాజ్ఞ ప్రకారంబుగా
నొసంగెద మనిరి. మునిపుంగవుండు వారలంబులను మునిపల్లియల
నస్మత్కృతిపాఠితులైన రామాయణంబులంజదివి బహుపురస్కారంబులైన
తండులంబులందెచ్చి మాకొసంగుడనిన బాలురంగీకరించి స్వనికేతనం
బున కరగి జననికి వృత్తాంతంబు విన్నవించిరప్పుడు సీత చింతాక్రాం
తయై యిట్లనియె.

ఉ. బట్టలుగట్టలేని పసిబాలురు మీరు మహామునీంద్రుడీ
పట్టణమందు భిక్షములబట్టుగ బొమ్మనెనేసహింపలే
నట్టితెరంగు దండులముల చ్చెద నింటను గల్గియుండెనీ
గుట్టును దాసి మీగురునకుంగొనిపొండని తెల్పవెండియున్.

ఉ. దుష్టుడు పద్మసంభవుడు దుర్భరమైన విపత్తులోపలన్సృష్టికి
మిన్ను

బొమ్మనుచు మోమున వ్రాసెనో తండ్రులార! మీ
కష్టము చూడలేనిపుడు గైకొనుడీ గృహతండులంబులన్
శిష్టుడు మౌనిచంద్రునకు శీఘ్రముగా నొసగుండుభక్తి చేన్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ. అనినం బాలకులిట్లనిరి.

సీ. మమ్ముబల్లెల బట్టణమ్ములందున్ బురా
ణమ్ములంజదివి భిక్షమ్ముదెచ్చి
యిమ్మనె మాగురువమ్మాటకో యమ్మ
సమ్మతించియు కపటమ్ముచేత
నిమ్ములందున్న బియ్యమ్ము గైకొని బహు
నమ్మకమ్ముగను బిక్షమ్మటంచు
నమ్మని కొసగిన పిమ్మట మాకుచ్చి
తమ్మునెటింగిశాపమ్మునిచ్చి

గీ. పొమ్మనును వితథమ్ము నేరమ్మనుచును
సమ్మతింపము మనవి గైకొమ్ము వేగ
రమ్మనుచు మమ్ము దీవింపుమమ్మనిమ్మ
ళమ్ముగను లేచినీ శలవిమ్ముతల్లి.

క. గురువచనము మీరినదు
ర్భరమగు శాపంబుసుతుల పాలవుననియా
ధరణిజ పరిపరివిధముల
బరితాపమునొంది సుతులబంపె వెరచుచున్.

క. అనుదినమున బల్లెల బ
త్తనముల గుశలవులు మోక్షదంబగు రామా
యణముంజదువుచు ధనముం
గొనకను దండులములగొని గురుసన్నిధికిన్.

నరసింహదేవరవారి విచిత్రరామాయణమునుండి గ్రహింపబడిన పై పంక్తులు గ్రంథధోరణిని తెలుపుటకు చాలును.

వేలూరి వెంకటకవిది నిర్వచన రచనము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇట్లు భాషాంతరీకరణమున వెలసిన ప్రబంధములేగాక తెనుగున రామ కథ ప్రత్యేకము ప్రబంధములుగా వెలసినది. అట్టివానిలో తొలుత పేర్కొనదగినది రామచంద్రోపాఖ్యానము.

రామచంద్రశబ్దము కొంత వివరణ కోరునది. రాముని రామభద్రుడు, రామబ్రహ్మము, రామచంద్రుడు - అనియు వ్యవహరించుట గలదు. ఇందు రామచంద్రనామోత్పత్తికి చమత్కారమయిన గాథ యొకటి గలదు. రాముడు పగలు పుట్టినాడు. తోడనే చంద్రుడు /రేరాజు/ వచ్చి రామునితో నిట్లు చెప్పుకొనెను. 'రామా! నీవు దుష్ట సంహారమునకై పుట్టితివి. దుష్టులుపైకొనే సమయము రాత్రి. కాగా నీవు రాత్రి పుట్టువు నొందవలసినది. కాని పగలు పుట్టినావు. నీవు సూర్యవంశజుడవు. సూర్యుడు రాజైన పగటిపూట పుట్టినావు పక్షపాతము చూపినావు ఇది నీకున్యాయమా? అనిప్రశ్నించినాడు. చంద్రుని విజ్ఞప్తి రామునకునచ్చి 'అవతారాంతమున రాత్రిపుట్టెదను. ప్రస్తుతము నాపేరునకు నీపేరు జతచేసికొందును. రామచంద్రుడని వ్యవహృతుడ నయ్యెదను.' అని అభయమిచ్చినాడు. కథ చమత్కారముగ నున్నది. రామచరిత్రను తెనుగుకవులు రామాయణము, రామోపాఖ్యానము, రామాభ్యుదయము మున్నగు నామములతో రచియించినారు. రామ చంద్రనామము వాడినవారు అరుదు.

గతశతాబ్దిలో ఇద్దరుకవులు రామచంద్రోపాఖ్యానములు వ్రాసిరి.

వారణాసి వెంకటేశ్వరుడు.
మిక్కిలి మల్లికార్జునుడు.

వారణాసికవి అయోధ్యాపురము భాగీరథ్యుత్తరతీరమున నున్నట్లు చెప్పెను ఇది ప్రమాదపతితము.

రేవణూరి కొండయార్యుడొక 'రామచంద్రోపాఖ్యానప్రబంధ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నంధానుడని' దేవణారి వేంకటాచార్యుని శకుంతలా పరిణయమున గద్యలో గలదు.

1884 లో జానకీరమణవిలాసమును పేర దూర్వాసుల జగన్నాథ మార్తాండకవి 'శృంగారగీత ప్రబంధము' ను వ్రాసెను. తనకావ్యము శృంగారగీత ప్రబంధమని గద్యలో చెప్పికొనెను.

సీతారాముల కళ్యాణగాథను బేతపూడి కృష్ణయ జానకీరాఘవ మను ప్రబంధముగ రచించెను. ఇది లభ్యముకాని అముద్రితము. మద్రాసు ప్రాచ్యలిఖితపుస్తక భాండాగారమున గలదు. కూచిమంచి జగ్గకవియొక జానకీపరిణయమును వ్రాసెను. ఆధునిక కాలమున వాజపేయయాజుల రామసుబ్బారాయ, వెంకటనారాయణ సోదరకవులు సీతాకళ్యాణమును మూడాశ్వాసములుగ రచించిరి. తాటక రూపమును వీరు కనులకు కట్టించిరి.

ఉ. కాటుక కొండబోలు ఘనకాయము పాఱలబోలు దంతముల్
చేటలబోలు గోళ్ళు బెనుచీపురుకట్టనబోలు జుట్టునా
రాటపు జూపు శైలకుహరంబును మీఱెడి నోరుగల్గునా
తాటక యేగుదెంచి బెడిదంబుగ హుంకృతులాచరించుచున్.

సాధారణముగా శ్రీరామపట్టాభిషేకమును యుద్ధకాండాంతము ననే వర్ణింతురు. తులసీదాసు పట్టాభిషేకకథతో ప్రారంభించి ఉత్తర కాండకథను రామపుత్రపట్టాభిషేకముతో ముగించుచు ఘట్టు వెంకటరామకృష్ణయ్య పట్టాభిరామాయణమొకదానిని వ్రాసెను.

ఇందు సీతాదేవి సీమంతోత్సవ వర్ణనము విపులముగ గలదు కవితయందెల్ల కంకంటివారి అనుకరణహెచ్చు. రాముని యజ్ఞమునకు వచ్చిన బాపనసాములవర్ణన ఆకవికాలపప్రభావమనవచ్చును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీ. అపునపీ యేసత్రిమందు జక్కగ నుండు
పుత్రాంలున్నారపే పుస్తకములు
తెచ్చియున్నారపే దీవనాక్షతలును మడిచి
యున్నారపే భక్ష్యభోజ్య
సూపమ్గలవపీ చోటుదొరికనదిపే
యతిరసాన్నంబులు నధికమపవె
కలమాన్నములు మోదకములు బెట్టెదరపె
పప్పుదప్పళములు నొప్పనపవె

అపుయిపులనేల పోయెదరన్న సత్రి
ములకు బోయిన మేలపే ముదములొదవ
నఖిల వైదిక జనముల నపుడెయజ్ఞ
శాల చుట్టుక నిండిరి జనములవని -

ఉత్తరరామకథను ప్రబంధముగ చెప్పినవానిలో 'కుశలవోపాఖ్యానము' పేర్కొనదగినది. రామనార్యుడను కవి రచించెను. ఇది తంజావూరు సరస్వతీమహల్ వారి ప్రచురణము. జైమిని భారతమునందలి కుశలవోపాఖ్యానమునకు ప్రబంధీకరణము. కవిత చెప్పుకొనతగినంత గొప్పదికాదు.

పందొమ్మిదవశతాబ్ధికి చెందిన ఓరుగంటి సోమశేఖరకవి రామాయణమును పంచమాశ్వాసపరిమితముగ ప్రబంధీకరించెను.

మంత్రిప్రెగడ సూర్యప్రకాశరాయకవి 'సీతారామవిలాసము' ఆరాశ్వాసముల రచనము.

కొత్తపల్లి లచ్చయ్య - దాశరథివిలాసము / ఏడాశ్వాసములు/, ఏనుగు లక్ష్మణకవి - రామవిలాసము / అయిదాశ్వాసములు / పండితారాధ్యుల నాగలింగకవి - పట్టాభిరామవిలాసము, కొప్పిప్రో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామకవి - రామవిలాసము, అప్పలరాజు - సీతాచరిత్ర /అయిదాశ్వాస
ములు/, నండూరి బాపుమంత్రి - శ్రీరామచరిత్ర, భావనికవి - రఘు
రామవిజయము / ఎనిమిదాశ్వాసములు /, మట్ల అనంతభూపాలుని
కకుస్థవిజయము / అయిదాశ్వాసములు /, చెఱుకుమూడి కృష్ణకవి -
శృంగారరాఘవము /అసమగ్రము/, పోడూరి వేంకటరాజు రామలీలా
విలాసము, కవిరాయని రామభద్రకవి - రాఘవచరిత్రము, ఇచట
ప్రత్యేకము పేర్కొనదగినది.

ఇందు కొత్తపల్లి లచ్చయకవిది పూర్తిగ ముద్రితము. లక్ష్మణ
కవిది అయిదాశ్వాసములు ముద్రితము. తక్కిన వాని వివరములంతగా
తెలియరావు.

రామాయణము మాలికా ప్రబంధరూపమునను వెలసినది. శ్రీ
అకుండి వెంకటరమణ, శ్రీ చింతలపూడి సన్యాసిరావు, శ్రీ మూలా
పేరన్న, శ్రీ ఉపమాక నారాయణమూర్తి ఈ ఆరుగురు ఆరు కాండ
ములు వరుసగ వ్రాసిరి. బాలాయోధ్య యుద్ధకాండలలో పీఠికాభాగ
మున కందాది పద్యములు, కథారంభమునుండి మాలిక సుందరకాండ
మందలి వృత్తము ఉత్పలమాలయేయయ్యు కథావిషయమునకు సంబం
ధింపని యాద్యంత పద్యములు మాత్రము భిన్నపాఠములు. యుద్ధ
కాండమున కొంత యోగశాస్త్రము జోడింపుగలదు. ఈ కాండ రచయిత
నారాయణమూర్తి రామాయణమునంతయు ఆత్మానంద మాలికా రామా
యణమను పేర ప్రత్యేకము రచించిరి. సుమారు నాలుగువేల చరణ
ములుగల మత్తేభ విక్రీడిత వృత్తమున 'న' కారప్రాసము. గ్రంథా
దినిగల ఒక చమత్కారపద్యము.

మ. ఇదిమత్కావ్యకుమారి, శూర్పణఖయత్లే ... డు పర్తింపదా
పద జేగూర్పదు, పత్నిసీతనుహరింపన్ సోదరుంబంపదో
ప్పిదమాపల్కుల, మీపదంబులనె సేవించుం, జరించున్ మిమున్
వదలంబోవదు దీసిగైకొనుము దేవా! రామచంద్రప్రభో!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇట్లు మాలికారూపమునవేగాక ఆధునికకాలమున ఆటవెలదు లతో రగడలలో, కందములలో రామాయణము రచింపబడినది.

మల్లాది శివరామ్‌గారు ఆటవెలదులలోను, ఆకెళ్ళ అచ్యుత రామమ్‌గారు రామాయణసుందరకాండ మనుపేర రగడయందును, శిష్టు వెంకటసుబ్బయ్య కందములలోను, కొచ్చెర్లకోట వెంకటరామయ్య తపాంసకందములలోను, బలరామకవి పిన్నమరాజు కందపద్య నిర్వచనముగను రామకథను చెప్పిరి.

వేరు వేరు ఛందస్సులనేగాక వేరువేరు కాండములను తమరచన మున స్వీకరించిన ఆధునికులలో తిరుమలవాజమూరు పార్థసారధి అయ్యగార్ ఒకరు. వీరు సుందరకాండమును నిర్వచనముగ వ్రాసిరి. తిక్కనవలె నిర్వచనమును గౌరవించుటేగాక 'వరమునబుట్టితిన్' అను తిక్కనగారి పద్యమును తలపించు పద్యమును సీతపరముగ రచించిరి

చ. వరమహిఁబుట్టితిన్ ధరణవంశముజొచ్చితినందు భూవిభు
ద్వరుఁడయి పొల్చునా దశరథప్రభువర్యుని కోడలైతి ని
ర్జర పంసేవ్యుడైన రఘురామునకున్ సతినైతినోవనే
చరకులదీప! యిన్నిఁటి బ్రశస్తికి నెక్కిన దానవెంతయున్.

రామాయణ సంబంధి యగు ఈ రచనలయందు కాళిదాసుని రఘువంశము ననుసరించి వ్రాయబడిన గ్రంథములును పేర్కొన వలసియున్నది. మరిచెర్ల జగన్నాథనాయుడు ఆంధ్రరఘువంశ మహా కావ్యమనుపేర రఘువంశము నాంధ్రీకరించిరి. సంస్కృత మూల శ్లోకము మొదట, సంఖ్య పేర్కొని ఆంధ్రీకరణ పద్యమును వ్రాసిరి. విద్వాన్ కట్టి వెంకటసుబ్బారావుగారు శ్రీ రఘురామచరిత్రమనుపేర కాళిదాసుకవితకు అనువాదమును జేసిరి. రామకథపాతదికదా! అని నిరసింప నవసరము లేదనుచు వారు –

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ప్రాప్తవడినంత హేమ మపాత్రమగునె
యమృత మాధుర్య మడగునె యధికమైన?"

అని సమర్థించిరి

ఆంధ్రవాఙ్మయముల రామాయణము లధికమగుటచే నవి యా కవుల పేరనె వ్యవహరింపబడుచు వచ్చినవి

పండరినాథ రామాయణము - మోదుకూరి పండరినాథరావు.
రంగనాథ రామాయణము - వేలూరి రంగధామనాయుడు.
శంకర రామాయణము - శంకరనారాయణబ్రహ్మ
హనుమంతుల శ్రీరామాయణము - జె హనుమంతరావు.
రమణ రామాయణము - చింతపెంట వెంకటరమణయ్య.
సరస్వతీరామాయణము - చేబ్రోలు సరస్వతీదేవి.
సీతారామాయణము - రావి సీతాదేవి గౌరీనాగేశ్వరీదేవి.
సుభద్రరామాయణము - సీరము సుభద్రాంబ.

మున్నుగా కవుల పేరుతో వెలసిన రామాయణములు పదుల కొలది పేర్కొనవచ్చును.

ఇక ఈక్రింది రామాయణముల నామములు చూచిననే వీనిభిన్న ప్రకృతి వెల్లడి యగును.

విద్వత్కవికర్ణ రసాయనసకలవర్ణనాపూర్ణ రామాయణము -
చిత్రకవి వెంకటరమణకవి
నవరామాయణము - ప్రతిపద్యమనోహరము - ఆనందరాజు
పూజారామాయణము - టి. శ్రీనివాసభట్టాచార్యులు
పారమార్థిక రామాయణము - దీక్షితదాసు
ఆశ్చర్యరామాయణము - లక్కాకఝ్ఝుల వెంకటశాస్త్రి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అద్భుతరామాయణము - 1. మడుంబి కృష్ణయ్య.
2. విద్యానందసరస్వతి.

సాంఖ్యరామాయణము - చెన్ను కృష్ణయ్య

సంక్షేపరామాయణము - కె. వెంకటరమణకవి.

శృంగారరామాయణము - వరాహగిరి సూర్యనారాయణ

సీసమాలిక శ్రీమద్రామాయణము - చెఱుకుపల్లి నరసింహసిద్ధాంతి

మధురరామాయణము - బెహరా లక్ష్మీనరసింహకవి.

బంధురవృత్తినిర్వచనరామాయణసంగ్రహము - పిన్నమరాజు బలరామకవి

నిర్వచనభారతగర్భరామాయణము - గురజాల శ్రీరామకృష్ణయ్య,

సూక్ష్మరామాయణము - రెంటల వెంకటకృష్ణయ్య

శ్రీమత్ సంక్షేపరామాయణము - కె.వి. రామానుజశర్మ

లక్షణసంగ్రహసీసమాలికయను ఆంధ్రరామాయణసంగ్రహము - వింజమూరి అప్పారావు

ఆత్మరామాయణము - గురుమూర్తి

పట్టాభిరామాయణము - శఠగోపాచారి

బాలరామాయణము - ములుకుట్ల పున్నయశాస్త్రి

గాయత్రీరామాయణము - బహుజనపల్లి సీతారామాచార్యులు

అభినవరామాయణము - నూనె సుబ్బమాంబ

పాటలరామాయణము - పార్వతి వర్ధనమ్మ

మహారామాయణార్థము - కే. ఆర్ శర్మ

రామాయణకథాకందార్థములు - తుర్లపాటి అన్నపూర్ణ

రఘురామచరిత్రము - కృష్ణగిరి కృష్ణకవి

సౌభాగ్యత్రిరాఘవము - పూతలపట్టు శ్రీరాములు రెడ్డి

జానకీపరిణయము - సి యమునాచార్య

రామాభ్యుదయము - హోతా వెంకటకృష్ణయ్య

శ్రీసీతాకల్యాణము - మస్తాన్ షరీఫ్‌సాహెబ్

రామకథాసుధార్ణవము - తుమ్మలపల్లి పాపకవి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామకథాసుధాలహరి - చామర్తి సుందరశేషగిరిరావు
రామాయణసారోద్ధారము - ములుకుట్ల నరసింహావధాని

మున్నగునవి పెక్కులు రామకథాకావ్యములు ఆంధ్రసారస్వతమున వెలసినవి వెలయుచున్నవి. వెలయనున్నవి.

రామపరమైన ప్రబంధములు తెనుగున వందలకొలది నున్నవి. ఎన్నివిధముల వర్గీకరించినను తఱుగవు. రామగాథను గర్భితమొనర్చుకొనిన రఘువంశము మున్నగునవి, రామాయణపాత్రిలలో ఒకొక్కరి విజయమును కీర్తించునవి, మైరావణచరిత్ర, శతకంఠరామాయణము మున్నగునవి ప్రబంధస్థాయి నందుకొనినవియు పుంజీలకొలది గలవు. వీనిని ఒకవిధముగా రామపరకావ్యములనియే చెప్పవలసియుండును. శతకంఠరామాయణమును రామాయణాద్భుతోత్తరకాండమని, అద్భుతోత్తరరామాయణమని ఆయారచయితలు పేర్కొనియుండిరి.

చిలకమర్తివారి రామాయణ సంగ్రహము వంటి పూర్తి రామాయణము లేకాక పళ్ళె పూర్ణప్రజ్ఞాచార్యులవారి శ్రీరామ కళ్యాణము వంటివికూడ ప్రబంధములన దగినవి. ఇప్పటికిని వెలువడుచునే యున్నవి. ఆధునికమైన భావనలు ఆయాప్రబంధములందు చేరుచునున్నవి

సీ. ద్వారంబులందు 'సీతారాఘవౌ రాజ
యేతా' మటంచు వ్రాయించువారు
"మాండవీభరతయోర్మంగళంభవ," తంచుఁ
జెండాల నక్కరాల్ చెక్కువారు
"ఊర్మిళాలక్ష్మణయోశ్శుభము" స్తంచు
గాగిదాల్ కత్తిరించి కట్టువారు
"స్యాచ్ఛుభంశ్రుతకీర్తి శత్రుఘ్న యోరంచు
మించుఁ బందిళులఁ జిత్రించువారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ. తమగృహంబుల జరుగు నుద్వాహమట్లు
తిండియును నిద్దురయు లేక తిరుగువారు
నగుచు నృపునింటనే వివాహంపుబనికి
పౌరులెల్లరు సంతోషభరితులైరి.

శ్రీరామకల్యాణము - పళ్లెపూర్ణ ప్రజ్ఞాచార్యులు.

కతి కవయః, కతి కృతయః
కతి లుప్తాః, కతి చరన్తి. కతి శిథిలాః

అను నీలకంఠదీక్షితులవచనము ఆంధ్రవాఙ్మయమునందలి రామకథా కావ్య రచయితలందును, కావ్యము లందును వర్తించును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్వ్యర్థికావ్యములు-రామాయణము

ద్వ్యర్థికావ్యములు

త్ర్యర్థి కావ్యములు

చతురర్థి కావ్యములు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్వ్యర్థికావ్యములు-రామాయణము

సారస్వతములోని వివిధప్రక్రియలలో ద్వ్యర్థికావ్య మొకటి. ఛందస్సునుబట్టి ద్విపద, చంపువు మున్నగు కావ్యములు, పద్యముల సంఖ్యనుబట్టి శతకము, అష్టకము మున్నగునవి, కథాద్వయ సంఘటన మునుబట్టి 'ద్వ్యర్థికావ్యములు-అయానామముల నందినవి'.

ద్వ్యర్థికావ్యములేకాక త్ర్యర్థి, చతురర్థి కావ్యములు కూడా పుట్టినవి.

తెనుగున ఈప్రక్రియకుకూడా ఒరవడి సంస్కృతసారస్వతము నుండియే. ప్రక్రియ సంస్కృతమునకు జెందినదేకాని ఈ తరగతి తెనుగుకావ్యములు సంస్కృతికావ్యములకు అనువాదములు కావు. సంస్కృతమున రామకథాకలితములగు ద్వ్యర్థికావ్యములు పదివరకు పొడగట్టుచున్నవి. వాని వివరములు[1]

1. కవిరాజసూరి - రాఘవపాండవీయము
   క్రీ. శ. 1100 ప్రాంతము - 13 సర్గలు 668 శ్లోకములు
2. వేంకటాధ్వరి - యాదవరాఘవీయము
3. దైవజ్ఞసూర్యసూరి - రామకృష్ణవిలోమకావ్యము
   / 14వ శతాబ్ది /
4. హరదత్తసూరి - రాఘవనైషధీయము, 2 సర్గలు - 148 శ్లోకములు
5. నైఘంటుకధనంజయుడ - రాఘవపాండవీయము
   క్రీ. శ. 1000 ప్రాంతము - 18 సర్గలు - 1100 శ్లోకములు

---

1. 1 - 7 విజ్ఞానసర్వస్వము 6, శ్లేషకావ్యములు, పు. 231

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6. చిదంబరసుమతి - రాఘవపాండవయాదవీయము
3 సర్గలు - 115 శ్లోకములు

7. ఆచార్యదండి - ద్విసంధానము

8. నరహరికవి - యాదవరాఘవీయము[2]

9. సంధ్యాకరనంది - రామచరితము[3]

10. శ్రుతకీర్తి త్రైవిద్యుడు - రాఘవపాండవీయము[4]

11. అనంతాచార్యులు - యాదవరాఘవపాండవీయము

12. రాజచూడామణి - రాఘవయాదవపాండవీయము

ఇందు దైవజ్ఞసూరి, శ్రుతకీర్తిత్రైవిద్యులకావ్యములు ద్వ్యర్థి కావ్యములగుటకుతోడు విపరీతమైనవి. మొదటినుండి చివరకు చివర నుండి మొదటికి శ్లోకము ఒకేలాగున నడచును. దీనిని కావ్యపరిభాషలో గతప్రత్యాగతపద్ధతి యందురు

ఆచార్యదండి ద్విసంధానము కూడ రాఘవపాండవీయ కథా కలితమని పరిశోధకులయూహ. గ్రంథము లభ్యముకాలేదు.

హరదత్తసూరి తనకావ్యమునకు తానే వ్యాఖ్య వ్రాసికొనెను. చిదంబరసుమతి కావ్యమున కాతనితండ్రి అనంతనారాయణపండితుడు వ్యాఖ్యవ్రాసెను. ఈకావ్యములన్నియు పురాణగాథాకలితములు. కాని సంధ్యాకరనంది రామచరితమున అయోధ్యరాముని కథతో బాటు పదునొకండవ శతాబ్దిలో వంగదేశపాలన మొనర్చిన రామకృపాలుని

---

2. మైసూరుప్రాచ్యలిఖిత గ్రంథాలయపట్టిక
3. Memories of the Asiatic Society of Bengal. Vol. III, p. 1-56
4. Dr. A. Venkata Subbayya, 1927. [J. B. B. R. A. S, New series, Vol III, p 34-46.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కథ జతచేయబడినది. కవియే తన కావ్యమునకు వ్యాఖ్య రచించు కొని యున్నాడు.

ద్వ్యర్థికావ్యముల కిట్లు కర్తలో, కర్తల తడుపులో వ్యాఖ్యానములు వ్రాయుచుండ, భోజచంపూపూరకమగు యుద్ధకాండకర్తయు, ఆనందరాఘవ మనునాటక రచయితయునగు రాజచూడామణి త్రికార్థశ్లేష ప్రబంధమునకు దొరకొనుట గమనింపదగినది.

కవిరాజసూరి తన రాఘవపాండవీయమున ద్వ్యర్థికావ్యము నిట్లు ప్రశంసించినాడు.

శ్లో॥ 'రమ్యా రామాయణీయైషా భారతీ సైవభారతీ
అర్ధనారీశ్వరమయీ మూర్తి రేకత్ర శోభతామ్'

రెండర్థములకావ్యమునకు అర్ధనారీశ్వరమూర్తితో పోలిక. ఈరీతి కావ్యములకిది యెంతటి గౌరవపథకము !

ఇది సంస్కృతసారస్వతములోని రామకథా సంబంధులగు ద్వ్యర్థికావ్యముల విషయము. ఇక వీని ఒరవడిలో నడచిన ఆంధ్ర ద్వ్యర్థికావ్యముల సంగతి.

ద్వ్యర్థికావ్యముల సందర్భమున సంస్కృత సారస్వతము కంటె ఆంధ్రసారస్వతమొక అకు ఎక్కువే చదివినది.

'కథాద్వయసంగ్రహాద్భుతము' వేరొక త్ర్యర్థి, చతురర్థికథా సంగ్రహాద్భుతములు గూడ తెలుగు కవు లవలీలగ జేసిరి.

ద్వ్యర్థికావ్యరచన కాంధ్రమున ఆద్యుడు వేములవాడ భీమకవి. అతని రాఘవపాండవీయము లభ్యముకాలేదు. పింగళి సూరన్న ఆతరువాతికాలమున నొక ద్వ్యర్థకావ్యమును వ్రాసెను. సూరన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పత్కావ్యరచనావిశారదుడే కాని రాఘవపాండవీయకథ రమ్యముగా నొకకావ్యసృష్టి నాహాఘటియింపగా వశమె యాంధ్రకవీంద్రుల కైన యనుకొని భయపడినాడు. చమత్కృతి మత్కృతి కృతిత్వమ నకు నతడు సందేహించి సందేహించి చివరకు దీక్షతో పూనినాడు. అప్పటి యతని యంతరంగంబు శక్యాశక్యవిచారంబులేక యంగీకారభంగి తరంగితమైనది. రామ భారతకథలపట్ల ఈకవికిగల గౌరవము అవధి లేనిది. ఆరెండు కథలను 'నవ్యపరికారము' మేళవింపునొందించి భవ్య కావ్యముగచేయ సంకల్పించినాడు. అందలి యుభయ శ్లేషార్థసంసిద్ధికి గీర్వాణాంధ్రకవుల నాతడు సంస్తుతించినతీరు -

శా. లోకత్రాణరతిం దదాదిమమహీలోకప్రవేశోత్కభా
షాక్లప్తప్రథమద్వితీయపదగుంజన్మంజుమంజీరగ
ర్జాకల్పామలరామభారతకథాసర్గంబులన్ మించు వా
ల్మీకి వ్యాసులగొల్చెదన్ ....

ఉ. ఏయెడ నర్థగౌరవసమృద్ధియు శబ్దవిశుద్ధియుం దిరం
బై యనవద్యతం బరగ సంధివచస్థితి భాంతింబు రా
మాయణమున్ రచించిన మహాత్ముల నాత్మ దలంచెదన్ జగ
ద్గేయుల నన్నపార్యునిని దిక్కనసుధీమణి నెఱ్ఱసత్కవిన్

కవిస్తుతియే యుభయార్థబోధిగ నున్నది. కృతిభర్త కవితో ననినమాటలు మఱియు సంభావనాసంభృతములు.

శా. రెండర్థంబులపద్య మొక్కటియు నిర్మింపంగ శక్యంబుగా
కుండుం దద్గతిఁగావ్యమెల్ల నగునే నోహో ! యనంజేయదే
పాండిత్యంబుననందునుం దెనుగుఁగబ్బం బద్భుతంబందుఁ ద
క్షుం డెవ్వాడిల రామభారతకథల్ జోడింప భాషాకృతిన్ ?

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉ. భీమన తొల్లి చెప్పెనను పెద్దలమాటయె కాని యందు నొం
డేమియు నేయెడ న్నిలుచు టెవ్వరుగాన డటు డనిమ్మనా
నామహితప్రబంధరచనాఘనవిశ్రుతి నీకు గల్గుటన్
నామది దద్వ్యయార్థకృతినైశిపుణియుం గలదంచు నెంచెదన్

క. చాటుప్రబంధరచనా
పాటవకలితుడవు శబ్దపరిచితియందున్
మేటివి దీనిం దెనుఁగునఁ
బాటించి రచింప నీవ ప్రౌఢుడ వరయన్

'శబ్ద పరిచితియందు మేటి' యగుట ద్వ్యర్థకృతిరచింప అతడు జాణకాగలడని ప్రోత్సాహమిచ్చెను.

ఉ దక్షత యింతగల్మి విశదంబుగఁ గాంచితిచెప్ప శ్రీః రూ
పాక్షునకంకితంబుగ శుభార్థము రాఘవపాండవీయమున్

క్రొత్తప్రక్రియలో కావ్యరచన కావున అతడు కొన్నిపద్ధతు లేర్పఱచుకొని వాని నిట్లు లేఖ్యారూఢము గావించెను.

సీ. అంధ్రభాషాసంస్కృతాభిభాషా శ్లేష
యొక్కొక్కచోట నొక్కొక్కచోట
నుచితశబ్దశ్లేష యొక్కొక్కచోట న
ర్థశ్లేష యొక్కొక్కతటిని ముఖ్య
గౌణవృత్తిశ్లేషఘటన యొక్కొక్కతటి
నర్థాన్వయము వేఱెయగుచు నునికి
శబ్దాన్వయ విభేదసంగతి యొక్కొక్క
తటి నివి యొక్కొక్కతటిని రెండు

తే. మూడుగూడుటయన సముజ్జ్వలముగాగ
నాకు దోచినగతి జెక్కుపోక లమర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామభారతకథలు పర్యాయదృష్టిఁ
జూచు సుమతులకేర్పడ నాచరింతు

ద్వ్యర్థికావ్యము క్రొత్తగ వెలయించుటలో నాతనికి తోచిన 'పెక్కుపోక' లివి.

తనపోకలు పెక్కు లిట్లుచెప్పి పాఠకులవలంబింప వలసిన పద్ధతి నొకదానినిగూడ చెప్పెను.

క. ఒకకథవినియెడి తఱి వే
ఱొకకథపై దృష్టియిడిన నొకయర్థముఁ దోఁ
పకపోవుఁగాన నేకా
ర్థకావ్య మెట్లట్లు వినఁగఁదగు నొకటొకటిన్

కృతోత్సాహుడు, నియమనిశ్చితుడు నైన కవి ప్రార్థన.

'సుజను లిందు గుణాంశంబ చూతురనియు
జలిపితి నసాధ్యకృతికిట్లు సాహసంబు'

సాహసించి యతడు రామభారతకథల జోడించినాడు. సమర్థుడుకావున నతని సాహసము చక్కని కావ్యము నుత్పాదించినది ఈ ఒరవడిని ఇరువది వఱకు తెనుగున ద్వ్యర్థికావ్యముల పుట్టినవి. వానిలో ముప్పాతిక మువ్వీసమునకు రామకథాసంబంధ మున్నది. తెనుగున రామకథాప్రాబల్య మట్టిది. రామరాజభూషణుని హరిశ్చంద్ర నలోపాఖ్యానము, కృష్ణాధ్వరి నైషధపారిజాతము, మంత్రిప్రెగడ సూర్యప్రకాశకవి కృష్ణార్జునచరిత్ర, చెన్నకృష్ణకవి యాదవభారతీయము మున్నగు కొద్ది ద్వ్యర్థికావ్యములను మినహాయింపగ మిగిలిన ద్వ్యర్థికావ్యములన్నియు రామాయణకథాకలితములే. దొరికినను దొరకకున్నను క్రిందివాని నామములు వినిపించుచున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. వేములవాడ భీమన్న - రాఘవపాండవీయము

2. పింగళి సూరన్న - రాఘవపాండవీయము

3. పోడూరి పెదరామన్న - శివరామాభ్యుదయము

4. పిండిప్రోలు లక్ష్మన్న - లంకావిజయము (లేక) రావణ దమ్మీయము

5. లంకమృత్యుంజయుడు - ధరాత్మజాపరిణయము

6. బుక్కపట్టణము వెంకటాచార్యుడు - అచలాత్మజా పరిణయము

7. మరింగంటి సింగరాచార్యుడు - రామకృష్ణవిజయము

8. చిత్రకవిసింగరారాచార్యులు - రాఘవవాసుదేవీయము

త్ర్యర్థికావ్యములు -

9. నెల్లూరి వీరరాఘవకవి - రాఘవయాదవపాండవీయము

10. ఎలకూచి బాలసరస్వతి - యాదవరాఘవపాండవీయము

11. అయ్యగారి వీరభద్రయ్య - రాఘవయాదవపాండవీయము

చతురర్థికావ్యములు -

12. గునుగులూరి వెంకటకృష్ణయ్య - నలయాదవరాఘవ పాండవీయము

ఇన్నికావ్యములు పుట్టినను మొదటికావ్యమైన రాఘవపాండవీయమే వీనియన్నిట మేలైనదై నేటికిని నిలచియున్నది. సూరన్న చాలభాగము వాల్మీకిరామాయణము ననుసరించియే కథ నడపినాడు. కాని కొన్నితావుల తప్పనిసరియై కొలదిమార్పులు చేసెను. ఒక నిదర్శనము -

రామాయణపరమైన పరశురామ గర్వభంగ ఘట్టమున కయ్యం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బులవేడుకకాడగు నారదప్రవేశము గలదు. ఇది మూలమున లేదు. భారతపరముగా నవాల్మీకము. రెండుకథలను జోడించుటలో వచ్చిన చిక్కు ఇది.

తనకావ్యములకు ప్రసిద్ధికోరుచు భరతవాక్యము చెప్పుపరిపాటిని సూరన్న పాటించుచు వచ్చెను. ప్రభావతీప్రద్యుమ్న, కళాపూర్ణోదయములకు మహాప్రసిద్ధి నర్జించెను. కాని యీద్వ్యర్థికావ్యమున

'.... రామభారతకథాశ్లేషప్రబంధోత్తమ
వ్యావిర్భావము నిట్లు సె దె నిది భవ్యాభవ్యతల్పాడ కిం
పైవర్తిల్లఁబరిగ్రహింపుము.'

అనినాడు. కోరినది భవ్యాభవ్యతల్పాడకింపై వర్తిల్లుట ప్రసిద్ధికాదు ప్రధానము. శ్లేషకావ్యమున ఇంపుకోరిన ఉచితజ్ఞుడతడు. ఈజాతి కావ్యకర్తలలో కవిసామాన్యులు కోరునది వైదుష్యస్ఫూర్తిమాత్రమే.

ద్వ్యర్థికావ్యములన్నియు ప్రాయికముగ పుణ్యకథాద్వయ సంగ్రహాద్భుతములే కాని యొక అపవాదమును గలదు. అది లంకావిజయము కాక రావణదమ్మియము విషయము. పిండప్రోలు లక్ష్మణకవి తనపాలము తగాదాను రామాయణకథతో జతచేసినాడు. ద్వ్యర్థిమాటు పెట్టుకొనిన తిట్టుకావ్యమిది.

రామసంబంధి ద్వ్యర్థికావ్యరచయితలలో పింగళి సూరన్న మేటి యైనట్లు రామసంబంధి త్ర్యర్థికావ్యరచయితలలో ఎలకూచి వెంకట కృష్ణయ్య మేటియనవచ్చు. సూరన్నకు తరువాతికాలమువాడితడు. ఇతని కావ్యనామము రాఘవయాదవపాండవీయము నాలుగాశ్వాసములు. శ్రీవెంకటేశ్వరున కంకితము. భారత భాగవత రామాయణార్థములు వచ్చునట్లు చెప్పిన చిత్రకావ్యమిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహామహోపాధ్యాయభట్టారక బాలసరస్వతీ బిరుదాంకితుడు ఈకవి 'అహమేవ'గా నిట్లు గొప్పగా చెప్పుకొన్నాడు.

'ప్రకటయాదవరాఘవపాండవీయ
నామశ్లేషకవితాప్రణాయకుండ'

తే. ప్రజ్ఞకును సాక్షి యరయఁ గబ్బంబకాన
నద్భుతంబైన నాప్రజ్ఞ కనుగుణంబు
గా నితరదుష్కరంబైన కబ్బ మెద్ది
సేయువాడనొ యంచు యోజించి మదిని

శా. మెండైనట్టి విచిత్ర వైఖరులచే మీదేమహాకావ్యముల్
దండిం దొల్లియచేసిరాదిములు తత్కావ్యాధికశ్లాఘమై
నుండన్ రాఘవకృష్ణపాండవకథాయుక్తప్రబంధంబు వా
క్పాండిత్యంబలరార శ్లేషరచనైకప్రౌఢి నేఁ జేసెదన్

గీ. ఖ్యాతికై కొంద ఱేమేమొ త్ర్యర్థికృతులు
చేసితిమటంచు ఁదికొల్లసేయనేఁ,
సరసులకు బ్రీతిపద్యవిస్మయ మొసంగు
నాదుకబ్బంబునకు సాటి లేదుగాన

క. ప్రకృతకథాత్రితయశ్లే
షకావ్య మిది యిందు నిజము శబ్దశ్లేషా
ధికవిరచనయర్థశ్లే
షక్లృప్తి యొక్కొక్కయెడల జతయై మెఱయన్

పాండిత్య ప్రకర్షాప్రబలమేగాని రసోత్కర్ష రవంతకూడ ఉండుటకు అవకాశములేని కావ్యములు ఈజాతివి అట్టిక్లిష్టకథనమున గూడ రామకథయే బహుధా పల్లవించినది. రామకథయందుగల మన కవుల అభిమానమట్టిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శుద్ధాంధ్రనిరోష్ఠ్యకావ్యములు -
- రామాయణము

అచ్చతెనుగు :

యయాతి చరిత్రలో రామకథ

బాలభాస్కరకవి - రామాయణము

కూచిమంచి తిమ్మకవి - రామాయణము

కందుకూరి వీరేశలింగము పంతులు - శుద్ధాంధ్రోత్తరరామాయణము

నిరోష్ఠ్య రచనములు :

పిడుపర్తి బసవప్ప - సీతాకళ్యాణము

పోడూరి రామకవి - జానకీకళ్యాణము

మరింగంటి సింగరాచార్య - సీతాకల్యాణము

దశరథరాజనందన చరిత్ర

అచ్ఛాంధ్ర నిరోష్ఠ్యనిర్గద్య దాశరథి చరిత్ర :

అబ్బరాజు హనుమంతరాయశర్మపాకయాజి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శుద్ధాంధ్ర నిరోష్ఠ్యకావ్యములు-రామాయణము

శుద్ధాంధ్రమనగా అచ్చతెనుగు ఆంధ్రకవులకు అచ్చతెను గులో కవితచెప్పుట ముచ్చట. 'అచ్చతెనుగు పద్యమొకటయిన కావ్య మున నుండ మేలు మేలందురు. నేను కావ్యము మొత్తము అచ్చతెను గున వ్రాయుచున్నానని' పొన్నిగంటి తెలగన్న చెప్పికొనెను. అతడే అచ్చతెనుగు కబ్బమునకు బాటను తీర్చెను.

అచ్చతెనుగు అననేమి? యని పలువురు విమర్శకులు చర్చిరి. కేతన, పెద్దన మున్నగు లాక్షణికులు చెప్పిన లక్షణములు స్పష్టము లేకుండుటచే ఆధునికులు అచ్చతెనుగును ఈవిధముగ నేర్పాటు గావిం చుకొనిరి.

'దేశ్యములే అచ్చతెనుగు అనునది సంస్కృతసమ, సంస్కృత భవ /తత్సమ, తద్భవ/శబ్దములకంటె భిన్నములైన శబ్దములతో కూడి నదని తెలియుచున్నది. సహజాంధ్రదేశ్యమును, అన్యదేశ్యమై సహజ మయ్యు సహజదేశ్యములతో కలసి వ్యవహారసిద్ధమైపోయిన శబ్దజాల మును అచ్చతెనుగని భావింపవచ్చును. అచ్చమైన తెనుగే అచ్చతెను గైనది.'[1]

చిన్నయసూరి అచ్చతెనుగును 'సంస్కృతసమేతరంబైన భాష యచ్చ యనంబడు' అని నిర్దిష్టముగ సూత్రీకరించెను. సంస్కృత సమము తప్ప తక్కినవన్నియు అచ్చతెనుగుగా పరిగణింపవచ్చునని భావము. ప్రాకృతసమము, ప్రాకృతభవము, సంస్కృతభవము, దేశ్యము - మున్నగునవి అచ్చతెనుగుగా పరిగణింపబడును. అచ్చ

1 విజ్ఞానసర్వస్వం - 6. అచ్చతెనుగు by శ్రీ దివాకర్ల వేంకటావ ధాని, p. 487.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెనుగువలెనే అచ్చకన్నడరచనములుకూడకన్నడవాఙ్మయమునగలవు.[2]

అచ్చతెనుగున తెలగన్న యయాతి చరిత్రను వ్రాసెను. వ్రాసినది యయాతి కథయైయను కావ్యమధ్యమున రామకథను వ్రాసెను. నూటొక్క పద్యగద్యములలో రామకథ వివరించెను. యయాతి మహారాజు వేటయందొక లేడిని తరుముకొని వచ్చుటను జూచిన జాబాలి మునీంద్రుడు తొల్లి రాఘవుండిట్లే లేడివెంట జనెననుచు రామకథను చెప్పును. ఈ రామకథనుగూర్చిన విమర్శనము 'ఆంధ్రకవులపై రామాయణ ప్రభావమును' ఈఘట్టమున వివరింపబడును.

తెలగన్నతరువాత అడిదము బాలభాస్కరకవి శుద్ధాంధ్రరామాయణము పేర్కొనదగినది. ఇది నేడలభ్యము. దీనినిగూర్చి - బాలభాస్కరకవి శుద్ధాంధ్ర రామాయణమును నొక యచ్చతెనుగు కావ్యమును రచియించి దానిని దేవాంకిత మొనర్చెను. అయ్యది యిప్పుడుండి యున్నచో 'కూచిమంచి తిమ్మకవి' విరచితమగు 'అచ్చతెనుగు రామాయణము'నకు పూర్వము వ్రాయబడినదని మనకు స్పష్టమగును. విధివశమున నాగ్రంథరాజము నామమాత్రావశిష్టమైనది. బాలభాస్కరకవి యీగ్రంథము రచించెననుటకు రెండు ప్రబల ప్రమాణములు గానబడుచున్నవి సూరకవి తన గ్రంథములలో వేసికొనియున్న గద్యము. 'ఇది శ్రీమదశేష మనీషి హృదయంగమ మృదుపదనీరంధ్ర శుద్ధాంధ్రరామాయణ ఘటనా వైదుషీదురంధ రాడిదము బాలభాస్కర కవి తనూభవ' యని యున్నది. ఇదిగాక సూరకవి విరచిత కవిసంశయ విచ్ఛేదమను లక్షణగ్రంథమున ఇకారసంధికి లక్ష్యముగా నీయబడిన 'నిగిడిరు వైపులన్ వెడల నేటయి నీటుగు వీటికోటు' అను చంపమాలికా పాదము బాలభాస్కరుని శుద్ధాంధ్రరామాయణము లోనిదని సూరకవి యుదాహరించి యున్నాడు. ఈ యాధారములనుబట్టి సూరకవితండ్రి

---

2. History of Kannada Literature by R. Narasimhacharya, M.A., M. R. A., M. R. A. S.
'Pure Kannada without the admixture of Sanskrit words as such, though tadbhavas are largely used'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యగు బాలభాస్కరకవి శుద్ధాంధ్రరామాయణమును రచించెనను సంగతి నిర్వివాదాంశము.[3]

లభ్యమై ముద్రితమైన అచ్చతెనఁగు రామాయణము కూచిమంచి తిమ్మకవిది. ఇతడు అచ్చతెనుగున నీలాసుందరీ పరిణయమునుగూడ రచించెను. అదియే అతని తొలిరచన. మలిరచన రామాయణము. రామాయణమునందలి ఆరుకాండలయందలి కథను అచ్చతెనుగున చెప్పెను. యుద్ధకాండము మొత్తము ఆరువందల పద్యగద్యములలో వివరించెను. తక్కిన కాండములన్నియు నేడువందల పద్యములలో చెప్పెను. తక్కిన కాండలన్నియు నొకయెత్తు యుద్ధకాండ మొక్కటి యొకయెత్తుగ రచించెను.

అచ్చతెనుగు రామాయణమునువ్రాసి అంకితమిమ్మని భగవంతుడీతనికి కలలో చెప్పెనట.

క. కావునమా కప్పనముగఁ
గావింపుము చాల్పుకుత్తుకల తొలిజేజేఁ
జేవదలిర్ప నడంచిన
యావెరవరి కతయు బూని యచ్చతెనుగునన్ /పీఠిక 17/

అచ్చతెనుగున కృతి రచింపుమనుటయేగాక ఎట్లు రచింపవలయునోకూడ తెల్పెను.

తే. ఒనరఁ బేరులు బిరుదులు తెలుగు సేయ
బోలదని మున్ను పెద్దలు పూనితోవ
యిడిరి గావునఁ గూరుపుమిదియు నట్లు
తెనుఁగు తెఱఁగెల్ల నేర్పడఁదిమ్మపగడ ! /పీఠిక 18/

3. 'అదిదము సూరకవిజీవితము' - శ్రీ అదిదము రామారావు, పు.: 5-26

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెద్దలు త్రోవయిడినను భగవంతుడు చెప్పినను తిమ్మకవికొన్ని పేరులను అచ్చతెనుగు చేయక మానలేదు.

తిమ్మకవి రామకథను ప్రబంధధోరణిలో చెప్పెను. అచ్చతెనుగయినను విసువుపుట్టింపక చదువుట కింపుగనేయుండుట ఈతని రచనలోని ప్రత్యేకత.

కథలో తిమ్మకవి మార్పులనెక్కువగా జేయలేదు. పాయసమును దశరథుడెట్లు పంచెనో వివరింపక పంచియిచ్చెనని మాత్రము చెప్పియూరుకొనెను.

అహల్య తనవృత్తాంతమును తానే వివరించినట్లు వ్రాసెను. ఇందుృడు పుంజైవచ్చెననియు, తనభర్త శాపమిడగా 'గుండ్రాతిరూపుగైకొని తండ్రీ పెక్కేడులిందు దరలకయుంటిన్' అని పలికినది. అవతారముల స్తుతితో రాముని స్తుతించినది.

రావణుడు సీతతో సంభాషించునెడ రాముడు కపులతో గూడియున్నాడనును. ఈవిషయము ఆంజనేయుడు లంకకు రాకమున్న రావణునకు దెలిసినట్లు వాల్మీకి రామాయణమున గానరాదు.

తే. కోఁతులను గొండముచ్చులఁ గూడఁ బెట్టు
కొని పుడమిఱేఁడు మాతోడ మొనయఁగలడె
వట్టి యడియాసలన్నియుఁ గట్టిపెట్టి
పైదలిరా యింక మేల్పట్టుఁ బట్టుకొనుము /సుందర-43/

తిమ్మకవి ప్రబంధధోరణిలో పెక్కువర్ణనలు గావించెను. దశరథుని యిల్లాండ్ర చూలింతతనమును సుదీర్ఘముగ వర్ణించెను.

సీతాసౌందర్యమును 'పొలము మన్కిదొర' రామునియొద్ద వర్ణించును. అది ప్రబంధవర్ణనలకు దీసిపోనిరీతిలో నున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మీలుం దాశరథులన్

మేలగు నపు మ్మద్దరాలి మిన తుంగనంగవన్
బోలక నీటమునింగెను
మూలకు దొరగాక యిర్లు మూలకఁజేరెన్ /బాల. 105/

సూర్యాస్తమయ వర్ణనమున పొద్దుకుంకుట పసిడియిరేను ముంచినట్లున్నదని వర్ణించెను.

తే రిక్కరాయఁడు దమిమీఱ రేవెలందిఁ
బెండ్లియగునని కడయను పేరఁటాలు
మొనసి యైరేని నీటికై ముంచుపసిఁడి
కుండ యనఁ బొద్దుమున్నీట గ్రుంకెనంత
/అయోధ్య 12/

సముద్ర ఘోషను -

తే. ముద్రిచ్ఛదనమున రాకొమ్మఁ దెచ్చినట్టి
యుటియ రక్కసుఁడిదె డాఁగి యున్నవాఁడు
రండనుచుఁ దమ్ముఁ జేరంగఁ బిలుచు
కరణిఁ గడమోయు నీర్వామిఁ గాంచిరెదుట
/కిష్కింధ. 90/

సీతను గొనిపోవుచున్న రావణుడు 'బంగరు పిచ్చికగొంపన్ నింగికి సాళువపుఁ బులుఁగు నెగయు తెఱఁగునన్' నుండెనని వర్ణించెను సీతను బంగారపుపిచ్చిక తోడను, రావణుని సాళువపులుగు తోడను బోల్చుటలో నవ్యత, రమ్యత కలదు.

కరుణరస ఘట్టములలో దీర్ఘాంతములలో పద్యములను నడపు విధానమును తిక్కన, భాస్కరుల నుండి నేర్చెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దశరథుడు రామునిగూర్చి విలపించు సందర్భమున ఏడీ .... అను శబ్దము నాల్గుపాదములు వచ్చునట్లొక శార్దూలమును, 'రాయనుఁ గాయను' అనునట్లు పాదముల నాల్గింట వచ్చునట్లొక ఉత్పలమాలను, 'కాయను కొడుకాయను' అనునట్లొక ఉత్పలమాలను వ్రాసెను. అంతటితో నాగక రెండు కందపద్యములను గూడ వ్రాసినాడు తిమ్మ కవి.

క. అప్పా! విప్పారెడు నగ
వొప్పారఁగఁ జూచిపలుకకున్నాఁ డవదే
చొప్పా తప్పా బంగరు
కుప్పా యిప్పాట సింతకొఱకొఱ మెప్పా !
/అయోధ్య. 91/

బంగరుకుప్పా ! అనునది అచ్చతెనుగులో అచ్చతెనుఁగు.

క. ఉడు కావిడకున్నది మది
పడుకామిడుకంగ నుఱక పఱవంబనునే
కొడుకా నడుకానల కిటు
దుడుకా నాపాలిపుడుకు దొడకానీకున్ /అయోధ్య. 92/

అంత దుఃఖమునందు అచ్చతెనుగుతో ముచ్చట చాలదనుకొని కూచిమంచి తిమ్మకవి సభంగ శ్లేషనుగూడ కూర్చెను.

క. కైకా నీపూనిన పని
కైకాకైకె కందినట్టి యనుగుం గొడుకి

మొదటిపాదములో కైక రెండవపాదములో పని కై + కా కై అని పదుపు.

రావణుడు సీతను గొనిపోవునపుడు సీతగావించిన శోకాలాపములను అచ్చతెనుఁగునను కరుణమెలర్ప వర్ణించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'కడలఁజేడులార! జడదాఁడులార మె
కంబులార! గుడ్డుకాన్పులార!
చెట్టులార! తోడఁబుట్టువులార! పె
న్గట్టులార! నన్ను గావరయ్య /అరణ్య. 65/

సీతాదేవి పుడమితనయ కావున భూమిజములగు చెట్లను తోడఁబుట్టువులార! అని సంబోధించినది.

దశరథుడు రాముని విశ్వామిత్రుండు కోరిన సందర్భమున —

అయ్యయొ! గుండియల్లల్లురనెడనిట్టి
బెట్టిదపుమాట మీనోట పుట్టదగునె
నెట్టి పనియైన నొనరింతునేనె సెలవు
వెట్టుదురుగాక మీకేల పెఱతెఱంగు

ఇందలి అయ్యయో! 'గుండియల్లల్లురనగ' నను పదప్రయోగము దశరథుని మానసికాందోళనమును వ్యక్తపరచుచున్నది. ఇంకను మునినిగూర్చి 'పూపనిగారని ముద్దులపాపని నెడఁబాప నాకు పాడియె చెపుమ!' అని బ్రతిమాలుకొనెను. పూపని అనగా పసితనమని / పూప బెడంగు/ అర్థము. మునిశార్దూలమునకు అచ్చతెనుఁగురూపము తపసపులి అని.

రూపచిత్రణమునను తిమ్మకవి సిద్ధహస్తుడే. సీత నపహరింప వచ్చిన రావణుడు -

తే. పులికళాసము కకపాల బూదిపూఁత
జడలు బొత్తంబుడుదు రక్కనరులు కావి
పుట్టములు లాతమును జోగిపట్టియయును
దనరనయ్యెంతిఁ జేరిదీవనలిడుటయు /అరణ్య. 53/

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రావణుని రూపమేగాక మాటలును అచ్చతెనుగునఁగూడ గంభీర తను నింపుకొని యున్నవి.

ఆంజనేయునిగూర్చి రావణుడు ప్రశ్నించిన విధానమాతని మాటలప్రౌఢతకు నిదర్శనము.

ఆ. ఓరికోతికూళ! యొక్కింతయును మదిఁ
గొంకులేక నీరుకుప్పదాఁటి
గడుసు పొలసుదిండిగములుండు వీడువి
కెట్లుచేరినాడ వెఱుకమాలి /సుందర. 134/

నీరుకుప్ప - నీరధికి అచ్చతెనుగు రూపము. తమ్ముడు విభీషణుని గూర్చియు నతని యెత్తుగడ -

సీ. ఓరి! తమ్ముడవయ్యు నోడక దొంగచేతికి
దాళ్లొసంగి నెట్టుకొని యింటి

వారల మేల్పొవడువున బగవారి గూడుకొనినావని విభీషణుని రావణుడు నిందించెను.

విభీషణ ప్రపత్తి సుదీర్ఘమగు నొక రగడలో వర్ణింపబడినది.

ఉత్సాహము, పంచచామరము, భుజంగప్రయాతము, కమల విలసితము, తోటకము, స్వాగతము, స్రగ్విణి, సర్వలఘుసీసముల నీకవి యచ్చతెనుగు పదములతో గ్రుచ్చికూర్చెను.

యుద్ధకాండమున శ్రీరాముని నారదుడు నుతించు దండక మొకటి యున్నది.

అచ్చతెనుగున వ్రాయుటయైనను ఏఛందస్సునను రచన కుంటు వడనీక చకచక సాగించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క. హాటక గర్భవధూ లీ
లాటన చలితాంఘ్రినూపురారావ శ్రీ
పాటచ్చరములు తేనియ
తేటలు మా కూచిమంచి తిమ్మయ మాటల్

అన్నట్లు తిమ్మకవి మాటలు తేనియతేటలే యనవచ్చును.

ఆధునికులలో శ్రీకందుకూరి వీరేశలింగముపంతులుగారు శుద్ధాంధ్రోత్తర రామాయణమును రచించిరి. ఉత్తరకాండమొకటియు ప్రత్యేకముగా వ్రాయుటేగాక శుద్ధాంధ్రముగ వ్రాయుట మఱొక విశేషము. ఉత్తరరామకథ ఈకావ్యమున గీత పద్యముతో నెత్తికొనబడినది.

గీ. రక్కసులఱేని తలలెల్లఁ జిక్కఁచేసి
పుడమికూఁతును గైకొని వెడలియట్లు
గాలికొమరుండు లోనుగా గలుగువారు
దమ్ముఁడును దోఁడజనుదేరె నెమ్మిమీర /ప్రథమ ఆ 1ప/

ప్రథమాశ్వాసమున రావణుని పుట్టువు వర్ణింపబడినది. ఇంద్రజిత్తు జననము, వాని సత్త్వము కొనియాడబడినవి. లభించినంతవరకు 423 పద్యములతో ప్రథమాశ్వాస మొకటియే గలదు.

రామాయణ రచనమున కొందరుకవులు శుద్ధాంధ్రనియమము పాటింపగా మఱికొందరు కవులు నిరోష్ఠ్యనియమమును చేకొనిరి. అట్టి వానిలో పిడుపర్తి బసవప్ప నిరోష్ఠ్యసీతాకల్యాణము, పోడూరి రామకవి నిరోష్ఠ్యజానకీకల్యాణము, మరింగంటి సింగరాచార్య ప్రణీత నిరోష్ఠ్య సీతాకల్యాణము, దశరథరాజనందన చరిత్రము ప్రసిద్ధమైనవి.

పిడుపర్తి బసవప్ప విరచితమైన నిరోష్ఠ్యసీతాకల్యాణము అముద్రితము [4]

4. తంజావూరి పుస్తకశాల. గ్రం. సం. 169.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పోడూరి రామకవి గ్రంథమలభ్యము.[5]

నిరోష్ఠ్యనియమబద్ధ రామకథాకావ్యరచయితలలో మఱింగంటి సింగరాచార్యులు చెప్పతగ్గవాడు. పదునారవయేట వేంకటేశ్వరస్వామి కలలో గాన్పించి నిరోష్ఠ్యమహాకావ్యరచన చేయుమనగా తానీకృతిని రచించితినని అతడు చెప్పుకొనెను.

నిరోష్ఠ్యరచనమన ఓష్ఠ్యవర్ణములు కవితలో రాకుండ చెప్పుట నాచనసోమన ఉత్తర హరివంశమున ప్రథమాశ్వాసమున 106 వ పద్యము నిరోష్ఠ్యముగ రచించెను. ఆతరువాత నిరోష్ఠ్యము కావ్యమంతట పాటించు పద్ధతి ప్రబలియుండును.

సంస్కృతమున శాకల్యమల్లన నిరోష్ఠ్యరామాయణమున్వ్రాసె నని వినుటయే గాని చూచియుండ లేదనియు తాను వ్రాసిచూపెద ననియు సింగరాచార్యుని వచనము.

మ॥ను రామాయణము న్నిరోష్ఠ్యముగ నింపుల్మీర శాకల్యమ
ల్లన, తా సంస్కృతభాషజేసె ననినాలాగున్ జెవుల్ నిండఁగా
విన టే గాని ధరిత్రిలో నిజముగా వీక్షింపలే దట్టిదేఁ
దెనుగున్ జేసెద నెల్లెడన్ గవులకున్ దృష్టాంతమై యేర్పడన్
/ప్రథమ. 32/

నిరోష్ఠ్యనియమముతో కష్టపడి రచనగావించిన సింగరార్యుని కవిత మధురముగలేదు. కథాకథనము కమనీయమైనది కాదు. పాత్రలనామములు నిరోష్ఠ్యనియమముండుటచే చిత్రవిచిత్ర రూపములుగ మారినవి.

---

5 ఆంధ్రకవులచరిత్ర_కందుకూరి వీరేశలింగంగారు / 3 భా. 275పు - 1947/

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాముడు - చిల్కలజీఱెడి చేరికరెండక్కరాలు

లక్ష్మణుడు - అహిరాడ్వంశజస్థ రాజాగ్రణి

భరతుడు - చక్రికళాజనిరాజ హాళి

ఈనామముల నిజస్వరూపమును తెలియుటకు కథమీద దృష్టిని తొల గించి పదముల అర్థములపై సాము చేయవలయును.

ఇక కథావిషయమున వాల్మీకిరామాయణమునకు భిన్నముగా ఒండురెండు విషయములను తెల్పెను. పాయస విభాగము ఇట వాల్మీకి రామాయణమునఁగాని, అధ్యాత్మ రామాయణముగాని యనుస రింపలేదు. అహల్యను గౌతముడు 'కఠినశిలాకృతని నిలకడసేయ రాదె' అనిశపించెనని గలదు మంథరవిషయ ప్రస్తావనమే యిందు లేదు. సీతచే జాజిపూలదండను రాముని కంఠమున వేయించినాడు సింగన. అదొకటి యిందు హాయిగొలుపునట్టిది.

తండ్రియానతి లేచి చెంతల నెలంత
లచ్చరించఁగఁ జేరంగనేగి యతని
దండడగ్గరి తెలియజాజిదండఁగేల
నెత్తి కంధరఁదగిలించ నేసెనంత

కానక కన్నచిన్నలు, కానక కన్నయట్టి కసికందు - మున్నగు నవి రామభద్రుని కానకకన్న సంతానమునుండి వచ్చినవి. పదునాలు గేండ్లకు - రెట్టియేడేండ్లు, పాదరక్షలకు - చరణరక్షలు మున్నగు ప్రయోగములిందుగలవు.

భరతుడు రామునిగొనిపోవ అరణ్యమునకువచ్చి రాముని లలి తాంఘ్రియర్చన యున్న నితరములన్నియు నేల - యని ప్రశ్నించిన భావమొకటి సింగరాచార్యుని భక్తిప్రపత్తికి నిదర్శనము.

ఉ. ఏల శతాంగకాండతతి? యేల యలంక్రియ? లేల రత్నశా
టీలలనాఘనాఘన నటీనటచేటికలేల? చంద్రకాం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త్రాలయగంధసారసరసాన్నహితస్థితి యట్టిజాడనీ
శ్రీలలితాంఘ్రియర్చనయె చెల్లదె నిర్జరశాఖి యన్నిటన్.

/ద్వి. 153/

తమ్మునిమాటకు అన్న రాముడు

క. నిన్నరఘుడియందైనను
నన్నా దర్శించలేక యాగంగలనే
యన్న దయఁదాయిఁ గౌఁగిటఁ
దిన్నంగా చేర్చియాడెఁ దెల్లడిగాఁగన్

అని తనకు భరతునిపైగల ప్రేమను వ్యక్తముచేసెను.

శూర్పణఖ రాముని చక్కదనమును గాంచి మరులుగొన్నదను విషయమును ఒక కందపద్యమున చక్కగ వివరించెను.

క. ఆనడ లాచక్కదనా
లానీ టూతేట లానయ క్రియయాలా
గా నిల్కడఁగని కనియ
త్యానందైక జలరాశి నల్లనదేరెన్ /తృ. 6/

విభీషణుడు రావణునకు హితవు చెప్పుచు పలికినమాటలుఅచ్చపు తెనెసొనలుగ నున్నవి 'సీతపుట్టగనేల లంకచెడనేల' అను సామెతను తలపునకు తెచ్చుచున్నది.

తే, గణనజెక్కిన యాకార కళలచేతఁ
జక్కనైనట్టి కన్నియల్ చాలగలఁగ
సీతఁ దేనేల యందఱఁ జెరచనేల
లంకఁ జెడనేలఁ లేని కళంకయేల /చతు. 12/

'మ' ఓష్ఠ్యమగుటచే 'కళంకమేల' అనుచోట 'యేల' అని వ్రాయబడినది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'కంటిన్ జానకి' అనుచు హనుమంతుడు రామునకు చెప్పినట్లు పలువురు వర్ణించిరి. ఈకవియు వర్ణించెను.

క. కంటిన్ సాక్షాదిందిర
గంటిన్ జనకక్షితీశ కన్యన్ ధన్యన్
గంటిన్ సత్యాగ్రేసర
గంటి జగజ్జనని సీతఁగంటిన్ గంటిన్ /తృ. 129 పు./

ఈకావ్యము నిరోష్ఠ్యరచనములలో తొలుతటిది. కావ్యమెల్ల నిరోష్ఠ్యరచనము చేయుటలో సింగనార్యుని నేర్పు కొనియాడదగినది.

కావ్యనామము, కవినామముకూడ నిరోష్ఠ్యములగుట ఇట గమనింపదగిన విశేషము.

ఈకవితన మరియొక రచనమున నిరోష్ఠ్యనియమమునకు శుద్ధాంధ్రి నియమమును జోడించినాడు. శుద్ధాంధ్ర నిరోష్ఠ్య సీతా కల్యాణము. ఈవిధమగు రచనమునకు సింగరాచార్యులు ప్రథముడు. ఈరచనమునందలి క్లిష్టతను అతడిట్లు తన గ్రంథమున వివరించి యుండెను.

చ. తెనుగునఁ గొన్ని కావ్యములు తేల్లముగా రచియింప వచ్చుఁబే
ర్కొనఁగ నిరోష్ఠ్యకావ్యములుకొన్ని యొనర్పగవచ్చుఁగాకిచ
క్కన నివిరెండు చందములు గ్రుచ్చఁగ గూర్చెడు నేర్పుచేతనె
వ్వనికి రచింప శక్యమగు వాంఛ యొనర్చితి వానిఁ జేయగన్

ఎవ్వనికి రచింపశక్యము కాదనియు, కావుననే తాను రచింప వాంఛించితిననియు సగర్వముగ చెప్పుకొనినాడు. అంతటితో నాగక మరి యిట్టిరచన పుట్టనే పుట్టదనియు ధైర్యముగ బల్కినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చ. ఇలఁ గవితాప్రయాసమగు నెన్నికయై యుభయార్థకావ్యముల్
గల విపుడట్లు విన్నయది గద్దిఁక ముందఱఁ గల్గ నేర్చునే
తెలుఁగు నిరోష్ఠ్యపుం గృతి యిదే మఱితక్కఁగ నిప్పటుందులన్
గలుగదు వింట లేదెయిఁకఁ గాగల జాడల నెన్న నేటికిన్ ?

సింగరాచార్యులంత ధీమతితో యికపుట్టవని చెప్పినను అంతకు రెండాకు లెక్కువగా 'అచ్చాంధ్రనిరోష్ఠ్యనిర్గద్య దాశరథిచరిత్ర' వెలువడినది. ఇది యిరువదవ శతాబ్దపు రచన. రచయిత అబ్బరాజు హనుమంతరాయశర్మ పాకయాజి.[6]

వీరి కావ్యమునందలి కొన్ని పలుకుల సొంపులు. జతనాల్కల దారిటెంకిగలిగినట్టి జడలదారి=రెండు నాల్కలు గలిగిన పాముల పుట్ట యందు పుట్టినవాడు /వాల్మీకి/. రామకథను 'సీత పెనికత' యనెను. మచ్చునకొక పద్యము.

తే. అలర నాల్గేళ్ళ యొక్కటి మైన యట్టి
అక్కరన్ రాకడం జేర్చి దక్కనాన
నాఁడనే సన్నయయ్యె దానట్టి
కన్న యయ్యేఁ గడిదయ్యె కెన్నసిడియె /ప్రథ. 60ప./

టీక - నాల్గేళ్ళ యక్కరన్ = నాలుగేడులు ఇరువది యెనిమిది, యొకటి /29/ ఇరువదితొమ్మిదవ అక్షరము 'మ' దీనిని 'రాకడం' జేర్చవలె 'రాము' అయు దక్కినాన - అనగా రాకు దక్షిణమున నుంచిన యేపేరగునో యది - రాముడు.

ఒక్కొక్క పేరున కింతగా తలక్రిందులైనచో నికగ్రంథమును పఠించుటెట్లు? కథను గ్రహించుటెట్లు? రసానుభూతియను మాట యీకావ్యములపట్లు నేతిబీరకాయలో నేయియే

---

6. 1927 బెజవాడ. ఆంధ్రగ్రంథాలయ ముద్రాలయము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతిపద్యము టీకతో ముద్రితమై యున్నది. యుద్ధకాండాంతము వరకుగల కథ వర్ణింపబడినది.

అచ్చతెనుగు, నిరోష్ఠ్యము, నిర్వచనము అను మూడు నియమములతో పుట్టువునొందిన రామసంబంధి కావ్యములలో కొంత మెచ్చ తగినది మచ్చ వెంకటుకవి శుద్ధాంధ్ర నిరోష్ఠ్యనిర్వచనకుశ చరిత్ర

/ 8:6/.

ఎంతటిక్లిష్టప్రక్రియయందైన సులభముగా నల్లుకొనుపోవు నది రామకథాలత. ప్రతిప్రక్రియ యందును పల్లవించి పుష్పించిన గాథ రామగాథ యొక్కటియే యనుటకు ఈప్రక్రియ ఆద్యనిదర్శనము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శతకములు - రామకథ

గ్రామనామములతో రామశతకములు

కోదండరామ శతకములు

భద్రగిరి శతకములు

దాశరథి శతకములు

సీతాపతి, జానకీరామ శతకములు

రామాయణముచెప్పిన శతకములు

రామసంబంధములేని శతకములలో రామకథ

సీతమ్మపై శతకములు

ఆంజనేయ శతకములు

లవకుమార శతకము

రామకోటి శతకము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శతకమంజరి - రామకథ

'శ్రీరామ రారా అనిపిల్వ దశరథుడు మును తపమేమి చేసెనో' అని త్యాగరాజు రామా! అని పిల్చుట మహాభాగ్యమనెను. రామనామ స్మరణమే భక్తిముక్తిదాయకమని తలచిన భక్తిపరులైన కవులెందరో రామా! రాఘవా! రామచంద్రా! సీతాపతే! ఇత్యాది మకుటములతో శ్రీరాముని మనసార భావించి నోరార సంబోధించి శతకములు రచించిరి.

ప్రజాదరణము నధికముగా చూఱగొనిన కావ్యప్రక్రియలలో శతకము తొలుత పేర్కొనదగినది. అయినను అప్పకవి మున్నగువారు శతకమును క్షుద్రకావ్యముగా పరిగణించిరి. క్షుద్రకావ్యమనగా లఘు కావ్యము. శతకము లఘుకావ్యమే కదా! అనంతామాత్యుడు శతకమును చాటుప్రబంధముగ పేర్కొనెను. లాక్షణికులు కావ్యనాటక ప్రబంధేతిహాసాది ప్రక్రియలకొసగిన స్థానమును శతకకవిత కొసంగక పోయినను శతకములు - 'ప్రజాహృదయమునందు స్థిరప్రవేశము గాంచినవిధమును శతకముల సంఖ్య శతక కర్తలనామములు శతక ప్రచారము విశదము చేయుచున్నవి'.[1]

శతకమున కాపేరు సంఖ్యనుబట్టి అనగా బాహ్యస్వరూపమును బట్టి యేర్పడినది. శతశబ్దము నూఱు అను సంఖ్యార్థమును చెప్పినను అది విశేషముగ అను నర్థబోధకతా శక్తిగలది. 'వేదములలో కూడ శత శబ్దము విశేషముగ అను నర్థమున కానవచ్చును'. 'అశ్వావంతంశతినమ్' ఇత్యాది పంక్తులు కానబడుచుండును.[2] శతము అనుటకు బదులు

1. శతకమంజరి పీఠిక - శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు
2. శతకసంపుటము - ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ ప్రచురణ ద్వితీయభాగము, పీఠిక - శ్రీ స్వామీ శివశంకరస్వామి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శతకము అని వాడుకలోనికి వచ్చినది. 'ఇందలి 'కప్' ప్రత్యయము స్వార్థమునకావున నర్థవిభేదములేదు'.

ఆత్మస్వరూప స్వభావమున నిది భావోద్రేకుడగు కవి గుండె కుదిలించి కుప్పవోయుట. ఆభావము భక్తియగుచో భగవానుని కొనియాడుట. కవి భావకుసుమమాలికయే శతకము.

ఆదిలో ఆంధ్రవాఙ్మయము అనువాదరూపముగనే వర్థిల్లినది. పురాణేతిహాస కావ్యనాటకాదులన్నియు సంస్కృతభాషనుండి యనువాదముగనో, అనుకరణగనో ఆంధ్రభాషలోనికి వచ్చినవి. సంస్కృతమున ప్రాకృతమున శతకప్రక్రియ కలదు. గీర్వాణవాసన అధికముగ నోకక పల్లవించిన ప్రక్రియలలో శతకప్రక్రియ యొకటి.

శతకరచనము సంస్కృతమున మిక్కిలి తక్కువ తెనుగున శతకములసంఖ్య అధికము. ఇట్లు విశేషజనాదరణమునందిన శతకములలో రామసంబంధి శతకములు అత్యధికముగా నున్నవి.

రామస్తుత్యాత్మకము, రామకథాత్మకము నగు శతకములకేకాక నీతివైరాగ్య వేదాంతాది విషయ ప్రాధాన్యతగల శతకములకును కొన్నిటికి రామనామమే మకుటము.

స్వవిషయములను శతకరూపమున వెలయించినవారును రామనామము నే మకుటముగ నుపయోగించిరి.

స్వగ్రామమున వెలసిన శ్రీరామునిపై తమ గ్రామనామముతో రామనామమును శతకరూపమున కీర్తించినవారును గలరు.

'సీతమ్మ మాయమ్మ శ్రీరాముడు మాకుతండ్రి' యని నమ్మిన ఆంధ్రులు ఊరూర రామమందిరములను నెలకొల్పుకొనిరి. రామమంది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రము లేని గ్రామము ఆంధ్రదేశమున లేదనుట యతిశయోక్తి కానేరదు ఇట్లు రామమందిరముండుటయే గాక కొన్ని గ్రామములలో శ్రీరామచంద్రు డవతరించియున్నాడు. అట్లు స్థానికదేవతగా నవతరించిన శ్రీరాముని పేర వెలసిన శతకముల కుదాహరణములు.

ములుకుట్ల వెంకటకృష్ణశాస్త్రి	-	సాకేతకోదండరామ
అయ్యలరాజు త్రిపురాంతకుని	-	ఒంటిమిట్ట రఘువీర
పరశురామపంతుల లింగమూర్తి	-	ఈదులవాయి రామస్వామి
టంగుటూరి సుబ్బకవి	-	ఇంతిముక్కల కోదండరామ
మేడూరి కృష్ణదాసు	-	వెంకటరామపురీశరాఘవా
దూపాటి తిరుమలాచార్యుడు	-	రావిపాటి రామ
కానుకొలను నాయప్ప	-	చింతగుంటపాలెపురామా
కటకము వెంకటదాసు[3]	-	గొల్లపల్లి రఘునాథ
వి. వెంకటకృష్ణారావు	-	జీడికంటి రామ
కంచెర్ల లక్ష్మయ్య	-	మాచవర శ్రీరామ
బి. వెంకటరెడ్డి	-	ముప్పాళ సీతారామ
సి. సీతారామశాస్త్రి	-	మేళ్లూరి సీతారామ
కంటాడ అప్పలదాసు	-	రేచర్ల సీతారామ
దశరథరామకవి	-	రామతీర్థగిరిధామ రామ

శతకములు పేర్కొనదగినవి.

ఇందు సాకేతకోదండరామ శతక మకుటము రాముడు సాకేతపురవాసియగుట సముదంచితమే యగును. కాని ఒంటిమిట్ట, ఈదులవాయి, నందూరు, ఇంతిముక్కలు, రావిపాడు, గొల్లపల్లి, జీడికల్లు మాచవరము, ముప్పాళ, మేళ్లూరు, రేచెర్ల - ఈ గ్రామములతోరాముని సంబంధమెట్టిది?.

---

3. ఆంధ్రవాఙ్మయసూచి - కాశీనాథుని నాగేశ్వరరావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇచట ప్రస్తావితము లైన స్థలములలో జీడికల్లు ఆంధ్రదేశము లోని ప్రసిద్ధ శ్రీరామక్షేత్రములలో నొకటి. 'సౌత్ సెంట్రల్ రైల్వే' లోని అలేరు స్టేషనుకు ఏడెనిమిది మైళ్ళదూరమున నున్నది. శ్రీరాముడు మాయలేడిని దునుమాడిన స్థలమిదియే యని స్థానికులు రాముని పదాంకములను నేటికిని చూపుచున్నారు. ఏటేట ఇక్కడ శ్రీరామోత్సవము విశేషవైభవమున జరుగును.

ఇక ఒంటిమిట్ట విషయము.

తెలుగునాట ప్రసిద్ధమైన రామక్షేత్రములలో నొంటిమెట్ట యొకటి. ఇచ్చట వెలసిన రాముడు మహిమాన్వితుడను కథలు కలవు. భద్రగిరి రామునివలె నిచటి రాముడుకూడ మతేతరులైన మహమ్మదీయులకును వరప్రసాదుడైనట్లు చెప్పెదరు. కడప నవాబులలో నొకడు శ్రీరాముని పిలువగా 'ఓ' యని పలికినాడట. రామాభ్యుదయకర్త ప్రపితామహుడు చెప్పినది రఘువీరశతకము. రామభద్రనాముడగు నితని మనుమనకి గుడిలో సీతాదేవి పాలిచ్చినదట. సుందరమూర్తి నాయనారునకు దక్షిణాదిక్షీర్కలిలో పార్వతి పాలిచ్చినదను కథతో జతపడునది యిది. ఈగాథలు ఒంటిమిట్ట క్షేత్రమహాత్మ్యము పెంచునవే. నాడు అయ్యలరాజు రామభద్రుడు నేడు వాసుదాసు ఆ క్షేత్రమునకు సారస్వత ప్రశస్తి కూర్చినారు. తెనుగునందలి ప్రసిద్ధ శతకములలో ఒంటిమిట్ట రఘువీర శతక మొకటి. ప్రసిద్ధికెక్కిన పద్యములు రెండు.

మ. హనుమంతుండొకయబ్ధిదాటెనని యేలాప్రస్తుతుల్ సేయగా
దనుజారాతి భవత్పదాబ్జములు హృత్పద్మంబునన్ నిల్పు నా
ఘనపుణ్యుండు భవాంబురాశులు తృణీకారంబుగాదాటుబో
రన దానెన్నను గొంకులేక రఘువీరా! జానకీనాయకా!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శా. తో్రివన్మానవుఁడొంటి బోవుతటి నీస్తోత్రంబు వా కుచ్ఛిచ్చెన్
నీవుందమ్మునఁడుఁదోడు వత్తురఁటనా నెయ్యంబుతియ్యంబుగా
నీవంటాప్తుఁడు నిన్నుబోఁలుహితుఁడున్ నీవంటి భక్తప్రియా
ప్రాపీణ్యుండునులేఁడు చూడ రఘువీరా ! జానకీనాయకా !

ఇట్లే తక్కిన గ్రామములకుకూడ రామసంబంధములగు స్థానిక గాథలు పెచ్చరిల్లి యుండును. వానినెల్ల నిట తడుముట అనావశ్యకము.

స్థానిక దైవతములయిన ఈరాములలో కొందఱు కోదండరాములు. ఈ కోదండ రామమకుటమును పలువురు చేకొనిరి.

గండ్లురి చెంగయ్యనాయుడు[4]	–	కోదండరామ
అన్నమరాజు సుబ్బరాయకవి	–	”
ములికుట్ల వేంకటకృష్ణశాస్త్రులు	–	”
మామిళ్ళ పుల్లయ్యశెట్టి	–	”
టంగుటూరి సుబ్బకవి	–	”
పూడ్ల చెంగయకవి	–	”
చటారతి లక్ష్మీనరసకవి	–	”

ఇందు టంగుటూరి సుబ్బకవి, ఇంతిముక్కల కోదండరామ యనియు, అన్నమరాజు సుబ్బరాయకవి, నందూరి కోదండరామ యనియు కోదండరాముని స్థానికదైవముగ చేయగా చాటరాతి లక్ష్మీనరసకవి కోదండరాముని స్థానికసమస్యలను సవరింపవలసిన వానిగా చిత్రించినాడు. కోదండధరుడైన రాముడు చేయవలసినది దుష్టశిక్షణమేకదా !

శ్రీకృష్ణుని మురళీధరునివలె రాముని కోదండధరునిగా వర్ణించుటకు మనకవులు ముచ్చటపడినారు.

4. కాశీనాథుని నాగేశ్వరరావు – ఆంధ్రవాఙ్మయసూచి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అతడు మురళీధరుడై లోకమును గాన ప్రవాహమున నోలలా డించ ... - ఈతడు కోదండపాణియై సతతము దుష్టశిక్షణమునకు సన్నద్ధుడై లోకకల్యాణమునకు తోడ్పడుచున్నాడు. వ్యత్యస్తపాదారవిందముతో కృష్ణుడు మురళీధరుడు కాగా, రాముడు త్రిభంగస్థితిలో కోదండపాణియై యున్నాడు. త్రిభంగస్థితియన - శిరము, నడుము, పాదములు ఇంచుక వంచి సవిలాసముగా నిలుచుండుట.

ఇట్టి సవిలాసదేహస్థితి రామణీయకతను దర్శించి కొందఱు శతక కవు ధ్యానమొనరించిరి కాని ఛటాత్రితి లక్ష్మీనరసకవి యాతని కోదండధారణకు ఫలమును కోరినాడు. ఈకవికి విజయనగర ప్రభువులిచ్చిన అగ్రహారమును రాజకీయోద్యోగులు చేజిక్కించుకొనగా నాగ్రహావేశుడై కవి యీశతకమును రచించి కోదండరాముని యెడ వేడినాడు.

సీసపద్యాత్మకమగు సీశతకము నందలి తొలిపద్యము.

సీ. శ్రీమద్ధరిత్రీభవామధుర మధుర
వాక్సుధాపానశ్రవణపరాకు
కౌశిక యజ్ఞశిక్షణ దక్షరక్షో వి
ఘాతికార్ముక శరకర పరాకు
క్షత్రియకోటి భక్షణ విచక్షణ పర
శ్వథధారభంగ ధూర్వహ పరాకు
దండకావన సముద్దండ దండపలాశ
ఖండన కాండప్రకరపరాకు

గీ. పాదభక్తజనస్వాస్థ్యబాధపొడమి
నప్పుడూరకయుంట న్యాయంబెనీకు?
నీవు కలిపించుకొనక దిక్కేవిధాన
భండ నారాతిభీమ! కోదండరామ!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'కౌశికయజ్ఞశిక్షణ దక్షరక్షోవిఘాతకార్ముకము' 'పాదభక్తజన స్వాస్థ్యబాధ' పొడమినప్పుడూరకయుంట న్యాయమా? అని ప్రశ్నించినాడు.

కోదండరామ మకుటముతోవలెనే పట్టాభిరామ మకుటముతో శతకములు కలవు.

రాముడు, పట్టాభిషేకము, కల్యాణము, అనుటతోడనే మనకు భద్రగిరి గుర్తునకు వచ్చును.

శ్రీరామోత్సవములకు తెనుగునాట చిరప్రసిద్ధమైనది భద్రాచలము. వనవాసకాలమున శ్రీరాముడు నివసించిన గోదావరిప్రాంతమిదియే. వాల్మీకిరామాయణమునందలి రామవనవాసమార్గమును పరిశీలింపగ నిది సమర్థనీయమేకాక సత్యసమ్మతముకూడ నగును. కాని రాముని గోదావరీతీర వనవాసము నాసికప్రాంతముననను వాదమొకటి కలదు. ఈవాదము ప్రకారము రాముని మార్గ మిట్లుండునని దేశపటమొండు చిత్రితమై యున్నది దానిని కనుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాసిక పట్టణప్రాంతమున పంచవటి కలదు. శూర్పణఖ నాసికా కర్ణవిచ్ఛేదన మిచ్చటనే జరిగెనందురు. నాసికదగ్గర గోదావరిలో రామ కుండమనుతావు నొకదానిని యేర్పాటుగా చూపుదురు. అయోధ్య రాముడు తండ్రికి అపరకర్మ ఈకుండములో చేసెనని స్థానికులమాట. వాల్మీకి రామాయణవర్ణన మిందులకు జతపడదు

రాముని గోదావరీతీర వనవాసము భద్రాచలప్రాంతమే కాన నగునని శ్రీ యం. వెంకటరత్నము ఇట్లు వ్రాయుచున్నారు. 'రాజ మండ్రికి నూటముప్పదిమైళ్ళ ఎగువను గోదావరీతీరముననున్న పర్ణ శాలప్రాంతముకూడ రాముని గోదావరీతీర వనవాస ప్రాంతమని చెప్పుదురు. రావణుడు ఇచ్చటినుండియే సీత నెత్తికొని పోయెనందురు. రాముని అడుగుజాడ , సీత చీరఆరవేసుకొనిన ఆనమాళ్ళ నిచ్చట చూపుదురు. సీతాపహరణము తరువాత రాముడు విలపించుచు పడమ టిగా పయనించెనని వాల్మీకి వర్ణనము. అతడట్లు చేసినచో అరేబియా సముద్రి మద్దువచ్చియుండును. ఇక పంపాసరస్సునకు రాముని మార్గ మును చూపు దేశపటము చూపబడుచున్నది.[5]

ఇది పైన పేర్కొనబడిన నాసికావాదమును పరాస్తమొనర్చు చున్నది. నాసికవాదము వైష్ణవమతముపట్లను తత్ప్రతిపాదకమగు రామాయణగాథపట్లను మహారాష్ట్రులకు, గుజరాతీయులకు రాజపుత్ర స్థానమువారికి పంజాబు ప్రజలకు నభిరుచి కలిగించుటకు చేకొనబడి యుండునని శ్రీ వెంకటరత్నముగారి యభిప్రాయము.

భద్రగిరి వాదమిట్లు సోపపత్తికముగా నిలువచాలునదిగా నున్నది. అగుటనే భద్రగిరి గొప్ప రామక్షేత్రమయినది.

భద్రగిరిరాముడు ప్రబలముగా ఆరాధ్యమైనాడు. భద్రగిరి రామునిపేరిట తెనుగునాట మేటిశతకము లెన్నియోపుట్టినవి. ఈ పట్టి కను పరికింపుడు.

5. Rama the greatest Pharooh of Egypt. pp. 51-52,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గరిమెళ్ళ నరసింహము	-	భద్రగిరి శ్రీహరి
మోదపరపు లక్ష్మీనరసమాంబ	-	భద్రాచలాధీశ్వర
నూతలపాటి సుబ్బయ్య	-	భద్రాద్రిరామచంద్ర
పావులూరి మల్లన	-	భద్రాద్రిరామ
యం. రామేశ్వరకవి	-	భద్రాద్రిసీతారామ
ప్రయాగ కామేశ్వరకవి	-	భద్రాచలధామ
అక్కిరాజు కృష్ణదాసు	-	భద్రగిరీశ
రాళ్ళబండి నృసింహశాస్త్రి	-	భద్రగిరి సీతారామ
భల్లా పేరయకవి	-	భద్రగిరివాస

ఈ 'భద్రగిరి' శతకములలో పేరయకవి శతకము మహిమాన్వితమైనది.

1770 ప్రాంతమున[6] భద్రాచలముపై మహమ్మదీయులు దండెత్తిరి. అప్పుడు పేరయకవి యాప్రమాదమును వారింప భద్రాచలరాముని సీసపద్యములతో -

'భద్రగిరివాస! శ్రీరామ! భద్రవాస!
పోషబిరుదాంక! రఘుకులాంబుధిశశాంక!'

అనుమకుటముతో శతకము చెప్పెను. కవిప్రార్థనమును భగవంతుడు పాలించినట్లు చెప్పెదరు

వేల్పూరి సాంబశివకవి విశ్వేశ్వరశతకము, గోగులపాటి కూర్మనాథకవి సింహాద్రి నారసింహశతకము, ఇట్టి మహిమ నెఱపినవే. భగవంతుని ఉదాసీనతకు తొలుత ఉపాలంభనము, అతని యనుగ్రహము లభ్యమైనవెనుక స్తుతి యీశతకముల ధోరణి.

---

6. మల్లంపల్లి సోమశేఖరశర్మగారి వ్యాసము, భారతి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ దాడి సందర్భమున భద్రాచలరాముడు పోలవరమునకు వలస పోయి యయిదేండ్లపిమ్మట తిరిగి భద్రాద్రికి చేరినట్లు తెలియవచ్చు చున్నది శైలికి రెండు పద్యములు -

సీ. ధర్మభవస్తోత్ర ! పావనచారిత్ర !
పంకజదళనేత్ర ! బహుపరాకు
దైతేయశిక్షణ ! ధర్మవిచక్షణ !
భక్తసంరక్షణ బహుపరాకు
వారిధిబంధన ! వరభక్తచందన !
భరతాదివందన ! బహుపరాకు
తాటక భంజన ! తాపసరంజన !
పరమనిరంజన ! బహుపరాకు

గీ. భద్రగిరినుండివచ్చు నీపౌరుషంబు
విశ్వఖ్యాతిసేయక విడవనింక
భద్రగిరినివాస ! శ్రీరామ ! భద్రవాస
పోషబిరుదాంక ! రఘుకులాంబుధిశశాంక !

భద్రగిరినుండివచ్చు నీపౌరుష మనుటలో రామునివలస వ్యక్త మగుచున్నది. అటలో రామునకిట్లు పరాకు చెప్పిన భక్తకవి పిదప తురక సంపర్కమును తూలనాడుచు చురుకు పుట్టించుచున్నాడు.

సీ. భరతాది సహజన్మనరులకు నీపాటి
'ఫారసీ' చెప్పించు పంతముడిగి
వ్యాసాదిమునిగణ ప్రతతికి నెల్లను 'ఖు
రాన్' చదివింపదలంపుసేయు
పరగ నింద్రాది దిక్పాలక శ్రేణికి
నెటి 'నమాజులు' సేయు నేర్పు నేర్పు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వారింపలేవు నాళ్వారాదులకు వేగ
'సున్నితీల' ప్రియత్న మెన్నఁజేయు

చేయకుండిన తురకలు చెడుగువాండ్రు
హద్దువిడివచ్చిరింక మీరాగలేరు
భద్రిగిరివాస ! శ్రీరామ ! భద్రివాస
పోషబిరుదాంక ! రఘుకులాంబుధిశశాంక !

ఇక రాళ్ళబండి నృసింహశాస్త్రిగారి భద్రగిరిదాశరథి శతకము కావ్యధోరణిలో రచితమయినది.

పావులూరి మల్లనది 'శ్రీమద్భద్రాద్రిధామ శ్రీరఘురామా !' అనుపాదమే మకుటముగా వ్రాయబడిన కందపద్యశతకము. రామకథ యందుకంటె స్తుతియందే కవికి చూపు అధికము. దాశరథి శతకము లోని 'రామమూర్తికిన్ రెండవసాటిదైవ మిక లేడనుచున్ కడగట్టి మత్త వేదండమునెక్కి చాటెద'నను గోపరాజు భావము నుకరించి -

క. రామునికన్నను రెండవ
సామియు లేఁడనుచునీవెసర్వంబనుచున్
వేమారు విన్నవించెద
శ్రీమద్భద్రాద్రిధామ ! శ్రీరఘురామా !

అను పద్యమును వ్రాసెను.

పరశురామ నరసింహదాసు తనభద్రాద్రిశతకమును రామకథాత్మకముగగాని, స్తుత్యాత్మకముగగాని గాక హఠయోగానుసారము వేదాంతవివరములుగల నూటొక్క సీసపద్యములలో రచించెను.

భద్రిగిరిశతకమిట్లు మహిమాన్వితమైనది. భద్రిగిరిని గొప్ప అభివృద్ధికి తెచ్చినవాడు రామదాసు. రామదాసు భద్రిగిరి దాశరథీశతక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మును రచించినాడు. పితృభక్తికి మొదలిపేరయిన రాముని యతని తండ్రిపేర సంబోధించుట రసికహృదయులగు కొందఱికవుల పద్ధతి. తండ్రిపేరిట రాముని పేర్కొనుచు ఆ నామమును మకుటముగా పెట్టి పలువురు కవులు శతకములు రచించియున్నారు.

1750 కర్ణాటుతేరపకవి - దశరథరామచంద్ర

1894 ఎన్. కృష్ణప్పస్వామినాయుడు - దశరథరామ

" వక్కలంక పంతయమంత్రి - దశరథరామచంద్ర

1910 దేవరపల్లి చంద్రయ్య - దశరథకుమార

1915 పొత్తూరి రాఘవకవి - దశరథనందన

1915 తరిగొప్పుల నారాయణమూర్తి - దశరథరామ

ఈ దశథరామశతకములలో కంచెర్ల గోపన్నదే తొలుత వెలసినది / 1664 - 1687/. రాముని 'దాశరథి'గా శతకములలో కీర్తించిన కీర్తి తొలుత గోపన్నకే దక్కినది. పుట్టువుచేతనేగాక, కవితాపటిమను దాశరథీశతకమే తొలుత పేర్కొనదగినది. ఈ శతకము తొలిముద్రణము 1860 లో. ఈ నూటపదియేండ్లలో అది సహస్రాధికమైన కూర్పుల నంది యుండును భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ! అను మకుటముతో రచితమైన యీశతకము శ్రీరామున కంకిత మీయబడినది. కావ్యమును నరాంకితముచేయుట 'మసగొని రేగుబండ్లకును మౌక్తికముల్వెల బోసినట్లు' అని గోపన్న యభిప్రాయము.

రామదాసుడైన ఈగోపన్న శ్రీరాముని విమలమేచక సుధారసమును చిక్కనిపాలపై మిసిమిజెందిన మీగడపంచదారతో మక్కువ పళ్లెరమున జుట్టినాడు'.

'భండన భీము డార్తజనబాంధవు డుజ్జ్వలబాణతూణకో
దండకళాప్రచండ భుజతాండవ కీర్తికి రామమూర్తికిన్
రెండవసాటి దైవమిక లేడని ....

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కడగట్టి భేరికా డండ డడాండ డాండ నినదంబులజాంపము నిండ మత్తవేదండము నెక్కిచాటినాడు. రామునితక్క నిక్కనిదైవతము ను కొల్చుట - చక్కరమాని వేముదినుట యని గోపన్న భావము. దాసినచుట్టమా శబరి, దాసుని దాసుడా గుహుడు అని భగవంతుని ప్రశ్నించినాడు. 'జాతినింపలరగజేసె నాతిగ బదాబ్జ పరాగము' ను కళ్ళకద్దుకొనినాడు 'ఎంతనీవర్ణింతు శబరీ భాగ్యము' అనిన త్యాగరాజు వలె 'ఎంతటిపుణ్యమో శబరి యెంగిలి గొంటివి' యని ప్రస్తుతించినాడు అవాల్మీకమయిన 'ఉడతాభక్తి' ఆంధ్రులది. రామునకు సహాయము చేసినవారిలో అతని బహుమాన పత్రము నందినది ఉడుత యొక్క టియే. గోపరాజు ఆబహుమానము నిట్లు వివరించుచున్నాడు.

'మంతనమెట్టిదో యుడుతమైని కరాగ్రనఖాంకు రంబులన్ సంతసమంద జేసితిని'. శ్రీరాముని కరస్పర్శాభాగ్యము సీతతోబాటు లభించినది యుడుతకేనేమో? 'నీటిపై గిరులుదేలిన దొక్కటి వింత' యని యబ్బురపడినాడు గోపరాజు.

దశరథరామశతకములలో కర్ణాట తేరపకవి రచించినది కొంత విలక్షణమైనది. అది 'రమ్యగుణసాంద్ర! దశరథరామచంద్ర' అను మకుటముగల సీసపద్యశతకము. కవి తననామముకూడ మకుటమున జేర్చుకొనినాడు. పోతన భాగవతమును కల్పద్రుమముగా వర్ణింప ఈకవి శ్రీరామునే కల్పద్రుమముగా ఉత్ప్రేక్షించినాడు.

సీ. దశరథమూల కంద ప్రసూనంబునై
కైకయీసుత కాండ కలితమగుచు
సౌమిత్రి విస్తృతశాఖాయుతంబునై
భూరి వానర పత్రపూర్ణమగుచు
వాల్మీకిముని కావ్యవారివర్ధితమునై
రావణానుజ సుమ భ్రాజియగుచు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీతా తనూలతాశ్రితమునై పవమాన
తనయ ఫలాఢ్యమై ధరణి వెలయ

రామకల్పద్రుమంబునే గామమరయ
జేరికొలిచెదసర్వార్థసిద్ధికొఱకు
అనఘకర్ణాటతేరపావన నరేంద్ర
రమ్యగుణసాంద్ర! దశరథరామచంద్ర!

సీతా తనూలతాశ్రితుడైన రాముడు సీతానామాశ్రితుడు కూడ. సీతారామునిగా, జానకీరామునిగ సంబోధింపబడినాడు. అంతియకాక సీతావల్లభునిగా కీర్తికెక్కినాడు. జానకీరమణునిగా జయము గాంచినాడు

సీతాదేవి యాధిక్యతనుగూర్చి పరాశరభట్టు శ్రీగుణరత్నకోశమున నిట్లు స్తుతించెను.

శ్లో. మాతర్లక్ష్మి! యథైవమైథిలి జనస్తేనాధ్వనా తేవయం
తద్దాస్యైకరసాభిమానసుభగై ర్భావైరిహాముత్రచ
జామాతాదయితస్తమేతి భవతీసంబంధదృష్ట్యాహరిం
పశ్యేమప్రతియామయామ చ పరీచారాన్ప్రహృష్యామచ

తా॥ తల్లీ! లక్ష్మీ! నీవుసీతగా నవతరించినపుడు మిథిలానగరపు జనులు నీయందలి యభిమానభావమునుబట్టి జనకమహారాజు అల్లుడనియు, నీప్రియుడనియు సర్వేశ్వరునియందెట్లు గౌరవము చూపుచుండిరో అట్లే మేమును సర్వేశ్వరుని యందు నీప్రియుడనియు కృష్ణచిత్తుని యల్లుడనియు నీయందలి భక్తిభావము వలన గౌరవము చూపుచు భగవంతుని దర్శనము చేయుచుందుము. శరణము పొందుదము కైంకర్యముచేతుము. వీనిచే యానందింతుము.

/శ్రీ గుణరత్నకోశము, 51వ శ్లోకము/

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
ఈ భావము సమాదరణీయమైనది

త్యాగరాజు 'మా జానకి చెట్టపట్టగ మహారాజువైతివి' అని రాముని మహారాజత్వము జానకి పరముగ వర్ణించినాడు.

అంధ్రనాయక శతకమున కాసుల పురుషోత్తమకవి 'మైథిలిచెట్ట బట్టినట్టి పౌరుషములబ్బె' ననుచు అ పౌరుషముల నిట్లు వివరించినాడు.

సీ. తావచ్చెద నటంచు ధైర్యలక్ష్మి మహీజ
వెంటరా నడవికి వెడలినావు
సుగ్రీవుడున్న చో సౌమ్యుదానిడ సీత
యాజాడ నతని పొందతికినావు
ముందు జానకి లంకమూర్ఛించి చొచ్చినన్
దెచ్చిన రిపులసాధించి నావు
వైదేహి భవదంకవసతిఁ గూర్చున్న చో
భువన సామ్రాజ్యముల్ పొందినావు

గీ. గట్టిగా మైథిలిఁజెట్టబట్టినట్టి
పౌరుషములబ్బె నేనాఁటి పూరుషుడవొ
చిత్రచిత్రప్రభావ! దాక్షిణ్యభావ!
హతవిమతజీవ! శ్రీకాకుళాంధ్రదేవ! /65వ పద్యము/

ఆంధ్రశతక కర్తలలో పలువు రిట్టి స్తవనీయభావము కలవారని చెప్పవచ్చును.

1884	కర్త తెలియుని	–	జానకీపతి
1914	జి. చలపతిశర్మ	–	జానకీపతి
1897	జి. యజ్ఞనారాయణ	–	జానకీపతి
1900	వేల్పూరి వెంకటకవి	–	జానకీరామ
—	కొటికలపూడి కోదండరామకవి	–	జానకీరామ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1917	ఆకెళ్ళ అప్పయ్యశాస్త్రి	-	జానకీరామ
—	జె కామేశంపంతులు	-	జానకీవర
1899	ముక్కవిల్లి సాంబశివశాస్త్రి	-	జానకీశ్వర
1910	వైద్యశాస్త్రి ఈశ్వరసత్యనారాయణశర్మ	-	జానకీశ్వర
1910	సాహెబురమణకవి	-	సీతాపతి
—	దావరాజు లక్ష్మణదాసు	-	సీతారామా
1910	పింగళి రామయ్య	-	సీతాపతి
1901	పి. సూర్యనారాయణపంతులు	-	సీతారామ
1909	మద్దిరాల రామలింగయ్య	-	సీతాధిప
19 3	అల్లమరాజు రామకృష్ణకవి	-	సీతారామ
1910	రాళ్ళబండి రామలింగరాజు	-	సీతారామ
1917	సి. రామకృష్ణమూర్తిశాస్త్రి	-	సీతారామ
1911	గాదెరాజు శేషయ్య	-	”
19 7	వేలూరి సీతారామయ్య	-	”
1910	ఎన్. వెంకటరావు	-	”
19.6	యం. వెంకయ్య	-	”
—	నాదెళ్ళ పురుషోత్తమకవి	-	సీతాపతి
1897	మండపాక పార్వతీశకవి	-	సీతారామ
1893	నందగిరి వెంకటప్పారావు	-	సీతారామ
1880	సారెపాక వెంకటకవి	-	సీతారామ
1864	దశరథరామకవి	-	సీతాపతి
1850	సాహెబురాణ రామన్న	-	సీతాపతి
1800	తిరుక్కడయూరి కృష్ణదాసు	-	జానకీపతి
”	” ”	-	”
1800	రామభద్రకవి	-	జానకీపతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1800 పరశురామపంతుల రామమూర్తి - మహీతనయామనోహర
1810 మండపాక కామకవి - జానకీరామ
1764 వద్దిపర్తి కోనమరాజు - జానకీరామ
1750 అణివెళ్ల సీతారాముడు - జానకీపతి
— అయ్యలరాజు త్రిపురాంతకుడు - జానకీనాయకా
— జయంతి కామేశ్వరకవి - జానకీవర

జానకీరాముల జగన్నుత దాంపత్యభావ మీ శతకములవలన వ్యక్తమగుచున్నది.

వేల్పూరి వేంకటకవి జానకీ రామ శతకమును 'రామ! దనుజ విరామ! సంగ్రామభీమ, జానకీరామ! రవికులసార్వభౌమ! అను మకుటముతో సీసపద్యములలో రచించెను. రాముని చేతలను నిండా స్తుతిలో వర్ణించినాడు. మచ్చునకొక పద్యము.

సీ. భరతుఁడిచ్చిన రాజ్య భారకత్వము మాని
కైక కపఖ్యాతిఁ గట్టినావు
తగుభక్తి నల సుమిత్రాసూతి నినునమ్మి
చేరిన సన్యాసి జేసినావు
కాలోచితుఁడవై యకారణంబుగ మాటు
పొంచి వాలిని సంహరించినావు
జనకరాట్పుత్రి వాస్తవమెరుంగుటమాని
తుదకగ్నిలోపల దోచినావు

తొల్లి నమ్మినవారి కిదొడ్డలాభ
మబ్బెనిక నేమిగల్గు దురాశగాక
రామ! దనుజవిరామ! సంగ్రామభీమ!
జానకీరామ! రవికులసార్వభౌమ!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామభద్రకవి జానకీపతి శతకము ఒంటిమిట్ట రఘువీర, నారాయణశతకముల వరవడిని రచింపబడినది. పూర్వకవుల ప్రసిద్ధ పద్యముల కనుసరణములు కూడ నధికముగ గలవు.

పోతనగారి 'ఎవ్వనిచేజనించు' పద్యము ఈ శతకమున నిట్లు రూపొందినది.

ఉ. ఎవ్వనిచే సృజింపబడు నెవ్వనిచే లయమందు లీనమై
యెవ్వని యందునుండు జగమెవ్వని సన్నుతిసేయు దేవతల్
యెవ్వని గెల్వు రవ్విభున కీశ్వరు కాద్యు కనంతమూర్తికిన్
నెవ్వగ మాన్పు చేయగదె? నీరజలోచన జానకీపతీ!

సాహెబు రాణరామన్న సీతాపతి శతకములోకూడ పూర్వకవి పోకడలు గలవు ఆశతకశైలి మనోహరముగా నున్నది దేవకీనందనా శతకములోని 'నిడల్‌దేరెడు చెక్కుటద్దములతో నిద్దంపు కెమ్మోవితో' ఇత్యాదిగా సాగిన శ్రీకృష్ణునివర్ణన యిటు శ్రీరామునకు సరిదాకునట్లు వర్ణించెను.

మ. సొగసౌ వేలుపుజేని డానిగనిగల్ జూట్టు నెమ్మేనితో
నగవొప్పారెడు ముద్దు నెమ్మొగముతో మాడెంపు హొంబట్టుతో
జిగిమేన న్వలెవాటుతో పుడమి చూలింగూడి తమ్ముండు గొ
ల్వగ నీవెన్నడు వచ్చి నిల్చెదవు మోహలన్ దండి! సీతాపతీ!

వీనిలో మండపాక పార్వతీకవి సీతారామ శతకమొక ప్రత్యేకత గలిగియున్నది. అది యాశతకము ద్వ్యర్థి శతకమగుటయే. ద్వ్యర్థి కృతి చెప్పుట గౌరవమునకెక్కిననాళ్ళలో శతకములయందును నీ ద్వ్యర్థి ప్రభావము ప్రసరించి యతివేల మనిపించినదన్నమాట.

మూడు పదులకు మించిన యీశతకములు సీతాదేవి ప్రాధాన్యత నిట్లు ప్రచురపరచుచున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

[illegible] భద్రగిరివాసునిగా చెప్పిన శతకములే యిన్నియుండగా రామనామముతో వెలసిన శతకములు శతాధికమగుటలో నాశ్చర్యములేదు.

రామా! రాఘవా ! రామప్రభూ ! రామచంద్ర ! రఘురామా! రఘువీరా! రాఘవేంద్ర! రాఘవేశ్వరా ! రామభద్రా ! రామమూర్తీ! మున్నగు మకుటములతో పెక్కు శతకములు వెలసినవి.

శివరామా, జయరామా, సిద్ధరామా, రఘురామా, సుందరరామా, తత్త్వార్థరామా, తారకరామా, ముకుందరామా, పరమరామా, పుండరీక రామా, ప్రసన్నరాఘవా, సింహాద్రిరామా, మున్నగు మకుటములతో కూడిన శతకములు కూడ గలవు.

సింహాద్రిలో ప్రధానదైవతము నృసింహస్వామి ఆగుడి ఆవరణలోనే రామునకొక చిన్నగుడిగలదు. ఈరామునిమీద అల్లమరాజు సుబ్రహ్మణ్యకవి యొక శతకమును రచించెను. ఇది రామభక్తి ప్రాబల్యమున కొక నిదర్శనము.

ఇట్లే శివరామ, రామగోపాలా, మున్నగు శతకములు రామునకు శైవ వైష్ణవమతాతీతమగు నుదారభావమును వ్యక్తము చేయుచున్నవి.

ఈ జానకీరామ శతకములలో వద్దిపర్తి కోనమరాజు శతకము స్వకార్యనిర్వహణమున నద్భుతమహిమ నెఱపినట్టిదిగా చెప్పబడుచున్నది.

ఈకవి భూములవిషయమై యొకప్పుడు దావావచ్చినది రాయవరము డిస్ట్రిక్టు మునసబుకోర్టులో విచారణ జరిగినది. ఆకేసు తీర్పు సమయమున నతడు తన శతకమున శ్రీరాముని ప్రార్థించుచు నీక్రింది పద్యమును చెప్పెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీ. ధరణి మున్సబు సభాస్థలి సుధర్మా మధ్య
సింహాసనమున వేంచేయుదేవ !
ఘనవచోమూ కృత్ గ్రంథకారుల మనం
బుల భారతీదేవి నునుపు దేవ !
సాక్ష్యవిచారణ సమయమందు ధరాది
పంచభూతముల పల్కించు దేవ !
పరికించి తీర్చెడి ప్రభువు జిహ్వాగ్రంబు
నను ధర్మదేవత నునుపు దేవ !

గీ॥ నిజముసాధించి నాభూమి నిర్వహించి
తీర్పు నాపక్షముగఁజేయు దేవదేవ !
కదనరిపుభీమ ! చండభార్గవవిరామ !
జానకీరామ ! రవికుల సార్వభౌమ !

అతడీపద్యము చెప్పుటతోడనే తీర్పు కవి కనుకూలముగ చెప్ప బడినది ఈ యుదంతముల వలన రామశతకము లు ముక్తిదాయక ములేగాక, కార్యనిర్వహణ సమర్థములని ఆంధ్రలోకము నమ్మినట్లు ద్యోతకము కాగలదు.

మొత్తము ఆంధ్రవాఙ్మయమున శతకములు పండ్రెండువందలు కలవని అంచనా.[7] ఇందు నాల్గవవంతు శతకములు సీతారామ సంబంధు లగుట విశేషము.

ఈ శతకములన్నిట రామనామమేదో రూపములో మకుటమై, రామభక్తి, రామమహిమ ప్రధానాంశములై యుండును. కొన్నిట రామకథాకథనమే ప్రధానమై యుండును.

అట్లు రామాయణమును శతకములుగా చెప్పిన కవులు పదికి మించిగలరు.

7. నిడదవోలు వెంకటరావు - శతక కవులచరిత్ర.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తటవర్తి కొండయ రామశతకము, టంగుటూరి సుబ్బకవి కోదండరామశతకమును కందపద్యములలో రామకథను చెప్పినవి బృందావనము లక్ష్మణదేశికుని /1870/ రామరాజకంఠీరవా శతకము 'శ్రీరామాయణ సత్కథానుసరణి శ్రీనొప్పు' మత్తేభ శార్దూల వృత్త సమన్వితము. మిక్కిలి మల్లికార్జునకవి /1805-1875/ కృతిపతినామము కూడ మకుటములో వచ్చునట్లు సంధానించి శార్దూలములలో రామ కథను రాఘవశతకముగా వ్రాసెను. మచ్చునకు -

శా. సీతం గోరి చరించు మానవుడు క్షోణీవిశ్రుతాకీర్తియై
భీతింబూని వసించు దానను టకీవే సాక్షి లోకోక్తిచే
సీతన్ గర్భిణిగానలన్ విడిచి గాసింబెట్టవా రాఘవా!
పోతాప్రగ్గడ రామమంత్రి హృదయాంభోజాబ్జినీబాంధవా!

మానవునకుగల కీర్తి కండూతిని రాముడుగూడ వదలలేకపోయి నాడనెను.

దూపాటి తిరుమలాచార్యులు /1850 ప్రాంతము/ 'భవ్యగుణ ధామ శ్రీరావిపాటి రామ!' అను మకుటముతో సీసపద్యములలో రామాయణము నందలి యారుకాండలు విభాగముచేసి వ్రాసెను తెనుగునాట వివాహమహోత్సవాహ్వానపత్రికలలో తఱచుగ ముద్రిత మగు శ్లోకమును ఈకవి చక్కగ ఆంధ్రీకరించినాడు. ఆశ్లోకము -

శ్లో॥ జానక్యాః కమలామలాంజలిపుటేయాః పద్మరాగాయితాః
న్యస్తారాఘవ మస్తకేచ విలసత్కుందప్రసూనాయితాః
స్రస్తాశ్యామల కాయకాంతి కలితాయాయింద్రనీలాయితాః
ముక్తాస్తాశ్శుభదా భవంతు భవతాం శ్రీరామ వైవాహికాః

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంధ్రీకరణము :

సీ. భవదీయ పరిణయోత్సవ సమయంబున
మహితవైవాహిక మౌక్తికములు
అవనిజాపద్మారుణాంజలి పుటమున
పద్మరాగములపగిదిదోఁప
పృథుతర సజ్రికిరీట శోభితశిరం
బున మల్లె మొగ్గల పోల్కిఁదనర
భవదీయగాత్రి ప్రభాకలితంబులై
యింద్రనీలంబుల యింపుఁబూన

తత్సభా సదులెల్లరు తద్విచిత్ర
మునకు వెరగందుచును చాలమోదజలధి
మగ్నులై జూచుచుండరె మధువిరామ!
భవ్యగుణధామ! శ్రీరావిపాటిరామ!

వంగూరి నరసకవి ప్రసన్న రాఘవా! అను మకుటముతో రెండు వందల వృత్తములలో రామాయణకథను చెప్పెను

దశరథరాజనందన చరిత్ర యను పేర నొక నిరోష్ఠ్యరామాయణము ను రచించిన మరింగంటి సింగరాచార్యులు 'అయోధ్యరామ! సీతాపతీ!' అను మకుటముతో నొక రామశతకమును కూడా రచించెను. ఇది యొక విశిష్టశతకము. ఈ శతకమునుగూర్చి శ్రీవంగూరి సుబ్బారావు ఇట్లు వ్రాయుచున్నారు.

ఆ గ్రంథము[8] గల తాళపత్రప్రతిలో నీక్రింది శతకము తుద నొకప్రతిలో నున్నది. /పరిషత్సంఖ్య 2568/

---

8 శతకకవుల చరిత్ర - పుట 393

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆప్రతి చూచినవారు 'సీతాపతిశతకము' సింగరాచార్యుడే వ్రాసెనని యనుమానింపగలరు. కొన్ని పద్యములకు బిమ్మట కవి యిట్లు శతకమధ్యమున వచనములో చెప్పియున్నాడు. 'ఇక్కడనుండి రామాయణం షట్కాండల శోధించి చాల పురాణకథలు శోధించి సీతా రాములకు మానుషలీల పట్టకుండా శాస్త్రసమ్మతాలుగా భక్తివాదాన చెప్పుగాకుండా పెద్దలకు మనస్సువచ్చేటట్టు చెప్పినారం, ప్రతిపద్యా నకు అర్థం చాలా చెప్పరా వున్నది. కొన్నిపద్యాలలో పురాణకథలె యిమిడివున్నవి.' అని యచ్చటనుండి 'రామజన్మ హేతుత్రియమ్ వాల్మీకిరామాయణే' 'తాటకహరణ హేతునిర్ణయ పంచకం' అని శీర్షికలువ్రాసి పద్యములు వ్రాయుచు బోయెను. నారదరామాయణము హరివంశము, కాశీఖండము, అధ్యాత్మరామాయణము, స్కాందపురాణము, వామన పురాణము, దారుకామాహాత్మ్యము మొదలగు గ్రంథములు శోధించి రాముని మానవత్వము ఖండించి దివ్యత్వమును స్థాపించెను. వాలిని చెట్టుమాటుననుండి గొట్టినది సమర్థించెను. ఇది విమర్శకులు రామాయణ పాఠకులుగూడ తప్పక పరికింపవలసిన శతకరాజము

తాటకహరణ హేతునిర్ణయపంచకము.

మ. మతి దిక్పాలురఁ గోరకే దశరథక్ష్మాభర్త నర్థింపకే
చతురంగంబుల వేడకే ముని, శిశుచ్ఛద్మంబునున్నట్టిని
న్నతిరౌద్రోద్ధతతాటకన్గనిన మాయంజేయ శక్తుండవం
చతఁ డూహింపుచుగాదె పిల్చుట లయోధ్యారామ! సీతాపతీ!

రామజన్మహేతుత్రయమ్. వాల్మీకిరామాయణే.

మ. మొదలన్ హేమపుపీతిహోత్రమట యామూలందు నందొక్కరుం
డుదయంబై పరమాన్నమిచ్చెనఁట తానుర్వీశుడుం దాని నె
మ్మదికౌసల్యకుఁ బెట్టినం గొనుచు నేమాడ్కింనినుగాంచెనో
యదిమర్త్యత్వముగాఁగనేర్చునెయయోధ్యారామ! సీతాపతీ!

'ఉత్తరరామాయణే బ్రహ్మవాక్యమున కర్థము.'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మ. తనయద్వంద్వముతోడుకొంచు చను మాతంగాంచి వాలిన్ రణం
బున నెవ్వాఁడెదిరించు వాసిబలవిస్ఫూర్తుల్ వడిన్ పీసిచే
రునటంచు న్విధి పల్కిపంపుటుల కారోపించి భూజముచెం
తన మైమాటుమ నేయుటల్ యగు నయోధ్యారామ సీతాపతీ!

చెట్టుచాటునుండి వేసినందుకు సందేహనివృత్తి యాయెను.

జూలూరి లక్ష్మణకవి /1880/ ముకుందరాఘవా మకుటముతో నొక శతకమును వ్రాసెను ఇతడు బ్రౌనుదొర పండితులలో నొక డగు జూలూరి అప్పయ్య కుమారుడు. 'ఊర్చ్ఛేదభవత్కథావళిన్' అని రామకథను రెండువందలయేబది ఉత్పలమాల, చంపకమాలాది వృత్తములలో బాలకాండాది విభాగముతో రచించెను. రామసంబంధమైన ప్రౌఢశతకములలో నిదియొకటి. మచ్చున కొకపద్యము

ఉ. రామకథామృతంబు రుచిఁ ద్రావి భవంబు దొరంగి మానవ
స్తోమము ముక్తిఁ జెందఁ గృపతోనిటు చేసితిగాక వార్ధిని
చ్ఛాషతి దాఁటుటెంత దనుజచ్ఛట ద్రుంచుట యెంతనీదులీ
లామహిమంబుఁ జిత్రము దలంప దలంప ముకుందరాఘవా!

శతకమూలమున రామకథచెప్పుట నేటికిని సాగుచున్నది. 1936 లో ప్రచురితమైన వేదనభట్ల వెంకన్న రాఘవశతకము అట్టి వానిలో నొకటి.

రామమకుటముతోగాని, రామనామ సంబంధి మకుటముతో కాని సంబంధము లేని యితర శతకముల కొన్నిటియందు రాముని విషయము రమణీయముగా కీర్తింపబడినది.

అట్టివానిలో సింహాద్రినారసింహశతకము, మద్దాళి సుబ్బయ్య శ్రీహరిశతకము, కాసుల పురుషోత్తమకవి ఆంధ్రనాయక శతకము ప్రసిద్ధమైనవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గోగులపాటి కూర్మనాథకవి సింహాద్రి నారసింహశతకము సింహాద్రినారసింహుని పౌరుషోపేతుని జేయుటకై డెబ్బదికిపైగా పద్యములు చెప్పినవెనుక కవి శాంతచిత్తుడై యొకొక్క యవతారమున కొక్కొక్క సీసపద్యమును చెప్పి భక్తితో కైమోడ్చినాడు.

అట్టి సందర్భమున రామావతారమునకు వచ్చుసరికి కవికి బాలరాముని మూర్తి ప్రలోభపెట్టినది కాబోలును, పదమూడు పద్యములలో రామగాథను చెప్పిగాని రాముని విడువలేక పోయినాడు. 'రామసంజ్ఞ మెలగునిన్ బ్రస్తుతింతు' ననినాడు. ముఖ్యముగా బాలరాముని వర్ణనము రమణీయముగ జేసినాడు.

తప్పటడుగులు వేయు రాముని 'సకలచరాచర సంచారివగు నీవు మహి తప్పటడుగుల మసలినావు' అని చమత్కరించినాడు. 'భరత లక్ష్మణశత్రుఘ్ను బాలకేళి దనరు చిన్నిరామన్న నన్నురక్షింపుమన్న' యని వేడినాడు.

శివధనుర్భంగ సంరంభమును చమత్కరించినాడు.

సీ. జనకరాజన్య సంసన్మధ్యమున నుండి
గొబ్బునలేచి వే నిబ్బరముగ
మణిలసత్కంకణ మంజుధ్వనులచేత
రాజన్యమనములు రగులఁజేసి
సామిలంబుగ కంఠసరములు దాలిచి
యీశ్వరచాపంబు నెత్తి హస్త
హస్తాగ్రమునబిసమువలీల గొనులీల
కొని నొందివియ పెళ్ళునను విరిగె
విరిగె రాఘవతద్ధ్వని దరులు గిరులు
విరిగె నృపతుల మనసులు విరిగె రిపుల
నడుము ఫెళ్ళున నీభుజౌన్నత్యగరిమ'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శివధనుర్భంగప్రస్తావనము గావించి సీతాకళ్యాణమును శ్రద్ధగా జరిపించినాడు. పదమూడు పద్యములలో రెండు పద్యములిట్లీతడు సీతా కల్యాణ ఘట్టమునకే ప్రత్యేకించినాడు.

'కల్యాణవేదిక కౌతుకంబులు దాల్చి
యందంపుమైగందమలఁది ప్రేమ
తెరవైచి బాసవ్రాత్తెరవలు దీపింప
లోలోనజూచు మేల్జూపు సొగసు
తోరంపు ముత్యాలు దోసిళ్ళగిలించి
తలబ్రాలుఁబోయు బిత్తరపుకోపు
మంగళసూత్ర సంబంధ వేళాన్యోన్య
పులకితస్విన్నాంగముల మెఱుంగు

చెట్టపట్టులతోనల సీతనీవు
గురువులకు వందనముసేయుకూర్మి భక్తి
రంగుమీఱంగ మిథిలా పురంబునందు
జూచు పుణ్యాత్ము లేనోము నోచినారొ
భద్రయుతకీర్తి శ్రీరాభద్రమూర్తి !

సీతాదేవితో చెట్టపట్టులతోనుండగా దర్శించిన ఈకవికి రాముడు సీత నగ్నిలో జారుమనుటకు అలుకపుట్టగా ఆయలుక నీపద్యమున వివరించినాడు.

సీ. శాశ్వతంబుగ విభీషణునికి లంకని
శ్చలకృపనొసగుట దలఁచుకొన్న
చెరబడ్డ సురసిద్ధగరుడ గంధర్వ కాం
తల విడిపించుట దలఁచుకొన్న
నిఖిలలోకంబులు నిష్కంటకములుగా
నలరబ్రోచిన వింత తలఁచుకొన్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొలచినవారికి కొంగుబంగారమై
తగకోర్కె లిచ్చుటదలచుకొన్న

ముదముగాని ధరాసుతముద్దరాలి
బరమ పావని వినరాని పలుకులాడి
యగ్నిచొరజేయుటకె మాకు నలుకపుట్టె

రాముని కృపాళుత్వము నకు నెంతగా ముదమొందినను సీతపట్ల యాతని ప్రవర్తన యేరికి యలుక పుట్టింపకుండును. ?

రెండవది కాసులపురుషోత్తమకవి ఆంధ్రనాయకశతకమునందు కూడ రామకథ వ్యాజనిందాలంకారములతో వర్ణింపబడినది.

రామున కబ్బినదంతయు పరోపకారఫలమేగాని స్వయంకృషి వలనగాదనుచు చెప్పిన పద్యము చూడుడు.

సీ. సన్ముని నధ్వరసాఫల్యుఁ గావింప
జానకీపరిణయోత్సవము గలిగె
రవినందనునిఁ గీశరాజ్యాధిపతిఁజేయ
సేతుబంధనకీర్తిఁజెందఁగలిగె
బహుదేవతాస్త్రీల బందిగంబులఁబాపఁ
జెఱనున్నవైదేహిఁజెందగలిగె
నలవిభీషణుని లంకాధినాథునిఁజేయ
నెలమి నయోధ్య నీవేఁగలిగె

నబ్బె నీకుఁ బరోపకారైకఫలము
లంతియేకాక నీచేతనైనదేమి
చిత్రచిత్రప్రభావ! దాక్షిణ్యభావ!
హతవిమతజీవ! శ్రీకాకుళాంధ్రదేవ! /ప. 67/

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాముని మహోన్నతకార్యములను చేతకానితనముగా గట్టుచు నొకపద్యమున కొంత రామగాథ తడవినాడు.

సీ. ఒకపినతల్లి మేలోర్వలే కనిచిన
　　విపినంబులకుఁబోవు వెఱ్ఱిగలడె?
తండ్రిమృత్యుంజెనఁ దనరాజ్యమత్తటి
　　నేలతాకుండిన బేలగలడె?
యనుజుండె పలదన నాలిమాటలు విని
　　చెఱుగిట్టిఁ బట్టఁబో వెడఁగు గలడె?
పరదేశముననుండి బలవద్విరోధంబు
　　బిలిపించుకొన్న వెంగలియుఁగలడె?
నీవు సేసినపనులిట్టి నేరుపరివె
　　జగదుపద్రవ మెట్లు పోఁబఱచినావొ!

శ్రీరాముడు చేసిన చిన్నపనులవలననే పెద్దపెద్ద ఆపదలు ఎత్తి వచ్చినవనుచున్నాడు.

సీ కొంచపుఁబని దాసి నించుకదండింపఁ
　　బగబట్టి యది యెన్నిపాట్లువెట్టె
బలిమినిఁబట్టి శూర్పణఖ నాసికఁ గోయ
　　నదినీకుఁ బిదప నెంతకలఁతఁదెచ్చెఁ
జిన్నతనంబునఁ జెనకిపోఁదోలిన
　　మారీచుఁ డొనరించెమాయలెన్ని
నిరపరాధుని వాలి నురుశరాహతిఁగూల్ప
　　వానియిల్లా లెంతవగచి తిట్టె
స్వామివై యేమి యెఱుగవు స్వల్పకార్య
　　కారణంబున నెన్నెన్ని కతలుపుట్టె /ప. 72/

లంకసాధించుట స్వీయప్రతిభ గాదనుచున్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీ. రాజకార్యపరుండు తేజోబలాధికుఁ
డాంజనేయుండు భృత్యుఁడగుటఁజేసి
యమితశౌర్యుఁడు ప్లవంగమకులేశుఁడినజుఁ
డలలేని స్నేహితుఁడగుటఁజేసి
విమతమర్మజ్ఞుండు విశ్వాసభరితాత్ముఁ
డలవిభీషణుఁ డాప్తుఁడగుటఁ జేసి
సుమనస్కుల మనస్సులమృతవాక్యంబులన్
బొసఁగ నాశీర్వదించుటను జేసి
లంకసాధించితివిగాని లావుచేత
నిర్జరారుల గెలువంగ నీతరంబె?

1870 ప్రాంతమున మద్దాళి సుబ్బయ్య శ్రీహరిశతకమును వ్రాసెను. 'శ్రీహరీ' అనునది మకుటము ఉత్పలమాల, చంపకమాల వృత్తములలో నూటముప్పదిరెండు పద్యములున్నవి. రామకథ పట్టాభిషేక ఘట్టపర్యంతము ఇందు వర్ణింపబడినది.

సీతాపాణిగ్రహణ ఘట్టమును రమణీయముగ వర్ణించెను.

ఉ. శ్రీరఘురామభూవిభుఁడు సీతకరంబు కరాంబుజంబుచే
సారతరానురాగమున జక్కగ బట్టెడు సాత్వికోదయో
దారతఘర్మబిందువుల దద్దయు హస్తములుజారి వేమఱున్
జారుకరంబుఁబట్టఁగను జానకియించుక నవ్వె శ్రీహరీ!

జానకి యించుకనవ్వ శ్రీరామునితోబాటు కవియుగాంచి హర్షించినాడు స్థూలముగా ఇది రామశతకములు చెప్పిన రామాయణము.

శ్రీరామునితోకూర్చి సీతారామా, జానకీరమణా ఇత్యాది మకుటముల తోడనేగాక సీతాదేవిపై ప్రత్యేకముగను కొన్ని శతకములు వెలసినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పోలవరపు సుబ్బయ్య సీతాదేవి శతకము, కొమ్ములపాటి గురవయ్య సీతాకాంత శతకము ఇట్టివి. అప్పకవి యతుల కుదాహరణముల నిచ్చుచు రెండు పద్యముల నుదాహరించెను. అవి సీతమ్మను సంబోధించుచున్నవి. పెద్దిరాజు రామరాజు చాటుధారలని యప్పకవి పేర్కొనుచున్నాడు.

1. ఇమ్మహిలో మహనీయ గు
ణమ్ముల నీపాటి గలరె నానావిధదే
శమ్ముల శ్రీరాముని సీ
తమ్మా మాయమ్మ నిత్యహర్షములిమ్మా

2. ఇమ్మా మదభీష్టంబులు
కొమ్మా మా మ్రొక్కులెల్ల గురుమతితో మా
యమ్మా రఘునందను సీ
తమ్మా సౌభాగ్య సిద్ధిదాయని వమ్మా /ఆ. 3, ప. 232,233/

ఈ రెండు పద్యములను 'మ్మా' ప్రాసముతో రచింపబడుటచే 'సీతమ్మా!' యను మకుటముతో శతకమును రచించెనేమో యని యూహింప వీలగుచున్నది.

ఆధునిక కాలమున చెలికాని చెల్లాయమ్మ 1900 ప్రాంతమున 'జన్మమిక నొల్ల నన్నేలు జానికమ్మ' యను మకుటముతో నొక శతకమును వ్రాసినది. వైరాగ్యభావసంపదతో నిండియున్న శతకమిది శ్రీ జనమంచి శేషాద్రిశర్మ 'సాటినీకెవ్వరమ్మ శ్రీజానకమ్మ' అను మకుటముతో కొన్ని పద్యములను వ్రాసిరి.

ఇట్లు సీతాకాంతను వేడుచు ప్రత్యేకము శతకముచెప్పిన కవులకు 'నను బ్రోవమని చెప్పు నారీశిరోమణీ! జనకుని కూతుర జననీ! జానకమ్మ!' అని వేడిన గోపన్న భావమే దారి చూపినదని చెప్పవచ్చును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీరామునిమీదను, అతని సతియగు సీతాదేవిమీదనేగాక శ్రీరామభక్తుడైన హనుమానునిమీదను పెక్కుశతకములు గలవు. శ్రీరాముని అనుజులమీదగాని, తల్లులమీదగాని. తండ్రిమీదగాని యట్టి రచనలు కానరావు. శ్రీరామునితోబాటు హనుమానునకును ఆంధ్రదేశమున పెక్కుదేవాలయములు గలవు. శ్రీరామ దేవాలయములలో హనుమంతుని విగ్రహముండుటయేగాక, ప్రత్యేకముగ నాంజనేయ దేవాలయములును పెక్కుగలవు.

అంజనేయుడు రామభక్తిసామ్రాజ్య పట్టాభిషేకుడు. శ్రీరాముని వంటి వీరునకు దీనదశలో ప్రాణములు నిలబెట్టిన హనుమానుడు అపర్వమయములయందెల్లరకు స్మరమానుడు. ఎట్టిభయములనయినపోగొట్టి ధైర్యమొసంగగల ధీమానుడు. అట్టి అంజనేయునిపై ఆంధ్రమున పదులకొలది శతకములు గలవు.

అప్పకవి 'తవదాసోహమ్మరునందనా' అను మకుటముగల పద్యములను ఉదాహరించి యున్నాడు.

శా. కోపాటోపము కుప్పిగంతులు భవత్కారీభవచ్చౌర్యరే
ఖాపాండిత్య మయారె నీకును నమస్కారంబు లంకాపురీ
పాపగ్రంథికులాంగనా కుచతటీపైఠాపతద్గ్రాహబా
హాపాటచ్చర రామదాస తవదాసోహ మ్మరున్నందనా !

ఈశతక కర్త 'వజ్రపంజరా !' శతకకర్తయగు పట్టాభిరాముని యని శతకకవుల చరిత్రయందు గలదు 9

శ్రీరామునిపై దశరథపుత్రునిగా, గ్రామ నామయుక్తముగా వెలసినట్లే - అంజనేయునిపైగూడ వాయుతనయునిగా, గ్రామనామ యుక్తములుగా కొన్ని శతకములు పుట్టినవి.

---

9. శతక కవులచరిత్ర, పుట. 255

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అప్పకవి ఉదాహరించిన ఈమరున్నందనాశతకము, ధనకుధరము రామానుజాచార్య శ్రీసమీరాత్మజా, వాయునందనా, మారుతీ శతకములు, శోభనాచలపతిరావు వాతాత్మజాశతకము, కొటికలపూడి కోదండరామకవి మారుతీశతకము, చిత్రకవి పెద్దన్న మరున్నందనా శతకము అట్టివానిలో పేర్కొనదగినవి. కొందఱుకవులు ఆంజనేయుని రణవీరునిగా పూజించిరి. శ్రీ పి. వెంకటసుబ్బయ్య రణవీరాంజనేయ శతకము ఒక ఉదాహరణము. మఱికొందఱు ఆంజనేయుని ప్రసన్నమూర్తినిగా భావించిరి. శ్రీనివాసదీక్షితుని ప్రసన్నాంజనేయ శతకమట్టిది. చిత్తూరు నరసింహదాసుకూడ ప్రసన్నాంజనేయశతకమును వ్రాసెను.

మారుతీ శతకకర్త కొటిక-పూడి కోదండరామయ్య రాముని పేరిట రెండు శతకములు వ్రాసియున్నాడు. రామభక్తునియెడలను భక్తిగల రామభక్తుడితడు. నూటరెండుపద్యములతో మారుతిని కొనియాడెను. రామాయణమునకు సంబంధించినకార్యములను వర్ణించుచు శతకరచన సాగించెను. 'యత్రయత్ర రఘునాథకీర్తనమ్ తత్రతత్ర కృతమస్తకాంజలిం....' అను చాటు శ్లోకభావము నాంధ్రీకరింపుచు శతకమునకు శ్రీకారము చుట్టెను.

శా. శ్రీమద్రామకథాసుధారసము లేసీఖం బ్రవర్తించుఁ ద
ద్భూమిన్ హర్షపయఃపరీతనయనాంబుల్ కంటకాంచత్తను
శ్రీమీఱన్ దృఢభక్తితోడ శిరమున్ జేదోయి జోడించి నా
నామాసీంద్రులు మెచ్చ నిల్చి తగునిన్ వర్ణించెదన్ మారుతీ!

ప్రత్యేకముగ ఆంజనేయుని తోకమీదనే అయిదారుపద్యములు రచించెను. ఆంజనేయునితోకకు రామాయణమునగల ప్రత్యేకతఅట్టిది.

హంసవింశతికర్తయగు అయ్యలరాజు నారాయణకవి ఆంజనేయ శతకము నొకదానిని రచించెను ఈతని స్వగ్రామము గోరుగుంతలపాడు. గ్రామనామములను ఇంటిపేళ్ళను గీర్వాణించు గీర్వాణముగల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వారిలో నీతః నిగూడ చేర్చవచ్చును. తనగ్రామమును 'నఖగర్తము గా' సంస్కృతీకరించి 'నఖగర్తపురాంజనేయ! నతజనసౌఖ్యా! అను మకుటముతో శతకమును వ్రాసెను.

గ్రామనామములతో వెలసిన ఆంజనేయశతకములలో కర్తపేరు తెలియని శ్రీశైలహనుమచ్ఛతకము, నందరిగి వేంకటప్పారావు శ్రీశైలహనుమచ్ఛతకము సీతారామామాత్యుల సంజీవపుర ఆంజనేయ శతకము పేర్కొనదగినవి.

అంజనాసుతుడు గావున ఈ రామభక్తుడు ఆంజనేయుడుగా వ్యవహరింపబడినాడు. ఆనామముతో –

మద్దికెర లక్ష్మణదాసు	–	ఆంజనేయ
అకెళ్ళ అప్పయ్య	–	"
యస్ వి. రాఘవయ్య	–	"
వంగీపురము నృసింహాచారి	–	"
యస్ నారాయణప్ప	–	"
పంతుల వేదమూర్తి	–	"

శతకములు పేర్కొనదగినవి. మఱియొక ఆధునిక కవి అభినవాంజనేయ శతకమునుగూడ వ్రాసెను.

ఇందుర్తినితోడ విరోధముతో ఏర్పడిన ఇతని హనుమంతనామము మకుటముగా –

శిష్టు కృష్ణమూర్తిశాస్త్రి	–	హనుమచ్ఛతకము
వి. వి కృష్ణారావు	–	హనుమంత
కోటీశ్వరశర్మ పసిడిపాటి	–	హనుమత్
పిశుపాటి కోటీశ్వరశర్మ	–	"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముప్పాళ జానకిరామశాస్త్రి	-	హనుమత్
నారపరాజు లక్ష్మీకాంతము	-	"
యఱ్ఱమిల్లి సూర్యప్రకాశకవి	-	"
మునగపాటి చినహనుమయ్య	-	"

పేర్కొనదగినది.

వడ్డాది సీతారామాంజనేయ కవి 'సువర్చలాంజనేయశతకము' నొకదానిని వ్రాసిరట. అది వసుంధరపత్రికలో ప్రకటింపబడినదట.[10]

సీతారాముల బంధువర్గములో మఱియెవరిమీదను శతకము లంతగాకానరాకపోయినను రాముని పుత్రుడైన లవునిమీదమాత్రము లవకుమారశతక మొకటి /శ్రీ వి నాగయ్య, 1900/ రచింపబడినది. రామబంధువులకంతగా అబ్బనిభాగ్యము రామభక్తునకబ్బినది. రాముని భక్తునిమీదనేగాక రామసంబంధియగు రామకోటిమీదను శతకములు పుట్టినవి.

కవితనేర్చిన భక్తులెల్లరు శ్రీరామునిపై శతకములు చెప్పినట్లే వ్రాతనేర్చిన భక్తులెల్లరు రామకోటి వ్రాయుచున్నారు. మఱియే యవతారమునకును లేని ప్రత్యేకత యిది. నేటికిని రామకోటిని వ్రాసి భద్రాచలమున నర్పించు భక్తప్రవరులెందరో గలరు. ఆ ఆచార మింకను ప్రచారమున నున్నది.

రామకోటి ప్రభావమును శ్రీ చల్లా పిచ్చయ్య ఇట్లు కీర్తించు చున్నారు.

సీ. శ్రీరామకోటి ఋషీంద్రవాక్సుమపేటి
శ్రీరామకోటి ప్రసిద్ధత్రిపుటి

10. శతక కవులచరిత్ర, అకారాద్యనుక్రమణిక, 919 పుట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీరామకోటి సురేంద్ర భూశతకోటి
శ్రీరామకోటి చరిత్రఘోటి
శ్రీరామకోటి దుశ్చిత్తాద్రి శతకోటి
శ్రీరామకోటి చిత్సమఖేటి
శ్రీరామకోటి సుశ్రీప్రాప్తి పరిపాటి
శ్రీరామకోటి ముంజేతిసురటి

గీ. అరయ శ్రీరామకోటి భద్రాద్రిపేటి
నిజము శ్రీరామకోటి యన్నిటనుమేటి
రాములకు రమణులకును శ్రీరామకోటి
సాటు నేటను నయనిరాఘాటుధాటి

ఇట్టి మహాత్మ్యముగల రామకోటిని రామకోటి శతకముగ ఇంకొల్లు ఆదిశేషశర్మగారు రచించిరి. కోటిని శతముతో పెంచినగాని వారికి తృప్తిగల్గలేదు. కోటిని కోటి చేసినను తనివితీరని మాధుర్యము గలది రామనామము ఆంధ్రకవులకు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దండకము

రామదండకములు

సీతాదేవిపై దండకములు

దండకరామాయణము - కలగోడు అశ్వత్థరావు

ఆంజనేయ దండకములు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దండకము – రామాయణము

భగవన్నుతికై పుట్టిన ప్రక్రియ దండకము. సంస్కృతము నందలి శ్యామలా దండకము మున్నగునవి యిందులకు నిదర్శనము.

దండకమునకు తొలుత తగణముగాని, నగణముగాని, నగణముగాని, హగణముగాని యుంచి, తక్కినవన్నియు తగణములే కూర్చి, తుది నొకగురువు నిడవలెను.

సాధారణముగ దండకములు స్తోత్రరూపములే. భక్తిరసప్రధానములే. పూర్వాంధ్రకవులగు నన్నయాదులు తమ కావ్యములలో నెడనెడ భక్తి ప్రపత్తులతో చిన్న చిన్న దండకములను రచించియున్నారు. భక్తవరులగు కవులు పెక్కురు తమతమ యిష్టదైవములపై ప్రత్యేకదండకములను రచించి ధన్యులైరి. కాని కాలక్రమమున తెలుగునాట అవి శృంగారరస సాంకర్యమునంది గతితప్పినవి. పోతన కృతమనుచున్న భోగినీదండక మట్టిదే. తెలుగునాట నిట్లు శృంగారమునకు దిగజారుటయేగాక తిట్లకుకూడ ఆధారమయినది దండకము. తిట్ల దండకము, అనప్పిండి విస్సన్నదండకము మొదలగునవట్టివి. ఆవెనుక నది అపహాస్యకథనమునకును ఆలవాలమైనది. సిగరెట్టు దండకము మొదలగునవి కేవల హాస్యధోరణిలో భాషియదండకము పుట్టినది.

శ్రీరామునిపై శతకములవలెనే దండకములు గూడ ఆంధ్రసారస్వతమున దండిగనే యున్నవి.[1]

రామదండకము – రాజానిశ్శంకబహద్దర్ – 1887

" – రామదాసుకవి – 1899

1. మదరాసు రాజధానిలో రిజిస్ట్రార్ ఆఫ్ బుక్స్ ఏర్పడినపిదప 1927 వరకు ముద్రితమైన రామదండకములపట్టీను పరికింపుడు -

– ఆం. ధ్ర వాఙ్మయసూచిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామదండకము - ఎమ్. సుబ్బరాయలునాయుడు - 1921

- ఆకెళ్ల సత్యనారాయణ - 1919

" - బంకుపల్లి కనకాచలము

శ్రీరామదండకము-గంగుల ఆంజనేయులు

" - న్నిష్ఠల విశ్వనాథము

" - చట్టి రామారావు

శ్రీరామస్తవదండకరత్నాకరము - యం పాపారావు

శ్రీరామదండకము - కర్లపూడి వీరభద్రశర్మ

" - శ్రీరాజదట్ల వెంకటసుదర్శన గోపాలయ్యమ్మ

రామదండకము - కొచ్చర్లకోట రామన్న

భద్రాద్రిరామదండకము - రాయ జగపతిరాజు

శ్రీరామదండకము - అడిదము సూరకవి

" - మదినసుభద్రమ్మ

రామసేవదండకము - కె. భోజరాజకృతము - 1886

జమీందారుల ఆడపడుచు కవయిత్రి మదిన సుభద్రమ్మ, తట్టు కవిగా ప్రసిద్ధిబడసిన అడిదము సూరకవిగూడ శ్రీరామదండకములను ప్రత్యేకముగ రచించిరి ఇవికాక అముద్రిత రామదండకములుకొన్ని గలవు.[2]

ఈదండకము లన్నిటియందును రామకథయందలి ప్రధాన ఘట్టములు పేర్కొనుచు స్తుత్యాత్మకముగ నుండును.

సంస్కృతములో రామునితో సమానముగా సీతపేరను దండకములు కలవు. సీతపేర సంస్కృతమున వరదవిష్ణు కవికృతమగు నొక

2. సాహిత్యపరిషత్తు /కాకినాడ,' లిఖితపుస్తకభాండాగారము /చెన్నపురి/, తంజావూరు సరస్వతీపుస్తకభాండాగారముల గ్రంథపట్టిక చూడదగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రత్యేకదండకము గలదు. తెలుగునమాత్రము సీతాదండకములు అంతగా విస్తరిల్ల లేదు

స్తుతిప్రధానమైన శతకములలో కొన్నిట రామాయణగాథ వర్ణిత మగుట గాంచితిమి. అటులే రామాయణమును దండకమున నాద్యంతము వివరముగ రచింపబడినది 1765-1840 ప్రాంతముననున్న పచ్చ మెట్ట పాపయకవి రామాయణమునందలి సుందరకాండమును దండకముగా రచించెను.

అధునికకవులు శ్రీకలగోడు అశ్వత్థరావు దండకరామాయణము రచించిరి. ఇది బాలకాండము 'మొదలు యుద్ధకాండ పర్యంతము గల కథాభాగము వివరించును

పాయసవిభాగము మున్నగు విషయములయందు వీరు అధ్యాత్మ రామాయణము ననుసరించిరి. యుద్ధకాండమున రంగనాథ రామాయణము శైలిచాయలు ప్రబలముగా నున్నవి. రావణుడు విభీషణుని కాలితోతన్ని యవమానించుట, విభీషణుడు శ్రీరాముని శరణువేడబోవ తల్లి కైకసి యాజ్ఞ బడయుట, శ్రీరాముడు ఉడుతను లాలించుట, రావణుడు పాతాళహోమము చేయుట, వానరులు ధ్వంసముచేయుట, మండోదరి పరాభవము, విభీషణుడు రామచంద్రునకు రావణుని ఆయువుపట్టు నెఱిగించుట యందు వీరు రంగనాథరామాయణము ననుసరించిరి.

దండకమున కథను చెప్పుటయందు వీరిరచనా చమత్కృతి వెల్లివిరిసినది. ప్రత్యేక మొకేచ్ఛందమున నదియు - రెండేగణములతో రామాయణమువంటి బృహత్కథను వ్రాయుట కష్టబహుళమనకతీరదు.

కావుననే విభీషణుడు మొదలగు కొన్నినామములు గణముల కిమడక 'విభీషణాఖ్యుడు'గా మారినవి. భరతుడు అనుటకు -'భవర్ణంబు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పూర్వంబుగా, రేఫ మధ్యంబుగా, నాతవర్ణాంతమై యొప్పు నామంబు వానిం' అనిరి

శ్రీగడియారం వేంకటశేషశాస్త్రిలు అనినట్లు కథానాయకునితో గవియు దండకసంచారమును చేసినప్పు డాయన యనుభవము లీయన కెట్లు తప్పును? దండకసంచారమువలన శ్రీరాముడు వీరుడుగా ప్రతిష్ఠ గాంచగా, దండకరచనమువలన శ్రీ అశ్వత్థరావు రచయితగా ప్రతిష్ఠ నందినారు.

ఒకేరీతిలో నడచు దండకములో రచింపబడియు నిది విసుగని పింపక పాఠకులకు పఠనాసక్తిని గలుగజేయునదై యున్నది. వాల్మీకి రామాయణమున దశరథునికై కైక యెచటను విలపించినట్లు కానరాదు. దండకరామాయణమున కైక కొంతఖిన్నురాలుగా నైనది. ఆమె శీలము కొంత ప్రత్యేకతతో తీర్చబడినది. కైకమంథరల సంభాషణమునగూడ కొంతభేదము గలదు. తొలుత దండకములో రామాయణము వ్రాసినకీర్తి వీరికి దక్కినది. ఆంజనేయశతకము లున్నట్లే ఆంజనేయునిపై దండకములుకూడ నున్నవి. శతకములలో రామశతకములకే ప్రచారమధికము. దాశరథీశతకమునకున్న బహుళప్రచారమీ ఆంజనేయశతకమునకు లేదు

కాని దండకముల విషయమున అట్లు కాదు. రామదండకములకంటె ఆంజనేయదండకమే విశేషజనాదరణమును బడసినది. ఏకాంతము భయము వేసినను 'శ్రీఆంజనేయం ప్రసన్నాంజనేయం' అనుకొనుట ఆంధ్రులకు దొండాకుతో పెట్టినది. 'శాకినీ ఢాకినీ గాలి దెయ్యంబులను వాలంబునంజుట్టి నేలంబడంగొట్టు' గలవాడు ఆంజనేయు డనునమ్మకము తెలుగునాట చిరంతనముగ బలసియున్నది. జడిసికొనిన పసిపిల్లలను ఆంజనేయదండకమును చదివి తెలుగుతల్లి నిద్రపుచ్చును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముద్రితములగు అంజనేయదండకము లయిదారుగలవు.

ప్రసన్నాంజనేయ దండకము	-	గంజి నాగయ్య
అంజనేయ దండకము	-	భేతపూడి భగవంతరావు
"	-	వాసుదేవ కవి
"	-	గంటి సుబ్రహ్మణ్యనరసింహము
హనుమద్దండకము	-	జి. హనుమంతశాస్త్రి
"	-	చెల్మకూర వాసుదేవకవి
"	-	శిష్టు కృష్ణమూర్తిశాస్త్రి

శిష్టు కృష్ణమూర్తిశాస్త్రివంటి ఉద్దండకవి కూడ ఆంజనేయదండకము రచించుట గమనింపదగినది

ఇన్ని అంజనేయ దండకములున్నను తెలుగునాట విశేషప్రచారమునందిన అంజనేయదండకము నరసింహకవి కృతమైనది.

ఆ దండకాంతమున 'రారోరి నాముద్దునరసింహ యంచున్ దయాదృష్టివీక్షించి నన్నేలు నాస్వామి యోయాంజనేయా నమస్తే సదాబ్రహ్మచారీ వ్రతపూర్ణహారీ నమస్తే నమోవాయుపుత్రా నమస్తే నమస్తే నమః' అని గలదు.

ఈ నరసింహకవి వివరములు తెలియరావు.

ఈ దండకము ఎత్తుగడ 'శ్రీఆంజనేయం ప్రసన్నాంజనేయం ప్రభాదివ్యకావ్యం ప్రతాకీర్తిప్రదాయం భజే వాయుపుత్రం, భజేవాలగాత్రం .... ఇత్యాదిగా గలదు. ఇందు అంజనేయుని చేతలన్నియు కీర్తింపబడినవి. అతడు రామాంకితధ్యానిగా పూజింపబడెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేశము ఇందుకరుణ మంగిరసము. అంగరసముగా వీరరసము సుప్రస క్తము....... /వాలిసుగ్రీవుల యుద్ధఘట్టము' యక్షగానవాఙ్మయ ప్రపంచమున నిది యొక ప్రశస్తకృతి ఉరుదప్రికవి కృతియే తమిళమునను యక్షగానముగనే యనూదితమగట గమనింప దగినది. ఇది శ్రవ్యగ్రౌశ్యభయప్రయోజనాత్మకమైనది. గ్రంథమున వచనరచన యంతగా గానరాదు. వచనము లేకున్నను గ్రంథమున వ్యాఖ్యాన శైలికంటె సంవాదశైలియే ప్రచురమైనది. సంభాషణలు దరువులలో సాగినవి."

సుగ్రీవజయమున తార పాత్రము రాముని పాత్రియు మధురముగ తీర్చిదిద్దబడినది విరహార్తుడైన రాముని శోకవర్ణన ఘట్టము.

త్రిపుట :- హాసతీమణి! ధర్మచారిణి! హాగణోన్నత! జనకసుత! ననుబాసిపోయితి నింతలోనే! పద్మనయనా! ఎంతభయపడి తల్లడించితో? ఎంతయడలితో? ఎతబడలితో? ఇంతి! రావణుడెత్తుకొని చనేమి సేతున్?

ఇది సామాన్యముగ నున్నది. భావవిలసనము గల పట్టుపరికింపుడు. సీతను కోల్పడినందులకు రాముడు తన శౌర్యమునకే చిన్నబుచ్చుకొనెను. వంశ ప్రతిష్ఠకే భంగమని వాపోయెను.

"తరణి కులమున బుట్టి శరచాపములు పట్టి
తరుణి గోల్పడు కంటె మరణమే మేలు
ననుశౌర్యవంతుడని తనపుత్రినిడి నట్టి
జనక విభుడీ వార్త విని వగవకున్నె
ఒకటు నొచ్చము లేకయున్న రవివంశమున
కకటు నాచేసింత యపకీర్తి వచ్చెనా."

రవివంశమున కపకీర్తి రాకుండుటకే రాముడు రమణిని పరిత్యజించినాడు ఉత్తరకాండమున. రవివంశకీర్తిపై యతనికున్న యభినివేశమట్టిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రుద్రకవి చేతిలో తారపాత్రచిత్రణ మొకటి మెఱుగులు తీరినది

వాలి మరణించినవెనుక తన ప్రాణములు నిలిచియుండుటగని తన్నుతాను నిందించుకొనినది.

"కపికులోత్తమ రాయిగాఁబోలు నాగుండె
యిపుడు తుమురై పోవదేమి సేయుదును
నాపాలి దేవుడవు నాప్రాణనాథుడవు - " అని విలపించినది.

శ్రీరాముని గాంచుటతోడనే ఆమెకు పౌరుషము, రోషము పెల్లుబికినవి. నీయీసాహసము భరతుడు రాజ్యముకొనినపుడేమయినది, నీరాజనీతి జానకి తోడనే చెఱబోయెనా అని నిలదీసినది.

'అలి చెఱగొని పోయినట్టి దశాస్యుడుండగ నిర్నిమిత్తము
వాలినేటికిఁ జంపితివి రఘువంశతిలకా!
ఇట్టి సాహసకర్మ మెచటికినేగె భరతుడు సీమవెడలగ
గొట్టి రాజ్యము పుచ్చుకొన్నెడ గువలయేశా!
నాయమేటికి దప్పితివి రఘునాథ జానకితోడనే చెఱ
బోయెనే నీరాజనీతియు భూరిమతియున్
పుణ్యపాపములెఱుగ వెక్కడి భూవరుండవు నీవుతప్ప
గణ్యుడవె గుణహీనుడవు నీఘనత యెంత
ఎన్నినెటువలెఁ బుట్టినాడవొ యినకులంబున నకటనినురా
జన్న దోషమువచ్చు హరిహరి యనగ విన్నన్"
శ్రీరాముని రాజనుటకును ఒప్పినదికాదు ఆభిన్నదీనహృదయకు.

సుగ్రీవుని పట్టాభిషేకమునాడు చెంచెతలు శ్రీరామగాథను ఏలలుగ పాడిరని రుద్రకవి వర్ణన. ఏలలో రామాయణమది.

భానువంశమున బుట్టి
దానవకామిని గొట్టి
పూనిమఖము నిర్వహింపవా - ఓ రామచంద్ర!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మౌనివరులు సన్నుతింపగాన్
రాతి నాతిఁజేసి పురా
రాతి చేతి విల్లువిఱిచి
భూతలేంద్రు లెల్లమెచ్చగా - ఓ రామచంద్ర !

సీతను వివాహమాడవా
పరశురాము భంగపఱిచి
భరతునకు రాజ్యమిచ్చి
గరుడు పనుప నడపికేగవా - ఓ రామచంద్ర !

సురులు భూసురులు మెచ్చగా
పాపజాతి సుప్పనాతి
గోపగించి ముక్కుచెక్కి
యేపునను ఖరుని ద్రుంచవా, - ఓ రామచంద్ర !

చూపు నిల్పి మృగమునేయవా
దేవుడని తెలియలేక
కావరించి వాలి సచ్చె
దేవ! నీతో నిగ్రహించిన - ఓ రామచంద్ర !
రావణునికి నిదేపాటురా !

ఆ చెంచెతలు భావికథను కూడ సూచించి విడిచిరి. సుగ్రీవ విజయ యక్షగా   రణియిని.

ఆంధ్రమున యక్షగానములు సుమారుగా వేయివరకు ఉండునని ఆంధ్రయక్షగానవాఙ్మయ చరిత్రకారుల అంచనా. అందు రామాయణ సంబంధి యక్షగానములు పరశ్శత మనవచ్చును.

కథాఘట్టము ననుసరించి రామాయణ యక్షగానములను వర్గీకరించి సంగ్రహముగ పరామర్శింతును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీతారాముల కల్యాణగాథను తొలుత యక్షగానముగ రచించిన వారు పండ్రెండు మందిని మించిగలరు

సీతారాముల కల్యాణమును తొలుత యక్షగానముగ రచించిన కవి తేకుమళ్ళ రంగశాయి. ఈతని రచనము జానకీపరిణయము. కాని యిది నేడు లభ్యమగుటలేదు.[1] విజయరామవనాయకుని జానకీకల్యాణము కూడ నేడలభ్యము. ఆతరువాత అగస్త్యరాజు రామన సీతాకల్యాణము శ్రీరాముడు ఎఱుకతయై సీతాకాంతకు ఎఱుకచెప్పును.

మోక్షగుండము సుబ్బకవి 'సీతాకల్యాణము' నందును శ్రీరాముడు ఎఱుకతయై వచ్చుటగలదు ఆయా కథాఘట్టములలో పాత్రలకుగల ప్రాముఖ్యమునుబట్టి దశరథ వేషము కథ, బాలింతవేషముకథ, విశ్వామిత్రవేషముకథ అను శీర్షికలుగలవు. శ్రీరామాదుల జననవిషయము కూడ నిందు విపులముగ వివరింపబడినది.

గోపాలరామదాసకవి 'సీతాస్వయంవరము'న సీతాస్వయంవరముతోపాటు గౌరీకల్యాణముకూడ వర్ణింపబడుట యిందలి ప్రత్యేకత.

శహాజీ సీతాకల్యాణమొకటి ప్రశస్తమగు రచన గలదే కాని కథలో క్రొత్తదనమంతగా కానరాదు.

మెరట్టూరి వెంకటరామశాస్త్రి సీతాకల్యాణమొకటి అసమగ్రప్రతిగా గలదని శ్రీజోగారావుగారు వ్రాయుచున్నారు.

ఇవిగాక - 'అముద్రిత అలభ్య యక్షగానముల పట్టికలో[2] - యాళ్ళ జానకిరామయ్య 'సీతాకల్యాణము'; చిత్రకూటం వెంకట శేషయ్య 'సీతాకల్యాణము'; వేముగంటి శ్రీనివాసకవి 'సీతాస్వయంవరము'; గొట్టిముక్కల కృష్ణమరాజు 'సీతాకల్యాణము' మున్నగునవి

1, 2. ఆంధ్ర యక్షగాన చరిత్ర. డా. యస్వీ. జోగారావు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామసంబంధిశతకములలో దాశరథీశతకమువలె ఈ ఆంజనేయ దండకము దండకములలో నధికప్రచారము నందినది. రైళ్ళవద్ద, బస్సుస్టాండులవద్ద వెంబోవు సామాన్యపుస్తకములలో నేటికినీ ఈ ఆంజనేయదండకమునకు గిరాకి హెచ్చు. సినిపాటలచిల్లరపుస్తకముల రాక ఈచిన్నదండకపు అమ్మకము నేమాత్రము తగ్గించినట్లు కనిపింపదు.

రామాయణమిట్లు దండకరూపము నందినది. రగడలోగూడ వ్రాయబడిన రామాయణము గలదు. కూరెళ్ల రంగయ్యకవి - రగడ రామాయణము నొకదానిని రచించెను. కళాపూర్ణోదయములో పింగళి సూరన యొక రగడలో రామాయణకథను సంక్షేపముగ చెప్పెను.

రగడలయందేకాక చూర్ణికలయందును రామకథ వర్ణింపబడినది. ముడుంటి వెంకటకృష్ణసూర్యులు 1923 ప్రాంతములో శ్రీరామస్తవచూర్ణికను రచించెను.

చూర్ణకలయందేగాక - రామాయణము గీతలలోగూడ చెప్పబడినది

రామగీత లనుపేర ప్రాచీనుడగు నెల్లూరి శివరామకవియు, ఆధునికులయిన రామయోగికవి / 1888 / యు రామకథలను గీతలుగా చెప్పిరి. వానికి రామగీత లనిపేరు.

ఈమధ్యకాలములో ఆటువెలదులలో రామాయణము రచింపబడినది. అది ఆటువెలది రామాయణమని పేరుగాంచినది. కవిపేదునుబట్టి, సలకులనుబట్టి భిన్న నామములతో రామాయణము లున్నట్లే ఛందోభేదమును బట్టియు భిన్నరామాయణములున్నవి ఆంధ్రమున.

—•,•—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యక్షగానములు - రామాయణము

సుగ్రీవ విజయము

వివిధఘట్టములు - యక్షగానము

సంపూర్ణ రామాయణము - యక్షగానము

ఒక్కొక్క కాండ యక్షగానముగ చెప్పుట

ఉత్తరకాండ రచయితలు

రామకథను ఒక్కరాత్రి కథగా, రెండు, మూడు రాత్రులకథగా
చెప్పిన యక్షగానములు

గ్రామనామములతో యక్షగానములు

ఆనందరామాయణము

అధ్యాత్మరామాయణము

యక్షగానము - ఎఱుకత

రామకథాసంబంధి నానుడులు

రామకథతో సంబంధముగల యితరపాత్రల యితివృత్తములతో
యక్షగానములు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యక్షగానము - రామాయణము

దృశ్యప్రభేదములగు దేశీయ ప్రక్రియలలో యక్షగానము తొలుత పేర్కొనదగినది. 'యక్షగానము - శబ్దవిచారము పండితలోక మున పెద్దకాలము సాగినది. గేయానుకూలమగు దరువులు, ఏలలు, మున్నగువానితో కూడి ప్రదర్శన యోగ్యమైనది యక్షగానము. ప్రద ర్శితములగుచు యక్షగానములు నాటకములకు బదులుగా జనులకు రంజనము కూర్చువి కావుననే యక్షగానముల ఉనికి అసలు నాటక ముల ఆవిర్భావమునకు అంతగా అవసరము లేకుండ చేసినవని విమర్శ కులన గలుగుట. తెలుగునాట పదునేడు, పదునెనిమిది శతాబ్దములలో యక్షగానరచనము విరివిగా సాగినది.

యక్షగానములలోని ఇతివృత్తములకు ప్రధానవస్తువు పురాణేతి హాసములు కాగా రామాయణము పెక్కు యక్షగానములకు పెట్టుబడి పెట్టినది.

ప్రసిద్ధికెక్కిన తొలి యక్షగానము రామాయణకథా సంబంధి యగు సుగ్రీవ విజయము. నిరంకుశోపాఖ్యాన ప్రౌఢ ప్రబంధకర్త యగు కందుకూరి రుద్రకవి ఈ యక్షగానరచయిత. అతడు కృష్ణదేవ రాయలవారి అష్టదిగ్గజములలోని వాడందురు.

సుగ్రీవుడు వాలితోపోరి రాముని అండను జయముగాంచుట ఇందలి యితివృత్తము. సుగ్రీవవిజయము రామాయణ కిష్కింధకాండ ములోని యొక ఘట్టము. రామలక్ష్మణులు కిష్కింధలో అంజనేయుని ద్వారా సుగ్రీవునకు పరిచితులు, హితులు నగుట, అతరువాత సుగ్రీవు నకు తమ చరిత్రము, సీతాపహరణవృత్తాంతము చెప్పి, సుగ్రీవునకు వాలితోగల వైరకారణములు విని, వాలిని సంహరించి సుగ్రీవునకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పట్టము కట్టెదనని శ్రీరాముడు పలికిన బూనుటయు, వాలివధ, తారా విలాపము, సుగ్రీవ పట్టాభిషేకము నిందలి కథాసరళి.

త్రిపుట, జంపె, కురుచజంపె, అర్ధచంద్రిక, అటతాళి ఏకతాళి, ద్విపద, ధవళము, ఏల అను దేశీగేయములే యక్షగానమున గలవు. ప్రవేశిక దరువు యక్షగానమున సామాన్యము కాని యిందు అది కానము. 'వెడలె సుగ్రీవుడు' అను పద్ధతిలో ఇందు దరువు లేదు.

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ఈ యక్షగానమును గూర్చి యిట్లు వ్రాయుచున్నారు.

శ్రీమద్రామాయణమునగల కథాఖండములలో సుగ్రీవ విజయ మొక కండపట్టు. అత్యల్పకాలమున వడివడిగా గంటలలో నడచిన ఈ కథపట్టు రామలక్ష్మణులు, హనుమంతుడు, సుగ్రీవుడు, వాలి, అంగదుడు, తార అను కథాపాత్రముల శీలపుమేలిమి కొనొలసి మెఱుగు తలుగులు చూపిన యొగల్లన దగినది .... ఆయాపాత్రముల పాటలు, తత్తద్వేషధారులు వచ్చి పాడునట్లును తక్కిన సంధివచనాదులు ఒకరిద్దరు సూత్రధారప్రాయులు పఠించునట్లును, నీ సుగ్రీవవిజయము వీధియాటుగా నాడబడుచుండెడిది ఈ లఘుకృతి వీరకరుణరసభరితము. నీతిహృద్యము. స్త్రీబాల, పామరాదులుగూడ పఠింపదగినది."

యక్షగానవాఙ్మయచరిత్రకారులు శ్రీ యస్వీ జోగారావుగారు దీనినిగూర్చి యిట్లు వ్రాయుచున్నారు.

"పాత్రల సంభాషణలు చకచక సాగినవి. పలుకునుడికారము ఉట్టిపడుచున్నది. ఇది కవి సూచించినట్లు కరుణ భాసురమైనదే. తాత్కాలికమైన శ్రీరాముని సీతావియోగ దుఃఖముతో ననగా గరుణవిప్రలంభముతో గథారంభము. శాశ్వతమైన భర్తృవియోగవేదనలో దారస్థాయినందుకొన్న తారరోదనము గ్రంథాంత్యభాగమున ముఖ్యనన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గలవు. సీతాస్వయంవర యక్షగానములు దొరికినవి యెన్నియున్నవో పోయినవి కూడ అన్నియైనట్లిందు వలన ఊహించవచ్చును.

రామకథ నంతటిని కొందఱు యక్షగానముగ చేసిరి. శీర్నాడు వెంకటకవి రామాయణము; మరింగంటి భట్టరు రామానుజాచార్యులు- శ్రీరామనాటకము; బోడిచర్ల సుబ్బకవి - మట్టెమరి రామాయణము: ఓగిరాల పాపయ్య - రామనాటకము; నందివాడ జగన్నాథకవి - శ్రీమద్రామాయణము; ఎల్లనూరు నరసింహకవి - రామనాటకము; సూక్ష్మరామాయణము; నల్లమిల్లి బసివిరెడ్డి - శ్రీమద్రామవరరామాయణము; నెడ్దాదూరు వెంకటాచార్యకవి - సమగ్రరామనాటకము; ధర్మపురి శేషాచలకవి - ధర్మపురి రామాయణము; యాముజాల శేషాచలపతి - రామాయణము: ముద్దయకవి - మంథెన రామాయణము; గొజ్జరి యెల్లదాసు - కూచకొండ రామాయణము లిట్టివి.

వీనిలో మరింగంటి భట్టరు రామానుజాచార్యుల యక్షగానము ను గూర్చి డా. యస్వీ. జోగారావుగారు ఇట్లు వ్రాసిరి. 'ఇతడు శ్రీరామ నాటకమనుపేర రామాయణము నంతటిని రచించియుండెనో లేదో తెలియదుగాని యుపలబ్ధములగు ప్రతులలో లక్ష్మణమూర్ఛ ఘట్టమునుండి రామపట్టాభిషేకమువఱకుగల యుద్ధకాండకథ యున్నది వీరరసప్రధానములగు నీగ్రంథ సందర్భములకు దగినట్లు యుద్ధసన్నద్ధుడగు ధీరోద్ధత నాయకుని గాంభీర్యమును దలపించు ప్రౌఢరచనా పరిపాటిగల ప్రాచుర్య మిందుగలదు.'

నెడాదూరు వెంకటాచార్యకవి సమగ్రరామనాటకమున షట్కాండలును సంగ్రహముగ చెప్పబడినవి.

ధర్మపురి శేషాచలకవి ధర్మపురిరామాయణము షట్కాండయుతము. రామాయణ కథాసంబంధి యక్షగానములలో తెలుగునాట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బాగుగ ప్రసిద్ధికెక్కినది. భాష, కవిత్వము నిర్దుష్టములు. ఇరువది రాగములదాక దరువులయం దుపయోగింపబడినవి అందు పూరిరాగమెక్కువ.

షట్కాండములు సంగ్రహముగ కొందఱు చెప్పగా కొందఱు కొన్ని రాత్రులు వరుసగా ప్రదర్శింపబడుటకు వీలుగా పెంచి వ్రాసిరి.

ఎల్లనూరు నరసింహకవి సూక్ష్మరామాయణము అయోధ్య కాండము మొదలు యుద్ధకాండ కథతో కలిపి యొక్కరాత్రి కథా సంక్షేపించి వ్రాసెను. పేరునకు తగినటుల సూక్ష్మరామాయణమది.

శీర్నాడు వెంకటకవి రామాయణము మూడురాత్రులు ప్రదర్శింపబడెడిది. బాల అయోధ్యకాండలు మొదటిరాత్రి, అరణ్య కిష్కింధా సుందరకాండలు రెండవరాత్రి, యుద్ధకాండ యొక్కటి మూడవరాత్రి ప్రదర్శింపబడెడిది

వెంకటనాయకకవి రచించిన లేపాక్షిరామాయణము మూడు రాత్రులకథ. బాలకాండనుండి యుద్ధకాండవరకుకథ హరికి అంకితము.

బోడిచర్ల సుబ్బకవి - /మట్టెమరి/ రామాయణము, రామాయణమునంతను నాల్గురాత్రులలో ప్రదర్శించుట కనువుగరచించెను. మొదటి రాత్రికి సంబంధించిన బాలకాండ కథమాత్రమే ప్రచురింపబడినది. దీనిని వాల్మీకి రామాయణము ననుసరించి వ్రాయుచున్నాడనని కవి పేర్కొనియుండెను. వాల్మీకి రామాయణము కథారీతిని విని 'పాముతలానందమంద' సంగీతసాహిత్యరసప్రసంగ, సంగతినే సల్పు సరస నాటక' మని చెప్పియుండెను.

ఓగిరాల పాపయ్య రామనాటకమును 'భాస్కరరామాయణానుసారముగా నాషట్కాండలును 'నాటక యక్షగానంబుగా' 1852లో రచించెను. ఇందు బాల, అరణ్యకాండలు మాత్రమే ముద్రితములు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తక్కిన కాండల విషయము తెలియవచ్చుటలేదు. ఇందలి బాలకాండము బహుప్రదర్శనల నందినదని తెలియవచ్చుచున్నది.

ఉత్తరకాండ వృత్తాంతము వివిధనామములలో యక్షగానముగా వెలువడినది. తిరునగరి అనంతదాసు - రామనాటకము / కుశలవ యుద్ధము /. బాగేపల్లి అనంతరామాచార్యులు - రామాశ్వమేధము, వీణె సుబ్బరాజు - కుశలవ నాటకము, గాజుల పెడ్లూరు శేషగిరిరాజు-కుశలవనాటకము, చెర్విరాల భాగయ్య - కుశలవనాటకము పేర్కొన దగినవి చిరుతల లవకుశనాటకము విశ్వజ్ఞ వెంకటేశము, పోడూరి సుబ్బారావు, సుబ్రహ్మణ్యేశ్వరము మున్నగువారు వ్రాసిన కుశలవ నాటకములు ఈసందర్భమున స్మరింపదగినది.

సింహాద్రి నృసింహస్వామికి అంకితముగా రచితమై మద్రాసు వెస్టువార్డువారు ముద్రించిన నాటకములో శాంతపాత్ర తీరు చెప్పదగి నదిగా నున్నది

తిరునగరు అనంతదాసు కుశలవ చరిత్రమున సాహిత్యము, రచన చక్కగ నున్నవి కందార్థములేగాక, ఉత్పలార్థములు గూడ గలవు వేదాద్రి నరసింహ భక్తుడితడు. నవరోజురాగములోని యితని లాలిపాట ప్రచారములో నున్నది.

'లాలిమన్మథమొలక రవివంశతిలక
లాలిముద్దులచిలక లాలి కవితళుక
అన్నముద్దులపట్టి అవనిజకుపుట్టి
సన్నుతిని పొందితివి సభలజగజెట్టి
పన్నగా మాయట్టి పణతులను బట్టి
చెన్నుగానూ బెదరు చెలగి నీతొట్టి
పాలుత్రాగుము నిండబంగారుకొండ
పలుమారు ఏడ్వకు పసినిమ్మపండ. - లాలి - '

రామాయణమునందలి యొక్కొక్క కాండమును యక్షగానముగ కొందరు కవులు వ్రాసిరి. అన్నదానము వెంకటాంబ బాలకాండము, పెరంబూదూరి వెంకటనరసయ్య - కిష్కింధకాండ, జూలకంటి నారా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యణకవి, పెమ్మరాజు వెంకటరాజు, పెరంబూదూరి వెంకటకవి-సుందరకాండలు ఈసందర్భమున స్మరింపతగినవి. సుందరకాండ రచయితలు పలువురు కనిపించుచున్నారు. అన్ని కాండలలోను సుందరకాండము ప్రచారబాహుళ్యము కలది యక్షగానముల విషయమున కూడ నది రూఢమైనది. కావ్యరామాయణములలో స్త్రీరచనమగు మొల్లరామాయణము మేల్తరమైనట్లు యక్షగానరామాయణములలో స్త్రీరచనమగు వెంకటాంబగారి రామాయణము చెప్పతగియున్నది. రాముని బాల్యము, సీతాకళ్యాణము ఇందు తెలుగుతనముట్టి పడునట్లుగా వర్ణితమైనవి. ఇది స్త్రీరచనమనిపించు పలుకుబళ్ళతో కవిత పసువముగ సాగినది.

కొందరు యక్షగానకవులు కాండవిభాగము నంతగా గర్తింపక ప్రసిద్ధ ఘట్టములను తమ కథావస్తువులుగా స్వీకరించిరి.

శ్రీరాముని విజయగాథను ప్రత్యేకము గానముచేసిన కొందఱు యక్షగానకవులు గలరు. వెణుతురుపల్లి విశ్వనాథము - శ్రీరామ విజయము, కాకర్ల త్యాగరాజు - సీతారామ విజయము, పండరివిఠలరాయ కవి - శ్రీరామకథ ఇచ్చట స్మరింపదగినది. శ్రీరామపట్టాభిషేకమును మహారాష్ట్రప్రభువు ఆంధ్రయక్షగాన నాటకముగ వ్రాసినాడు. మాహారాష్ట్రమాన్యుడు ఆంధ్రమున గ్రంథరచన చేయు వైశిష్ట్యమునకు తోడు ఇందలి పాత్రలు కొన్ని తమిళమున మాట్లాడుటయను వైశిష్ట్యమును కూడ ఈ యక్షగానము కూర్చుచున్నది.

ఇట్లు వాల్మీకి రామాయణ కథనేగాక ఆనందాధ్యాత్మరామాయణములను గూడ కొందఱు యక్షగానములుగ రచించిరి.

తిరునగరి పాపకవి ఆనందరామాయణమును, రాపాక శ్రీరామకవి అధ్యాత్మరామాయణమును ఈసందర్భమున పేర్కొనదగినది.

కావ్యరామాయణములు కొన్ని కవులపేర ప్రసిద్ధములుకాగా యక్షగాన రామాయణములు కొన్ని అవి పుట్టిన ఊళ్ళపేళ్ళతో ప్రసిద్ధ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ములగుట గమనింప దగినది. లేపాక్షిరామాయణము, ధర్మపురి రామాయణము, మోక్షగుండ రామాయణము, మంథెన రామాయణము, గుత్తెనదీవి రామాయణము మున్నగునవి ఇందుకు ఉదాహరణము. పేరు ఇచ్చుటలోనేకాక ఆయా రామాయణముల ప్రచారము చేయుటలో కూడ ఆయా గ్రామములు బాధ్యత వహించినట్లు కొన్నిపట్టుల కనిపించుచున్నది. ముద్దయకవి మంథెన రామాయణము అముద్రితమే కాని మంథెన గ్రామ ప్రాంతమువారు కంఠస్థముచేసి దానిని పాడుచుందురని గోల్కొండకవుల సంచికలో గలదు.

యక్షగానములలో ఎఱుకతపాత్ర ప్రవేశమొకటి పరిపాటియైనది. ఈపరిపాటిని పాటించుటకు యక్షగాన కవులు రామాయణ కథాపరిధిలో అవాల్మీకముగ మార్పు తెచ్చుటకు సంశయింపరైరి. మోక్షగుండము సుబ్బయ్య, అగస్త్యరాజు రామన మున్నగువారి సీతా కళ్యాణములందు వివాహత్పూర్వము రాముడే ఎఱుకతవేషమున సీత వద్దకు వచ్చి సోదె చెప్పినట్లు కలదు. తిరుపతి వేంకటేశ్వర కళ్యాణమున శ్రీనివాసుడు ఎఱుకతవేషమున వచ్చి పద్మావతికి ఎఱుకత చెప్పినకథ సుప్రసిద్ధము. తదనుసరణముగ సీతాకళ్యాణమునందును ఈయక్షగానకవులు ఎఱుకను ప్రవేశపెట్టి అప్రక్రియాలక్షణమును నిలిపిరి. ఇంతమాత్రమేకాదు. రాముల వారి యెఱుక అను పేర యక్షగాన మొకటి కర్త పేరు లేకుండ 1913, 1929 సం.లలో రెండు తడవలు ముద్రితమైనది. శివధనుర్భంగమునకు ముందే తన్నుజూచి మరులుకొన్న సీతకడకు రాముడు ఎఱుకత వేషముతోవచ్చి రాగల పెళ్ళివిషయము చెప్పుట యిందలి యితివృత్తము.

యక్షగానరామాయణముల మూలమున రామాయణసంబంధులగు నానుడులు కొన్ని వాడుకలోనికి వచ్చినవి. రావణసన్యాసి, రావణరంకు, రావణహస్తము, లక్ష్మణప్రాణరక్షణము, రామబాణములు రామభోగులు, సీతాభోగములు మున్నగునవి. రావణునకు సంబంధించి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడు నానుడులు. అందు రెండు రావణుని చెడ్డతనమునకు చెందినవి. రావణసన్యాసిఅనగా కపటసన్యాసికి పర్యాయపదము. రావణరంకు అన పెద్దరంకు. ఇక రావణహస్తము. ఇదియొక వాద్యవిశేషము. వీణలలో ఒకరకమని శాస్త్రీయ్యమైన శబ్దజాలము ను ప్రచోదితము చేయునని చెప్పుదురు. లక్ష్మణప్రాణరక్షణము. దుస్తరఘనకార్యమునకు పర్యాయముగ వాడుదురు. రామబాణములు, రామభోగులు, సీతాభోగములు - ఇవి ధాన్యవిశేషనామములు.

వాల్మీకి, ఆనంద అధ్యాత్మరామాయణములలోని ప్రత్యేకరామ కథాఘట్టములేకాక ఉపకథాఘట్టములను రామగాథకు దూరపుసంబంధముగల కథాఘట్టములనుకూడ యక్షగానకవులు ఎత్తికొనిరి.

మహారాష్ట్రనాయకుడగు శహాజీ బాలకాండమునందలి ఋష్యశృంగుని వివాహమును శాంతాకల్యాణమునుపేర యక్షగానముగ రచించెను. వేశ్యలు ఋష్యశృంగునకు స్త్రీలనిన నేమో తెలియజేయుట ఇందు శృంగారఘట్టముగ వివరింపబడినది. వేశ్యలను దిద్దినచేతితో శాంతను కూడ అస్థాయియందే నిలిపినాడు. కులకాంతల నట్లుచేయుట ఔచితీదూరముకదా!

రామాయణముతో ప్రత్యేకసంబంధము లేకపోయినను గాథ అయినను హనుమద్రామ సంగ్రామమొకటి అంధ్రప్రేక్షకులు కుతూహలాయత్త చిత్తులై దర్శించు యక్షగానము. మహమ్మదు అబ్దుల్లా, పనుసహనుమద్దాసు, పరాంకుశదాసు, అనుముగ్గురు కవులు విడివిడిగా మూడు యక్షగానములు వ్రాసిరి. రామాయణయుద్ధకాండపు ఉపకథయనతగిన మైరావణ చరిత్రముకూడ పురాణం పిచ్చయ్య, బూచుపల్లె కొండయ్య, కొల్తూరు పురుషోత్తమకవి అను ముగ్గురు కవులచే విడిగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రచింపబడినది. మైరావణచరిత్ర వంటిదే శతకంఠరామాయణ యక్షగానము. ధ్యానమాలిసీ చరిత్ర. పండరివిఠలరాయకవి కౌసల్యాపరిణయము మున్నగు యక్షగానములు రామాయణముతో అంతల బొంతల సంబంధము కలవి.

పరశురామపంతుల రామమూర్తి వేదాంతపరముగా 'సీతారామాంజనేయమను యక్షగానము రచించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హరికథ

సంస్కృతము - హరికథ

తెనుగు - హరికథలు

బాలాజీదాసు - హరికథలు

తాళ్లూరి నారాయణకవి - హరికథలు

ఇతర హరికథలలో ఉపకథగా రామకథ

ఆదిభట్ల నారాయణదాసు - హరికథలు

ఇతర హరికథకులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హరికథ - రామాయణము

ప్రక్రియలన్నిటు బహుధాపల్లవించిన రామగాథ హరికథగా రూపొందుటలో నాశ్చర్యము లేదు. హరికథలు సాధారణముగా గురుముఖమున శిష్యులకు జేరుచు మౌఖికోపజీవనముగనే యున్నవి. కాలక్రమమున ఇవి గ్రంథస్థము చేయబడినవి.

/1876-1946 సం./ మధ్యకాలమున జీవించియుండిన శ్రీ బంకుపల్లి మల్లయ్యశాస్త్రి సంస్కృతమున సీతాకల్యాణము జానకీవహ్నిప్రవేశము అను హరికథలను వ్రాసిరి. వీరికి 'పురాణవాచస్పతి' అను బిరుదము గలదు.

హరికథను యక్షగానసమానవాచిగా ప్రసిద్ధ హరికథోపన్యాసకులు శ్రీ బాగేపల్లి అనంతరామాచార్యులవారు వాడియుండిరి. హరికథాచక్రవర్తి శ్రీమదజ్జాడాదిభట్ట నారాయణదాసుగారు గూడ హరికథను యక్షగానప్రబంధసరణిగా పేర్కొనుచున్నారు. ఆ పద్యమందే వారు హరికథా కాలక్షేప స్వరూపస్వభావ మెట్టిదో గూడ వివరించియున్నారు.

సీ. ఘనశంఖమోయనఁ గంఠంబు పూరించి
మేలుగా శ్రుతిలోన మేళవించి
నియమము తప్పక నయ ఘనంబులఁ బెక్కు
రాగభేదంబుల రక్తి సల్పి
బంతులెగిర్చినపగిదిఁ గాలజ్ఞతన్
జాతిమూర్ఛన లొప్ప స్వరముఁ బాడి
చక్కని నృత్యమున్ సర్వరసాను కూ
లంబుగ నభినయనంబుఁ జేసి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ. స్వకృత మృదుయక్షగాన ప్రబంధసరణి
వివిధదేశంబులం బిన్నపెద్దలుగల
బలు సభల హరిభక్తి నుపన్యసింప
లేని సంగీతకవితాభిమాన మేల.

యక్షగాన హరికథల యందుకథాకథనము గానాశ్రయమగుటం బట్టి రెంటిని సమానార్థకమున పేర్కొనుచున్నారు.

[1]కాని వీని ప్రయోగపక్కికలు వేఱు. ప్రయోజనములు వేఱు. వాని పుట్టువు పొలకువలే వేఱు. వేఱు;

హరికథ వేదకాలము నాటికే బీజరూపమున నుండి రామాయణ రచనాకాలమునాటికి కుశలవుల రామాయణగాన సందర్భమున దాని స్వరూపస్వభావములు కూర్చుకొనినది.[2]

వేదములో నున్నను, రామాయణము గానము చేయబడినను హరికథ నేటిరూపమున మహారాష్ట్రదేశమున 14 వ శతాబ్దిలో తుకారామ్‌చే నధికప్రచారములోనికి కొనిరాబడినది. తంజావూరు నేలిన మహారాష్ట్రప్రభువుల కాలముననే ఈ హరికథ యధిక ప్రచారము నందినది. కావుననే యిందు తోడయాలు, డోలాలు బహుళముగ రచింపబడినవి.

హరికథయనగా హరిసంబంధి కథ కావలయును కాని హరికథ లన్నియు నేడు హరికథలు కావు. ఏదేవుని కథయైనను, ఏమహాత్ముని కథయైనను నేడు హరికథగా పేర్కొనబడుచున్నది. హరికథ యొక ప్రక్రియకు నామమై, విష్ణుకథగా కాక ప్రక్రియార్థమున రూఢమయినది.

1. ఆంధ్రయక్షగాన వాఙ్మయ చరిత్ర - డా. యస్వి. జోగారావు.
2. 'కాలక్షేపము' వ్యాసము - ఎమ్. ఎస్. రామస్వామి అయ్యర్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇక హరికథా రచన విషయము. ఆంధ్రమున తొలి హరికథ మునిపల్లె సుబ్రహ్మణ్యకవి అధ్యాత్మరామాయణము[3] నాటకీయమైన సంవాదధోరణి తక్కువగా నున్నప్పటికీ ప్రధానముగా ఆఖ్యాన శైలిలో సాగిన మునిపల్లె సుబ్రహ్మణ్యకవి రచించిన అధ్యాత్మరామాయణము మనభాషలో తొలి హరికథయని చెప్పవచ్చును. దాని సంగీతశైలికూడ ఏకవ్యక్తి ప్రదర్శనకు ఎక్కువ అనుకూలముగ నుండును.

కానియందలి గుంతర్గర్భితమై ఉన్న అధ్యాత్మబోధవల్ల ఈనాడు మనకు తెలిసి యున్న హరికథాధోరణిలోని సులభగతికి మించి అధ్యాత్మ రామాయణము హరికథాభాగవతుల నిత్యప్రదర్శనల కాలంబనీయము కాకపోయినది

అధ్యాత్మరామాయణకీర్తనలు పాడిహరికథగాచెప్ప ననుకూల మయినవే. కావున దీని ప్రథమస్థానమును సమ్మతింపవచ్చును.

హరికథల రూపములలో వ్రాయబడిన హరికథలలో శ్రీబాలాజీ దాసు హరికథలు ప్రథమస్థానము నలంకరించినవి. వీరి హరికథలలో రామకథను చెప్పునవి, సంగ్రహ రామాయణము, సీతాకళ్యాణము, కుశలవవిజయము అనునవి. వీరి సంగ్రహరామాయణమునకు పీఠిక వ్రాయుచు దుగ్గిరాల బలరామకృష్ణయ్య చౌదరిగారు శ్రీ బాలాజీదాసు గారే ఆంధ్రదేశమున హరికథలలో ఆద్యసత్కవియని పేర్కొని యున్నారు.

"ప్రప్రథమాంధ్రదేశమున హరికథా బీజముల వెదజల్లి యంకురింపజేసి తగునభివృద్ధికి గొనివచ్చిన దీమహనీయుడే ఈ హరికథకశేఖరుని యందు ఔదార్యము, శిష్యవాత్సల్యము, సర్వజన సౌభ్రాతృత్వము, పరమత సహనము, సరసాంధ్రకవితారచనాశక్తి స్వాభావికముగనే వెలయుచుండు టెంతయు నాశ్చర్యకరము.......... ఇంత

3. ఆంధ్రవాగ్గేయకారులు – బాలాంత్రపు రజనీకాంతరావు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పర్యంతము దాసుగారష్టాదశ హరికథలరచించియున్నారు. ప్రస్తుతము బాలకుల సమక్షమున నున్న హరికథయే పదునెనిమిదవది."

వీరి అష్టాదశ హరికథలలో సీతాకళ్యాణము అనన్యసామాన్య మైన ప్రచారము నందినది. అది 1929 సం. నాటికి పదునొకండు ముద్రణల నందినది. ముద్రణకు వేయిప్రతుల చొప్పున హరికథ యన్ని ముద్రణలందుట విశేషమే కదా!

ఈ సీతాకళ్యాణమున పూర్వ సంస్కృతనాటకముల యందలి మనోహరములగు వివిధవిచిత్రకల్పన నేర్చి తననేర్పుతో కూర్చి మధుర ఘట్టములుగా చిత్రించినారు బాలాజీదాసు. నాటకములయందలి శ్లోక ముల కొన్నింటిని వీరుఆంధ్రీకరించి మ హరికథలో జేర్చిరి. ప్రసన్న రాఘవనాటకములో కన్యను చూపక ధనస్సును చూప-జ్యోతిష శాస్త్ర మునముందు కన్య, ఆవెనుక ధనస్సు - లగ్నములు కదా వీరిట్లు వ్యస్తముచేయుటేమి యనును రావణుడు. ఆశ్లో మును వీరు -

తోరా - 'కన్యను చూపిన పిదప ధనస్సును
కనుపరతురు భూమి మీఁద
శూన్య వివేకిజ్యోతిషశాస్త్రము శోధన చేయగలేదా'

మారీచుడు రాముని రూపమును దాల్చి సీతను రావణున కర్పింప దలచి పురోద్యానమున విహరించుచుండ రామునిరూపముతోనున్న మారీ చునిగాంచి శూర్పణఖ వలపునబడి సీతరూపముతో సీతనిచేరవచ్చును. ఆమె సీతగా తలచి మారీచుఁడు రావణునియొద్దకేగి రాముని రూపము దాల్చి సీతను జేరమనును రావణుఁడు రామవేషధారియై సీతకరము బట్టి నేను రావణుడ ననును. అన్నా! అనుచు శూర్పణఖ తెల్లబోఘను. ఈవిచిత్ర సంఘటనము శ్రోతల కుత్సాహము కల్గించునట్టిది. సీతా కల్యాణానంతరము రామ పరశురాముల సంభాషణలతో హరికథ ముగి యును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుశలవవిజయము, ఉత్తరరామకథను గూర్చి చెప్పునట్టిది.

సంగ్రహరామాయణము వీరి చివరి రచనయై యుండవచ్చును. ఈసంగ్రహరామాయణ పీఠికలో బాలాజీదాసుగారు సీత పుట్టువును గూర్చిన వివిధగాథలను క్రోడీకరించి యున్నారు. బహుపురాణములను పరిశోధించి వీరు విశేషప్రయత్నముతో నీయా గాథలను వివరించిరి

పేరుకు తగినయట్లు వీరి సంగ్రహరామాయణము సంగ్రహముగనే యున్నది ఒక్కనాటి కథకనువుగ రచింపబడినది. తెలుఁగునాట విశేషప్రచారము నందిన 'చింతిలకమ్మా! అను మన శ్రీరాములకొఱకు మదిని' అను కీర్తన యీ సంగ్రహరామాయణములోనిదే.

బాలాజీదాసుగారిట్లు హరికథారచనమునకు చక్కని రాజమార్గమేర్పరపగ శ్రీతాళ్లూరి నారాయణకవి గారామార్గములో మోక్షగుండరామాయణమను పేర షట్కాండల రామాయణమును కాండ విభాగముతో బృహత్కథగా వ్రాసిరి దీని రచనావిధానము సరళము లలితము. ఇది సమకాలీన ప్రభావము నమితముగ తనలో నిముడ్చుకొనిన రామాయణము. ఆనంద, అధ్యాత్మరామాయణానుసరణ మధికము. కథారంజకమునకై విచిత్ర కల్పన లధికము.

శ్రీరాముడు ఒకమాట, ఒకబాణము, ఒక పత్నీవ్రతుడై కీర్తి గాంచిన వాఁడు. అట్టిరామునకీరామాయణమున నూట ఇరువది తొమ్మండుగురు భార్యలు. సీతను రాముఁడు వివాహమాడెనను వార్త తెలిసిన రాముని మేనమామలు ఎనమండుగురు తమతమ కూతులను నూటఇరువది యెనిమిదిమందిని వివాహమాడవలసినదిగా కోరుదురు. మేనరికము వదలరాదని మిథిలకే వచ్చి యడుగుదురు. సీత అంగీకారముపై రాముఁడాకన్యకల నందఱను వివాహమాడును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీతాజన్మవృత్తాంతము వివిధవిచిత్రములతో నిందు వర్ణింపబడి నది. దశరథుడే ఊర్మిళ, మాండవి, శ్రుతకీర్తులను లక్ష్మణ భరత శత్రుఘ్నులకిమ్మని యడుగును.

వివాహము జరిగిన సంవత్సరమున రామాదులను జనకుడు దీపావళిపండుగకు మిథిలకు తీసుకొని వెళ్ళును. మిథిలనుండి తిరిగి వచ్చుచుండగా రాజులెల్లరు సీతను వివాహమాడిన యాసున రాముని యెదుర్కొందురు. ఆయుద్ధములో భరతుడు మూర్ఛిల్లగా రాముని యాజ్ఞ లక్ష్మణుడు ముద్గలముని యాశ్రమమునకేగి సంజీవిని తెచ్చి భరతుని జీవింపజేయును.

వృంద విష్ణుని శపించినకథ, /చండి/ కలహకైకయై పుట్టిన వృత్తాంతము - ఆమెవలన రాముడరణ్యములపాలై రావణాదుల సహరించునని ముద్గలుండు దశరథున కెఱిగించును నారదుడు శ్రీరాముని రావణాదుల సంహారమునకై ప్రేరేపించును. లక్ష్మణుడు నిద్రాదేవిని ఊర్మిళ యొద్దకు పొమ్మనుట, వాల్మీకి తన శిష్యులచే పంచవటిలో నాశ్రమమును కట్టించి యిచ్చుట, కాకాసురుడు సీత కాలివ్రేలిని పొడిచి పుండు చేయుట, రాముడొక కంటిని పోగొట్టుట, జంబుకుమార వృత్తాంతము, అనసూయ వాడనపూలు, మాయని చీరలు, సీతకు కానుకగా నిచ్చుట, హరి తన శాపవిమోచనమునకై రామావతారమెత్తె నని రావణుడు సీత నపహరించుట, నఖములతో భూమిని పెల్లగించుకొని పోవుట, శబరిని రాముడు సీతాకాంత విషయమై ప్రశ్నించుట, ఆమె సీత లంకలోగలదని తెల్పుట, సుగ్రీవ సఖ్యము, లక్ష్మణుడాదిశేషుని యవతారమగుటచే సప్తతాళముల నవలీలగ కూల్చుట, ఆంజనేయుని గర్వభంగము, సీత మరణించినదని ఇంద్రజిత్తు మాయజేయుట విభీషణుడు తుమ్మెద రూపముతో లంకకేగి, నిజమారసి వచ్చుట, కాలనేమి వృత్తాంతము, మైరావణ, ఐరావణుల చరిత్ర, సీత కోరి యగ్ని ప్రవేశము చేయుట, పట్టాభిషేకము, పవళింపుసేవ, లాలిపాట, మేలుకొలుపు లాదిగాగల ముచ్చటుల విపులవర్ణనతో కథ సమాప్తమగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇది యొకొ్కక్క కాండ యొకొ్కక్కరాత్రి చెప్పబడుటకుకూడ నధికముగ నున్నది. పదునైదురోజులు వరుసగా చెప్పిన పూర్తి యగు నట్టిది. విపులమైన రచనమిది. బాలాజీదాసుగారిది సంగ్రహ రామాయణము కాగా, నిదివిపులమైనది. తన రచనగూర్చి కవి :-

గీ మొదలికావ్యమ్ము వాల్మీకిమునికృతమ్ము
రామచరితమ్ము భక్తలోకామృతమ్ము
హరికథగ గూర్చె రక్తిన్నారాయణుండు
వసుధ వెలయుత మాశశిభాస్కరమ్ము.

కవియాశయము ననుసరించి ఈకథ రక్తికట్టించునది. హరికథాసంప్రదాయ సిద్ధములైన తోహరములు. మంజరులు, రగడలు, పంచచామరములు నిందు రచింపబడినవి. కీర్తనలు రమ్యమైనవి. 4ఈ మోక్షగుండ రామాయణమును శ్రీకాశీకృష్ణాచార్యుల వారి శిష్యబృందము పెక్కు చోటుల హరికథ చెప్పిరని తెలియుచున్నది.

ఇది 1915 లో రచింపబడినది. 1933 నాటి కెనిమిది ముద్రణముల నందినది. పదునెనిమిది యేండ్లలో నెనిమిది ముద్రణములనందుటచే దీనికానాఁడు విశేష ప్రచారమున్నదనవలయును. హరికథలలో దీనికున్న ప్రచారమధికము కావచ్చును. వాల్మీకి ఆనంద, అధ్యాత్మ రామాయణము లందలి పెక్కు సంస్కృత శ్లో. ములను చక్కని తెలుగులో ననువదించెను.

'రామందశరథం విద్ధిమాంవిద్ధి జనకాత్మజమ్' అను వాల్మీకి రామాయణ శ్లోకమును -

క. రాముని దశరథుని గఁగను,
భూమిజ ననుఁగాంగ గనుము, భూరి విపినముల్

4. ఆంధ్రవాగ్గేయకారులు-బాలాంత్రపు రజనీకాంతరావు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీమదయోధ్యగఁ గనుమా
సౌమిత్రీ పోయిరమ్మ సౌఖ్యము గదురన్.

అధ్యాత్మరామాయణమునందలి 'కిమంతరమ్ దారుదృషదపి' అను శ్లోక
మును-

ఆ వె. రామ తమపదాబ్జరజము సోకంగ నె
కఠినమయిన రాయి కాంతయయ్యె !
నావ దారుమయము; నాతి కాకుండునే
యెటుల బ్రదుకువాడ నినకులేశ.

ఈ హరికథ యందలి కీర్తన- లో బహుళ జనాదరమునందిన కీర్తనలు చాలకలవు. మచ్చునకొకటి

తోహరా. 'రామ రామయనవే శ్రీ రామకథ వినవే
రామా రఘుకులరామా సీతా
రామామణిరో రమ్యంబగు శ్రీరామాయణకథ
ఒక దివ్యపురుషు డుదయించె నంత
ప్రకటు హోమాగ్ని లోపలను వింత
హరి నీలాంగు డరుణ తేజుఁడు
అరుణాంబరుండు సాహస పరాక్రముండు'

బాలజీదాసు, తాళ్లూరి నారాయణకవులు తరువాత హరికథ దేశమున నధికముగ వ్యాప్తిలోనికి వచ్చినది. పెక్కురు హరికథకులు హరికథలను వ్రాసి ప్రచురించిరి. వానిలో రామకథా సంబంధులగు రచనలు రెండుపదులును మించి యుండును. ప్రత్యేకము రామాయణ మును హరికథగా వ్రాయుటయే కాక ఇతర కథలయందును నానుషం గికముగ రామకథను చెప్పిన కథకులును గలరు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామదాసు చరిత్ర హరికథగ వ్రాసిన సింగరిదాసు కథామధ్య మున రామాయణము నొక సీసమాలికలో చెప్పియుండెను.

"దశరథసుతుఁడవై తాటకమర్దించి
గాధేయుసవనంబు గాచిపిదప
ఖాతినాతిగఁజేసి రాజశేఖరు విల్లు
జగముమెచ్చఁగ విఱిచి చెలువుగాంచి
సీతనుబెండ్లాడి శివశిష్యుఁడైనట్టి
పరశురాముని ప్రజ్ఞ భంగపఱిచి
తండ్రియానతిగొని తమ్ముడు దోడరా
వైదేహితోఁ గూడ వనముకేఁగి
రక్కసిచెవులును ముక్కును గోయించి
ఖరదూషణాది రాక్షసులఁద్రుంచి
మాయామృగంబును మాటలోన వధించి
వనితను గోల్పోయి యినజుఁగూడి
వనమున వెదకుచు వనరగా నొకచోట
గృధ్రరాజునకుఁ బరక్రియలొనర్చి
శబరియిచ్చిన పండ్లఁ జవిచూచి భక్షించి
కిష్కింధ కేతెంచి కీశనాథు
వాలిని వధియించి వనచర రాజ్యంబు
సుగ్రీవునకొసంగి సుగుణియైన
వాయునందను చేత వైదేహి యున్నట్టి
చోటు నెఱింగి వనాట కోటి
కొలువఁగా నడిచి వేజలధికూలముఁజేరి
సేతుబంధమొనర్చి శీఘ్రముగను
రావణాదిక సర్వరాక్షసులను జంపి
లంకకు విభీషణురాజు జేసి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తే. భూమిజను గూడి సాకేతపురముఁజేరి
ధరణిలోపల సింగరిదాసుఁ బ్రోవఁ
బట్టభద్రుండవైనట్టి పరమరామ
దయను కృతిఁ బ్రోవుమాచంద్ర తారకముగ.

హరికథా పితామహ బిరుదాంకితులగు శ్రీ ఆదిభట్ల నారాయణ దాసుగారు - జానకీశపథము, యథార్థరామాయణమునను రెండు రామ కథాసంబంధి హరికథలను రచించిరి.

ఆంధ్రవాఙ్మయ ముద్రితాముద్రితగ్రంథపట్టికను పరిశీలింపనీ క్రింది హరికథలు రామసంబంధివి తెలియవచ్చినవి.

1. ఉత్తరరామాయణము - ముష్టి రాజ్యలక్ష్మమ్మ
2. జానకీపరిణయము - పి. వెంకటాచలదాసు
3. రామపాదుకాపట్టాభిషేకము - చుండి సుబ్రామయ్య
4. రామాయణము/పాదుకాపట్టాభిషేకము/ మద్ది రంగనాయకుడు
5. రామాయణము /సుందరకాండ/ పరిమి సుబ్రహ్మణ్యకవి
6. హనుమద్విజయము - మడ్డిపాటి వీరరాఘవయ్య
7. లక్ష్మణమూర్ఛావిమోచనము - అవుల సుబ్బయ్యదాసు
8. వీరాంజనేయ విజయం - కె. కోటమరాజు
9. శ్రీమద్రామాయణము - మద్ది రంగనాయకదాసు
10. శ్రీరామచరిత్ర - ఉయ్యాలవాడ రామచంద్రరావు
11. శ్రీరామజననము - బాలు పి. యస్. నాసర్వంజి
12. శ్రీరామజననము - టి. వెంకటాచలదాసు
13. శ్రీరామపాదుకాపట్టాభిషేకము - తిరునగరి శేషదాసు
14. సీతాకల్యాణము - పి. యస్. నాసర్వంజబాబు
15. సీతాకల్యాణము - యమ్. నరసింహదాసు
16. సీతాకల్యాణము - జే. వెంకటరామరాజు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

17. పూర్ణ రామాయణము - పూర్ణయ్యశాస్త్రి
18. రామవరరామాయణము - నల్లమిల్లి బసివిరెడ్డి
19. రామకథాసుధారసము - ముడింబ నరసింహాచారి
20. రామనామామృత హరికథ - తాతా గురుమూర్తిదాసు
21. వినుకొండ రామాయణము - వి. జగన్నాథాచారి
22. వినుకొండ వీరాంజనేయకథ - శ్రీధర మూర్తిరాజు
23. శారదరామాయణము - పి. రామదాసు
24. శారదరామాయణము - శ్రీరామభద్రకవి
25. సాకేతరామాయణము - లక్ష్మీనారాయణహరిదాసు
26. సీతాకల్యాణము - కండల కేశవదాసు
27. [5]సీతాకల్యాణము
28. సీతాపహరణము
29. శ్రీమదుత్తరరామచరిత్ర

} తిరునగరి శేషదాసు

30. కుశలవ రామాయణము - అయ్యగారి వీరభద్రరావు
31. శ్రీమత్సంగీతానందరామాయణము - కోసూరి భోగలింగదాసు
బాల, అయోధ్య, సుందర, యుద్ధకాండలు.
32. శ్రీరామకథాలహరి - కొమ్మూరి బాలబ్రహ్మానందరావు
బాల, అయోధ్యకాండలు.
33. సీతాకల్యాణము
34. శ్రీరామజననము

} బాబు పి. యస్. నేషర్‌వాన్‌జీ

35. రఘుకులచరిత్రము - పరిమి సుబ్రహ్మణ్యదాసు. హరికథా వాచస్పతి అని బిరుదు.
36. రామాయణము - తిరుమల వల్లాన్ చక్రవర్తుల సంపత్కుమార జగన్నాథ తిరువెంగళాచార్యులు

రామాయణమిట్లు హరికథారూపమున బహుధా వ్యాపించినది.

---

5. ఆంధ్రవాగ్గేయకారులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కీర్తనలు - రామాయణము

గీతగోవిందము - రామకీర్తన
కృష్ణకర్ణామృతము - రామకీర్తన
రామాష్టపది - రామకీర్తన
రామతరంగిణి - రామకీర్తన
తాళ్ళపాక అన్నమయ్య కీర్తనలు
కంచర్ల గోపరాజు కీర్తనలు
కేశవాది చతుర్వింశతినామములతో రామాయణము
త్యాగరాజు కీర్తనలు
పరాంకుశదాసు కీర్తనలు
స్వాతితిరునాళ్ కీర్తనలు
ముద్దుస్వామిదీక్షితులు - కీర్తనలు
మైసూరు వాసుదేవాచార్య - కీర్తనలు
నిట్టల ప్రకాశదాసు - కీర్తనలు
హరినాగభూషణము - కీర్తనలు
నొంది సీతారామయ్య - కీర్తనలు
సౌందర్యవల్లి - కీర్తనలు
మునిపల్లె సుబ్రహ్మణ్యకవి - కీర్తనలు
శ్రీరామశబ్దము
రామాయణము - గుమ్మిపాట
రామాయణము - గొబ్బిపాట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కీర్తనలు - రామాయణము

రామగాథ గంటమెత్తి శ్రీకారము చుట్టిన కావ్యస్రష్టలకు కథా వస్తువైనటులే, గొంతెత్తి పాడిన వాగ్గేయకారులకు 'రామ' శబ్దము రమ్యమైన ఉపదేయమైనది. 'ఓరామ నీనామ మెంతరుచిరా యని గళ మెత్తి పాడి' వాగ్గేయకారులు ఎందరో ఆంధ్రమున సంకీర్తన సారస్వతమునకు తుష్టిని, పుష్టిని కూర్చిరి. సంకీర్తనసారస్వతము నందును సంస్కృతవాఙ్మయమే మనకు ఒరవడిదిద్దినది.

పండ్రెండవ శతాబ్దారంభమున జయదేవకవి గీతగోవిందమును సంస్కృతమున రచించినాడు. రాధాకృష్ణుల ప్రణయకావ్యమయిన అష్టపదులలో దశావతారముల అష్టపది యొకటి. అందు రామావతార వర్ణన జేసియున్నాడు.

'వితరసి దిక్షురణే దిక్పతి కమనీయం
దశముఖ మౌళి బలింరమణీయం
కేశవ! ధృతరామశరీర! జయజగదీశహరే !

"దశముఖుని ఖండించి పదిదిక్కులుగల దిక్పతులకు బలియొసగెనట" అది రమణీయభావన కదా! ఇటులే తాను కృష్ణభక్తుడయ్యు రామ గాథను రమణీయముగ వర్ణించిన వారిలో లీలాశుకుడొకడు. జయదేవుని వెనుక యావద్భారత దేశమున విఖ్యాతినందిన వాగ్గేయకారుడతడు. 13వ శతాబ్దినాడు. ఆంధ్రుడు. కృష్ణకర్ణామృతమతని కృతి. కృష్ణలీలలలో రామకథను చెప్పినాడు లీలాశుకుడు అతని కథాకథన రీతికి కృష్ణునకు పూర్వావతారము గుర్తువచ్చినది తల్లిచే జోలపాట పాడించుచు రామాయణము వ్రాసినాడు.

'రామోనామబభూవ హుం, తదబలా సీతేతిహుం తాపితు
ర్వాచా పంచవటీ తటే విహరతస్తామాహర ద్రావణః;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిద్రార్థం జననీ కథామితి హరేర్హుంకారతః శృణ్వతః
సౌమిత్రేక్వ ధనుర్ధను రితి వ్యగ్రాగిరః పాతువః'

'అనగనగా రాముడనే వాడుండేవాడు. ఊం. అతని భార్యసీత, ఊం, వారిద్దరూ తండ్రిమాట పాటించడానికని పంచవటీతటానికి వెళ్లి ఉంటూఉండగా సీతను రావణుడు ఎత్తుకపోయాడట, అని యిలాగ తల్లి నిద్రవచ్చేదాక విష్ణువు పూర్వావతారకథ చెబుతూ ఉంటే ఊకొట్టి వింటూ చటాలున లక్ష్మణా! ఎక్కడ నాధనువు, ధనుస్సు, ధనుస్సు అనికేకలుపెట్టే కష్ణుని ఆవేశంతో కూడిన మాటలు మిమ్మల్ని రక్షించుగాక!'

అరణ్యకాండ పర్యంతము రామాయణగాథ ఈశ్లోకపూర్వార్థమున మనోహరముగ చిత్రింపబడినది. కృష్ణలీలలలో రామలీలలివి రమణీయమైనవి. ఇట్లు కృష్ణలీలలలో అనుప్రసక్తిగ రామలీలలు చెప్పుటతో తృప్తి పడక జయదేవుని గీతగో.ందరచనా పద్ధతిలో రామకవి రామాష్టపది రచించెను.[1]

శివరాముడను పెట్టుపేరుగల వాగ్గేయకారుడు /1720-1800/ రామచంద్రేంద్రయోగిగా సన్యాసాశ్రమమును స్వీకరించెను.

త్యాగరాజు, ముత్తుస్వామిదీక్షితులకు గురుప్రాయుడు. దివ్యనామసంకీర్తన రచనలో మార్గదర్శకుడు. ాంమనామసంకీర్తన సంప్రదాయమునకు ప్రధాన ప్రబోధకుడయిన వాడేయోగీంద్రుడు. అనేక రామసంకీర్తనములను, రామనామావళిని యీయనరచించెను. ఈయన రామతరంగిణికి, రామాష్టపదికి, నారాయణతీర్థుల కృష్ణలీలాతరంగిణికి, జయదేవుని గీతగోవిందాష్టపదులకు నామసామ్యముతప్ప, అనుకృతులుకావు. ఇందలి కీర్తనలలో అద్యక్షరములుగా అకారమునుండి క్షకారము

1. ఆంధ్రవాగ్గేయకారులు - పేజీ 93.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వరకు వర్ణమాలలోని అక్షరములన్నియు వచ్చును. ఉదాహరణప్రబంధమున నెనిమిద విభక్తులలో నొక్కొక్కదానికి ఒకపద్యము, ఒకగేయము నుండును.

ప్రారంభకీర్తన, శ్రీరామచంద్రమాముద్ధర /సంబోధనప్రథమ/ తరువాతి యెనిమిదిఖండములలో మొదటిది.

1. శ్రీరామతుభ్యం నమోస్తు.
2 అయిశ్రీరామతావకమూర్తి; /ప్రథమావిభక్తి/
3. రామంకలయే /ద్వితీయ విభక్తి/
4. రామేణమే /తృతీయ విభక్తి/
5 శ్రీరామచంద్రాయ తుభ్యం /చతుర్థి విభక్తి/
6. తత్రైవపదాదన్యం /పంచమి విభక్తి/
7. త్రైపదరామచంద్రాయ /షష్ఠి విభక్తి/
8. విదేహకైవల్యధరాసుతేదం /సప్తమి విభక్తి/

ఉదాహరణ ప్రక్రియలలో రామాయణమున కిది యొక ఉదాహరణము. ఈ ఉదాహరణము గీర్వాణవాఙ్మయమునకు చెందినది. తెనుగున శతకములలో. దండకములలో, హరికథలలో అధికముగ పల్లవించిన రామకథ ఉదాహరణ వాఙ్మయమును మాత్రము అంతగ జేరనదికాదు.

ఉదాహరణము రామకథను చెప్పుటకనువైనది. ఏడు విభక్తుల యందును ఏడు కాండలకథను చెప్పిన ముచ్చటగ నుండును కాని ఆప్రక్రియలో తెనుగున రామకథరూపొందకపోవుట చిత్రవిషయమే. రామభక్తుడగు అంజనేయుని పేర హనుమోదాహరణము /క్రీ శ. 1550/ మాత్రము వెలసినది. ప్రసిద్ధ లాక్షణికుడగు చిత్రకవి పెద్దన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లక్షణసార సంగ్రహము అను తనకృతి యందు ఉదాహరణము యొక్క లక్షణము చెప్పి 'ఆలక్షణమునకు లక్ష్యముగా హనుమోదాహరణము వ్రాసెను[2]

సంస్కృతమున, ఆంధ్రమున రామసంకీర్తనలు వ్రాసినవారిలో అన్నమాచార్యులు పేర్కొనదగినవాడు ఆయనకు సంకీర్తనాచార్యులను బిరుదు కలదు. అయన రామకథను ద్విపదగా రచించినటుల చిన్నన్న పేర్కొనెను. ఆరామాయణము లభ్యముకాలేదు. భక్తిపరుడైన అన్నమయ్య ఆరామాయణము నెంతటి యుద్వేగముతో వ్రాసెనో తెలియకున్నను రాముని నుద్దేశించి యాతడు రచించిన కీర్తనలుకొన్ని మాత్రము లభించుచున్నవి.

రామచంద్రా రామభద్రా! రఘువీరా! నీమహిమదెలిసెరా నేటికారు - అను పల్లవితో - నొక కీర్తన రచించెను రామనామమునట్లు మూడుతీరుల ముచ్చటగా బిలిచినను నాతనికి తృప్తి లేకపోయినది.

'రామరామరామ కృష్ణరాజీవలోచనా
దీమువంటి బంటునే తేజమేనాది' - అని పల్లవిగల కీర్తనలో

'వారధిదాటి మెప్పించ వాయుజుడనేగాను
సారె జవుల మెప్పించ శబరిగాను
బిరాన సీతనిచ్చి మెప్పించ జనకుండగాను'

అని వాపోయినాడు.

తమసత్వ మెటింగియు దాచిరి గాక
తమునేలె రాము స్వతంత్రము చూపవలసి
మును లంకలో నగ్ని ముట్టించె వేళను
అనలము శీతోభవ యన నేర్చిన సీత

---

2. ఉదాహరణవాఙ్మయచరిత్ర-నిడదవోలు వెంకటరావు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పసని రావణహతో భవయననేరదా!

అంకిల జలధిదాటియట రాముని ముద్రిక
సంకెలేక చేతంబట్టి సాహసముగా
లంకాధిదేవత యైన లంకిణిం గొట్టిన వాడు
వుంకించి రావణుం జంపనోపండా వాయుజుండు.

సీత, హనుమంతుడు. మున్నగువారు తామేకార్యమును దీర్ఘగలిగియు రామునకు కీర్తి తేవలెనని తాళియుండిరట.

శ్రీరాముడు అప్పటివారినేగాక నిప్పుడుతలచినను రక్షించునని తెల్పుచు —

ఇప్పుడు నమ్మినవారి కింతకంటె సులభుండు
తప్పక తలంచుకోరో దైవజ్ఞులారా!
సీతావిరహమోర్చి శ్రీరామచంద్రుండు
భ్రాంతయైన లక్ష్మణుని బాయలేదాయె
ఆతుమ బంధువులకంటె నెడబాయక కొలిచె
నీతికైంకర్యపరుండీ నిజబంధుఁడాయెను
వడి దశరథుం బాసివచ్చిన రాఘవునికి
కడు సుగ్రీవు చుట్టరికము గలిగె
తడయక కనిపించె తలిదండ్రులకంటె
వడరిన సేవకుండె యంతరంగుండాయెను,
మచ్చికతో భరతుని మాటమీరిన రాముండు
మెచ్చి విభీషణు భక్తి మీర లేడాయె
అచ్చపు శ్రీవెంకటేశా అన్నదమ్ముల కంటెను
తచ్చరణాగతుండె తగనిష్టుడాయెను.

ధన్యాసిరాగములో సంస్కృతభాషలో నొక కీర్తన రచించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'దేవదేవం భజే దివ్యప్రభావం
రావణాసురవైరి రఘుపుంగవం।
రాజవరశేఖరం రవికులసుధాకరం
ఆజానుబాహుం నీలాభ్రకాయం ॥
రాజారికోదండ రాజదీక్షాగురుం
రాజీవలోచనం రామచంద్రం
నీలజీమూతసన్నిభశరీరం ఘనవి
శాలవక్షసం విమల జలజనాభం
కాలాహినగహరం ధర్మసంస్థాపనం
భూలలనాధిపం భోగశయనం
పంకజాసన వినుత పరమనారాయణం
శంకరార్జిత జనక చాపదళనం
లంకావిశోషణం లాలితవిభీషణం
వేంకటేశం సాధువిబుధ వినుతం.
'సీతాశోకవిఘాతకవో
పాతాళ లంకాపతి విభాళా' - అను పల్లవితో
హనుమానునిపై నొకకీర్తన వ్రాసెను.

అన్నమాచార్యుల తరువాత రామునిగూర్చి ఆంధ్రమున సంస్కృతమున సంకీర్తనలువ్రాసి అతనికంటె అధిక కీర్తిని ఆర్జించినవాడు కంచెర్ల గోపరాజు. శ్రీరాముని భక్తులలో అగ్రేసరుడై అతడు 'రామదాసు' బిరుదాంకితుడైనాడు. అంతా రామమయము, జగమంతా రామమయమని భావించిన మహాభక్తుడు. శ్రీరాముని కైంకర్యమునకు పండ్రెండువత్సరములు కారాగారశిక్ష ననుభవించిన స్వామికార్యాచరణ మాత్రజీవుడు.

తన జీవితమున నెదురైన కష్టములన్నిటికి రాముడే రక్షయని తలంచువాడు. తేలుకుట్టినను, దొంగలు వెంబడించినను, బిడ్డడు చచ్చినను నీదేభారమని రామునేనమ్మిన ముగ్ధభక్తుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వందకు మించిన కీర్తనలు రామునిపై రచించినను కలువు తీరక రామనామము నిత్యము పారాయణమొనర్చు భక్తుడు.

నవరోజు రాగమున -

1. భజరే శ్రీరామం హేమానస భజరే రఘురామం
భజరఘురామం భండనభీమం రజనిచరేఘవిరామం రామం
శ్యామలగాత్రం సత్యచరిత్రం రామదాసహృదాత్రిజీవమిత్రం

2 భజరే మానస రామం భజభజరే జగదభిరామం
కరధృతశరకోదండం కరితుండాయత భుజదండం
భద్రాచలాధివాసం భజపరిపాలిత రామదాసం.

పంతువరాళి -

పతిరేవగతి రఘునా శ్రీసీతాపతిరేవ గతిరఘునా
అతులితరతి యుతమతి శతధృతసుత
శతతార కీర్తి లాలితహార సీతా ....
హారరుచిరగళిత దీప్తి మహిరోరామ
రాసదృగమితి శుభాకారః పీతాంబర
ధగధగధగధగ ధగిత ప్రకాశో జగదానం దశ్శరణం

సుందరమగు దృశ్యములను శ్రీరఘురాముని కన్నులకు సాక్షాత్కారమొనర్చు నేర్పితని రచనలో గలదు.

'అదిగో భద్రాద్రి, గౌతమి, ఇదిగో చూడండి
ముదమున సీతాముదిత లక్ష్మణులు కదిసి కొలువగా రఘుపతి యుండెడి /దదిగో/
చారు స్వర్ణప్రాకార గోపురద్వారములను సుందరమై యుండెడి /దదిగో/
అనుపమానమై అతిసుందరమై తనరుచక్రమున ధగధగ మెరిసెడి /దదిగో/'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
శ్రీరామనామముపై గోపన్నకున్న మక్కువ చూడుడు.

'శ్రీరామనామం మరువాం మరువాం
సిద్ధముయమునకు వెరువాం వెరువాం.

భజనకీర్తనలలో ప్రసిద్ధికెక్కిన వానిలో రామదాసు కీర్తనలేయధికము వానిలో -

1. పలుకే బంగారమాయెనా కోదండపాణి
2. ఎటుబోతివో రామ ఎటుబోతివో
3. రామునివారము మాకేమి విచారము
4. ఇక్ష్వాకులతిలక యికనైన పలుకవవే
5. ననుబ్రోవమని చెప్పవే సీతమ్మతల్లి
6 శ్రీరామ నీనామ మెంతరుచిరా
7. ఏతీరుగ నను దయజూచెదవో యినవంశోత్తమ రామా!

అను కీర్తనలు ఆంధ్రదేశమున ఇంటింటా పాడుకొనెడు పరిపాటి నందియున్నవి.

రామదాసు కీర్తనలనే గాక కేశవాది చతుర్వింశతినామ ప్రతిపాదకమైన చూర్ణిక నొకదానిని రచియించెను. అందు రామాయణము సంగ్రహముగ వర్ణింపబడినది. చూడుడు.

శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండ భాండతండోప తండ కరండ మండల శాంతోద్దీపిత సగుణ నిర్గుణాతీత సచ్చిదానంద పరాత్పర తారక బ్రహ్మాహ్వాయదశదిశా ప్రకాశం - సకల చరాచరాధీశం - కమలసంభవ శచీధవ ప్రముఖనిఖిల బృందారక బృందవంద్యమాన సందీప్తదివ్య చరణారవిందం - శ్రీముకుందం, దుష్టనిగ్రహ శిష్టపరిపాలనోత్కట కపటనాటకసూత్ర చరిత్రాంచితబహువిధావతారం - శ్రీరఘువీరం,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కౌసల్యాదశథమనోరథా మందానంద కందళితనిరూఢ క్రీడా విలోలన శైశవం - శ్రీకేశవం.

విశ్వామిత్రి యజ్ఞవిఘ్న కారణోత్కట తాటకాసుబాహుబాహు బల విదళన బాణ ప్రవీణకోప పరాయణం శ్రీమన్నారాయణం.

నిజపాదజలజరజఃకణ స్పర్శనీయ శిలారూపశాపవిముక్తి గౌతమ సతీ వినుత మహీధవం శ్రీమాధవం.

ఖండేందుధర ప్రచండ కోదండఖండ నోద్దండదోర్దండ కౌశిక లోచనోత్సవ జనకచక్రేశ్వర సమ్ప్రత సీతావివాహోత్సవానందం - శ్రీగోవిందం.

పరశురామభుజా ఖర్వ గర్వనిర్వాపణతాను గతరణ విజయ వర్ధిష్ణుం - శ్రీవిష్ణుం.

పితృవాక్యపరిపాలనోత్కట జటావల్కలోహిత సీతాలక్ష్మణ సహిత మహిత రాజ్యాభినుత ధృఢవ్రత కలిత ప్రయాణరంగ ద్గంగావ తరణ సాధనం - శ్రీమధుసూదనం

భారద్వాజోపచార నివారిత శ్రమక్రమ నిరాఘాట చిత్రకూట ప్రవేశక్రమం - శ్రీత్రివిక్రమం

జనకవియోగ శోకాకులిత భరతశత్రుఘ్న లాలనానుకూల బన్ధు పాదుకా ప్రదాన సుధానిర్మితాంతఃకరణ దుష్టచేష్టాయమాన కౄర కాకాసుర గర్వోపశమనం - శ్రీవామనం.

దండకాగమన నిరోధ క్రోధవిం ధీనల జ్వాలా విర్వాపణ జల ధరం శ్రీధరం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శరభంగ సుతీక్ష్ణాగస్త్య దర్శనానంతర సర్వజ్ఞకుంభసంభవ కృపా లబ్ధ మహాదివ్యాస్త్ర సముదయార్చిత ప్రకాశం - శ్రీహృషీకేశం.

పంచవటీతటీ సంఘటిత విశాలపర్ణశాలాగత శూర్పణఖా నాసికా చ్ఛేదనావమానావబోధన మహాహవారంభణ జృంభణ రావణవియోగ మాయామృగ సంహారకార్యార్థలాభం శ్రీపద నాభం.

రాత్రించరవర వంచనాపహృత సీతాన్వేషణపథ పక్షిరథక్షోభ శిథిలీకృత పక్షజటాయుమోక్షబంధు ప్రియావసాన నిర్బంధన కబంధ వక్త్రోదర శరీర నిరోదరం - శ్రీదామోదరం.

శబర్యుపదేశ పంపాతటు హనుమత్సుగ్రీవ సంభాషిత బంధురో ద్బంధుర దుందుభి కళేబరోత్పతన సప్తతాల చ్ఛేదనవాలి విదారణ ప్రసన్న సుగ్రీవ సామ్రాజ్యసుఖ మర్పణం - శ్రీసంకర్షణం

సుగ్రీవాంగద నీలజాంబవత్పనస కేసరి ప్రముఖనిఖిల కపినాయక సేనాసముదయార్చిత దేవం శ్రీవాసుదేవం.

నిజదత్తముద్రికా జాగ్రత్స మగ్రాంజనేయ వినయ వచన రచనాంబుధి లంఘనోల్లంఘిత లంఖిణీ ప్రాణోల్లంఘన జనకజాదర్శనా క్షకుమార మారణ లంకాపురీ దహన తత్ప్రతిష్ఠిత సుఖప్రసంగ దృష్ట ద్యుమ్నం - శ్రీ ప్రద్యుమ్నం.

అగ్రజోదగ్ర మహాగ్ర నిగ్రహ పలాయమానావమాననీయ నిజశరణ్యాగణ్య పుణ్యానయ విభీషణాభయ ప్రదానానిరుద్ధం - శ్రీమదనిరుద్ధం.

అపార లవణపారావార సముజ్జృంభి తోత్కరణ గర్వనిర్వాపణ దీక్షా సమర్థ సేతునిర్మాణ ప్రవీణాఖిల తరుచరోత్తమం - శ్రీ పురుషోత్తమం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిస్తుల ప్రహస్త కుంభకర్ణేంద్ర జిత్కుంభనికుంభాగ్ని వర్ణా త్రికాయమహోదర మహాపార్శ్వాదిదనుజ తనుఖండనాయమాన కోదండ గుణశ్రవణశోషణహతశేషరాక్షస వ్రజం శ్రీఅధోక్షజం.

అకుంఠిత రణోపకంఠ సముత్కంఠ దనుజకంఠీరవ, కంఠలుంఠ నాయమాన జయసమారంభం శ్రీనారసింహం

దశగ్రీవానుజ పట్టభద్ర త్వాశక్య: భవలంకాపురీస్ఫురణ సకల సామ్రాజ్య సుఖాచ్యుతం - శ్రీమదచ్యుతం.

సకలసురాసురాద్భుత ప్రజ్వలిత పావకముఖపుత్రీయమాన సీతాలక్ష్మణానుగత మహనీయపుష్పకాధిరోహణ నందిగ్రామ స్థితభ్రాతృ భిర్ధృతజటావల్కల విసర్జనాంబర భూషణాలంకృత శ్రీయోవివర్ధనం- శ్రీజనార్దనం.

అయోధ్యానగర పట్టాభిషేకవిశేష మహోత్సవ నిరంతరదిగంత విశ్రాంత హారాహీర కర్పూరపయః పారావార పారద వాణీకుందేందు మందాకినీ చందన సురధేను శరదంబుదాళీ దరదంభోళి శతధారాధా వళ్యశుభకీర్తిచ్ఛటాంతరపాండరీ భూతనభావిభ్రాజమాన నిఖిలభువనైక యశస్సాంద్రం - శ్రీమదుపేంద్రం.

భక్తజనతాసంరక్షణ దీక్షాకటాక్ష విజృంభమాణ శుభోదయ సముజ్ఝరం - శ్రీహరిం.

కేశవాది చతుర్వింశతినామ గర్భసందర్భితనిజకథాంగీకృతమేధా వర్ధిష్ణుం - శ్రీవిష్ణుం.

సర్వసుపర్వపార్వతీహృదయ కమలతారక బ్రహ్మనామంసంపూర్ణకామం రామం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భవతరణానుగుణసాంద్రం భవజనితభయోచ్ఛేద చ్ఛిద్రమచ్ఛిద్రం, భక్తజన మనోరథోన్నిద్రం.

శ్రీమద్భద్రాచలరామభద్రం రామదాసనుప్రసన్నం భజేహం భజేహం భజేహమ్

చూర్ణిక లక్షణము దీర్ఘ సమాసఘటితము. ఆలక్షణమీ చూర్ణికకు సరిపోయినది. సంస్కృతమున ప్రసిద్ధికెక్కిన సమాసబంధములలో చూర్ణిక యొకటి.

ఇందు రామాయణము నందలి ప్రధానాంశములనెల్ల ప్రస్తావించిరి. చూర్ణికలో రామాయణమునకిది యొకయుదాహరణము.

రామభక్తుడైన రామదాసు రామునిపై మంగళహారతులు, లాలి పాటలు, హెచ్చరికలు రచించెను.

మంగళహారతులలో - రామచంద్రాయజనక రాజజామనోహరాయ మామకాభీష్టదాయ మహితమంగళం - అనునది ప్రసిద్ధికెక్కినది.

కేశవాది యిరువదినాలుగు నామములు వచ్చునట్లు రామాయణ చూర్ణికను రామభక్తుడు గోపరాజు వ్రాయగా, ఇరువదినాలుగు వేల కీర్తనలలో రాముని కీర్తించి రామభక్తిసామ్రాజ్యమును భక్తితో గెలిచి కొనినాడు త్యాగరాజు. సాహిత్యమును సంగీతమును రామమయము గావించినాడు. ఉండేది నాముడొకడే అని నొక్కిపల్కినాడు ఒకమాట, ఒకబాణము, ఒక పత్నీవ్రతుడని పొగడినాడు. నిధికన్న రాముని సన్నిధి సుఖమనినాడు. ఎంతని నేవర్ణింతును శబరిభాగ్యమని ఈర్ష్య పడినాడు. లావణ్యరాముని అలకలల్లలాడ చూడుడనినాడు. చలమేల చేసేవని సాకేతరాముని హెచ్చరించినాడు. ననుపాలింపగ నడచి వచ్చితివా అని మురిసిపోయినాడు. పట్టివిడువరాదని పట్టుపట్టినాడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మారుబల్కకున్నావేమిరా ! అని వాపోయినాడు మఱుగేలరా ! ఓరాఘవా! ఎదుటనిల్చితే నీసొమ్మేమిపోవునని అడిగినాడు. ఉడుత భక్తిగని ఉప్పతిల్లి తివిగదా! రామనన్నుబ్రోవరా యనివేడినాడు. పరాజ్ముఖ మేలరామా! బంటురీతికొలువియ్యవయ్యరామా అనియర్థించినాడు పక్కల నిలబడికొలిచేమని, ఉపచారము చేసేవారున్నారని గుర్తుచేసినాడు జనకజాకర పవిత్రమగు పాలారగింపుమనినాడు, పుడమి తనయచేతి విడెము సేయుమనినాడు. పవమానసుతుడు పట్టు పాదారవిందములకు మంగళమనినాడు. తన జీవితమంతయు రామనామ కీర్తనతో ధన్యము చేసికొనినాడు. త్యాగయ్య యనుటతోడనే రామయ్య సాక్షాత్కరించురీతిని రాముని రూపమును తీర్చినాడు.

రామకీర్తనల రచనకు కొసరుగా త్యాగరాజు సీతారామవిజయమను పేర ఉత్తరరామాయణమును రచించినాడు. అతని నౌకాచరిత్ర, ప్రహ్లాద చరిత్రవలె నిది యెందులనో బహుళప్రచారము నందలేదు. నేడది పూర్తిగ లభించుటలేదు.

కాంభోజరాగములోని 'మాజానకి చెట్టపట్టగా మహరాజవైతివి' అను కీర్తన ఈ నాటకమునందలి యొక పాత్ర రాముని గూర్చిపాడినదట. అశ్వమేధయాగమునకు ముందు శత్రుఘ్నుడు యాగాశ్వముతో జైత్రయాత్రకు తరలిపోవు సందర్భమున రాముడు తమ్మునికి యుద్ధధర్మములను బోధించుట యీనాటకమునందలి యొక ముఖ్యఘట్టము, అప్పుడు లక్షినిధియనుపాత్ర - రాముని - 'నీవు వాలితోడను, తాటకితోడను చేసిన యుద్ధము లన్నియూధర్మములను పాటించే చేసావా' అని అడిగినాడట. దానికేవో తగిన ప్రత్యుత్తరములు చెప్పెను.

నాటకరచన యెటులున్నను, నాటకము ప్రసిద్ధముకాకున్నను- 'మాజానకి' కీర్తన యిందలి దయినచో నాకీర్తనవల్లనే 'సీతారామవిజయమునకు కీర్తి రాగలదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త్యాగరాజుని ప్రసిద్ధకీర్తనలలో 'మా జానకి' యనునది యొకటి కదా !

త్యాగరాజుకు ఏబది సంవత్సరముల తరువాతి వాడగు పరాంకుశదాసు శ్రీరామునిగూర్చి ప్రార్థనగీతులనదగిన భక్తిరసాత్మక కీర్తనలు వ్రాసెను ఈకీర్తనలకు తెలుగు నాటనేగాక అరవదేశమునను ప్రచారముగలదు

ధన్యాసిరాగములో రచించిన - 'రాముని మినహా భూమిలో వేరొక స్వామియు లేడుసుమా' - అనే షడ్భాషా కీర్తనలో తెలుగు, తమిళము, కన్నడము, ఆంగ్లము, మహారాష్ట్రము, హిందూస్తానీ భాషలు ఆరింటియందును చరణములున్నవి. పట్టాభిరామస్తోత్రముగల సీసపద్యములు రామాయణ సంగ్రహ సీసమాలిక, రఘునాయక స్తోత్ర చూర్ణిక పరాంకుశదాసు చేసిన యితర రచనలు. ఇవి యన్నియు నొకయెత్తు - 'రాముని మినహా భూమిలో వేరొకస్వామి లేడను' కీర్తన యొక్కటి యొకయెత్తు.

త్యాగరాజస్వామికి సమకాలికుడగు తూము నరసింహదాసు సంస్కృతాంధ్ర సాహిత్యములలోను పాండిత్యము సంపాదించి భద్రాచల సీతారాముల యెడ భక్తిగలిగి, భక్తి ప్రబోధకములైన భజనకీర్తన లెన్నిటినో రచించెను. రామభక్తినిండారి ప్రవహించుచుండు కీర్తనలేకాక సీతారాములకు భక్తితో సంకీర్తన కైంకర్యమున కుపయోగించు ఉత్సవసంప్రదాయక కృతులైన మేలుకొలుపులు, హెచ్చరికలు, లాలిపాటలు, మంగళహారతులు ఎన్నిటినో రచించినవాడు. ఈరామభక్తుని 'రామనామామృతమే నీకు రక్షకంబను కోవే' రామసహాయమెన్నటికో అను కీర్తనలతి ప్రసిద్ధములు.

వీరందరు ఆంధ్రులు ఆంధ్రేతరుడగు స్వాతి తిరునాళ్ మహారాజు /1829 నుండి 1847 వరకు తిరువాంకూరు పరిపాలించినవాడు/

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాతృభాషయగు మళయాళమునకు తోడు సంస్కృత భాషలలో సంగీతములో గొప్పవిద్వత్తుగల వాగ్గేయకారుడు.

'భావయామి రఘురామం' అను కీర్తన రాగమాలికలో రామాయణకథను కాండ కాండ కొక చరణము చొప్పున రచించెను. ప్రసిద్ధి కెక్కిన కీర్తనమిది.

భావయామి రఘురామం భవ్యసుగుణధామం
భావుకవితరణా పరాభవుక వితరణా
పరత్యాగ లీలలసితం ॥భా॥

బాలకాండ॥

దినకరాన్వయ తిలకం దివ్యగాధిసుతసవనావన
రహిత సుబాహువధ మహల్యశాపమోచనం
అనఘమీశచాపభంగం జనకసుతప్రాణేశం
ఘనకుపితభృగురామ గర్వహరమిహసాకేతం............భా.

అయోధ్యకాండ ॥

విగతాభిషేకమద విపినాగతమార్య వచనసహిత
సీతాసౌమిత్రిం శాంతతమశీలం
గుహానిలయగతం చిత్రకూటాగత భరతదత్త
మహితరత్నమయ పాదుకం మదన సుందరాంగం........ భా.

అరణ్యకాండ ॥

వితతదండకారణ్య కాగత విరాధఖననం
సుచ:త జటాజూటలానుపమిత వైష్ణవవ్యక్తం
పతిత వరజటాయునుతం పంచవటీ విహితావాసం
అతిఘోర శూర్పణఖ వచనాగత ఖరహరం...... ....భా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కిష్కింధకాండ ॥

కనకమృగరూపధరం ఖలమారీచహరణం
సుజనవిమతదశాస్యహృతజనకజాన్వేషణం
అనఘపంపాతీర సంగతాంజనేయ నభోమణిం
తనూజసౌఖ్యకరం వాలితనుదళనమీశం................భా.

సుందరకాండ ॥

వానరోత్తమ సహితవాయుసూను కరార్పితం
భానుదీప్తియుత భవ్యరత్నాంగుళీయం తేన
పునఃనీతం దివ్యచూడామణి దర్శనం శ్రీనిధిం
పదాతిం దీనాశ్రిత విభీషణమిళితం ....భా.

యుద్ధకాండ ॥

కలితవరసేతుబంధం ఖలనిశిచరబృంద దళనం
అతిక్రూర దశకంఠవిదారం అతిధీరం
జ్వలనపూతజనక సుతాసహితమిహసాకేతం
విలసితపట్టాభిషేకం విశ్వపాలం పద్మనాభం......... ... భా.

సాతితరునాళ్ కీర్తనలలో పద్మనాభముద్ర యుండును.

ముద్దుస్వామి దీక్షితులవారి మణిరంగురాగములో 'మామవ పట్టాభిరామం' అనుకీర్తన వసంతరాగమున- 'రామచంద్రం భావయామి రఘుకులతిలకముపేంద్రం' అనుకీర్తన ఈసందర్భమున స్మరింపదగినది

'రారా రాజీవలోచన రామా!: అను మోహనరాగకీర్తనలో శ్రీరా. ముని మోహనమూర్తిని 'వర్ణించిన సీతాస్వయంవరమును నృత్యనాటిక రచయిత మైసూరు వాసుదేవాచార /1865/ రామభక్తియుక్తుడగు వాగ్గేయకారుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

19వ శతాబ్ది తొలిభాగములో నుండిన తత్త్వకర్తలలోముఖ్యుడు నిట్టల ప్రకాశదాసు.

రాములవారిమూట నవ
రత్నములుంచిన మూట .... జయ
రాములవారిమూట - మాకు
దోసెడు వరహాలమూట.

అను భజనకీర్తన అమూల్యమై రామసంబంధసంకీర్తన సారస్వతమును పరిపుష్ట మొనర్చుచున్నది.

ఈయిరువదియవశతాబ్దిని కూడ రామసంకీర్తన సారస్వతము ఆంధ్రమున ప్రవర్ధమానమగుచునే యున్నది ఈ సందర్భమున చెప్ప తగినవారు శ్రీహరి నాగభూషణము, శ్రీ శొంఠి సీతారామయ్య, శ్రీమతి కె. యమ్ సౌందర్యవల్లి మున్నగువారు.

వీరిలో హరినాగభూషణముగారు - 132 శ్లోకములలో రామాయణము ఏడుకాండలు, రామాష్టోత్తరనామ శ్లోకావళి, రామరాఘవస్తవ రాజం / సంస్కృత, తెలుగు/ అనురచనములకు, విభీషణ శరణాగతి, పాదుకా పట్టాభిషేకము అను హరికథలు వ్రాయుటయేగాక తాము స్వయముగ కల్పించిన 'జయనాట' అనురాగములో 'రామా! రామా! యనిపిలిచిన పలుకవేమి, నామాటలు వినరావో అనుకీర్తనకూడ రచించినవారు.

రామాయణమునందలి ఘట్టములను కొన్నింటిని కీర్తనంగ రచించుటయేగాక శ్రీశొంఠి సీతారామయ్య బాలకాండాయోధ్యకాండలను /146/ నూటనలుబదియారు కీర్తనలుగా ప్రత్యేకము రచించిరి.

శ్రీమతి కె. యమ్. సౌందర్యవల్లి గారు రచించి ప్రకటించిన రామసంకీర్తనములు కూడ నిక్కడ తడవ తగినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ ధర్మిమున రామసంబంధ సంకీర్తన సారస్వతమున శిఖర స్థానార్హమైనది మునిపల్లె సుబ్రహ్మణ్యకవి /1730-80/ అధ్యాత్మ రామాయణ కీర్తనలు.

రామదాసు కీర్తనల తరువాత తెలుగునాట విశేషప్రచారమందిన కీర్తనలు అధ్యాత్మరామాయణ కీర్తనలు సంకీర్తనాత్మకముగ అన్నమయ్య ప్రారంభించిన గేయరచన అధ్యాత్మ రామాయణమున కథనాత్మకముగా పరిణమించినది. రామాయణము అరుకాండల నీతడు నూటనాలుగు కీర్తనలుగ రచించినాడు. తనరచననీతడు శ్రీ వేంకటేశ్వరున కంకిత మొసంగెను. ఈతని కీర్తనలు కొన్ని శ్రీ కాళహస్తీశ్వరుని ముద్రతో నుండును. అధ్యాత్మరామాయణ ఉత్తరకాండమున 'రామగీత' గలదు. ఆకాండమును సుబ్రహ్మణ్యకవి ఇడవలేదు. సంకీర్తనాచార్యులలో అన్నమయ్య, గోపరాజు, త్యాగరాజులను గురించి మహిమాన్వితము లగు కథలున్నట్లే అధ్యాత్మరామాయణకర్త సుబ్రహ్మణ్యకవిని గురించియు నొక కథయున్నది.

సుబ్రహ్మణ్యము ఆంధ్ర వైదిక బ్రాహ్మణుడు. తంజావూరు మండలములోని మునిపల్లె గ్రామవాసుడు. సంగీత సాహిత్యవేత్త. ఒకపుడు కవి శ్రీతిరుపతి యాత్రకువచ్చి స్వామిసన్నిధియందు తన సంగీతవిద్యావైశద్యమును జూపుచు సభచేసి పాడుచుండ కాళహస్తి ప్రభువులు కాంచి అతనిని తమ సంస్థానమున నుండమనగా కాళహస్తి యందు కాపురమేర్పరచికొనిరి. కొంతకాలమునకు సుబ్రహ్మణ్యకవి అధ్యాత్మరామాయణము కీర్తనలు, శ్రీశేషశైలేశున కంకితముగ వ్రాసి తిరుమలకేగి వేంకటేశ్వరుల సన్నిధిని గ్రంథము సమర్పించి తిరిగి దిగువ తిరుపతికి వచ్చి గోవిందరాజస్వామిని సేవించి బసయందుండెను నాటిరాత్రి శ్రీవేంకటేశ్వరులు మహంతునకు స్వప్నమందు సాక్షాత్క రించి నాభక్తుడొకడు కాళహస్తినుండి అధ్యాత్మ రామాయణమును మదంకితముగ వ్రాసి నాకర్పించివచ్చెను. కాని వానినెవ్వరును గౌర వింపక సామాన్యునిగ జూచిరి. కావున నీవతనినిపుడు నాసన్నిధికి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గొనివచ్చి గౌరవముతో బ్రహ్మరథముబట్టించి బహూకరించి పంపు మని యాజ్ఞనీయగా మహంతు తక్షణమే మేలుగాంచి వెతికించి యా మహనీయుని రప్పించి తానును పరివారముతో కవిని గిరిపైకిగొంపోయి మహా వైభవముతో నుత్సవము చేసి గౌరవించి తగు బహుమానములతో నంపెను. కర్ణాకర్ణిగా నీవృత్తాంతమును కాళహస్తి ప్రభువగు శ్రీ రాజా దామరకుమార వెంకటప్పనాయనిం వారువిని మిక్కిలి సంతసించి యిట్టి గౌరవము తన సంస్థానకవికి జరుగుట తనకును గౌరవాతిశయ మని యెంచి కవిని రప్పించి రామాయణ గ్రంథమును చదివించి విని యీవృత్తాంతము తనకంతకు పూర్వము కవి చెప్పనందులకు విచారపడి కవిని మిగుల సన్మానించి కవిచేయు శ్రీరామోత్సవాదులకై రామానుజ పల్లెయు, వీరిభక్తికై కృష్ణంపల్లెయు నను రెండు గ్రామములు శాలివా హనశక 1682 /క్రీ.1760/ ప్రమాది సం శ్రావణ బహుళ అష్టమిన ధారవోసియిచ్చిరి.[3]

ఈగాథను పురస్కరించుకొని ముద్దులపల్లి గురుబ్రహ్మశర్మగారు కవినిట్లు స్తుతించుచున్నారు.

సీ. మెప్పించితివి కదా మృదులకావ్య మొసంగి
    తిరుపతి వెంకటేశ్వరుని మొదల
పట్టించితివి కదా బ్రహ్మరథంబును
    వేంకటేశునననుజ్ఞ గొంకులేక
గడియించితివి కదా గ్రామముల్ రెండు శ్రీ
    కాళహస్తి నృపాలు గౌరవమున
వెలయించితివి కదా కలకాలమురహింప
    మహిత సీతారామ మందిరంబు

తే. గి. రామకథగా కృతిజేసి రక్తి వెలయ
నిలను గల్పించితివి కదా పలువురైన
గాయకాళికి జీవనోపాయ మొకటి
కలితపుణ్య సుబ్రహ్మణ్య కవివరేణ్య!

3. ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచిక 19.5.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'నమశ్శివాయతే' అను శివస్తోత్రి కీర్తనముతో ఈకవి తన కీర్తనల నారంభించినాడు. ఆవెనుక రామకథను శివుడు పార్వతిని సంబోధించిచెప్పును. ఈకీర్తనలలో, ఆసంబోధనలలో శివుడు గౌరికి వాడిన విశేషణములు రమ్యమయినవి.

నీసీలవేణీ!, వినుతగుణాశ్రేణి, వీణావాదనాభినయితమస్తకా, శృంగారానంతకల్యాణవతీ, విలసత్కరాంచిత పుస్తకా, సంగీతభారతీ, విమలయోగిమానససంచారిణీ, రమాదత్త కర్పూరవీటి, వినుతాంచిత గుణపేటి, శచిసందర్శిత మణిదర్పణా, సారవచనా రచనావిశారదా, సారదయాధురీణ సంగీత విద్యాప్రవీణా! అలినీలకుటిలాలకానిస్తుల కస్తూరి కాలంకృతఫాలఫలకా, కామలీలా కార్ముకవిజయ భ్రూలితా, నీరేజపాణి, కోమలారుణ పల్లవపాణి, దళత్కంజదళమంజులనేత్రా, పల్లవమృదుచరణా, వితరణగుణాభరణా, రజతాచలసదనా, పరిహసిత వినిందితారవిందచంద్రవదనా, కుందబృంద సుందరరదనా, సుకుమారీ, సుగుణాన్వితా, చికురనిందితాళీ! మున్నగునవి పెక్కులుగలవు.

కీర్తనలుగా వ్రాసినను ఈకవి మనోహరములగు వర్ణనలను పెక్కింటిని గావించెను. శ్రీరాముని పిలుచుతీరు -

'చిన్నారిబొజ్జలోనన్ను, గన్నవాడా నాపాలిటి
పెన్నిధానమరారా! ఓరి నాచిన్న
అన్నబూచి వచ్చెరారా! పరుగెత్తవల
దన్న నాతో నలుగవేరా! పాటబాడుచు
నిన్నులాలియూచే రారా, లాలబోసేను
మన్నుచేతనంటవద్దువెన్న బెట్టేననుచు!'

రూపచిత్రణమును కూడ ఈకవి కీర్తనలో గావించినాడు. మంథరనుగూర్చి - 'కొమరారుకైకనగదాని యొకతె, కుంటిది గూనిది, గుజ్జురూపుది, మిడిగ్రుడ్లు ముడిబొమలు డొంకుమైగలది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యయోధ్యలోను రమణులకు, నవ్వులాటది మంథరయను కుమతి యొక్కతె గలదు.'

'అంభోజిన్యాః శిశిరసరసం
కాసరీవచ్ఛపంభః
కైకేయ్యాస్ హృదయమదయం
మంథరాసిర్మమమంథా'

తామరపువ్వులుగల శిశిరసరస్సును దున్నపోతువలె కైకేయిమనస్సును మంథర కలుషితమగునట్లు మధించెనని

భోజుడు ఈకవి అమెరికృతరూపమును వివరించి కుమతి అను విశేషణమొకటి తగిలించినాడు.

ఈకవికి శబ్దాలంకారములపై మోజుహెచ్చు. ఆ మోజులో నొకొక్కమారు అర్ధగాంభీర్యమును గమనింపకయు సీతనిరచనసాగును రాముడు విల్లువిరుచుటను గూర్చి - 'బెండువంటివిల్లు నడిమికిరెండు చేసిపెల్లు' అని 'రెండు' కోసమై విల్లును బెండుతోపోల్చినాడు. ఈ న్యూనోపమ సారస్యమును చెఱచినది.

రామసంబంధ సంకీర్తన సారస్వతములో 'శ్రీరామశబ్దం' అను ప్రక్రియా విశేషమొకటి ప్రస్తావింపదగినది. 'శబ్దమ్' ను గురించి ఆంధ్రవాగ్గేయకారులు అను గ్రంథమున నిట్లుకలదు.

'భళీభళిరాసలాం, ధిస్సాం, పరాకు మొదలగు హెచ్చరికమాటలతో, లోకవృత్తముతో కలిసి, తాళానుగతముగా నేర్పరచిన జతులతో స్వల్ప సాహిత్యముతో కూడినరచన శబ్దము. వీటిని ఆలయములలో దేవతాసేవయందు రాజాస్థానములలో రాజు కొలువుదీర్చియున్నపుడు వేల్పునుగాని, రాజునుగాని, బిరుదావళి, రంగఘోషయిశోగీతి యిత్యాదులతో స్తుతించి నృత్యగానాదులతో అభినయించి నర్తకీమణులుగాని, విద్వాంసులుగాని ప్రదర్శించెడివారు.'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈపద్ధతిలో వ్రాయబడిన 'శ్రీరామ సిమాదిశబ్దము' నకుదాహర

ణము.

'తక్కిణం తరితరికుధింకుతు తాకితకతకధింకుతకిం

....

సారెసారెకు కాశీనాధుడు సన్నుతించె

నీరజాక్షావినవయా, నీరతపములు మిగులజేసిన

ఘోరరావణ, కుంభకర్ణాదుల జయించిన రామువరా

కీర్తియనెడి తీగెలమేరువయ్యె

చెట్టుపై యిట్టట్టు కదలక చుట్టుకొన్నది తీగవిడిచి

తాకిణం తరితయొకుయొంతరి

మేఘమండలమనే పందిరిమీద తారాగణముతెల్లని

పువ్వులాయెర, విదియచంద్రుడు

పిందెఆయెను, పిందెకాయై, నాటినాటికి పండుపండిన

పండురీతిని నిండుపున్నమ వెన్నెలాయెర మాన్యధీరా

... . రవికులాంబుధిసోమదశరథరామ

చంద్రభళిరమేలు

శాబాసు సలాములే...............'

వెన్నెల, కీర్తి, చంద్రుడు వీనితోడి యీవర్ణనము మనోహరము

శ్రీరామాయణ గుమ్మికిపాట యనునది కూడ ఇట్టి ప్రక్రియా

విశేషమే. క్రీడాచాపల్యమును, భక్తిపారమ్యమును మేళవింపునొందుట

ఇచటి వైశిష్ట్యము.

ఉసీవిరాగములో కేశవుడనుకవి దీనిని రచించినాడు.

'ఆడుదమా గుమ్మి యాడుదమా మంచికోడెకత్తియలెల్లగూడు

దమా, పాడిమీఅగ పాటపాడుదమా, భక్తి పీడగ రాముని వేడుదమా'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దశరథనృపతికి బుట్టినాడే, యాకుశికసుతుని వెంటబట్టినాడే నిశాచరుల వెళ్ళగొట్టినాడే తపసినెలతశాపముబోగొట్టినాడే!

మిథిలానగరి ప్రవేశించినాడే, ఋషులుమెచ్చ శివునివిల్లుద్రుంచినాడే, పృథివీసుతను వరియించినాడే, చాలపృథుతర కీర్తులను గాంచినాడే,

పరశురాముని భంగపరచినాడే, తనపడతి గూడి సిరుల మించినాడే గురువాక్య మంగీకరించినాడే, నియతిగురుత రాటవుల కేతెంచినాడే

శృంగిబేరము బొడగాంచినాడే యటరంగుగ జడలు ధరియించినాడే పొంగు విరాధుని దునిమించినాడే శరభంగుని భక్తిదర్శించినాడే

పంచవటిని బ్రవేశించినాడే, శూర్పణఖ ముక్కుచెవులు దునిమించినాడే, కంచుతేదుల వారిదునిమించినాడే, మాయకాంచనమృగము నడంచినాడే.

జనకజ వెదకుచువచ్చినాడే, ఖగజాతిరాజున కన్నియిచ్చినాడే, యొనరశబరి పూజమెచ్చినాడే పంపావనరాశి వనమునజొచ్చినాడే

హనుమంతుజూచి భాషించినాడే వాలినని గూల్చి యినజుబోషించినాడే వనచరులదెసలకు బంచినాడే, తనవనిత సేమమాలించినాడే.

వనరాశి వేగగ్రమియించినాడే, లంకవనచరులలో నాక్రమించినాడె, దనుజులపై విక్రమించినాడె, యల్ల దశకంధరుని విదళించినాడె.

సతిపుష్పకముపై నుంచినాడె, సహచరులతో రథమారోహించినాడె, యతివేగ బురికి నేతెంచినాడె, వశిష్ఠాదుల సమ్మతిగాంచినాడె.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పట్టాభిషేకుడై మీరినాడె, భక్తపాలనకళలనెంపారినాడె, బెట్టిన దుష్టుగీలినాడె, రాజ నియతిదప్పక గడిదేరినాడె.

అమ్మన బోత్రిలుర్విగాంచినాడె, కేశవాఖ్యుడై ఖ్యాతినిదేలినాడె, రమ్మనిపిలువగ జాలినాడె విజయరాఘవాఖ్యదాసునేలినాడె, ఆడుదమా॥
గుమ్మియాడుదమా!

ఇది గుమ్మిపాట. గుమ్మిపాటయేగాక గొబ్బిపాటగాకూడ రామ కథ రచింపబడినది. శ్రీపంచవటి వేంకటరామయ్యగారు 1909 సం.న మూడవకూర్పుగా ఈ గొబ్బిపాటను ప్రకటించిరి.

ఇట్లు తెనుగున రామసంబంధి సంకీర్తన సారస్వతము తామర తంపరగ నున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాటకములు - రామాయణము

సంస్కృతవాఙ్మయ రామనాటకములు

ఆంధ్రీకరింపబడిన నాటకములు

ప్రతిమ; అభిషేకము - భాసుడు

కుందమాల - దిఙ్నాగుడు

మహావీరచరిత్ర; ఉత్తరరామచరిత్ర - భవభూతి

అనర్ఘరాఘవము - మురారి

ప్రసన్నరాఘవము - జయదేవుడు

ఆశ్చర్యచూడామణి - శక్తిభద్రుడు

జానకీపరిణయము - రామభద్రసోమయాజి

బాలరామాయణము - రాజశేఖరుడు

ఉన్మత్త రాఘవము - భాస్కరుడు

ఉన్మత్తరాఘవము - విరూపాక్షుడు

దూతాంగదము - సుభటుడు

సమీక్ష

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామాయణము - నాటకములు

బహుళ సంస్కృతోక్తిమయ ప్రపంచమున రూపకశాఖ క్రీస్తుకు పూర్వమే రూపొందినది.

'వాల్మీకి వైభవ నిదర్శన మాదికావ్యం
రంగేనిదర్శితమయం సురసంచకార'[1]

అను సూక్తికి తార్కాణమై రామాయణమును రంగస్థలమున ప్రజలకు ప్రదర్శితమగునట్లు చేసిన ప్రాక్తన నాటకకర్త భాసుడు.

భాసుని భాసమాన రామనాటకములు మూడు. అవి 1. యజ్ఞ ఫలము, 2. ప్రతిమ, 3. అభిషేకము.

మొదటిది యజ్ఞఫల నాటకము. ఇందు మూడు యజ్ఞములు' దశరథుని పుత్రకామేష్టిఫలముగా శ్రీరామజననము, విశ్వామిత్రుని యజ్ఞఫలముగా శ్రీరామునకు దివ్యాస్త్రలాభము, జనకుని యజ్ఞఫలముగా రామునకు సీతతో వివాహము ఆయా ఫలోదయాంతములయిన యజ్ఞముల అవలంబనమున నడచిన గాథ నివేదితమయినది. బాలకాండమున ప్రధానకథ యిట్లు నాటకీకరింపబడినది. ఇది భాసునిదికాదని పండితలోకము నిర్ణయించినది. కాగా ప్రతిమ మొదటిది. ఇందు శ్రీరాముని పట్టాభిషేకభంగ మాదిగాగల అయోధ్యాకాండకథయు సీతాపహరణము మున్నగు అరణ్యకాండ కథయు వివరింపబడి రావణ సంహారము సూచింపబడినది.

ఇక యభిషేకము. ఇందు సుగ్రీవపట్టాభిషేకము, విభీషణ పట్టాభిషేకము, శ్రీరామపట్టాభిషేకము వివరింపబడినవి. కిష్కింధ, సుందర, యుద్ధకాండములయందలి కథ నాటకీకరింపబడినది.

---

1. సముద్రగుప్త విక్రమాంకుడు - కృష్ణచరిత్ర ప్రస్తావిత శ్లోకము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాసుడిట్లు రామాయణమునంతయు నీనాటకములలో చెప్పెను. ఈమూడు నాటకములను రామకథాసంబంధులయ్యు నామములలో మాత్రము అట్టి సంబంధమును సూచింపలేదు.

భాసుడిట్లు పూర్వరామాయణగాథను నాటకీకరింప నుత్తరకాలమున డిఙ్నాగుడు కుందమాలయను పేర ఉత్తరరామాయణమును నాటకముగ వ్రాసెను. సుఖప్రసవనగుచో గంగకు ప్రతిదినము మల్లెపూదండను సమర్పింతునని మ్రొక్కిన సీత మొక్కునుబట్టి యేర్పడిననామము కుందమాల.

రామాయణపూర్వోత్తరభాగ కథాంశములను రూపకానుగుణముగ రసపోషకముగ నొక్కచేతిమీదుగా సంస్కృతమున తొలుదొల్త చిత్రించిన కీర్తి భవభూతిది. ఈతని మహావీరచరిత్ర పూర్వరామాయణగాథను ఉత్తరరామచరిత్ర ఉత్తరరామాయణగాథను చెప్పినవి.

రాజశేఖరుని బాలరామాయణము, మురారి అనర్ఘరాఘవము, జయదేవుని ప్రసన్నరాఘవము, దామోదరుని హనుమన్నాటకము, మధుసూదనుని మహానాటకము,[2] పూర్వరామాయణగాథను నాటకరూపమున చెప్పినవానిలో ప్రసిద్ధములు.

రామకథను విలక్షణప్రతిభతో. అన్భుతావహసన్నివేశములతో చెప్పిన నాటకములలో శక్తిభద్రుని ఆశ్చర్యచూడామణి మొదటిది. ఆవెనుక మహాదేవుని అద్భుతదర్పణము, రామభద్రుని జానకీపరిణయము పేర్కొనదగినవి.

భాస్కరుని ఉన్మత్తరాఘవమొకటి యేకాంకికయు నిట్టి యాశ్చర్యజనక కథావృత్తము కలదే.

2. హనుమన్నాటకము, మహానాటకము నొకటేయని యొకవాదము రెండును భిన్నములని మఱొక వాదము కలదు. మొదటివాదముకంటె రెండవవాదము సమంజసముగ కన్పట్టుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇవిగాక సుభటుని దూతాంగదము మొదలగు ఛాయానాటకములు మరికొన్ని కలవు.

ఈ పై నాటకములన్నియు లబ్ధములై ముద్రితములై ప్రచారమున నున్నవి

పరిశోధకులు అలంకారశాస్త్రగ్రంథములను ఉదాహరణాత్మక సంకలగ్రంథములను నవలోడించి మరిన్ని నాటకముల నామములను తెలుపగలిగినారు.[3]

ఆనాటకముల యుపలబ్ధిలేదు. నామములు తెలిసినను నన్నిటికి నాయాకర్తల నామములయిన తెలియుటలేదు. అయానామములను బట్టి కథాఘట్టము లొకవిధముగా నూహింపనగుచున్నది. లభ్యమైన యొకటి రెండు శ్లోకములను నాటక నామములను, నాటక కర్తలను బట్టియే యీనాటకములలో కొన్ని దృష్టృశోతృపరితృజనములను రసమయులనుగా చేయగల రచనావిన్యాసము కలవిగా పోల్చుకొననగును.

కర్త తెలిసిన అలభ్యనాటకములు :

యశోవర్మ	-	రామాభ్యుదయము
మాయురాజు	-	ఉదాత్తరాఘవము
క్షీరస్వామి	-	అభినవరాఘవము
రామచంద్రుడు	-	రఘువిలాసము
క్షేమేంద్రుడు	-	కనకజానకి
భీముడు	-	స్వప్నదశాననము

కర్తపేరు తెలియని అలభ్యనాటకములు :

ఛలితరామము, కృత్యారావణ, మాయాపుష్పకమ్, జానకీరాఘవమ్, రాఘవాభ్యుదయమ్, రామానందమ్, రాఘవానందమ్,

3 'Some lost Rama plays' by Dr. Raghava.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అభిజాతజానకి మారీచవధిశ. రామవిక్రమము, అయోధ్యాంకము మున్నగు రామసంబంధి నాటకములు పెక్కుగలవు

సంస్కృతమున రామసంబంధి నాటకవాఙ్మయ మింతగా పుష్పించి ఫలించినది

కాని తెలుగునాట నాటకవాఙ్మయము మొన్నమొన్నటివరకు పల్లవించనేలేదు

1060 ప్రాంతమున నన్నయభట్టారకుడు ఆంధ్రవాఙ్మయము నకు శ్రీకారము చుట్టెను అనాటినుండియు ఆంధ్రవాఙ్మయము దిన దినప్రవర్ధమానమగుచునే యున్నది. సంస్కృతవాఙ్మయము నందలి భారత రామాయణాది గ్రంథానువాదములు, పురాణానువాదములు తెలుగునాట విచ్చలవిడిగా పెచ్చరిల్లినవి. ఆ యనువాదము లన్నియు కావ్యరూపముననే జరిగినవి.

సంస్కృతసారస్వతమునగల వివిధప్రక్రియలను ఆంధ్రకవులు చేకొనుచువచ్చిరి. ఆ సారస్వతమున 'నాటకాంతంహి సాహిత్యమ్, కావ్యేషు నాటకమ్మరమ్యమ్' ఇత్యాదిగా కీర్తిగాంచిన నాటకములు మాత్రమాంధ్రకవులచేతిలో నాటకరూపానువాదము నందలేదు. నాట కము నందలి కథారీతికి ముగ్ధులై పినవీరన, నందిమల్లయ్య ఘంట సింగనాదులు నాటకములను ప్రబంధీకరించిరేగాని నాటకములను నాటకముగ ననువదింపరైరి. మురారి అనర్ఘ రాఘవమును బిజ్జల తిమ్మ భూపాలుడు ప్రబంధీకరించెను. నాటకానువాదమే గాదు తెనుగున స్వతంత్ర నాటకరచనయు చేసిరికారు. ప్రబంధరూపమును మాత్రమే సంతరించుకొన్నవి. అపద్ధతినే మురారి అనర్ఘరాఘవమును బిజ్జల తిమ్మభూపాలుడు ప్రబంధరూపమున ఆంధ్రీకరించెను. ఆధునిక యుగమున తెలుగునాటక వికాసముతోపాటు రామనాటకములు పెక్కులు నాటకరూపమున ననువదింపబడినవి. అందు ప్రథమతః

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంధ్రీకరింపబడిన రామనాటకము కొక్కొండ వేంకటరత్నంపంతులు గారి ప్రసన్నరాఘవము.

సంస్కృతనాటకముల పుట్టువునబట్టి భాస నాటకములు మొదటివి.

సంస్కృతసారస్వతమున నాటకరచనమునకు ప్రథమాచార్యుడు భాసుడు. నాటకరచనమున ప్రథమాచార్యుడేగాక, భాసుడు ప్రథిత యశుడుగూడ ననవచ్చును నాటకకర్తగా భాసుని ప్రతిభ అప్రతి మానమైనది.

నాటకరచనమునకు సన్నివేశకల్పనము జీవగఱ్ఱ. సన్నివేశ కల్పనమున భాసునకు భాసుడేసాటి యనిపించునట్టి సన్నివేశము లీతని నాటకముల పెక్కుగలవు. భారత భాగవత రామాయణముల కథలను భాసుడు నాటకీకరింప నెంచెను ఆయాగ్రంథములలోని కథ నంతను చెప్పుట భాసుని పద్ధతికాదు. అభిలాషయుగాదు. ఏకదేశమగు కథాభాగమును గైకొని స్వీయప్రతిభతో సన్నివేశ కల్పనలతో, స్వతంత్రమగు పాత్రపోషణలతో నాటకరచన గావించినాడు భాసుడు. భాసుని రామకథాసంబంధి నాటకములురెండు. ప్రతిమ, అభిషేకము. ప్రతిమయందు అయోధ్యారణ్యకాండలకథ ప్రధానముగ వర్ణింపబడి నాటకము పట్టాభిషేకముతో ముగియును. అభిషేకము కిష్కింధ, సుందర, యుద్ధకాండల కథావివరములతో రచింపబడిన నాటకము. భాసుడు బాలకాండకథను నాటకీకరింపలేదు. ఇటీవలికాలమున భాసుని రచనమని 'యజ్ఞఫలము' అను నాటకము నొకదానిని ప్రకటించిరి. ఇందు రామాదుల జననవిషయము, సీతారామకల్యాణము వర్ణింపబడి నవి. ఇది భాసుడు పూర్వరామాయణమునంతయు నాటకముగ వ్రాసె ననిపించుటకు ఆధునిక సంస్కృతపండితుడొకడు తానే యజ్ఞఫల నాటకమును వ్రాసి ముద్రించెననియు విమర్శకలోకమున తెలియ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వచ్చుచున్నది కావున యజ్ఞఫలము భాసుని రచనముగా నంగీకరింప నవసరములేదు.

ఇక మిగిలిన ప్రతిమ, అభిషేకములలో ప్రతిమదే ప్రథమ స్థానము. ప్రతిమ భాసుని ప్రతిభ.

భాసుని సన్నివేశచాతురికి, అనల్పకల్పనాచాతురికి ప్రతిమా నాటక మాటపట్టు.

ప్రథమాంకమున వల్కల ధారణము, తృతీయాంకమున ప్రతిమాదర్శనము, పంచమాంకమున కాంచనపార్శ్వమృగముతోడి శ్రాద్ధ కల్పనము, ఈ నాటకమున పూర్తిగ నూతన విషయములు.

వాల్మీకిరామాయణమున అరణ్యవాసమును ఆదేశించిన కైకయే సీతారాములకు నారచీరలను దెచ్చియిచ్చినట్లు కలదు. భాసుని నాటకమున ఈనారచీరలు నాటకీయతను నింపుకొనివచ్చినది. ప్రథమాంకమున అవదాతిక యను పరిచారిక నాటకశాలనుండి వల్కలములను నవ్వులాటకు తీసికొనివచ్చును. నాటక రంగాలంకరణలో మిగిలియున్న అశోకపుచిగురులను అవదాతిక రేవమ్మగారిని అడిగినది. ఆమె యీయ నందున ఈనారచీరను నవ్వులాటకు తెచ్చుచు సీతయెదుటపడినది. కాని ముఖమున తప్పుచేసితినేమోయను భయముండుటచే వెలవెలబోయి నది సీతకు కానరాకుండ ఎడమచేతితో నారచీరను దాచబోయినది. సీత విషయమును గ్రహించినది. నవ్వులాటకైన నట్టిపని కూడదు. ఇచ్చివేయుము. ఇచ్చివేయుము అని తొందరచేసినది అవదాతిక చిత్తమని వెళ్ళనుండగా సీతకు ఆనారచీరలు ధరించవలయుననెడికోరిక గలిగినది. నిరంతరము పట్టుచీరలు ధరించు సీతకు ఆనారచీరలో తానెట్లుందునో యను అభిలాష జనించుట అసహజముగాదు.

సీత వల్కలములను ముచ్చటపడి ధరించినది. ఆసమయమునకే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీరాముని పట్టాభిషేకవార్తను చేటి యొకతె తెచ్చినది. పతిదేవునకు మహారాజు స్వయముగ నభిషేకించుచున్నాడను శుభవార్తను విని సీత పట్టరాని యానందముతో తనసర్వాభరణములను దీసి వార్తతెచ్చినచేటి కిచ్చివేసినది. అది సహజమేకదా! ఈసన్నివేశ కల్పనము సీతకు అరణ్యవాసమునకు యోగ్యమగు వేషమును చిత్రముగ వేసినది. సీత కిట్లు యాదృచ్ఛికముగ నేర్పడినదీ వేషము. ఆతరువాత రాముడు గూడ వల్కలములు ధరించవలయునుకదా! అప్పట్టున భాసుని ప్రతిభ బహుధాప్రసరించినది. రామునకు కైక వరములు, దశరథుని దుఃఖము, తనవనవాసము తెలిసినది. ఇక అరణ్యవాసమున కేగ వలయుననియు, పట్టాభిషేకమాగిన దనియు సీతకు చెప్పుచున్నాడు. ఆసమయమునకు నాటకరంగాలంకారిణి అవదాతిక పాతవల్కలముల చించుకొనివచ్చినదనియు, అవసరమగునెడ నివిగో క్రొత్తవి. వీని నుపయోగింపుడని మఱికొన్ని వల్కలముల నంపినది. రేవమ్మగారికి పట్టాభిషేక మాగినవిషయము తెలియనే తెలియదు. ఆమె అవదాతిక అవసరముతో సీతాదేవి అంతఃపురములో నేమైన నాటకమాడుటకు వల్కలములను తీసికొని పోయినదనుకొన్నది. మఱి కొన్నిటిని క్రొత్తవానిని పంపినది. ఇవి శ్రీరామునకు అక్కఱకు వచ్చినవి. అవదాతిక చిన్నచీరకు సరిపడు ముక్కను చించి తెచ్చినది. రేవమ్మగారు క్రొత్తతాను నంపినది. అది రామలక్ష్మణులు ధరించుటకు వలసినంత యున్నది. ఇట్లు చిన్నవిషయములయందుకూడ గంభీరమగు నాటకీయతను రంగరించుకొన్నదీ ఘట్టము. సీత నగలు ధరించుటో, మానుటో అను విషయమున రశరథుని సమక్షమున వసిష్ఠుడు, సుమంత్రుడు, కైక మున్నగువారు తీవ్రముగ చర్చించునటుల వాల్మీకి రామాయణమున గలదు. కాని భాసు డావిషయములనెల్ల ఔచిత్య మెఱయ ప్రియుని పట్టాభిషేకవార్త తెలిపిన చేటికి ఆ ఆభరణముల నిచ్చినట్లు కల్పనము చేసి సహజరమ్యముగ తీర్చినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సన్నివేశకల్పనమున భాసుని ప్రతిభకు పట్టుగొమ్మనది ప్రతిమాగృహకల్పనము

వల్కలధారణము ఏదియో పద్ధతిలో రామాయణమునను న్నది. కాని ప్రతిమాగృహము పూర్తి క్రొత్తది. ప్రతిమాగృహనిర్మాణము భాసుని నిర్మాణమే. తృతీయాంకమునకు ప్రతిమాగృహమే రంగస్థలము. నాటకనామధేయమును ప్రతిమయే. ఈ నామమును విని యెవ్వరును నిది రామాయణనాటకమని యూహింపలేరు. నాటకములకు నామమిడుటయందును భాసునికి భాసుడేసాటి.

ప్రతిమాగృహమున స్వర్గస్థులైన ఇక్ష్వాకువంశజుల ప్రతిమలుండును. దేవాలయశోభతో నాగృహమండప మొప్పుచుండును. భరతుడు మేనమామగారింట నుండును. తండ్రికేదో యించుక యస్వస్థతగ నున్నదని యయోధ్యకేగి తల్లిదండ్రులకు నమస్కరించవలయుననియు, అన్నదమ్ములతోకూడి యానందించుదునని భృత్యులెల్లరు తనను ఒడ్డుపొడుగైతి వందురనియు, సౌమిత్రి, కేకయ దేశమున తన కలవడిన వేషభాషల నపహసించుననియు సూతునితో ననుచు ప్రయాణము చేయుచుండెను. సూతునకు మనస్సు చివుక్కుమన్నది భరతుని ఉత్సాహమునకు భిన్నముగురీతిలో మన్న అయోధ్యనిట్లు తలచికొనినాడు. అవార్తలను తానెట్లు చెప్పుటయని భీతిల్లినాడు.

'తండ్రిగారి వపుఃపరిత్యాగ మెకటి
తల్లియైశ్వర్యలౌభ్య వృత్తాంతమొకటి
అన్నవనవాసమొక్కటి యక్కటకట!
ముప్పులివి మూడు నేనెట్లు చెప్పగలను?

/వేటూరి ప్రభాకరశాస్త్రిగారి యనువాదము/

చిరకాలమునకు తలిదండ్రులను రామాదులను కాంతునను నత్యుత్సాహముతో వచ్చిన భరతున కొక్కసారి తండ్రి మరణము,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తల్లి యైశ్వర్య లోభము, సోదరుల అరణ్యవాసము - ఈమూడు ముప్పు, నెఱిగించినచో నాపితృభక్తుని, భ్రాతృప్రియుని హృదయము వ్రక్కలు గాక మానదు. మఱి యెఱిగించకుండుట యెట్లు? ఇట్టి క్లిష్టపరిస్థితి నెదుర్కొనుటయందు భాసుని 'ప్రతిమ', ప్రతిభ బయటుపడినవి.

అయోధ్యానగరము సమీపించిన భరతుని వసిష్ఠుడు ముహూర్తము మంచిది కాదుగావున ఘడియసేపు ఊరివెలుపలనే నిలువమని కబురువెట్టెను. గురువచనమును మీఱని భరతుడట్లేయని రథముదిగి యిటునటు తిలకించుచుండగ దేవాలయశోభతోనున్న ప్రతిమాగృహము కంటబడినది. లోనికేగి భరతుడచ్చటి ప్రతిమల శిల్పసంపదకు ముగ్ధుడై నమస్కరించెను, ఆసమయమున ప్రతిమాగృహపాలకుడు భోజనమునకు పోయివచ్చిన దేవకులికుడు భరతుని ప్రతిమలకు మ్రొక్కవలదని నివారించెను. భరతుడు కారణమడుగగా ఇది దేవతా విగ్రహములు కావు. దేవతలను తలపుతో బ్రాహ్మణజనము నమస్కరించుట తగదని నివారించితిని. ఈప్రతిమలు క్షత్రియులవి యని సమాధానమిచ్చెను.

ఈసమాధానమునుబట్టి దేవలికుడు భరతుడు బ్రాహ్మణుడని భావించినట్లు స్పష్టమగుచున్నది. అట్లు పొరపడుటలో భాసుడు పెద్ద ప్రయోజనమును సాధించినాడు. తండ్రి మరణవార్త తనయునకు చెప్పుట దుష్కరముగాని దశరథుని మరణవార్త ప్రతిమాగృహము జూడవచ్చిన బాటసారిగా నెంచి భరతునికి చెప్పుట కష్టముకాదుకదా! అప్రయోజనమిటు సాధితమయినది. ఈప్రతిమలు క్షత్రియుల వనుట తోడనే భరతుడు ఏక్షత్రియులవని ప్రశ్నించినాడు. ఇక్ష్వాకులవని సమాధానము విని అయోధ్యాధీశ్వరులను నానందముతో వీరెవరో తెలుపుమని దేవలికుని వేడును. దేవలికుడు వరుసగా దిలీపుడు, రఘువు, అజుడుప్రతిమలను విశేషణపూర్వకముగ జూపును. దేవకులికుడు మఱల - దిలీపులు, వీరు రఘువులు, వీరజులుయన, భరతుడు దిలీప, రఘు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజుల ముగ్గురనుగూర్చియే యడుగుచు దశరథుని ప్రతిమనుగూర్చి ప్రశ్నింపక బ్రతికియున్నవారి ప్రతిమలగూడ నిలుపుదురా? యని యడుగను నిలపరనుచు దేవకులికుడు అప్పుడు -

గీ. అయ్యా! స్త్రీశుల్కమునకునై నవనిభరము
తోడఁ బ్రాణమ్ములను గూడ వీడుకొనియె
నెవ్వఁడట్టి దశరథమహీతలేంద్రు
ప్రతిమ దీని ప్రశ్నింపవు కతమదేమి?

దశరథునిగూర్చి యడుగవేమని దశరథుని వృత్తాంతముతో గూర్చి యడిగినాడు దేవకులికుడు భరతునకు విషయమంతయు తెలిసినది. నాయనా! యనుచు మూర్ఛల్లి కొంతసడికి ఆర్యా! యనుచు లేచును. ఆర్యా! యను సంబోధనము ఇక్ష్వాకువంశ్యుల పిలుపుగదా! వీరు కైకేయి పుత్రులగు భరతులా యని దేవకులికుడు సందేహపడగా భరతుడు అగుననును.

దశరథుని మరణము, సీతారామలక్ష్మణుల అరణ్యవాసము కూడ దేవకులికుడు భరతున కెఱింగించును.

భరతునకు నగరమున ప్రవేశించుటతోడనే యీవిషయముల నెఱింగించినయెడల నాతని మనస్సు మఱిగిపోయెడిని ఒక్కమాఱుగ నన్ని దుర్వార్తల నందించిన మనిషి జీవించుటయు కష్టము. కరుణ రసఘట్టమును తీర్చిదిద్దుటలో భాసకవి నేర్పు కడుగొప్పది. ఆవార్తల నెఱిగించుటకు భరతుని ప్రతిమాగృహమున ప్రవేశపెట్టినాడు. మరణించిన ఇక్ష్వాకువంశమహనీయులగూర్చి వినుచు నట్టివారికిఃకూడ మరణము తప్పలేదను కొనుచు భరతుడించుక మానసికవ్యథ ననుభవించుచుతఱి మనస్సు దుఃఖమార్గానువర్తియైన సమయమున దశరథుని ప్రతిమను జూపి విషయమును చెప్పక చెప్పినాడు. దేవకులికునకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆప్రశ్నించునది భరతుడని తెలియదు. కౌతూహలముతో నెవ్వరో ప్రశ్నించుచుండిరనుకొని విషయమును సామాన్యముగ చెప్పెను. చెప్పిన దేవకులికునకు అది వినిన భరతునకు ఆ సమయమున ఆ పర భయంకరమను భావము కలుగదు. భాసుని కరుణరసపోషణకిది పరమావధి ప్రతిమా గృహకల్పన మిట్లు పరమప్రయోజనకారియై ప్రసిద్ధి బడసినది.

భాసుని సన్నివేశకల్పనములో మూడవది కాంచనపార్శ్వమృగ వృత్తాంతము.

వాల్మీకిరామాయణమున సీతకోరికపై రాముడు బంగారులేడికై వెడలియున్నట్లు గలదు. అటుమాయలేడి మారీచుడు. భాసుని నాటకమున మారీచ సంబంధము లేదు.

రాముడు దశరథునకు శ్రాద్ధమిడుటకై చింతించు సమయమున రావణుడు బ్రాహ్మణవేషధారియై రాముని పర్ణశాల కేతెంచెను తాను శ్రాద్ధకల్పనమును నధ్యయనము చేసిన పండితుడ ననెను. శ్రాద్ధ విషయమైన సంభాషణమున మృగములలో కాంచనపార్శ్వ మృగము ముఖ్యమనియు నది యలభ్యముగావున గోఘనో, ఖడ్గమృగ మునో నుపయోగించవచ్చుననియు రావణుడు పల్కెను. రాముడు ధనువుతోడనో, తపముతోడనో అమృగమును సాధింతునని ధృడముగ బల్కెను. అంతలో నొక మృగము మెఱుపువలె మెఱసి యటుగా పోవును. అది తన యదృష్టమని తలచి రాముడు సీతనుపిల్చి లక్ష్మణున కీవిషయము తెల్పుము. మృగమును దెమ్మనుమనుము. అనగా సీత లక్ష్మణుని మీరు కులపతులకు స్వాగతమీయ నంపియున్నారు గద! యని సమాధాన మిచ్చుటతో అయిన నేనే వెడలెదననియు, స్వామిని సేవింపుమనియు పలికి వెడలిపోవును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
ఈకల్పనవలన భాసుడు మూడు ప్రయోజనములను సాధించినాడు.

సీతమాటపై ఆడదాని కోరిక చెల్లించుటకై ముందువెనుకలాలోచింపక రాముడు మాయలేడివెనుక వెడలుట అవివేక మనిపించునట్టిది. అట్టి యవివేకమున కిట తావులేదు. పితృశ్రాద్ధమునకై మృగమునుబట్టి తెచ్చుటకు రాముడు వెడలెనని వర్ణించుటలో రాముని పితృభక్తి మఱింతగా ప్రతిభాసించినది హా! లక్ష్మణా! హా! సీతా! యని మారీచు డఱచిన యఱపులవిని అన్నను రక్షించుట కేగుటకు సన్నద్ధుడగుటలేదని వాల్మీకి సీత లక్ష్మణుని యతిగా దూలనాడినది. సీత లక్ష్మణు నట్లు దూలనాడుట ఔచితీదూరము. సీతాదేవి శీలమున కది తీరని కళంకము. అట్టి శీలభంగమున కవకాశము లేకుండ ముని ప్రవేశించునప్పటికే లక్ష్మణుడు కులపతుల నెదుర్కొనుట కేగియుండెనను కల్పనము కల్పింపబడనవి. సీతనోట నట్టిమాటలు రానవసరము లేకపోయినది.

మూడవది భాసుడు రామరావణుల నొకేపరి రంగస్థలమున ప్రవేశపెట్టగలుగుట. మఱియే యితర రామాయణ కర్తలనుకూర్పని సన్నివేశమది. అది యుద్ధరంగమున నగుచో భాసుని ప్రత్యేకతయే లేదు. సీతాపహరణమునకు మున్నే రామరావణు లిరువురు ప్రేక్షకుల నుత్కంఠను గలిగించునట్లు ప్రవేశపెట్టబడిరి రావణుడు సన్యాసివేషమైనను ప్రేక్షకులకు రావణుడని తెలియును

భాసుని సన్నివేశకల్పన మిట్లు బహు ప్రయోజనకారియైనది. అనౌచిత్యపరిహరణమునకు, నాటకీకరణమునకు కలసివచ్చినవి.

పాత్రచిత్రణమునకూడ భాసుడు ప్రత్యేకదృష్టిని బఱపియుండెను. రావణుని పాత్రచిత్రణమిందు చిత్రమయినది శ్రీరాముని రావణుడు ప్రశంసించినతీరు ప్రత్యేకము గౌరవింపదగినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ జగత్తంతయు 'రామ' నామాక్షరములగు నీరెండు వర్ణములలో నిండియున్నది యనిన రావణుడు భాసుని రావణుడు.

'రామవరనామ చిహ్నాక్షర ద్వయమున
నఖిలజగమును పర్యాప్తమగును దగును'

సీతనుగూర్చి ఈమె స్త్రీలలో యరుంధతి యనుటయు ఈమెకు భర్తవని మహిళాలోకము నిన్ను సత్కరించుచున్నది యనుటయు భాసుని రావణునకే చెల్లినది.

'పుణ్యసాధ్వి యీమె భూమి నరుంధతీ
కాంత చూవె మర్త్యకాంతలందు
ఈమె భర్త వంచు నెల్ల పతివ్రతల్
మెచ్చుచుందురి నిన్ను హెచ్చుగాను'

భాసుని కైక, వాల్మీకి కైకకు భిన్నురాలు. కైకపాత్రను ఉత్తమస్థితికి గొనిపోవలయునని సంస్కృతనాటకకరులు పలువురు ప్రయత్నించిరి భాసుడు కృతకృత్యుడాయెను. కైకవరమునకు భరతుడే ఆమెను నిందించును. ఆమెకు మాతృత్వము దీఱునట్లు' చేసెదని భరతుని వచనము.

ఆభరతుడే యామె నిరపరాధురాలను కల్పన ఘటితమైది. రామ పట్టాభిషేకము జనస్థానమున జరుగగా ఈ ఉత్సవము అయోధ్యలో గాంచవలెనని యుత్సాహపడినది కైక హృదయము॥ భాసుని నాటకమున కైకయీమె.

ఈ ప్రతిమానాటకమును తొమ్మండుగురు వరకు నాంధ్రీకరించిరి. వారు - 1. వేటూరి ప్రభాకరశాస్త్రి 2. చిలకమర్తి లక్ష్మీనరసింహము, 3 బి మార్కండేయశర్మ, 4. కోడండరామశాస్త్రి, 5 యడవల్లి అదినారాయణ, 6. భమిడిపాటి కామేశ్వరరావు, 7 జి వి. కృష్ణారావు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

8. ఇంద కంటి హనుమచ్ఛాస్త్రి, 9. జీరెడ్డి చెన్నారెడ్డి, జె. లక్ష్మీనారాయణశాస్త్రి

ఇక కథారీతినిబట్టి భాసుని రామాయణ నాటకములలో అభిషేకము రెండవది. అభిషేకమను నామమునుబట్టి యిందు అభిషేకము ప్రధానవిషయమనుట స్పష్టమగుచున్నది. అయిన నిందలి అభిషేకము ఒక్కటికాదు. ఇది యభిషేకమాల యనదగినది.

కపిరాజ్యమునకు సుగ్రీవుని అభిషేకము, లంకారాజ్యముకు విభీషణుని అభిషేకము. రామరాజ్యమునకు శ్రీరాముని అభిషేకముల నొక్క నాటకమున కమనీయముగ కల్పించుటయే ఈనాటకముయొక్క గొప్పతనము.

ప్రథమాంకమున సుగ్రీవపట్టాభిషేకము, చతుర్థాంకమున విభీషణ పట్టాభిషేకము, షష్ఠాంకమున శ్రీరామపట్టాభిషేకము జరుపబడినవి.

'ప్రతిమ' యందువలెనే అభిషేకనాటకముననను రామపట్టాభిషేకము అరణ్యమధ్యమున గావించినాడు భాసుడు. ఇట్లు రెండింటియందును నరణ్యమున మునిజనమధ్యమున పట్టాభిషేకము చేయించుటలో భాసుని యుద్దేశమేమైయుండునో ?

నాటకరచనా విషయమున అభిషేకము ప్రతిమతోసాటి వచ్చునదిగాదు. వాల్మీకమున అసందర్భము లనిపించునట్లుండు ఘట్టముల ననేకరీతుల మార్పుగావించిన భాసుడు వాలివధను యథావాల్మీకముగనే గావించినాడు. వాలి వాదనయు వాల్మీకి ననుసరించియే సాగినది.

ప్రతిమలో 'రామ' నామాక్షరముల రెంటిచేతనే జగమంతయు నిండియున్నదనిన రావణుడు - ఇందు 'సీత' యను రెండక్షరములే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మోహమగ్నుని చేయుచున్నవని వాపోవును. హనుమత్సందేశము నన్నదేగాని, ముద్రికము గాని, చూడామణిగాని యిట ప్రకాశింపనేలేదు. అశోకవనరామణీయకతను వాల్మీకి యు వర్ణించియుండెను కానిదాన్నిపై రావణునకు గల మక్కువను భాసుడు వర్ణించినతీరు విలక్షణప్రతిభతో విరాజిల్లుచున్నది. 'అవసరములో సౌందర్యము క్షీణించునోయని మండోదరియైన నొక్కపత్రమునైన తుంపదట'. రావణుని పట్టమహిషియే ఇట్లు గాపాడుచున్నదనిన దానియందము అందకున్నది. ఈభావమే కాళిదాసు శాకుంతలమున 'ప్రియమండనమునకైన చిగురాకుకొనగోర చిదుము వెఱచు' గా మారి యుండవచ్చును.

ఈనాటకమును తొలుత చిలకమర్తి లక్ష్మీనరసింహముగారనువదించిరి. అవెనుక శ్రీ బులుసు వెంకటరమణయ్యగారు, శ్రీ బులుసు వేంకటేశ్వర్లుగారును అనువదించిరి.

భాసుడిట్లు పూర్వరామాయణకథను రచింపగా దిఙ్నాగుడు ఉత్తరరామాయణకథను 'కుందమాల' అను పేర నాటకీకరించెను. ఉత్తరరామాయణగాథను ప్రత్యేకముగ నాటకీకరించిన తొలియశము దిఙ్నాగునిదే ప్రతిమా నాటకమునందలి ప్రతిమా కల్పనము భాసుని స్వంతమయినట్లే కుందమాలలోని కుందమాల దిఙ్నాగుడు స్వీయ ప్రతిభతో కూర్చినదే

సీతారాముల వియోగవిచ్ఛిత్తికి కారణమగు 'కుందమాల' నే నాటకనామముగా నుంచినాడు దిఙ్నాగుడు. కథామధ్యమున నాటక కథను నడిపించు ప్రధానవస్తువు పేరును నాటకమునకుంచు పద్ధతిని అభేదోపచార పద్ధతి యందురు.[4]

వాల్మీకిరామాయణమున సీత శ్రీరామునితో అరణ్యమునకేగుతరి గంగను పొంగుచు దాటుచు తాము క్షేమముగ తిరిగివచ్చినచో గంగా

4. కుందమాల - బులుసు వేంకటేశ్వర్లు - పీఠిక.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నదికి పూజసల్పి నూతనవస్త్రాదులను సమర్పించుకొందునని మ్రొక్కుకున్నది. ఆమె ఆ మ్రొక్కు తీర్చినదీ, లేనిదీ వాల్మీకిరామాయణమున స్పష్టోక్తిగాలేదు. కాని కుందమాలలో సీతతాను సుఖప్రసవ యగుచో ప్రతిదినమొక మల్లెపూలమాలను గంగాదేవి కర్పింతునని మ్రొక్కినది. యథాకాలమున ఆమె తన మ్రొక్కుబడిని తీర్చుచు వచ్చినది. ఆ మ్రొక్కుదీర్చిన కుందమాలయే ఈనాటకమున కథానిర్వహణమునకు ప్రధాన కీలకమయినది. ఆకుందమాల రచనావిన్యాసమును గాంచిన శ్రీరాముడది సీతాకృతమగుట పోల్చిపట్టును ఆకుందమాల యట్లు సీతారాముల పునస్సమాగమునకు సూత్రప్రాయమగుచున్నది.

అభిజ్ఞానశాకుంతలమున తల్లిదండ్రులు తక్క నన్యులు భరతుని రక్షరేకును తాకినచో పామగునని నియమమున్నట్లే ఇక్ష్వాకువంశజుల సింహాసనమును ఇక్ష్వాకులు తక్క యన్యులధిష్టించిన తల వేయివ్రక్కలగునను నియమము కవి చమత్కారమునకు నిదర్శనము.

కాళిదాసు, దిఙ్నాగుడు సమకాలీనులు, ప్రతిస్పర్ధులు అని వాఙ్మయ చరిత్రకారుల యభిప్రాయము. అది సరియగుచో నిట్టికల్పనములు స్వీయప్రతిభయే యనవలయును.

అదృశ్యమగు సీత రాముని సేవించి మురిపించి రాముని మనస్సెరుగుట యిందలి ప్రత్యేకత గంగాతీరమున విహరించు స్త్రీలు పురుషుల కంటబడకుండ యదృశ్యలై యుండునట్లుల వాల్మీకి తన మహిమతో చేయుట, అట్టుల యదృశ్యమైన సీత రాముని గాంచినప్పటి మనోభావములు రమణీయములు.

సీతనరణ్యమున దించినప్పటి లక్ష్మణునితోడి సంభాషణమున సీత, లక్ష్మణుల శీలము చక్కగపోషించినాడు. దిఙ్నాగుడు ఈనాటకమున రాముడు సీతకంపిన సందేశమునందే స్వర్ణసీత విషయమై ప్రసక్తి గలదు. అంతేగాదు అగ్నిశుద్ధయగు సీతను పరిత్యజించుట 'కరుణా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శూన్య నిరంకుశప్రజకు శంకాగ్రంథినిల్చుట చేతనే' యనిగూడ లక్ష్మణునిచే తొలుతనే చెప్పించెను.

రాముని యీసందేశము రామునిశీలమును పైకెత్తినది. ఆసందేశము బు. సు వెంకటేశ్వర్లుగారి అనువాదము.

శా. నీవే నాహృదయాధిదేవతగఁ గన్ నిత్యంబు, నాశయ్యపై
నీవే స్వప్నములందునైన సుఖసాన్నిధ్యంబుం గల్పించెదో
దేవీ! కైకొన నవ్యదారనిఁక భ్రాంతిన్, యజ్ఞయాగాదులన్
నీవిశ్వాద్భుత రూపపుం బ్రతిమయే నేఁ గొందు నాపత్నిగన్

రాముని యీసందేశమేగాక సీత ప్రతిసందేశమును దిఙ్నాగుని కుంచెలో జిలుగులను దిద్దుకొన్నది సీత శీలమునకు వన్నెదెచ్చినది.

'మందభాగ్యనగు నన్ను గురించి యనుశోచించుచు వర్ణాశ్రమ ధర్మపరిపాలన ముజ్జగించి యాత్మను బాధించుకొనవలదు. సద్ధర్మ శరీరములపట్ల సావధానత కలయు .. ....' ఇంతవరకు చెప్పి సీత తానేమైన జనపాలునేమైన నిందించితినా? అని లక్ష్మణుని ప్రశ్నించును ఈ ప్రశ్నమును ఆమె రాముని ఆర్యపుత్రునిగా కాక జనపాలునిగా సంబోధించుట దిఙ్నాగుని ప్రతిభ. జనపాలునిగా పేరువడయుటకే కదా జాతవేదునిచే శుద్ధిగాబడిన జానకిని పరిత్యజించినది రాముడు.

ఆవెనుక ఆమె రామునకొక ప్రశ్ననుగూడ జేర్చినది. 'నిరపరాధ, హృదయావర్జితయగు నిమెను జనపదమునుండి వెడలనడుచుట యుక్తమా?'

ఆవెనుక వేడికోలు — ఈసంగతికూడ మహారాజులతో నా వచనముగా....

'తపోవనవాసిని సీమంతనిహితాంజలి యగు సీత నిర్ఘృణయని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాని చిరపరిచిత యనికాని యశాథయని కాని సీతయనికాని స్మరణ మాత్రమునవైన ననుగ్రహింప వేడుకొన్నది'.

రామునకు సందేశము నొసగుమనిన లక్ష్మణునితో నామె 'అని ష్ఠుర హృదయమునకు సందేశమిచ్చుట — నీయప్రతిహత వచనము ననే కాని సీతాధాన్యత్వమునగాదు' అని రాముని నిష్ఠురహృదయు డనినది.

సీతను రాముడు "వనవాస సహాయినీ" యనును భవభూతి "దండకారణ్య ప్రియసఖి" కిది పూర్వరూపము

దిఙ్నాగుని నాటకమున సీతాదేవి పవిత్రతను భూదేవి స్వయముగ నిరూపింపగ శ్రీరాముడామెను స్వీకరించి కుశుని రాజ్యాభిషిక్తుని చేయుటతో నాటకము ముగియును.

దిఙ్నాగుని కుందమాల వ్యంగ్యవైభవవాసనా విలసితము. ఆనామ సౌరభము అనంతరకాలమున భవభూతి ఉత్తరరామచరిత్రలో కవితాసౌరభముగా మారినది.

ఈ నాటకమును వడ్డాది సుబ్బారాయుడు, వేదము వేంకటరాయ శాస్త్రి బులుసు వేంకటేశ్వర్లు వేదము వెంకట కృష్ణశర్మ, వేలూరి ప్రభాకరశాస్త్రి ఘట్టి లక్ష్మీనరసింహశాస్త్రి గారలనువదించిరి.

భాసుడు పూర్వరామాయణమును దిఙ్నాగుడు ఉత్తరరామాయణమును నాటకీకరింప భవభూతి పూర్వోత్తరరామాయణములను రెంటినీ నొకే జేతిమీదుగా రెండు నాటకములుగ రచించెను

యుద్ధకాండాంతమువరకు గల కథాభాగమును మహావీరచరిత్రమున నాటకీకరించి ఉత్తరకాండమును ప్రత్యేకముగ ఉత్తరరామచరిత్రముగా నాటకీకరించినాడు. అతడట్లు ఉత్తరరామకథకు ప్రత్యేకత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నొసంగ ఉత్తరరామచరిత మతనికి ప్రథితయశము నొసంగినది. మహావీరచరిత్రము యొక్కటియే వ్రాసియున్నచో భవభూతి మహానాటక కర్తగా గుర్తింపబడెడివాడుకాడు. సాటిలేని మేటికీర్తి నార్జించిపెట్టిన నాటక మాతని ఉత్తరరామచరితయే

రామకథ వస్తువుగా భవభూతి తొలినాటకము మహావీరచరిత్రము ఈ నాటకమున ప్రథమాంకమునకు రంగస్థలము విశ్వామిత్రుని యాశ్రమము మహావీరుని చరిత్రమున మహావీరుడు శ్రీరాముడు. భవభూతి సీత, ఊర్మిళ మున్నగు కన్యల సమక్షమునందే రామునిచే తాటకవధను సుబాహుమారీచుల శిక్షణయు చేయించి రాముని మహావీరత్వమును ప్రదర్శించెను.

ఈనాటకమున రావణుని మంత్రియగు మాల్యవంతునిపాత్రయు భరతుని మామ యథాజిత్తు పాత్రయు, వాలిపాత్రయు ప్రత్యేకముగ పోషింపబడినవి. వాల్మీకిరామాయణమున యథాజిత్తు నామమాత్రుడేగాని యాతనికొక ప్రత్యేకత లేదు. ఇందు పాదుకాపట్టాభిషేకమునకు కారణుడు యథాజిత్తు

రావణమంత్రి కీనాటకమున ప్రాధాన్యమధికము. శూర్పణఖను మంధరగా మార్చుట, పరశురాముని పైకెగదోయుట, మున్నగు కార్యములకు సూత్రధారి యుడితడు.

వాలిపాత్రచిత్రణము భవభూతి నాటకమున ప్రతిభాభాసురము. మిత్రుడగు రావణుడు శ్రీరాముని సంహరింపుమని వేడగా వాలియంగీకరించును కాని శ్రీరాముని గాంచుటతోడనే విమలయశుడు. ధర్మమతి, వీరుడు పూజ్యుడునగు రాముడు శత్రువాయల వలన రమణిగోల్పోయి యింటికిరాగ నాతిథ్యమీయక నొక్కమాటయైన యాడక సంహరించుటయా యని చింతించెను. కాని యిచ్చిన మాట నిల్పుకొనుటకు యుద్ధము చేసి మరణించెను. వాలివధ యిట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యెదుట నిలిచియే కావించి శ్రీరాముడు మహావీరుడైనాడు. రామభద్రుని మహావీరా!యన్నది యీనాటకమున వాలియే. రావణుని చంకనిరికించుకొని సప్తసముద్రములు తిరిగి వచ్చినవాడని వాలిని గూర్చి శబరి రామలక్ష్మణుల కెఱిగించినది. అట్టివీరవరుడు మహావీరా! యని సంబోధించుట సామర్థ్యమెఱిగి ఇచ్చిన బిరుదుకదా! వాలియె రామసుగ్రీవులకు మతంగమహర్షి యజ్ఞాగ్నిసాక్షిగా మిత్రులనుచేసినాడు. విభీషణునకు లంకాధిపత్యము వాగ్దానముచేసెనను విషయము నెఱిగిన వాలి చారనేతలకు లక్ష్మణాదులు ముగ్ధులగుదురు. ఈనాటకమున వాలిని గాంచిన ప్రేక్షకులను ముగ్ధులగుదురు రనుటకు సందియము లేదు.

వానరుల మూలమున రామునకు దక్కినది అనసూయానామాంకితమైన సీత యుత్తరీయము ఇట నగలప్రసక్తియే లేదు.

యుద్ధరంగమున రామరావణులు, సౌమిత్రి మేఘనాధులొక్కమాటే యుద్ధముగావింపగా కుబేరమిత్రుడగు చిత్రరథుడు, ఇంద్రుడు ఆకాశమునుండి చూచుచుందురు. వాల్మీకిరామాయణమున ఇంద్రజిత్తు జీవించియుండగా రావణుడు యుద్ధభూమి కేగడు.

అగ్నిప్రవేశము చేయు సీతను గూర్చి భవభూతి 'జ్యోతికి జ్యోతిక్కజ్యోతిశుద్ధమొసగెనంచీతటి' అనను తనకు మ్రొక్కిన సీతను కౌగలించి అరుంధతి, అనసూయయు, లోపాముద్రయు నేను నింతకుమున్ను పతివ్రతలలో గణనకెక్కితిమి. ఇప్పుడు నీవు నాల్గవదానివైతివి యని పతివ్రతామతల్లులలో జేర్చినది.

మాల్యవంతునిచే భవభూతి రావణదుర్వినయ పాదపమెంతలో పెరిగి మొగ్గ దొడిగినది? యనిపించి – 'జానకీయాంచ దానిబీజము, శూర్పణఖయానము దాని మొలక, మారీచమాయ దాని చిగురు, సీతాప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హరణము దాని కొమ్మలు, వాలివధ రామవిభీషణ సఖ్యము మొదలగు నవి దాని మొగ్గలు.ఇంక నీ చెట్టు శీఘ్రముగనే ఫలించునని తోచు చున్నది'. అని వివరింప చేసెను. భవభూతి భావనావీధిని రావణ దుర్వి నయ పాదపమిది.

ఈనాటకమున శ్రీమల్లాది సూర్యనారాయణశాస్త్రి, శ్రీదాసు శ్రీరాములు గార లనువదించిరి.

ఉత్తరరామచరిత్రమున గొప్పశ్లోకములుగా ప్రసిద్ధికెక్కిన శ్లోక భావములు కొన్ని మహావీరచరిత్రముననే పొడసూపినవి.

అనసూయానామాంకితమగు సీత యుత్తరీయము దక్కిన శ్రీ రాముడ కావిరహవేదనలో ఆయుత్తరీయము —

'దానిఁగనుగొన్న యంతమాత్రమున నాదు
కన్నుఁగవ శారదేందుని కాంతిసోకెఁ
బచ్చకర్పూరపుంబోడి పైని బడియె
హృదయమందు సుధారస వృష్టి గురిసె'

అనుకొనును. సీతాపరిష్వంగమునుగూర్చి రాముడు చందనము చంద్ర కాంతి నా జల్లనైన యీ పరిష్వంగరసము నన్నిటులాగు' అనుకొనును. రాముడు విశ్వామిత్రుని యాశ్రమమున సీతను గాంచి ఏమిటి? అమృ తవర్తివలె నీకన్నె నాకన్నులకు హాయిగొలుపుచున్నది'యనుకొనును. సీతను మహారణ్యవాస ప్రియసఖీ! యని రాముడనును.పూపబెడంగుల రూపమున మహావీర చరిత్రమున నున్న భావములే ఉత్తరరామచరిత్ర మున సంపూర్ణవికాసమునంది సౌరభముల చిమ్మినవి.

సంస్కృత రామనాటకములలో విశేషానువాదమునందిన రామ నాటకము ఉత్తరరామచరిత్రము. పలువురాంధ్రకవులు ఉత్తరరామ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చరిత్రి ననువదించిరి. మహావీరచరిత్రికు రెండు మూడనువాదములు మాత్రిమేగలవు. ఉత్తరరామచరిత్రికు పదికిమించిన యనువాదములు గలవు.

ఈనాటకమును భవభూతి కిజ్ఞాగునివలెనే సుఖాంతము గావించెను కథా విషయమున మాత్రము భవభూతి మార్గమే వేరు.

భవభూతి యీనాటకారంభమున చేసిన చిత్రిపటదర్శనమాతని ప్రతిభకు నిదర్శనము. ఆపటదర్శనము వలన పూర్వరామాయణగాథ సంక్షిప్తముగ నెఱిగించుట సీతకు మున్యాశ్రమముల గాంచవలెనను కోర్కెపొడముట సాధించినాడు.

అట్లే శ్రీరాముడు విరహవేదనాదోదూయమానమానసు డగుటకు పూర్వపరిచితము, ప్రియాస్వితమై మధురనిశలవిహార మొనర్చిన స్థలమునగు పంచవటి రాముని శంబూకవధా మిషను కొనివచ్చినాడు అచ్చటి రాముని మధురస్మృతులు విరహవేదన నాటినుండి నేటివరకు సహృదయరంజకములై యొప్పుచున్నవి రాముని యీవిరహవేదన అయోధ్యయందలి సరయూతీరమున వర్ణితమగుచో నింతరక్తియుండెడిదికాదు. అది పంచవటియగుటచే పరమ రమణీయమైనది అట్లు పంచవటిని రంగస్థలిగాచేసిన ఉపజ్ఞ భవభూతిది. అది పంచవటియగుటచే ఆనది గోదావరి యగుటచే ఆవటపత్రములు గలగలలలో, ఆనదీజలముల అలలరవళిలో సీతారాముల ప్రణయజీవనరాగములు పాఠకులకు ఆత్రేయికి. వాసంతికి సర్వులకును మేను పులకరింపజేసినది.

చంధోవిర్భావము, రామాయణరచన, వాల్మీకి ఆదికవియగుట మున్నగు వృత్తాంతములను భవభూతి ఆత్రేయి ముఖమున వనదేవత కెఱింగించి రామాయణ రచనమున నతనికిగల భక్తిప్రపత్తులను వ్యక్తీకరించెను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీత గోదావరీ గర్భమునుండి పంచవటీప్రాంతమునకే తమసతో విచ్చేయును.

గోదావరి, వాసంతిక, పంచవటి, ప్రసవణాద్రి, గోదావరి పరిసరారణ్యములు సీతారాముల పవిత్రప్రేమగాథను భవభూతి కల్పనచే నేటికిని తమలో జీర్ణించుకొని మధురముగా నాలపించుచున్నవి.

శ్రీరామునకు సీతపైగల యనురాగము ప్రణయాతిశయము, ప్రేమమూర్తియగు రామమూర్తిని, సీతారాముల ప్రణయమును భవభూతి తనప్రతిభాసర్వస్వమును ధారవోసి చిత్రించెను.

సీతారాములనేగాక కౌసల్యాదులను, జనకునికూడ నేర్పు మెఱయ తీర్చినాడు.

సీతలేని యయోధ్యలో అడుగుపెట్టు నిచ్చగింపని రాముని తల్లుల నివాసము భవభూతి నాటకముననే.

రామునిచే పరిత్యజింపబడి కీకారణ్యమధ్యమున నొంటిగ విడువబడిన స్థితిలో జానకి తండ్రీ నను గావుమని యెంతగా కుందినదో యని చింతించిన జనకుడు భవభూతి జనకుడు సీత యగ్నిశుద్ధియైనదను విషయమెఱిగి నాకూతును శుద్ధియొనరించుటకు అగ్నియెవరు? అని ప్రశ్నించిన పితృహృదయమది.

నాటకమున నంతర్నాటక మేర్పరచి తద్వారమున సీతారాముల పునస్సమాగమము కూర్చుటలో భవభూతినేర్పు పరాకాష్ఠనందినది.

భవభూతికి రామచరిత్రమునుగూర్చి రామునిగూర్చి గల యభిప్రాయములు నాయాపాత్ర ముఖమున వె..వరించి తృప్తినందినాడు.

లక్ష్మణుడు రామాయణమును అర్షప్రబంధమనును. అంతర్నాటకారంభమున సూత్రధారుడు – 'మేమార్ష చక్షుస్సుచే గనుపట్టి పావన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వచనామృతమయినట్టియు, కరుణాద్భుత రసమయమయినట్టియు నొకకావ్యము రచించితిమి యనును.'

కుశుడు రాముని గాంచి—

'ఔర యీసురప్రసన్న రూపాతిశయము
బళిర! యీపావనమహానుభావమహిమ
ఆదికవిచంద్రు వాగ్దేవి స్వానురూప
పాత్రమందున వినియోగ పడయెగదర'

అనుకొనును.

లవుడు రఘుపతి చరితమును మహిమయు నెఱుగనివాడెవడు! అనుటయు, వీరేగదా రామాయణకథా పురుషులనుట అట్టివే.

కరుణమునుగూర్చి భవభూతి ప్రసిద్ధశ్లోకములన్నియు నీనాటకమునందలివే. కరుణరసమునకు లక్షణముల ప్రత్యక్షముగ నీ నాటకమున చూపిన అలంకారికుడతడు.

పంచమాంకమున సుమంత్రి చంద్రకేతుల సంభాషణమును విని 'ఆహా! ఏమి! యీ రసమిశ్రీకరణమున్న లవుని పలుకులు నాటకమునకు నన్వర్థములే.

రాముడు సీతను సంబోధించిన విశేషణములు సహృదయసుస్నిగ్ధములు. ఆమె దండకారణ్యవాసప్రియసఖి, చారిత్ర్యదేవత, మహారణ్యవాస ప్రియసఖి, పావకవసిష్ఠారుంధతీ ప్రశస్తశీలశాలిని, రామమయ జీవిత. మితవాదిని - వీనిలో రాముడు పదేపదే పలవించునది దండకారణ్యవాస ప్రియసఖినే

ఉత్తరరామచరిత ఆంధ్రీకర్తలు -

1. ఆచంట వేంకటసాంఖ్యాయనశర్మ
2. దాసు శ్రీరామకవి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. మంత్రిప్రగడ భుజంగరావు
4. కోరాడ రామచంద్రశాస్త్రి[5]
5. వేంకటరామకృష్ణ కవులు
6. మల్లాది సూర్యనారాయణశాస్త్రి
7. వావిలాల వాసుదేవశాస్త్రి
8. వేదము వెంకటరాయశాస్త్రి
9. చర్ల గణపతిశాస్త్రి
10. జయంతి రామయ్యపంతులు
11. యస్. జలదుర్గాప్రసాదరావు[6]
12. ద్వివేది బ్రహ్మానందశాస్త్రి

ఇక పూర్వరామాయణము నందలి ప్రధానకథనే వస్తువుగా గైకొని వ్రాయబడిన నాటకములలో అనర్ఘరాఘవము తొలుత పేర్కొనదగినది. 'గురుకుల క్లిష్టో మురారిః కవిః' అని మురారికి పేరు తెచ్చిన మహానాటకము అనర్ఘరాఘవము. ఈనాటకము పఠనయోగ్యమేకాని ప్రదర్శన యోగ్యము కాదని నిస్సందేహముగ తెలుపవచ్చును. అపఠనమైన గురుముఖమున శ్రద్ధాళువై గావించవలసినదే నాటకమున శ్లోకములే యధికములు. ఇందలి ప్రతిశ్లోకమే కాదు ప్రతిపదమును వ్యాఖ్యానాపేక్షమే. ఈ నాటకము నందలి కథారీతికంటే కవితా రమ్యతకే పండితులు నివాళులెత్తుదురు. నాటకమయ్యు మహాకావ్య గౌరవమునందినదీ రచనము.

ఈనాటకమున గుహునకు, జాంబవంతునకు, శ్రమణకాంతకు అధికప్రాముఖ్య మొసగబడినది. సుగ్రీవుని రాజును చేయుటకై జాంబవంతుడీ శ్రమణతాపసి సహాయమున రాముని ప్రత్యేకముగ నరణ్యవాసమునకు రప్పించును.

---

5. అముద్రితము.
6. వాఙ్మయ సూచిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహావీరచరిత్రలోవలెనే నిందును సీత యుత్తరీయమే రాము నకు దక్కినది. వాలివధయు, మహావీర చరిత్ర ననుసరించియేజరిగినది.

శ్రీరాముడు మహాబలవంతుడగు వాలిని సంహరించి సుగ్రీవు నితో మైత్రి చేయుటేల. వాలిచే మిత్రునిగా నంగీకరించిన కార్యము సునాయసమున నయ్యెడిది గదా యను ప్రశ్న పలువురు పాఠకులకు కలుగును.

అప్రశ్న మీ నాటకమున లక్ష్మణుడే రాముని యడిగినాడు.

'ఉపయోగింపదగియున్న వాలినివిడిచి సుగ్రీవునుపయోగార్హు నిగా జేసికొనుట నెంచుట మిగుల జుట్టుదారిగా గన్పట్టుచున్నదిగదా?' యనును.

రాముడు సమాధానముగా వత్సా అగును నీచెప్పినది నిజమే కాని —

చ కడుబలమొప్ప రావణుని గర్వమడంచితినంచుఁబొంగునీ
తఁడు మన చెల్మిఁగోరఁడది శక్యము, వీని వధించిసూర్యజున్
గడు దృఢుజేసి మిత్రునిగఁగైకొనిపిమ్మట శాంతిఁగూర్తు నిం
దుముఖపంసుందరీ భవసుతుండ్వని కుండఁ జెందినన్

అనును.

రామపరశురాముల ఘట్టమును మురారి సుదీర్ఘముగా వర్ణించి యుండెను. ఆ ఘట్టమును గూర్చి — 'సుచరిత మిదమైతిహాసికానాం' అనును. విశేషణముల మూలమున నాయాపాత్రలస్వరూప స్వభావ ముల వివరించునేర్పు మురారిది.

జటాయువును — పక్షీంద్రోద్రిదశకంఠ కుంజర శిరస్సంచారి పంచాననః

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాలిని — పురాణవీరః

సుగ్రీవుడు — 'దశముఖవధ నాట్యసూత్రధారో రఘుపతిరస్యచ పారిపార్శ్వకోహమ్'

సీత హనుమంతుని — 'కిష్కింధేశ్వర స్కంధావారైకధురంధరో రఘు
కుల కుటుంబ విధురబంధుః అనును.

సీతను రాముడు — అయోనిజా పుష్మదారాధన సహాధ్యాయినీ, ఉత్తరీయ శేషాదృశ్యసే హాపి యే దండకారణ్యవిహార సబ్రహ్మ చారిణీ యని సంబోధించును

శివకార్ముకము నెక్కుపెట్టిన రాముడు 'కాత్యాయనీ కాముక కార్ముకారోపణ పణప్రణయప్రవీణేన'

'మమాపి తరుణరోహిణీ రమణచూడామణిపాణి ప్రణయిని బాణాసనే కౌతుకమస్తి'

'రామభద్ర' అను నాల్గక్షరములు - మంత్రములు.
'కోపిచతురక్షరో రాక్షసశిక్షా సిద్ధమంత్రః'
హనుమంతుడు త్రైలోక్యైక మల్లుడు.

ఇట్లు పాత్రలనేగాక మురారి తననాటకమునందలి రసమును జనకునిచే చమత్కారముగ చెప్పించినాడు.

శ్లో॥ ఇదం పయోమూర్తిలయం మనోజ్ఞా
వీరాద్భుతోయం చరితప్రరోహః
ఇమౌకుమారౌ తవపశ్యతోమే
కృతార్థమంతర్నటతీవ చేతః /తృప. 21/

అనర్ఘ రాఘవమిట్లు వీరాద్భుతరస నిర్భరమని జనకుడనినను నిందు అద్భుతమున కంటె వీరమే యధికముగ పోషింపబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మురారి కల్పనలలో శ్రమణతాపసి వృత్తాంతమే యాశ్చర్యజనకము. శబరి శ్రీరామభక్తురాలు. సుగ్రీవుని రాజుని చేయుటకై శ్రీరాముని నరణ్యములపాలుజేయ మంథరలో ప్రవేశించి యంతటి నాటకమాడునా? యని మురారి శ్రమణతాపసి శబరికి భిన్నురాలు కావలయును, లేనిచో శబరిశీలమే చెడుచున్నది. వయోవృద్ధయై, శ్రీరామ దర్శనార్థము దినములు పుచ్చుచున్న శబరి యిట్టి లౌకిక రాజకీయములను నేర్పుతో నిర్వహించెననుట కొలది యౌచితీభంగ మనక తీరదు.

మహావీరచరిత్రమున నీఘట్టము శూర్పణఖ నడిపినది. అటనాక్షేపణకు తావులేదు. ఉసిరికాయదొంతరలు, జల్లెల్ల ఉదరంబు నిలుపగలిగిన శూర్పణఖకీ చిన్నపని కొట్టినపిండి. కాని శబరి వంటి వృద్ధురాలు, భక్తురాలు, ముముక్షువు చేసెననుట ముదావహముగాదు.

1900 లప్రాంతమున అకుండి వ్యాసమూర్తిశాస్త్రిగారు ఈ యనర్ఘరాఘవము ననువదించి ముద్రించిరి. తరువాత సత్యవోలు కామేశ్వరకవిగారు ఆంధ్రీకరించి మూలముతోగూడ ప్రకటించిరి. కారణము క్లిష్టతయే కావచ్చును. వీరైదంకముల వరకే ప్రకటించిరి. ఆరేడాశ్వాసములు అధ్రీకరణము ప్రకటింపలేదు. అనంతరకాలమున ప్రకటింపనున్నామని యిందు వ్రాసిరిగాని అభాగము ప్రచురించినట్లు లేదు

ఎట్లయినను నితర రామనాటకములకు వచ్చినన్ని యాంధ్రీకరణములు దీనికి రాలేదు. మురారి దీర్ఘకఠిన సమాసములను శ్రీనాథుడు మనసుపడి తన కావ్యములలో జేర్చుకొనినాడు. కొన్ని శ్లోకముల పాదములకు పాదములే ఆఆంధ్రకవిసార్వభౌముడు శిరసావహించినాడు.

రామనాటకములలో ప్రాచీన కాలమున ప్రబంధీకరింపబడిన నాటకము యనర్ఘరాఘవ మొక్కటియే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆకుండి వ్యాసమూర్తి గారి యనువాదమును గూర్చి చెళ్లపిళ్ల వెంకటకవిగారు 'మీ తెలుగు గీర్వాణమ్ము లంఘించెడిన్' యనినారు. అందందట్లు లంఘించినను తెనుగు పదముల పద్యములును కొన్ని లేక పోలేదు.

మురారి అనర్ఘరాఘవమట్లు పాండిత్యప్రకర్షతో వ్రాయగా తరువాతి కవులు పెక్కుగు మురారి ననుసరించి నాటకములను వ్రాసిరి. వారిని పిల్లమురారు లందురు అట్టివారిలో ప్రసన్నరాఘవ నాటకకర్తయగు జయదేవుడు ప్రసిద్ధుడు. ప్రసన్నరాఘవము నను పూర్వరామాయణగాథను నాటకీకరించినాడు.

మహావీరచరిత్రమందు వలెనే నిందును సీతారాములు తొలుతనే వలపు గొందురు. ఉద్యానవనమున సీత రామునిగని చూపు మరల్చ కుండనుండు చెలికత్తె నీడెందము నెందుంచితివని యడుగ నానెమ్మన మారామగతమైన దనును ఇందలి సభంగశ్లేష జయదేవుని కౌశలము.

జయదేవుని నాటకమున నదులన్నియు పాత్రలగుట విశేషము. ఆయా నదులాయా సంఘటనములను వివరించి కథను ముందుకు నడుపును. ఆ నదుల సంభాషణములందే కౌసల్య రామభద్రునితో సీత మాంగల్య లక్ష్మికి గేలూత నొసగునట్టిది గాన రాముని యంగుళినున్న రత్నాంగుళీయకమును విడకు మని చెప్పుట, అరుంధతి సీతకు రత్న మంజీరయుగము నొసగి, వాని మహిమవలన నువిదలు పగటుగూడ విరహంబు బాధలతోడ గనురనుటయు తెలియవచ్చును.

ఆనూపురమే అనంతరకాలమున సీతాపహరణ సమయమున సీత పాదమునుండి జారిపడుటయు నది యొకవానరుడు గాంచి ఋష్య మూకమునకు గొనిపోవుట, అద్దానిని రామున కర్పించుటయు వర్ణితము

అనర్ఘ రాఘవమున, మహావీరచరిత్రమున రామునకు దక్కినది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీత యుత్తరీయము. మహావీరచరితమున నది అనసూయా నామాంకి తమని చెప్పబడినది. అనర్ఘరాఘవమున నట్టి వర్ణన లేదు. వాల్మీకి రామాయణమున అనసూయ సీత కంగరాగము లిచ్చినట్లు గలదు కాని రామునికి సీత గుర్తుగా లభించినవి యాకె సొమ్ములు సొమ్ములను భవభూతి అనసూయానామాంకిత యుత్తరీయముగ మార్చినాడు. మురారి యుత్తరీయమని మాత్రము చెప్పినాడు ఉత్తరీయ మెవ్వరిచ్చిన దయిన ను కాంపడినదనుటచే సీత రెండు వస్త్రములను ధరించినదని తెలియ వచ్చుచున్నది. లేదా క్షత్రియ కాంతల యాచారము ప్రకారము పరిణీ కట్టి, యుత్తరీయము ధరించి యుండవలెను.

ఈ యుతరీయము ఈనాటకములలో రామునకు లభింపగా, డజ్ఞాగుని కుందమాలలో సీతారాముల యుత్తరీయములు పరస్పర మొకరి కొకరికి లభించి యప్పట్టున రమ్యతను గూర్చినవి. రామ నాటకకర్తలు ఉత్తరీయమునేదో సందర్భమున నిట్లుపయోగించుకొని యున్నారు.

ప్రసన్నరాఘవకర్త సీత కాలినుండిజారిన యందె రామునికి దక్కినదని మార్చినాడు. ఆనూపురము అరుంధతిచే సీతకొసగబడినది. దానిని ధరించినచో పగటియందును స్త్రీలకు భర్తలనుండి విరహముండ దట. కాన నిటు సీత యందెజారినదని చెప్పుటతో జయదేవుడు రెండు ప్రయోజనములు సాధించినాడు. ఒకటి రామునకు దక్కుట రెండవది అరుంధతీ వాక్యప్రకారము సీత విరహభాగిని యగుట.

గంగ, సరయువు, గోదావరి నదులకు రామునితోడి పరిచయము కలదు. ఆయానదులు శ్రీరాముని గూర్చి సంభాషించుకొనుటభావ్యమే. కాని యమున, తుంగభద్ర, సాగరుడు గూడ శ్రీరామ వృత్తాంతమున నాసక్తులైనట్లు జయదేవుడు వర్ణించినాడు. ఈనదుల సంభాషణలలో నొకసందేహము. గంగానదినిదాటి యరణ్యములకేగిన రామచంద్రుని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

గాథ సరయువు చెప్పవలెను గంగ చెప్పవలెను. [illegible] భవమా యని పించును.

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గోదావరియనిన సీతారాములకు మిక్కలి ప్రీతి. అందున సీతకు ప్రాణప్రియము. ఆ విషయము వాల్మీకియు వర్ణించియుండెను. ప్రసన్నరాఘవమున గోదావరిని గాంచిన రాముడు ధరణీసుతయు లక్ష్మణుడు ఇరుపార్శ్వంబుల నెసంగ విహరించిన వేడుకతీరము లీగోదావరీతీర తపోవనములనును. రాము డిట్లు గోదావరినిగాంచి దుఃఖి తుడుకాగా సీత గోదావరిని కలయందుగూడ మరువదు. గోదావరి తనకేల తరంగచామరంబులను గమలధవళాతపత్రంబునుగొని యార్య పుత్రుని గొలుచు చున్నట్లు కలగంటినని త్రిజటతో పలుకును. సీతకు గోదావరి యెడల గల మక్కువ యట్టిది.

జయదేవుడు భవభూతి చిత్రపటుప్రదర్శనకు ముగ్ధుడై విరహ విహ్వలహృదయుడగు లంకేశ్వరుని వినోదింపజేయ చిత్రకారుని చేర చింపబడిన చిత్రపటమును మాల్యవంతుని ఆదేశముతో రావణునకు చూపబడినట్లు వర్ణించెను. భవభూతి ఆపటదర్శనమువలన సాధించినది నాటకరచనాజీవము. జయదేవుని కల్పనము పసలేనిది పనిలేనిది.

అనర్ఘరాఘవమునందువలెనే నిందును కొన్ని సమాసములు రసపిపాసువులకు చవులూరించునవి గలవు.

కాకుత్స్థకులకీర్తి ప్రసక్తి ప్రబంధంబగు సేతుబంధంబు.
సకలజన మనస్సాధారణి గదా రామచంద్రదమాధురి.
మహా కోదండపండితా!
ఆరంభ రమణీయము.
రమాంశోర్మిళకంటి కజ్జలపుటొప్పున్నక్ష్మణా!

ఈ 'ప్రసన్నరాఘవము' యొక్క మరొక్క ప్రత్యేకత — ఆంధ్రీకరింపబడిన రామనాటకములలో ఆద్యమగుట. ఆంధ్రీకర్త

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
కొక్కొండ వెంకటరత్నంపంతులుగారు. వీరుగాక మంత్రిప్రగడ భుజంగరావుగారు, భమిడిపాటి వెంకట సుబ్రహ్మణ్యశర్మ గారలు ను అనువదించియున్నారు.

రామకథను అద్భుతావహముగ చెప్పినవారిలో శక్తిభద్రుడు ప్రథముడు. అతని 'ఆశ్చర్యచూడామణి' అట్టినాటకములలో ప్రథమ శ్రేణికి జెందినది.

చూడామణికి రామకథతోడి సంబంధము అతిపవిత్రమైనది. సీతామహాదేవి శిరోమణి యిది. అట్టి చూడామణి రాముని కభిజ్ఞాన మైనది. చూడామణితోడి యీప్రయోజనమును వాల్మీకియు వర్ణించెను కాని ఆచూడామణి నాధారముక విచిత్రకల్పనలతో తనస్వీయ ప్రతిభా వ్యుత్పత్తులుమెఱయ రామకథను రమణీయ సన్నివేశములతో తీర్చిదిద్ది నాడు శక్తిభద్రుడు.

శక్తిభద్రుడు మలయాళదేశీయుడనియు నెనిమిదవశతాబ్ద్యంత ముననో తొమ్మిదవశతాబ్ది ప్రారంభముననో జీవించినవాడనియు పరిశీలకులు నిర్ణయించియుండిరి.

సర్వప్రపంచవాఙ్మయమున పేరుప్రసిద్ధులు గాంచిన షేక్స్పియర్ 'కామెడీ అఫ్ ఎఱ్ఱర్సు' నాటకమున గల చమత్కార సన్నివేశమును ఎనిమిదవ శతాబ్దియందే వర్ణించి సంస్కృతవాఙ్మయోచ్ఛిష్టమే జగత్సర్వమని నిరూపించియున్నాడు.

ఈనాటకమున అంగుళీయకచూడామణులు రెండును మహామునులు సీతారాముల కర్పించిన బహుమానములు. వాల్మీకి రచనములో నివి రెండును సామాన్యమగు ఆభరణములు. నాటకమున నివి ఆశ్చర్యజనక కారణములు. కావుననే దానికి ఆశ్చర్యచూడామణి యని పేరువచ్చినది ఈచూడామణిని ధరించినవారిని స్పృశించిన రాము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రూపులు నిజరూపులగుచుండు. అంగుళీయమునంటియే ఇప్పట్టున అంగుళీయక. చూడామణులకు రెంటికినీగల యీశక్తిని బోధించురీతిని ఆశ్చర్యచూడామణియని నామకరణము జరిగినది. ఆశ్చర్యాంగుళీయకమనియు నామమునిడవచ్చును. లేదా అంగుళీయకమునకా శక్తి లేకుండ జేసినను ఆశ్చర్యచూడామణి యనునామము అవ్యాప్తిదోషము నొందకుండెడిది.

ఈ నాటకమునందలి ప్రధాన సన్నివేశములు వాల్మీకికి భిన్నములు పెక్కుగలవు.

సీతాదేవి వనవాసమునుగూర్చి రామునితో వనవాసము అద్భుతరసవృత్తము కదా అనుట శక్తిభద్రుని నాటకమున వనవాసఘట్టము అద్భుతరసవృత్తమనుటయే.

శక్తిభద్రుడు మారీచుని -రామబాణోచ్ఛిష్టమనును.

సీతను సంహరించబోయిన రావణున కడ్డునిల్చినది మండోదరి. ఆసందర్భమున శక్తిభద్రుడు - సీతను ఉర్వితోడను, రావణుని యుదధితోడను పోల్చి మండోదరిని మధ్యవేల యని యుపమించుట శక్తిభద్రుని యుపమానచాతురికి నిదర్శనముకదా !

తృతీయాంకమున సీత లక్ష్మణునితో స్త్రీలను కాపాడునది పాతివ్రత్యమేగాని బాణములు కావనును, ఆమాటలను లక్ష్మణునిచే మరల నాటకాంతమున పల్కించుటలో శక్తిభద్రుని చూపు వ్యక్తమగుచున్నది

నిజమునకు సీతను రక్షించినది ఆమెపాతివ్రత్యమే గాని బాణములు గావుకదా!

శీలవతి సీతచరితము శక్తిభద్రుడట్లు నిరూపించియున్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆశ్చర్యచూడామణి యొరవడిలో వెలువడిన రామనాటకములలో అద్భుత దర్పణము, జానకీపరిణయము పేర్కొనదగినవి.

ఈ ఆశ్చర్యచూడామణి నాటకమును —

విశ్వనాథ కవిరాజు,
బాపట్ల హనుమంతురావుగారు,
విష్ణుభట్ల కృష్ణమూర్తిశాస్త్రి,
అనువార లాంధ్రీకరించిరి.

రామకథను అద్భుతావహముగ తీర్చిన నాటకములలో జానకీ పరిణయ మగ్రస్థానమునందునది. దీనికర్త రామభద్ర సోమయాజి. దీనియందలి విభ్రమములను గుర్తించి నడకుదుటి వీరరాజకవి జానకి పరిణయ నాటకగాథను విభ్రమతరంగిణి యనుపేర నాంధ్రమున వచనకావ్యముగ రచించిరి. ఇందలి కథా విధానమును వివరించవలెనన్న నొక యుద్గ్రంథము వ్రాయవలసి యుండును. ఆకథారీతిని విమర్శ దర్శక నడకుదుటి వీరరాజకవి విభ్రమతరంగిణిలో నిట్లు వ్రాయు చున్నారు.

'జానకీ పరిణయములోని యితివృత్తము జగత్ప్రసిద్ధము శ్రీరామచరిత్రమే యైనను, బహుతిదృశ్యమును నిందత్యద్భుతకల్పనలతో సంఘటింపబడినది. సంస్కృత భాషయందున్న విచిత్రకల్పనావిలసిత ములగు ననేక శ్రావ్యదృశ్యప్రబంధముల నామూలాగ్రముగ నాలో కించి సంపాదించిన జ్ఞానపొడిచే నత్యద్భుత కల్పనలతో నీ నాటక మును రచించియున్నాడు. కావుననే యిక్కావ్యమునందు విక్రమోర్వ శీయము, ఉత్తరరామచరితము, వేణీసంహారము మున్నగు మహానాటక ములలోని చిత్రకల్పనములం బోలిన కల్పనాచమత్కృతు లందందు గానవచ్చుచున్నవి. ఈనాటకముతో బోల్చుట కాంగ్లేయభాషలోని కామెడీ అఫ్ యర్రర్స్ అను నాటకము, తెలుగుభాషలోని కళాపూర్ణో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దయమును ప్రబంధము మున్నగునవియన్నను నద్భుతప్రదర్శనము నందలి దీని గౌరవమునకు దులదూగజాలవని చెప్పుట యతిశయోక్తి గానేరదు'.

ఈనాటకము పేరు 'జానకీపరిణయ' మనియే కాని మొత్తము రామకథ చెప్పబడినది. ఏడంకముల ఈనాటకములో నాలుగవ యంక మున సీతాకళ్యాణమగును. తక్కిన మూడంకములలో పూర్వరామాయణ కథయంతయు ప్రసారితమైనది. ఇట నాటకనామౌచిత్యము కొంత కొఱవడినది. అగుటనే కాబోలు దీనిని తెనుగున కనువదించిన శ్రీని వాస సోదరులు విచిత్రరాఘవమని పేరుపెట్టినారు. విచిత్రకల్పనా నల్పశిల్పమునకు తావగు ఈనాటకమునకిపేరు తగియున్నది

కథాసన్నివేశము అద్భుతావహమై యున్నను, ఉత్తమపాత్ర లకు పాక్తనకవుల రచనమున ప్రస్ఫుటమగు వ్యక్తిత్వమిందు కొంత గొఱవడినదని చెప్పక తప్పదు.

ఉష అనిరుద్ధుని కాంచినట్లు సీత రాముని తొలుత స్వప్నమున గాంచును. అతని రూపమును చిత్రపటముగ లిఖించును. ఆమె విభ్రమ విరహము చెలులు, చెల్లెండ్రు చెనకుదురు.

ఇందు ఇద్దరు రాములు, ఇద్దరు లక్ష్మణులు, ఇద్దరు విశ్వామిత్రు లేగాక, ఇద్దరు కరాళులు, ఇద్దరు కాశ్యపులును గలరు.

విద్యుజ్జిహ్వుడు	-	విశ్వామిత్రవేషము
రావణుడు	-	రామవేషము
సారణుడు	-	లక్ష్మణవేషము

ధరింతురు.

నాటకము శ్రద్ధతో గాంచకన్నను పఠింపకున్నను సమన్వ యము కుదరదు. ప్రమత్తతకు లోనగుచో నంతయు గడబిడయే యనిపించును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
ఈనాటకము నాదినాటకముతో తెనిగించి వారు —

దాసు శ్రీరామకవి

పాలెపు వెంకటసూర్యగోపాలప్రధాని

జి సుందరరామయ్య

శ్రీనివాససోదరులు దీనిని విచిత్రరాఘవమను పేర ఆఱంకముల నాటకముగ ననువదించిరి. సంస్కృతమున నిది యేడంకముల నాటకము.

పూర్వరామాయణగాథను నాటకీకరించిన వారిలో రాజశేఖరు డొకడు. బాలరామాయణమను నామముగల యీకవినాటకము పూర్వరామగాథను వర్ణించుచున్నది. ఇది పదియంకముల నాటకము. ఇందు డెబ్బదిముగ్గురు పాత్రలు. మహేంద్రపాల మహారాజుచే నియోగింపబడిన సభాసదులయెదుట ప్రదర్శింపబడినదని ప్రస్తావనలో కలదు. కాని నాటకమునకు ప్రయోగశీలత తక్కువ యనియే చెప్పవలసియున్నది. డెబ్బదిముగ్గురు పాత్రలతో నొక నాటకమును ప్రదర్శింపవలెనన్న క్లేశబహుళము. దృశ్యకావ్యముగ కంటె శ్రవ్యకావ్యముగనే దీనికి ప్రసిద్ధి యెక్కువ

బాలరామాయణమున డెబ్బదికిమించిన పాత్రలున్నవి. అందు మెఱుపువలె మెఱసి మాయమైన పాత్ర ఊర్మిళ ఒక్క సీతమ్మ రామునితో నరణ్యమున కేగుచున్నది. లక్ష్మణుడును వారితో పయనమాయెను అట్టితరి ఊర్మిళ తనభర్త ననుసరించి తాను నేగదలచి చూచుచున్నది. ఆ పతివ్రతకు లక్ష్మణుడు కనుసన్నతోడనే వలదని వారించినాడు గురువుల యెదుట ఆమానిని భర్తకనుసన్నల గౌరవించి మసలినది. సీతమ్మను మించినది. ఊర్మిళశీలమునిట్లు రాజశేఖరుడు మెఱుపుతీవవోలె మెఱయింపజేసినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈబాలరామాయణమునను చిత్రవిచిత్ర కల్పనలధికములే. శూర్పణఖ మహావీరచరిత్రమున మంథరావతారమెత్తినది. అనర్ఘరాఘవమున శబరకాంత మంథరలో బ్రవేశించినది. ఇట కైకేయిగా మారినది. చిత్రమగు సీతాప్రతిమ యీనాటకమున నొకచితము.

ఈనాటకము ను తిరుపతి వెంకటకవులు తొలుత ఆంధ్రీకరించిరి ఆవెనుక మరి కవిపండితులెవ్వరును దీనిని ముట్టినట్లు గానరాదు.

ఏకాంకికమగు ఉన్మత్త రాఘవముకూడ రెండనువాదముల నందగా నిది యొకేయను వాదమందుట విచిత్రమే రామకథాసంబంధి నాటకములలో నొకేయనువాదమందిన నాటకమిదియే దీనికికారణము సుదీర్ఘ వర్ణనాన్వితము, అసంఖ్యాక పాత్రాన్వితము నగటచే ప్రదర్శనయోగ్యమును కాకుండుటయు పండితులేగాని సామాన్యుల కాంధ్రీకరింపనలవికామియు కావచ్చును.

ఉన్మత్తరాఘవము :

దశవిధ రూపకములలో 'అంకము' అనుదానికి యుదాహరణమైనది 'ఉన్మత్తరాఘవము'. నేటిపరిభాషలో నిది ఏకాంకిక. భాస్కరకవి విరచితము. విరూపాక్షుడను కవియు 'ఉన్మత్తరాఘవము' నొకదానిని రచించెనట. భాస్కరవిరచితమగు ఉన్మత్తరాఘవము నందలి యితివృత్తము. 'అరణ్యవాసియై యుండుతటి నొక బంగరులేడిని దెమ్మని సీతకోరినమీదట రాముడు తమ్ముడగు లక్ష్మణునితోగూడ వేటకుబోయె దుర్వాసమునిచే దొల్లి శపింపబడి యొకవనమందు బువ్వులకోయబోయి సీతయున్నప్పటికిని ననువర్తించుచున్న యాశాప కారణముచే నాడు లేడిరూపుగమారుటయు రాముడు సజీవమైనబంగరు లేడితో వేటనుండి మరలివచ్చి పెండ్లమును గానక మతిచెడి వెఱ్ఱివాడు వోలె నిక్కడనక్కడ తిరుగుచు బడ్డ దుఃఖములెల్ల వర్ణింపబడియున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చివరకగస్త్యముని కారుణ్యంబున సీతకు శాపవిమోచనమై సీతారాములిద్దరును గలసికొనెదరు’7.

ఈనాటకమున రాముని విరహవేదన వర్ణింపబడి కరుణరసము పోషింపబడినది.

1816 - 1900 కాలమున శ్రీ కోరాడ రామచంద్రశాస్త్రిగారు దీని ననువదించిరి. ఆతరువాత దీనిని 1899 లో శ్రీ తాడూరి లక్ష్మీనరసింహారావుపంతులు, 1960 లో శ్రీ వేదుల వేంకటేశ్వరశర్మయు ననువదించిరి. తాడూరి వారిది గద్యపద్యాత్మకము. వేదులవారిది కేవల గద్యము.

వీరల యనువాద విధానము తెలియుటకు రెండు మచ్చుతునకలు.

పుష్పములు కోయుచు సీత సఖియగు మధురికతో - ‘అడవులలోని బువ్వలను బండ్లును నదులలోని నీళ్ళును సర్వజన సాధారణమైన ధనమ్ముగాని యొక్కనివికావు. అది గావున నేమిటికై యెవ్వడు కోపింపగలడు. /పూలసజ్జచూచి/ ఆర్యపుత్రునకు దేవతార్చనోపయుక్తములైన పువ్వులు చాలవు. ఈముందఱనున్న వనాంతమందలి మనోహరములైన పువ్వులనెల్లను గైకొని పర్ణశాలకు బోదము’.

/శ్రీ తాడూరి/

‘వనలతలును ఫలపుష్పమూలాదులును, నదీజలంబులును సర్వజన సాధారణములై యుండునుగదా! అందుచే ఏబుపికైనను ఎందులకు కోపించుటకు వీలుండును. శ్రీరామునకు దేవతారాధనోపయుక్తములగు పుష్పంబులు కోయంబడినవి. దీనికి ఎదుటనున్న వనాంతరమునగల పుష్పములను గ్రహించి పర్ణశాలకు బోవుదము’. /శ్రీ వేదుల/

7. తాడూరి లక్ష్మీనరసింహరావుపంతులు. ఉన్మత్తరాఘవపీఠిక.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాముడు : /ప్రటిచూచి/ వత్స ! ఈలతనున్న పువ్వులే జానకి కోసినదనుకొనెదను. ఎట్లంటేని -

తే. గీ. ఎంతయును వేడ్కతోఁ బువ్వులెల్లఁ గోసి
తలిరుబోఁడి తొడిమలు మాత్రము మిగిల్చె
పాలివైచిన యాపల్లముల ముక్క
లివియె కనఁబడుచున్నవి యిందునందు /శ్రీ తాడూరి/

/మలలచూచి/ వత్స! ఈలతయందే జానకి పుష్పములను కోసి యుండెనని ఊహించుచుంటిని తొడిమలు మాత్రమే మిగిలియున్న ట్టియు, చిగురుటాకులనుండి పరచ్యుతములగునట్టి యీ కుసుమరాజం బులు సీతాపరిచితములని చెప్పకయే చెప్పుచున్నవి. /శ్రీ వేదుల/

దిజ్ఞాగుని నాటకమున పుష్పకాల యట్లు ఈనాటకమున పుష్పాపచయము కథానిర్వహణమునకు ఉపకరించినది.

బంగారులేడి వాల్మీకిరామాయణమున మారీచమాయ భాసుని ప్రతిమలో శాద్ధమృగము. రెండింట నిది రామునిచే సంహరింప బడును. ఈనాటకమున నది రామునిచే సజీవగ్రాహముగ కొనిరా బడును. భాసుని, భాస్కరుని నాటకములందు కాంచనపార్శ్వమృగ ములకు మారీచ సంబంధము లేదు. తరువాతి కథతో దీనికి సంబంధము లేదు. పుష్పాపచయ సమయమున జానకీకరభ్రష్టమగు మణివలయము వియోగవిలాపి యగు రామునకు దొరికి వాల్మీకిరామాయణమున హనుమంతుడు తెచ్చిన చూడామణివలెనే శృంగారలలిత భావమును కలిగించును.

శ్రీతాడూరివారు బహుగ్రంథకర్తలు. ఈనాటకమునకు 1932లో రెండవకూర్పు కూర్చుచు ఈపుస్తకము బహుళామోదము నందినదని నారు. రామకథపట్ల ఆంధ్రులకుగల అదరణకు మఱియొక మాన దండము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుభటు దూతాఙ్గదము ఛాయానాటకము. దీనిని దోమా వేంకటస్వామిగుప్తగారు ఆంధ్రీకరించిరి.

ఇందు అంగదుడు రావణుని యొద్దకు రామదూతగా వచ్చుట విషయము. అట్టియెడ రావణుడు మాయాసీతను గల్పించి తన అంకమున సీతను కూర్చుండబెట్టుకొనును. అందునకు తొలుత పలురావణులు దర్శనమిత్తురు. తొలుతనే ఆశ్చర్యచకితుడైన అంగదుడు సీత రావణుని అంకపీఠము అలంకరించుటగాంచి అద్భుతమున మునుగును. అంతలో ఆమాయాసీత తాను రావణుని వరించితిననియు, తనకై రాముని వృధాశ్రమ లనావశ్యకమనియు పలుకును. సీతాదేవి యిట్టి విధముగా పలుకుటతో అంగదుడు తెల్లబోవును. సీత అగుచో ఇట్లు పలుకదు. ఈమె సీతయై యుండదు ఇది రాక్షసమాయ కానోపు నను కొను నంతలో నొక రాక్షసి ప్రవేశించి నిజసీత ఉరిపోసికొన ప్రయత్నించుచున్నది. రక్షింపుడనును. విషయము బోధపడి అంగదుడు స్థిమితపడును.

అ తరువాత రామరావణులయుద్ధము చిత్రాంగద, హేమాంగదులను ఆకాశసంచారులగు గంధర్వులచే వర్ణింపబడును.

సుభటుడు పదవాక్యప్రమాణపారీణుడు. విభీషణుని రావణునిచే బాంధవాభాసుడనిపించును. సీతను విభీషణునిచే రాక్షసకుల కాలరాత్రి అనిపించును. ఇట్టి పదగుంఫనలు పెక్కులీ దాటకమున గలవు.

వాల్మీకిరామాయణమున మాయాసీతను యుద్ధరంగమున ఇంద్రజిత్తు సంహరించినట్లు గలదు. ఈ నాటకమున యుద్ధమునకుముందే మాయా సీతను ప్రవేశపెట్టి అద్భుతరసమును పోషించెను.

ప్రసిద్ధములయిన పై పదిరెండు సంస్కృతనాటకములు తెనుగునకు వచ్చినవి. ఇందు తొలుదొల్త ఆంధ్రీకృతమైనది ప్రసన్నరాఘ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వము. దాని ముద్రణ 1887 లో. నేటికి యెనుబదియేండ్లు గడచినవి. ఈ యెనుబది యేండ్లలో నీ పదిరెండు నాటకములు ఏబదిమందివరకు అనువదించియున్నారు. ఉత్తరరామచరిత్రమును పదిమందికిపైగా ప్రతి మను పదిమందివరకు, కుందమాల నయిదుగురకుపైగ ననువదించి నారు, బాలరామాయణము తక్క మరియే యొక్కనాటకమును నిద్ధ రయిన నాంధ్రీకరింపక నుండలేదు. ఇది ముద్రిత నాటకముల విష యము. కొన్ని యముద్రితనాటకముల విషయము కూడ వినిపించు చున్నది.[8]

ఈ యనువాదములలో నేయొక్కటియు రంగస్థలముల రాణ దేరలేదనియు, రంగస్థలముల రాణదేరు అవకాశములేని యీ నాటక ములు పదింపదిగ ననువాదితము లగుటకు కారణము దురూహ్యము గ నున్నదనియు కొందఱి యభిప్రాయము

అభిషేక, యజ్ఞఫల, ప్రతిమ ఎన్నగు బహురామనాటకాను వాదకులయిన శ్రీ బులుసు వేంకటేశ్వర్లు ఈసందర్భమున నిట్లు వ్రాయుచున్నారు.

'ఒకే నాటకమును బహువురు కవు లనువదించుటయు 'ముఖే ముఖే సరస్వతీ' యన్నట్లివి యన్నియు నొక్కొక్కదృష్టిలో బాగుండు టయు సంభవించినది. నేటి సంస్కృతనాటకాంధ్రీకరణములు సార స్వత ప్రియులకు దక్క నొరుల కంగీకృతములు కావు. రంగస్థలముల

8 అనర్ఘరాఘవనాటకమును కుంగంటి సూర్యనారాయణశాస్త్రి, కవి రాజు మల్లాది వేంకటవిశ్వనాథశర్మ కూడ ననువదించిరని - శ్రీ యుణ్ణి వేంకటవీరరాఘవాచార్యులు అనర్ఘరాఘవ పీఠికలో వ్రాయుచున్నారు. ఇట్లితర నాటకముల విషయమునకూడ విన బడుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రదర్శించి సభాసదులను రంజింపజేయుట కీనాటకములు పనికిరావను కొను దుర్దినములు వచ్చినవి. విశ్వవిద్యాలయములలో పాఠ్యగ్రంథములుగా ననువాద నాటకములే నిర్ణీతములగుచుండుట నేటికాలమున సైత మాంధ్రీకృతములు వెలువడుటకు ప్రధానకారణ మనవచ్చును. ఇక విశ్వవిద్యాలయాధికారులు పాఠ్యగ్రంథములుగ నిర్ణయింపకున్న నీ సంస్కృత నాటకాంధ్రానువాద వాఙ్మయము నశింపవలసినదే యనుట కెట్టి సందియమును లేదు. పదికాలములపాటు విశ్వవిద్యా లయాధికారు లనువాదనాటకముల నిట్లు ప్రోత్సహించుచు నీ వాఙ్మ యశాఖ నశింపకుండ గాపాడు చుందురుగాక!'

శ్రీ బులుసు వెంకటరమణయ్యగారిట్లు వ్రాయుచున్నారు. 'కళాశాల విద్యార్థులకు నాటకస్వరూపము సుగమము కావలెనను అభి ప్రాయమున విద్యాధికారులు సాధారణముగ సంస్కృతానువాదము లనే పఠనీయములుగ నేర్పరచుచున్నారు.

దీనినిబట్టి సంస్కృతనాటకముల కొకక్కదానికి పలు అనువాద ములు వెలువడుటలో కొంతబాధ్యత విశ్వవిద్యాలయములకు చేరు చున్నది. ఈబాధ్యతకుతోడు విశ్వవిద్యాలయములు మఱియొక బాధ్య తనుకూడ చేపట్టుట అవశ్యకర్తవ్యమనవలయును. వారు ప్రోత్సాహము నిచ్చి యీనాటకములలో అర్హములు, అనకూలములు నైన వానిని కళాశాలలలో, విశ్వకళాపరిషత్తులలో ప్రదర్శింపజేయవలసియున్నది. ఈ నాటకములలో నన్నియు కాకపోయిన కొన్నియైన పూర్వము రంగస్థలముల ప్రదర్శితములై రాణదేరి యున్నట్లు చరిత్ర చెప్పు చున్నది.

ఆధునికయుగమున కూడ నీసందర్భమున కొంత ప్రయత్నము జరగకుండపోలేదు.

తాము అనువదించిన యుత్తరరామచరిత్రకు పీఠిక వ్రాయుచు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
శ్రీ వేదము వెంకటరాయశాస్త్రి యొక్క ప్రదర్శనమును గురించి యిట్లు వ్రాయుచున్నారు.

'ఈ లోకోత్తర నాటకము శ్రవ్యప్రబంధముగా రంజించును గాని దృశ్యముగా రంజింపదని పాశ్చాత్య సంస్కృత పండితులను నూతన మతప్రియులగు నస్మదీయులే కతిపయులను పలికిరి. కాని, ఇది దృశ్యముగా నత్యంతరంజకమగునని అబాల్యము నాతలంపుగా నుండెను. మదరాసు క్రిష్టియన్ కాలేజీలో ప్రధాన సంస్కృతోపాధ్యాయుడనై నంతట బి. ఏ. పరీక్షకు ఉత్తరరామచరిత్ర పఠనీయముకాగా నాశిష్యులకు బై మతభేదమును, నామతమును తెలిపి, తదీయ స్థాపనార్థము వారిచేత ఈనాటకమును మదరాసు పౌరసౌధములో ఆడించి, ఇది రంగమందు అత్యంత రంజకంబనియు, అతిశాకుంతలమనియు, కిక్కిఱిసిన వేగురు రసిక విద్వజ్జనులకు ప్రత్యక్షముగావించినాడను'.

ఇది సంస్కృతనాటకవిషయము కానగును అనువాదిక నాటకముల విషయము కూడ నిట్టి యుదంతమే నడిచినది 1883లో తాము అనువదించిన ఉత్తరరామచరిత్ర ఆంగ్లపీఠికలో శ్రీ వావిలాల వాసుదేవశాస్త్రి గారిట్లు వ్రాసినారు.

'It must, of course, be a source of pleasure to all workers in this field and to those who are interested in their success that under the auspecious of Mr. K. Veeresalingam Pantulu ...... a dramatic company was formed by the students of our College, who performed on the stage ... ... plays. purani and on that account, very desirable, some of which will ... ... be presented to the public'.

అట్టి ప్రయత్నము ఈనాడును సాగుట వాంఛనీయము.

సంస్కృత రామనాటక కర్తలను శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారు రామకథా భాష్యకారులని ప్రస్తుతించి యున్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భాసకాళిదాస భవభూతి ఁజ్ఞాగు, లకుఁబ్రిశస్త వాగ్విలక్షణుఁడు మురారి భట్టునకును రామకథాభాష్య, కారులకును మోడ్పుకై ఘటింతు'

/రామాయణ కల్పవృక్షము/

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వతంత్ర నాటకములు

పాదుకాపట్టాభిషేకములు

రామాయణమును వివిధఘట్టములుగ నాటకములు

సంపూర్ణ రామాయణములు

సీతాకల్యాణములు

రావణ సంహారగాథ - వివిధనామములలో నాటకములు

లంకాదహనములు

శ్రీరామాంజనేయ యుద్ధములు

కుశలవ యుద్ధములు

శంబుక వధ

పృధ్వీపుత్రి

అశోకము

ఉదారరాఘవము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వతంత్ర నాటకములు

అనువాదనాటకముల విమర్శనము వెనుక ఆంధ్రనాటకములలో స్వతంత్ర నాటకముల విషయము ప్రస్తావింపవలసి యున్నది. సంస్కృతమునగల రామనాటకములన్నిటిని తెనుగునకు వచ్చినను ఆంధ్రనాటక రచయితలకు తృప్తి కలగలేదు. స్వతంత్ర రామనాటక రచనకు కలము పట్టిరి. సంస్కృత నాటకములలో నొక్కొక్కదానినే పలువురు ఆంధ్రీకరించియున్నారు. ఆంధ్రీకరణములే అతిగా వెలువడగా స్వతంత్రనాటకములు వెలువడుటలో ఆశ్చర్యములేదు.

ఒకే ఘట్టము పలువురిచే నాటకీకరింపబడిన నాటకములెన్నియో గలవు. అట్టివానిలో పాదుకాపట్టాభిషేకము తొలుత పేర్కొనదగినది.

పాదుకాపట్టాభిషేకఘట్టము రామాయణములో చిత్తాకర్షణీయములయిన ఘట్టములలో నొకటి.

ఆఘట్టము సంస్కృతసారస్వతములోకంటె ఆంధ్రసారస్వతమున కవుల ప్రత్యేకమన్ననకు పాత్రమైనదన వలసియున్నది.

సంస్కృతమున పాదుకాసహస్రము మున్నగు కావ్యములు ఒకటిరెండు లేకపోలేదు పాదుకాసహస్రకర్త శ్రీ వేదాంత దేశికులు. ఆయన తనకు కవితార్కికకేసరి, వేదాంతాచార్య మున్నగు బిరుదులకంటె పాదుకాసేవకుడు అనుపేరే ప్రియతమమైనదని భావించిరి. ఆకావ్యమునందలి వెయ్యియెనిమిది శ్లోకములందు భరతుడు పూజించిన శ్రీరామపాదుకలవర్ణనమే కాక నారాయణుని వివిధావతారముల విషయములును ప్రస్తావితములైనవి.

ఆంధ్రమున మాత్రము శ్రీరామ పాదుకల విషయము ప్రత్యేక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రిపత్తి నందినది. కాసులపురుషోత్తమకవి ఆంధ్రనాయకశతకమున 'గుహుడుపాదములు గట్టిటకుబ్బు నెనరున' అనుచున్నాడు. భవ దంఘ్రులుచూపగదే అను మకుటముతో పాదారవిందవింశతి తెనుగున వెలసినది. ఇట్లు శ్రవ్యకావ్యములుగనే గాక ఆంధ్రమున ఆఘట్టము ప్రత్యేక నాటకరూపమును పొంది పరిఢవిల్లినది.

రామకథకు సంబంధించి సంస్కృతమున అనేకనాటకములు వెలసినవి. కాని యొక్కదానియందున పాదుకాపట్టాభిషేఘట్టము ప్రత్యేకపరామర్శమంద లేదు పట్టాభిషేక కథామాల అనదగిన భాసుని అభిషేక నాటకమున సుగ్రీవవిభీషణ రామ పట్టాభిషేకములు ప్రస్తావితములైనవే కాని పాదుకాపట్టాభిషేకము యొక్క ప్రసక్తి ఆనాటకమునందలి అభిషేకముల యంతస్థును అందలేదు

ఆంధ్రమున మాత్రము పాదుకాపట్టాభిషేకములు రెండు పుంజీలకుపైగా పుట్టువు నొందినవి.

వీనికి సంస్కృతమూలములు లేకపోవుటచే నివి స్వతంత్ర నాటకములే

దశావతారములలో రామావతారమున పాదములకు అధికపూజ్యత అలవడినది. రామునిపాదములు సోకి రాయిరమణియైనది. ఆతని పాదుకలు సింహాసనమెక్కి పూజ్యతను పొందినవి. రామావతారమున పాదుకలకింతటి ప్రాముఖ్యముండుట వలననే ఆంధ్రనాటకకవులకు అవి నాటకవస్తువులైనవి.

పానుగంటి, ధర్మవరము, కోలాచలము మున్నగువారు పాదుకా పట్టాభిషేకనాటకములు వ్రాసిరి.

1. పాదుకాపట్టాభిషేకము - పానుగంటి లక్ష్మినరసింహారావు 1908
2. ,, - ధర్మవరము రామకృష్ణమాచార్యులు 1914

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

?. ,, - కోలాచలము శ్రీనివాసరావు 1920

4 ,, - దాసు నారాయణరావు 1908

5. ,, - టి. యస్. రామకృష్ణయ్య 1915

6 ,, - పుట్టా రామన్న 19?8

7. ,, - పప్పు సూర్యనారాయణ 1932

7. ,, - అవసరాల శేషగిరిరావు

9 ,, - కొడాలి సత్యనారాయణ

10. ,, - మంగిపూడి రామచంద్రశాస్త్రి

11. శ్రీరామపాదుకాపాలనము-గుండు లక్ష్మణశాస్త్రి 927

2 పాదుకశ్రీరామ - ద్రోణంరాజు సీతారామారావు 19?6

13 పాదుకశ్రీరామసామ్రాజ్యము-టి. అమరయ్య 1933

14. విచిత్రపాదుకాపట్టాభిషేకము-జనమంచి శేషాద్రిశర్మ.

వీ: లో పానుగంటి, ధర్మవరము వారివి 1910 ప్రాంతమున పుట్టువునొందినవి. 1926 నాటికి ధర్మవరము వారిది నాలుగుకూర్పులను పానుగంటి వారిది మూడుకూర్పులను అందినవి. పానుగంటివారి నాటకమున నాందిప్రార్థనము కూచివారిట్లు చేసినారు.

చ. సురలకునైన యోగులకు సూరులకైనను సత్తపోవ్రతా
చరణులకైన ధ్యానమును సల్పుట కందగరాని మంగళా
కరరఘురామ పూతపదకంజము నొదలనెప్పుడూని యా
భరతుని దుఃఖమార్చిన శుభ దపాదుక లోముమివ మలన్

మృదుల సురభిమల్లికా మిళితమాల
సుమ్మియిందలి పాత్రవర్గమ్ము, గాని
దానిలో నుల్లిపూలు దవిలెరెండు
వక్ర చారిత్ర మంథరావనిత, కైక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మల్లెపువ్వులవంటి పాత్రలు కల రామాయణములో కైక, మంథర-మాత్రము రెండు ఉల్లిపువ్వులని చమత్కరించినాడు.

ధర్మవరమువారి నాటకములో మంథర, కథానాయికగా పేర్కొనబడినది మంథర దుశ్శీల, దుర్హృదయ, చతుర, తగులమారి, సాహసవతి తనకపటోపాయమున భరతుని తనవలలో వేసికొనుటకు ప్రయత్నించును. తన మోహము తెలుపుచు భరతునికి జాబు వ్రాయును కౌసల్య యనాలోచితాపవాదము, భరతుని సంతాప వాక్య సమితి రసమయములు. ఈనాటకమున రాముడరణ్యమునకు బంపు వరమడుగకుమని కౌసల్యాసుమిత్రలు చేతులంటి బ్రతిమాలి నప్పుడామె హృదయము కరగి నీరైనది మంథరవలదని సైగచేయగా ఆమె మరల బిగిసినది.

ధర్మవరము వారి కాపురపు కాణాచియగు బళ్లారికే చెందిన కోలాచలమువారుకూడ ఒక పాదుకాపట్టాభిషేకము వ్రాసిరి /1920/ ఈ నాటకపీఠికలో 'శ్రీరామజననమునుండి లంకాదహనమువఱకును, ఉత్తరరామాయణములోని లవకుశ నాటకమును రచించి, పాదుకా పట్టాభిషేకనాటకము ధర్మవరము కృష్ణమాచార్యులవారు రచించి యుండిన కతంబుననే వ్రాయక వదలితిని. ఆకారణము మా సుమనో రమసభవారికి దృప్తికరముగలేక తమకును ప్రత్యేకముగ నొకనాటక మవశ్యకమని నన్ను బాధింప .. .... వారి యిష్టానుసారంబుగనే వ్రాసితిని. ఒక పట్టణములోనే వేర్వేఱుకవులు రచించిన రెండు నాటకము లుండుట చెడును. కవులకు స్పర్ధలు లేకున్నను నాయా సంఘము వారికి నభిమానసాంబంధిక మనస్తాపములు కలుగుచుండును. దుర్వాదములును ప్రబలును. పురాణనాటకములు రచించుటయందు గవులకు బదసంఘటన కష్టముతప్ప నితివృత్త కల్పనాకష్టమేమియును లేదు' అని వ్రాసినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇతివృత్త కల్పనాకష్టము లేదనుచునే పీరు పాత్రపోషణమున ధర్మవరమువారికి భిన్నమార్గము త్రొక్కినారు. ఈ నాటకమున మంధర కైకలు సహజదుర్వినీతలు కారని తెలుపుటకు ప్రయత్నము జరిగినది. మంధర దేవకార్యార్థ సాధకోపయోగమని సూచన.

కైకవరముల సంగతి రామునితో చెప్పగా దశరథుడు కైకను న్నబోవును. అంతట రాముడు అడ్డుపడి తండ్రిని కూర్చుండబెట్టును. రాముడు వనమునకు బోనుండగా లక్ష్మణుడాతనితో వచ్చుటకు వర మడుగును. అప్పుడు కౌసల్య 'వరములు మనకొంప తీసినవి. అట్టి వరము లడుగవలదు. నీవు రామునిచే వరమ్ముగైకొని యేమియు దెలి యని నీతల్లి నేల దుఃఖవారాశిని ముంచెదవు? అని లక్ష్మణునితో నను ఏడ్పుగోళ్ళవర్షములు. 'కామించి కైకను కఠినవరమ్ముల నొసగె తండ్రియటంచు గసరకమ్మ' అని రాముడు కౌసల్యతో నను.

వనమున కౌసల్యతోపాటు కైకకూడ రామునితో 'నిన్ను జన కుడు లేనిబిడ్డగ సల్పితినయ్య' అని వాపోవును. ఆమె పశ్చాత్తాపము ప్రస్ఫుటమగును. ఆమె తాను శాకినినని కెకయాధిపునింటి కీటకము నని, కాకుత్థ్స గృహనాశఘూకమునని యనుకొనును.

పాదుకాపట్టాభిషేకనాటకములలో ఈ మూడును మెఱుగైనవి. కడమవి వీనితరువాత చెప్పదగినవి.

గుండు లక్ష్మణశాస్త్రి తమనాటకమునకు శ్రీరామపాదుకాపాలన మని పేరుపెట్టిరి. వీరి పూర్వులు గుండు రామస్వామిశాస్త్రులవారు సీతాకళ్యాణమను సంస్కృత చంపువు వ్రాసిరి. శ్రీ లక్ష్మణశాస్త్రి శ్రీరామ దండకమును, శ్రీరామచంద్ర విలాసమను ఐదాశ్వాసముల మిశ్రగ్రంథ ప్రబంధమును వ్రాసిరి అందు కైకపాత్ర చిత్రణమున వీరు వాల్మీకికి చాలదూరము పోయిరి. సాముద్రికశాస్త్రవేత్త సీతకు వనవాసము కలదని ఆమె చిన్ననాటనే చెప్పెనని వ్రాసిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వీరిదృష్టిలో కైక మఱింతదుష్టురాలు. నారచీరలు కట్టుకొను విధానము సీత తెలియదనగా కైకతనలో 'నారచీరలు గట్టలేవేమి? ఎంతనంగనాచివే! ఇంక బదునాల్గు వత్సరములను నీకడవిలో దాసీలు గట్టెదరు గాబోలును! పుట్టంబుగట్టి దొత్తువలె నుండ నత్తవెంట గొనిపోరాదా? ఎవ్వరు గట్టెదరు? లేకన్న దారమును దోరముగట్టినవాడే నారలగూడ గట్టునులే' అనుకొనినదట.

శ్రీదాసు నారాయణరావు పాదుకాపట్టాభిషేకనాటకము అపశకునములతోనారంభమగును. తప్పతాగిన తప్పెటువాడు పట్టాభిషేకము జరగదని చాటింతుననునట. బలవంతముగ మీదగాని ఆ అపశకునపు మాటలు వాడు మానడట. రాము నూరేగింపనాయత్తపరచుచున్న పట్టపుటేనుగు నలంకరింపబోవ నయ్యది కాలికితగిల్చిన యినుపసంకెలి దెంచికొని జనులు తల్లడమొంద వీధులవెంట బరువెత్తినదట.

ఇందు దశరథుడు చనిపోయినపుడుగూడ కైకను మంథర వెళ్ళవద్దనును. దానిమాట పాటించక కైక వెళ్ళును. మంథరను మఱింత నీచముగ చిత్రించుటకు ఈనాటకమున కవి ఈపంథము పట్టినాడు.

కోలాచలము మున్నగువారు పాదుకాపట్టాభిషేకమునంది గ్రామమున జరిపించినారు. శ్రీ దాసు నారాయణరావు, శ్రీ దోర్బం రాజు సీతారామరావు పట్టాభిషేకము వనముననే గావింతురు. సీతారామారావుగారి పాదుకా పట్టాభిషేకవిధానమిట్లున్నది.

భరతుడు – ఈపాదుకలకభిషేకమిచ్చుటనే యొనర్చెదగాక!
వసిష్ఠ – ఇచ్చట బీఠములేదే
భరతుడు – వీనిని నాశిరంబున ధరింతును
/శిరముపై బెట్టుకొనును/

పాదుకాపట్టాభిషేక నాటకములు ఇన్నిపుట్టినవి. పాత్రపోషణమున భిన్నత్వము చూపినవి. ఈనాటకములలో కొన్ని రెండుమూడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూర్పు నుకూడ పొందియుండుటచే నవి యానాళ్ళలో బహుజనా మోదము నందిన వేయనుకొననగును.

ఒక్క పాదుకాపట్టాభిషేకమేకాదు రామాయణమునంతను వివిధ ఘట్టములుగ విభజించి నాటకీకరించుట కానాడు ప్రయత్నములు సాగినవి.

పైన పేర్కొనిన పాదుగాపట్టాభిషేక నాటకకర్తలలో పానుగంటి లక్ష్మీనరసింహారావు, ధర్మవరము రామకృష్ణమాచార్యులు, కోలాచలము శ్రీనివాసరావు, ఒక్కచేతిమీదుగా రామాయణమునంతను వివిధఘట్టములుగ విభజించి దృశ్యప్రబంధములుగ రూపొందించి కొంతవఱకు బహుజనామోదమును పడసిరి.

వీరుగాక 1890 మొదలు 1930 వరకు గల నలుబది సంవత్సరముల కాలములో రామాయణకథను ఒక్కచేతిమీదుగా నాటకరూపమున వెలయించుటకు మరి పదిమంది వరకు శ్రమించిరి.

వారిలో శ్రీ కోపల్లి వెంకటరమణరావు. శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహము, శ్రీ జనమంచి శేషాద్రిశర్మ ఆదూరి వెంకటరంగస్వామి అయ్యరుగారు. శ్రీ కొండాభొట్ల సుబ్రహ్మణ్యశాస్త్రి, మల్లాది అచ్యుత రామశాస్త్రి, దుర్భాక రాజశేఖరకవి, శ్రీ పసుమర్తి యజ్ఞనారాయణ శాస్త్రి, ద్రోణంరాజు సీతారామారావు మున్నగువారు గలరు.

వీరిలో కోపల్లెవారు 1898 లో సీతాపరిణయమను పంచమాంక సమన్వితమును, ఆంధ్రపద్యగద్యాత్మకమును నగు నాటకమును ప్రచురించుచు పీఠికలో నిట్లు వ్రాసిరి.

'బాలకాండము నందలి కథను సంక్షేపించి 'శ్రీరామజననము' అను నాటకమొక్కటి సుసర్ల అనంతరావు నాప్రియమిత్రుడు వ్రాసి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రకటించియుండెను. నేనును నరణ్యావాసము మొదలు పట్టాభిషేకము వఱకు 'శ్రీరామవిజయము' అను నాటకము వ్రాసి ప్రకటించితిని. జనన జయంబులిట్లు ప్రకటీకృతంబు లగుట గళ్యాణంబొక్కటి మాత్రము మిగిలియుండె అదియును గాంచి కృతార్థుడనుగాదలంచి విశ్వామిత్రయాగ సంరక్షణము మొదలు కల్యాణము వఱకు నాటకము రచించి ప్రకటించుచున్నాడ'.

జనన. కల్యాణ, జయములతో రామాయణమంతయు దృశ్య కావ్యమైనది. కాని కోపల్లెవారి రచనము ప్రశస్తముకాదు. అప్రశస్త మగు విషయముల నెన్నిటినో వారీ నాటకమునందు ప్రవేశపెట్టిరి.

నేటిదినము జరుగగల అహల్యాశాపమోక్షణము చూచుటకై నా భర్త గౌతమాశ్రమమునకు బోయియుండగా నింట నొంటరి దాననై యున్న నన్ని[illegible]పాపాత్ముడు వెంబడించి నాడని ఒకమునికాంత లక్ష్మణునితో మొరలిడుట - భీషణుడను రాక్షసుడు రాముని ఖడ్గాహతిచే మందరుడను గంధర్వుడగుట - అహల్యను గౌతముడు స్వీకరింపవచ్చునని సభనిర్ణయించుట - రాముడు బిందుసేనుడను తనచెలికాని మూలమున సీతచిత్తరువు 'చూచుట - బ్రాహ్మణవేషమున రాముడు సీతకు సాముద్రికము చెప్పుట. 'కలనాయెందటికో యశక్యముగునక్కాండాన నంబెక్కిడం' అని రాముడు శివధనుర్భంగ సందర్భమున ఆందోళితుడగుట మున్నగునవి కోపల్లెవారి సీతాపరిణయమున కలవు.

శ్రీరామ విజయము గూడ నిట్టి యనౌచిత్యముతోడనే కూడి యున్నది.

పర్ణశాలలో సీతకు స్వప్నము - తన్ను ఎవరో ఎత్తుకొనిపోయి నట్లు. ఈ స్వప్నమునకు కొలదిసేపుపిమ్మట నేమాయలేడి వృత్తాంతము రావణవధానంతరము తనసన్నిధికి కొనిరాబడిన సీత తన పాదములంట బోవగా రాముడువారించుచు తా.నామె నొల్లనని చెప్పుచు, విభీషణుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంజనేయులు, సుగ్రీవుడు, అంగదుడు, సుషేణుడు మున్నగువారిని చూపించుచు వారిలో నొకని వరింపుమనును. సీత చిచ్చున నుఱకగా రాముడు తొట్రుపాటుతో -

చ 'అంబల వైరి వేడి ప్రళయాంబుదవృష్టిని వహ్నినార్పునా ?
సంలలిత వారణాస్త్రముల జక్కడగింతునొ కీలికీలలన్'

చ. 'కడచెను గార్యమేలయిలి కామినినీఱుగు చుండు నింతకున్
కడువడి నేనగూడ బ్రియకాంతవలె న్జారనా గృశానునిన్'

యనుకొనును. రాముడు చేసి డి అవివేకకార్యమని దశరథుని ప్రేతము పలుకును.

సప్తాంకసహాన్వితమగు ఈ నాటకమంతయు నిట్టి రసభంగకర మగు రచనతో నిండారియున్నది. నాటకకర్త వటుకుడుకూడ నగుట ఇది యానాళ్ళలో కొంత ప్రచారమందినట్లే కనిపించుచున్నది. శ్రీరామవిజయము రెండవకూర్పు 1914లో ప్రచురించుచు శ్రీ నరబావా వేంకటనరసింహారావు పీఠికలో నిట్లు వ్రాసినాడు.

'సుమారు ఇరువది సంవత్సరములనుండి మన యాంధ్రమండల మునగల నాటకసమాజికులందఱు సంపూర్ణానురాగమున నీగ్రంథమును గౌరవించుచున్నారు. కవి కడుపిన్నవయస్సున కాకినాడ నాటక సమాజ సభ్యుడైయున్నకాలమున వారికొఱకు దీనిని రచియించి యున్నాడు. ఈరామవిజయము వెలువడిన పిదప 'చాలకాలమువరకు నితరులెవ్వరు నీకథను మరల నాటకముగ వ్రాయసమకట్టలేదు. కాని యీనడుమ నొకరిద్దరు వ్రాయుట చూచినాను. ఈ గ్రంథకర్త ప్రప్రథమమున నాంధ్రనాటకరచనకు గడంగినవారిలో నొక్కడు'.

ఇక చిలకమర్తి లక్ష్మీనరసింహారావుగారి రామనాటకములు. లబ్ధప్రతిష్ఠుల గయోపాఖ్యాననాటక ప్రతిష్ఠగల శ్రీ చిలకమర్తి లక్ష్మీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నరసింహముగారు రామనాటకరచనము కావించిరి ప్రారంభదశలో స్వతంత్రముగ కొన్ని రామనాటకములు రచించిరి. స్వతంత్రముగ వ్రాసిన రామనాటకములు 1890 ప్రాంతమున రంగస్థలమున ప్రదర్శితములైనట్లు కూడకలదు.[9] కాని వారి రామనాటకము లేవియు స్వతంత్రములుగాని, అనువాదములుగాని యంతగా రాణించలేదు.

శ్రీజనమంచి శేషాద్రిశర్మగారుకూడ రామనాటకముల వ్రాసిరి. 'రామకథ తీరపు వేడుకనించు' నని ఆమహనీయుని దృఢవిశ్వాసము. రామకథను నిర్వచన పద్యకావ్యముగ యథావాల్మీకముగ తెనిగించియు, దానికి శ్రీరామావతార తత్త్వమను పెద్దపీఠికా గ్రంథమును అనుసంధించియు, వచనమున సంగ్రహరామాయణమున రచించియు తనివి సనకవారు రామకథను దృశ్యప్రబంధముగ కూడ వెలయించిరి. రామకథాఘట్టములలో ఆంధ్రులకు అత్యంతప్రీతిపాత్రమైన పాదుకా

---

9. తెలుగు నాటక వికాసము - పు. 215 - డాక్టర్ పోణంగి శ్రీరామ అప్పారావు. శ్రీరామ జననము - 1889 డిసెంబరులో రచన. పది రోజులలో పూర్తయినది. ప్రథమ ప్రదర్శనము - 1890 జనవరి' 'ఇందు నాల్గవ అంకములో అప్సరసలు ఋష్యశృంగుని తమవలలో వేసికొని, యాశ్రమమునుండి తీసికొనివచ్చిన ఘట్టములో సంభాషణములు చమత్కారముగ, రసవంతముగా నున్నవని సమాజసభ్యులును, ప్రేక్షకులును ప్రశంసించిరి. ఇందులో గర్భవతియైన 'కౌసల్యయావేశ' మనెడి భాగమొకటి కలదు. గర్భములోనున్న శ్రీరాముడు రావణుని దుర్ణయమునకు రోసి, తన యాగ్రహమును కౌసల్య నోటినుండి వెడలగ్రక్కును. అది కొంత భయంకరముగ నుండును. ప్రేక్షకులారంగము ను కూడ మిక్కిలిగా మెచ్చుకొనుచుండెడివారు. రెండవసారి ఈనాటకము ప్రదర్శింప బడనప్పుడు ప్రకాశముపంతులుగారు కౌసల్యపాత్ర ధరించి ఆయావేశ రంగమును బాగుగా నొప్పించిరి. స్వీ. చ పు. 81.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పట్టాభిషేకఘట్టమును వారు విచిత్రపాదుకాపట్టాభిషేక మను పేర 'సలక్షణ' నాటకముగ వ్రాసిరి. దాని పీఠికలోని వారివాక్యములు -

'విచిత్రపాదుకాపట్టాభిషేకము వ్రాసిన పిదప రామాయణ మంతయు నాటకములుగా వ్రాయవలయునను బుద్ధిజనించె. పాదుకా పట్టాభిషేకానంతరగాథల గొన్ని నాటకముగా .... శ్రీరామచంద్రుడు బట్టాభిషేకము జరిగినంతదనుక గల కథ శ్రీరామవనవాసము'.

ఈ నాటకమున వారు చేసిన పెక్కుమార్పులకు రెండే రెండు ఉదాహరణములు.

1 వింతగ పైకిపోవుచున్న ఖడ్గమునుపట్టుకొని లక్ష్మణుడు దాని వాడి పరీక్షింప దొరకొనును. అపరీక్షలో అఖడ్గము శూర్పణఖ కొడుకు తపస్సు చేసుకొనుచున్న పొదను ఖండించును. శూర్పణఖ విలపించును పోయిన కొడుకు పోనేపోయెను. ఇక నేడ్చి లాభమేమి యనియామె ప్రేమకలాపములో దిగును. తనపేరు కాంచనమాల అనును. తాను కన్యనను. లభ్యమైన నూతనఖడ్గము తోడనే అనగా ఆమె కొడుకును ఖండించిన ఖడ్గము తోడనే లక్ష్మణుడు ఆమె ముక్కు చెవులకోయును.

2. శబరి యిచ్చిన ఫలములను రామునితోపాటు లక్ష్మణుడును భక్షించును. సీతాసుత విలాసము మున్నగునవి వారి యితర రామ నాటకముల నామములు.

ద్రోణంరాజు సీతారామారావు 'శ్రీరామజననము, శ్రీరామ ప్రవాసము, శ్రీరామ విజయము, శ్రీరామోద్యోగము, శ్రీరామాశ్వ మేధము' మున్నగు పెక్కురామనాటకములు రచించిరి. అవి రాశిని పెంచినవేగాని గుణమును కూర్పలేదు.

అదూరి వెంకటరంగస్వామి అయ్యంగారు 'శ్రీరామ బాల్యము,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీరామ ప్రవాసము, శ్రీరామ ప్రస్థానము, శ్రీరామ విజయము' మున్నగు రామనాటకములు రచించిరి.

వీరి నాటకములన్నియు విమర్శింపనక్కరలేదు. మచ్చునకొక్క శ్రీరామబాల్యమునుగూర్చి కొలది వాక్యములు చాలును. ఐదంకముల ఈ స్వతంత్రనాటకమున ద్వితీయాంకమున నిరువురు బ్రాహ్మణపాత్రలను ప్రవేశపెట్టి యజ్ఞములను తీవ్రముగ విమర్శించిరి. అపాత్రల విమర్శనమునకే గాని నాటక ప్రయోజనమునకు కాదు

నాటకమున భాష పాత్రోచితముగ లేదు. విశ్వామిత్రుని నోట పల్లెటూరివారితిట్లుపలికించిరి. మహారాజులయిన జనకుడు, దశరథుడు సామాన్య సంసారములోని బావమరదుల స్థితికి దిగజారి సంభాషించుకొనిరి. నాటకమున పద్యరచన మెక్కువ. సంభాషణకూడ పెక్కుతావుల పద్యములలోనే సాగినది.

తనకు శుభలేఖ పంపియుండనందుకు కారణమేమని రావణుడు వేసిన ప్రశ్నకు ప్రత్యుత్తరముగా జనకునిమంత్రిమాటలు:-

రాక్షసచక్రవర్తి! ఏకశిరస్కులు, ద్విహస్తులునగు సామాన్య నృపాలురకు నొక మహారాజరాజశ్రీ యను వక్కణముబెట్టి దశశిరస్కులు, వింశతిహస్తులగు తమకెన్ని మహారాజశ్రీల బెట్టవలయునో తోపక యాశుభలేఖ నిలిపి తక్కినవానిని పంపితిని. కార్యావసరమున దీనిసంగతి మఱచితిని. కాని యుపేక్ష యేమాత్రముకాదు'.

కొండుభట్లసుబ్రహ్మణ్యశాస్త్రి "శ్రీరామ జననము, సీతాకల్యాణము, సీతాపహరణము, సుగ్రీవపట్టాభిషేకము, సీతాన్వేషణము" అను ఐదు నాటకములలో రామాయణములోని మొదటి ఐదుకాండల కథను చెప్పిరి. ఇందు మొదటి రెండుమాత్రమే ముద్రితములు. కడమవి రచితములై అముద్రితస్థితిలో శిథిలములైనట్లు తెలియుచున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుర్భాక రాజశేఖరకవి "సీతాకల్యాణము, సీతాపహరణము" అను రెండు రామనాటకములు వ్రాసెను.

పనుమర్తి యజ్ఞనారాయణశాస్త్రి సీతాన్వేషణము, శ్రీరామరావణ సంగ్రామములను నాటకములు రచించెను.

మల్లాది అచ్యుతరామశాస్త్రి 'అహల్య, రామరాజ్యవియోగము, శ్రీరామదూత లేక లంకావిజయము' అను నాటకములు వ్రాసిరి.

ఇట్లు సుమారు పన్నెండుగురు కవులు రామాయణమును దృశ్యరూపమున ప్రదర్శింప ప్రయత్నించిరి. వారిలో ముగ్గురు కవులవి కొన్నివిధముల మిన్నగనున్నవి యనవచ్చును. ఆముగ్గురును ఈ శీర్షికలో తొలుత పేర్కొనిన ధర్మవరము రామకృష్ణమాచార్యులు, కోలాచలము శ్రీనివాసరావు, పానుగంటి లక్ష్మీనరసింహారావు

ధర్మవరమువారు ఆంధ్రనాటకపితామహులు. వారినాటక రచనా చాకచక్యము కొంత పాదుకాపట్టాభిషేకఘట్టమున ప్రస్తావింపబడినది. వారి యితర రామనాటకములును నిట్టి ప్రశస్తి నందినవే.

ఇక కోలాచలము శ్రీనివాసరావు ఆరు రామనాటకములను రచించిరి. శ్రీరామజననము, సీతాకల్యాణము, పాదుకాపట్టాభిషేకము, లంకాదహనము, పట్టాభిరామాయణము, కుశలవనాటకము. కోలాచలమువారు గొప్ప నాటకకర్తలేకాక గొప్పరామభక్తులు నై యున్నారు. నలుగురు కుమారులు వీరికి రామ, భరత లక్ష్మణ పేళ్ళవలెగాక అంత తఱుచుగా లోకమున వాడుకలోలేని శత్రుఘ్ననామమును తమనాల్గ కుమారునకు పెట్టిరి. వీరి నాటకములు కొంతవరకు వైచిత్ర్యమంత ములనవలసి యున్నది.

పానుగంటివారు గొప్పనాటకకర్తలే కాక కోలాచలము వారివలె గొప్పరామభక్తులు కూడనై యున్నారు. వారి రామభక్తి వారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ కూచి నరసింహముతో కలసి రచించిన భద్రాచలయాత్ర యను ఖండకావ్యమున లెస్సగ ద్యోతకమగును.

రాశిలో గుణములో ప్రథితములైన నాటకములు వ్రాసిన ఆంధ్రనాటక కర్తలలో పానుగంటి లక్ష్మీనరసింహారావు తొలుత పేర్కొన తగినవారు. వారు రామకథ నంతయు నైదు నాటకములుగ రచింప పథకము వేసికొనినారు. ముందు అయోధ్య కాండలోని గాథను పట్టభంగరాఘవమను పేరను వ్రాసిరి. అదే పాదుకాపట్టాభిషేకమను పేర తెలుగునాట ప్రసిద్ధమైనది. దీని విషయము ఇవలకే ప్రస్తావితమై యున్నది. తరువాత యుద్ధకాండలోని గాథను విజయరాఘవ మను పేరను వ్రాసిరి. దీనిని 1906 సంవత్సరము జూలై నెలలో మొదలుపెట్టి 4-10-1906 తేదీని ముగించిరి. 1909లో అచ్చువేసిరి అరణ్య, కిష్కింధ, సుందరకాండలలోని గాథను సంగ్రహించి వనవాసరాఘవమనపేర రచించిరి. ఈనాటకమును వారు 1908 సంవత్సరము సెప్టెంబరు 26 వ తేదీని ప్రారంభించి నవంబరు 19వ తేదీని ముగించిరి. 1910లో అచ్చొత్తించి ప్రచురించిరి. బాలకాండకథను కల్యాణరాఘవమను పేర 1915లో రచించి ప్రచురించిరి. ఆగ్రంథపీఠికలో 'దీనితో శ్రీమద్రామాయణము నందలి షట్కాండములలోని కథను రూపకరూపకముగ నొనరించిన వాడనైతిని; ఉత్తరరాఘవము వ్రాయదలచుకొనలేదు' అని వారు వ్రాసిరి పట్టభంగరాఘవము వ్రాయునాటికి వారికి ఉత్తరరాఘవము కూడ వ్రాయవలయునను తలంపుకలదు. 1915లో కల్యాణరాఘవము రచించునాటికి ఉత్తరరాఘవమును వ్రాయు సంకల్పమును విడనాడి నారు. ఈమార్పునకు కారణమేమి?

ఉత్తరరాఘవము నప్పటికే పదిమందికిపైగా అనువదించిరి. పలువురి అనువాదముల అతిపరిచయముతో పరువము తప్పిన ఆ ఘట్టమును తిరిగితాకుటకు పానుగంటివారు ఉత్సాహము చూపలేదని యనుకొనవలయును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంతవరకు వచ్చిన తెలుగు నాటకములలో పానుగంటి వారివి ప్రశస్తములే కాని 'సాక్షి' రచనాధోరణి ప్రతిభావముచే ఆనాటకములలో నొకొక్కచోట సారస్యము చెడుచు వచ్చినది.

కల్యాణరాఘవములో ప్రథమాంకమున పాయసవిభాగ విషయమై ముగ్గురు భార్యలతో దశరథుడు చర్చించునెడ కైక యనిన మాటలు - 'పై ప్రార్థనలు, లోని తూష్ణీంభావములు, పై కిచకిచలు, లోని ధుమధుమలు, పై మమకారములు, లోనివెటకారములు, పైగోడు లోనిసూడు'.

వనవాసరాఘవమున కామాతురయగు శూర్పణఖ రామునితో లక్ష్మణునిమీద ఫిర్యాదు -

'ఎదుటబడిన కాంతను మెదలనీయదగ నా? సరసములు-సల్లాపములు-ముద్దులు-ముచ్చటలు-పలుకులు-పరిహాసములు-తాండవములు-పీకుటలు-బఱుకుటలు-కొఱుకుటలు-కఱుకుటలు జరిగించి యాకాంతతో సట్టునడు వీధిని పట్టపగలు కీడించుటయే పౌరుషము అట్టి పుంస్త్వము లేదు సరికదా ముందునకు లాగిన వెనుకకు బోయెను చేయిపట్టు కొనిన మొఱ్ఱోవిడువుమనెను. దగ్గఱకు వచ్చిన గడగడలాడెను నవ్విన రొసరొసలాడెను. క్రీగంటజూడ గన్నులెఱ్ఱజేసెను. సరసకు రమ్మనిన జంపెదననెను. ఈ పుంస్త్వమేమి? నా శ్రాద్ధమా? చాలు! ఇక నతనితో జాలు! నీవు నాకు సమస్తవిధముల నచ్చినావు'.

ఇట్టి రచనములను మనస్సులో పెట్టుకొనియే శ్రీ దివాకర్ల వెంకటావధాని పానుగంటివారి నాటకములను గూర్చి యిట్లు వ్రాయుచున్నారు 10

'షేక్స్పియరువలె దీర్ఘస్వగతములను వ్రాయుట వీరికలవాటు,

10 ఆంధ్రవాఙ్మయచరిత్రము, పు. 163.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొన్ని నాటకములలోని పాత్రలు సాక్షిలోని జంఘాలశాస్త్రివలె నుప న్యాసధోరణిని మాటలు సాగించుచుండును. వీరు హాస్యరసప్రియులగుటచే గొన్నిచోట్ల దాని నతిగా ప్రయోగించి యనౌచిత్యమునకు దావొసంగుచుందురు'.

ఈదోషము వీరి రామాయణగాథా గ్రథితనాటకములకే గాక వీరి యన్ని నాటకములకు ననువర్తించును.

విధఘట్టములుగా విభజించి రామాయణమును కొంకమొక నాటకముగ నింతమంది కవులు వ్రాయగా కొంతమంది రామాయణ మునంతను నొకేనాటకముగ కూర్చిరి ఈ సంపూర్ణనాటక రామాయణముల కూడ అయిదంటికి పైగా నున్నవి

వివిధ ఘట్టముల విడివిడి నాటకములతో రామాయణమును వ్రాసిన ద్రోణంరాజు సీతారామారావు సంపూర్ణ రామాయణమునుకూడ ప్రత్యేకముగ వ్రాసిరి.

రామనారాయణకవులు, అయినాపురపు కామేశ్వరరావు, కొడాలి సత్యనారాయణ, మల్లాది గోపాలకృష్ణశాస్త్రి, చక్రావధానుల మాణిక్య శర్మ, గుడూరు కోటేశ్వరరావు మున్నగువారు సంపూర్ణ రామ నాటకములను వ్రాసిరి. ఇవి పూర్వరామాయణ సంబంధులు. ఇట్లే సంపూర్ణోత్తరరామాయణములు గూడ కలవు.

సమగ్ర రామనాటకములలోని ఘట్టములతో తృప్తిపడకనో, రచనా చాపల్యముననో శ్రీరామజననము, సీతారామకల్యాణము, రామ వనవాసము మున్నగు ఘట్టములను విడిగా మఱికొందఱు కవులు వ్రాసిరి. ఇందులో శ్రీరామజననఘట్టము ను పూర్వోదాహృతకవులుగాక యిద్దరు ముగ్గురు మాత్రమే వ్రాసిరి. ఆ నాటకకవుల నామములు శ్రీ నాగినేని వేంకటసుబ్బయ్య /1909/, పరాశరం శేషాచార్యులు /1915, సోమరాజు రామానుజరావు /1925/.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇక సీతారామకల్యాణఘట్టము-శ్రీరాముని జన్మదినమగు శ్రీరామ నవమినాడే రామకల్యాణము చేయు ఆచారమును పాటించు ఆంధ్రులకు ఈ కల్యాణఘట్టము అత్యంతామోదకరమైనది. కాగా ఈ ఘట్ట నాటకములు పూర్వోదాహృతములుకాక మరియొక పది కానవగును.

సీతాకల్యాణము అనుపేర తొమ్మిది నాటకములు వెలసినవి. రామకవి /1875/. యాగళ్ళ జానకిరామయ్య /1910/, బి. సీతారామ రాజకవి /1912/, చివుకుల పిచ్చయ్యశాస్త్రి /1916/, ఎస్. రామకోటే శ్వరశర్మ /1921/, అవసరాల శేషగిరిరావు /1926/, గూడూరి కోటేశ్వ రరావు /1926/, లక్ష్మీనరసింహాచార్యులు /1931/, డి మాణిక్యం /1932/ ఇవిగాక సీతామనోహరమనుపేర కాశీనాథుని వీరమల్లయ్య /1916/ లో ఒక నాటకము వ్రాసెను వీరిలో రామకోటేశ్వరరావుగారిది శ్రీరామ కల్యాణము.

అరణ్యకాండాంతర్గతగాథను వనవాసవిశేషణముతో పూర్వోదాహృతులుగాక మరి ముగ్గురు నాటకీకరించిరి. సీతారామ వియోగము ఎ. సీతారామయ్య /1920/, అదేపేరుతో ఎమ్. గోపాలకృష్ణశాస్త్రి1926/ సీతాపహరణమను పేరుతో కె వెంకటసుబ్బారావు /1936/ రచించిరి.

శ్రీరాముడు రావణుని సంహరించిన వృత్తాంతమును పూర్వోదాహృతులు గాక వివిధనామములతో పెక్కురు నాటకీకరించిరి.

రావణసంహారము - దేవరకొండ మాణిక్యము /1899/, విజయ రాఘవము - కర్నూలు తాయన్న /1906/, విజయరాముము - మంగి పూడి శ్రీరామచంద్రశాస్త్రి /1921/ రావణవధ-చివుకుల సత్యనారాయశాస్త్రి /1917/, రామరావణయుద్ధము - కందుల గోవిందం /1918/, శ్రీరామో ద్యోగవిజయము - మాచర్ల సీతారామశాస్త్రి /1955/, లంకాపతనము - డి. గోపాలకృష్ణారావు /1964/.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యుద్ధకాండమునందలి దే యగు లక్ష్మణుని మూర్ఛను శ్రీ సోమరాజు రామానుజరావు 'లక్ష్మణమూర్ఛ' యను నాటకమును వ్రాసిరి.

సీతాపహరణమైన వెనుక దుఃఖితులగు పాఠకుల మానసమును ఉల్లాసపరచు ఘట్టము లంకాదహనము. సీత నపహరించిన పాపి పట్టణమును ఆంజనేయుడు తగులబెట్టిన పట్టు పాఠకులకు సంతోషకరమైనది. ఆకథాభాగము పెక్కురు నాటకకర్తలను గూడ ఆకర్షించినది.

పదివరకు లంకాదహనమను పేర నాటకములు కవు [illegible] సాధుని వీరిపల్లయ్య. గన్నవరపు లక్ష్మీనారాయణ; వి. వెంకటనారాయణ, అనువారలు 1915 లో "లంకాదహనము" ను నాటకముగ వ్రాసియుండిరి. గూడూరి కోటేశ్వరరావు, మంగిపూడి సూర్యనారాయణశాస్త్రి చక్రవధానుల మాణిక్యశర్మ, అవసరాల శేషగిరిరావు గారలును లంకాదహనమును నాటకముగ వ్రాసిరి

1937లో సి. నరసింహారెడ్డి "సీతాన్వేషణము" అను నాటకమును వ్రాసెను. ఇదియు లంకాదహనముగల నాటకమే.

అత్యంత సన్నిహితులు, ప్రాణస్నేహితులు నగువారి నడుమ కలహమును జూచుట జనులకు వేడుక. అట్టివేడుకతోడనే నరనారాయణులకు యుద్ధమును గయోపాఖ్యానమున వర్ణించుకొనిరి.

అట్లే పరమభక్తుడగు ఆంజనేయులు శ్రీరామచంద్రునితో యుద్ధము చేయుట 'అపురూపము'. ఆ అపురూపమైన ఘట్టమును నాటకీకరించుకొని యాంధ్రప్రజలు ఆనందమునందిరి దేవినేని సూరయ్య హనుమదభ్యుదయము 19 2, పిసుపాటి చిదంబరశాస్త్రి శ్రీరామాంజనేయము 19[illegible], మాల్యాల జయరామయ్య శ్రీరామాంజనేయము /1915/, తాండ్ర సుబ్రహ్మణ్యశాస్త్రి శ్రీరామాంజనేయయుద్ధము/1919/, ద్రోణంరాజు సీతారామారావు హనమద్రామసంగ్రామము /1915/; బద్దిరెడ్డి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కోటేశ్వరరావు శ్రీరామాంజనేయయుద్ధము, డి. లక్ష్మీనరసింహం హనుమద్రామసంగ్రామము /1932/, అదే పేరుతో సూరి పార్థసారథి శర్మ /1940/. మేళ్ళచెఱువు కుటుంబరాయశర్మ హనుమద్విజయము /1926/. మతుకుమల్లి హనుమద్విజయము అట్టి నాటకములకు చెందినవి.

రామాయణముతో ప్రత్యేకసంబంధములేని ఈ యుద్ధముకంటె కూడ రామాయణముతో ప్రత్యేకసంబంధముకల కుశలవయుద్ధఘట్టము ను ఆంధ్రులకు మిక్కిలి ప్రీతిపాత్రమైనది.

పాదుకాపట్టాభిషేక ఘట్టము తరువాత ఆంధ్రనాటక కర్తలను అతివేలముగ ఆకర్షించిన రామాయణకథా ఘట్టమిది.

పూర్వరామచరితకంటె ఉత్తరరామచరిత ఒకవిధముగ ఆంధ్రులకు ఎక్కువగా ఆకర్షించినదనినను ననవచ్చును. ఆంధ్రుడని చెప్పబడు భవభూతి ఉత్తరరామచరిత్రను గోదావరీతీరమునకు తెచ్చినాడు. ఆ ఉత్తరరామచరిత్రను లవకుశ, కుశలవ మున్నగు నామములతో పెక్కురు నాటకీకరించిరి.

ఆంధ్రనాటకకర్తలను రామలక్ష్మణులతోపాటు లవకుశులును నధికముగ నాకర్షించిరి. లవకుశుల యుద్ధలాఘవమును వివరించుచు పదింటికిపైగా నాటకములు వెలసినవి. వానికర్తలు కాశీనాధుని వీరమల్లయ్య /1916/, కోలాచలం శ్రీనివాసరావు /1920/. కె సుబ్రహ్మణ్యశాస్త్రి /1920/, అయినాపురపు సుందరరామయ్య /19:1/. పాముర్తి సూర్యప్రకాశశర్మ /1927/, రామనారాయణకవులు /1929/, గూడా కృష్ణకవి, తిరునగరు అనంతదాసు, వెంపరాల సూర్యనారాయణమూర్తి, ఒబ్బిగంటి వెంకటలక్ష్మీనరసింహరావు.

ఇందు పండిత శ్రీ పాముర్తి సూర్యప్రకాశశర్మ నాటకమునకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లవకుశ నామమున్నది. అందలి పాత్రలలో చాలవరకు రామాయణ పాత్రలే అయినను అది రామకథాసంబంధి కాదు. సురుచి భర్త నలుడు రాముని తనయులు కుశలవులతో యుద్ధముచేయుట యిందలి యితివృత్తము. ఈ నాటకమునకు వీరలవకుశ అని పేరు.

ఇక మిగిలినవానిలో ఓరుగంటి వెంకటలక్ష్మీనరసింహారావు గారిది వచననాటకము. ఉత్తరరామచరిత్రకు అనువాదప్రాయము.

పండిత కె. సుబ్రహ్మణ్యశాస్త్రిగారి లవకుశ నాటకము 1938 నాటికి అయిదవకూర్పు నందినదనుట దాని ప్రజామోదమునకు గుర్తు.

భరతుడు ముఖ్యమంత్రిగా, లక్ష్మణుడు సేనానిగా, శత్రుఘ్నుడు రక్షకుడుగా రామపట్టాభిషేకముతో నాటకమారంభమగును. పట్టాభిషేక సమయమున చదివింపులు గలవు. జనకుడు మాణిక్యహారము, విభీషణుడు ముత్యాలహారము, సుగ్రీవుడు భుజకీర్తులు, ఇంద్రుడు మందారమాలిక చదివించెదరు. శూర్పణఖ విద్యుజ్జిహ్వుని తమ్ముడు కరాళుడు మారువేషముతో సీతపై నపనిందలు పుట్టించెదరు. భద్రునివృత్తాంతము రాముడు లక్ష్మణ, భరత శత్రుఘ్నులతో జెప్పును. తృతీయాంకమున చతుర్థరంగమున లవకుశల ప్రవేశము. ఖడ్గమృగమును తరుము కొనుచు జనకుడు ప్రవేశించును. జనకుడు సీత సమావేశమగుదురు. సీతఅరణ్యవాసము సంగతి తెలిసికొని ఆంజనేయుడు అన్వేషణము చేయును. శూర్పణఖ చాకలిదాని వేషమున వచ్చును. లవకుశులతోడి యుద్ధమున రాముడు మూర్ఛనొందును. శూర్పణఖాకరాళులతో ఆంజనేయుడు యుద్ధరంగమున ప్రవేశించును. మూర్ఛిల్లిన రాముని మాణిక్యమును కుశుడు తీసికొనిపోయి తల్లికి చూపెను. అది కౌసల్యకట్టినరక్ష యని సీతగుర్తించును. లవుడు శూర్పణఖ కరాళులతో ఆంజనేయుని కొని వచ్చును. జనకుడు వాల్మీకియు నచటికి వచ్చెదరు. చాకలివేషములు వేసికొని శూర్పణఖా కరాళులు చేసిన మోసము వెల్లడియగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాముడు అంతర్ధహనాపశ్చాత్తాపము నొందును. ఎల్లరును సంతోష సౌధ ముఖద్వారమున బ్రవేశింతురు' కుశలవుల పట్టాభిషేకవర్ణన ముతో నాటకము పూర్తియగును ఇది నలుబదియారుపాటలనాటకము

శ్రీ కోలాచలము శ్రీనివాసరావు కుశలవనాటకము కూడ నట్టి ప్రసిద్ధి కలదే. ఈనాటకము 1909 లో రచితమైనది. 1920 లో కాని అది ముద్రితము కాలేదు. ఈలోగా అది రంగస్థలమున విశేష ప్రచార మందినది. ఆస్థితిలోనే దానిని పలువురు తమ నాటకములందు అనుక రించుచు వచ్చిరి. పలువురుచేసిన యీ గ్రంథ చౌర్యము సహింపలేక దీనిని ముద్రించినట్లు గ్రంథపీఠికలో చెప్పినారు.

ఈ నాటకమున 'లావణిపాటలవారు' వచ్చెదరు. శూర్పణఖ మంథర కలసి రామునకు సుఖభంగము చేయుదురు. రావణుడు సీత కలసియున్నట్లు చిత్రపటమును శూర్పణఖవ్రాసినది. శూర్పణఖ మాయను గుర్తించి రామాదులు రాక్షసమాయలు నిర్మూలనముచేసి శూర్పణఖను పట్టుకొనుమని ఆంజనేయుని పంపుదురు. చాకలిగూడెము విషయము మిక్కిలి విస్తరింపబడియున్నది. 'రామునివంటి షండప్ప' అని చాకలువానిమాట. కుశుడు రామునిమూర్ఛితుని చేసి యంగుళీయ కము తెచ్చి సీతకు చూపించును. ఆంజనేయుని వాలమల్లార్పగా శూర్పణఖ భయపడి నిజముచెప్పును. ముప్పదియైదు పాటలతో ముచ్చ టకొలిపెడు నాటకము. ఇతివృత్తము చిత్రముగా మలచుట కొంత విశేషము.

రామనాటకముల విషయమున సుఖాంతనియమమును కూడ నాటకకర్తలు పాటించినట్లు లేదు ముగ్గురు నలుగురు కవులు రామ నిర్యాణఘట్టమును నాటకీకరించిరి.

ఇన్నివిధముల యిన్ని నాటకములను వర్గీకరించి చెప్పనను చెప్పదగిన ఇంకకొన్ని రామనాటకములు మిగిలియుండిపోయినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆట్టివానిలో దువ్వూరి రామరెడ్డి సీతావనవాసమొకటి. ఏడంకముల స్వతంత్రనాటకము భవభూతి ఉత్తరరామచరిత మాధారము. గ నాటకము సముచితమైన మార్పులతో చేర్పులతో కూర్పబడినది.

ఇందు సీతాపరిత్యాగమునకు కారణము శూర్పణఖ రాక్షస కుల నాశనమునకు సీతయేకారణమని తలచి యామెను వనవాసమున కను పుటకై శూర్పణఖ అయోధ్యలో సీతనుగూర్చి దుష్ప్రచారము చేసినది. చివర యంకమున విభీషణుడు శూర్పణఖను సిగబట్టియీడ్చి యజ్ఞ శాలకు దెచ్చి పదుగురెదుట సత్యమును పలికించును. ప్రజలు పశ్చా త్తప్తులగుదురు. రాముడు సీతను గ్రహించును. తక్కిన కథా భాగమంతయు నించుమించు ఉత్తరరామచరితను బోలియుండును కుశలవులు సింహకిశోరవరులతో బాల్యక్రీడలు సల్పుట, వాల్మీకి శ్రీరాముని కొక యుంగరము తొడుగ సీతావృత్తాంతమెల్ల రామున కవగతమగుట శాకుంతలము ననుసరించి వ్రాయబడినది.

సీతకు వనవాసాభిలాష జనించుటకు చిత్రపట సందర్శనము కారణముగాదు సీత ఊర్మిళతోగూడి యుద్యానవనమున విహరించు నెడ సీతకు వనవాసాభిలాష గలిగినదని గలదు.

లంకలోనున్న సీత నేలుట రామునితప్పెగాక కౌసల్యయు నట్టి కోడలిని యింటనుండ నిచ్చుట నేరమని శూర్పణఖ నిందించును.

కంకంటి పాపరాజు పద్యములు ఈనాటకమున పెక్కులు అనుసరింపబడినవి.

'సీతావనవాసము' వలెనే త్రిపురనేని రామస్వామిచౌదరి 'శంబుకవధ' ఉత్తరరామచరిత్రకు సంబంధించినదేయయ్యు విలక్షణ ప్రతిభ గలది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సెట్టి లక్ష్మీనరసింహము అహల్యానాటక రచనతో, చింతాదీక్షితులు శబరినాటక రచనతో రామాయణసంబంధి నాటక వాఙ్మయమును పరిపుష్టి నొందించిరి

ఇన్ని రామ నాటకములు - ఎన్నియో మార్పులు - ఎంచరాని కూర్పులు. కొన్ని యధికప్రసంగములుగ, మరికొన్ని అశుచిప్రాపకములుగ నున్న నక తీరదు. అధికప్రసంగమున కొకటియు, అశుచి ప్రాపకమున కొకటియు రెండు ఉదాహరణములు.

'పృధ్వీపుత్రి' యను నాటకమున ఊర్మిళపాత్రకు అధికప్రసంగ మాపాదింపబడినది. అధికప్రసంగమయినను ఊర్మిళపాత్ర గల సన్నివేశము మిక్కిలి చమత్కారమైనది. ఊర్మిళపాత్రను కొంతవఱకు వెలుగునకు తెచ్చిరి గుండిమెడ వెంకటసుబ్బారావు గారు.

వాల్మీకి రామాయణమున ఊర్మిళను లక్ష్మణుడు పరిణయమాడినట్లు మాత్రమే వర్ణింపబడినది ఆవెనుక ఆమె విషయమే లేదు. అనంతరకాలమున వెలసిన ఆనందాధ్యాత్మ రామాయణములయందు కూడ ఊర్మిళ విషయము ప్రస్తావింపబడలేదు.

సంస్కృతనాటక కర్తలలో కొందఱు ఊర్మిళను వివాహపర్యంతము కొలదిగ వర్ణించి యున్నారు. ఆవెనుక వారును ఆమె మాట తలపెట్టినారు కారు. బాల రామాయణకర్తయగు రాజశేఖరుడుమాత్రము లక్ష్మణుడు రామునితో అరణ్యమున కేగుచుండ దీనయై చూచుచున్న దని వర్ణించెను

పూర్వ మహాకవులిట్లుపేక్ష సేయగా ఊర్మిళను ఆంధ్రజానపద కవులు అపేక్షతో ఆదరించిరి. ఆమెపాత్రను అందముగ తీర్చిదిద్దుకొనిరి 'ఊర్మిళాదేవినిద్ర' యను మెచ్చదగిన కథారీతిని గానమొనర్చుకొనిరి. జానపదకవులు చిత్రించిన ఊర్మిళపాత్ర పాఠకుల మనములందు ఔచితీమండితమై, మహనీయమై యుండును. వాల్మీకావిరామా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యణముల ఉపేక్షిత నాయికయగు ఊర్మిళను జానపదకవులు పైకెత్తిన విషయమును అధునిక విమర్శకులు పెక్కురు బహుధాకీర్తించి యున్నారు.

అధునిక నాటకకర్తలలో కూడ ఊర్మిళనంతగా పరిపోషించిన వారు కానరారు.

కాని పృథ్వీపుత్రి నాటకమున ఊర్మిళపాత్రకు క్రొత్తదనము కూర్చుటకు కొంత ప్రయత్నము జరిగినది.

సీతను అరణ్యములో వదలిరమ్మని రామునిచే అనుజ్ఞాతుడయిన లక్ష్మణుడు తిన్నగ ఊర్మిళాదేవి యొద్దకేతెంచినాడు. లక్ష్మణుని ముఖవికాసము కాంచుటతోడనే ఊర్మిళప్రశ్నించినది. ఇదేమి ఇట్లుంటిరని. నిర్మలాకాశవీథినుండి పిడుగుపడినదని లక్ష్మణుడు సమాధానమిచ్చెను. ఏమి సంభవించినదని ఊర్మిళ తిరిగి యడిగినది.

'సీతాబహిష్కరణము - అరణ్యమధ్యమున ఆమెను నేను విసర్జించిరావలయును - ఇది రామాజ్ఞ!

వెంటనే ఊర్మిళ కారణమడిగినది.

లక్ష్మణునకు శ్రీరామాజ్ఞాపాలనమునందు కారణజిజ్ఞాసలేదు. కాని ఊర్మిళకు కారణము కావలయును.

అట్టిస్థితిలో ఊర్మిళను లక్ష్మణుడు ఈవిషయము నీవేతొలుత సీతకెఱింగింపుమనినాడు.

వాల్మీకిరామాయణమున లక్ష్మణునికేగాని ఊర్మిళకిట్టి క్లిష్టపరిస్థితు లెదురుకాలేదు.

ఆమెతల్లడిల్లినది. ఈభయంకరవార్తను ఎట్లు నివేదింపగలనని భీతిల్లినది. కాని తప్పదు భర్త ఆదేశము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీత యొద్దకు తడబడునడకతో వచ్చినది. ఆమె వచ్చువేళకు సీత ఆదమఱిచి నిద్రించుచున్నది. ఈ దుర్వార్త నెఱింగించుటకు పనిగట్టుకొని లేపనేల యని యటుగల ఆసనముపై కూర్చుండినది. సీత నిద్ర మేల్కొనుసరికి మున్నున్న శ్రీరాములవారికి బదులు ఊర్మిళయున్నది. ఊర్మిళా! ఆర్యపుత్రులేరి యని యడుగుచు ఊర్మిళముఖమును గాంచు సరికామె యేడ్చుచుండుట జూచినది సీత. విస్మితయైన సీత సౌమిత్రి యేమైన దిరస్కారము జేసెనా - నీసమక్షమందే ఆతనికి బుద్ధి చెప్పెదనని సిద్ధపడినది చెల్లెండ్రియెడల ఆమెకుగల అపేక్ష యట్టిది.

ఊర్మిల అక్కప్రయత్నమును వారించగా - 'భర్తలపట్ల యింతటి స్వాభిమానముతగునా!' యని మందలించినది.

ఊర్మిళకు విషయమెట్లు నివేదింపవలయునో తెలియకున్నది. అక్క నుద్దేశించి నేనే యపరాధము చేసినను మన్నింతునని వాగ్దానము చేయుమని కోరినది.

నీవు తప్పుచేయుటేమి? నేను క్షమించుటేమి? ఊరకుండుమనినది సీత.

నాభర్తయాదేశముతో నీకొక భయంకరవార్తను తెచ్చితిని. అని ఉపోద్ఘాతము ప్రారంభించినది.

అతికష్టముతో అయోధ్యాపతి నీకు వనవాసదండన మొనర్చెనని చెప్పలేక చెప్పినది.

సీత ఆమాటను పరిహాసముగ దీసివైచినది. 'అయ్యో! అమాయక బాలికా! ఆమాత్రము నీవు గ్రహింపజాలక పోయితివా? లక్ష్మణుడు నీతో బరిహాసములాడుట కిదియే ప్రారంభమా? అని నవ్వినది.

ఊర్మిళకు ప్రాణముచల్లబడినది. కేవలము పరిహాసమేనా! అని ఆలోచించినది. నిశ్చయముగా పరిహాసమేనా! అన్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అయోధ్యాపతి సీతను బహిష్కరించుట నివేఆలోచించు కొమ్మని నదీ సీత భయమేల యిదియెల్ల పరిహాసలీల లనినవి

దేవీ! ఇంకను నాదక్షిణనేత్రి ము దురుచున్నది. పరిహాసమున కైన లక్ష్మణుడు నాతో నసత్యమాడడను యు సందేహము వెలిబుచ్చినది ఊర్మిళ.

ఆమెనుగాంచి సీత అయిన నిప్పుడే రఘురాముని దర్శించి నీసందేహ నివృత్తి గావింతుననినది.

ఇచ్చట ఊర్మిళస్వగతము - సీతారాముల పాత్రిలకు ప్రశంస నీయమైన ప్రిశంసాపత్రిము.

'అహా! ఎట్టి యచంచల విశ్వాసము! ఎట్టి యాత్మార్పణము! ఓజగత్ప్రిభూ! నాప్రాణపతి వాక్యము కేవలము పరిహాసమే యగు గాక!' అనుకొనినది.

అతరువాత సీతను రాముడరణ్యమున కంపినాడు.

ఊర్మిళ యిట్లు సీతకు విషయము మెఱిగించుట, లక్ష్మణుడు ఊర్మిళతో ఈవిషయము నెఱింగించుట ఈనాటకమున ప్రత్యేకము కల్పింపబడినవి.

ఊర్మిళపాత్రి యిటు కొంతకు కొంత వెలుగులోనికి వచ్చినది కాని ఈమార్పువలన సాధితమైన క్రొత్తసారస్యమేమైన కలదా? అనునది యొకప్రశ్న. రామకార్యనిర్వహణమే లక్ష్మణునకు ప్రాణము. ఆకార్య నిర్వహణమున నతడు ఇతరుల సహాయ మపేక్షింపడు. ఏకార్యమును గాని లక్ష్మణు డింతకుముందు మఱియొకరి కప్పగింపలేదు. రామాజ్ఞ నిట్లు పరులపరముగా చేసిన లక్ష్మణుడులక్ష్మణుడే కాడు. శ్రీరాముడు సీతను పరిత్యజించిన వార్త లక్ష్మణుడు ఊర్మిళచే చెప్పించినాడనుట ఔచిత్యదూరమనికూడ అనిపించునట్టిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీత ఊర్మిళతో భర్తలపై అంతస్వాభిమానము కూడదనినది. ఆసీతయే రామునిపై ధృఢవిశ్వాసముతో మాటలాడినది. ఇదికొంత స్వవచోవ్యాఘాతమనిపించును.

ఇక అశోకము :-

ఇందు సీత, రాముడు, రావణుడు పాత్రలు. ఒకస్త్రీ ఇద్దరు ప్రేమికులు. పరమపూజ్యములై యుండిన మూడుపాత్రలకు క్రొత్త మలువు. పాతకథకు జుగుప్సాకరమగు క్రొత్తపూత పురాణపాత్రలను వినూత్నవిప్లవభావములు గలవారిగ చిత్రించుట కంటె వేరుపాత్రలతో నాటకము వ్రాసికొనుట లెస్స. మహాకావ్యములలో మార్పు కవి హృదయము మారనంతవఱకే ప్రాచీనాలంకారికు లంగీకరించి యున్నారు. ఇట్టి అశుచిప్రాపకము మార్పు అవలంబనీయము కాదు.

ఆధునిక కాలమున వెలసిన రామనాటకములలో శ్రీకందుకూరి ఈశ్వరదత్తుగారి ఉదారరాఘవమొకటి ప్రత్యేకము పేర్కొనదగినది. భరతుడు, లక్ష్మణుడు, సీత, రాముడు మున్నగుపాత్రల వాక్చమత్కృతి వీరినాటకములోని విశిష్టత. కంటక శిలావృతప్రదేశమున నడచు సీత నడువలేదేమో? అనగా సీత రామునితో నాకేమిగాని మీ పాదస్పర్శతో శిలలన్నియు స్త్రీలగునేమో యని అహల్యా వృత్తాంతమును దృష్టిలోనిడికొని సమాధాన మొసగును. వెంటనే రాముడు పెండ్లికుమార్తెలు 'స్వయంభువులు', 'ఒడమిపుట్టువులు, అగుచుంట కాలూ దుశ్రమ నాకేలఅని సమాధానమిచ్చును. సీతాజనన వృత్తాంతమును రాముడిట్లు చమత్కరింప, సీత మరల ఎక్కడో, ఏజనకునికో అట్టి యదృష్టముగాని అందఱకు లభించునా! యని తన జనకుని గొప్ప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తనమును వెల్లడించును. మధురమగు సంభాషణల అలతో నీ నాటకము సెలయేటి వలె నుండును.

ఎన్నియో రామనాటకములు వెలసిన తరువాతకూడ కొంత కొత్తదనము వెలార్చు యిట్టి నాటకములు పుట్టి 'రాఘవేశ్వరు చరిత్ర యెందఱు యెన్నిరీతుల చెప్పినను కొత్తవెలయింపదే' అను కవి వాక్యములో కొంత సత్యమున్నదనిపించును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వచనము - రామాయణము

ఉదారవృత్తార్థపదమనోహరమును, తదుపగత సమాస సంధి యోగ బంధురమును సమమధురోపనతార్థ వాక్యబద్ధమును అగు సంస్కృతవాల్మీకిరామాయణము ఆంధ్ర భాషాజ్ఞానమాత్రుల కొఱకు ఆదిలో బుద్ధారెడ్డి, భాస్కరాది కవీంద్రులు పద్యప్రాయముగ వెలయించిరి. కొంతకాలము అవి ప్రజల యభిరుచులకు సరిపడినవి. కాలక్రమమున ప్రజల యభిరుచిలో కొంతమార్పు వచ్చినది. పద్యకావ్యముల ప్రచారము కొంత తగ్గినది. వచనకావ్యములు వరణీయములైనవి. విద్యాభివృద్ధి ప్రబలిన కొలదిని ప్రజలు రామాయణమును వచనమున కోరిరి.

తాళపత్ర గ్రంథములు - వచన రామాయణములు :

తాళపత్రములపై గంటమాడు రోజులలోనే ఆంధ్రమున వచనరామాయణములు ఆవిర్భవించినవి. ఆనాటి తొలుతటి ఆంధ్రవచన రామాయణములలో శ్యామరాయకవి రచించినది పేర్కొనతగినది. మధురనాయక పాలకుడగు శ్రీవిజయరంగ చొక్కనాథుని కాలము నాటిది. ఆనాయకుని ఆదరణమందిన వాణిజ్యపూజ్యుడు సుబ్బరాయ శెట్టికి అంకితముగా ఈవచన కావ్యము రచితమైనది. కావ్యాదిని కవి పలుకు 'తొల్లివాల్మీకియ రామాయణ మహాకావ్యంబు భాస్కరకవి పద్యకావ్యంబుగా రచన చేయించె, రంగనాథకవి ద్విపదకావ్యంబుచేసె నితరులెవ్వరును వచనకావ్యముగా రచన చేయనిది నీవు నేను చేసిన పుణ్యంబుగా నీపేర నంకితంబుగా చాతుర్వర్ణాశ్రమ జనంబు పఠియింప యోగ్యంబుగా చేయంబూనినాడు'. ఇది అముద్రితము. గ్రంథావతారిక పద్యమయము. కవిత్వము చక్కనిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎవ్వనిప్రియంబు మవ్వంపు దోటకు
దీర్ణాంగ తాటకదృష్టియొ ముక
యెవ్వని కరకరి కీర్త్రుఖండము గదా
చండీశుకోదండ దండవరము
ఎవ్వనిబాణాగ్ని కింధనమ్మలు గదా
యతికాయ కుంభకర్ణాసురతతి
యెవ్వని విశిఖధీకాందీవరాక్షి కి
పంక్తికంఠునితలల్ బంతులాట....'

అన్ని కాండములు కవి వ్రాసియుండెను. కాని యిప్పుడు అరణ్య కాండములోని డెబ్బదియైదుసర్గల వచనముమాత్రము దొరికి ఆంధ్ర సాహిత్యపరిషత్తులో భద్రపరుపబడి యున్నది.[1] సర్గాదిని ఒక్కొక్క పద్యము వ్రాసెను. ఆకాండములోని విషయములను ఆ పద్యము సూచించునదిగా ఉండుట గమనింపవలసిన విషయము.

వచనరామాయణములు ఎక్కువగను మక్కువగను మొదట దక్షిణాదినే పొడచూపినవి. తంజావూరుకు చెందిన రంగాజమ్మ వ్రాసిన రామాయణసంగ్రహము ఆంధ్రవచనమున అనువాదమొకటి కలదు. దక్షిణాదికేచెందిన తుపాకుల అనంతభూపాలుని నామము ఈసందర్భమున స్మరింపదగినది వచనరచనా వైచక్ష్యణ్యాబిరుదాంకితుడై అనంత భూపాలుడు వీరరాజు సాయమున ఈవచన రామాయణము వ్రాసెనందురు సుందరకాండము దొరికి యున్నది. దేవకి వెంకటసుబ్బయ్య కుందుర్తి వెంకటాచలము మున్నగువారు రామాయణములు రచించినట్లు తెలియుచున్నది. కుందుర్తి వారి వచనరామాయణము దొరకలేదు. దేవకివారిది మూడుకాండలు దొరకుచున్నవి.

---

1. సాహిత్యపరిషత్పత్రిక - 1928

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1840 ప్రాంతమున సింగరాజు దత్తాత్రేయులు, వెంకట సుబ్బయ్య అనువారలు కలసి రామాయణమును తెలుగు వచసమున వెలయించిరి. ఇప్పుడు ఆరుకాండలు పూర్తిగ దొరకుటలేదు. దత్తాత్రేయులు రచించిన అరణ్య, కిష్కింధ కాండములును వెంకట సుబ్బయ్య రచించిన యుద్ధకాండము మాత్రము లభించుచున్నవి.

భాస్కర రంగనాథరామాయణ వచనములు :

పద్యరూపమున అవలకు దేశమున బహుప్రచారమునను న్న ఆంధ్రరామాయణములను వచన రూపమున క్రొత్తవెలార్చుటకు ప్రయత్నము జరిగినది. ఇట్టి ప్రయత్నములో పుట్టువునొందిన మొదటి గ్రంథము ఆలూరు ఏకామ్రజోతిష్కని వలన వ్రాయబడి 1870 ప్రాంతమున మదరాసు జ్యోతిష్కళానిధిప్రెస్‌లో ముద్రితమైన వచన శ్రీమద్రామాయణము కావచ్చును భాస్కర ప్రణీత రామాయణమునకు ఇది వచనరూపమని లోపలి శీర్షిక పుటలో చెప్పబడినది 'సమస్త జనులకు సులభంబుగా అర్థంబగునట్లు చదువువారలకు వాచకంబును, శబ్దార్థజ్ఞానంబును గలుగుటకై' ఇది రచియింప బడినదట. ప్రతికాండాదిని శ్రీకారముతో ఒకపద్యము చెప్పబడినది. సుందర కాండాది పద్యము గమనింపుడు.

క. శ్రీరాముకార్యమునకై
వారిక జనియించినట్టి వాయుజునకునే
నారూఢి మ్రొక్కుచుండుదు
కారుణ్యముతోడ మమ్ముగాచెడుకొఱకున్.

పద్యము అంత ప్రశస్తరచనము కాకుండుట స్పష్టము.

హుళక్కి భాస్కరునిచే చెప్పబడిన రామాయణము ననుసరించి దీనిచెప్పినట్లు వచనరచయిత చెప్పుచున్నాడు. కాని భాస్కరరామా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యణము నకు భిన్నఘట్టములు కొన్నియిందు చేరినవి. మైరావణుని భార్యమాతంగి ఆమెభర్తకు చేసిన ఉపదేశము —

'ఓప్రాణనాథా! నీకేల దుర్బుద్ధికలిగె. రావణుండు దుర్మార్గుడై లోకారాధ్యుండగు రాములవారి భార్యను తీసుకవచ్చుటచే తనపుత్రమిత్రకళత్రాదులందరు నశించిరి. నీవురామునితోటి వైరము నుండకొనవలదు. వైరంబునుంచితివేని మనపాతాళ లంక లంకతో సమానం బగును'. పుట. 191. ఈకథ తమిళరామాయణముల నుండి ఇందు చేరియుండును. ఈగ్రంథము నందలి బొమ్మలక్రింద వివరణములు తమిళాక్షరములతో నుండుటపై అనుమానమునకు కారణము.

భాస్కరరామాయణమిట్లు వచనరూపము నందగా రంగనాథ రామాయణము కూడ అంతకుపూర్వమే వచన రూపమునందినట్లు తోచుచున్నది. రచయిత పైడిపాటి పాపయ్య. ఇతడు సాందీప్రసుదొరవారి యనుజ్ఞననుసరించి ఈగ్రంథము రచనచేసినట్లు చెప్పబడుచున్నది. సులభమైన వ్యావహారికభాషలోనున్నది. ఈరచన యుద్ధకాండాంతము వఱకే. ఈ ద్విపదరామాయణములోని ఉత్తరకాండకథను పాటూరి నరసింహశాస్త్రి సోదరుడు వచనము చేసినట్లు తెలియుచున్నది.

అచ్చుకూర్పుబాగుగ అమరిన తరువాత వచ్చిన రామాయణములలో వావిళ్ళ రామస్వామిశాస్త్రులు, నోరి గురిలింగశాస్త్రి మున్నగువారి వచనరామాయణములు చెప్పదగినవి.

కొంచమించుమించుగా ఈకాలముననే సకల కళాకలాపధురంధరులగు ఒరూరు త్యాగరాయశాస్త్రి రామాయణమును ఏసర్గమునకు ఆ సర్గ విడిగా వచనముగావ్రాసిరి. అరణ్య, కిష్కింధ, సుందరకాండలు ఒక్క సంపుటముగ ప్రచురితమైనది. ఈవచనము కొంతవిలక్షణమైనది. కథాపట్టునేగాక వాల్మీకి రామాయణ వ్యాఖ్యానములలోని విషయములను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వీరు క్రోడీకరించుచు వచ్చిరి. వ్యాఖ్యానములోని విషయములను మాత్రము కుండలీకరించుచు వచ్చిరి.

వాల్మీకిరామాయణములోని విషయములను ప్రజలకు తెలియజెప్పవలయునను తహతహ యొకటి ఆనాళ్ళలో పండితలోకమున ప్రబలినది.

వాల్మీకిరామాయణము - తెనుగు టీకాతాత్పర్యములు :

ఈ ఊపులో కొందఱు వాల్మీకిరామాయణమునకు శ్లోకానుక్రమముగ ఆంధ్రమున టీకాతాత్పర్యములు వ్రాసి ప్రచురించిరి. అట్టివారిలో చదలువాడ సుందరరామశాస్త్రి /1850 - 1925/ తెన్మఠం రంగాచార్యులు, గట్టుపల్లిశేషాచార్యులు /1900/ భమిడిపాటి కామేశ్వరశాస్త్రి మున్నగువారు పేర్కొనదగినవారు.

ఇందు కొన్నిట ప్రతిపదాంధ్రవివరణమునకు తోడు భావనానార్థవివరణములను కూడ చేర్చబడినది.

తెన్మఠంవారు శ్లోకముక్రింద ప్రతిపదార్థతాత్పర్యము లిచ్చిరి. చదలువాడవారు; గట్టుపల్లివారు - ఎడమప్రక్క శ్లోకము కుడిప్రక్క తాత్పర్యముగా ముద్రించిరి. గట్టుపల్లివారు ఒక్కొక్క సర్గకు రెండు. మూడు పంక్తులు అవతారికకూడ వ్రాసిరి. ఉదాహరణముగా అరణ్యకాండ 3వసర్గ, 4వసర్గ అవతారికలు.

3. ఈ సర్గలో రాముడు విరాధునిజంపి అతనిననుగ్రహించుట చెప్పబడుచున్నది. 4 సర్గలో చేతనుడు చేయు సకలకార్యములకును ఈశ్వరుడే నియామకుడనియు, గొప్ప యాపద సంభవించినను ఈశ్వరునికి భయములేదనియు చెప్పబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. ఈసర్గలో విరాధుడు పరమపురుషుడగు శ్రీరాముని మోసి నందున అతనికి గలిగిన ఫలము చెప్పబడుచున్నది.

ఆంధ్రతాత్పర్యముతో మాత్రమే కాక విశేషార్థ వివరణతో ఈరామాయణము కొంత వైశిష్ట్యముకూర్చు కొన్నది.

ప్రౌఢవచనరామాయణములు :

ఇరువదియవ శతాబ్దిపూర్వార్థమున ప్రసిద్ధపండితు లెందరో రామాయణ రచనకు పూనుకొనినారు. కస్తూరి శివశంకరశాస్త్రి / 1909 / తేవప్పెరుమాళ్లయ్య మున్నగువారు ఈసందర్భమున పేర్కొనతగిన వారు కస్తూరివారి రామాయణమునకు కవిపేర శంకర రామాయణ మనిపేరు.

శ్రీమద్రామాయణమును ప్రౌఢవచనముగ యథావాల్మీకముగ వ్రాసినవారిలో శ్రీదేవరాజుసుధీ చెప్పతగినవారు వారి అసలు నామము శ్రీతేవప్పెరుమాళ్లయ్య / 1872 - 1926 /. అందముగ ముద్రితమైన ఆంధ్రవచనరామాయణములలోనిది మొదటిదన వచ్చును విశేష విషయములను అధోజ్ఞాపికలో చేర్చుచు హాఫ్‌టోను చిత్రములతో మద్రాసు ఆనందముద్రణాలయమువారు ఈరామాయణమును ప్రచు రించిరి. ఒకనాడిది విశేషప్రచారము నందినది.

ఆంధ్రవచనరామాయణములలో కొన్ని ఆంధ్రపద్యకావ్యము లకు వచనరూపములు. కొన్ని సంస్కృతమునుండి, కొన్ని తమిళము, హిందీ, మున్నగు దేశభాషలనుండి వచనములుగ వచ్చినవి. ఆంగ్లము నుండి కూడ కొన్ని అనూదితములైనవి. వారణాసి సెంట్రల్ హిందూ కాలేజీ విద్యార్థులకు అనిబిసెంటు ఆంగ్లభాషలో వ్రాసిన ఏడుకొండల సంక్షిప్తరూప రామాయణమునకు వింజ్లచెఱువు గోపాలయ్య, టి. రామ చంద్రరావులు, తెనుగున వచనముగ వ్రాసిరి.

పాఠ్యగ్రంథములు - రామాయణములు :

పదితొమ్మిదవ శతాబ్దిని భాస్కర రంగనాథరామాయణాదికావ్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ములకు వచనములు తెలసినట్లు ఈ ఇరవదియవ శతాబ్దిలో భోజచ ప్రవు / సంస్కృతము / కంకంటి పాపరాజు ఉత్తరరామాయణము / తెనుగు / మున్నగునవి తెనుగు వచనమున దిగినవి. ఈ కాలమునాటికి పాఠ్య గ్రంథమ నకు అనువుగా రచించుట అనుదృష్టి యొకటి ప్రబలినది. కంకంటి పాపరాజు ఉత్తర రామచరిత్రము నాధారముగా గొని 'శ్రీరామ చంద్రమూర్తి' అను పేర శ్రీ జనమంచి సీతారామస్వామి ఒకవచన గ్రంథమును రచించిరి. పాపరాజు పద్యములు గద్యములు తన రచన మున విరివిగా నుపయోగించితినని పీఠికలో తెల్పియున్నారు. దానికి తోడు కంచెర్ల గోపన్న దాశరథీ శతకములోని పద్యములనుగూడ నటు నటు చేర్చిరి. పాఠ్యగ్రంథముల దృష్టితో వ్రాయబడిన ఆంధ్రరామా యణవచన గ్రంథములలో 'సీతాదేవి వనవాస' మొకటి. పండిత ఈశ్వరచంద్రవిద్యాసాగరుల వారి బంగాళీగ్రంథము ననుసరించి వ్రాయబడినది. దీనిని సుప్రసిద్ధాంధ్ర పండితులు కౌతాశ్రీరామశాస్త్రి / 1915 / అనువదించిరి. శాస్త్రి వంగమూలమునుండి కవులు కర్ణాటక పరివర్తనము నుండి నవలా ఫక్కీలో ఎనిమిది ప్రకరణములుగ రచించిరి. ఇందలి మొదటి రెండు ప్రకరణములు భవభూతి యుత్తరరామ చరిత్రమున కనువాదము. తక్కిన భాగమంతయు వాల్మీకి యుత్తర రామచరిత్ర యాధారముగ వ్రాయబడినది. గ్రంథాంతము మాత్రము కొలదిగా మార్పువందినది. రామాయణ గానమును విన్న కౌసల్యా కుశలవులు గాంచి మూర్ఛిల్లి లక్ష్మణునిద్వార మునికి మాటల రప్పించి ముద్దాడి వాల్మీకులనుండి నిజ బెరిగి సీతకు శిబికమును పంపెను సభకు రప్పించెను. సభలో మరల పరీక్ష పెట్టుటతో సీత భూతలశాయియై మరణించెను.

పాఠ్యగ్రంథముల దృష్టితో వ్రాయబడిన రామాయణములందు శైలి కొంతకఠినముగా నుండును. భాషాపాటవ మలవరచుకొనవల సిన విద్యార్థులకొరకు ఇవి వ్రాయబడుటచే ఇది తప్పనిసరి రామా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యణపరమైన కథలను పాఠ్యగ్రంథములుగా వ్రాసినవారిలో దీపాల పిచ్చయ్యశాస్త్రి బండారు తమ్మయ్య /రఘువంశకథనము/, చిలకమర్తి లక్ష్మీనరసింహము /రఘుకులచరిత్ర/, పాలెపు వెంకటసుబ్బయ్య, జామువా /కుశలవోపాఖ్యానము/, దాసరి లక్ష్మణస్వామి / సీతావిజయము/, అంకరాజు వేంకటేశ్వరశర్మ /రఘువంశము /, వల్లాడ సూర్యనారాయణశాస్త్రి /భాసుని భవభూతినాటక కథావచనము లు/ మున్నగు ప్రశస్త సాహిత్యులు గలరు.

వచన రామాయణ రచయితు లు :

ప్రాబంధిక యుగమున రామాయణరచయిత్రులు మొల్లవంటి వారు సకృత్తు ఈ వచనయుగమున పలవురు కానవగుచున్నారు అందు శ్రీమతులు కల్లూరి విశాలక్ష్మమ్మ. గుడిపూడి ఇందుమతీదేవి, కలగర అన్నపూర్ణాదేవి మున్నగువారు పేర్కొనదగినవారు.

మహామహోపాధ్యాయ, కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి, శ్రీకృష్ణరామాయణ పద్యకావ్యమునకు వారి కుమార్తె కల్లూరి విశాలక్ష్మమ్మ /1948/ లో యుద్ధకాండాంతము వచనము వ్రాసెను. శ్రీరామాయణ కథామృతమనుపేర పద్యకావ్యమును, శ్రీరామ మకుటముతో శతకమును వ్రాసిన ఆమె వచనమునకూడ రచనసాగించినది.

శ్రీమతి కలగర అన్నపూర్ణాదేవి 'సీతారామము' బాలికలకొఱకు వ్రాయబడి బాలరామాయణమను నామాంతరము గలది.

శ్రీ వావిలికొలను సుబ్బారావుగారి సుందర పఠనానంతరము రామకథను వచనముగ వ్రాయు తలంపు జనించి ఇందుమతీదేవిగారు రామకథామంజరి యనుపేర రచించిరి. కాండల విభాగమును సుందరముగా మార్చి, బాలరాముడు, అయోధ్యరాముడు, వనవాసరాముడు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కిష్కింధారాముడు, సుందరరాముడు, రణరంగరాముడు అని పేరిడిరి. ఈ నామములు పొనుగ టివారి కల్యాణరాఘవము, వనవాస రాఘవము ఇత్యాదిగా గల నామములను తలపించుచున్నవి. ప్రతిఘట్టమును నొకొక్క దళముగా భావించి శ్రీరాముని యర్చించినరీతిని యీరచన సాగించిరి. రచన అలతి అలతి పదముల లలితముగ సాగినది

ఆనందరామాయణ రచనము :

తొమ్మిదికాండములు గలవి. యం. జి. సుబ్బరాయశాస్త్రిలు పూర్తిగ రచించిరి. నూతలపాటి పేరరాజుగారు మొదటికాండయగు పారకాండము మాత్రమే రచించిరి ఈ యొక్క కాండముననే వాల్మీకి రామాయణమునందలి కథయంతయు పూర్తిగ గలదు.

అధ్యాత్మరామాయణ వచనములు :

వాల్మీకి రామాయణము వలెనే అధ్యాత్మరామాయణము కూడ వచనకావ్యముగ వెలసినది. వచనయుగ ప్రారంభములో డి సూర్యనారాయణసోమయాజులు, వెలమూరు వెంకటసుబ్బకవి మున్నగువారు అధ్యాత్మరామాయణ వచనములు వ్రాసిరి. ఇటీవలి కాలమున శ్రీ చెదలువాడ సుందరరామశాస్త్రిలు, శ్రీ పురాణపండ రామమూర్తి మున్నగువారి కృషి ఈసందర్భమున జ్ఞప్తికి తెచ్చుకొనవచ్చును.

తులసీ రామాయణవచనములు :

తులసీరామాయణమునకు అనేక పద్యానువాదములు వెలసినట్లే అనేక వచనానువాదములును వెలసినవి. అందు 1926 లో పసుమర్తి శ్రీనివాసరావుగారిచే వ్రాయించి వావిళ్ళవారొక అనువాదమును ప్రచురించిరి. అమీద వచ్చిన అనువాదములలో శ్రీ దినవహి సత్యనారాయణ 1955, శ్రీముంగర శంకరరాజు 1965, గావించిన అనువాద

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ములు చేర్కొనదగినవి తులసీదాసు రామాయణమూలమును నాగర లిపిలో, తెలుగులిపిలో ముద్రించి దిగువను తెలుగు టీకచేర్చి శ్రీ నోములు అప్పారావు కొంత ప్రత్యేకత చూపిరి

విచిత్ర రామాయణవచనములు :

పద్యకావ్యముగ విచిత్రరామాయణ విషయము చెప్పియుంటిని. విచిత్ర రామాయణము విచిత్రకథావిలసితము. అది వచనమునుండి పద్యకావ్యమగుటయు నొక చిత్రము. ఆంధ్రవచన కావ్యముగ విచిత్ర రామాయణము ఉత్కళ సాహిత్యమునుండి దిగుమతినొందినది కర్త డొంకాడ గోపీనాథము. కుశలవులు రామాయణము చెప్పగా వారిని గుర్తించి రామసోదరులు వారిని కౌగలించుకొని రోదనము చేయ నారంభించిరి. 'మేము భిక్షుకులము. మమ్ముల కౌగలించుకొని రోదనంబు జేయ కారణంబేమి?' అని వారు తండ్రుల నడుగుదురు..... తత్కథా విశేషంబు లంగీకరించి సంక్షిప్తంబుగా నెడనెడ సాంస్కృత వేదంబులు సంధించి తెనుగున వచన ప్రకారంబున శ్రీరామమంత్ర జపప్రసాద సామర్థ్యంబున నారాయణ నివాసితభూత హృదయుండనయి గ్రంథ రచన చేయుచున్నానని కర్త చెప్పును. కథలతీరుకు, శైలి తెన్నుకు రెండు ఉదాహరణములు ఉక్తోత్పల మిళితంబయిన కొలంకున రాజ హంస ప్రవేశించినట్లు జానకి అగ్నిహోత్రంబున బ్రవేశించి బహుళా నలమధ్యంబున నదృశ్యంబయ్యె .... నివ్విధంబున సప్తయామంబులు జనిన పిమ్మట మేఘమధ్యంబున నుండి వెలువడు క్రొక్కారు మెరుంగు తెరంగున 'తప్తకాంచన సన్నిభగాత్రియై జనక రాజనందని అగ్నిహోత్రంబు వెలువెడిన .... '

కనకమృగచర్మము అప్పుడు ఇచ్చినట్లు .... మండోదరి కానుక లర్పింపగా అవి యన్నియు సీత త్రిజటకు ఇచ్చును. పుష్పకరథంబు గగనమార్గంబునకు నెగసె. రామచంద్రుండు లక్ష్మణుని నియోగించి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సేతుబంధనంబు భేదించి యామీదనెవ్వరు జనిన వారందుబడునట్లుగా నడిగమ్మనిన నతండట్లు జేసె. చిత్రకూటంబున ప్రథమ దినంబున సుమిత్రానందనుండు జాగురూకుండై కూర్చున్న నడురేయి సమయంబున నిద ఘటించిన ... నది మొదలాహారంబుమానె నుదయంబున లేచి వనంబునకరిగి కందమూలఫలంబులును పక్వఫలంబులునుపట్టుకొని సాయంకాలంబునకు కుటీరంబునకు వచ్చుగావున శ్రీరాముడును సీతయు వనంబున కందమూలఫలంబులు భక్షించి వచ్చునని విచారింతు రదిగారణంబున లక్ష్మణుండు నిరాహారుండయ్యె దివ్యపురుషుండు గావున నిద్రాహారంబుల శరీరంబున జీర్ణంబయ్యె నీక్రమంబున సౌమిత్రి 'పదునాల్గు సంవత్సరంబులు నిద్రాహారములు విసర్జించి సీతారాములకు సేవచేసెదననిన ....'

ఆధునిక వచనరామాయణములు :

1950 - 1970 నడిమికాలపు ఇరువది సంవత్సరములలో వచన రామాయణములు పుంఖానుపుంఖములుగ వెలువడినవి. ప్రజాదరణము, గ్రంథాలయపోషణము ఇందుకు ప్రధానకారణము లనవచ్చును. ఈ కాలమున పుట్టిన రామాయణములలో వాడుకభాష ప్రాచుర్యమొకటి ముఖ్యముగ గమనింపదగినది. వ్యావహారిక భాషారామాయణ వచనములలో శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారిది తొలుత పేర్కొనదగినది. వీరిది యథామూలమైన ప్రసన్న తెనిగింపు ఏకాండకాకాండచొప్పున చిన్న చిన్న పద్యములతో రచనసాగినది. సొంపు, సంతనకల వాడుక భాష.

వాల్మీకి రామాయణములో చెప్పినదంతయు ప్రతి తెలుగువానికి తెలియునట్లు శిష్టజన వ్యావహారిక భాషలో నొక ఉద్గ్రంథ మగునట్లు వ్రాయవలెనని శ్రీ శ్రీనివాసశిరోమణి /1955/ లో రామాయణమును వచనముగ వ్రాసిరి ఈరెండు సంకల్పములకు తోడు వీరు ఈగ్రంథ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మును మంచి ఆస్తిక్యభావముతో వ్రాసినట్లు ద్యోతకమగుచున్నది. 'కిష్కింథాకాండ వ్రాసేటప్పుడు మధ్యలో ఆగిపోతుందేమో అని భయము వేసింది .... మరీ చిత్రము ఏమంటే శ్రీరామ భక్తులు శ్రీ వావిలికొలను సుబ్బారావుగారు తాము రచించిన శ్రీమదాంధ్రవాల్మీకి రామాయణము కిష్కింధాకాండము /1959/ లో 304 పేజీలో మూలము 24వ సర్గ 24వ శ్లోకము తర్జుమాచేసే సందర్భములో ఈవిధముగా ప్రకటించినారు. 'ఈశ్లోకమును దెనిగింపబూనిననాడుదయము మొదలు సాయంకాలము నాలుగు గంటలవఱకు నెంత ప్రయత్నించినను పద్యము పాదమైనను సాగినదికాదు. దినమునకు విరామముకొలది నేబది పద్యములు కూడ వచ్చునది యెంతప్రయత్నించినను నీ సామాన్య పద్యము వ్రాయ వాక్కురాలేదు. రామచంద్రమూర్తి దయ తప్పినదని యీకార్యముచేయ మనకిక నధికారములేదని విసిగి రామాయణమును కాగితములు తీసికొనిపోయి స్వామి ముందుంచి నీవు వ్రాయించినంత వరకు వ్రాసితిని. నీయనుగ్రహము తప్పినది. నీపుస్తకము నీవు తీసికొమ్మని చెప్పి యాయన ముందుంచి సాష్టాంగ నమస్కారముచేసి తన గదిలోనికి వచ్చి యీగ్రంథకర్త హాయిగ గూర్చుండెను' ఈ అవాంతరములను అధిగమించి వావిలికొలను వారు పద్యరామాయణమును శిరోమణిగారు గద్యరామాయణమును పూర్తి చేసియున్నారుగదా!'

వ్యావహారిక వచనరామాయణములలో పురిపండా అప్పలస్వామి గారి /1959/ పెద్దరామాయణము, పడాలవారి చిన్నరామాయణము చెప్పతగినవి.

వాల్మీకి రామాయణమున కేమాత్రము వైపరీత్యము లేకుండగను, సరళమైన భాషచే సామాన్యవిద్యావంతులును చదివి అర్థము చేసికొనుట కనువైనదిగను 132 చిత్రములతో శ్రీమాన్ దాశరథి రంగాచార్యుల గారిచే వ్రాయబడిన శ్రీమద్రామాయణము వచనము కూడ నిక్కడ పేర్కొనదగినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'వ్రాసేటప్పుడు వాల్మీకిరామాయణములోని ఏభాగాన్ని వదలి వేయడంగాని, మార్చడంగాని చేయలేదు. ఉపాఖ్యానాన్ను వదలలేదు వర్ణనలు కూడా నాకు ముఖ్యమనిపించినవి చేర్చాను. అవసరం అనిపించినవీ, అందంగా కనిపించినవి అయిన శ్లోకాలు చేర్చాను. పాఠకులకు వాల్మీకి కవితారసాన్ని అందించాలనే ఉద్దేశంతో అక్కడక్కడ ఒక్కొక్క విషయాన్ని గురించి నాకుతోచిన అభిప్రాయాలు వ్రాశాను. అచ్చులో రామాయణకథకూ వాటికీ భేదం పాఠకులు తెలుసుకొనేందుకుగాను నా అభిప్రాయాలను చిన్న టైపులో వేయించాను.' ఈ గ్రంథపీఠికలో ఆచార్యులవారు వ్రాసినారు.

విమర్శనాత్మక రచన అని యిందుమూలమున తెలియనగును.

రాజాజీ రామాయణము :

'చక్రవర్తి తిరుమగన్' అనేపేరుతో రాజగోపాలాచార్యులవారు తమిళములో వ్రాసిన రామాయణమునకు తెనుగు వచనానువాదమునకు రాజాజీరామాయణమను పేరు వచ్చినది. దీని ప్రథమముద్రణము 1960 లో. ఈ రామాయణరచనలో రాజజీ కథాకథన మప్పుడు సంస్కృతకవి వాల్మీకి, తమిళ కవి కంబన్‌ల తేడపాళములెంచుచు స్వతంత్ర విమర్శనలు చేయుచు వచ్చిరి. ఈమూలమున కంబకవి కవిత్వపు లోతుపాతులు మనకు ఎఱుకపడుచున్నవి న్యాయశాస్త్ర శిరోమణి కె. శ్రీనివాసాచార్యులు దీనిని తెలుగు చేసిరి.

ఈ కాలముననే గ్రాంథికాంధ్ర వచనములో శ్రీ సరస్వతుల సుబ్బరామశాస్త్రిగారిచే నొక రామాయణమును వ్రాయించి వావిళ్ళ వారు ప్రచురించిరి. సంస్కృత రామాయణమునకు సరియైన తెనుగు. వాల్మీకిరామాయణానుసారి. ఇది పటములతో ప్రచురితమై 1966 నాటికి నాలుగు కూర్పులనందినది. గ్రాంథికాంధ్ర రచనలు ఈకాల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
మునకూడ ప్రజామోదము నొందుచున్నవన్నందుకు ఇదియొక నిదర్శనము.

మద్రాసు రాష్ట్రమున స్థానిక శాఖామాత్యులుగా నుండగా శ్రీ కల్లూరి చంద్రమౌళి 'రామాయణసుధాలహరి'ని రచించిరి. ఇది విలక్షణరచన. రామాయణ సందేశమును రమణీయముగ నెక్కడికక్కడ విడమర్చి చెప్పుచున్నది ఒక నిదర్శనము.

'ఉత్సాహో బలవానార్య నాస్త్యుత్సాహాత్పరంబలం

....

మహాత్మానం కృతాత్మాన మాత్మానం నావబుధ్యసి'

ఈశ్లోకమునకు వచనార్థమును దాని అవలంబనమును తమసందేశమును శ్రీచంద్రమౌళి యిట్లు వివరించుచున్నారు

'రామా! ఉత్సాహము నూతగొమ్మ. ఉత్సాహము బలరంజకము. ఉత్సాహముకంటె నున్నతమగు బలము భువనత్రయమున వేఱొకటి పొడచూపదు ఇదియున్నవానికి ముల్లోకములందును దుర్లభమగు వస్తువుండబోదు. ఉత్సాహవంతులగు పురుషులు కార్యసాధన ప్రయత్నమున గష్టముల నొందరు. ఉత్సాహమున్నచో సీతను గనిపట్టుట సులభకార్యమే యగును. శోకమును వెనుకకు దిగనాడి కామవృత్తిని గడకు ద్రోవుము. మహాత్ముడవు, కృతాత్ముడవునగు నీవు నిన్నుదెలిసికొనకున్నావు

వాల్మీకి మహాకవి లక్ష్మణునిచే జేయించిన యీ యుత్సాహ ప్రబోధము నాయవసరమున - నావ్యక్తియేగాక ప్రపంచమున్నంత కాలము ప్రాణులెల్లరు సంజీవనౌషధముగా గ్రహింపవలసినదే గదా!

కథనము, వ్యాఖ్యానము ఇట్లు మేలుకలయిక పొందిసాగిన వచనరచనము వారిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వచనరామాయణములు అనేకము పుట్టినవి. గ్రంథప్రచురణా లయములవారు ఒక్కొక్కరు ఒక్కొక్క వచనరామాయణమును పండితులచే వ్రాయించి ప్రచురించిరి. కొందఱు కర్తలు సొంతముగనే ప్రచురించిరి. గ్రంథకర్త సొంతముగ ప్రచురించిన వచనరామాయణములలో దొడ్డరామాయణమొకటి. దానికర్త దొడ్డ వెంకటరామరెడ్డి. పీఠికలో ఈరామాయణ నామమును గురించి ఇట్లు వ్రాసినారు. మా వంశనామధేయము దొడ్డ అనియుండి కాలక్రమంబున దొడ్లయను మార్పుచెందెను. రామాయణము దొడ్డగ్రంథమగుటం జేసియు, మా యింటిపేరుగూడ దొడ్డయగుట వలనను ఉభయార్థ ద్యోతకంబుగా నారచించినదానికి 'దొడ్డరామాయణ' మనుపేరిడితిని.

ఒకొక్క రామాయణమునకు ఒకొక్క దొడ్డతనము. 'వాల్మీకి గ్రంథంబునకు నారచన తర్జుమాగాదు గాని దానిని ప్రాయకముగా ననుసరించితిని. ప్రక్షిప్తములను వదలితిని. మహర్షి సూచించిన భావంబులను గొన్నిటిని సుంతవివరించితిని. సందర్భోచితంబుగా గొంత చేర్చితిని. పఠనసౌలభ్యార్థము కొన్ని పద్యములను గ్రంథాంతరముల నుండి గ్రహించితిని. కొన్నింటిని స్వయముగా రచించి గూర్చితిని. విప్రలంభపరిణామంబగు కరుణరసంబున బాఠకులకు మఱికొంత చవిచూపు తలంపుతో భవభూతి రచించిన యుత్తర రామచరిత నాటకంబు నుండి కొంతభాగంబును శ్రీ వేదము వేంకటరాయశాస్త్రిగారి తర్జుమాను గ్రహించి కూర్చితిని' ఇకొక విశేషమేమన ఈ వచనానువాదమున కొన్ని స్తవములు సంస్కృతముననున్నవానినట్లే యుంచుట.

రామపరమైన విలక్షణాంధ్ర వచనగ్రంథములలో కావ్యస్మృతి తీర్థకళాప్రపూర్ణ శ్రీ జనమంచి శేషాద్రిశర్మ శ్రీరామావతార తత్త్వము పేర్కొనతగినది. వాల్మీకి రామాయణమును పద్యకావ్యముగను, గద్యకావ్యముగను సంతరించి స్తవనీయులలో శేషాద్రిశర్మగారొకరు. సంపు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

టముగ వెలువడిన ఈవచనగ్రంథరచనోద్దేశమును వారిట్లు వ్రాయు
చున్నారు. 'శ్రీరామచరిత్రమును వ్రాయుటయే యీ గ్రంథాభిప్రాయ
ముకాదు. పరమ పవిత్రమగు నా రామచంద్రచరిత్రమునుండి నేర్చు
కొనవలసిన ధర్మము లేవనియే నేను శ్రీమద్రామాయణమును నాంధ్రీ
కరించిన పిదప గొండలు పూర్వరామాయణముతో నాపొత్తమున
నందందుగల భాగములను బోల్చికొన్ని ప్రశ్నములకు గొన్నింటికి
నీ శ్రీరామావతారతత్త్వమున నాయాయి తావులబడునట్లు వ్రాయు
చున్నాడను'. కథా థనముతోబాటు అనేక విజ్ఞాన విషయవివరణ
ముతో ఈవచనము పఠింప దగియున్నది

శ్రీరామావతారమునందలి తత్త్వమును వేదవేదాంగములనుండి,
ఉపనిషత్తుల నుండియు, భగవద్గీతనుండియు పెక్కు ఉదాహరణల
నిచ్చుచు వివరణరూపమున వ్రాసిన వచనమిది. పరశురామావతారము
మొదలు రామావతారమంతమగు వరకు గల విశేషములు చర్చింప
బడినవి. రామాయణరచనాకాలముగూడ నీగ్రంథకర్త విమర్శించి
సహేతుకములగు నిదర్శనములతో నిరూపించియున్నారు. వాల్మీకి
రామాయణమునకు విపులమగు విమర్శతోకూడిన భాషాంతరీకరణమీ
రచనము.

రామాయణపఠితలకు లోపములుగా తోచు సామాన్యవిష
యముల సముచిత స్థానము సంపాదించిన రామపరగ్రంథములలో
శ్రీరామవిజయము పేర్కొనదగినది. దీని రచయిత కాశీభట్ట సుబ్బయ్య
శాస్త్రి. ఇందు పదునొకండు కాండలు. పూర్వ, కల్యాణ, రాజ్య,
పాదుకా, అరణ్య, అపహార, అన్వేషణ, సందేశ, విజయ, అభిషేక
ఉత్తర అని. 'పూర్వకాండము దిలీపచరితము మొదలు దశరథుడు
పుత్రికామేష్టి చేయువఱకు గల కథ ఉత్తరకాండకథ ప్రస్తుతముత్తర
కాండమని పేర్కొనబడుచున్న దానిలోనిది కాదు. క్రొత్త వెలయింపు.
కుశలవచరిత్రతో ప్రారంభింపబడి నలచరిత్రతో ముగియున్నది. మిగత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాండముల యందలి కథ వాల్మీకి వర్ణితమే. కాని యన్ని కాండముల యందును నితర రామాయణములనుండి, ఇంపగున పాఖ్యానములను ఘనములగు భావములను దీసికొని వానిని పెంచియు, సంగ్రహించియు నిందు వ్రాసియుంటినని 'నాయూహ' అను శీర్షికగల పీఠికలో గ్రంథ కర్త వ్రాసిరి. రామాయణమార్యవిజ్ఞాన రత్నాకరమనుటకు సాక్షి భూతముగ బహుపురాణముల శోధించి యనేక చిత్రకథలనిందు చేర్చిరి. కావుననే ఈ వచనరామాయణము అపూర్వగాథామండితమై, అనేక ధర్మ సూక్ష్మనిర్ణయ ప్రధానమగు చర్చలతో ఒప్పుచున్నది. చిరవృత్తమైన రామకథను చెప్పుననే అయినను ఆంధ్రవచన రామాయణములలో పెక్కులు ఏదియో కొంతమార్పు, కొన్ని నూతనాంశములను కలిగి విలక్షణ ప్రతిభను వెలార్చునవిగా నున్నవి.

విశోధిత రామాయణము :

పాఠ్యపుస్తక దృష్టితో వ్రాయకపోయినను విలక్షణ ప్రతిభను వెలార్చు ఆంధ్రవచనరామాయణములలో విశోధితరామాయణము పేర్కొనతగినది. దాని రచయిత మోడేకుర్తి గున్నయ్య వ్యావహారిక భాషలో రచింపబడినది. చారిత్రిక దృక్పథముతో వ్రాయబడుట విశేషము. మ్యాపులు మున్నగునవి చేర్చబడినవి. 'గ్రంథాంశములను పిల్లలైనంతవరకు కాలానుసారముగ నేర్పఱచి స్త్రీ, బాలురకును, సామాన్యజనులకును బోధపడునటులసులభశైలిని రచించితిని.... ఆదిత్య హృదయ శ్లోకములను, అష్టశతనామశివస్తోత్రశ్లోకములను వాని యర్థములనుగూడ వ్రాసితిని. అధ్యాత్మ రామాయణగ్రంథాంశము లను వాల్మీకి శ్రీమద్రామాయణగ్రంథములోని యంశములతో సరిపోల్చి సమానమైన విషయములను వదలి విశేషవిషయములను వేదంత విషయ ములను నక్కడక్కడ పుటలలో క్రింది భాగమున వ్రాయించితిని. ఈ గ్రంథమును చరిత్ర గ్రంథములవలె ప్రకరణములుగను, నధ్యాయము లుగను విభజించి వంశవృక్షములతోను ముద్రింపించితిని' తనకు తెలిసిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
సంగతులు తనదేశీయులందఱుకూడ తెలిసికొని యానందింపవలయు ననుఉద్దేశముతో గ్రంథకర్త ఈ సంశోధితవచనరామాయణము నురచించెను.

ఆంజనేయ రామాయణము /1970/ :

సంస్కృతమున ఆంజనేయలోక రామాయణమును వ్రాసెనని చెప్పుదురు. కాని దాని ఉనికి నిజమనుటకు తగిన ఆధారములంతగా లేవు. తెనుగు వచనమున నొక ఆంజనేయ రామాయణము వెలసినది. రచయిత ధర్మవరపు సీతారామాంజనేయులు. శ్రీ దివాకర్ల వేంకటావధానిగారు 'ఈ ఆంజనేయరామాయణమను పేర రామభక్తాగేసరుడైన హనుమానుని నామముతోపాటు గ్రంథకర్త నామధేయముకూడా చక్కగా ధ్వనించుచు నానందము కొల్పుచున్నది.' అనుచున్నారు, శ్రీ నోరి నరసింహశాస్త్రి 'మధ్య మధ్య వాల్మీకిరచనలోని అభిమాన పాత్రములైన శ్లోకాలు ఉదాహరిస్తూ రచనకు మెరుగు దిద్దినారు' అనుచున్నారు. వ్రాయువారికి పద్యముపై నధికారములేక చదువువారి కభిరుచి చాలక తికమకపడు పాఠకులకు ఈవచన రామాయణము వరణీయము కాగలదని శ్రీ గడియారము వేంకటశేషశాస్త్రి అనుచున్నారు. అతివిశాలమగు నీకథలో విషయసాంకర్యము కలుగకుండ విశదావబోధమునకయి ప్రతిప్రకరణమునను ప్రసంగానురూపముగా సముచితములగు శీర్షికలు కల్పితములయి నిర్దేశింపబడినవి అనుచున్నారు. శ్రీదువ్వూరి వెంకటరమణశాస్త్రిగారు విలక్షణ ప్రతిభను. భక్తి భావమును చూపు తెనుగు వచనరామాయణములలో నిదియొకటి

ఈ వచనరామాయణ రచయితలలో కొందఱు అవధిలేని ఆంధ్రాభిమానులుగా ఉన్నారు. దాశరథి రంగాచార్యులువారు తమరచన రామాయణ పీఠికలో -

'అరణ్యకాండంటె నాకు మిక్కిలి ప్రీతి. ఎంచాతంటె అదంతా తెలుగుదేశంలో జరిగింది. రాముడు సంచరించింది భద్రాచలప్రాంతం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనంఇవాళ నివసిస్తున్న భూమిమీద రాముడు ఎన్నిసార్లు సంచరించాడో? గోదావరి పరిసర ప్రాంతాల్లో సీతాసమేతుడై ఎన్నిసార్లు విహరించాడో? సీతావిరహదుఃఖంతో కుంగి కృశించి మనప్రాంతం లోని ఎన్నిగుట్టల్తో, ఎన్నిచెట్లతో చెప్పుకొని ఏడ్చాడో? అలాంటి తెనుగుభూమి మనది? అంత అదృష్టవంతులం మనం. అందుకే అరణ్య కాండంటె నాకు ప్రీతి'. అరణ్యకాండమును గురించి శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారును తుల్యయోగితగల వాక్యములనే వ్రాసిరి.

వచనరామాయణ ప్రచురణ ప్రారంభమైన తరువాత ఆ గ్రంథములలో చిత్రపటములు చేర్చు సంప్రదాయము ఒకటి చేకొనబడినది, 'Pictures speak Louder than words' అను లోక సత్యమును ఈ గ్రంథప్రచురణకర్తలు గుర్తించినారని చెప్పవలసియున్నది 1870 లో ప్రచురితమైన ఆలూరి ఏకామ్రయ్య భాస్కరరామాయణ వచనములో మొదట ఒకటియు, చివరనొకటియు బొమ్మలు చేర్చబడినవి అవి దేవతాసంబంధమైన బొమ్మలేకాని రామాయణగాథకు సంబంధించిన చిత్రములను పెక్కింటిని చేర్చిన తొలిజట్టు గ్రంథము వాల్మీకి రామాయణవచనగ్రంథము ఒకటి గలదు. వాల్మీకి రామాయణములోని శ్లోకములను సకృత్తుగ ఉంచుచు వ్రాయబడిన వచనగ్రంథమిది. రచన చక్కనిది. చిత్రములును చక్కనివి. అవి రేఖాచిత్రములు. పూర్వతర ముద్రణమని చెప్పనగును. ప్రచురణ సంవత్సరము, కర్త, అచ్చుకూటము మున్నగు గుర్తులు తెలిసికొనరాదు. పది పండ్రెండు పూర్తి పుటల రేఖాచిత్రములు గలవు.

ఆనందాప్రెస్సువారి దేవరాజ సుధీరామాయణ వచనములలోని బొమ్మలు కాలముకొసివచ్చిన మెలుగు మార్పులను చూపును. క్రమముగ ఈనాడు బొమ్మల రామాయణములును వచ్చుచున్నవి.

— స్వస్తి —

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామాయణ రచయితలు

అధ్యాత్మరామాయణము — 63, 105, 110, 113, 121, 145, 187, 200-201, 220, 222-23, 225, 227, 230, 231, 235, 276-77, 280, 282 382, 398, 405, 407-8, 430, 519, 527

అధ్యాత్మరామాయణము — 301-30.

అనంతదాసు, తిరునగరు - రామనాటకము 395,

అన్నపూర్ణాదేవి, కలగర - సీతారామము — 518.

అన్నమయ్య, తాళ్ళపాక - రామాయణము - 416-18.

అప్పలస్వామి, పురిపండా - పెద్దరామాయణము, వచన రామాయణము/-522.

అప్పారావు, నోములు - తులసీదాసు రామాయణ వచనము

అశ్వత్థరావు కలగోడు - దండకరామాయణము - 382-83

ఆదిశేషశర్మగారు, వొంకొల్లు - రామకోటి శతకము - 377 78

ఆనంద రామాయణము - 107, 110, 113, 121-124, 145, 187, 201, 220 223, 225, 228, 230-32, 276, 398, 405, 407 519

ఇందుమతీదేవి, గుడిపూడి - రామకథామంజరి - 518-19.

ఈశ్వరచంద్ర విద్యాసాగరులు - సీతాదేవి వనవాసము - 517

ఈశ్వరదత్తు కుందుర్తి - ఉదారరాఘవము - 509-10

ఎఱ్ఱన - రామాయణము - 16-46 194

ఏకామ్రజ్యోతిష్కుడు, అలూరు - భాస్కరరంగనాథ రామాయణ వచనము - 513-514, 529.

ఏకోజీ, భోసల - రామాయణము - 175-182.

కాచవిభుడు, విఠలనాథుడు, గోన: రంగనాథ రామాయణము ఉత్తరకాండము - 141-158.

కవిరాజసూరి - రాఘవపాండవీయము - 320

కృష్ణమంత్రి, బేతపూడి - జానకీరాఘవము . 182.

కృష్ణమూర్తి శాస్త్రి, శిష్టు - తులసీదాసు రామాయణము - 304.

కృష్ణమూర్తి శాస్త్రి, శ్రీపాద శ్రీకృష్ణరామాయణము - 266-68

కృష్ణయ, బేతపూడి - జానకీరాఘవము - 309.

కోనమరాజు, వద్దిపర్తి - జానకీరామశతకము - 362-63.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గున్నయ్య, మేడేకుర్తి - విశోధిత వచన రామాయణము - 527

గోపన్న కంచర్ల - దాశరథీశతకము - 355-56 517.

గోపరాజు కంచెర్ల - రామాయణచూర్ణిక - 421-24

గోపరాజు కంచెర్ల - రామాయణ సంకీర్తనలు - 418-20

గోపాలరామదాసకవి - సీతాస్వయంవరము 392

గోపీనాథము - దొంకాడ - ఆంధ్ర విచిత్రరామాయణ వచనము - 520-21

గోపీనాథుడు, దొంకాడ - విచిత్ర రామాయణము - 305, 520-21,

గోవిందాచార్యులు ఆత్మకూరి - గోవింద రామాయణము - 272-73.

చంద్రమౌళి, కల్లూరి - రామాయణ సుధాలహరి - 524.

జగన్నాథ మార్తాండకవి దూర్వాసుల - జానకీరమణవిలాసము - 309.

జగన్నాథశాస్త్రి తంగిరాల - జగన్నాథ రామాయణము - 276

జయదేవుడు - ప్రసన్నరాఘవము - 466-68

తిక్కన - నిర్వచనోత్తర రామాయణము - 9-15-272, 332.

తిమ్మకవి, కూచిమంచి - అచ్చతెనుగు రామాయణము - 330-336

తిరుపతి వేంకటకవులు - దేవీభాగవతము - రామకథ - 64

తిరుమలాచార్యులు దూపాటి - రామశతకము - 364 65

తిమ్మయ బొడ్డుచర్ల - ప్రసన్నరాఘవము - 296

తిరునాళ్ స్వాతి - రామాయణకథ - 427-428.

తులసీదాసు - రామచరిత మానసము - 233 519-20

తెలగన్న పొన్నగంటి - యయాతి చరిత్ర - 329.

తేరపకవి. కర్ణాట - రమ్యగుణ సాంద్రదశరథ రామచంద్ర - 356-357.

తేవప్పెరుమాళ్ళయ్య - ప్రౌఢవచన రామాయణము - 516, 529

త్యాగరాజు కాకర్ల - రామాయణకీర్తనలు - 421-25.

త్రిపురాంతకుడు అయ్యలరాజు - ఒంటిమిట్ట రఘువీరశతకము - 347-48.

దత్తాత్రేయులు - వచన రామాయణము - 513.

దిఙ్నాగుడు - కుందమాల, ఉత్తరరామాయణము-453-55, 467 476. 478.

దీక్షితులు చింతా - శబరి నాటకము - 505,

నరసకవి వంగూరి - రామశతకము - 365

నరసింహకవి - ఆంజనేయదండకము 384 85.

నరసింహకవి ఎల్లనూరు - సూక్ష్మరామాయణము - 394

నరసింహదాసు తూము - రామాయణకీర్తనలు - 426.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నారాయణకవి తాళ్ళూరి – మోక్షగుండ రామాయణము–405.408.
నారాయణదాసు అదిభట్ల – జానకీ శపథము – 410.
నారాయణదాసు అదిభట్ల – యథార్థ రామాయణము – 410.
నారాయణరావు దాసు – పాదుకాపట్టాభిషేకము — 488.
నృసింహశాస్త్రి రాళ్ళబండి – భద్రగిరి దాశరథి శతకము — 354.
పరాంకుశదాసు – రామాయణ గీతములు – 426.
పాపకవి తిరునగరి — ఆనందరామాయణము.396.
పాపరాజు కంకంటి – ఉత్తరరామాయణము — 173–174, 179, 272, 286, 291–99, 309, 504 517.
పార్థసారథి అయ్యంగార్ తిరుమలవాజయూరం సుందరకాండ-312
పినవీరన పిల్లలమర్రి – జైమిని భారతం – రామకథ 46–48.
పెద్దన సోమయాజి – యథాశ్లోక తాత్పర్య నిరూపణ రామాయణము. 233:
పేరయకవి భల్లా – భద్రగిరివాసశతకము–352-354
పోతన, బమ్మెర — భాగవతము–రామాయణము 50 61, 218.
ప్రజ్ఞాచార్యులు పశ్లేపూర్ణ – శ్రీరామకళ్యాణము–315 16
బసవప్ప పిడుపర్తి–నిరోష్ఠ్య సీతాకళ్యాణము–336
భవభూతి – మహావీరచరిత్ర /పూర్వ రామాయణము/ 455 58, 463. 465–67 474.
భవభూతి – ఉత్తరరామ చరిత్రము–458–61, 478. 504, 517.
భవానీ శంకరకవి ఈదులపల్లి – స్కాందపురాణము–ధర్మఖండము–రామకథ– 69–70
బాలభాస్కరకవి అడిదము – శుద్ధాంధ్రరామాయణము. 329.
బాలాజీదాసు–సంగ్రహరామాయణము–403. 405.
బాలాజీదాసు–సీతాకళ్యాణము.404
భావనారాయణుడు కలిదిండి–విష్ణుపురాణము–రామావతార చరిత–64–65
భాసుడు – అభిషేకము. 451.52
భాసుడు – ప్రతిమ నాటకము /పూర్వరామాయణము/ 443 50, 476.
భాస్కరకవి — ఉన్మత్తరాఘవము – 471, 476.
భాస్కరుడు హుళక్కి — భాస్కర రామాయణము— 20–28, 184–212, 256 57 332 394, 511, 513–14
బిజ్జభూపాలుడు – అనర్ఘరాఘవము —297

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బుద్ధారెడ్డి గోన—రంగనాథ రామాయణము—73–143 159 168 185, 187–188 190. 196, 200, 201–229, 256-57, 382, 511 513–4.

మల్లన పావులూరి — శ్రీమద్భద్రాద్రిధామా (శ్రీరఘురామా) - 354.

మల్లయ, నంది సింగయ ఘంట — వరాహపురాణము–రామకథ—66.

మల్లికార్జునకవి మిక్కిలి — రాఘవశతకము—364.

ముద్దు కృష్ణ — అశోకము — 509

మురారి భట్టు — అనర్ఘరాఘవము — 462 68 474.

మొల్ల — రామాయణము — 201 213–238.

యోగానందకవి — శ్రీమద్యోగానందాంధ్ర రామాయణము — 273 75

రంగాచార్యులు దాశరథి — శ్రీమద్రామాయణవచనము— 5 2 23 528 29

రంగాజమ్మ — రామాయణ సంగ్రహము (ఆంధ్రవచనము) — 512

రఘునాథ నాయకుడు — రామాయణము — 239-252

రాజశేఖరుడు — బాలరామాయణము — 473–74. 515.

రామకవి ఘనగిరి — యథావాల్మీకిరామాయణము— 263

రామకృష్ణకవి తెనాలి — లింగపురాణము — రామకథ — 66

రామకృష్ణమాచార్యులు ధర్మపురం — పాదుకాపట్టాభిషేకము — 484, 486, 489 495

రామనార్యుడు — కుశలవోపాఖ్యానము — 310

రామానుజశర్మ చిల్కపాటి — భవిష్యత్పురాణము — రామకథ — 66

రామభద్రసోమయాజి — జానకీపరిణయము — 471–72.

రామభద్రుడు అయ్యలరాజు — రామాభ్యుదయము — 279–290

రామసుబ్బారాయ వాజపేయాజుల — సీతాకళ్యాణము 309

రామస్వామి చౌదరి త్రిపురనేని — శంబుకవధ — 504

రామానుజాచార్యులు మరింగంటి — శ్రీరామనాటకము — 393

రామిరెడ్డి దువ్వూరి — సీతావనవాసము — 504.

రుద్రకవి కందుకూరి — సుగ్రీవవిజయము .. 387–91.

లక్ష్మణకవి జూలూరి — ముకుందరాఘవాశతకము — 367

లక్ష్మణశాస్త్రి గుండు — శ్రీరామచంద్ర విలాసము — 487–88

లక్ష్మీనరసకవి ఛటాప్రితి - కోదండరామశతకము —348-349

లక్ష్మీనరసింహము సెట్టి — అహల్యనాటకము — 505

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

లక్ష్మీనరసింహారావు పానుగంటి - పాదుకాపట్టాభిషేకము — 484-485, 489, 491-92 495-98.

లక్ష్మీనరసింహారావు పంతులు తాడూరి – ఉన్మత్త రాఘవము — 474-476

లీలాశుకుడు . కృష్ణకర్ణామృతము — 413.14

వరదరాజు కట్టా - రామాయణము — 135. 159-174.

వాసుదేవశాస్త్రి వావిలాల - ఉత్తరరామచరిత్ర — 480.

వాసుదేవాచారి మైసూరు - సీతాస్వయంవరము — 426.

విశాలాక్షమ్మ కల్లూరి - శ్రీకృష్ణరామాయణ వచనము — 518

వీరేశలింగము పంతులు కందుకూరి - శుద్ధాంధ్రోత్తర రామాయణము — 336.

వెంకటకవి గోపీనాథము గోపీనాథ రామాయణము — 253, 2[illegible]7.

వెంకటకవి పచ్చ - శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచనకుశచరిత్ర — 342.

వేంకటకవి వేల్పూరి - జానకీరామశతకము — 360

వెంకటకవి శిర్నాడు - రామాయణము — 394.

వెంకటకృష్ణశాస్త్రి ములుకుట్ల – సాకేతకోదండరామశతకము — 346-347,

వెంకటకృష్ణయ్య ఎలకూచి - రాఘవ యాదవపాండవీయము — 325-26,

వెంకటనాయకకవి - లేపాక్షిరామాయణము — 394,

వెంకటపతి నడిమింటి - అభిషిక్త రాఘవము - 300.

వెంకటరంగస్వామిఅయ్యంగారు అదూరి - శ్రీరామబాల్యము - 493-94.

వెంకటరమణరావు కోపల్లె - సీతాపరిణయము - 489-90

వెంకటరమణారావు కోపల్లె - శ్రీరామవిజయము - 490-91

వెంకటరామయ్య పంచవటి - రామకథ /గొబ్బిపాట/ - 436.

వెంకటస్వామిరెడ్డి దొడ్డ – దొడ్డ రామాయణవచనము - 525,

వెంకటరాయశాస్త్రి వేదం – ఉత్తరరామచరిత్ర - 479-80

వెంకటశాస్త్రి నరసింహదేవర – విచిత్రరామాయణము - 305-307.

వెంకటశేషకవి వంగీపురం - శేషరామాయణము - 297.

వెంకటసుబ్బారావు గుండిమెడ - పృథ్వీపుత్రి - 505-509.

వెంకటాచార్యకవి నెడదూరు - సమగ్ర రామనాటకము - 393.

వెంకటాంబ అన్నదానము - రామాయణము - 395 96.

వెంకటేశ్వర్లు బులుసు – కుందమాల - 454.

వెంకన్న వేదనభట్ల - రాఘవశతకము - 367.

వేంకటరత్నం కాకొండ – ప్రసన్నరాఘవము - 441-42, 468-69, 477-78.

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేంకటస్వామిగుప్త, దోమా - దూత్యాంగదము — 477.
వేంకటేశ్వరశర్మ వేదుల - ఉన్మత్తరాఘవము - 475-76.
వెంకటేశ్వర్లు బులుసు - అభిషేకము — 452, 478-79.
వ్యాసమూర్తిశాస్త్రి అకుండి - అనర్ఘరాఘవము /అనువాదము/ - 465 66
శక్తిభద్రుడు - ఆశ్చర్యచూడామణి — 469-70
శేషాచలకవి ధర్మపురి - ధర్మపురిరామాయణము — 393-94.
శేషాచార్యులు గట్టుపల్లి - వాల్మీకిరామాయణము - తెనుగుటీకా తాత్పర్యములు - 515-16.
శేషాద్రిశర్మ జనమంచి - ఆంధ్రశ్రీరామాయణము — 265. 66
శేషాద్రిశర్మ జనమంచి - విచిత్రపాదుకాపట్టాభిషేకము — 493
శేషాద్రిశర్మ జనమంచి - శ్రీరామావతారతత్త్వము — 525-26.
శ్యామరాయకవి - ఆంధ్రవచనరామాయణము — 511-12
శ్రీనివాస సోదరులు - విచిత్రరాఘవము — 472-73,
శ్రీనివాసరావు కోలాచలము - కుశలవనాటకము — 503.
శ్రీనివాసరావు కోలాచలము - పాదుకాపట్టాభిషేకము - 586-87. 488, 489 495
శ్రీనివాసాచార్యులు కె. - రాజాజీరామాయణ వచనము — 523.
శ్రీనివాస శిరోమణి - వ్యావహారికభాషారామాయణము — 521 22.
శ్రీరామకవి రాపాక - అధ్యాత్మరామాయణము — 396
సత్యనారన కొటవి - రామాయణము - 232
సత్యనారాయణ మానికొండ - మానికొండరామాయణము — 270.71.
సత్యనారాయణ విశ్వనాథ - రామాయణకల్పవృక్షము — 268-70, 480-81,
సింగన మడికి - పద్మపురాణము - రామకథ — 66-69
సింగరాచార్యులు మటింగంటి - నిరోష్ఠ్యరామకథ — 337 340.
సింగరాచార్యులు మటింగంటి - రామశతకము — 365-67.
సింగరాచార్యులు మటింగంటి - శుద్ధాంధ్ర నిరోష్ఠ్య సీతాకళ్యాణము — 340-41.
సింగరిదాసు - రామదాసు చరిత్ర - 409.
సీతారామదాసు తూము - సీతారామాయణము — 276.
సీతారామయ్య కాంధి - రామాయణకీర్తనలు — 429.
సీతారామాంజనేయకవి పద్దాది - సువర్చలాఆంజనేయశతకము — 377.
సీతారామాంజనేయులు ధర్మవరపు - ఆంజనేయరామాయణము — 528.
సీతారామరావు దోణింరాజు - సంపూర్ణరామాయణము — 498

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుబ్బకవి బోడిచర్ల - రామాయణము — 394.

సుబ్బకవి మోక్షగుండము - సీతాకళ్యాణము — 392.

సుబ్బయ్యశాస్త్రి, కాశీభట్ల — శ్రీరామవిజయము — 526 27.

సుబ్బరాయశాస్త్రి సరస్వతుల - గ్రాంథికాంధ్రి వచన రామాయణము — 523-24.

సుబ్బారావు వావిలకొలను - ఆంధ్రవాల్మీకిరామాయణము — 263.65. 518.522.

సుబ్రహ్మణ్యకవి మునిపల్లె - అధ్యాత్మరామాయణము — 403.

సుబ్రహ్మణ్యకవి మునిపల్లె - అధ్యాత్మరామాయణకీర్తనలు — 430.33.

సుబ్రహ్మణ్యశాస్త్రి పండిత కె. — లవకుశ నాటకము — 502-503.

సుబ్రహ్మణ్యశాస్త్రి శ్రీపాద - వ్యావహారికభాషారామాయణము — 521.

సూరకవి అడిదము - శ్రీరామదండకము — 381

సూరన పింగళి — రాఘవపాండవీయము — 320.325,

సూరన సింగళి - రామాయణకథ — 385.

సూరన వెన్నెలకంటి — విష్ణుపురాణము - రామకథ — 64.

సౌందర్యవల్లి కె. ఎమ్. - రామసంకీర్తనములు — 429.

హనుమంతరాయశర్మ అబ్బరాజు - అచ్చాంధ్రనిరోష్ఠ్యనిర్గద్యదాశరథిచరిత్ర — 311.

హరినాగభూషణము — రామాయణము — 429,

— * —

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపయుక్త గ్రంథములు

సంస్కృత గ్రంథములు :

అగ్నిపురాణము
అథర్వణవేదము
అధ్యాత్మ రామాయణము
అమరకోశము
ఆనంద రామాయణము
ఐతరేయ బ్రాహ్మణము
కృష్ణచరిత్ర — సముద్రగుప్త విక్రమాంకుడు
కావ్యమీమాంస – రాజశేఖరుడు
ధ్వన్యాలోకము - ఆనందవర్ధనుడు
నిరుక్తము - యాస్కుడు
లోచనము - భట్టనాయకుడు
శివతత్త్వ రత్నాకరము

తమిళ గ్రంథము

కంబన్ కణ్ణ తమిల్ కమ్ = స్వామి చిదంబరనాథ్

కన్నడ గ్రంథము

కవిరాజమార్గము

ఆంధ్ర గ్రంథములు :

అఖిలభారత కవయిత్రిలు
అడిదము సూరకవి జీవితము — శ్రీ అడిదము రామారావు
ఆంధ్రకవుల చరిత్ర — కందుకూరి వీరేశలింగముగారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంధ్రవాగ్గేయకారులు — బాలాంత్రపు రజనీకాంతరావు
ఆంధ్రవాఙ్మయ సూచిక — కాశీనాధుని నాగేశ్వరరావు
ఆంధ్ర యక్షగానచరిత్ర డా యస్వీ. జోగారావు
అల్వారుల దివ్యప్రబంధములు — శ్రీవరదాచార్యులు
ఉత్తరభారత సాహిత్యములు — ఎకాడమీ ప్రచురణ
ఉదాహరణ వాఙ్మయచరిత్ర — నిడదవోలు వేంకటరావు
కంబరామాయణము — పుతపట్టు శ్రీరాములురెడ్డి
కాలక్షేపము — యమ్. యన్. రామస్వామి అయ్యర్
క్రీడాభిరామము
దక్షిణ భారత సాహిత్యములు — ఎకాడమీ ప్రచురణ
ధర్మఖండము — ఈదులపల్లి భవానీశంకరకవి
పంజాబీ సాహిత్యచరిత్ర — గడియారం రామకృష్ణశర్మ
ప్రసన్నరాఘవ నాట్యప్రబంధము - edited by డా బి, రామరాజు
భాగవతము నవమస్కంద వ్యాఖ్యానము — పాలపర్తి నాగేశ్వరశాస్త్రి
రామాభ్యుదయము ఎకాడమీ ప్రచురణ
రామోపాఖ్యానము - తద్విమర్శనము — శ్రీ పెండ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి
విజ్ఞాన సర్వస్వము
శతకకవుల చరిత్ర — నిడదవోలు వేంకటరావు
శతకకవుల చరిత్ర — వంగూరి సుబ్బారావు
శతకమంజరి — కాశీనాధుని నాగేశ్వరరావు
శతక సంపుటము — ఎకాడమీ ప్రచురణ
శ్రీనాథుడు - చారిత్రిక విభాగము — డా. కొర్లపాటి శ్రీరామమూర్తి
శ్రీ పద్మపురాణము — ఆంధ్రవచనము
శ్రీ మహారాజువిక్రమదేవవర్మ రచనలు
సంస్కృతకవి జీవితములు — మల్లాది సూర్యనారాయణశాస్త్రి
సంస్కృత వాఙ్మయ చరిత్ర — మల్లాది సూర్యనారాయణశాస్త్రి
సాహిత్యశిల్ప సమీక్ష — ఆచార్య శ్రీ పింగళి లక్ష్మీకాంతము
తంజావూరి పుస్తకశాల గ్రంథసంపుటములు
మద్రాసు ప్రాచ్యపుస్తకాగారమునందలి లిఖిత పుస్తకముల పట్టిక.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పత్రికలు :

ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచిక — ౧౯౫౪

ఆంధ్రప్రభ — ౭ ౮-౬౬ దినపత్రిక

ఆంధ్రసాహిత్య పరిషత్ పత్రిక - రుధిరోద్గారి - జ్యేష్ఠ, భాద్రపదము

భారతి - ౧౯౬౦ మే

భారతి - ౧౯౬౧ జూన్

భారతి - ౧౯౬౩ ఏప్రియల్

7811

భారతి - ౧౯౬౯ జూలై

సంస్కృతి - ౧౮౬౦ మే

సుజాత - ౧౯౫౭ జూన్

———

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

GURUKUL KANGRI LIBRARY
Acces on 12/6/13
Class on
Cat on
Tag etc.
Checked
Any Other

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రచయిత్రి పరిచయం

డా॥ కోలవెన్ను మలయవాసిని

జననం: 8·10·1944

తల్లిదండ్రులు: మ.స. చింతామణి
శ్రీ ఆండ్ర శేషగిరిరావు

భర్త: ఆచార్య కోలవెన్ను పాండురంగ విఠల్ మూర్తి

పిల్లలు: చిరంజీవులు: నాగ సౌమిత్రి,
నరస వైదర్భి, కృష్ణపాణిని

ఉద్యోగాలు: మేరీస్ స్టెల్లా మహిళా కళాశాల, విజయవాడ
శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మమ్మ స్త్రీల కళాశాల
రాజమండ్రి, రీడర్: ఆంధ్ర విశ్వకళా పరిషత్ - విశాఖ

విజిటింగ్ లెక్చరర్: విస్కాన్ సన్ యూనివర్సిటీ - (అమెరికా)

రీసెర్చి: "ఆంధ్ర వాఙ్మయము - రామాయణము"
(ఆంధ్ర విశ్వకళా పరిషత్ - విశాఖ)

పోస్ట్ డాక్టరల్ రీసెర్చి: తెలుగు రామాయణములపై
జైన రామాయణ ప్రభావము
(ఇండాలజీ ఇన్‌స్టిట్యూట్ గుజరాత్
విశ్వవిద్యాలయం, అహమ్మదాబాదు)

ముద్రిత రచనలు: పువ్వులు (మినిస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్
బహుమతి పొందిన రచన)
ఆంధ్ర జానపద సాహిత్యము - రామాయణము
వివిధ భారతీయ భాషలలో రామాయణము

అముద్రిత రచనలు: జైన రామాయణ కథ,
మన నదులు, మన పక్షులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar